T.T.D. Religious Publications Series No. 935
Price : Rs.

ఇటీవలి ప్రచురణలు

అన్నమయ్య పదకోశం	:	ఆచార్య రవ్వా శ్రీహరి
అథర్వవేద సంహిత-6	:	డా॥ చిఱ్ఱావూరి శ్రీరామశర్మ డా॥ కొంపెల్ల సత్యనారాయణ
అథర్వవేద సంహిత-8	:	డా॥ చిఱ్ఱావూరి శ్రీరామశర్మ
అథర్వవేద సంహిత-9	:	డా॥ చిఱ్ఱావూరి శివరామకృష్ణ శర్మ
అథర్వవేద సంహిత-10	:	డా॥ చిఱ్ఱావూరి శివరామకృష్ణ శర్మ
కమనీయక్షేత్రం కపిలతీర్థం	:	శ్రీ జూలకంటి బాలసుబ్రహ్మణ్యం
పోతన చరిత్ర	:	శ్రీ వానమామలై వరదాచార్యులు
ఆళవందార్ స్తోత్రం	:	శ్రీ కమల్‌కిషోర్ తపాడియా
ఆర్షపుత్రశతకం	:	డా॥ టి.వి. నారాయణ

Published by Sri L.V. Subrahmanyam, I.A.S., Executive Officer,
Tirumala Tirupati Devasthanams, Tirupati and Printed at T.T.D. Press, Tirupati.

శ్రీ శఠకోపవాక్సుధ

(నమ్మాళ్వారుల "తిరువాయిమొళి")

ద్వితీయ సంపుటము

వ్యాఖ్యాత - కె.టి.యల్. నరసింహాచార్యులు

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

శ్రీ శఠకోపవాక్సుధ

(నమ్మాళ్వారుల "తిరువాయిమొళి")

ద్వితీయ సంపుటము

షష్ఠ శతకము నుండి దశమ శతకము వరకు

'సుధామాధురి' వ్యాఖ్య

వ్యాఖ్యాత

'శ్రీ చరణ రేణువు'
శ్రీమాన్ కె.టి.యల్. నరసింహాచార్యులు

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.
2012

SRI SATHAKOPAVAKSUDHA - Vol. II
("Tiruvayimoli" of Nammalvars)

"Sudhamadhuri"
Commentary
by
Sri K.T.L. Narasimhacharyulu

T.T.D. Religious Publications Series No. 935
© All Rights Reserved

First Edition : 2012

Copies : 1000

Published by :
L.V. SUBRAHMANYAM, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati.

D.T.P:
Office of the Editor-in-Chief
T.T.D, Tirupati.

Printed at :
Tirumala Tirupati Devasthanams Press,
Tirupati - 517 507

ముందుమాట

ఇది **‘శఠకోపవాక్సుధ’** అనే గ్రంథసంపుటి. శఠకోపులు అనే మహాయోగిపుంగవుని నోటినుంచి జాల్వారిన వాగమృతం అన్నమాట.

ఈ శఠకోపులే తమిళ శ్రీవైష్ణవ వాఙ్మయ ప్రపంచ విధాతలైన పన్నిద్దరాళ్వార్లలో ప్రపన్నజనకూటస్థులని పేర్గాంచిన శ్రీ నమ్మాళ్వార్లు.

నమ్మాళ్వార్లు తాను జన్మించిన కురుకాపురి నుంచి ఎక్కడికీ వెళ్ళకుండానే తిరుపతి, కంచి, శ్రీరంగం, కుంభకోణం మున్నగు ముప్పై రెండు దివ్యదేశాలలో వివిధ నామాలతో నెలకొన్న విష్ణు మూర్తులను ప్రత్యక్షంగా దర్శించడమే కాక వారిని నోరారా కీర్తించిన మహానుభావులు. వారు అలా పాడిన మొత్తం వెయ్యిన్నీ నూటరెండు పాశురాలు (పాటలు) “తిరువాయిమొళి” దివ్యప్రబంధంగా ఖ్యాతి నార్జించింది. ఈ తిరువాయిమొళి పదిశతకాలుగా రూపుదిద్దుకొనింది.

శ్రీ గోదాగ్రంథమాల వ్యవస్థాపకులు, ప్రముఖ విద్వాంసులు శ్రీమాన్ కె.టి.ఎల్.నరసింహాచార్యులవారు శ్రీశఠకోపవాక్సుధకు ‘సుధామాధురి’ అనేపేరుతో తెలుగులో సరళమైనవ్యాఖ్యానం రచించి తమ గ్రంథమాల పక్షాన పది పుస్తకాలుగా ప్రచురించారు.

ప్రస్తుతం తిరుమల తిరుపతి దేవస్థానం ఆ రచనలకు విస్తృత ప్రచారం కల్గించడంకోసం వాటిని స్వీయ ప్రచురణలుగా స్వీకరించి ఐదేసి శతకాలను రెండు సంపుటాలుగా ప్రచురిస్తున్నది. వాటిలో ఇది ద్వితీయ సంపుటం. ముముక్షువులు ఈ సద్గ్రంథ సంపుటాలను ఆకళింపు చేసుకుని ధన్యత నొందగలరని మా ఆకాంక్ష.

సదా శ్రీవారి సేవలో...

లంక వెంకట సుబ్రహ్మణ్యం
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తిరువాయ్‌మొళి : కవి

శ్లో. వకుళాభరణం వందే జగదాభరణం మునిమ్,
యశ్శ్రుతేరుత్తరం భాగం చక్రే ద్రావిడ భాషయా.

దక్షిణ దేశమున తామ్రపర్ణీ నదీతీరమున కురుకాపురి కలదు. కారి యను పరమభాగవతోత్తముడు ఆ నగరాధిపతి. నాథనాయిక యను తమ దేవితో ఆ రాజు తిరుక్కురుంగుడి గ్రామమున కేగి తిరుక్కురుంగుడి నంబి అను దేవునకు సాష్టాంగపడి "స్వామీ! మాకు సంతానము ప్రసాదింపు" డని ప్రార్థించెను.

అంత నా దంపతులకు కలియుగాదిని 14వ దినమున ప్రమాదిసంవత్సర వైశాఖమాసమున శుక్ల చతుర్దశినాడు, విశాఖా నక్షత్రయుత కటకలగ్నమందు ఒక శిశువు కలిగెను. వారే నమ్మాళ్వారులు. ఆ శిశువు ప్రాకృతబాలునివలె ఏడ్పును, స్తన్యపానాదులును లేక బాలనూర్యునివలె దినదిన ప్రవర్ధమానుడగుచుండెను.

తలిదండ్రు లాబాలుని అప్రాకృతుడని నిశ్చయించి కురుకాపురిలో ఆదినాథస్వామి ఆలయప్రాకారమునున్న చింత చెట్టు తొఱ్ఱలో వదలివేసిరి. ఆ చెట్టు అంతకుముందే ఆదిశేషుని యంశమున నమ్మాళ్వారుల రక్షణకై యేర్పడియుండెను, అచటనే యా శిశువు తన 16వ వత్సరము వరకు అన్నపానాదులు వదలి భగవద్గుణములను గానము చేయుచు నిమీలితనేత్రుడై జ్ఞానముద్రతో కాలము గడుపసాగెను.

ఒకప్పుడు మధురకవి యను భక్తుడు తీర్థయాత్ర సేయుచు అయోధ్యలోనుండగా దక్షిణదిక్కున గొప్ప జ్యోతి కాన్పించెను. వారు దాని కబ్బురపడి దానిని పరిశీలింపదలచి బయలుదేరి రాత్రులందు ఆ తేజస్సుగల దిశకు ప్రయాణము చేయుచు కొంత కాలమునకు కురుకాపురి చేరిరి. ఆ గ్రామస్థుల నడిగి నమ్మాళ్వారుల విషయమును ప్రభావమును తెలిసికొనిరి. మధురకవి ధ్యానయోగముతో బద్ధ పద్మాసనస్థులై వేంచేసియున్న నమ్మాళ్వారులను సందర్శించి వారిని మహా ప్రాజ్ఞులని తెలిసికొని శుశ్రూష చేయుచు వారి సన్నిధినే నివసింప సాగిరి.

సర్వేశ్వరుడు నమ్మాళ్వారుల యోగసాధనకును భక్తి ప్రపత్తులకును ప్రీతుడై శ్రీ భూనీళాసమేతుడై సమస్త పరివారముతో గరుడవాహన మారోహించి వచ్చి వారికి సేవ సాయించెను. నమ్మాళ్వారులు ఆ స్వామిని సేవించి వారి దివ్యమంగళ విగ్రహమును, కల్యాణ గుణములను చక్కగా ననుభవించిరి. భగవంతుని నిర్హేతుకజాయమానకటాక్షముచే వారికి దివ్యజ్ఞానము లభించెను. ఆ యనుభవము వాగ్రూపమున బైలుదేరెను. మొదట ఋగ్వేదసారమగు 100 పాశురముల (పద్యముల) తిరువిరుత్తమును, యజుర్వేదసారమగు 7 పాశురముల "తిరువాశిరియము"ను, అధర్వణ వేదసారమైన 87 పాశురములుగల "పెరియతిరువందాది"యు అనుగ్రహించిరి. తరువాత సామవేదసారమైన 1102 పాశురములు గల "తిరువాయ్‌మొళ్z" అను ఈ చరమప్రబంధమును నిబంధించి లోకసంగ్రహార్థమై తమ శిష్యులు మధురకవి ద్వారా దీనిని ప్రపంచమున వ్యాపింప జేసిరి. "తిరువాయ్‌మొళ్z " అనగా "భగవత్కటాక్షముచే జనించిన సంపత్కరమగు వాగ్ధోరణి" అని అర్థము.

నమ్మాళ్వారుల ఈ అలౌకికమాహాత్మ్యమును విని పరమ పదవాసులగు నిత్యసూరులును, బ్రహ్మాది దేవతలును కూడ వారివద్దకు వచ్చి చూచి ఆశ్చర్యపడిరి. వీరి కవితామాధుర్యమునకు ముగ్ధులై, తిరుపతి, శ్రీరంగము, కంచి, మొదలగు 32 దివ్య దేశములందున్న పెరుమాళ్ళును వారిని దర్శించుటకు వచ్చిరి. 'మామీద కవిత్వము చెప్పుడు, మామీద కవిత్వము చెప్పుడ'ని ఆ దేవులందరు చింతకొమ్మలను పట్టుకొని నిలువబడి ఆ మహాకవిని ప్రార్థించిరి. అప్పుడావిష్ణు దేవులనందరిని ఆ మహర్షి తమ భగవదనుభవపరీవాహ రూపమగు పాశురములతో, స్తోత్రము చేయగా వారందరును కృతార్థులై సంతోషముతో తమ తమ స్థలములకు మరలిరి.

తర్వాత నమ్మాళ్వారులు 35వ సంవత్సరమున పరమపదమునకు వేంచేసిరి.

తిరువాయిమొళిz వ్యాఖ్యలు వాని తీరుతెన్నులు

శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండనాయకు డగు శ్రీమన్నారాయణుని స్వరూపరూపగుణవిభూత్యాదులను మృదుమధుర ఫణితితో రాగతాళలయాన్వితముగా శిలలు ద్రవించునట్లు గానము చేసినవారిలో ద్రావిడ దేశమున నవతరించిన ఆళ్వారు భక్తు లగ్రేసరులు. ద్వాదశసూర్యులను బోలిన యీ ద్వాదశ సూరులకు దివ్యసూరు లని నామాంతరము.

వీరి దివ్యవాణీవిలసితమే నాలాయిరదివ్య ప్రబంధసంహిత! భక్తిప్రవత్తులకే గాని జాతి కెంత మాత్రమును ప్రాముఖ్యము లేదని వీరిచరిత్రలు చాటి చెప్పును. వీరి కృతులనే ద్రావిడవేదమని వ్యవహరింతురు. నాల్గువేల పాశురములతో ఈగ్రంథ రాశి యొప్పారును.

శఠకోపమహర్షి యను నామాంతరముగల నమ్మాళ్వారులు ఆళ్వారు లందరిలో గొప్పవారు, వీరి తిరువాయ్ మొళిzకి శ్రీవైష్ణవదివ్యప్రబంధసంతతిలో గల స్థానము విశిష్టము. ఈ చరమదివ్య ప్రబంధమునకును–సంస్కృతమునను, ద్రావిడ మణిప్రవాళశైలితో విరాజిల్లు ఈ గ్రంథవ్యాఖ్యానటీకాటిప్పణ్యాదులకును భగవద్విషయ మని పేరు.

జ్ఞానాధ్యయనానుష్ఠానములచే ద్విజత్వసిద్ధి కలుగునట్లు వేయిపాశురములతో నొప్పారు నీసహస్రగీతి (తిరువాయ్ మొళి) ప్రబంధము అర్థానుసంధాన పూర్వకముగా శ్రవణ మనననిదిధ్యాసనములకు విషయము చేసికొన్న వారికి మాత్రమే వైష్ణవత్వసిద్ధితో పాటు విష్ణుసాయుజ్యరూపముక్తి గూడ కరతలామలక మయితీరు ననుట నిశ్చప్రచము–నిర్వివాదము.

ఇట్టి యీ తిరువాయ్మొళికి గల వ్యాఖ్యానము లైదు.

(1) భగవద్రామానుజాచార్యుల యాదేశానుసారము తత్పుత్రస్థానీయులు తిరుక్కురుకైప్పిరాన్ పిళ్ళాన్అనువారు ఆరాయిరప్పడి యనువ్యాఖ్యానమును ఆరు

వేల[గ్రంథసంఖ్యగా రచించిరి. (గ్రంథమన సంస్కృతభాషలో 32 అక్షరముల సమూహము. ఇదియే అరవమున పడి యనబడును.)

(2) రామానుజులశిష్యులు కూరత్తాళ్వారులు. వీరి సుపుత్రులు పరాశరభట్టారకులు. వీరిశిష్యులు వేదాంతి నామాంతరమున ప్రసిద్ధులయిన వేదరత్నం జీయర్. వీరినే నంజీయర్ అని గూడ నందురు. వీరి వ్యాఖ్య ఒన్బదినాయిరప్పడి. ఇది నవసహస్రగ్రంథాత్మకము.

(3) ఈ నంజీయర్ శిష్యులే "సూక్తిమహార్ణవ" బిరు దాంచితులు నంబిళ్ళ. వీరి ప్రధానశిష్యులు 'వ్యాఖ్యాన వాచస్పతి' పెరియవాచ్చాంబిళ్ళ తిరుప్పల్లాణ్డు మొదలగు 24 దివ్యప్రబంధములకును ఒక్క చేతిమీదుగా వ్యాఖ్యాన మనుగ్రహించిన మహామేధావి. వీరు శ్రీమద్రామాయణమునందలి కొన్ని శ్లోకములకును మహాభారతాదిగ్రంథస్థ కతిపయ శ్లోకములకును "తనిశ్లోకి" యను పేరుతో చాల గొప్పవ్యాఖ్యానము చేసినారు. వీరిరచన యంతయు మణిప్రవాళశైలీభూయిష్ఠమే. తమ యాచార్యులు నంబిళ్ళ యా దేశానుసారము వీరును తిరువాయ్మొళిZకి ఇరుపత్తునాలాయిరప్పడి యను వ్యాఖ్యాన మనుగ్రహించి మించినారు. ఇది 24 వేల గ్రంథసంఖ్య గలది.

(4) నంబిళ్ళకు మరొక శిష్యరత్నము వడక్కు త్తిరువీథిప్పిళ్ళ. వీరు తమ గురుదేవుల యాజ్ఞానుసారము శ్రీభాష్యమునకు గశ్రుతప్రకాశికావ్యాఖ్యాఫక్కికలో ముప్పత్తారాయిరప్పడి యను వ్యాఖ్యను ముప్పదియారు వేల గ్రంథ సంఖ్యలో నిబంధించిరి. ఈ మహావ్యాఖ్యకు'ఈడు' అని నామము. మూలముతో సాటియైనది యని దీనియర్థము.

(5) పెరియవాచ్చాంబిళ్ళశిష్యకోటికి కోటిరస్థానీయులగు వాదికేసరి అళZకియమణవాళజీయర్ అను సుధీమణి ప్రతిపదార్థరూప మఘున్నీరాయిరప్పడి యను వ్యాఖ్య నీ గ్రంథమునకు వ్రాసిరి. ఇది 12 వేల గ్రంథసంఖ్యతో నొప్పారుచున్నది.

ఇట్టి యద్భుతవ్యాఖ్యానములతో శోభిల్లు ఈగ్రంథరత్నములోని నూరుదశకముల సారమును 'విశదవాక్చిఖామణి' యని పేరు గడించుకొన్నట్టి మణవాళ మహాముని "తిరువాయ్ మొళి నూత్తందాది" యను ద్రావిడప్రబంధనిర్మాణద్వారమున విశదీకరించిరి.

పైన పేర్కొన్న వాదికేసరిజీయర్ తిరువాయ్మొళి దశకసారమును శ్లోకశతకముతో 'ద్రవిడోపనిషత్సంగతి' యను పేర సంస్కృతమున వివరించిరి.

వేంకటనాథుడుగా ప్రసిద్ధి గాంచిన "కవితార్కిక కేసరి" వేదాంత దేశికులు పై తీరుగనే 'ద్రవిడోపనిషత్తాత్పర్యరత్నావళి' యను సంస్కృతగ్రంథము రచించిరి.

'ఈడు'వ్యాఖ్యపై రెండు టిప్పణీగ్రంథములు గూడ గలవు. వీనిలో కఠినపదార్థములు, స్వారస్యార్థములు నుండును. మొదటిది ఆత్తాన్‌జీయర్ నిర్మించిన "అడయవళన్దాన్ అరుమ్బదవిళక్కమ్" కుణక్కగమ్బాక్కమ్ రామానుజజీయర్ గూడ "జీయర్ అరుమ్బదమ్" వ్రాసిరి.

'ఈడు'లో వచ్చు ప్రమాణశ్లోకపాశురాదు లేయే గ్రంథములందలివో వివరించుచు మణవాళమహాముని రచించిన ప్రమాణ త్తిరట్టు (ఆకరగ్రంథసూచిక) విలువ గూడ చాల గొప్పది.

శ్రీభాష్యవిషయములను సంగ్రహముగా విశదీకరించు గ్రంథభాగము తిరువాయ్మొళిz మొదటిశతకములోని 1,2, దశకములు.

ఈ యంశమును నిరూపించుచు మరొక వాదికేసరిఅళZకి యమణవాళజీయర్ "శ్రీభాష్యద్రవిడాగమాద్యదశకద్వంద్వైక కంఠ్యము" అను ద్రవిడగ్రంథము రచించిరి.

ద్రవిడ భాషలోని యీ వ్యాఖ్యానాదులు మణి ప్రవాళ శైలీ నిబద్ధములై సులభసుందర మధుర శైలిలో మూల భావమును వివరించును. రత్నాలహారమున

నడుమ పగడములను పొదిగినంత సుందరముగ నుండును గాన ఈవ్యాఖ్యాన భాషకు మణిప్రవాళ మను పేరు సార్థకము

ఇక 'ఈడు' అవతరణవృత్తాంతము :

నంజీయర్ తమ వ్యాఖ్యానమునకు శుద్ధప్రతినెవరు వ్రాయుదురా యని మథనపడుచు కావేరి కద్దరి నున్న నంబూరు వరదరాజు లిందుకు సమర్థులని తెలిసికొనిరి. ఆయనను పిలిపించి వ్రాతను పరీక్షించి "అక్షరాలుముత్యాలకోవవలె చూడ ముచ్చటగ నున్నవి. కాని వీరికి వైష్ణవత్వసిద్ధి లేదాయెగదా" యని విచారించిరి. "అట్టి యోగ్యత తనకు కల్పించి యా వ్యాఖ్యాన ప్రతిలిపి కవకాశము కల్పింపు"దని వరద రాజులు వారిని ప్రార్థించెను. నంజీయర్ వారికి పంచసంస్కారాది దీక్షనొసగి సాపుప్రతి వ్రాయుడని తమగ్రంథ మిచ్చిరి.

ఆ శిష్యుడు కావేరి నీదుకొనుచు అద్దరి చేరుచుండగా శిరస్సున పదిలపరచుకొన్న యీ వ్యాఖ్యాన గ్రంథము ప్రవాహపు దెబ్బకు నీటిలో జారిపడి కొట్టుకొని పోయెను. అపు డాయన చింతాక్రాంతుడై చేయునది లేక తాను విన్న విషయములకు గ్రంథరూపమిచ్చి గురువునకు చూపిరి. నంజీయర్ అందు తా ముపదేశించని విషయములు కొన్ని యుండుట కబ్బురపడి యా వ్యత్యాసమునకు కారణ మడిగి జరిగినది తెలిసికొనెను. తమశిష్యుని యసాధారణ మేధా విశేషమున కబ్బురపడి గురువు 'నంబిళ్ళా' (నా బిడ్డా) యని పలుకుచు వరదరాజులను కౌగిలించుకొనిరి. కన్నబిడ్డలకన్న మిక్కుటమగు మక్కువతో శిష్యులను చూచుకొనుట ఆ నాటి యా గురువులకే చెల్లు! నంబిళ్ళ వ్రాసిన యా వ్యాఖ్యయే ఒన్బదినాయిరప్పడి.

తర్వాత నంబిళ్ళ ఆచార్య స్థానముననుండి తిరువాయ్‌మొళిలోని విశేషార్థముల ననేకుల కనుగ్రహింప సాగిరి. వారి శిష్యులలో ప్రముఖులు పెరియవాచ్చాంబిళ్ళయు, వడక్కు త్తిరువీథిప్పిళ్ళయును. వడక్కు త్తిరువీథిప్పిళ్ళ తాము గురుముఖతః విన్న విశేషార్థముల ఏనాటి కానాడు వ్రాసి భద్రపరచిరి.

నంబిళ్ళగారా గ్రంథము చూచి "అమ్మో! ఇది మహాభారతమువలె సపాద లక్షగ్రంథ పరిమితముగ నున్నది. దీని నెవ్వరును చదువజాలరు" అని పలికి దాని నట్లే యణచి వేసిరి.

కొంతకాలమునకు తిరువాయ్‌మొళి విశేషార్థములు ఆచార్యముఖమున సేవించుచు వడక్కు తిరువీథిప్పిళ్ళ మరల వేరొక వ్యాఖ్యవ్రాసి ఆచార్యులకు సమర్పించిరి. నాతివి స్తరము నాతిసంక్షి ప్తము నగు నావ్యాఖ్యాన ప్రక్రియ కెంతయో యబ్బురపడి నంబిళ్ళ యది శ్రీభాష్యమునకు శ్రుతప్రకాశిక వ్యాఖ్యవలె సర్వజనోపయోగి కాగలదని మంగళాశాసనము చేసిరి.

నంబిళ్ళ గావించుకొన్న భగవద్గుణానుభవమునే (ఈడుభగవదనుభవము) అను ఈ వ్యాఖ్యానద్వారమున బహుళ ప్రచారము గావించి వడక్కు త్తిరువీథిప్పిళ్ళ ఆచార్య కటాక్షపాత్రులై మోక్షపదవి నధిష్ఠించిరి.

దివ్యప్రబంధ సంహితయగు నిట్టి ప్రశస్త గ్రంథమునకు తగుదునమ్మా, యని నేను కూడ నొక వ్యాఖ్య నిర్మింప బూనుకొనుట సాహసమే యనదగును. అయినను పెద్దలు. నాచాపలమును గురుధిక్కారముగ భావింపరని నాదృఢ విశ్వాసము. మా పితృ దేవులు బ్రహ్మవిద్యాప్రదాత ద్రావిడ వేదోపదేష్ట, ఉ.వే. ప్ర. శ్రీమాన్ కొండూరి తిరుమల జగన్నాథాచార్యస్వామివారి జనకాచార్య సంబంధములను గుర్తించియైనను భాగవతోత్తములు నాయీ ధృష్టతను మన్నించి తీరుదురు. ఇందలి గుణములు పూర్వాచార్య వ్యాఖ్యాతలవి. దోషములు కేవల మీ యల్పజ్ఞునివి.

శ్లో. దృష్టం కి మపిలోకేZ స్మిన్ న నిర్దోషం న నిర్గుణమ్,
ఆవృణుధ్వమతో దోషాన్ వివృణుధ్వం గుణాన్ బుధాః.

ఇట్లు విన్నవించు సుధీవిధేయుడు,

శ్రీచరణరేణువు.

"శ్రీ శఠకోపవాక్సుధ" పై
కతిపయ పండితాభిప్రాయాలు

డా॥ ఇలపావులూరి పాండురంగారావుగారు, న్యూఢిల్లీ: 11-1-1979

శ్రీచరణపరాయణులు శ్రీమన్నరసింహాచార్యులు గారికి, నమస్సుమనస్సులు:

ఆత్మవిజ్ఞానసంప్రసారణకు మీరు చేస్తున్న కృషి అమోఘం; అభినందనీయం. ముఖ్యంగా భక్తికి పుట్టినిల్లయిన ద్రవిడసారస్వతాన్ని సరళమైన భాషలో తెలుగుల కందించటం ఆనందకరమైన విషయం. అన్నిటికంటె మించినది మీ వినయసంపద. ఇంతటి శేముషిని స్వాధీనపరచుకొని కూడా శ్రీచరణరేణువుగా తన సారస్వతాన్ని శ్రీపాదపద్మాభ్యాశానికి, అంకితం చేయటం సామాన్యం కాదు. "అమానీమానదో మాన్యో"... అన్న దివ్యనామత్రయం నాకు మీ ప్రవర్తనలో గోచరిస్తున్నది. మీజీవితం ధన్యం! మీరు ధన్యులు!!

శ్రీమాన్ అ.తి.కాం. వేంకటతాతాచార్యులుగారు, కాంచీపురము.

మాతండ్రిగారి వద్ద మీతండ్రిగారు శ్రీభాష్యభగవద్విషయాదులు గురుశుశ్రూషచేసి అధికరించినారు. నావద్ద నీవు సంస్కృతవ్యాకరణాదుల నభ్యసించినావు. తత్సంప్రదాయ వాసనాబలముచే నీవు నేటికి తిరువాయ్‌మొళి కి సుధామాధురియను లఘువ్యాఖ్య వ్రాయబూనుకొనుట సర్వథా ప్రశస్తము; అభినందనీయము. సులభసుందరమగు నీవ్యాఖ్యతో ఈ చరమదివ్యప్రబంధము భక్తామృతమై, విశ్వజనానుమోదనమై, సర్వార్థదమై ఆళ్వారుల కటాక్షముచే ఆచంద్రార్కము యావదాంధ్రవ్యాప్తిగాంచు గాక యని నామంగళాశాసనములు.

శ్రీమాన్ పి.బి. అణ్ణంగరాచార్యులవారు, కాంచీపురము.

స్వస్తి సౌహార్దసంపదే! పరమకృపాఘనం శ్రీముఖం సేవితమ్. తిరువాయ్ మొళి దివ్యప్రబంధస్య ఆంధ్ర టీకా శ్రీమది రచితా ఇతి జ్ఞాత్వా దాసః

పరమానందతుందిల స్వాంతోऽభూత్. ఏతన్మహోద్యమం పురస్కృత్య కృత్స్నం జగత్ శ్రీమత్సు అతితరాం కృతజ్ఞం భవితు మర్హతి.

శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు, మద్రాసు

పూర్వము శ్రీ కందాడై శేషాచార్యులు గారు ద్రావిడ భాషలోని శ్రీవైష్ణవ సంప్రదాయగ్రంథములను వ్యాఖ్యానించి ప్రచురించెడివారు. ఇపుడు వారిస్థానము మీరాక్రమించినారు. ఎడతెగక దివ్యప్రబంధవ్యాఖ్యరచన సాగించుచు ప్రకటించగల్గుట మీ సామర్థ్యమును వెల్లడించుచున్నది.

డా॥ యస్.బి. రఘునాథాచార్య, యమ్.ఏ.పి.హెచ్.డి.
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయము
కో-ఆర్డినేటర్, పబ్లికేషన్సు,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
3-7-1980.

శ్రీమాన్ కె.టి.యల్. నరసింహాచార్యులవారికి నమోవాకములు.

శ్రీగోదాగ్రంథమాల ద్వారా తమరు చేయుచున్న కృషిని గూర్చి చాలావరకు తెలిసికొన్నాను. శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యులు (విజయవాడ) వారి 'పరకాల విలాసం' ద్వారా మొదట మీ గ్రంథమాలతో పరిచయం. తర్వాత అక్కడక్కడా మీ గ్రంథాలను చూస్తూ, పరోక్షంగా మీ కార్యదీక్షను మిత్రులు ప్రశంసిస్తూంటే వింటూ, "ఇంత కృషి చేస్తున్న మనవారిలో మీకు మీరే సాటి" అని లోలోపల ఎంతో మురిసిపోయేవాడిని.

విద్వాన్ శ్రీరంగందేశికాచార్యగారు
ఆస్థాన పండితులు, అహోబిల మఠము,
మోచంపేట, కడప.

ఉపనిషదుద్యాన కోకిలేత్యాది బిరుదాంకితులు ఉ.వే. ప్ర శ్రీమాన్ కె.టి.యల్. నరసింహాచార్య స్వామి వారు చేయుచున్న కైంకర్యము. భాషాసేవ భగవత్సేవ, దేశసేవకూడ నగును.

ఆంధ్రదేశమునకు-ముఖ్యముగా కడప ప్రాంతముకు-వారి రచనలు-దివ్య ప్రబంధవ్యాఖ్యానములు-మహోపకారములుగా ఉన్నవి. ద్రావిడ దివ్య ప్రబంధసారసాస్వాదనమును తాము చేయుచునే వీరు మన కందరకును పంచిపెట్టుచున్నారు. "ఏకః స్వాదునభుంజీత" అని గదా అభియుక్తోక్తి!

ఆళ్వారుల శ్రీసూక్తులను తేటతెనుగున వ్రాసి ప్రచురించు వీరి యీ సదుద్యమ మద్భుతావహము; సద్యఃఫలప్రదము. వీరి వ్యాఖ్యలు నిర్దుష్టములు; సులభసుందరములు; సూక్ష్మమార్గమున మోక్షసాధకములు. ఇట్లే యీ కవిపండిత చూడామణి నాలాయిరదివ్యప్రబంధ మంతటికిని లఘు వ్యాఖ్యలు నిర్మించి లోకమును తరింపజేయుగాక!

డా. ధనకుధరం వరదాచార్యులుగారు, గుంటూరు-6

ప॥ శ్రీశఠకోపవాక్సుధ విశిష్టము - విశ్వజనానుమోద సం
కాశము - భక్తలోకసురకల్పక - మచ్యుత దివ్య భవ్యశ్రీ
కోశము - సర్వవేదమధుకోశ సహస్ర తరంగయుక్తమై
శ్రీశుని సత్కృపాగరిమ చిందిలజేసి తరింపజేసెదున్.

శ్రీ యన్.సి. రఘునాథాచార్య, వరంగల్

భగవద్భాగవత మంగళాశాసన బలముతో, ఉదారుల సహకార సంపదతో, నడచుచున్న తమదివ్య ప్రబంధ వ్యాఖ్యానిర్మాణ ప్రచురణ రూపమయిన విశిష్టాద్వైత సంప్రదాయసేవ నిష్ప్రత్యూహముగా కొనసాగు గాక!

శ్రీ నల్లాన్ చక్రవర్తుల నరసింహాచార్యులు, పెన్నాడ

దివ్యప్రబంధములకు మీ లఘువ్యాఖ్యలు కాళిదాసకావ్యములకు మల్లినాథసూరి వ్యాఖ్యలనే తలపించుచున్నవి. ప్రత్యేకించి శ్రీ శఠకోపవాక్సుధ (తిరువాయ్‌మొళిZ)కి మీ సుధామాధురీ వ్యాఖ్య అన్వర్థమైయలరారుచున్నది.

ఆత్మకూరి కస్తూరి రంగాచార్యులుగారు, మద్రాసు

భగీరథుని వలె మీరు పూనుకొన్న శఠకోపవాక్సుధామాధురీ రూపమగు నీ కావ్యగంగావతరణము భక్తజన పాథేయమై విరాజిల్లుచున్నది.

శ్రీ పి.వి. రంగారావు. "ఛత్రపతి కాశ్యప్" నల్గొండ

మీరు పంపిన శఠకోపవాక్సుధ అయిదు భాగములును పఠించి బ్రహ్మానందసుధలో తేలియాడినాను. ఆ మహర్షి వాగమృతమును అందరకును రుచి చూపుచు భక్తి సాహిత్యసేవ చేయుచున్న మీ హృదయము సువిశాలము.

శ్రీ సౌమిత్రి రంగాచార్యులు, హన్మకొండ

అలనాడు నమ్మాళ్వారులు ద్రవిడదేశమున వెదజల్లిన భక్తి ప్రపత్తులను మీరాంధ్రదేశమున తెలుగుభాషలో ఈ కలికాలమున వెలయింప బూనుకొన్న తీరు పరమాద్భుతావహము.

జగ్గు వకుళ భూషణకవి, సాహిత్య విద్వాన్;
కవికుల తిలక, బెంగుళూరు
23-2-1981

భగవద్విషయ నామాంతరముగల తిరువాయ్‌మొళికి మీరు రచించిన వ్యాఖ్య సరసార్థములు ప్రబోధించుచు శ్రీవైష్ణవుల కత్యంతపాదేయముగనున్నది.

ఈ వ్యాఖ్య సర్వోపకారము; జ్ఞానవృద్ధికరము; భగవద్గుణములను వివరించుటచే సన్మార్గ ప్రదర్శకమును.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్.
శ్రీమతే రామానుజాయ నమః

తనియన్‌లు

శ్లో. **శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్,**
యతీన్ద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్. 1

కర్త: శ్రీ రంగనాథుడు

తమ యాచార్యులైన తిరువాయ్‌మొళిz ప్పిళ్ళగారి దయకు పాత్రులై, జ్ఞానభక్తివైరాగ్యాదిగుణములకు నిలయులైన రామానుజులయందు భక్తిగల మణవాళమహామునిని సేవింతును.

విశే:- (శ్రీరంగమున గరుడమండపమున మణవాళమహాముని భగవద్విషయ కాలక్షేపము సాయించుచుండిరి. అపుడు శ్రీరంగనాథుడు గూడ దానిని సేవించుటకుగా నొక యర్చకబాలుని రూపమున వచ్చి యీ శ్లోకముతో వారిని నుతించె నట!)

శ్లో. **లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్,**
అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్. 2

కర్త: కూరేశులని ప్రసిద్ధులైన కూరత్తాళ్వాన్.

మనగురుపరంపర శ్రీమహావిష్ణువుతో నారంభమైనది. నడుమ నాథమునులు యామునాచార్యులు నుందురు. మన యాచార్యులు చివరనుందురు. అట్టి గురుపరంపరకు నావందనము.

శ్లో. **యో నిత్య మచ్యుతపదామ్బుజయుగ్మరుక్మ**
వ్యామోహతస్తదితరాణి తృణాయ మేనే,
అస్మద్గురోర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే. 3

కర్త: కూరత్తాళ్వాన్

రామానుజులు శ్రియఃపతి శ్రీచరణనళినయుగళియందే సదా ప్రవణులు. ఇతర విషయములు వారికి తృణప్రాయము. మనయాచార్యుల కాచార్యులును, దయారత్నాకరులును అగు ఆ భగవద్రామానుజాచార్యుల శ్రీచరణములే శరణముగా నాశ్రయింతును.

శ్లో. మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్,
ఆద్యస్య నః కులపతేర్వకుళాభిరామం
శ్రీమత్తదఙ్ఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా. 4

కర్త: ఆళవన్దార్ అను యామునాచార్యులు.

తల్లిదండ్రులు, ఆలుబిడ్డలు, ఐశ్వర్యము మొదలగున వన్నియు మావంశీయులకు ఆళ్వారుల పాదపద్మములే. నమ్మాళ్వారులు మాకులపతి. ప్రపన్నజనకూటస్థులు, జ్ఞానఖని, ప్రప్రథములు, పొగడ పూదండచే నింపు గులుకు శోభతో ప్రకాశించువారగు నట్టి శఠకోప యోగి శ్రీచరణయుగళికి శిరసు వంచి నమస్కరింతును.

శ్లో. భూతం సరశ్చ మహదాహ్వయ భట్టనాథ
శ్రీ భక్తిసార కులశేఖర యోగివాహాన్,
భక్తాఙ్ఘ్రిరేణు పరకాలయతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాఙ్కుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్. 5

కర్త: శ్రీ పంచాశరభట్టర్.

1) పూదత్తాళ్వారులు, 2) పొయ్‌క యాళ్వారులు, 3) పేయాళ్వారులు, 4) పెరియాళ్వారులు, 5) ఆండాళ్ అను గోదాదేవి, 6) తిరుమళిzశ యాళ్వారులు, 7) కులశేఖరాళ్వారులు, 8) తిరుప్పాణాళ్వారులు, 9) తొండరడిప్పొడి యాళ్వారులు, 10) తిరుమంగయాళ్వారులు, 11) భాష్యకారులు, ఉడయవర్ అను నామాంతరములు గల రామానుజులు, 12) నమ్మాళ్వారులు అను శఠకోప మహర్షి: వీరిని సదా సేవింతును.

తిరువాయ్‌మొళిz తనియన్‌లు

శ్లో. భక్తామృతం విశ్వజనానుమోదనం
సర్వార్థదం శ్రీశఠకోపవాఙ్మయమ్,
సహస్రశాఖోపనిషత్సమాగమం
నమామ్యహం ద్రావిడవేదసాగరమ్. 1

కర్త: (రంగ) నాథముని

టీక:– భక్తామృతమ్= భక్తుల కమృతము వంటిదియు, విశ్వజనానుమోదనమ్= విశ్వజనుల కానందప్రదమును; సర్వార్థదమ్= సకల పురుషార్థప్రదమును, సహస్రశాఖా+ఉపనిషత్+సమాగమమ్= వెయ్యిశాఖలు గల సామవేదమునకు సార మగు ఛాందోగ్యోపనిషదర్థమును తెలుపునట్టిదియును; శ్రీశఠకోపవాఙ్మయమ్= నమ్మాళ్వారుల సూక్తి రూపమును అగు; ద్రావిడవేదసాగరమ్= ద్రావిడవేదమయిన తిరువాయ్‌మొళిz అను సాగరమును; నమామి+అహం= సేవించుచున్నాను నేను.

భక్తజనుల కమృతమువంటిదై, సమస్త జనులకు ఆనందప్రదమై, సకలపురుషార్థప్రదమై, సహస్రశాఖలు గల సామవేద సాగర మగు తిరువాయ్‌మొళిz అను శఠకోపవాక్సుధను నమస్కరించుచున్నాను.

విశే:– రత్నాకరమగు సాగరముతో తిరువాయ్‌మొళిzకి పోలిక. శ్లేష (రెండర్థములు) చెప్పబడినది. సాగరమున ప్రభవించిన యమృతము దేవతల కాహారము. ఈ గ్రంథమున నుద్భవించిన భక్తిరసామృతము విష్ణుభక్తలోకమున కాహారము. విశ్వజనులకు సాగరము వలె నిది గూడ రసప్రదమే. సాగరము రత్నప్రదమైనట్లే యిది గూడ సర్వపురుషార్థదము. వివిధశాఖలుగల నదులు సాగరమున నంతర్భవించునట్లే సహస్రశాఖాత్మకసామ వేదసార మగు ఛాందోగ్యోపనిషదర్థము లిందు ప్రతిపాదింపబడును. కాన శఠకోపవాక్సుధ యగు నీదివ్యప్రబంధ రత్నమునకు రత్నాకర మగు సాగరముతో పోలిక చెప్పుట సర్వథా సమంజసము.

తిరువళుzతినా డెన్టుమ్ తెన్ కురుకూ రెన్టుమ్
మరువినియ వణ్పొరున లెన్టుమ్-అరు మఱైక
ళన్దాతి శెయ్తా నడియిణైయే యెప్పొళుzతుమ్
శిన్దియాయ్ నెఞ్జే తెళిన్దు. 2

కర్తః నాథమునికుమారుడు ఈశ్వరముని.

టీకః- తిరువళుzతినాడు+ఎన్టుమ్= తిరువళుతి యను దేశ మనియు; తెన్కురుకూర్+ఎన్టుమ్= అందమైన తిరునగరి యనియు; మరువ+ఇనియ= ఆశపడునట్లు భోగ్యమైన; వణ్= సుందరమగు; పొరునల్+ఎన్టుమ్= తామ్రపర్ణి (నది) అనియు; (అనుసంధించి) అరుమఱైకళ్= దుర్లభవేదార్థములను; అన్దాతి= అంతాది (ముక్తపదగ్రస్తము)గా; శెయ్తాన్= సాధించిన నమ్మాళ్వారుల; అడి+ఇణైయే= (శ్రీ) చరణద్వయమునే; ఎ+పొళుzతుమ్= ఏప్రొద్దు (సర్వకాలములందును)ను; నెఞ్జే= ఓ(నా)మనసా; తెళిన్దు= నిర్మలమై (యుండి); శిన్దియాయ్= చింతిం(ధ్యానిం)పుము.

ఓమనసా, తిరువాయ్మొళిz అను దివ్యప్రబంధరత్నమును చేతనోజ్జీవనార్థమై ప్రసాదించిన నమ్మాళ్వారుల తిరువడికళ్ (శ్రీచరణముల)ను, వారవతరించిన దేశగ్రామాదులను సదా అనుసంధించుటయే నీకు తరణోపాయము సుమా!

మనత్తాలుమ్ వాయాలుమ్ వణ్ కురుకూర్ పేణుమ్,
ఇనత్తారైయల్లా తిఱైఞ్జేన్, తనత్తాలు
మేతు ఙ్కుఱైవిలే నెన్దై శడకోపన్
పాతఙ్గళ్ యాముడైయ పత్తు. 3

కర్తః యామునాచార్యులపుత్రులు శొట్టనమ్బి.

టీకః- మనత్తాలుమ్= మనస్సుచేతను; వాయాలుమ్= వాక్కుచేతను; వణ్కురుకూర్= దివ్యకురుకాపురిని; పేణుమ్= (స్తుతించు శ్రీవైష్ణవుల) ఆశించు; ఇనత్తారై+అల్లాతు= బృందమం దున్న వారిని తప్ప; ఇఱైఞ్జేన్= ఆశ్రయింపను;

తనత్తాలుమ్= ధనముచేతను; ఏతుమ్= ఎట్టి; కుఱైవు= కొరత; ఇలేన్= లేనివాడను; ఎన్దై= నాస్వామియగు; శడకోపన్పాతఙ్గళ్= శఠకోపమహర్షి (శ్రీ) పాదములే, యాముడైయ= మాకు; పత్తు= పట్టు (ఆశ్రయము)

వివః- నమ్మాళ్వారులు వేంచేసియున్న తిరునగరిని స్తుతింపనివారిని నేను స్తుతింపను. నమ్మాళ్వారుల శ్రీచరణయుగళి యను మహానిధి నాశ్రయించిన నాకు ఏ సంపదకును కొరత లేదు.

ఏయ్న్ద ఖిపెరుఙ్కీర్తి యిరామానుశమునితన్
వాయ్న్ద మలర్పాతమ్ వణఙ్గుకిన్ఱేన్,-ఆయ్న్ద పెరుమ్,
శీరార్ శడకోపన్ శెన్దమిళ్zవేత న్తరిక్కుమ్,
పేరాత వుళ్ళ మ్పెఱ. 4

కర్తః అనన్దాళ్వాzను

టీకః- ఆయన్ద= దోషరహితమగు; పెరుమ్= గొప్ప; శీర్= కల్యాణగుణ సంపదచే; ఆర్= పూర్ణులగు; శడకోపన్= శఠకోపముని సాధించిన; శెమ్= (సులభ) సుందరమగు; తమిళ్z= ద్రావిడ (రూప)మైన; వేతమ్= (తిరువాయ్మొళి యను) వేదమును; తరిక్కుమ్= ధరించు (హృదయమున ధారణ చేయు) టకు; పేర్+ఆత= చాంచల్యము లేని; ఉళ్ళమ్= ఉల్లము (మనస్సు) ను; పెఱ= పొందుటకై; ఏయ్న్ద= అనురూపమైన; పెరుమ్= గొప్ప; కీర్తి= కీర్తిగల; ఇరామానుశమునితన్= రామానుజమునీంద్రుల; వాయ్న్ద= జత కలసిన; మలర్= పుష్పమువంటి; పాతమ్= శ్రీ చరణములను; వణఙ్గుకిన్ఱేన్= ఆశ్రయించుచున్నాను.

నిఖిలహేయప్రత్యనీక సమస్త కల్యాణగుణాత్మకు లగు నమ్మాళ్వారులు ప్రసాదించిన ద్రావిడ వేదమైన యీతిరువాయ్మొళిz నా హృదయమున స్థిరముగా నుండుటకై, వారి కత్యంత పరతంత్రులగు ఉడయవర్ అను పేర ప్రసిద్ధులగు భగవద్రామానుజుల నాశ్రయించుచున్నాను.

వాన్తికళుz ఞ్శోలై మతి ళరజ్గర్ వణ్పుకళ్zమేల్
ఆన్ర తమిళ్zమఱైక ళాయిరముమ్, -ఈన్ర,
ముతల్తాయ్ శడకోపన్ మొయ్మ్బాల్ వళర్త,
ఇతత్తా యిరామానుశన్. 5

కర్త: పరాశరభట్టర్.

టీక:- వాన్= ఆకాశమున; తికళుమ్= ప్రకాశించు; శోలై= తోపులును; మతిళ్= ప్రాకారములును గల; అరజ్గర్= శ్రీరంగమున శయనించిన రంగనాథుని; వణ్= సుందరమగు; పుకళ్zమేల్= కల్యాణగుణములమీద (ఆధారముగా); ఆన్ర= వ్యాపించియున్న; తమిళ్z మఱైకళ్= ద్రావిడవేదము అయిన; ఆయిరముమ్= వెయ్యి పాశురములను; ఈన్ర=కన్నట్టి (ఈనిన; చెప్పిన); ముతల్తాయ్= మొదటి (కన్న) తల్లి, శడకోపన్= నమ్మాళ్వారులు; ఇతమ్+తాయ్= హితమైన (పెంపుడు) తల్లి; ఇరామానుశన్= (భగవత్) రామానుజులు.

ద్రవిడోపనిషత్సారమై శఠకోపవాక్సుధ యని ప్రసిద్ధి నందిన యీ తిరువాయ్మొళిzకి **"ఋషయో మంత్రద్రష్టారః", "నాఽనృషిః కురుతే కావ్యమ్"** అన్నట్లు కన్నతల్లి నమ్మాళ్వారులు. వ్యాఖ్యానము వ్రాయించి దీనిని విస్తృత ప్రచారములోనికి తెచ్చినవారు పెంపుడుతల్లియగు ఉడయవరులు (రామానుజులు)

మిక్కవిఱై నిలైయుమ్ మెయ్యాముయిర్ నిలైయుమ్,
తక్క నెఱియుమ్ తడై యాకి-త్తొక్కియలుమ్,
ఊళ్విzనై యుమ్ వాళ్విzనైయు మోతు జ్కురుకై యర్కోన్
యాళిzనిశై వేతత్తియల్. 6

టీక:- మిక్క+ఇఱై= గొప్పదగు సర్వేశ్వరుని; నిలైయుమ్= స్థితిని; మెయ్యామ్= నాశము లేని (నిత్యమైన); ఉయిర్= జీవులయొక్క; నిలైయుమ్= స్థితిని (పారతంత్ర్యమును); తక్క= తగి (అనురూపమై)న; నెఱియుమ్= ఉపాయమును; (శ్రీమన్నారాయణ చరణద్వయము); తడై+ఆకి= ప్రతిబంధకమై; తొక్కు= చేరి; ఇయలుమ్= వర్తించుచున్న; ఊళ్z= అనాదియగు; వినైయుమ్= (అవిద్యాది) కర్మలును, వాళ్z= పరమపురుషార్థమగు, వినైయుమ్= బ్రహ్మానందమును; కురుకైయర్= కురుకాపురీవాసులకు; కోన్= స్వామి (నమ్మాళ్వారులు) ప్రతిపాదించినదై; యాళిzన్= వీణయొక్క; ఇశై= (మధురఝుంకార ధ్వనితోగూడిన) గానము గలవేతత్తు= (సామ) వేదము యొక్క; ఇయల్= స్వభావము గల ఈ ప్రబంధము; ఓతుమ్= ప్రతిపాదించును సుడీ.

వివ:- శ్రవణ సుభగవీణాగాన సబ్రహ్మచారి యగు నీ తిరువాయ్మొళిz యను దివ్యప్రబంధమున 1.స్వస్వరూపము 2. పరస్వరూపము 3. ఉపాయస్వరూపము 4. విరోధిస్వరూపము 5. ఫలస్వరూపము అను అర్థపంచకము ప్రతిపాదింపబడుచున్నది.

తనియన్లు సంపూర్ణము.

షష్ఠ శతకము

శ్రీమతే రామానుజాయనమః

షష్ఠ శతకము

మొదటి తిరువాయ్‌మొళి

వైకల్ పూఙ్గళివాయ్

అవ : తన విరహాతిశయమును శ్రియఃపతికి విన్నవింపు డని తిరువణ్‌వండూరుకు పోవు పక్షుల కాళ్వారు లిందు నివేదించుచున్నారు:

*1. **వైకల్ పూఙ్గళిzవాయ్ వన్దు మేయు ఙ్గురుకినఙ్గాళ్,**
శెయ్‌కొళ్ శెన్నె లుయర్ తిరువణ్వణ్డూ రుఱైయుమ్,
కైకొళ్‌శక్కర త్తెన్‌కనివాయ్ పెరుమానై క్కణ్డు,
కైకళ్ కూప్పి చ్చొల్లీర్ విని యాట్టియేన్ కాతన్మైయే

టీక : పూ= సుందరమగు, కళిzవాయ్= ఉప్పుకాలువలో, వైకల్= ప్రతిదినమును, వన్దు= వచ్చి, మేయుమ్= మేయుచున్న, కురుకు+ఇనఙ్గాళ్= సారసపక్షుల గుంపులారా, శెయ్= పొలములను, కొళ్= ఆక్రమించుచున్న, శెన్నెల్= ఎఱ్ఱ ధాన్యము, ఉయర్= పెరిగియున్న, తిరువణ్‌వణ్డూర్= తిరువణ్‌వండూర్ అను దివ్యక్షేత్రమున, ఉఱైయుమ్= నివసించువాడును, కై= కరమున, కొళ్= అమరిన, శక్కరత్తు (సుదర్శన) చక్రమును, ఎన్= నా, కని వాయ్= బింబోష్ఠము గలవాడును అగు, పెరుమానై= సర్వేశ్వరుని, కణ్డు= కని, కైకళ్= కరములను, కూప్పి= మొగిడ్చి, వినై యాట్టి యేన్= పాపిష్ఠి నగు నాయొక్క, కాతన్మై= ఆసక్తిని, శొల్లీర్= విన్నవింపుడు.

వివ : ప్రతి దినము ఉప్పుకాలువకు వచ్చి గుంపులుగా విహరించుచున్న ఓ సారసపక్షులారా! తిరువణ్‌వండూరుకు గదా మీరు పోవుచున్నారు? అక్కడ పొలములలో ఎఱ్ఱధాన్యము నిండుగా పండును. సుదర్శనచక్రాలంకృత కరతలు డగు నా స్వామి ఆ దివ్యతీర్థమున విరాజిల్లు చున్నాడు. ఎఱ్ఱని దొండపండువంటి

పెదవితో నొప్పారు నాస్వామికి నాబదులుగా చేతులు మోడ్చి నాదురవస్థ తెలిపి పాపిష్ఠురాలగు నా యవివేకము విన్నవింపుడు.

విశే : మధురలో సంచరించిన శ్రీకృష్ణుడే తిరువణ్వండూరులో వేంచేసియున్నాడు - అనుచో నీ శ్లోకము ప్రసంగోచితము.

శ్లో॥ మధురాం ప్రాప్య గోవిందః కథం గోకుల మేష్యతి?
నగర స్త్రీకలాలాపమధు శ్రోత్రేణ పాస్యతి.

గోకులమందలి గోపికలు కృష్ణునిగూర్చి యిట్లు తలపోయుచున్నారు, "మధురలో నాగరులగు స్త్రీల మధురాలాప మధుపానము చేయుచున్న గోవిందుడు మరల గోకులమున కేల తిరిగి వచ్చును? మవలనేల యానందార్ణవమగ్నులను చేయును?"

విನై యాట్టియేన్ - పాపిష్ఠురాలను కావుననే భగవంతుని స్మరించుచున్నానను చున్నా రాళ్వారునాయకి.

శ్లో॥ "మహ త్యావది సంప్రాప్తే స్మర్తవ్యో భగవాన్హరిః"

గొప్ప యాపద సంప్రాప్త మైనపుడు శ్రీహరి స్మరణీయుడు గదా!

2. కాత ల్మెన్పెడై యోడుడన్ మేయు ఙ్గరునారాయ్,
వేతవేళ్వి యొలి ముళzఙ్గు న్దణ్డిరువణ్వణ్డూర్
నాతన్ ఞాల మెల్లా ముణ్ణనమ్బెరుమానై క్కణ్డు,
పాత జ్గైతొళుzతు పణియీ రడియేన్దిఱమే

టీక : కాతల్= ప్రేమ గలదియు, మెన్= మృదుశీలయునగు, పెడైయోడు= పెట్టతో, ఉడన్= కూడి, మేయమ్= మేయుచున్న, కరు= శ్యామవర్ణము గల, నారాయ్= ఓ నారాయణ పక్షీ, వేతమ్= వేదములయొక్కయు, వేళ్వి= యాగములయొక్కయు,

ఒలి= శబ్దము, ముళzఙ్గుమ్= మ్రోగుచున్న, తణ్= చల్లని, తిరువణ్వణూర్= అను ఆ ఊరికి; నాతన్= నాథుడును, ఞాలమ్+ఎల్లామ్= సర్వలోకములను, ఉణ్డ= భుజించిన, (మ్రింగిన), నమ్+పెరుమానై= మనస్వామిని, కణ్డు= చూచి, పాతమ్= (ఆయన) పాదములకు, కైతొళుతు= కైమోడ్చి, అడియేన్= నాయొక్క, తిఱమ్= విధమును, పణియీర్= చెప్పుడు,

వివ : ఓ నారాయణ పక్షీ! నీపెట్టతో జత గూడి తిరువణ్వండూరుకు పోయి యచ్చట సంతతస్వాధ్యాయశ్రవణమున బ్రహ్మానందమున నిమగ్నుడైయున్న సర్వేశుని శ్రీపాదములకు నాకు మారుగా నంజలి యిడి నాయీ దుఃస్థితిని విన్నవింపుము.

3. శిఱఙ్గ శాకి యెఙ్గు ఞ్జెయ్క ఊడుళzల్వుళ్ళినఙ్గాళ్,
శిఱన్ద శెల్వమ్మల్కు తిరువణ్వణ్డూ రుఱైయుమ్,
కఱఙ్గు శక్కరక్కై క్కనివాయ్ పెరుమానై క్కణ్డు,
ఇఱఙ్గి నీర్తొళుzతు పణియీ రడియేనిడరే.

టీక : ఎఙ్గుమ్= అన్ని దేశములందలి, శెయ్కళ్+ఊడు= పొలాల నడుమ, తిఱఙ్గళ్+ఆకి= గుంపులుగా చేరి, ఉళzల్= తిరుగుచుండు, పుళ్+ఇనఙ్గాళ్= పక్షిసమూహములారా!, శిఱన్ద= శ్లాఘ్యమగు, శెల్వమ్= సంపద, మల్కు= వర్ధిల్లుచున్న, తిరువణ్వణ్డూర్= అను గ్రామమున, ఉఱైయుమ్= నివసించువాడును, కఱఙ్గు= గిరగిర తిరుగు, శక్కరమ్= సుదర్శన చక్రమును, కై= కరమున గలిగిన, కనివాయ్= బింబోష్ఠ డగు, పెరుమానై= స్వామిని, కణ్డు= కాంచి, నీర్= మీరు, ఇఙ్గి= ఎరగి, తొళుzతు= ఆశ్రయించి, అడియేన్= నాయొక్క, ఇడర్= దుఃఖమును, పణియీర్= విన్నవింపుడు.

వివ : గుంపు గట్టి పొలములలో తిరుగుచున్న పక్షులారా! శత్రుసంహారమునకై సదా భ్రవణము చేయు సుదర్శనచక్రమును కరమున ధరించిన

స్వామివారి శ్రీపాదముల కంజలి చేసి వారికి నాయీ విరహకార్యమును విన్నవింపుడు.

4. ఇడరిల్ పోకమ్ మూళ్zకి యిణై న్దాడు మ్మడవన్నజ్గాళ్,
విడలిల్ వేతవొలి ముళzజ్గుమ్ తణ్తిరువణ్వణ్డూర్,
కడల్ మేనిప్పిరాన్ కణ్ణనై నెడుమాలై కణ్డు,
ఉడలమ్ నైన్దొరుత్తి యురుకుమె న్ఱుణర్త్తుమినే

టీక : ఇడర్= వియోగదుఃఖము, ఇల్= లేని, పోకమ్= (సం) భోగసుఖమున, మూళ్కిz= మునిగి, ఇణైన్దు= చేరి, మడమ్= విధేయములై, ఆడుమ్= సంచరించు, అన్నజ్గాళ్= హంసలారా! విడల్+ఇల్= విచ్ఛేదము లేక, వేదమ్+ఒళి= వేదధ్వని, ముళzజ్గుమ్= మొరయుచున్న, తణ్= చల్లని, తిరువణ్వణ్డూర్= అను ఆయూర నుండువాడును, కడల్మేని= సముద్రమువంటి దేహకాంతి గలవాడును, పిరాన్= ఉపకారియు, కణ్ణన్= ఆశ్రితసులభుడును, నెడుమాల్= ఆశ్రితవ్యాముగ్ధుడును నగు మాధవుని, కణ్డు= చూచి, ఒరుత్తి= ఒకతె, ఉడలమ్= శరీరము, నైన్దు= శిథిలమై, ఉరుకుమ్= కరగుచున్నది, ఎన్ఱు= అని, ఉణర్త్తుమిన్= తెలియజేయుడు.

వివ : పెంటితో చేరి సదా సుఖించు పక్షులారా! తిరువణ్వణ్డూరులో సంతతవేదఘోష మాకర్ణించుచు నానందించుచున్న యతిసులభు డగు సర్వేశ్వరునివద్దకు పోయి ఒక మగువ నీయందలి ప్రేమచే కరగి పోవుచున్న దని వాని చెవిలో పడవేయుడు. మీకు పుణ్యముందును.

5. ఉణర్త్త లూడ లుణర్ న్దుడన్ మేయు మ్మడవన్నజ్గాళ్,
తిణర్త్త వణ్డల్మేల్ శజ్గు శేరు న్దిరువణ్వణ్డూర్,
పుణర్త్త పూన్దణ్డుళాzయ్ముడి నమ్బెరుమానై క్కణ్డు
పుణర్త్త కైయినరా యడియేనుక్కు మ్బోత్తుమినే.

టీక : ఊడల్= (పెంటి తనమీద చూపు) ప్రణయకలహమును, ఉణర్త్తల్= (దానికి చెప్పదగు) సమాధానమును, ఉణర్న్దు= తెలిసికొని, ఉడన్= కలిసియుండి, మేయుమ్= మేయుచున్న, మడమ్= విధేయము లగు, అన్నజ్గాళ్= హంసలారా! తిణర్ త్త= దట్ట మైన, వణ్డల్కళ్మేల్= ఎండిన ఒండ్రునేలమీద, శజ్గుమ్= శంఖములు, శేరుమ్= చేరి యున్న, తిరువణ్వణ్డూర్= అయూరిలో నుండి, పుణర్త్త= కట్టబడిన పూమ్+తణ్= అంద మైన చల్లని, తుళాzయ్= తులసీమాలలను, ముడి= కిరీటమునగల; నమ్+పెరుమానై= మన స్వామిని, కణ్డు= కని, పుణర్త్త= మొగిడ్చిన, కై యినరాయ్= చేతులు గలవారై, అడియేనుక్కుమ్= నాకొరకుగూడ, పోత్తుమిన్= స్తుతింపుడు.

వివ : ఓ యంచజంటలారా! ప్రణయకలహములోని సాధకబాధకము లనుభవించుచున్న మీరు నేను నాస్వామికై పడు వేదనను చూచుచున్నారు గదా! పేరుకొన్న ఒండు మట్టిపై శంఖములు చేరియున్న, తిరువణ్వండూరులో నివసించియున్న, అంద మగు తులసీమాలలు దాల్చిన స్వామిసన్నిధిని చేరుకొని అంజలి చేసి నన్ను గురించి కూడ రెండు మంచిమాటలు విన్నవింపుడు.

6. పోత్తి యానిరన్దేన్ పున్నైమే లుఱై పూజ్గుయిల్కాళ్,
శేత్తిల్ వాళై తుళ్ళున్దిరువణ్వణ్డూ రుఱైయుమ్,
ఆత్తలాళిz యజ్గై యమరర్ పెరుమానై క్కణ్డు,
మాత్తఙ్కొణ్డరుళీర్ మైయల్ తీర్వ తొరువణ్ణమే

టీక : పున్నైమేల్= పొన్నచెట్లమీద, ఉఱై= నివసించు, పూ+కుయిల్కాళ్= అంద మయిన కోకిలలారా, పోత్తి= (మిమ్ము) స్తుతించి, యాన్= నేను, ఇరన్దేన్= యాచించితిని, (ఏమన) శేత్తిల్= బురదలో, వాళై= వాలుగచేపలు, తుళ్ళుమ్= త్రుళ్ళిపడునట్టి, తిరువణ్వణ్డూర్= ఆ యూరిలో, ఉఱైయుమ్= నివసించువాడును, ఆత్తల్= దయ గల, ఆళిz= చక్రము, అమ్= అంద మైన, కై= హస్తమున గల,

అమరర్ పెరుమానై= నిత్యసూరినాథుని, కణ్డు= సేవించి, మైయల్= (నా) భ్రమ, తీర్వతు= తీరునట్లు, ఒరువణ్ణమ్= ఒకవిధమగు, మాత్తమ్= బదులు మాటను, కొణ్డు= తెచ్చి, అరుళీర్= పల్కుడు,

వివ : ఓ పికములారా! తిరువణ్వణ్డూర్‌లో నున్న దయావంతుడగు సర్వేశ్వరునకు నామాట చెప్పి దాని కాయన చెప్పు సమాధానము తీసికొనివచ్చి నన్ను బ్రదికింపుడు,

విశే : రామాయణగానము చేసిన వాల్మీకి కోకిలము ప్రసంగవశమున స్మరణకు రాక తీరదు.

శ్లో. కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్,
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకికోకిలమ్.॥

కవితాశాఖ నారోహించి మధురమధురముగా రామనామ మాలాపించు ఆ వాల్మీకి కోకిలకు మన నమస్సుమనస్సులు.

7. ఒరు వణ్ణమ్ శెన్ఱు పుక్కెన కొక్కన్ఱురై యొణ్ కిళియే
శెరువొణ్ పూమ్బొzళిల్ శూళ్z శెక్కర్‌వేలై త్తిరువణ్వణ్డూర్
కరువణ్ణమ్ శెయ్యవాయ్ శెయ్యకణ్ శెయ్యకై శెయ్యకాల్
శెరువొణ్ శక్కరమ్ శఙ్గడై యాళమ్ తిరున్దకణ్డే

టీక : ఒణ్= అందమగు, కిళి= ఓ చిలుకా, శెరు= కలహము ప్రేరేపించు, ఒణ్= అందమగు, పూ+పొళిల్= పూల తోటలచేత, శూళ్= చుట్టువారుకొన్న, శెక్కర్= పుప్పొడిచేనెర్రని, వేలై= సముద్రతీరముగల, తిరువణ్వణ్డూర్= ఆనగరిలో, ఒరువణ్ణమ్= ఒక విధముగా, శెన్ఱు= వెళ్ళి, పుక్కు= ప్రవేశించి, కరువణ్ణమ్= నీలవర్ణమును, శెయ్య= ఎఱ్ఱని, వాయ్= అధరమును, శెయ్య= ఎఱ్ఱని, కణ్= నేత్రములును, శెయ్య= ఎఱ్ఱని, కై= కరములును, శెయ్య= ఎఱ్ఱని, కాల్= శ్రీచరణములును, శెరు= యుద్ధోన్ముఖమై, ఒణ్= అంద మగు, శక్కరమ్= సుదర్శనమును, శఙ్గు= పాంచజన్యమును, అడైయాళమ్= (వానికి) చిహ్నములగు వీనిని, తిరువు= స్పష్టముగా, కణ్డు= చూచి, ఎనక్కు= నాకొరకై, ఒన్ఱు= ఒకమాట, ఉరై= పలుకుము.

వివ : ఓ చిలుకా! చక్కని పుష్పఫలభరితము లగు తోటలతోను, పుప్పొడి దట్టముగా పరచబడినసముద్ర తీరముతోను, రమణీయమగు తిరువణ్వణ్డూరుకు వెళ్ళి అట నతి సుందరము లగు స్వామివారి దివ్య నీలదేహమును, ఈషద్రక్తవర్ణరంజితములై, ప్రేక్షకులకు కనువిందు గొలుపు బింబాధరమును, నేత్రకరపాదాదులను సేవించి ఆయన ధరించిన శంఖచక్రాది దివ్యాయుధ దర్శనముచే సంతృప్తిగని నా మాట వారికి విన్నవింపుము.

8. తిరున్దక్క ణ్డెన క్కొన్ఱురైయా యొణ్ శిఱు పూవాయ్,
శెరున్ది వాళzల్ మకిzళ్ పున్నై శూళ్తణ్ తిరువణ్వణ్డూర్,
పెరు న్తణ్డామరైక్కణ్ పెరునీణ్ముడి నా త్తడన్దోళ్,
కరు న్దణ్మాముకిల్‌పోల్ తిరుమేని యడికళైయే.

టీక : ఒణ్= అంద మగు, శిఱు= చిన్న, పూవాయ్= ఓలేజిలుకా, శెరున్ది= ఆ పేరుగల వృక్షములతోను, నాళzల్= ఇరుగుడు చెట్లతోను, మకిళ్z= పొగడచెట్లతోను, పున్నై= పొన్నవృక్షములతోను, శూళ్z= చుట్టబడిన, తణ్= చల్లని, తిరువణ్వణ్డూర్= అను ఆయూరనున్న, పెరు= మిక్కిలి, నీళ్= పొడ వగు, ముడి= కిరీటమును, తడమ్= విశాల మగు, నాల్‌తోళ్= చతుర్భుజములును, కరు= శ్యామమై, తణ్= చల్లని, మాముకిల్‌పోల్= మహామేఘమును పోలిన, తిరుమేని= దివ్యదేహము గల, అడికళై= స్వామిని, తిరున్ద= చక్కగా, కణ్డు= సేవించి, ఎనక్కు= నా విషయమై, ఒన్ఱు= ఒక (మాట), ఉరైయాయ్= పల్కుము.

వివ : ఓ బాలశుకమా! నీ వతిభోగ్య మగు తిరువణ్వణ్డూరి కేగి యట చతుర్భుజుడై నీలఘనవిగ్రహుడై దీర్ఘనేత్రకిరీటాదులను ధరించి వేంచేసియున్న సర్వేశ్వరుని పొడగని వానికి నావిరహబాధ విన్నవింపుము.

9. అడికళ్ కైతొఴుz తలర్మే లశైయు మన్నణ్గాళ్,
విడివై శఙ్గొలిక్కుమ్ తిరువణ్ వణ్డూరుఱైయుమ్,
కడియ మాయన్దన్నై కణ్ణనై నెడుమాలై క్కణ్డు,
కొడియ వల్వినైయేన్ తిఱఙ్గూఱుమిన్ వేఱు కొణ్డే.

టీక : అలర్మేల్= పూవులమీద, అశైయుమ్= సంచరించు, అన్నఙ్గాళ్= హంసలారా, విడివై= ఉదయకాలసూచక మగు, శఙ్గు= శంఖము, ఒలిక్కుమ్= ఘోషించునట్టి, తిరువణ్వణ్డూర్= తిరువణ్ వండూరులో, ఉఱైయుమ్= నివసించుచున్న, కడియ= (నన్నెడబాసిన) క్రూరుడై, మాయన్తన్నై= వంచకుడై, కణ్ణనై= కృష్ణుడై (యవతరించినవాడై)న, నెడుమాలై= గొప్ప మహిమగల సర్వేశ్వరుని, కణ్డు= చూచి, అడికళ్= శ్రీచరణముల మీద, కైతొఴుzతు= అంజలి చేసి, కొడియవల్= మిక్కిలి క్రూర మైన, వినైయేే= పాపముగల నాయొక్క, తిఱమ్= ప్రకారమును, వేఱుకొణ్డు= ఏకాంతమున, కూఱుమిన్= చెప్పుడు,

వివ : ఓయంచలారా! నన్నెడబాసి బాధించుచుండు కఠినహృదయుడు మహావంచకుడు అగు సర్వేశ్వరుని శ్రీపాదములపై బడి ఏకాంతమున నాదుఃఖము విన్నవింపుడు.

10. వేఱు కొణుమ్మై యానిరన్దేన్ వెఱి వణ్డివఙ్గాళ్,
తేఱునీర్ పమ్బై వడపాలై త్తిరువణ్వణ్డూర్,
మాఱిల్ పోరరక్క న్మతిళ్ నీఱెళః చ్చెత్తుకన్ద,
ఏఱు శేవకనా ర్కెన్నైయు ముళళెన్మిన్గళే.

టీక : వెఱి= పరిమళించు, వణ్డు+ఇనఙ్గాళ్= తుమ్మెదల గుంపులారా! యాన్= నేను, ఉమ్మై= మిమ్ము, వేఱుకొణ్డు= విలక్షణముగా తలచి, ఇరన్దేన్= యాచించితిని, తేర్= తేరుకొన్నట్టి, నీర్= జలము గల; పమ్బై= పంపానదియొక్క, వడపాలై= ఉత్తరతీరమందలి, తిరువణ్వండూర్= ఆయూర నుండువాడును, మాఱు+ఇల్= సాటిలేని, పోర్= యుద్ధ వీర్యము గల, అరక్కన్= రాక్షసుడగు రావణుని, మతిళ్= కోటను, నీఱు+ఎళ= బూది రేగునట్లు, శెత్తు= నశింపజేసి, ఉకన్ద= సంతోషించినవాడును, ఏఱు= వర్ధిల్లుచున్న, శేవకనార్క్కు= శౌర్యము గల సర్వేశ్వరునకు, ఎన్నైయుమ్= నన్నును, ఉళళ్= (నీ రక్ష్యకోటియం దీమె కూడ) కలదు, ఎన్మిన్గళ్= అని విన్నవింపుడు,

వివ : ఓ భృంగములారా! మీరు నాకార్యము శీఘ్రముగా సానుకూలముగా చేతు రని వేడుకొనుచున్నాను. పంపానదికి ఉత్తరమున నున్న యుద్ధవీరు డగు నాస్వామివద్ద కేగి నీరక్ష్యకోటిలో చేరిన యొక యింతి చాల బాధలలో నున్నదని విన్నవింపుడు.

11. మిన్కొళ్ శేర్ పురినూల్ కుఱళా యకల్ ఞాలఙ్కొణ్డ,
వన్కళ్వ నడిమేల్ కురుకూర్ చడకోపన్ శొన్న,
పణ్కొ శాయిరత్తు ళ్ళివై పత్తుమ్ తిరువణ్వణ్డూర్క్కు
ఇన్గొళ్ పాడర్ వల్లార్ మతనర్ మిన్నిడై యవర్కే.

టీక : మిన్కొళ్= మంచి తెలుపుతో, శేర్= (శరీరమున) చేరిన, పురినూల్= జన్నిదముతో, కుఱళాయ్= వామనబ్రహ్మచారియై, అకల్= విశాల మగు, ఞాలమ్= భూమిని, కొణ్డ= కైకొన్న, వన్ కళ్వన్= మహావంచకు డగు సర్వేశ్వరుని, అడిమేల్= శ్రీచరణవిషయముగా, కురుకూర్+శడకోపన్= కురుకాపురీశుడు నమ్మాళ్వారులు, శొన్న= ప్రసాదించిన, పణ్= పాడదగిన, ఆయిరత్తుళ్= వేయి పాశురములలో,

తిరువణ్వణ్డూర్క్కు= తిరువణ్వండూరును గూర్చిన, ఇన్కొళ్= మధురమై, పాడల్= పాశురములుగా నున్న, ఇవైపత్తుమ్= ఈపది గాథలను, వల్లార్= అభ్యసించువారు, మిన్= మెరపువంటి, ఇడైయవర్= నడుములు గల స్త్రీలకు, మతనర్= మన్మథునివంటివా రగుదురు.

వివ : వామనుడై వెళ్ళి బలిని మూడడుగులు నేల యాచించి త్రివిక్ర మావతారముతో దానిని కొలిచి గ్రహించినట్టి సర్వేశ్వరుని వాస స్థాన మగు తిరువణ్వండూరు విషయముగా నమ్మాళ్వారులు చెప్పిన యీ పది పాశురములను నేర్చుకొనువారు శ్రీవైష్ణవుల కానందము గల్గింతురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్
జీయర్ తిరువడికళే శరణమ్.

రెండవ దశకము

మిన్నిడై మడవార్కళ్

అవ : ఆళ్వారునాయకి తనవద్దకు వచ్చిన సర్వేశ్వరునిపై "నీవిచ్చటకు రావలదు, నీకిష్ట మైన స్త్రీల వద్దకు పొమ్ము" అని ప్రణయరోషము చూపుచున్నారు. (ఇదంతయు మానసానుభవము)

*1. **మిన్నిడై మడవార్కళ్ నిన్నరుళ్ శూడువార్ మున్బు నానతఞ్జువన్**
మన్నుడై యిలఙ్గై యరణ్ కాయ్న్ద మాయవనే,
ఉన్నుడైయ శుణ్డాయమ్ నానఱివన్, ఇనియతు కొణ్డా శెయ్వతెన్
ఎన్నుడైయ పన్దుమ్ కళzలుమ్ తన్దు పోకు నమ్బీ.

టీక : మిన్= మెరపువంటి, ఇడై= నడుముగల్గి, మడవార్కళ్= వినయసంపన్నులై, నిన్= నీ, అరుళ్= దయను, శూడువార్= ధరించు స్త్రీలయొక్క, మున్బు= ముందర, అతు= వారి తిరస్కారమునకు, నాన్= నేను, అఞ్జువన్= భయపడుదును, మన్నుడై= సమర్థ దగు రాజు గల, ఇలఙ్గై= లంకయొక్క, అరణ్= కోటను, కాయ్న్ద= నశింపజేసిన, మాయవనే= వంచకుడా, ఉన్= నీ, శుణ్డాయమ్= వంచనను, నాన్= నేను, అఱివన్= ఎరుగుదును, ఇని= ఇకమీద, అతుకొణ్డు= అకపటమును ప్రకటించి, శెయ్వతు= చేయ దగినది, ఎన్= ఏమి, నమ్బీ= ఓపూర్ణుడా, ఎన్నుడైయ= నాయొక్క, పన్దుమ్= బంతిని, కళzలుమ్= గచ్చకాయలను, తన్దు= ఇచ్చి, పోకు= పొమ్ము.

వివ : సర్వేశ్వరుడు ఆళ్వారునాయకి ప్రణయరోషమును చూచి ఆమెను రెచ్చగొట్టుట కామెబంతి తీసికొనెను. అపుడామె 'ఇదేమి పని' నీ ప్రియరాండ్రు చూచిన నీవు నాపై వ్యామోహము కలిగియున్నావని తలచి నీవద్దకురారు, అపుడు నీబాధ నేను చూడలేను. ఏకపత్నీవ్రతుడనని పల్కు నీమాయమాటలు నేను

నమ్మను, నాబంతి, గచ్చకాయలు నాకిచ్చి నీ యిచ్చవచ్చిన చోటి కేగుము" అని స్వామితో ననెను.

2. పోకు నమ్బీ యున్దామరై పురై కణ్ణిణై యుమ్ శెవ్వాయ్ ముఱువలుమ్,
ఆకులజ్గళ్ శెయ్య వళిzతక్కే నోత్తోమే యామ్,
తోక్కై మామయిలార్కళ్ నిన్నరుళ్ శూడువార్శెవియో శైవైత్తెళ
ఆకళ్ పోకవిట్టు క్కుళలూతుపో యిరున్దే

టీక : నమ్బీ= ఓ పూర్ణుడా! పోకు= పో, తామరైపురై= తామర పూవును బోలిన, కణ్+ఇణైయుమ్= కనుగవయు, శెమ్ వాయ్= ఎఱ్ఱని పెదవిమీద, ముఱువలుమ్= చిరునవ్వును, అకులజ్గళ్ శెయ్య= ఆకులపరచగా, యామ్= మేము, అళిzతర్క్కే= నశించుటకే, నోత్తోమ్= నోచినాము, తోక్కై= నెమలితోక (పింఛము) వలె, మా= మంచి, మయిలార్కళ్= కేశపాశము గల స్త్రీలు, విన్+అరుళ్= నీదయను, శూడువార్= ధరింతురు, (వారు) ఓశై= (వేణు) నాదమును, శెవివైత్తు= చెవినిడి, ఎళz= లేచివచ్చునట్లు, పోయ్= (నీవు) పోయి, ఇరున్దు= (వానివద్ద) ఉండి, ఆకళ్= ఆ(వు)లను, పోకవిట్టు= (దూరముగా) పోనిచ్చి, కుళల్= వేణువును, ఊతు= ఊదుము.

వివ : "ఓయీ, నీ పద్మనేత్రములు, ఎఱ్ఱని యధరమును, తెల్లని మందహాసమును చూపి నన్ను బాధింపకుము, నాకు నీ మొగము చూపక దూరముగా పొమ్ము" అని పలికి ఆళ్వారునాయకి తన మూతి త్రిప్పుకొని పెదవి విరచెను. అపుడు స్వామి 'నీ కొప్పు చాల అందముగా నున్నద'ని ఆమె ప్రణయరోషమును శమింపచేయుటకు పల్కెను. "నీ వెవరి కొప్పును చూచి మోహించితివో అక్కడికే పొమ్ము" అని యామె విసరికొట్టెను, "వా రెచ్చటనున్నారు" అని స్వామి అనెను. "నీవు దూరముగా నున్న గోవులను పిలుచుటకు చేయునట్లుగానే వేణుగానము చేసిన చాలు, వారు అభిసారికలు వచ్చినట్లు పరుగిడి నీవద్దకే వత్తురు" అని యామె సమాధానమిచ్చెను.

విశే : శ్రీకృష్ణుని వేణునాదమును విన్న గోవులస్థితి యీ పద్యమున సుమనోహరముగా చిత్రితము.

మ. మమతన్ మోములు మీది కెత్తికొని రోమంథంబు సాలించి హృ
త్కమలాగ్రంబున దృష్టి నిల్పి మురళీగానామృత శ్రేణి క
ర్ణములం జొక్కుచు మేత మాని గళితానందాశ్రులై చిత్రితో
వమలై గోవులు సూచుచున్న వదిగో పద్మాక్షి! వీక్షించితే!

(ఆంధ్రమహాభాగవతము)

3. పోయిరున్దు నిన్పుళ్ళువ మఱియాతవ ర్కురై నమ్బీ, నిన్ శెయ్య
వాయిరు జ్గనియు జ్గణ్గళుమ్ విపరీత మిన్నాళ్,
వేయిరు న్దడన్దోళినా రిత్తిరువరుళ్ పెఱువా రెవర్కొల్,
మాయిరుజ్గడలై క్కడైన్ద పెరుమానాలే.

టీక : నమ్బీ= ఓ పూర్ణుడా!, మా= అగాధమై, ఇరు= విశాలమగు, కడలై= సముద్రమును, కడైన్ద= చిలికిన, పెరుమానాలే= గొప్పవాడ వగు నీచే, ఇత్తిరు= ఇట్టి శ్లాఘ్య మగు, అరుళ్= దయను, పెఱువార్= పొందదగినవారై, వేయ్= వెదురువలె, ఇరు= బలిసి, తడమ్= పొద వగు, తోళినార్= భుజములుగల యింతులు, ఎవర్ కొల్= ఎవరో? పోయ్= (వారి వద్దకే) పోయి, ఇరున్దు= ఉండి, నిన్= నీ, పుళ్ళువమ్= కట్నమును, అఱియాతవర్క్కు= ఎరుగని యా మగువలకు, ఉరై= (నాతో చెప్పు మాటలు) చెప్పుము, నిన్= నీ, శెయ్య= ఎఱ్ఱని, వాయ్= పెదవియను, ఇరు= పక్వమైన, కని= ఫలమును, కణ్కళుమ్= కన్నులును, ఇన్నాళ్= ఈ దినములలో, విపరీతమ్= విజాతీయముగనున్నవి.

వివ : "వేణునాదము నాకు స్వాభావికము. అది స్త్రీలను పిలుచుటకు గాదు" అని స్వామి యనెను, అపుడామె "నీ కపట స్వభావము నెరుగనివారు నీమాటలు నమ్ముదురేమోగాని నేను నమ్మను. ఎవరిని నీవు మోహించినావో

గదా? పాపము, నీ శరీర మెట్లెండి పోవుచున్నదో! నీ వింతగా మోహించిన యా యదృష్టవతు లగు సుందరాంగు లెవరోగదా" అనుచున్నది.

4. ఆలి నీలిలై యేళుzలత ముణ్డన్ఱు నీకిడన్దాయ్ ఉన్ మాయజ్గళ్
మేలైవానవరు మఱియా రిని యెమ్బరమే,
వేలినే ర్తడజ్గణ్ణినా ర్విళైయాడు శూళzలై చ్చూళzవే నిన్ఱు,
కాలి మేయ్క్కవల్లా యెమ్మై నీకళzఱేలే.

టీక : అన్ఱు= నాడు, ఏళుz కమ్ = సప్తలోకములను, ఉణ్ణు= మ్రింగి, ఆలిన్= మఱ్రిచెట్టు యొక్క, నీళ్= పొడవగు, ఇలై= ఆకుమీద, నీ= నీవు, కిడన్దాయ్= పవ్వళించినావు, ఉన్+మా యజ్గళ్= నీమాయలు, మేలై= పైనున్న, వానవరుమ్= నిత్య సూరులును, అఱియార్= ఎరుగరు, ఇని= ఇక, ఎన్వరమే= నాకు తెలియశక్యమా?, వేలినేర్= ధనస్సుతో సమానమై; తడమ్= విశాలమగు, కణ్ణినార్= కన్నులు గల స్త్రీలు, విళై యారుమ్= క్రీడించుచున్న, శూళzలై= ఇసుక గుట్టలను, శూళzవే= చుట్టుకొనియే, నిన్ఱు= ఉండి, కాలి= గోవులను, మేయ్క్కవల్లాయ్= మేపిన చతురుడా!, నీ= నీవు, ఎమ్మై= మమ్ము, కళzఱేల్= క్రూరముగా మాట్లాడకుము.

వివ : "నే నాలకాపరిగా ఇచటికి వచ్చినాను. అంతేకాని స్త్రీలతో సరసోక్తు లాడుటకు కాదు" అని స్వామిపలికెను. అందుకామె – "ఓయీ, మహాప్రళయవేళలో సప్తకోలముల నారగించి అమాయకుని వలె చిన్న వటదళమున పవ్వళించిన యఘటిత ఘటనా సమర్థుడవు నీవు? నీ టక్కుటమార గజకర్ణగోకర్ణ విద్యలు నిత్యసూరులకు గూడ నగోచరములు గదా? అవి నాకెట్లు తెలియును? గోవులను మేపుటకే నిజముగా నీవిచటికి వచ్చినచో స్త్రీలు నడయాడు ప్రదేశమేకాని మరొకచోటు నీకు దొరకలేదా? ఇట్టి అబద్దపు మాటలతో మమ్ము బాధింపకుము.

5. కళzఱేల్ నమ్బీయున్ కై తవ మ్మణుమ్ విణ్ణుమ్ నన్గఱియుమ్,
తిణ్ శక్కర
నిళఱు తొల్వడైయా యున క్కొన్ఱుణర్తువ న్నాన్,
మళzఱు తేన్మొళిzయార్కళ్ నిన్నరుళ్ శూడువార్
మనమ్వాడి నిఱ్క, ఎమ్
కుళzరు పూవైయొడు జ్కిళియోడుమ్ కుళzకేలే.

టీక : నమ్బీ= పూర్ణుడా!, కళఱేల్= అబద్ధాలతో నన్ను వేధింపవద్దు, ఉన్కైతవమ్= నీ కపటమును, మణ్ణుమ్= భూలోకవాసులును, విణ్ణుమ్= ఊర్ధ్వలోకవాసులును, నన్గు= చక్కగా, అఱియుమ్= ఎరుగుదురు, తిణ్= దృఢ మగు, శక్కరమ్= సుదర్శన మను, విళzఱు= (నీప్రతిజ్ఞ) నడపునట్టి, తొల్= తొలిదగు, పడైయాయ్= ఆయుధము దాల్చినవాడా, ఉనక్కు= నీకు, నాన్= నేను, ఒన్ఱు= ఒక మాట, ఉణర్త్తువన్= బోధింతును, మళzఱు= నవీన మగు, తేన్= తేనెవంటి, మొళిzయార్కళ్= పలుకులు గలవారె, నిన్= నీ, అరుళ్= దయను, శూడువార్= ధరించు స్త్రీలు, మనమ్ వాడి నిఱ్క= హృదయము వాడిపోయి (శిథిలమై) యుండగా, ఎమ్= మా, కళఱు= అస్పష్టముగ పలుకునట్టి, పూవైయొడుమ్= చిన్ని చిలుకతోను, కిళి యోడుమ్= పెద్ద చిలుకతోను, కుళzకేల్= క్రీడింపకుమా!

వివ : ఓయీ, సత్యసంధుడ నవి మాయమాటలు పలికి నన్ను వేధింపకుము. నీకపటము అందరు ఎరిగినదే. దానికి పగలును రాత్రిగా చేసిన నీసుదర్శనచక్రమే సాక్షి. ప్రియురాంద్రు చూచుచుండగా నీవు నాచిలుకతో మాట్లాడినచో నీవు నాపై మరులుకొనియున్నావని వారు భావించి బాధపడుట కవకాశము కలుగును. అట్లు జరుగకుండవలెనన్న నా చిలుకతో మాట్లాడకుము.

6. కుళzకి యెజ్గళ్కుళzమణ న్గొణ్డు కోయిన్మై శెయ్తు కన్మ మొన్ఱిల్లై,
కుళzకి యామిరుప్పో మ్బరమే యిత్తిరువళ్రుకళ్,

అళzకియా రివ్వులకు మూన్టుక్కుమ్ తేవిమై తకువార్ వలరుళర్,
కళzక మేతేల్ నమ్బీ యునక్కు మిళైతే కన్మమే.

టీక : కుళzకి= శృంగారమందహాసాదులచే మమ్ము మోహింపజేసి, ఎజ్గళ్= మాయెుక్క, కుళమణన్= బొమ్మను, కొణ్డు= కొనివచ్చి, కోయిన్మై= అక్రమవ్యాపారములు, శెయ్తు= చేసి (నందున), కన్మమ్ ఒన్టు= ఒక ప్రయోజనమును, ఇల్లై= లేదు, యామ్= మేము, పళzకి+ఇరుపోమ్= (మీతో) సహవాసము చేసి యున్నాము, ఇత్తిరు= ఇట్టి విలక్షణము లగు, అరుళ్కళ్= దయగల (నీ పనులకు), పరమే= (మేము) విషయభూతులమా? ఇవ్వులకుమ్= ఈలోకములో, మూన్టుక్కుమ్= మూటికిని, తేవిమై= పట్టమహిషి పదవికి, తకువార్= తగిన, అళzకియార్= సౌందర్యవతులు, పలర్= పలువురు, ఉళర్= కలరు, నమ్బీ= ఓపూర్ణుడా! కళzమ్= (మా) సమూహమున, ఏతేల్= ప్రవేశింపకుము, ఉనక్కుమ్= నీకును, కన్మమ్= ఈ పని, ఇళతు= బాల్యచేష్ట (వంటిదే గదా!)

వివ : ఓయీ, వంచకుడా! మందహాసాదులతో మమ్ము మోహపెట్టి మాబొమ్మలు తీసికొనుటచే నీకేమి లాభము? నీసంగతి యిదివరకే మాకు కొట్టిన పిండి. ఈ పరిహాసములు నీపట్టమహిషులవద్ద మాత్రమే చేయదగినవి. మమ్ములను చెనకరాకుము, మర్యాదగా నీదారి చూచి కొనుము.

7. **కన్మ మన్టెజ్గళ్కైయి ల్పావై పఱిప్పతు, కడల్ ఞాలముణ్డిట్ట**
నిన్మలా నెడియా యునక్కేలుమ్పిళైzపిళెzయే,
వన్మమే శొల్లి యెమ్మై నీవిళైయాడుతి యతు కేట్కి లెన్నైమార్
తన్మ పావ మెన్నా రొరు నాన్టు తడి పిణక్కే.

టీక : ఎన్గళ్= మా, కైయిల్= చేతిలోని, పావై= బొమ్మను, పఱిప్పతు= అపహరించుట, కన్మమే+అన్టు= మంచిపనికాదు, కడల్= సాగరావృత మగు, ఞాలమ్= భూమిని, ఉణ్డిట్ట= ఆరగించిన, నిర్మలా= పరిశుద్ధుడా!, నెడియాయ్= గొప్పవాడా, ఉనక్కేలమ్= నీవు చేసినను, పిళెz= తప్పు, పిళైzయే= తప్పే(సుమీ), వన్మమ్= మర్మములను, శొల్లి= చెప్పి, ఎమ్మై= మమ్ముద్దేశించి, విళైయాడుతి= ఆడుచున్నావు, ఎన్నైమార్= నాసోదరులు, అతు= దానిని, కేట్కిల్= విన్నచో, ఒరునాన్టు= ఒక దినము, తడి= కఱ్ఱతో, పిణక్కు= దెబ్బలాడినట్లగును.

వివ : ఓయీ! మాచేతిలోని బొమ్మను నీవు కాజేయుట తగదు. నీవెంత గొప్పవాడ వైనను నీవు చేసెడి అన్యాయములు మాత్రము న్యాయములు కావు. అవి మేమెంత మాత్రము సహింపలేము. మాగోప్య విషయములు నీవు ముచ్చటించుచుండగా మాయన్నదమ్ములు వినుట సంభవించినచో నీకు బడితెపూజ తప్పని సరిగా జరుగును. ఆపై నీయిష్టము.

8. **పిణక్కి యావైయుమ్ యావరుమ్ పిళైzయామల్ పేతిత్తుమ్**
పేతియాతతోర్
కణక్కిల్ కీర్తివెళ్ళ క్కతిర్ఞానమూ ర్తియినాయ్,
ఇణక్కి యెమ్మై యెమ్తోళిzమార్విళైయాడప్పోతుమి నెన్నప్పోన్దోమై,
ఉణక్కి నీవళైత్తా లెన్శొల్లారుకవాతవరే.

టీక : యావైయుమ్= సమస్తమగు అచేతనములను, యావరుమ్= అన్ని చేతనములను, పిణక్కి= (ప్రళయమున) తనలో చేర్చి కొని, పిళైzయామల్= (ఒకరి కర్మఫలము మరొకరికి) మారిపోకుండ, పేతిత్తుమ్= సృష్టించియు, పేతియాతతు= (అవి) అంటకుండ, ఓర్= సాటిలేని, కణక్కు+ఇల్= లెక్కలేని, కీర్తివెళ్ళమ్= కీర్తి సముద్రము గలవాడవై, కతిర్= ప్రకాశించు, ఞానమూర్తియినాయ్= జ్ఞానమూర్తీ!, ఎమ్మై= మమ్ము, తోళిzమార్= మాచెలులు, ఇణక్కి= వనవిహారాశ కల్గించి, విళైయాడ+పోతుమిన్= విహరింతము రండు, ఎన= అని చెప్పుటచే, పోన్దొమై= వచ్చిన మమ్ము, నీ= నీవు, ఉణక్కి= నిర్బంధించి, వళైత్తాల్= అడ్డగించినచో, ఉకవాతవర్= ఇది సహింపలేనివారు, ఎన్శొల్లార్= ఏనింద మనపై వేయరు? (అన్ని నిందలు ఆరోపింతురు).

వివ : చరాచరాత్మక సర్వప్రపంచమునకు సృష్టిసంహారకర్త యను కీర్తి నార్జించుకొన్న నిర్మలజ్ఞానస్వరూపుడ వగు నీవిప్పుడు మాత్రోవ కవరోధము కల్గించి యిట్లు బాధించుట న్యాయమా? దీనిని ఏ స్త్రీ లయిన చూచిన నీయందు దోషారోపణ చేసి నీకీర్తికి మచ్చ తేకమానరు. కాన దారి విడువుము.

9. ఉకవైయాల్ నెఞ్జ ముళ్ళురుకి యున్దామరైత్తడఙ్గ ణ్వ్విళిzకళిన్,
అకవలై ప్పడుప్పా నళిzత్తాయున్ తిరువడియాల్,
తకవు శెయ్తిలై యెజ్గళ్శి త్తిలుమ్ యామడు శిఋశోఋ జ్గణ్డని≡,
ముకవొళి తికళz ముఋపల్ శెయ్తు నిన్టిలైయే.

టీక : ఉకవైయాల్= ప్రీతిచే, నెఞ్జమ్= హృదయము, ఉళ్+ఉరుకి= లోలోన కరగిపోయి, ఉన్= నీ, తామరై= తామర పూవువంటి, తడమ్= విశాల మగు, కణ్= నేత్రములయొక్క, విళికళ్z= చూపులనెడి, వలై= వలలో, ఆకప్పడుప్పాన్= చిక్కించుకొనుటకై, ఎజ్గళ్= మా, శిత్తిలై= చిన్న ఇంటిని (బొమ్మరిల్లును), యామ్= మేము, అడు= పచనము చేసిన, శిఋశోఋమ్= గుజ్జెన గూండ్లను, కణ్డు= చూచి, నిన్ముకమ్= నీముఖమున, ఒళి= కాంతి, తికళz= ప్రకాశించునట్లు, ముఋవల్శెయ్తు= మందహాసము చేసి, నిన్టిలై= నిలువక, ఉన్తిరువడియాల్= నీ శ్రీపాదములచే, అళిzత్తాయ్= తన్ని వేసితిని, తకవు= దయ, శెయ్తు+ఇలై= చేయక (చూపక) పోతివి.

వివ : ఓయీ, మేము నిన్ను చూచునట్లు ముందుగా ఒక ఉపాయము పన్నినావు. ఇసుకతో మేము కట్టుకొన్న యిండ్లను పాడుచేసినచో మేము కోపముతో నిన్ను చూతు మని, అపుడు నీకటాక్షముచే మమ్ము వశపరచుకొనవచ్చు నని నీవీపని చేసినావు. కాననే మాయాటను చూచి సంతసించుటకు మారుగా నిర్దాక్షిణ్యముగా మాబొమ్మరిండ్లు కూలద్రోసి నావు. ఇది మంచి పని కాదు.

10. విన్టిలజ్గు ముడియినా యిరుపత్తోర్కా లరశుకళై కట్ట,
వెన్టినీళ్ మళుzవా వియన్ఞాల మున్పడైత్తాయ్,

ఇన్టివ్వాయర్కులత్తై వీడుయ్యత్తోన్టియ కరుమాణి క్కచ్చుడర్
నిన్టన్నాల్ నలివే పడువో మెన్టు మాయ్చ్చియోమే.

టీక : నిన్టు= నిలచి, ఇలజ్గు= ప్రకాశించు, ముడియినాయ్= కిరీటము గలవాడా!, ఇరుపత్తోర్కాల్= ఇరువదియొక్కమారు, అరశు= రాజులను, కళైకట్ట= నిర్మూలించిన, వెన్టి= జయశీల మగు, నీళ్= పొడ వగు, మళుzవా= గొడ్డలిగల స్వామీ, వియల్= విశాలమగు, ఞాలమ్= భూమిని, మున్= మునుపు, పడైత్తాయ్= సృష్టించినవాడా!, ఇన్టు= ఇప్పుడు, ఇ+ఆయర్కులత్తై= ఈగోపకులమును, వీడుయ్య= ఉజ్జీవింపజేయుటకై, తోన్టియ= అవతరించిన, కరుమాణిక్కమ్+శుడర్= నీలమాణిక్యమువంటి కాంతి గల స్వామీ! నిన్టన్నాల్= నీచేత, ఆయ్చ్చియోమ్= గోపికల మగు మేము, ఎన్టుమ్= ఎల్లప్పుడును, నలివే= ఉపద్రవమునే, పడువోమ్= పొందుచున్నాము.

వివ : దివ్యకిరీటాది పరిశోభితుడ వగు స్వామీ! నీశౌర్యకారుణ్య వాత్సల్యాదిగుణములచే ముందు మమ్ము వశపరచుకొన్నావు. పరశురాముడవై యిరువదియొక్కమారు క్షత్రియులను నుగ్గు చేసినావు. తర్వాత మమ్మిప్పుడిట్లు నీనుండి దూరము చేసినావు. ఈ విధముగా మమ్ము బాధించుట నీకెంత మాత్రమును తగదు.

విశే : ఇట పరశురామావతారము వివరించు నీపద్యము ప్రస్తుతము.

చ. ఇరువదియొక్కమాఱు ధరణీశుల నెల్ల వధించి తత్కళే
బరరుధిరప్రవాహమునఁ బైతృక తర్పణ మొప్పఁజేసి భూ
సురవరకోటికిన్ ముదము సొప్పడ భార్గవరామమూర్తివై
ధరణి నొసంగి తీవె కద దాశరథీ! కరుణాపయోనిధీ!

– దాశరథీశతకము

***11. ఆయ్చ్చి యాకియవన్నైయా లన్ఱు వెణ్ణెయ్‌వార్త్తైయుళ్ శీత్త ముణ్ణళుz,**
కూత్తవప్పన్ఱన్నై క్కురుకూర్ చ్చడకోపన్
ఏత్తియ తమిళ్zమాలై యాయిరత్తుళ్ళివైయు మోర్ప త్తిశైయొడుమ్,
నాత్తన్నాల్ నవిల వురైప్పా ర్కిల్లై నల్కురవే.

టీక : ఆయ్చ్చి+అకియ= గోపికయైన, అన్నైయాల్= తల్లి యశోదనే, అన్ఱు= అప్పుడు, వెణ్ణెయ్‌వార్త్తై+ఉళ్= నవ నవనీతము (దొంగిలించిన) మాట వచ్చినపుడు, శీత్తమ్+ఉణ్ణు= కోపింపబడి, అళుzకూత్త= ఏడ్చుచు నృత్యము చేయునట్లాడుచున్న, అప్పన్‌తన్నై= స్వామి యగు కృష్ణునిగూర్చి, కురుకూర్+శడకోపన్= కురుకాధిపతి నమ్మాళ్వారులు, ఏత్తియ= స్తుతించిన, తమిళ్zమాలై= ద్రావిడశబ్దసందర్భరూపము లగు, అయింత్తుళ్= వేయిలో, ఓర్= సాటిలేని, ఇవైపత్తుమ్= ఈ పదియును, ఇశైయొడు= మంచి రాగముతో, నాత్తన్నాల్= నాలుకతో, నవిల= ఆదరముతో, ఉరై ప్పార్క్కు= అనుసంధించువారికి, నల్కురవు= (భగవదలాభము అను) దారిద్ర్యము, ఇల్లై= లేదు.

వివ : కృష్ణుడు వెన్నదొంగిలించుట మొదలగు దుశ్చేష్టలు చేయగా తల్లి ఆతని కోపించి మందలించెను. అపు డాబాలు డేడ్చుచునే నా పనులు చేయలేదని ఇంట నలుమూలలను చిందులు త్రొక్కెను, అట్టి మాయలమారి యగు శ్రీకృష్ణుని విషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన సహస్రగీతిలోని ఈ పదిపాటలను శ్రద్ధగా పాడుకొనువారు భగవద్గుణానుసంధాన సౌభాగ్యమును పుష్కలముగా బడయగలరు.

విశే : శ్రీకృష్ణుని దుడుకుచేష్టలను వర్ణించు నీపాశురము ప్రవంగోచితము.

పా. వల్లాయిరవ రివ్వూరిల్ పిళ్ళైకళ్ తీమైకళ్ శెయ్‌వార్
ఎల్లా ముస్మేన్ఱి ప్పోరా తెమ్బిరాన్ నీయిఙ్గేవారాయ్;

నల్లార్‌కిళ్ వుళ్ళరై నిన్హాయ్ ఞానచ్చుడరే ఉ≡మేని
శొల్లార వాళ్zత్తి నిన్ఱేత్తి చ్చొప్పడ క్కాప్పిడవారాయ్.

– పెరియాళ్వార్ తిరుమొళి.

సాత్త్వికులకు నెల వైన శ్వేతాద్రిక్షేత్రమున నివసించుస్వామీ, జ్ఞానప్రభావిలసితుడ వగు గోపాలచూడామణీ! ఈవ్రేపల్లెలో చిలిపిచేష్టలు చేయు బాలకులు వేనకువేలుగా నుందురు. వారు తమచేష్టలను నీపై నారోపించు నంతటి గడుసువారు కాన వారి మైత్రి వీడుము. నేను నీకు దీపరక్ష నిడి మంగళాశాసనము చేతును. ఆ చిలిపిబాలుర స్నేహము వీడి రమ్ము.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

నల్కురవుమ్శెల్వుమ్

అవ : భగవద్విరహార్త యగు ఆళ్వార్నాయకి తిరువణ్ణకర్లో విజయంచేసి యున్న స్వామివారి గుణసంపద ననుభవించుచున్నారు.

*1. **నల్కురవుమ్ శెల్వమ్ నరకుమ్ శువర్క్కముమాయ్**
వెల్పకైయుమ్ నట్పుమ్ విడము మముతముమాయ్,
పల్వకై యుమ్ పరన్ద పెరుమా నెన్నైయాళ్వానై,
శెల్వమ్మల్కు కుడి త్తిరువిణ్ణకర్ కణ్డేనే.

టీక : నల్కురవుమ్= దారిద్ర్యమును, శెల్వమ్= సంపదను, నరకుమ్= నరకమును, శువర్క్కముమ్= స్వర్గమును, ఆయ్= (వీనిని విభూతిగా) గలవాడై, వెల్= జయశీలమగు, పకైయుమ్= ద్వేషమును, నట్పుమ్= స్నేహమును, విడముమ్= విషమును, అముతముమ్= అమృతమును, ఆయ్= (వీనిని విభూతిగా) కలవాడై, పల్వకైయుమ్= (ఇట్లు) అనేక విధములుగా, పరన్ద= వ్యాపించిన, పెరుమాన్= స్వామియై, ఎన్నై ఆళ్వానై= నన్ను దాసునిగా చేసికొన్న సర్వేశ్వరుని, శెల్వమ్= సంపత్తును, మల్కు= అతిశయించియున్న, కుడి= కుటుంబము గల, తిరువిణ్ కర్= తిరువిణ్ణకర్ అను దివ్య క్షేత్రమున, కణ్డేనే= సేవించితిని.

వివ : దారిద్ర్యము – సంపద; నరకము – స్వర్గము, ద్వేషము – స్నేహము; విషము– అమృతము మొదలగు వానిని తన విభూతిగా గలిగి అనేక విధములుగా వ్యాపించియున్నవాడు శ్రియఃపతి సర్వేశ్వరుడు. ఆయన ఒక్కని దాస్యమునకు మాత్రమే నేను కట్టుబడియున్నాను. ఆ స్వామి నన్ను కటాక్షించుటకు మాత్రమే తిరువణ్ణకర్లో వేంచేసి యున్నాడు.

శ్లో. "యద్య ద్విభూతిమ త్సత్వం శ్రీమదూర్జిత మేవవా,
తత్తదే వావగచ్ఛ త్వం మమ తేజోఽంశసంభవమ్."

శ్లో. "అథవా బహునైతేన కిం జ్ఞాతేన తవానఘ,
విష్టభ్యాఽహ మిదం కృత్స్న మేకాంశేన స్థితో జగత్."

అర్జునునితో గీతాచార్యు డనుచున్నాడు. ఈ జగత్తున విభూతి మయము శ్రీమంతము ఊర్జితము అగు సత్యవేది గలదో అది యంతయు నాతేజోంశసంభవమే అవి తెలిసికొనుము, అయినను పెక్కుమాట లేల? ఈ సర్వజగత్తును ఏకాంశముతో నేను వ్యాపించియున్నాను.

2. **కణ్డవిమ్బమ్ తున్బమ్ కలక్కజ్గళుమ్ తేత్తము మాయ్,**
తణ్డముమ్ తణ్మైయుమ్ తళzలుమ్ నిళzలు మాయ్,
కణ్డుకొళ్త ఱ్కరియ పెరుమానెన్నైయాళ్వానూర్,
తెణ్డిరై ప్పునల్ శూళ్z తిరువిణ్ణకర్ నణ్ణకరే.

టీక : కణ్డ= ప్రత్యక్షమయిన, ఇన్బమ్= సుఖమును, కున్బమ్= దుఃఖమును, కలక్కజ్గళుమ్= మనోవికారములును, (ఇష్టప్రాప్తిచే గలిగిన) మనోనైర్మల్యమును, ఆయ్= వీనిని విభూతిగా గల వాడును, తణ్డముమ్= దండ (కోప) మును, తణ్మైయుమ్= అనుగ్రహమును, తళzలుమ్= అగ్నియు, నిళzలుమ్= నీడయు, ఆయ్= విభూతిగా గలవాడును, కణ్డుకొళ్తఱ్కు= తెలిసికొనుటకు, అరియ= దుర్లభుడును, పెరుమాన్= సర్వాధికుడును, ఎన్నై= నన్ను, ఆళ్వానై= దాసురాలినిగా చేసికొన్నవాడు నగు సర్వేశ్వరునికి, తెన్= నిర్మలమై, తిరల్= అలలు రేగుచున్న, పునల్= నీటిచే, శూళ్= చుట్టబడిన, తిరువిణ్నకర్= అను పేరుగల, నల్= మంచి, నకర్= నగరము, ఊర్= నివాసముగ నున్నది.

వివ : సుఖము–దుఃఖము, మనోవికారము, మనోనైర్మల్యము – వీనిని విభూతిగా కలవాడు మాధవుడు. కోపము – అనుగ్రహము, అగ్ని – నీడ – వీనిని విభూతిగా గల వాడును ఆయనయే. వాచామగోచరుడు, సర్వస్మాత్పరుడు, నాచే దాస్యముగొనువాడునునగు ఆ సర్వేశ్వరునకు నివాస మగు నిర్మలజలములు గల సరస్సులతో నొప్పారు తిరువణ్ణకర్ పట్నము శ్లాఘ్యతరము.

3. నకరముమ్ నాడుకళుమ్ ఞానముమ్ మూడము మాయ్,
నికరిల్ శూళ్zశుడరా యిరుళాయ్ నిలనాయ్ విశుమ్బాయ్,
శికర మాడజ్ఞల్ శూళ్z తిరువిణ్ణకర్ చ్చేర్న్దపిరాన్,
పుకర్కొళ్ కీర్ త్తియ ల్లాలిలె యావర్క్కుమ్వుణ్ణియమే.

టీక : నకరముమ్=పట్నమును, నాడుకళుమ్= దేశములును, ఞానముమ్= జ్ఞానమును, మూడముమ్= మూఢత్వమును, ఆయ్= వీనిని విభూతిగా గలిగి, వికర్+ఇల్= సాటి లేనిదై, శూళ్z= వ్యాపించియున్న, శుడరాయ్= ప్రకాశమును విభూతిగా గలవాడై, పలవాయ్= భూమిని విభూతిగా గలవాడై, విశుమ్బాయ్= ఆకాశమును విభూతిగాగలవాడై, శికరమ్= (పర్వత) శిఖరమువంటి, మాడజ్ఞళ్= భవనములచే, శూళ్z= వ్యాప్త మగు, తిరువిణ్ణకర్= అందులో, శేర్న్ద= వేంచేసి యున్న, పిరాన్= సర్వేశ్వరుని, పుకర్కొళ్= ఉజ్జ్వలమగు, కీర్తి+అల్లాల్= కీర్తితప్ప, యావర్క్కుమ్= సమస్తచేతలకును, పుణ్ణియమ్= పుణ్యహేతువు, ఇల్లై= (వేరొకటి) లేదు.

వివ : జ్ఞానాజ్ఞానములను, ప్రకాశాప్రకాశములను, భూమ్యంతరిక్షములను విభూతిగా గలవాడై తిరువిణ్ణకర్‌లో వేంచేసియున్న మాధవుని గుణానుసంధానమే సర్వప్రాణి సంతారకోపాయము.

విశే : ఇట నీ గీతాశ్లోక ముపాదేయము.

శ్లో. ఇదం జ్ఞానముపాశ్రిత్య మమ సాధర్మ్యమాగతాః,
సర్గేஉపి నోపజాయంతే ప్రళయే న వ్యథంతి చ.

ఓ పార్థా! ఈ జ్ఞానము నాశ్రయించియే యనేకులు నాసాధర్మ్యము నందినారు. సృష్టికాలమున గాని ప్రళయకాలమున గాని అట్టివారికి చలనము లేదు సుమా!

4. పుణ్ణియమ్ పావమ్ వుణర్చ్చి పిరి వెన్జివైయామ్,
ఎణ్ణమాయ్ మఱప్పా యుణ్మైయా యిన్మైయా యల్లనాయ్

తిణ్ణ మాడజ్ఞళ్ శూళ్z తిరువిణ్ణకర్ చ్చేర్న్దపిరాన్,
కణ్ణ నిన్నరుళే కణ్డుకొణ్మిన్కళ్ కైతవమే.

టీక : పుణ్ణియవ్ము పావమ్= పుణ్యపాపములు, పుణర్చ్చిపిరివు= సంయోగవియోగములు, ఎన్జు+ఇవై= అను వీనిని, ఆయ్= విభూతిగా గలవాడును, ఎణ్ణమ్+ఆయ్= (అనుకూల) స్మరణము విభూతిగా గలవాడును, మఱప్పాయ్= (ప్రతికూల) విస్మరణము విభూతిగా గలవాడును, ఉణ్మైయాయ్ ఇన్మైయాయ్= సదసత్పదార్థములను విభూతిగా గలవాడును, అల్లనాయ్= ఆ దోషములంటనివాడును, తిణ్ణమ్= దృఢమగు, మాడజ్ఞళ్= మేడలచే, శూళ్z= చుట్టబడిన, తిరువిణ్ణకర్= అను ఆ నగరమున, శేర్న్ద= నివసించు, పిరాన్= ఉపకారకుడును నగు, కణ్ణన్= శ్రీకృష్ణుని, ఇన్= భోగ్యమగు, అరుళే= (నిర్హేతుక) కృపనే, (చేతనోజ్జీవనకరముగా) కణ్డుకొణ్మిన్కళ్= (శాస్త్రములందు) చూడుడు, కైతవమే= (ఇది) అసత్య మగునా? (కాదు).

వివ : పుణ్యపాపములను, తత్కార్యము లగు అనుకూల సంయోగ ప్రతికూల వియోగములను, తదధీనములగు అనుకూలస్మరణ ప్రతికూల విస్మరణములను, సకల చేతనాచేతనములను విభూతిగా గల వాడై, దోషగంధరహితుడై, అతిసుందర మగు తిరువిణ్ణకర్‌లో విరాజిల్లి యున్న శ్రియఃపతియొక్క అవ్యాజకృపయే సర్వోజ్జీవనకారణము. ఈ మాటను శాస్త్రపరిశీలనచే ధ్రువపరచుకొనుడు.

5. కైతవమ్ శెమ్మై కరుమై వెళుమైయు మాయ్,
మెయ్ పొ య్యిళమై ముతుమై వుతుమై పళzమైయు మాయ్,
శెయ్త తిణ్ మతిళ్ శూళ్z తిరువిణ్ణకర్ చ్చేర్న్ద పిరాన్,
పెయ్త కావు కణ్డీర్ పెరు న్దేవుడై మూవులకే.

టీక : పెరుమ్= గొప్ప, తేవు+ఉడై= బ్రహ్మాదిదేవతలు గల, మూ+ఉలకు= మూడు లోకములును, కైతవమ్= కపటమును, శెమ్మై= ఆర్జవమును, కరుమై=

నలుపును, వెళుమైయుమ్= తెలుపును, ఆయ్= విభూతిగా గలవాడై, మెయ్పొయ్= సత్యాసత్యములను, ఇళమైముతుమై= బాల్యవార్ధకములను, పుతుమైపళzమైయుమ్= నవీన ప్రాచీనములును, ఆయ్= విభూతిగా గలవాడును, శెయ్త= చేయ (నిర్మింప) బడిన, తిణ్= దృఢ మగు, మతిళ్= ప్రాకారములచే, శూళ్z= ఆవృత మగు, తిరువిణ్ణకర్= అచట, శేర్న్ద= చేరి యున్న, పెయ్త= వేసియున్న, కాపు ణ్డీర్= తోటసుడీ!

వివ : మనోవాక్కాయములయొక్క ఉత్కృష్ట నికృష్ట రూపము లగు స్వభావము లన్నిటిని విభూతిగా గలవాడై తిరువిణ్ణకర్‌లో వేంచేసి యున్న సర్వేశ్వరుడు తన క్రీడార్థమై యీచతుర్దశ భువనములను నిర్మించుకొనెను.

6. మూవుల కజ్గళుమా యల్లవా యుకప్పాయ్ మునివాయ్
పూవిల్ వాళ్zమకళాయ్ త్తవ్వైయాయ్ప్పుకళాz వృళియాయ్
తేవర్ మేవి త్తొళుzమ్ తిరువిణ్ణకర్ చ్చేర్న్ద పిరాన్,
పావియేన్ మనత్తే యుఱైకిన్ఱ పరఞ్జుదరే.

టీక : మూవులకజ్గళుమాయ్= త్రిలోకిని విభూతిగా గలవాడును, అల్లనాయ్= అంతకంటె వేరైన నిత్యవిభూతిని విభూతిగా గలవాడును, ఉకప్పాయ్= అనుగ్రహమును విభూతిగాగల వాడును, మునివాయ్= నిగ్రహమును విభూతిగా గలవాడును, పూవిల్= తామరపూవులో, వాళ్z= నివసించు, మకళాయ్= మగువ (శ్రీమహాలక్ష్మిని) విభూతిగా గలవాడును, తవ్వైయాయ్= జ్యేష్ఠాదేవిని విభూతిగా గలవాడును, పుకళాzయ్= కీర్తిని విభూతిగాగలవాడును, పళిzయాయ్= నిందనువిభూతిగాగలవాడును, తేవర్= నిత్యసూరులు, మేవి= వచ్చి, తొళుమ్= ఆశ్రయించునట్టి, తిరువిణ్ణకర్= ఆనగరమున, శేర్న్ద= నివసించు, పిరాన్= స్వామి, పావియేన్= పాపి నగు నాయొక్క, మనత్తు= మనస్సులో, ఉఱైకిన్ఱ= అమరి వేంచేసియున్న, పరమ్+శుడర్= పరంజ్యోతిస్స్వరూపుడే సుడీ!

వివ : నిత్యవిభూతి – (పరమపదము) లీలావిభూతి (తదితరలోకములు) వీనిని, నిగ్రహానుగ్రహములను, శ్రీమహాలక్ష్మిని – జ్యేష్ఠాదేవిని, స్తుతిని – నిందను

విభూతిగాగలిగినిత్యసూరిసంసేవ్యుడై, తిరువిణ్ణకరిలో విరాజిల్లియున్న శ్రియః పతి నా మనస్సులోనే వేంచేసి విలసిల్లు చున్నాడు.

విశే : ఇట నీశ్రుతి యుద్ధరణీయము

శ్రు. "యచ్చ కించి జ్జగత్సర్వం దృశ్యతే శ్రూయతేఽపి వా;
అంత ర్బహి శ్చ తత్సర్వం వ్యాప్య నారాయణః స్థితః"

ఈ జగత్తున కనబడునది వినబడునది యగు సర్వపదార్థజాతమునను లోన బైట గూడ ఒక్క నారాయణుడు మాత్రమే వ్యాపించి యున్నా డనుట నిశ్చప్రచము.

7. పరఞ్జుడ రుడమ్బా యళుzక్కు ప్పతిత్త పుడమ్బాయ్,
కరన్దుమ్ తోన్ఱియుమ్ నిన్ఱుమ్ కైతవజ్గళ్ శెయ్తుమ్, విణ్ణోర్
శిరజ్గళాల్ వణజ్గుమ్ తిరువిణ్ణకర్ చ్చేర్న్దపిరాన్,
వరజ్గొళ్ పాత మల్లాలిల్లై యావర్క్కుమ్ వన్శరణే.

టీక : పరఞ్జుదర్= పరమతేజస్స్వరూప మగు, ఉడమ్బాయ్= అప్రాకృత దివ్యమంగళ విగ్రహము గలవాడును, అళుzక్కు= దోషములతో, పతిత్త= నిండిన, ఉడమ్బాయ్= లీలావిభూతిని శరీరముగా గలవాడును, కరన్దుమ్= అంతర్యామియై యుండియు, తోన్ఱియుమ్= రామకృష్ణాది రూపములతో నవతరించియు, నిన్ఱుమ్= ఈ లోకమున నివసించియు, కైతవజ్గళ్= కపటవ్యాపారములు (చేసియు), విణ్ణోర్= నిత్యసూరులు, శిరజ్గళాల్= శిరస్సులతో, వణజ్గుమ్= (వంగి) నమస్కరించుచున్న, తిరువిణ్ణకర్= అచట, శేర్న్ద= వచ్చి నివసించిన వాడును నయిన, పిరాన్= సర్వేశ్వరుని, వరజ్గొళ్= శ్రేష్ఠమగు, పాత మల్లాల్= శ్రీపాదములు తప్ప, యావర్క్కుమ్= సమస్తచేతనులకును, వన్శరణ్= దృఢ మగు (వేరు) ఉపాయము, ఇల్లై లేదు.

వివ : సర్వాంతర్యామియై యుండియు, రామకృష్ణాద్యవతారముల నెత్తియు రక్షించుచు ఆశ్రితసులభుడై, యితరదుర్లభుడై తిరువి ణ్ణకర్‌లో విరాజిల్లుచున్న శ్రియఃపతియొక్క శ్రీచరణయుగమే చేతనోజ్జీవనమునకు మేలైన యుపాయము.

8. వన్శరణ్ శురర్క్కా యశురర్క్కు వెఱ్గాత్తము మాయ్,
తన్శరణ్ నిళzల్కీ ళుzలకమ్ వైత్తుమ్ వైయాతుమ్,
తెన్శరణ్ తిశైక్కు త్తిరువిణ్ణకర్ చ్చేర్న్ద పిరాన్,
ఎన్శర ణెన్కణ్ణ నెన్నైయాళుడై యెన్నప్పనే.

టీక : శురర్క్కు= దేవతలకు, వణ్= దృఢ మైన, శరణాయ్= రక్షకుడై, అశురర్క్కు= అసురులకును, వెమ్= క్రూర మగు, కూత్తముమాయ్= మృత్యువునై, ఉలకమ్= ఆశ్రితులను, తన్= తన, శరణ్= శ్రీచరణముయొక్క, నిళzల్కీళ్z= నీడక్రింద, వైత్తుమ్= ఉంచువాడును, తెన్తిశైక్కు= దక్షిణ దిక్కుకు, శరణ్= రక్ష యగు, తిరువిణ్ణకర్= ఆ నగరిలో, శేర్న్ద= చేరియున్న, పిరాన్= ఉపకారియు, ఎన్ కణ్ణన్= నా కతి సులభుడును, ఎన్నై+అళుడై= నన్ను దాసురాలినిగా గల, ఎన్+అప్పన్= నాస్వామి, ఎన్శరణ్= నాకు రక్షకుడు.

వివ : భక్తులను తన శ్రీపాదములక్రింద నుంచుకొని రక్షించువాడు, ఇతరులను మట్టుపెట్టువాడు ఆ స్వామి. అత్యంత సులభుడై తిరువిణ్ణకర్లో వేంచేసియున్న ఆ సర్వేశ్వరుడే నాకు సర్వవిధ రక్షకుడును.

9. ఎన్నప్ప నెనక్కా యికుళా యెన్నై ప్పెత్తవళాయ్,
పొన్నప్పన్ మణియప్పన్ ముత్తప్ప నెన్నప్పను మాయ్,
మిన్న ప్పొన్మతిళ్ శూళ్z తిరువిణ్ణకర్ చ్చేర్న్ద వప్పన్,
తన్నొప్పా రిల్లప్పన్ తన్దవన్ తన తాళ్నిళzలే

టీక : ఎనక్కు= నా కసాధారణు డైన, ఎన్నప్పన్+ఆయ్= నాకు తండ్రియై, ఇకుళాయ్= సఖియై, ఎన్నై= నన్ను, పెత్త వళాయ్= కన్నతల్లియై, పొన్నప్పన్= బంగారము వంటివాడై, మణి యప్పన్= భక్తచింతామణియై, ముత్తప్పన్= ముత్యమునుబోలి నాకు భూషణమై, ఎన్నప్పనుమామ్= నాకు స్వామియునై, మిన్న= మెఱపువలె ప్రకాశించుచున్న, పొన్మతిళ్= స్వర్ణప్రాకారముచే, శూళ్z= చుట్టబడిన,

తిరువిణ్ణకర్= ఆపురిలో, శేర్న్ద= ఉన్న, అప్పన్= సర్వస్వామియై, తన్= తనతో, ఒప్పాన్+ఇల్= సాటివారు లేని, అప్పన్= ఉపకారి శ్రియఃపతి, తనతాళ్= తనశ్రీపాదము యొక్క, నిళzల్= నీడ (ఆశ్రయము)ను, తన్దవన్= (నాకు) ఇచ్చినాడు.

వివ : నా తండ్రి, నా చెలి, నన్ను కన్నతల్లి, నా బంగారము, నా రత్నము, నా ముత్యము అంతా నా కాతండ్రియే. దగద్ధగాయమాన స్వర్ణప్రాకారావృతమగు తిరువిణ్ణకర్లో విరాజిల్లు ఆ శ్రియఃపతి సర్వసులభ మగు శ్రీపాదములనీడక్రింద నాకు నిలువ నీడ నిచ్చి నన్ను కాపాడినాడు.

విశే : ఇట నీ గీతాశ్లోక త్రయ ముదాహరణీయము.

శ్లో. త్వ మేవ మాతా చ పితాత్వమేవ
త్వ మేవ బంధుశ్చ గురు స్త్వ మేవ,
త్వ మేవ విద్యా ద్రవిణం త్వ మేవ
త్వ మేవ సర్వం మమ దేవదేవ!

శ్లో. పితాఽసి లోకస్య చరాచరస్య
త్వ మస్య పూజ్యశ్చ గురు ర్గరీయాన్
న త్వత్సమోzస్త్యభ్యధికః కుతోzన్యో
లోకత్రయేz ప్యప్రతిమప్రభావ!

శ్లో. తస్మాత్ ప్రణమ్య ప్రణిధాయ కాయం
ప్రసాదయే త్వా మహ మీశ మీడ్యమ్,
పితేవ పుత్రస్య సఖేవ సఖ్యుః
ప్రియః ప్రియాయార్హసి దేవ సోఢుమ్.

నరు డగు నర్జునుడు నారాయణు డగు శ్రీకృష్ణునితో ననుచున్నాడు. 'స్వామీ! అజ్ఞానవిమూఢుడ నైన నాకు కింక ర్తవ్యతాబోధ చేసి నా కన్నులు తెరపించినావు.

నీవే నాకు తల్లివి, తండ్రివి; నీవే బంధువవు, నీవే గురుడవు. నీవు సర్వలోకపితవు, సర్వలోకపూజ్యగురుతరగురు డవును. లోకత్రయమునను అప్రతిమ ప్రభావుడవు గదా నీవు!

కాననే నా శరీరమును వంచి నీకు నమస్కారము చేసి ఈశుడ వగు నీప్రసాద మర్థించుచున్నాను. బిడ్డ చేసిన యపరాధములు తండ్రి వలెను, మిత్రుని యపరాధములను మరొక మిత్రుని వలెను, ప్రియురాలి యపరాధములను ప్రియునివలెను సహింప దగుదువు.

10. నిళzల్ వెయ్యిల్ శిఱుమై పెరుమై కుఱుమై నెడుమైయ్ మాయ్,
శుళzల్ వన నిఱ్పన మత్తుమా యవైయల్లను మాయ్
మళzలై వాయ్వణ్డు వాళ్z తిరువిణ్ణకర్ మన్నుపిరాన్
కళzల్క ళన్టి మత్తోర్కళై కణిలమ్ కాణ్మిన్కళే.

టీక : నిళzల్= ఛాయాస్వరూపుడై, వెయ్యిల్= అతపరూపుడై, శిఱుమై= అణుస్వరూపుడై, పెరుమై= మహత్స్వరూపుడై, కుఱుమై= హ్రస్వరూపుడై, నెడుమైయుమాయ్= దీర్ఘరూపుడై, శుళzల్వన= జంగమరూపుడై, నిఱ్పన= స్థావరరూపుడై, మత్తుమాయ్= తక్కిన పదార్థముల స్వరూపము తాల్చినవాడై, అవైయల్లను మాయ్= ఆ పదార్థముల స్వభావము లేనివాడై, మళzలైవాయ్= ముద్దుమాటలుగల, వణ్డు= తుమ్మెదలు, వాళ్z= సంచరించునట్టి, తిరువిణ్ణకర్= ఆ నగరమున, మన్ను= నివసించు, పిరాన్= స్వామి యొక్క, కళzల్కళన్టి= శ్రీచరణములు తప్ప, మత్తోర్= మఱొక, కళైకణ్= రక్షకము, ఇలమ్= కలవారము కాము, కాణ్మిన్గళ్= (కావలసిన) విచారింపుడు.

వివ : అణువు – బృహత్తు, హ్రస్వము – దీర్ఘము, ఛాయ – ఆతపము, చరము – అచరము మొదలగు సకలపదార్థములను తన విభూతిగా

గలవాడగు తిరువిణ్ణకర్ నిత్యనివాసి యగు శ్రియఃపతియొక్క శ్రీచరణములు తప్ప మనకు వేరు శరణము లేదు. ఇది ముమ్మాటికిని సత్యము.

11. కాణ్మిన్క ళులకీ రెన్ఱు కణ్ ముకప్పే నిమిర్న్ద,
తాళిణై యన్దన్నై కురుకూర్చ్చడకోపన్ శొన్న,
ఆణై యాయిరత్తు త్తిరువిణ్ణకర్పత్తుమ్ వల్లార్,
కోణై యిన్టి విణ్ణోర్ క్కెన్ఱుమావర్ కురవర్కళే

టీక : ఉలకీర్= లోకులారా!, కాణ్మిన్గళ్= చూడుడు, ఎన్ఱు= అని పలికి, కణ్ముకప్పే= వారి కంటిముందే, నిమిర్న్ద= పొడవగు, తాళ్+ఇణైయన్+తన్నై= శ్రీచరణద్వంద్వము గల స్వామి విషయముగా, కురుకూర్+శడకోపన్= కురుకాపతి నమ్మాళ్వారులు, శొన్న= సాయించిన, ఆణై= (ఆన) భగవదాజ్ఞారూప మయిన, ఆయిరత్తు= వేయిలో, తిరువణ్ణకర్= ఆ దివ్యదేశవిషయముగా, పత్తుమ్= ఈ దశకమును, వల్లార్= అభ్యసించువారు, కోణై+ఇన్టి= సంశయము లేక, ఎన్ఱుమ్= సదా, విణ్ణోర్క్కు= నిత్యసూరులకు, కురవర్= గురువులవలె (పూజ్యులు), ఆవర్= అగుదురు.

వివ : తిరువిణ్ణకర్ నగరీనివాసి శ్రియఃపతిని గూర్చి నమ్మాళ్వారు లనుగ్రహించిన యీ దశకము నభ్యసించిన వారిని నిత్యసూరులు పూజింతురు. ఇందులకు సందియము లేదు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవ దశకము

కురవైయాయ్చ్చియర్

అవ : తనతో సంశ్లేషించిన సర్వేశ్వరుని సకలకల్యాణ గుణ సంపదను హృదయదఘ్నముగా ఇందాళ్వారు లనుభవించుచున్నారు.

1. **కురవై యామ్చ్చియరోడు కోత్తతుమ్ కున్టమొ న్దేన్దియతుమ్**
ఉరవునీర్ ప్పొయ్కై నాకమ్ కాయ్న్దతు ముట్పడ మత్తుమ్బల,
ఆరవిల్ పళ్ళిపిరాన్టన్ మాయవినైకళైయే యలత్తి,
ఇరవునన్ పకలుమ్ తవిర్కిల మెన్న కుఱై నమక్కే.

టీక : కురవై= రాసక్రీడలో, అయ్చ్చియరోడు= గోపికలతో, కోత్తతుమ్= (చేతులు) జోడించుటయు, కున్టమ్+ఒన్టు= (గోవర్ధన) పర్వతము, ఏన్దియతుమ్= ఎత్తుటయు, ఉరవు= విషాక్త మగు, నీర్= నీరు గల, పొయ్కై= మడుగులోని, నాకమ్= (కాళియ) నాగుని, కొయ్న్దతుమ్= కోపించుటయును, ఉట్పడ= ఇవి మొదలుగా, మత్తుమ్= ఇంకను, పల= పలు, అరవిల్= శేషాహిపై, వళ్ళి= పవ్వళించిన, పిరాన్తన్= సర్వేశ్వరుని, మాయమ్= అశ్చర్యకరము లగు, వినైకళై= చేష్టలను, అలత్తు= (సంతోషముతో) వర్ణించి, నల్= భగవద్గుణానుభవయోగ్య మగు, ఇరవిల్= రాత్రియందును, పకలుమ్= పగటిపూటను, తవర్కిలమ్= ఎడతెగక యనుసంధించుచున్నాము, నమక్కు= మనకు, ఎన్నకుఱై= ఏమి కొరత?

వివ:– శ్రీకృష్ణుడు గోపికలతో చేసిన రాసక్రీడను, గోవర్ధనోద్ధరణమును, కాళీయమర్దనాద్యాశ్చర్య చేష్టితములును, రాతిరింబగళ్ళు తలచుకొని పరవశులగుచున్న మవ కిక నేవిధ మగు కొరతయు లేదు.

2. **కేయత్తీ ఙ్కుళ లూతిత్తుమ్ నిరై మేయ్త్తతు ఙ్గెణ్డై యొణ్కణ్,**
వాశప్పూఙ్కుళల్ పిన్నైతోళ్కళ్ మణన్దతుమ్ మత్తు మ్బల,

మాయక్కోలప్పిరాన్టన్ శెయ్కై నినైన్దు మనమ్ కుళైన్దు,
నేయత్తోడు కళిన్దపో తెన క్కెవ్వులకమ్ నికరే.

టీక:– కేయమ్= గానము, తీ= సుఖకరమగు, కుళల్= వేణువును, ఊతిత్తుమ్= ఊదుటయు, నిరై= గోసమూహమును, మేయ్త్తతుమ్= మేపుటయును, కెణ్డై= మత్స్యమువలె, ఒణ్= అందమైన, కణ్= నేత్రములు గలదియు, వాశమ్= పరిమళించుచున్న, పూ= పూలు గల, కుళల్= కొప్పుగల దగు, పిన్నై= (పిల్ల) నప్పిన్నపిరాట్టియొక్క, తోళ్కళ్= భుజములతో, మణన్దతుమ్= సంశ్లేషించుటయు, (ఇవి మొదలగు) మత్తుమ్= ఇంకను, పల= పలు, మాయమ్+కోలమ్= ఆశ్చర్యరూపము గల, పిరాన్ తన్= శ్రీకృష్ణుని, శెయ్కై= చేష్టితములను, నినైన్దు= తలచి, మనమ్= మనస్సు, కుళైన్దు= కరగి, నేయత్తోడు= ప్రీతితో, పోతు= ప్రొద్దు, కళిన్ద= గడచుచున్నది, ఎనక్కు= నాకు, ఎవ్వులకుమ్= ఏలోకమున నైనను, నికరే= సాటి (కలరా?).

వివ:– మధుమధుర మగు వేణుగానముచే గోబృందము నాకర్షించుటయు, వాని నడవులలో మేపుటయు, మీననేత్రములతో నొప్పిన పరిమళించు కబరీభారము గల నీళాదేవిని కూడియుండుటయు ఇంకను అనేక విధములుగా ఆయన చేసిన ఆశ్చర్యకరచేష్టలు తలచి నామనస్సు కరగి కృష్ణగుణానుభవసంకీర్తనలతోనే కాల మూరక గడచిపోవుచున్నది. ఇక నాకెవరు సాటి రాగలవారు.

విశే:– ఇట గోదాదేవి శ్రీకృష్ణుని కీర్తించిన యీ పాశురార్థము మననీయము.

"శఙ్గమాకడల్ కడైన్దాన్ తణ్ ముకిల్కాల్ వేఙ్గడత్తు
చ్చెఙ్గణ్మాల్ శేవడిక్కీ ళడివీళ్చ్చి విణ్ణప్పమ్;
కొఙ్గైమేల్ కుఙ్కుమత్తిన్కుళ మ్బళియ పూకున్దు ఒరునాళ్
తఙ్గుమే లెన్నావి తఙ్గుమె న్దురైయీరే".

– నాయ్చ్చియార్తిరుమొళి

ఓ నీలమేఘములారా! శంఖపుష్కల మగు మహాసాగరమును మథింపగా లభించిన అమృతము నిచ్చి దేవతలను బ్రోచిన శ్రీనాథునకు విహారపర్వత మగు తిరుమలలో నివసించు భాగధేయము నందినవారు గదా మీరు. ఆయన దివ్యశ్రీచరణసన్నిధిని దాసురాలి యీవిన్నపమును మనవి చేయుడు– 'కుచసీమ నలదియున్న కుంకుమ మంతయు చెదరునట్లు మీరు ఆమెతో గాఢసంగమము సలిపిననే గాని యీబాలప్రాణములును నిలువవు సుడీ.

3. నికరిల్ మల్లరై చ్చెత్తతుమ్ నిరైమేయ్త్తతుమ్ నీణెడుఙ్గై,
చ్చికరమాకళి ఱట్టతు మివైపోల్వనవు మ్పిఱవుమ్,
వుకర్కొళ్ శోతిప్పిరాన్తన్ శెయ్కై నినైన్దు వులమ్బి యెన్నుమ్
మకరవైకల్ వైకప్పెత్తే నెనక్కెన్నిని నోవతువే.

టీక:– నికరిల్= (యుద్ధవిద్యలో) సాటి లేని, మల్లరై= (చాణూర ముష్టిక) మల్లులను, శెత్తతుమ్= చంపుటయు, విరై= (ఆల) గుంపును, మేయ్త్తతుమ్= మేపుటయును, నీళ్నెడుమ్= సుదీర్ఘమగు, కై= తొండము గల, శికరమ్= (పర్వత) శిఖరమువంటి, మా= గొప్ప, కళిఱు= (కువలయాపీడ) గజమును, అట్టతుమ్= మట్టు పెట్టుటయును, ఇవై పోల్వనవుమ్= వీనిని పోలిన, పిఱవుమ్= తక్కిన, పుకర్కళ్= ఉజ్జ్వలము లగు, శోతి= తేజస్సుగల, పిరాన్తన్= శ్రీకృష్ణుని, శెయ్కై= చేష్టితములను, నినైన్దు= తలచి, పులమ్బి= (వాక్కుతో) పలికి, ఎన్నుమ్= ఎప్పుడును, నుకర= ఆయనుభవముతోనే, వైకల్= కాలమంతయు, వైక= గడచునట్లు, పెత్తేన్= లభించితిని (పొందితిని), ఇని= ఇక, ఎనక్కు= నాకు, ఎన్= దేవినిగూర్చి, నోవతు= దుఃఖించుట.

వివ:– మల్ల యుద్ధమున సాటి లేని చాణూరాదులను చంపుట, ఆవులను మేపుట, నడగొండను బోలిన కువలయాపీడమును రూపుమాపుట, ఇట్టివే అనేకము లగు సాహసకార్యములు గావించిన శ్రీకృష్ణుని దివ్య చేష్టితములను మనస్సుతో తలచి వాక్కుతో కీర్తించుచు నా కాల మంతయు గడపుకొనుచున్నాను. ఇక నాకు దుఃఖమేల?

4. నోవవాచ్చి యురలోడార్క నిరఙ్గిత్తుమ్ వఙ్జప్పెణ్ణై,
చ్చావప్పా లుణ్డతు మూర్ శకడ మిఱ చ్చాడియతుమ్,
తేవక్కోలప్పిరాన్తన్ శెయ్కై నినైన్దు మన ఙ్కుళైన్దు,
మేవ క్కాలఙ్గళ్ కూడినే నెనక్కె న్నిని వేణ్డువతే

టీక:– నోవ= నొచ్చునట్లు, అచ్చి= గోపిక (యశోద), ఉరలోడు= రోటితో, ఆర్క్కు= బంధింపగా, ఇరఙ్గిత్తుమ్= దానికి భయపడుటయు, వఙ్జమ్= వంచకి యగు, పెణ్ణై= పిల్ల, (పూతనయొక్క) పాల్= పాలను, శావ= (అది)చచ్చునట్లు, ఉణ్డతుమ్= త్రాగుటయు, ఊర్= (మీదికి) దొర్లివచ్చిన, శకడమ్= శకటాసురుని, ఇఱ= నశించునట్లు, శాడియతుమ్= తన్నుటయును, తేవ+కోలమ్= (అప్రాకృత) దివ్యరూపముగల, పిరాన్తన్= శ్రీకృష్ణుని, శెయ్కై= చేష్టలను, నినైన్దు= తలచి, మనమ్= మనస్సు, కుళైన్దు= కరగి, మేవ= (కృష్ణుని) చేరునట్లు, కాలఙ్గళ్= మంచికాలమును, కూడినేన్= చేర (పొంద) గలిగితిని, ఇని= ఇక, ఎనక్కు= నాకు, ఎన్= ఏమి, వేణ్డువతు= కావలసినది?

వివ:– దుశ్చేష్టలు భరింపలేక తల్లి తన్ను రోటికి కట్టివేసినపుడు దానికి లోబడి యశక్తునివలె భయపడుట, పూతనా శకటాసుర కువలయా పీడాదులను సంహరించుట మొదలగు శ్రీకృష్ణుని దివ్యచేష్టలను ధ్యానింపదగిన భాగ్యము గల నాకిక నే కొరతయు లేదు, రాదు.

5. వేణ్డి త్తేవ రిరక్క వన్దు పిఱన్దతుమ్ వీఙ్గిరుళ్వాయ్,
పూణ్డ న్నన్నై ప్పులమ్బప్పో యఙ్గోరాయ్క్కుల మ్పుక్కతుమ్,
కాణ్డ లిన్ఱి వళర్న్దు కఞ్జనై త్తుఞ్జ వఞ్జమ్ శెయ్తతుమ్,
ఈణ్డు నానలత్తప్పెత్తే నెనక్కెన్న వికల్ ఉళతే.

టీక:– తేవర్= దేవతలు, ఇరక్క= ప్రార్థింపగా, వేణ్డి= (అపుడు) తన యిచ్ఛచే, వన్దు= వచ్చి, పిఱన్దతుమ్= అవరించుటయును, అన్ఱు= అపుడు, అన్నై=

తల్లి, (దేవకి) పూణ్డు= (స్వామి శ్రీచరణములు) సేవించి, వులమ్బ= (తన దుఃస్థితికి) విలపింపగా, వీఙ్గు= పెరుగుచున్న, ఇరుళ్‌వాయ్= చీకటిలో, పోయ్= (గోకులము) పోయి, అఙ్గు= అచ్చట, ఓర్= సాటిలేని, ఆయ్+కులమ్= గోకులమున, పుక్కతుమ్= ప్రవేశించుటయును, కాణ్డల్+ఇన్ణి= (కంసుడు) కానకుండ, వళర్న్దు= పెరిగి, కఞ్జనై= కంసుని, తుఞ్జ= నశించునట్లు, వఞ్జమ్ శెయ్‌తతుమ్= వంచన చేయుటయు (అనువానిని), ఈణ్డు= ఇచ్చట నున్న, నాన్= నేను, అలత్త+పెత్తేన్= అనుసంధించు భాగ్యము పొందినాను, ఎనక్కు= నాకు, ఎన్న ఇకల్= ఏమి దుఃఖము, ఉళతు= కలదు?

వివ:– బ్రహ్మాదిదేవతల ప్రార్థనానుసారము దేవకీగర్భమున నవతరించినాడు. అచట కంసునికి భయపడిన దేవకి యభీష్టానుసారముగా గోకులమునకు వెళ్ళి నందగోపునియింట పెరిగినాడు. కొంచెము పెద్దవాడై కంసుని సంహరించినాడు. ఇట్టి శ్రీకృష్ణపరమాత్ముని దివ్యచేష్టలు తలచి మైమరచి ఒడలు తెలిసి వానినే యనుసంధించుకొనుచున్న నాకేదుఃఖమును లేదు.

6. ఇకల్‌కొళ్ వుళ్ళై ప్పిళన్దతు మిమిలేఋకళ్ శెత్తతువుమ్,
ఉయర్‌కొళ్ శోలై క్కురున్దొశిత్తతు ముట్పడ మత్తుమ్బల,
అకల్‌కొళ్ వైయ మళన్ద మాయనెన్న ప్పన్తన్ మాయఙ్గళే,
వకలిరా ప్పరవ ప్పెత్తే నెనక్కెన్న మనప్పరిప్పే.

టీక:– ఇకల్‌కొళ్= యుద్ధమునకు వచ్చిన, పుళ్ళై= బకాసురుని, పిళన్దతుమ్= (నోరు) చీల్చుటయు, ఇమిల్= మూపురము గల, ఏఋకళ్= ఎద్దులను, శెత్తతువుమ్= చంపుటయును, ఉయర్‌కొళ్= ఉన్నతమై, శోలై= శాఖాదులచే నిండిన, కురున్దు= బండి గురివింద చెట్టును, ఒళిత్తతుమ్= విరుచుటయును, ఉట్పడ= మొదలగు, మత్తుమ్= మిగిలిన, పల= వివిధములగు, అకల్‌కొళ్= విశాలమగు, వైయమ్= భూమిని, అళన్ద= కొలిచిన, మాయన్= ఆశ్చర్యచేష్టితుడగు, ఎన్ అప్పన్తన్= నాస్వామియొక్క, మాయఙ్గళ్= మాయలను, పకల్= పగలును, ఇరా= రాత్రియు,

పరవ= స్తుతించునట్లు, పెత్తేన్= (భాగ్యము) బడయగంటిని, ఎనక్కు= నాకు, ఎన్న= ఏమి, మనప్పడిప్పు= మనఃక్లేశము (కలదు).

వివ:– ఎదిరించిన బకాసురుని నోరు చీల్చి చంపుట, నప్పిన్నపిరాట్టికై సప్తవృషభములను చావమోదుట, కుందవృక్షమును కూలద్రోయుట మొదలగు శ్రీకృష్ణగుణానుసంధానముతో సత్కాలక్షేపము చేయు నాకేయాధివ్యాధులును అంటవు.

7. మనప్పరిపో డళుక్కు మానిడశాతియిల్ తాన్పిఱన్దు,
తనక్కు వేణ్డురు క్కొణ్డు తాన్తనశీత్తత్తినై ముడిక్కుమ్,
వునత్తుళాయ్ ముడియానై మార్వ నెన్నప్పన్తన్ మాయఙ్గళే,
నినైక్కుమ్ నెఞ్జుడైయే నెనక్కినియార్ నికర్ నీణిలత్తే.

టీక:– మనమ్+పరిప్పు+ఓడు= (భక్తుల బాధలను గూర్చిన) మనోవ్యథతో, అళుక్కు= హేయమగు, మానిడశాతియిల్= మానుషజాతిలో, తాన్= తాను, తనక్కు= తనకు, వేణ్డు= కోరిన, ఉరు= అప్రాకృతరూపమును, కొణ్డు= గైకొని, పిఱన్దు= అవతరించి, తాన్= తానే, తనశీత్తత్తినై= తనకోపమును, ముడిక్కుమ్= తీర్చుకొన్నవాడును, పునమ్= సుందరమగు, తుళాయ్‌మాలై= తిరుత్తుళాయ్‌మాలను, ముడి= కిరీటమున, మార్పన్= వక్షమందు (గలవాడును), ఎన్నప్పన్‌తన్= నా స్వామియు నగు (శ్రీకృష్ణుని), మాయఙ్గళ్= ఆశ్చర్యచేష్టలను, వినైక్కుమ్= ధ్యానింపదగిన, నెఞ్గుడైయేన్= మనస్సుగలవాడ నైతిని, ఇని= ఇక, ఎనక్కు= నాకు, నీళ్‌నిలత్తు= విశాలభూమిపై, నికర్= సాటి, ఆర్= ఎవరు?

వివ:– భక్తులమనోవ్యథ భరింపలేక అతిహేయమగు మానవజాతి నవతరించి, శత్రుసంహారము చేసినవారు శ్రీకృష్ణపరమాత్మ. భవ్యమగు తులసీమాలికలను కిరీటమున రొమ్మున దాల్చిన మాస్వామియొక్క దివ్యచేష్టల ననుసంధించుచున్న నాకీభూమిలో నెవ్వరును సాటి కారు.

8. నీణిలత్తొడువాన్ వియప్ప నిఱై పెరుమ్బోర్కళ్ శెయ్తు,
వాణనాయిరన్దోళ్ తుణిత్తతు ముట్టడ మత్తుమ్బల,
మాణియాయ్ నిలఙ్గొణ్డ మాయ నెన్నప్పన్డన్ మాయఙ్గళే,
కాణుమ్ నఙ్జుడైయే నెనక్కిని యెన్న కలక్క ముణ్డే.

టీక:– నీళ్+నిలత్తొడు= విశాల భూలోకవాసులతోపాటు, వాన్= దేవలోకవాసులు గూడ, వియప్ప= అచ్చెరువందునట్లు, విఱై= సేనలతో నిండిన, పెరుమ్పోర్కళ్= గొప్ప యుద్ధములను, శెయ్తు= చేసి, వాణన్= బాణాసురుని, ఆయిరమ్తోళ్= వేయి భుజములను, తుణిత్తతుముట్పడ= ఛేదించుట మొదలగు, మత్తుమ్పల= ఇంకను వివిధములై, మాణియాయ్= బ్రహ్మచారియై, నిలమ్= భూమిని, కొణ్డ= తీసికొన్న, మాయన్= కృత్రిముడగు, ఎన్నప్పన్ తన్= నాస్వామి యొక్క, మాయఙ్గళ్= ఆశ్చర్యచేష్టలను, కాణుమ్= అనుభవింపదగిన, నెఞ్జుడైయేన్= మనస్సు గలవాడ నైతిని, ఎనక్కు= నాకు, ఎన్న= ఏమి, కలక్కమ్= అజ్ఞానము, ఉణ్డు= ఉండును.

వివ:– దేవమానవాదు లందరు నాశ్చర్యపడునట్లు బాణాసురుని వేయి భుజములను ఛేదించిన శ్రీకృష్ణుని దివ్యావతారచేష్టితముల ననుభవించుచున్న నా కజ్ఞాన మేల యుండును?

9. కలక్కవేళ్ కడలేళ్ మలై యుల కేళుమ్ కళియ క్కడాయ్,
ఉక్కత్తేర్ కొడు శెన్న మాయము ముట్వడ మత్తుమ్బల,
వలక్కై యాళి యిడక్కై చ్చెఙ్గమివై యుడై మాల్వణ్ణనై,
మలక్కు నావుడై యేఱ్కు మాఋళతో విమ్మణ్ణిన్ మిశైయే.

టీక:– ఏళ్ కడల్= ఏడు సముద్రములును, ఏళ్zమలై= ఏడు కులపర్వతములును, కలక్క= ఒక్క తీరున, కళియ= వెనుక పడునట్లు, కడాయ్= నడిపించి, తేర్కొడు= రథముతోగూడ, ఉలక్క= సొంతముగా, శెన్ఱ= పోయిన,

మాయముమ్= ఆశ్చర్యమును, ఉట్పడ= (ఇది) మొదలయిన, మత్తుమ్ పల= మిగిలిన అనేక వ్యాపారములను, వలమ్+కై= కుడిచేతిలో, ఆళి= సుదర్శనమును, ఇడమ్+కై= ఎడమచేతిలో, శఙ్గమ్= పాంచజన్యమును, ఇవై+ఉడై= ఇవి గల, మాల్= శ్యామల మగు, వణ్ణనై= కాంతి గల కృష్ణుని, మలక్కు= ఆనందింపజేయుచున్న, నా+ఉడైయేఱ్కు= నాలుక గల నాకు, ఇమ్మణ్మిశై= ఈ భూలోకమున, మాఋ= సాటి, ఉళతో= కలరా?

వివ:– వైదిక బ్రాహ్మణు డొకడు వచ్చి మొర పెట్టుకొనగా, వాని బిడ్డలను కొనితెచ్చుటకై శ్రీకృష్ణుడు రథారూఢుడై లీలావిభూతిని దాటిపోయి పరమపదమున నున్న వారిని తెచ్చి యా బ్రాహ్మణున కిచ్చెను. ఇట్టివాని దివ్యచేష్టను స్తుతించు నాకు సమాను లీజగమున నెవ్వరును లేరు.

10. మణ్మిశై ప్పెరుమ్ పారమ్ నీఙ్గ వోర్ పారితమా పెరుమ్పోర్
వణ్ణి, మాయఙ్గళ్ శెయ్తు శేనైయైప్పాళ్ పడ నూత్తిట్టుప్పోయ్
విణ్మిశై త్తనతామమే పుక మేవియశోతితన్దాళ్,
నణ్ణినాన్ వణఙ్గ ప్పెత్తే నెనక్కార్ పిఱర్ నాయకరే.

టీక:– మన్మిశై= భూమియొక్క, పెరుమ్= గొప్ప, పారమ్= భారము, నీఙ్గ= తొలగునట్లు, ఓర్= అద్వితీయమగు, పాతమ్+ఆ= భారతము అను, పెరుమ్+పోర్= గొప్ప పోరును, పణ్ణి= చేసి, మాయఙ్గళ్= కృత్రిమములను, శెయ్తు= చేసి, శేనైయై= సేనలను, పాళ్పడ= పాడు పడునట్లు, నూత్తిట్టు= తలచి, (తర్వాత) విణ్మిశై= పరమపదమునకు, పోయ్= వెళ్ళి, తన తామమ్= తన దివ్యతేజస్సున, పుక= చొచ్చునట్లు, మేనియ= చేసిన, శోతితన్= తేజోరూపుడగు శ్రీకృష్ణుని, తాళ్= శ్రీపాదములను, నణ్ణి= పొంది, నాన్= నేను, వణఙ్గ+పెత్తేన్= ఆశ్రయించు భాగ్యము నందినాను, ఎనక్కు= నాకు, పిఱర్= పెరలు (పరులు), యార్= ఎవరు, నాయకర్= నియామకులు (కాగలరు).

వివ:– ఆసురప్రకృతి గల రాజులతో నిండియున్న భూమియొక్క భారమును తీర్చుటకై యవతరించి యా రాజులను మసి చేసి తిరిగి పరంధామము చేరిన శ్రీకృష్ణపరమాత్ముని దివ్య శ్రీచరణముల నాశ్రయించి తద్రేణువును కాగలగిన భాగ్యమును బడయగల్గిన నాకు మరి యొక రెవరును నియామకులు కారు. ఆయనయే నాకు సర్వవిధ బంధువు.

11. నాయకన్ ముళుz వేళులకుక్కు మాయ్ ముళు వేళులకుమ్, తన్
వాయకమ్ వుకవై త్తుమిళ్న్దవై యా యవై యల్లనుమామ్,
కేశవ నడియిణైమిశై క్కురుకూర్చ్చడకోపన్ శొన్న,
తూయవాయిర త్తిప్పత్తాల్ వత్తరావర్ తువళిన్థియే.

టీక:– ముళు+ఉలకుక్కుమ్= సంపూర్ణసప్తలోకములకును, నాయకన్+ఆయ్= స్వామియై, ముళువేళులకు= సంపూర్ణ సప్తలోకములను, తన్+వాయ్+అకమ్= తననోటిలో, పుకవైత్తు= ప్రవేశింపజేసి, (మ్రింగి), ఉమిళ్న్దు= బయలుపరచి, అవైయాయ్= ఆలోకములలోన నుండి, అవై అల్లనుమాయ్= వాని బాధలు తమ కంటనివాడై, కేశవన్= కేశవుని, అడియిణైమిశై= శ్రీచరణ ద్వయముపై, కురుకూర్+శడకోపన్= కురుకాపురాధిపతి నమ్మాళ్వారులు, శొన్న= సాయించిన, తూయ= పరిశుద్ధములగు, ఆయిరత్తు= వేయి పాశురములలో, ఇప్పత్తాల్= ఈపదిచే, తువళ్+ఇన్థి= దోషము లేనివారై, పత్తర్+అవర్= భక్తులగుదురు.

వివ:– సప్తలోకములకు స్వామియై వానిని ప్రళయకాలమున తన చిరు బొజ్జ నిడికొని తర్వాత వెలికి గ్రక్కినవాడు శ్రీకృష్ణుడు, బ్రహ్మ రుద్రుల కంతర్యామియైన యా కేశవుని శ్రీపాదవిషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన నిర్దుష్టమగు సహస్రగీతిలోని యీ గాథా దశకము ననుసంధించువారు భగవద్విషయముగా పరిశుద్ధ భక్తిపూరితాంతఃకరణులు కాగలరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

తువళిల్ మామణిమాడమ్

అవ:– ఆళ్వారునాయకి తల్లితో ఆమె చెలికత్తె లిట్లను చున్నారు.

***1. తువళిల్ మామణిమాడ మోఙ్గు తులైవిల్లిమఙ్గలమ్ తొళుz**
మివళై, నీరినియన్నైమీరుమక్కాశై యిల్లై విడుమినో,
తవళవొణ్ శఙ్గుశక్కర మెన్నుమ్ తామరై త్తడఙ్గణెన్దుమ్,
కువళై యొణ్ మలర్ క్కణ్కళ్నీర్మల్క నిన్నునిన్ను కుమిఙుమే.

టీక:– అన్నైమీర్= ఓయమ్మలారా! తువళ్+ఇల్= నిర్దుష్టమగు, మా= శ్లాఘ్యమైన, మణిమాడమ్= రత్నఖచిత భవనములు, ఓఙ్గు= వృద్ధి యగుచున్న, తులైవిల్లిమఙ్గలమ్= తులవిల్లి మంగళమను దివ్యక్షేత్రమును, తొళుమ్= ఆశ్రయించుచున్న, ఇవళై= ఈమెను (మరలించు), ఆశై= ఆశ, ఇన్థి= ఇక, ఉమక్కు= మీకు, ఇల్లై= లేదు, విడుమిన్= (ఈమెను) వదలుడు, తవళమ్= ధవళమైన (తెల్లవి), ఒణ్= చక్కని, శఙ్గు= శంఖము, శక్కరమ్= చక్రము, ఎన్నుమ్= అనియు, తామరై= తామరవంటి, తడమ్= విశాలమగు, కణ్= కన్నులు, ఎన్నుమ్= అనియు (పలికి), కువళై= కువలయము (నల్లకలువ) యొక్క, ఒణ్= అందమైన, మలర్= పుష్పములవంటి, కణ్కళ్= నేత్రములందు, నీర్= నీరు, మల్క= క్రమ్ముకొనగా, నిన్నునిన్ను= నిరంతరముగా, కుమిఙుమ్= కుములుచున్నది.

వివ:– ఓ తల్లులారా! తులైవిల్లి మంగలము నాశ్రయించి యచ్చట వేంచేసియున్న శ్రియఃపతి యొక్క దివ్యసౌందర్యము ననుభవించి బాష్పముఖియై లోలోననే కుమిలిపోవుచున్న యీమెను మీరికమీద స్వాధీన పరచుకొనలేరు. ఈమె మీమాట వినదు.

2. కుమిఱు మోశై విశవొలి త్తులై విల్లిమఙ్గలమ్ కొణ్డుపుక్కు,
అముతమెన్ మొళియాళై నీరుమక్కాశై యిన్ఱి యకత్తినీర్,
తిమిర్ కొణ్డాలొత్తు నిఱ్కుమ్మత్తివళ్ తేవతేవపిరానెన్ఱే
నిమియుమ్ వాయొడు కణ్ణణ్ణీర్ మల్క నెక్కొశిన్దు కరైయుమే.

టీక:– కుమిఱు= (భేదము తెలియకుండ) వృద్ధి యగుచున్న, ఓశై= (వేదాధ్యయన) ఘోషము గల, విళవు= ఉత్సవమందలి, ఒలి= కోలాహలము గల, తులై విల్లిమఙ్గలమ్= అచటకు, కొణ్డు= తీసికొనిపోయి, పుక్కు= ప్రవేశించి, అముతమ్= అమృతమువలె, ఇన్= భోగ్యమగు, మొళియాళై= మాట గల యీమెను, ఉమక్కు= మీకు, ఆశై+ఇన్ఱి= (ఈమె మధురాలాపమందలి) ఆశ లేకపోవుటచే, నీర్= మీరు, అకత్తినీర్= వదలివేసినారు, ఇవళ్= ఈమె, తిమిర్ కొణ్డాలొత్తు= స్తబ్ధురాలయినట్లు, నిఱ్కుమ్= ఉండును, మత్తుమ్= మరియు, తేవతేవర్క్కు= నిత్యసూరులకు, (విష్వక్సేనాదులకు) పిరాన్= స్వామి, ఎన్ఱే= అనియే, నిమియుమ్= (పల్క) శక్తిలేక చరించుచున్న, వాయ్+ఒడు= అధరముతో, కణ్గళ్= కనులలో, నీర్మల్క= నీరు నిండునట్లు, నెక్కు= శిథిలమై, ఒశిన్దు= పరవశయై, కరెయుమ్= కరగుచున్నది.

వివ:– ఓయమ్మలారా! ఈమెను మీరు తులవిల్లి మంగలమున స్వామివారి యుత్సవమునకు తీసికొనిపోయిన నాటినుండి యాకోలాహలమును విని యీమె భగవద్గుణానుసంధానైకలగ్నచిత్తయై పోయినది. ఈమె మధురవాణిని విను నవకాశము గూడ మీరే పోగొట్టుకొన్నారు.

3. కరైకొళ్ పై మ్పొళిzల్ తణ్పణై త్తులైవిల్లి మఙ్గలమ్ కొణ్డు వుక్కు
ఉరైకొ ళిన్ మొళిzయాళై నీరుమక్కాశై యిన్ఱి యకత్తినీర్,
తిరైకొళ్ పౌవత్తు చ్చేర్న్దతుమ్ తిశై ఞాలమ్ తావి యళన్దతతుమ్,
నిరైకళ్ మేయ్త్తతుమే పిత త్తి నెడుఙ్గణ్ణీర్ మల్క నిఱ్కుమే.

టీక:– కరైకళ్= (నదీ) తీరమున వ్యాపించిన, పై= విశాల మగు, పొళిల్= తోటలను, తణ్= చల్లని, పణై= కొలనులు గల, తులవిల్లిమంగలమ్= ఆప్రదేశమునకు, కొణ్డుపుక్కు= తీసికొనిపోయి ప్రవేశించి, ఉరైకొళ్= (లోకులు) కొనియాడదగిన, ఇన్= మధురమగు, మొళియాళై= వాణిగల యీమెను, ఉమక్కు= మీకు, ఆశై+ ఇన్ఱి= అశలేకయే, నీర్= మీరు, అకత్తినీర్= దూరముగా చేసికొనిరి, తిరైకొళ్= ఆలలు గల, పౌవత్తు= సముద్రమును, శేర్న్దతుమ్= (ఆస్వామి) నివాసముగా చేసికొనుటయు, తిశమ్= దిక్కులతోచేరిన, ఞాలమ్= భూమిని, తావి= (అవలీలగా) పెరిగి, ఆళన్దతుమ్= కొలుచుటయు, నిరైకళ్= (ఆల) మందలను, మేయ్త్తతుమ్= మేపుటయు, పితత్తు= జల్పించి, (పలికి) నెడుమ్కణ్= విశాలనేత్రములందు, నీర్= నీరు, మల్క= నిండునట్లు, నిఱ్కుమ్= (ఈమె) స్తబ్ధయైయున్నది.

వివ:– సరోవరరమ్యారామాదులచే నొప్పియున్న తులవిల్లి మంగలమునకు మీరు తీసికొనివెళ్ళగా యీమె యచ్చట వేంచేసియున్న శ్రియః పతియొక్క దివ్యగుణములందు మగ్నురాలై మీవశము తప్పినది. ఈ యనర్థము మీరే తెచ్చుకొన్నారు. మా దేమున్నది?

4. నిఱ్కుమ్ నాన్మఱైవాణర్ వాళ్ తులైవిల్లి మఙ్గలమ్కణ్డపిన్
అఱ్కు మొన్ఱు మఱవుఱాళ్ మలిన్దాళ్ కణ్డీ రివ ళన్నైమీర్,
కఱ్కుమ్ కల్వి యెల్లామ్ కరుఙ్గడల్వణ్ణన్ కణ్ణపిరానెన్ఱే,
ఒఱ్కు మొన్ఱు మిల ఉకన్దుక న్దుళ్ మకిళ్zన్దు కుళైzయుమే.

టీక:– నిఱ్కుమ్= నిత్యమైన, నాల్+మఱై= నాల్గువేదములు, (చదివిన) వాణర్= బ్రాహ్మణులు, వాళ్z= నివసించు, తులై విల్లి మఙ్గలమ్= తులవిల్లి మంగలమును, కణ్డపిన్= చూచిన తర్వాత, ఒన్ఱుమ్= ఒక విధముగనైనను, అఱ్కమ్= స్త్రీత్వమర్యాదను, అఱ= కొంచెమైనను, ఉఱాళ్= పొందకుండనున్నది, అన్నైమీర్= ఓతల్లులారా, ఇవళ్= ఈనాయకి, మలిన్దార్కణ్డీర్= మర్యాద మీరుట చూచితిరా, కఱ్కుమ్= నేర్చుకొనుచున్న, కల్వి+ఎల్లామ్= మాటలన్నియు, కరు= నల్లని, కడల్వణ్ణన్=

సముద్రకాంతి గల, కణ్ణపిరాన్= కృష్ణస్వామి, ఎన్ఱే= అనియే, (పల్కుచు) ఒఙ్కమ్= సిగ్గు, ఒన్ఱుమ్= కొంచె మైనను, ఇలళ్= లేనిదై, ఉకన్దు+ఉకన్దు= మిక్కిలి సంతోషించి, ఉళ్= లోపల, మకిళ్zన్దు= ప్రీతిచెంది, కుళైzయుమ్= శిథిలయగుచున్నది.

వివ:– ఓయమ్మలారా! ఈమె తులవిల్లిమంగలమున స్వామిని సేవించినప్పటినుండి మీమాట వినక నిరంకుశయై శ్రియఃపతి దివ్యనామములనే సదా కీర్తించుచు మిక్కిలి సంతోషించుచున్నది. మీరున్నా రని కూడ చూడక సిగ్గులేని పనులు చేయుచున్నది.

5. కుళైయుమ్ వాణ్ముకత్తేళై యైత్తులైవిల్లి మఙ్గలమ్ కొణ్డు
ఇళైzకొళ్శోతి చ్చెన్దామరైక్కణ్ పిరానిరున్దమె కాట్టినీర్,
మళైz పెయ్తా లొక్కుమ్ కణ్ణనీరినో డొన్ఱుతొట్టు మైయ్యార్ న్దివళ్,
నుళైzయుమ్ శిన్దైయ ళన్నైమీర్ తొళుz మత్తిశైయుత్తు నోక్కియే.

టీక:– కుళైయుమ్= శిథిలమైన, వాళ్ముకత్తు= సుందరవదనముగల, ఏళైzయై= (భగవద్గుణానుభవముచే) చపలయగు నీమెను, తులై విల్లి మఙ్గలమ్= అచటకు, కొణ్డుపుక్కు= తీసికొనిపోయి ప్రవేశించి, ఇళైzకొళ్= ఆభరణకాంతితో, శెమ్తామరై= ఎఱ్ఱతామరలవంటి, కణ్= నేత్రములను గలిగిన, పిరాన్= స్వామి, ఇరున్దమై= వేంచేసియున్న విధమును, కాట్టినీర్= చూపినారు, అన్నైమీర్= ఓతల్లులారా, అన్ఱుతొట్టుమ్= అది మొదలుగ, ఇవళ్= ఈమె, మళైzపెయ్తాల్+ఒక్కుమ్= వర్ష ధారలతో సమానమగు, కణ్ణనీర్+ఒడు= కన్నీటితో, మైయార్న్దు= భ్రమించి, మళైzయుమ్= (భగవద్గుణములందు) అవగాహించుచున్న, శిన్దైయళ్= మనస్సు గలదై, అత్తిశై= ఆదిక్కును, ఉత్తు= ఏకాగ్రముగా, నోక్కి= చూచి, తొళుమ్= అంజలి చేయును.

వివ:– ఓతల్లులారా! మీరీమెను తీసికొని వెళ్ళి తులవిల్లి మంగలమున వేంచేసియున్న స్వామిని చూపినప్పటినుండి తద్గుణానుభవామృత రసై కపానమత్త చిత్తయై యాడిక్కుకు తిరిగి యంజలి చేయుచున్నది.

విశే:– ఇట నశోకవనమున జగదేకమాత సీతను మారుతి దర్శించి తలచిన మాటలు గల యీశ్లోకము సందర్భోచితము.

శ్లో. నైషా పశ్యతి రాక్షస్యో నేమాన్ పుష్పఫలద్రుమాన్,
ఏకస్థహృదయా నూనం రామమే వానుపశ్యతి.

ఈ తల్లి ఈ వనమునందలి స్త్రీలను గాని యిచటి పుష్పఫల భరిత ద్రుమశోభను గాని చూచుట లేదు. ఏకాగ్రచిత్తయై శ్రీరాముని మాత్రమే తలచుచున్నందున తక్కిన వీమె కంటి కానుట లేదు.

6. నోక్కుమ్ పక్క మెల్లామ్ కరుమ్బొడు శెన్నెలోఙ్గు శెన్దామరై,
వాయ్క్కుమ్ తణ్ పొరునల్ వడకరై వణ్ణులై విల్లి మఙ్గలమ్,
నోక్కుమే లత్తిశై యాల్లాల్ మఱునోక్కిలళ్ వైకల్ నాడొఱుమ్,
వాయ్కొళ్ వాశకముమ్ మణివణ్ణన్ నామమే యివ ళన్నైమీర్.

టీక:– నోక్కుమ్= చూచిన, పక్కమ్+ఎల్లామ్= చోటంతయు, కరుమ్బు+ఒడు= చెరుకుతోగూడ, శెమ్+నెల్= ఎఱ్ఱ ధాన్యమును, ఓఙ్గు= పెరిగిన, శెమ్+తామరై= ఎఱ్ఱతామరయు, వాయ్క్కుమ్= సమృద్ధమైన, తణ్= చల్లని, పొరునల్= తామ్ర పర్ణియొక్క, వడకరై= ఉత్తరతీరమందలి, వణ్= అందమగు, తులై విల్లిమంగలమ్= అను పేరుగల క్షేత్రమును, నోక్కుమ్+ఏల్= చూచినచో, అ+తిశై+అల్లాల్= ఆ దిశ తప్ప, మఱు= మరొకదానిని, నోక్కిలళ్= చూడదు, అన్నైమీర్= ఓతల్లులారా, వైకల్నాళ్+తొఱుమ్= గడచుచున్న దిన మంతయు, ఇవళ్= ఈమె యొక్క, వాయ్కొళ్= నోటితో చెప్పుచున్న, వాశకమ్= మాటలును, మణి= నీలరత్నమువంటి, వణ్ణన్= కాంతిగల శ్రియఃపతియొక్క, నామమే= తిరునామములే.(అయి యుండును).

వివ:– ఓయమ్మలారా! చెరకుతోటలతోను, విరియబండిన ధాన్యపు పొలములతోను, పద్మాకరములతోను అతిరమణీయమైన నగరమది. తామ్రపర్ణీనదికి ఉత్తరతీరమునగల ఆ తులవిల్లి మంగలమును తప్ప ఈ

ఆళ్వారునాయకి మరిదేనిని గాని కన్నెత్తి చూడదు. ఆ రమారమణుని నామములు తప్ప ఇతరమును విననే వినదు.

**7. అన్నైమీ రణిమామయిల్ శిఱుమానివళ్ నమ్మై క్కైవలిన్దు,
ఎనవార్తైయుమ్ కేట్కుఱాళ్ తులైవిల్లిమజ్గలమెన్నల్లాల్,
మున్నమ్ నోత్త వితికొలో ముకిల్వణ్ణన్ మాయజ్గొలో, అవన్
శిన్నముమ్ తిరునామము మివళ్ వాయనకళ్ తిరున్దవే.**

టీక:– అన్నైమీర్= ఓ తల్లులారా, అణి= అందమగు, మా= కాంతిగల, మయిల్= నెమలివలెను, శిఱుమాన్= చిన్నలేడి వలెను, ఇవళ్= ఈమె, నమ్మై= మనసు, కైవలిన్దు= అతిక్రమించి,తులై విల్లివఙ్గలమ్+ఎన్ఱు+అల్లాల్= అను మాట తప్ప, ఎన వార్తైయుమ్= ఏమాటయు, కేట్కురాళ్= వినదు, మున్నమ్= జన్మాంతరమున, నోత్త= నోచిన, వితికొలో= భాగ్యమో, ముకిల్వణ్ణన్= మేఘకాంతి గల శ్రీకృష్ణుని, మాయమ్+కొలో= ఆశ్చర్యచేష్టితమో, (ఇది) అవన్= వాని, శిన్నముమ్= చిహ్నములును, తిరునామమ్= తిరునామములను, తిరున్ద= స్వచ్ఛ మగుటకై, ఇవళ్= ఈమెయొక్క, వాయనకళ్= నోటిలోనున్నవి.

వివ:– ఓ తల్లులారా! ఈ బాలిక తులవిల్లిమంగల మను మాటతప్ప మనమాటలు వినదు, ఈమె నెమలివలె అందమైనది. చెంగు చెంగున దాటుచు బెదరుచూపులతోచూచు లేడిపిల్ల యొక్క చూపుల నీమె చూపులు తలపించుచుండును. ఇది యీమె జన్మాంతరమునందు చేసిన పుణ్యముల ఫలమో లేక అవ్యాజ భగవత్కృపయో తెలియకున్నది.

**8. తిరున్దు వేతముమ్ వేళ్వియుమ్ తిరుమామకళిరున్దామ్ మలి
న్దిరున్దు వాళ్z పొరునల్ వడకరై వణ్డులై విల్లి మఙ్గలమ్,
కరు న్దడ ఙ్కణ్ణికైత్తొళుzత వన్నాళ్ తుడఙ్గి యిన్నాడొఱుమ్ఇరు.
న్దిరు న్దరవి న్దలోశన వెన్ఱెన్ఱే నైన్దిరఙ్గుమే.**

టీక:– తిరున్దు= సుశిక్షితమగు, వేదముమ్= వేదమును, వేళ్వియుమ్= యాగమును, మా= శ్లాఘ్యమగు, తిరుమకళిరుమ్= శ్రీమహాలక్ష్మియును, తామ్= తాము, మలిన్దు+ఇరున్దు= (సముద్రమువలె) నిండుగానుండి, వాళ్z= శోభిల్లుచున్న, పొరునల్= తిరుప్పొరునల్ (తామ్రపర్ణి) అనునదియొక్క (ఉత్తరతీరమునందలి) వణ్= అందమైన, తులై విల్లిమఙ్గలమ్= అను ఊరును, కరు= నల్లనై, తడమ్= విశాలమగు, కణ్ణి= కన్నులు గల యీమె, కైతొళుzతు= చేతులతో సేవించిన, అన్నాళ్తుడఙ్గి= ఆదినము మొదలుగ, ఇన్నాళ్తొఱుమ్= ఈదినమువరకు, ఇరున్దు+ఇరున్దు= చిరకాలమునుండి, అరవిన్దలోశనా= అరవిందలోచనుడా, ఎన్ఱు+ఎన్ఱే= అవి పలుమారు పలికి, నైన్దు= శిథిలాంతఃకరణముతో, ఇరఙ్గుమ్= బాధ పడుచున్నది.

వివ:– సుశిక్షితు లగు చతుర్వేద పండితు లచట కోకొల్లలుగా యాగములు నిర్వర్తించుచుందురు. తిరుప్పొరునల్నదికి ఉత్తరతీరమున నున్న సుందర మగు నా నగరమును సేవించిననాటినుండి యీమె యా శ్రియఃపతి తిరునామములనే పల్కుచు సదా ఖేదపడుచున్నది.

**9. ఇరఙ్గి నాడొఱుమ్ వాయ్వెరీఇ యివళ్ కణ్ణనీర్క ళలమర,
మరఙ్గళు మిరఙ్గుమ్ వకై మణివణ్ణవో వెన్ఱు కూవుమాల్,
తరఙ్గమ్ వాయ్పిళన్దా నుఱై తులైవిల్లిమఙ్గల మెన్ఱు, తన్
కరఙ్గళ్ కూప్పి త్తొళుz మవ్వూర్ త్తిరునామ ఙ్కత్తతప్పిన్నైయే.**

టీక:– ఇవళ్= ఈ లేమ, నాళ్+తొఱుమ్= ప్రతిదినమును, ఇరఙ్గి= ఖేదపడుచు, వాయ్వెరీఇ= ప్రలాపించి, కణ్ణనీర్కళ్= కన్నీరు, అలమర= కారుచుండగా, మరఙ్గళుమ్= వృక్షములు గూడ, ఇరఙ్గుమ్ నకై= దయచూపునట్లు, మణి= మణిపంటి, వణ్ణవో= కాంతిగలవాడా, ఎన్ఱు= అని, కూవుమ్= అరచుచున్నది, తురఙ్గమ్= గుఱ్ఱమై వచ్చిన కేశియొక్క, వాయ్= నోటిని, పిళన్దాన్= చీల్చిన కృష్ణుడు, ఉఱై= నివసించు, తులై విల్లిమఙ్గలమ్, ఎన్ఱు= అని, అవ్వూర్ తిరునామమ్= ఆ

దివ్యదేశనామమును, కత్తతప్పిన్నై= చెప్పిన తర్వాత, తన్‌కరజ్గళ్= తన చేతులను, కూప్పి= జోడించి, తొళుమ్= ఆశ్రయించును.

వివ:– ఈమె ప్రతిదినము బాధపడుచు కన్నీరు కారుచుండగా వృక్షములు కూడ సహానుభూతి చూపునట్లు 'ఓ నీలవర్ణుడా' అని స్వామిని పిలచును. గుఱ్ఱమై వచ్చిన కేశిరాక్షసుని నోటిని చీల్చిన శ్రీకృష్ణుడు నివసించు తులవిల్లి మంగలము పేరు చెప్పిన వెంటనే ఆ స్వామికి తన చేతులు జోడించును.

విశే:– ఇట నీకుమారసంభవశ్లోకము స్మరణకు వచ్చును. పార్వతి పరమేశ్వరునకై పడువిరహతాపము సందర్భము.

శ్లో. త్రిభాగశేషాను నిశాసు చ క్షణం
నిమీల్య నేత్రే సహసా వ్యబుధ్యత,
క్వ నీలకంఠ! వ్రజసీ త్యలక్ష్యవా
గసత్యకంఠార్పితబహుబంధనా.

నిద్రపోవుచున్న పార్వతి రాత్రి నాల్గవజామున నిద్రలేచి అస్పష్టముగా 'ఓ నీలకంఠా! ఎక్కడకు పోవుచున్నావు' అని పల్కి తన ప్రియు డెదుట లేకపోయినను ఆతని కంఠమున తన కౌగిలిని చేర్చును.

10. పిన్నైకొల్ నిలమామకళ్‌కొల్ తిరుమకళ్‌కొల్ పిఱన్దిట్టాళ్,
ఎన్నమాయజ్గొలో ఇవళ్ నెడుమాలెన్డే నిన్టుకూవుమాల్,
మున్నివన్దవ న్నిన్ఱిరు న్దుఱైయు న్దులై విల్లిమజ్గలమ్,
శెన్నియాల్ వణజ్గు మవ్వూర్తిరునామ జ్కేట్పతు శిన్దైయే.

టీక:– పిన్నైకొల్= నప్పిన్నయో, నిలమ్= భూమికి నిర్వాహకురాలై, మా= శ్లాఘ్యయగు, మకళ్‌కొళ్= భూదేవియో, తిరు మకళ్‌కొళ్= శ్రీ మహాలక్ష్మియో, పిఱన్దిట్టాళ్= (ఈబాలికగా) అవతరించెను, ఎన్నమాయజ్గొలో= ఏమాశ్చర్యము, ఇవళ్=

ఈమె, నెడుమాల్+ఎన్డే= సర్వేశ్వరు డనియే, నిన్టు= (ఏకాగ్రముగా) ఉండి, కూవుమ్= అరచుచు పిలచును, అవన్= ఆ సర్వేశ్వరుడు, మున్నివన్దు= మునుపువచ్చి, నిన్టు= ఉండి ఉఱైయుమ్= నిత్యవాసము చేయు, తులై విల్లి మజ్గలమ్= ఆ యూరును, శెన్నియాల్= శిరస్సుచే, వణజ్గుమ్= నమస్కరించును, అవ్వూర్ తిరునామమ్= ఆ దివ్యదేశనామమును, కేట్పతు= వినుటయందు, శిన్దై= మనస్సు కలిగియుండును.

వివ:– భగవద్గుణానుభవ సంకీర్తనలయం దీమెయొక్క యభినివేశము చూచినచో శ్రీ భూనీళాదేవులలో ఒక రీమెగా నవతరించి యుందు రని తోచును. కాననే యీామె తద్దేశ దివ్యనామామృతానుసంధానముననే యాసక్తి చూపును.

***11. శిన్దైయాలుమ్ శొల్లాలుమ్ శెయ్‌కై యినాలుమ్ తేవపిరానైయే,**
తన్దై తాయె న్ఱడైన్ద వణ్ కురుకూరవర్ చడకోపన్
మున్దై యాయిర త్తుళ్ళివై తులై విల్లి మలజ్గలత్తై చ్చొన్న,
శెన్దమిళ్z పత్తుమ్‌వల్లా రడిమై శెయ్‌వార్ తిరుమాలుక్కే.

టీక:– తేవపిరానైయే= దేవాదిదేవు డగు శ్రియఃపతినే, తన్దై= తండ్రి, తాయ్= తల్లి, ఎన్టు= అని, శిన్దైయాలుమ్= మనస్సు చేతను, శొల్లాలుమ్= వాక్కు చేతను, శెయ్‌కైయినాలుమ్= చేఁత (కాయము) చేతను, అడైన్ద= పొందినవారై, పణ్= సుందరమగు, కురుకూర్+అవర్= కురుకాపురి స్వామి యగు, శడకోపన్= నమ్మాళ్వారులు, తులవిల్లి మజ్గలత్తై= ఆ దివ్యక్షేత్రమునుగూర్చి, శొన్న= ప్రసాదించిన, మున్దై= అనాదివేదార్థ ప్రతిపాదక మగు, ఆయిరత్తుళ్= వేయిలో చేరిన, శెమ్+తమిళ్= సుందర (సులభ) ద్రావిడరూపమైన, ఇవైపత్తుమ్= ఈ పదింటిని, వల్లార్= అభ్యసించువారు, తిరుమాలుక్కు= శ్రియఃపతికి, అడిమై= కైంకర్యము, శెయ్‌వార్= చేయుదురు.

వివ:– శ్రియఃపతియే సర్వవిధ బంధువు అని మనోవాక్కా యములలో నాశ్రయించినారు నమ్మాళ్వారులు, వారు ప్రసాదించిన తులవిల్లి మంగళ

విషయమైన యీ పది పాశురములు నేర్చుకొనువారు భగవత్కైంకర్య లక్ష్మీసంపన్ను లగుదురు.

విశే:- ఇట నీ పాశురము ప్రసంగోచితము.

పా. నన్మైయాల్ మిక్క నాన్మఱైయాళర్కళ్
పున్మైయాక క్కరుతు వ రాతలిల్
అన్నైయా యత్తనా యెన్నై యాణ్డిడుమ్
తన్మైయాన్ శడకోప నెన్నమ్బియే

-(కణ్ణిమణ్ శిరుత్తామ్బు)

మంచితనముచే మించిన చతుర్వేదవేత్త లందరు నామాటను సత్యమని దృఢీకరింప గలరు. తల్లియై తండ్రియై నన్ను కాపాడు శఠకోప మహర్షియే నాస్వామి సుడీ అని మధురకవి యాళ్వారులు మన యీ నమ్మాళ్వారులను గూర్చి పల్కిరి గదా!

విశే:- త్రికరణశుద్ధిగా అన్నప్పుడు వరవరముని యను నామాంతరము గల మణవాళమహామునియొక్క యీ శ్లోకము:-

శ్లో. వాచా యతీంద్ర! మనసా వచసా చ యుష్మత్
పాదారవిందయుగళం భజతాం గురూణామ్,
కూరాధినాథ కురు కేశముఖాద్య పుంసాం
పాదానుచింతనపర స్సతతం భవేయమ్.

-(యతి రాజవింశతి)

- ఉదాహరణీయము.

యతిరాజగు నో రామానుజాచార్యా! త్రికరణశుద్ధితో నీ పాదారవింద యుగళమును భజించునట్టి కూరేశ కురుకేశాదుల పాదచింతనముచేతనే సదా కాలము గడపుకొందును గాక!

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

మాలుక్కువైయమ్

అవ: ఇంత వ్యామోహములో నున్నను భగవదనుభవా లాభముచే ఆళ్వారునాయకి కృశించిపోయి తన ఆభరణాదులు జారిపోయిన వనుచున్నారు.

*1. **మాలుక్కు వైయ మళన్ద మణాళఱ్కు,**
నీలక్కరునిఱమేక నియాయఱ్కు,
కోల చ్చెన్దామరైక్కణ్ణఱ్కు, ఎన్కొజ్గల
రేలక్కుళzలి యిళzన్దతు శజ్గే.

టీక:– మాలుక్కు= అశ్రితవ్యాముగ్ధుడై, వైయమ్= భూమిని, అళన్ద= కొలిచిన, మణాళఱ్కు= నాయకుడై, నీలమ్= స్నిగ్ధమై, కరు= నల్లని, నిఱమ్= రంగు గల, మేకమ్+నియాయఱ్కు= మేఘమువంటివానిని, కోలమ్= అందమైన, శెమ్+తామరై= ఎఱ్ఱని పద్మమువంటి, కణ్ణఱ్కు= నేత్రములు గల స్వామి నాశించి, కొజ్గు= తేనె గల, అలర్= పూలు అలంకరించిన, ఏలమ్+కుళzలి= ఏలకి కాయల పరిమళముతో కూడిన కొప్పుగల యామె, శజ్గు= శంఖవలయమును, ఇళన్దతు= పోగొట్టుకొన్నది.

వివ:– అశ్రితవ్యామోహముతో త్రివిక్రమావతార మెత్తి భూమిని కొలిచిన వాని దివ్యచేష్టలను, దివ్యదేహ సౌందర్య లావణ్యములను అనుభవింప నాశించినది నాయీ బిడ్డ. కాని అయ్యో! తదనుభవ విరహముచే కృశించిపోయిన యామె చేతదాల్చిన శంఖవలయములు జారిపోయి కాలికడియములే యయినవి గదా!

2. **శజ్గువిల్ వాళ్ తణ్డు శక్కరక్కైయఱ్కు,**
శెజ్గనివాయ్ చ్చెయ్యతామరైక్కణ్ణఱ్కు;

కొజ్గలర్ తణ్ణన్దుళాzయ్మడియానుక్కు, ఎన్
మజ్గై యిళzన్దతు మామైనిఱమే.

టీక:– శజ్గు= శ్రీపాంచజన్యమును, విల్= శార్ఙ్గమును, వాళ్= నందక (ఖడ్గ) మును, తణ్డు= కౌమోదకీగద (దండము)ను, శక్కరమ్= సుదర్శన (చక్ర) మును, కైయఱ్కు= శ్రీహస్తమున గలవాడును, శెమ్= ఎఱ్ఱని దొండపండువంటి, వాయ్= అధరమును, శెయ్య= ఎఱ్ఱని, తామరై= తామరవంటి, కణ్ణఱ్కు= కన్నులు గల్గిన, కొజ్గు= తేనె, అలర్= వ్యాపించియున్న, తణ్= చల్లని, అమ్= అందమైన, తుళాయ్= తులసిమాల గల, ముడి యానుక్కు= కిరీటము గల శ్రియఃపతి నాశించి, ఎన్ మజ్గై= నాబిడ్డ, మామై= సుందరమగు, నిఱమ్= కాంతిని, ఇళన్దతు= పోగొట్టు కొన్నది.

వివ:– శ్రియఃపతియొక్క శంఖచక్రఖడ్గగదాశార్ఙ్గము లను పంచా యుధములను, స్ఫురత్కిరీటాంగద హారకంఠికామణీంద్ర కాంచీ గుణనూపురాది దివ్యాభరణములను, అతిసుందరము లగు నేత్రాది దివ్యావయవములను సేవింప నాశించిన యామె శరీరము భగవద్విరహముచే కృశించిపోయినది గదా!

3. **నిఱజ్గరియానుక్కు నీడుల కుణ్డ,**
తిఱమ్కిళర్ వాయ్చ్చి ఱుక్కళ్వరవఱ్కు,
కఱజ్గియ శక్కరక్కై యవనుక్కు, ఎన్
పిఱ జ్గిరుజ్కూన్ద లిళz న్దతు పీడే.

టీక:– నిఱమ్+కరియానుక్కు= శ్యామవర్ణము గలిగి, నీడు= విశాలమగు, ఉలకు= లోకము(ల)ను, ఉణ్డ= అరగించిన, తిఱమ్= విధమును, కిళర్= సూచించుచున్న, వాయ్= అధరము గల, శిఱు= బాలుడగు, కళ్వర్+అవఱ్కు= అపరిచ్ఛిన్న మహిమతో, కఱజ్గియ= తిరుగుచున్న, శక్కరమ్= సుదర్శనమును, కైయవనుక్కు= కరమునగలవాని నాశించి, పిఱజ్గు= విబిడమై, ఇరు= దీర్ఘమైన, ఎన్= నా, కూన్దల్= కబరీభరము గల యాబిడ్డ, పీడు= మహిమను, ఇళzన్దతు= పోగొట్టుకొనెను.

వివ:– సర్వలోకముల నారగించి ప్రళయకాలమున వటపత్రమున పవ్వళించి యున్న శ్రియఃపతిని సేవింప నాశించి సుదీర్ఘ కేశపాశము గల నాయీబిడ్డ తన పరువు మర్యాదలను భగ్నము చేసికొన్నది.

4. పీడుడై నాన్‌ముకనై ప్పడైత్తానుక్కు
మాడుడై వైయ మళన్ద మణాళర్కు,
నాడుడై మన్నర్కు త్తూతు శెయ్ నమ్బిక్కు, ఎన్
పాడుడై యల్‌కు లిళZ న్దతు వణ్బే.

టీక:– పీడు+ఉడై= మహత్త్వము గల, నాల్+ముకనై= చతుర్ముఖబ్రహ్మను, పడైత్తానుక్కు= సృష్టించి, మాడు+ఉడై= ధనముగల, వైయమ్= భూమిని, అళన్ద= కొలిచిన, మణాలఱ్కు= నాయకుడై, నాడుడై= దేశము గల, మన్నఱ్కు= రాజు లైన పంచపాండవులకు, తూతుశెయ్= దూతయై వెళ్ళిన, నమ్బిక్కు= పూర్ణుడైన శ్రియః పతిని కోరి, పాడుడై= విశాలమైన, ఎన్= నా, అల్‌కుల్= జఘనసీమ గల యీలేమ, పణ్బు= తన స్వభావమును, ఇళన్దతు= పోగొట్టుకొన్నది.

వివ:– చతుర్దశభువనములను సృష్టించిన చతుర్ముఖబ్రహ్మను సృష్టించి నంతటి గొప్పవా డయినను ఆశ్రితరక్షా దీక్షతో పాండవులకు సారథ్యము చేసిన యతిసులభుడగు శ్రియఃపతిని సేవింప నాశించి యీమె తన స్వభావమును పోగొట్టుకొన్నది.

విశే:– ఇట ద్రౌపదియొక్క జఘనసౌందర్యమును సూచించు నీశ్లోకము ప్రకరణార్హము.

శ్లో. పాంచాల్యాః పద్మపత్రాక్ష్యాః స్నాయంత్యా జఘనం ఘనమ్,
యాఃస్త్రియో దృష్టవత్య స్తాః పుంభావం మనసా యయుః.
–మహాభారతము

ద్రౌపదీదేవి స్నాన మాడుచుండగా ఆమె ఘనజఘన సౌందర్య లావణ్యములను కన్నులార గాంచిన స్త్రీలు అయ్యో, మేము గూడ పురుషులము కాకపోతిమే అని విచారించినారు" అని వ్యాసభగవానుడు వర్ణించిన తీరు ఇట స్మరణీయము.

5. వణ్‌పుడై వేతమ్ పయన్ద పరనుక్కు
మణ్‌పురై వైయ మిడన్ద వరాకఱ్కు
తెణ్ పునల్ పళ్ళి యెన్‌తేవపిరానుక్కు, ఎన్
కణ్‌పునై కోతై యిళZన్దతు కఱ్పే.

టీక:– పణ్బు+ఉడై= (తత్త్వప్రతిపాదన) సామర్థ్యము గల, వేతమ్= వేదమును, పయన్ద= ఉపదేశించిన, పరనుక్కు= పరాత్పరుడును, మణ్‌పురై= మట్టిపొరనుండి, వైయమ్= భూమిని, ఇడన్ద= విడదీసిన, వరాకఱ్కు= వరాహావతారము దాల్చినవాడును, తెణ్= నిర్మల మగు, పునల్= మహాజలమును, పళ్ళి= పడకగాగల, ఎమ్+తేవపిరానుక్కు= మన దేవదేవు నాశించి, కణ్= (ప్రేక్షకుల) కన్నులను, పునై= కప్పు (సౌందర్యముచే నాకర్షించు) చున్న, ఎన్= నా, కోతై= మాల గల యీమె, కఱ్పు= జ్ఞానమును, ఇళZన్దతు= పోగొట్టుకొనెను.

వివ:– మహాసముద్రమున చాపవలె మడత పడిన భూమిని వరాహమై యుద్ధరించినాడు. వేదోపదేశముచే చేతనులకు మిక్కిలి యుపకారము చేసినాడు. అట్టి శ్రియఃపతిని వాంఛించి విఫలమనోరథయై దిక్కుగానక యున్నది గదా యీ మగువ!

6. కఱ్పకక్కావన నఱ్పలతోళఱ్కు
పొఱ్పుడర్ కున్ఱన్న పూన్ద ణ్ముడియఱ్కు,
నఱ్పలతామరై నాణ్మలర్ కైయర్‌క్కు, ఎన్
విఱ్పురువక్కొడి తో ఱ్తతు మెయ్యే.

టీక:– కఱ్పకమ్+కావన= కల్పతరుషండములవంటి, నల్= విలక్షణ మగు, పల= అనేకము లగు, తోళఱ్కు= భుజములు గలవాడును, శుడర్= (ప్రోజ్జ్వల మగు, పొన్+కున్ఱమ్+అన్న= స్వర్ణపర్వతము వంటి, పూ= సుందరమై, తణ్= అనుకూలమైన, ముడియఱ్కు= కిరీటము గలవాడును, నల్= అందమైన, పల= పలు, తామరై= తామరయొక్క, నాళ్= నూతనమగు, మలర్= పూవులవంటి, కైయఱ్కు= చేతులుగల స్వామివారి విషయముగా, విల్= విల్లువంటి, పురువమ్= భ్రూసౌందర్యము గల, ఎన్= నా, కొడి= తీవవంటి యీ పుత్రిక, మెయ్= శరీర సౌష్ఠవమును, తోత్తతు= పోగొట్టుకొన్నది.

వివ:– బంగారపు కొండవలె నత్యుజ్జ్వలముగా మెరయుచున్న శ్రియః పతి శరీరమును, తామరపూవులవంటి చేతులను, కల్పకశాఖల వంటి భుజములను సేవింప నాశపడుచున్న యీనా బిడ్డ శరీరము స్వామి యలాభముచే శిథిలమై పోయెగదా!

విశే:– ఇట నీ శ్లోకార్థము ప్రస్తావోచితము.

శ్లో. **యద్భ్రూభంగాః ప్రమాణం స్థిరతర రచనా**
తారతమ్యేమురారేః
వేదాంతా స్తత్త్వచింతాం మురభిదురసి య
త్పాదచిహ్నై స్తరంతి,
భోగోపోద్ఘాత కేళీచులుకిత భగవ
ద్వైశ్వరూప్యానుభావా,
సా నశ్శ్రీరాస్తృణీతా మమృతలహరిధీ
లంఘనీయై రపాంగైః.

–(శ్రీగుణరత్నకోశము)

శ్రీమన్నారాయణుని స్థావరజంగమాత్మక జగన్నిర్మాణమందలి యెచ్చుతగ్గుల కాకలుములతల్లి కటాక్షపాతమందలి వ్యత్యాసమే ముఖ్యకారణము, త్రిమూర్తులలో పరతత్త్వ మెవ రని నిర్ణయించుటలో నుపనిషత్తుల కేర్పడిన సందేహమును శ్రీరంగనాథ వక్షఃస్థల విరాజమాన యైన శ్రీదేవి లాక్షారసలాంఛనములే నివారించుచున్నవి. (లక్ష్మీపతి యైనవాడే పరతత్త్వ మని యుపనిషత్తులు నొక్కివక్కాణించినవి గదా!) ఆమెతో కేళీవిలాసముల నోలలాడునపుడు స్వామివారికి తన వైభవ మాహాత్మ్యాదులు తృణప్రాయముగ తోచును, అట్టి దేవి శ్రీరంగనాయకి సుధాతరంగములబోని తన కడగంటి చూపులతో మమ్ము కాపాడుగాక!

7. **మెయ్యమర్ వల్కలన్ నన్గణిన్దానుక్కు,**
పైయరవినణై ప్పళ్ళియినానుక్కు,
కైయొడుకాల్ శెయ్య కణ్ణపిరానుక్కు, ఎన్
తైయలిళన్దతు తన్నుడైచ్చాయే.

టీక:– మెయ్= తిరుమేనిలో, అమర్= అమరిన, పల్= వివిధములగు, కలన్= ఆభరణములను, నన్గు= చక్కగా, అణిన్దానుక్కు= అలంకరించుకొన్నవాడును, పై= పడగలుగల, అరవినణై= శేషశయ్యపై, పళ్ళియినానుక్కు= పవ్వళించినవాడును, శెయ్య= ఎఱ్ఱని, కైయొడు= శ్రీహస్తములును, కాల్= శ్రీపాదములును గల, కణ్ణన్ పిరానుక్కు= కృష్ణస్వామినిగూర్చి, ఎన్ తైయల్= నాబిడ్డ, తన్నుడై= తన, శాయ్= ఛాయ (లావణ్యము)ను, ఇళన్దతు= పోగొట్టుకొన్నది.

వివ:– సకల దివ్యాభరణాలంకృతుడై క్షీరసాగరమున నొయ్యారముగా పవ్వళించియున్న శ్రియఃపతియొక్క దివ్యశరీర లావణ్యమును స్మరించి యీ పిల్ల తన సౌందర్య మాతనికి ధారపోసికొన్నది.

8. **శాయక్కురున్ద మొళిత్త తమియఱ్కు**
మాయచ్చకడ ముతైత్త మణాళఱ్కు

పేయ్తై ప్పిణమ్బడ ప్పాలుణ్ పిరానుక్కు, ఎన్
వాశక్కుళzలి యిళzన్దతు మాణ్బే.

టీక:– కురున్దమ్ (అసురరూపమగు) బండి గురువింద చెట్టును, శాయ= క్రిందపడునట్లు, ఒశిత్త= పడద్రోసిన, తమియఱ్కు= అసహాయశూరుడును, శకడమ్= శకటాసురుడు, మాయ= (రూపు) మాసిపోవునట్లు, ఉతైత్త= తన్నిన, మణాళఱ్కు= నాయకుడును, పేయ్తై= పూతనను, పిణ్= శవమై, పడ= (నేల) బడునట్లు, పాల్= (దాని) పాలు, ఉణ్= ఆరగించిన, పిరానుక్కు= ఉపకారియు నైన వానినికోరి, ఎన్= నాకుమారితయై, వాశమ్= సువాసన వ్యాపించు, కుళలి= కొప్పుగల యీామె, మాణ్బు= తన అందమును, ఇళన్దతు= పోగొట్టుకొన్నది.

వివ:– శ్రీకృష్ణుని పూతనా శకటాసురసంహారాది దివ్యచేష్టల ననుసంధించి యీబాల తన స్త్రీత్వధర్మములు ధారపోసికొనెను.

విశే:– ఇట ప్రణయకుపిత యగు అపురూపసౌందర్యవతి సత్యభామ కృష్ణవిషయముగా పలికిన యీ పద్యభావము వినోదకర మైనందున ప్రస్తావార్హము.

ఉ. గట్టివచేతలుం బసలు కల్లదనంబులు నీవు పుట్టగాఁ
బుట్టిన వెందులేని పలుఁబోకలమాయలు నీకు వెన్నతోఁ
బెట్టినవౌ టెఱింగియును బేలతనంబున నిన్ను నమ్మి నా
గుట్టును తేజమున్ మిగులఁ గోల్పడిపోతి నిఁకేమి సేయుదున్.
–పారిజాతాపహరణము

9. మాణ్బమైకోల తైమ్మాయక్కుఱళఱ్కు
శేణ్సుడ ఱ్కున్తన్న శెఙ్జుదర్ మూర్తిక్కు,
కాణ్బెరున్దోత్త తైన్నాకు త్తనమ్బిక్కు, ఎన్
పూణ్బునై మెన్ములై తోత్తతుపొత్తే.

టీక:– మాణ్బు= అందము, అమ్తై= అమరిన, కోలమ్= అందము గల, ఎమ్= మా, మాయమ్+కుఱళఱ్కు= ఆశ్చర్యచేష్టాన్వితుడగు వామనుడును, శేణ్= ఉన్నతమై, శుడర్= తేజోమయమైన, కున్టు+అన్న= పర్వతమువంటి, శెమ్+శుడర్= ఎఱ్ఱని కాంతిగల, మూర్తిక్కు= విగ్రహము కలవాడును, కాణ్= (ఎల్లరు) చూడదగిన, పెరుమ్= గొప్ప, తోత్తమ్= అవతారమహిమ గల, ఎన్ కాకుత్తనమ్బిక్కు= నాకాకుత్థ్సస్వామిని ఆశించి, పూణ్= ఆభరణాలంకృతయగు, ఎన్= నా, మెన్= మృదువైన, ములై= కుచ సౌకుమార్యము గల యీబాల, పొఱ్పు (ఆభరణ) శోభను, ఇళన్దతు= పోగొట్టుకొన్నది.

10. పొఱ్పమై నీణ్ముడి పూన్దన్దుళాzయఱ్కు
మఱ్పొరు తోళుడై మాయప్పిరానుక్కు,
నిఱ్పన పల్లురువాయ్ నిఱ్కు మ్మాయఱ్కు, ఎన్
కఱ్పుడై యాట్టి యిళన్దతు కట్టే.

టీక:– పొఱ్పు= అందము, అమ్తై= నప్పియున్న, నీళ్= పొడవగు, ముడి= కిరీటమును, పూ= మనోహరమై, తణ్= చల్లని, తుళాయఱ్కు= తులసీమాలగలవాడును, మల్= మల్లులతో, పొరు= పోరు సల్పిన, తోళుడై= భుజములు గల, మాయమ్= ఆశ్చర్యభూతుడును, పిరానుక్కు= ఉపకారియు, నిఱ్పన= జంగమస్థావరాత్మకమైన, పల్+ఉరు= అనేవస్తువులకు, ఆయ్= అంతర్యామియై, విఱ్కుమ్= (వాని దోషములు) అంటని, మాయఱ్కు= ఆశ్చర్యావహుడును అగు శ్రియఃపతి నాశించి, ఎన్= నా, కఱ్పుడై యాట్టి= బుద్ధిమతి యగు బిడ్డ, కట్టు= (లోకపు) కట్టుబాటును, ఇళన్దతు= ఉల్లంఘించినది.

వివ:– మల్లయుద్ధమునందు అప్రతిద్వంద్వములగు శ్రీకృష్ణుని మహాభుజములను, ఆతని ఆధిరాజ్య సూచక మగు తులసీమాలికను, సర్వాంతర్యామిత్వమును ఆశించి, స్త్రీ లుండవలసిన లోకమర్యాద వదలి యీామె స్వతంత్రురాలైనది.

***11. కట్టెళిzల్ శోలై నల్ వేఙ్గడవాణనై**
కట్టెళిzల్ తెన్‌కురుకూర్ చ్చడకోపన్ శొల్,
కట్టెళిz లాయిరత్తి ప్పత్తుమ్ వల్లవర్
కట్టెళిzల్ వానవర్ పోక ముణ్బారే.

టీక:– కట్టు= పరిమళము గల, ఎళిzల్= అందమగు, శోలై= తోపులుగల, నల్= విలక్షణ మైన, వేఙ్గడమ్= వేంకటాద్రికి, వాణనై= స్వామి యైన వానినిగూర్చి, కట్టు= ప్రాకారముచే, ఎళిzల్= ఒప్పి, ఎళిzన్= అందమైన, కురుకూర్= కురుకాపురిలోని, శడకోపన్= నమ్మాళ్వారులు, శొzల్= పల్కిన, కట్టుఎళిzల్= చక్కని శబ్దముల కూర్పుగల, ఆయిరత్తు= వేయిలోని, ఇప్పత్తుమ్= ఈ పదిని, వల్లవర్= నేర్చినవారు, కట్టెళిzల్= అప్రతిహతమగు, వానవర్= నిత్యసూరుల, పోకమ్= భోగమును, ఉణ్బార్= అనుభవింతురు.

వివ:– సురమ్య మగు వేంకటాచలమున విరాజిల్లి యున్న శ్రీనివాసుని గూర్చి నమ్మాళ్వారు లనుగ్రహించిన యీ గాథాదశకము ననుసంధించువారు మోక్షపదముప్రాపించి నిత్యసూరులవలె నిరతిశయ బ్రహ్మానంద భాగస్వాము లగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

ఉణ్ణుమ్‌శోఱు

అవ : ఆళ్వారు నాయకి తిరుక్కోళూరు స్వామిసేవకై పోయెను. అప్పుడు చెలులామె తల్లితో నా సంగతి చెప్ప నామె యిట్లు తలపోయుచున్నది. ఇది యంతయు మానసానుభవ మని ముందే చెప్పితిమి గదా!

***1. ఉణ్ణుమ్ శోఱు పరుకు నీర్ తిన్నుమ్ వెత్తిలైయు మెల్లామ్**
కణ్ణన్, ఎమ్బెరుమా నెన్టెన్టే కణ్‌కళ్ నీర్ మల్‌కి;
మణ్ణిను ళువన్‌శీర్ వళమ్మిక్కవ నూర్ వినవి
తిణ్ణ మెన్నిళమాన్ వుకుమూర్ తిరుక్కోళూరే.

టీక:– ఉణ్ణుమ్= భుజించు, శోఱు= అన్నము, పరుకు= త్రాగు, నీర్= జలము, తిన్నుమ్= తిను (నమలు)చున్న, వెత్తిలైయుమ్= తాంబూలమును, ఎల్లామ్= (ఇవి)అన్నియు, ఎమ్+పెరుమాన్= మనస్వామి, కణ్ణన్= కృష్ణుడే, ఎన్టు+ఎన్టే= అని పలుకుచు, కణ్గళ్= కన్నుల నుండి, నీర్= జలమును, మల్కి= కార్చుచు, మణ్ణినుళ్= భూమియందు, అవన్= ఆ శ్రియఃపతియొక్క, శీర్= కల్యాణగుణములను, వళమ్ మిక్కవన్= సంపత్తునిండిన వానియొక్క, ఊర్= దివ్యదేశమును, వినవి= అడుగుచు, ఎన్ ఇళమాన్= నాచిన్నది, పుకుమ్= ప్రవేశించు, ఊర్= దివ్యదేశము, తిరుక్కోళూరే= తిరుక్కోవలూరే, తిణ్ణమ్= (ఇది) నిశ్చయము.

వివ:– "మాధవునే ధారకపోషక భోగ్యములుగా నెంచి మార్గమున కనబడువారి నెల్ల తిరుక్కోవలూరి మార్గమేది? అచ్చటి శ్రియఃపతి గుణము లెట్టివి?' అని యడుగుచు నాపిల్ల తిరుక్కోవలూరికే వెళ్ళి యుండును. ఇందు సందియము లేదు" అని ఆళ్వారు నాయకి తల్లి తలపోసెను.

విశే:– ఇట నీ శ్లోక ముదాహరణీయము.

శ్లో. "బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే,
వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభః".

–భగవద్గీత

అర్జునునితో శ్రీకృష్ణభగవానుడు "జ్ఞానవంతుడు ఎన్నో జన్మల తరువాత నన్ను చేరును. వాసుదేవుడే సర్వమును అను నిశ్చయజ్ఞానము గల అట్టి మహాత్ముడు ఎంతో వెదకిన గాని లభింపడు" అని పల్కెను.

2. ఊరుమ్నాడు ములకముమ్ తన్నైప్పో లవనుడైయ,
పేరుమ్ తార్కళుమే పిత త్తక్కఱ్ఱువానిడఱి;
శేరునల్ వళఞ్జేర్ పళzన త్తిరుక్కోళూర్క్కే
పోరు జ్గొలురై యీర్ కొడియేన్ కొడి పూవైకళే.

టీక:– ఊరుమ్= ఊరులోని వారిని, నాడుమ్= దేశములోని వారిని, ఉలకముమ్= లోకములోని వారిని, తన్నై+పోల్= తనవలెనే, అవనుడైయ= ఆశ్రియః పతియొక్క, పేరుమ్= తిరునామములను, తార్కళుమ్= పుష్పమాలికలను, పితత్త= పల్కునట్లు చేసి, వాన్= అతిక్రమింప నశక్యమగు, కఱ్ఱు= లోకమర్యాదను, ఇడఱి= అతిక్రమించి, నల్= విలక్షణమగు, వళమ్= సంపద, శేర్= చేరిన, పళనమ్= అచటికే పోయి చేరినదియు, కొడియేన్= (పాపిష్ఠురా లగు) నాయొక్క బిడ్డయు, కొడి= లతవంటిదియు సగునీమె, పోరుజ్గొల్= తిరిగివచ్చునా, పూవైకళే= ఓ చిలుకలారా! ఉరైయీర్= చెప్పుడు.

వివ:– ఓ చిలుకలారా! లోకము నంతటిని భగవన్నామాను సంధానమున ముంచి తేల్చిన నాబిడ్డ తిరుక్కోవలూరును వీడి తిరిగి వచ్చునా, రాదా? ఆమె లోకమర్యాద నతిక్రమించి యచటి కేగినది గదా! ఆ నగర దివ్యశోభ వాకొన నశక్యమైనది నుడీ!

3. పూవై పైజ్గిళికళ్ పన్దు తూతై పూమ్పుట్టిల్కళ్
యావైయు న్తిరుమాల్ తిరునామజ్గళే కూవి యెళుzమ్, ఎన్
పావై పోయినిత్తణ్ పళzన త్తిరుక్కోళూర్క్కే,
కోవైవాయ్ తుడిప్ప మళైzక్కణ్ణో డెన్ శెయ్యుజ్గొలో.

టీక:– పూవై= రకరకాల చిలుకలు, పైమ్కిళికళ్= పచ్చని చిలుకలు, పన్దు= బంతి, తూతై= చిన్నపాత్ర, పూమ్+పుట్టిల్= కళ్, పూలపుట్టికలు, (బుట్టలు) యావైయుమ్= ఇవన్నియు, తిరుమాల్= శ్రియఃపతియొక్క, తిరునామజ్గళే= దివ్యనామములేయగునట్లు, కూవి= పలికి, ఎళుzమ్= ఉజ్జీవించు, ఎన్పావై= నాబిడ్డ, ఇని= ఇక, తణ్= చల్లని, పళzనమ్= పొలములు గల, తిరుక్కోళుర్క్కే, పోయ్= పోయి, కోవై= దొండపండు వంటి, వాయ్= పెదవి, తుడిప్ప= కదలునట్లు, మళైz+కణ్+ఓడు= వర్షమువంటి నేత్రజలముతో నిలచి, ఎన్= ఏమి, శెయ్యుజ్గొల్= చేయుచున్నదో కదా!

వివ:– చిలుకలతో ఆడుట, పూలబుట్టలతో విహరించుట మొదలగున వన్నియు వదలి శ్రియఃపతి దివ్యనామములనే సంకీర్తనముచేయుచున్న నాబిడ్డ తిరుక్కోవలూరు కేగి యచట తన యభీష్టము పొందినదో లేక యది ఫలింపనందున దుఃఖించుచున్నదో తెలియలేదు.

4. కొల్లై యెన్బర్కొలో కుణమ్మిక్కన ళెన్బర్కొలో
శిల్లై వాయ్ప్పెణ్డుక ళయల్శేరి యుళ్ళారు మెల్లే;
శెల్వ మ్మల్కి యవన్ కిడన్ద తిరుక్కోళూర్క్కే,
మెల్లిడై నుడజ్గ విళమాన్ శెల్ల మేవినళే.

టీక:– శెల్వమ్= సంపద, మల్కి= నిండినట్టి, అవన్= ఆస్వామి, కిడన్ద= పవ్వళించిన, తిరుక్కోళూర్క్కే= తిరుక్కోవలూరుకే, మెల్= మృదువగు, ఇడై= నడుము, నుడజ్గ= వడకు నట్లు, ఇళమాన్= నాబాలిక, శెల్ల= పోవుటకు, మేవినళ్=

నిర్ణయించినడి, శిల్లై= కలహించుచున్న, వాయ్= నోరుగల, వెణ్డుకొళ్= (ఈయూరి) స్త్రీలును, అయల్‌శేరి= ప్రక్క యూరిలో, ఉళ్ళారుమ్= ఉన్న స్త్రీలును, కొల్లై= (ఈమె) గుణహీనురాలు, ఎన్బర్‌కళ్= అందురో, గుణమ్ మిక్కనళ్= గుణము లతిశయించినది, ఎన్బర్‌కొలో= అందురో, ఎల్లే= ఏమాశ్చర్యము.

వివ:– ఓ శుకములారా! తిరుక్కోవలూరు కేగిన ఇచటి స్త్రీ లేమను కొనుచున్నారు? ఈమె సిగ్గులేక మర్యాద మీరి ఎచటికో పోయె ననుచున్నారా? లేక యీమె మంచిమనిషియే యనుచున్నారా?

5. మేవినైన్దు నైన్దు విళైయాడలుఱాళ్, ఎన్‌శిఱు
త్తేవి పోయ్, ఇనిత్తన్ తిరుమాల్ తిరుక్కోళూరిల్;
పూవియల్ పొళిలుమ్‌తడము మవన్‌కోయిలు జ్కణ్డు,
ఆవియుళ్ కుళిర ఎజ్ఞనే యుకక్కుజ్గొలిన్దే.

టీక:– మేవి= (స్వామివారి కల్యాణ గుణగణములలో) మునిగి, నైన్దునైన్దు= మిక్కిలి కరగిపోయి, విళయాడల్= విహరించుటకు, ఉఱాళ్= ఆశింపదు, ఎన్= నా, శిఱు+తేవి= చిన్నలక్ష్మివంటియాచిన్నది, ఇవి= ఇపుడు, తన్= తన స్వామియగు, తిరుమాల్= శ్రియఃపతి యొక్క, తిరుక్కోళూర్= ఆ యూరికి, పోయ్= వెళ్ళి, పూ+ఇయల్= పుష్పించుట స్వభావముగాగల, పొళిలుమ్= తోటలను, తడముమ్= తటాకములను, అవన్‌కోయిలుమ్= ఆయన కోవెలయును, కణ్డు= చూచి, ఆవి= హృదయము, ఉళ్= లోపల, కుళిర= చల్లబడునట్లు ఇన్డు= ఇపుడు, ఎజ్ఞనే= ఏవిధముగా, ఉకక్కుజ్గొల్= ఆనందించునో.

వివ:– తనయాటపాటలకు, విహారములకు స్వస్తి చెప్పి భగవద్గుణగానమున ప్రొద్దుపుచ్చుచున్న నాచిన్నది తిరుక్కోవలూరు కేగి యచటి సర్వసంపత్సమృద్ధిని కని ఎంత మురిసిపోవుచున్నదో గదా!

విశే:– ఇట నీశ్లోక ముదాహరణీయము.

శ్లో. పరమాత్మని యో రక్తో విరక్తో పరమాత్మని,
నర్వైషణావినిర్ముక్త స్స భైక్షం భోక్తు మర్హతి.

పరమాత్మయం దనురక్తుడైనవానికి పరమాత్మ కానివానియందు విరక్తి పెరుగును. అట్టివాడు ఈషణత్రయవిముక్తుడై సర్వసుఖములను విసర్జించి భిక్షాన్నముమాత్రమే భుజించును.

6. ఇన్డైనక్కుతవా తకన్ద విళమానినిప్పోయ్,
తెన్‌తిశై త్తిలతమనై య తిరుక్కోళూర్‌క్కే,
శెన్డు, తన్ తిరుమాల్ తిరుక్కణ్ణుమ్ శెవ్వాయుమ్ కణ్డు,
నిన్డు నిన్డు నైయుమ్ నెడుజ్కణ్‌కళ్ పని మల్‌కవే.

టీక:– ఎనక్కు= నాకు, ఇన్డు= ఇపుడు, ఉతవాతు= ఉపయోగింపక, అకన్ద= వదలిపోయిన, ఇళమాన్= చిన్నది, తెన్‌తిశై= దక్షిణదిక్కుకు, తిలతమ్+అనైయ= తిలకమువంటి, తిరుక్కోళూర్‌క్కే, పోయ్= వెళ్ళి, శెన్డు= ప్రవేశించి, ఇని= ఇక, మీద, తన్= తన, తిరుమాల్= లక్ష్మీపతియొక్క, తిరుక్కణ్డుమ్= సుందరనేత్రములను, శెవ్వాయుమ్= ఎఱ్ఱని యధరమును, కణ్డు= కని, నెడుమ్= విశాలమగు, కణ్గళ్= నేత్రములలో, పని= నీరు, మల్‌కి= నిండునట్లు, విన్డు విన్డు= ఉండి యుండి, నైయుమ్= ద్రవించుచున్నది.

వివ:– నా చిన్నది నన్నిచట నొంటరిగా దిగవిడచి తాను తిరుక్కోవలూరి కేగి శ్రియఃపతియొక్క సుందరాతిసుందర మగు దివ్యావయవములను సేవించి యానందబాష్పములను ప్రవహింపజేయుచు ఇపుడు మిక్కిలి సంతోషించుచుండును.

7. మల్‌కు నీర్ క్కణ్ణోడు మైయలు త్త మన త్తనళాయ్
అల్లునమ్ పకలుమ్ నెడుమాలెన్డళైzత్తిని పొప్పోయ్;

శెల్వ మ్మల్కి యవన్ కిడన్ద తిరుక్కోళూర్క్కే,
ఒల్కి యొల్కి నడ న్దెజ్ఞనే వుకుజ్గొ లొశిన్దే.

టీక:– మల్కు= నిండిన, నీర్= నీరు గల, కణ్ణాడు= కన్నులతో, మైయల్+ఉత్త= భ్రమ చెందిన, మనత్తనళ్+ఆయ్= మనస్సుగలదై, నల్= అనుకూలమగు, అల్లుమ్పకలుమ్= రేయింబవళ్ళు, నెడుమాల్+ఎన్ఱు= (ఆశ్రితులందు) మిక్కిలి వ్యామోహము గలవాడా యని, అళైzత్తు= పిలచి, ఇని= ఇక మీద, నైన్దు= శిథిలమై, ఒల్కి ఒల్కి= ఆడియాడి, నడన్దుపోయ్= నడచివెళ్ళి, శెల్వమ్ మల్కి= సంపద నిండిన, అవన్ కిడన్ద= ఆయన పవ్వళించిన, తిరుక్కోళూర్క్కే= ఆ నగరమునే, ఎజ్ఞనే= ఎట్లు, పుకుజ్గొల్= ప్రవేశించునో!

వివ:– శ్రియఃపతిపై మిక్కిలి వ్యామోహపడి వానినే పిలచుచున్న నాబాలిక శ్రియఃపతి పవ్వళించియున్న తిరుక్కోవలూరికి శక్తి లేకున్నను నడువలేక నడువలేక ఎంతకష్టపడి నడచివెళ్ళినదో గదా!

8. ఒశిన్ద నుణ్ణిడై మేల్ కైయై వైత్తునొన్దు నొన్దు,
కశిన్ద నెజ్జినళాయ్ క్కణ్ణనీర్ తుళుzమ్బ చ్చెల్లుజ్గొల్,
ఒశిన్ద వొణ్మలరాళ్ కొళుzనన్ తిరుక్కోళూర్క్కే
కశిన్ద నెజ్జినళా యెమ్మై నీత్త వెమ్కారిక్కైయే.

టీక:– ఒశిన్ద= వంగియున్న, నుణ్= సూక్ష్మమైన, ఇడైమేల్= నడుముమీద, కైయై= చేతులను, వైత్తు= ఉంచుకొని, నొన్దు నొన్దు= మిక్కిలి కష్టపడి, కశిన్ద= (భక్తితో) ఆర్ద్రమైన, నెజ్జినళ్+ఆయ్= మనస్సు గలదై, ఎమ్మై= మనలను, నీత్త= వదలిపోయిన, ఎన్కారిక్కై= నాబాలిక, ఒశిన్ద= (సంశ్లేషముచే) వాడియున్న, ఒణ్= అందముగల, మలరాళ్= పుష్పనివాసిని లక్ష్మీదేవికి, కొళుzనన్= వల్లభుడు (పవ్వళించిన) తిరుక్కోళూర్క్కే, కశిన్ద= (ప్రేమచే) ఆర్ద్రమైన, నెజ్జినళ్+ఆయ్= చిత్తముగలదియై, కణ్ణనీర్= కన్నీరు, తుళుzమ్బ= నిండునట్లు, శెల్లుజ్గొల్= చేరునా?

వివ:– తిరుక్కోవలూరులో పవ్వళించి యున్న శ్రియఃపతియందు మిక్కిలి వ్యామోహము గలదై నన్నిచ్చట పదలి పెట్టిపోయిన నా బాలిక దేనిని సహాయముగా చేసికొని ఇంత గొప్ప దూరము వెళ్ళెనని యాలోచింపగా ఆతని భక్తినే సహాయముగా చేసికొని వెళ్ళెనని తోచును.

9. కారియమ్ నల్లనకళవై కాణి లెన్కణ్ణను క్కెన్ఱు,
ఈరియా యిరుప్పా ళితెల్లామ్ కిడక్క వినిప్పోయ్,
శేరిపల్ పళిz తూవి యిరైప్పత్తిరుక్కోళూర్క్కే,
నేరిళై నడన్దా ళిమ్మై యొన్ఱుమ్ నినై త్తిలళే.

టీక:– నల్లన= మంచివై, కారియమ్= చేయబడిన, అవై= ఆ చందన కుసుమాదులను, కాణిల్= చూచినచో, ఎన్కణ్ణనుక్కు+ఎన్ఱు= నా కృష్ణున కని, ఈరియాయ్= ఆర్ద్రచిత్తయై, ఇరుప్పాళ్= ఉన్న, నేర్+ఇళై= మంచి నగలు గల యీమె, ఇతు+ఎల్లామ్= ఇవియన్నియు, కిడక్క= ఉండగా, ఇని+పోయ్= ఇకవెళ్ళి, శేరి= (గ్రామములోనున్నవారు) చేరి, పల్పళిz= పలునిందలు, తూవి= చెప్పి, ఇరైప్ప= ఘోషించునట్లు, తిరుక్కోళూర్క్కే, నడన్దాళ్= వెళ్ళెను, ఎమ్మై= మనలను, ఒన్ఱుమ్= కొంచెము గూడ, వినైత్తిలళ్= తలచుచున్నది కాదు.

వివ:– ఒక మంచి వస్తువును చూచినచో మన కన్నయ్యకు సమర్పింపవలె నని పల్కుచున్న నాబాలిక ఇప్పుడవి యన్నియు వదలి తిరుక్కోవలూరికి వెళ్ళినది. లోకులనింద లక్ష్యపెట్టలేదు, నన్ను తలచును గూడ లేదు.

విశే:– ఇట నీ రామాయణ శ్లోక ముదాహరణీయము.

శ్లో. "దృష్ట్వా ఫలం వా పుష్పం వా యద్వాన్యత్ సుమనోహరమ్,
బహుశో హా ప్రియేత్యేవం శసం స్త్వా మభిభాషతే."

ఫలము గాని పుష్పము గాని మరే సుమనోహరవస్తువు గాని చూచినపుడు నీవు తలపునకు పచ్చి "హా ప్రియా" యని పలికి నీమాటలే చెప్పును.

10. నినైక్కిలేన్ తెయ్‌వఙ్గాళ్ నెడుఙ్గ ణిళమానినిప్పోయ్,
అనైత్తులకుముడై య వరవిన్దలోశననై,
తినైత్తనై యుమ్ విడాళవన్‌శేర్ తిరుక్కోళూర్క్కే,
మనైక్కువాన్ పళి యుమ్ నినైయాళ్ శెల్లవైత్తనలే.

టీక:– తెయ్‌వఙ్గాళ్= ఓ దేవతలారా, నినైక్కిలేన్= (ఈదుఃఖము) నేను స్మరింపలేను, నెడుమ్‌కణ్= విశాలనేత్రములు గల, ఇళమాన్= బాలిక, ఇని= (ఈయనవస్థకంటె) పైకి, పోయ్= వెళ్ళి, అనైత్తు+ఉలకుమ్+ఉడైయ= సర్వలోకములును గల, అరవిందలోశ ననై= అరవిందాక్షుని, తినత్తినైయుమ్= ఒక క్షణమైనను, విడాళ్= విడువదు, అవన్= ఆ శ్రియఃపతి, శేర్= చేరియున్న, తిరుక్కోళుర్క్కే, శెల్లవైత్తనళ్= వెళ్ళదలచినది, నెక్కు= కులమునకు (వచ్చెడు), వాన్= గొప్ప, పళిzయుమ్= అపనిందను సైతము, నినైయాళ్= లక్ష్యపెట్టదు.

వివ:– ఓ దేవతలారా! ఈ బాలిక మన కులమునకు సంభవించినట్టి లోకాపవాదమును గూడ లక్ష్యపెట్టక తిరుక్కోవలూరుకు వెళ్ళి ఒక క్షణము గూడ వదలక శ్రియఃపతి ననుభవించుచున్నది. ఆమె నన్ను వదలి పోయిన యీదుఃఖము నాకు దుర్భరముగ నున్నది.

***11. వైత్త మానితియామ్ మతుశూతనైయే యలత్తి,**
క్కొత్తలర్ పొళిzల్‌శూళ్z కురుకూర్చ్చడకోపన్ శొన్న,
పత్తు నూత్తు ళిప్ప త్తవన్ శేర్ తిరుక్కోళూర్క్కే,
శిత్తమ్ వైత్తురైప్పార్ తికzళ్ పొన్నుల కాళ్‌వారే.

టీక:– వైత్త= స్థాపించిన, మా= గొప్ప, నితియామ్= నిధివంటి, మతుశూతనైయే= మధుసూదనునే, అలత్తి= ఆర్తితో జల్పించి, కొత్తు= (పూల) గుత్తి, అలర్= వికసించియున్న, పొళిzల్= తోటలు గల, కురుకూర్= కురుకాధిపతి, శడకోపన్= నమ్మాళ్వారులు, శొన్న= అనుగ్రహించిన, పత్తునూత్తుళ్= పది నూరులలో, ఇప్పత్తు= ఈ పదింటిని, అవన్= ఆస్వామి, శేర్= నివసించు, తిరుక్కోళూర్క్కే= తిరుక్కోవలూరియందే, శిత్తమ్= చిత్తము, వైత్తు= ఉంచి, ఉరైప్పార్= అధ్యయనము చేయువారు, తికళ్z= ప్రకాశించుచున్న, పొన్= శ్లాఘ్యమగు, ఉలకు= పరమపదమున, ఆళ్‌వార్= (భగవద్గుణములను) అనుభవింతురు.

వివ:– భక్తులపాలిటికి నవనిధివంటి మధుసూదనుని దివ్యనామముల ననుసంధించుటకై నమ్మాళ్వార లనుగ్రహించిన యీ తిరువాయ్ మొళిని తిరుక్కోవలూరను దివ్యదేశమున భక్తి గలిగి యమసంధించు వారు శ్రీవైకుంఠము చేరి నిత్యానందము ననుభవింతురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

పొన్నులకాళీరో

అవ:– తిరుక్కోవలూరు పోలేక ఒక ఉద్యానవనముననుండి కొన్ని పక్షుల నామె ఆ స్వామి వద్దకు దూతగా పంపుచున్నారు.

***1. పొన్నుల కాళీరో, పువనముళుz తాళీరో,**
నన్నల పుళ్ళినజ్గాళ్ వినై యాట్టియే న్నానిరన్దేన్;
మున్నులకజ్గళెల్లామ్ పడైత్త ముకిల్ వణ్ణన్ కణ్ణన్
ఎన్నలజ్గొణ్డపిరా న్టన క్కెన్ని లైమై యురైత్తే.

టీక:– నల్+నలమ్= నాపై మంచి స్నేహము (గల), పుళ్+ ఇనజ్గాళ్= పక్షిగణములారా, వినై యాట్టియేన్= పాపిష్ఠురాలగు, నాన్= నేను, ఇరన్దేన్= మిమ్ము యాచించితిని, మున్= మున్ను, ఉలకజ్గళ్+ఎల్లామ్= లోకము లన్నియు, పడైత్త= సృష్టించిన, ముకిల్ వణ్ణన్= (నీల) మేఘాభుడగు, కణ్ణన్= కృష్ణుడైన, ఎన్+ నలమ్కొణ్డ= నా గుణము లపహరించిన, పిరానుక్కు= స్వామికి, ఎన్నిలైమై= నా స్థితిని, ఉరైత్తు= విన్నవించి, పొన్= ఇంపగు, ఉలకు= వైకుంఠలోకమును, ఆళీర్= అనుభవించుడు, పువనముళుzతు= ఈ భువన మంతయు, ఆళీర్= అనుభవింపుడు.

వివ:– ఓ పక్షులారా! మీరు వెళ్ళి నన్నీ విధముగా బాధించుచున్న జగత్తును సృష్టించిన శ్రియపతికి నా దుఃస్థితి చెప్పినచో మీరు సృష్టించిన శ్రియపతికి నా దుఃస్థితి చెప్పినచో మీరు అనుభవించుటకు లీలావిభూతిమీద నిత్యవిభూతిమీద గూడ ఆధిపత్యము విచ్చెదను.

2. మైయమర్ వాణెడుజ్గణ్ మజ్గైమార్ మున్బెన్
కైయిరున్దు నెయ్య మరిన్నడశిల్ నిచ్చల్ పాలొడు మేవీరో;
కైయమర్ శక్కర త్తైన్ కనివాయ్ ప్పెరుమానై క్కణ్డు,
మెయ్యమర్ కాతల్ శొల్లి క్కిళికాళ్ విరై న్దోడివన్దే.

టీక:– కిళికాళ్= చిలుకలారా! కై= కరమున, అమర్= అమరిన, శక్కరమ్= చక్రాయుధము గలవాడును, కనివాయ్= బింబోష్ఠుడు నగు, ఎన్+పెరుమానై= నా స్వామిని, కణ్డు= సేవించి, మెయ్= (వాని) తిరుమేనును (సంశ్లేషింపవలె నని); అమర్= వేచియున్న, కాతల్= (నా) యాశను, శొల్లి= విన్నవించి, విరైన్దు= హుటాహుటిగా, ఓడివన్దు= పరుగిడి వచ్చి, మై= కాటుక, అమర్= అమరి యున్న, ఇన్ అడిశిల్= భోగ్యమైన ప్రసాదమును, పాల్+ ఒడు=పాలతో గూడ, నిచ్చల్=నిచ్చలు, మేవీర్= భుజింపుడు.

వివ:– ఓ చిలుకలారా! మీరు శ్రియఃపతివద్ద కేగి ఆయనను నేను సంశ్లేషింపగోరుచున్నా నని మనని చేసివచ్చినచో మిమ్ము నాచేత నెక్కించుకొని నేతితో వండిన క్షీరాన్నమును మీకు పెట్టెదను. దానిని మీరు హాయిగా భుజింపవచ్చును.

విశే:– భగవద్రామానుజులు కులశేఖరాళ్వారుల దివ్యప్రబంధమునకు ముందుగా నిబంధించిన యీ తనియన్ పాశురమున నీభావ సామ్యము గానసగును.

పా. "ఇన్నముత మూట్టు కే నిజ్గేవా పైజ్గిళియే
తెన్నరజ్గమ్ పాడవల్ల శీర్పెరుమాళ్–పొన్నిల్
శిలై శేర్ ముతలియర్ వేల్ శేరలకోన్ ఎజ్గళ్
కుల శేశర నెన్నే కూరు.

– పెరుమాళ్ తిరుమొళి

ఓ సుందరమైన రామచిలుకా! విల్లువలె వంగిన కనుబొమలు గల మీనలోచనల కాకర్షణీయుడును మదనసుందరుడు నగు మా చేర కులశేఖరు

డగు కులశేఖరుని నామామృతముతో మా వీనులకు విందు చేసి నీవు మా జన్మమును సార్థకము చేయుము. ఏలయన నా కవికులచక్రవర్తి శ్రీరంగనాథుని గుణగానము చేసినందున సకలకల్యాణగుణ సంవత్సరిపూర్ణుడగు పెరుమాళ్ళే అయినారు సుమా! ఈ పని నీవూరక చేయనక్కరలేదు. దీనికి ప్రతిఫలముగా నమృతమువంటి ఖండశర్కరతో నీకు విందు చేసెదను. కాన నాలసింపక రమ్ము.

పక్షిని ఆచార్యునితో పోల్చుట కలదు. పక్షి ద్విజము గదా! ఆచార్యుడు గూడ ద్విజుడే. అతనికి మొదటిది శరీరజన్మము. రెండవది జ్ఞానజన్మము, అట్టియాచార్యు డిచట వ్యంగ్యముగా బ్రస్తుతింపబడినాడు. ఆచార్యుని మహిమ నీశ్లోకము వివరించును:-

శ్లో. యో దద్యాత్ భగవద్ధ్యానం దద్యా దాత్మోపసేవనమ్,
కృత్స్నాం వా పృథివీం దద్యాన్న తత్తుల్యం కథంచన.

భగవద్ధ్యానమునం దాస క్తి కల్గించి యాత్మజ్ఞానము పెంపొందించు నాచార్యునకు సాగరమేఖలావలయిత మగు నీ ధరావలయ మంతయు ప్రతిఫలముగా నిచ్చియు నా యనఘుని ఋణము తీర్చుకొనలేము సుడీ!

3. ఓడివ న్దెన్ కుళzల్మే లొళి మామల రూతీరో
కుడియ వణ్డినజ్గాళ్ కురనాడుదై ఐవర్కట్కాయ్,
ఆడియ మానెడు న్దేర్ పడైనీఱెళz చ్చెత్తపిరాన్,
శూడియ తణ్డుళవ ముణ్డ తూయతువాయ్కళ్ కొణ్డే.

టీక:- కూడియ= (గుంపు) కూడిన, వణ్డు+ఇనజ్గాళ్= ఓతుమ్మెద పిండులారా; కురునాడు+ఉడై = కురుదేశప్రభువగు, ఐవర్కళ్కు+ఆయ్= పంచపాండవులకొరకై, అడియ= (అందముగా) తిరిగిన, మా= గుఱ్ఱములు పూన్చిన, నెడుమ్= గొప్ప, తేర్= తేరును (సాధనముగా చేసికొని) పడై= సేనలను, నీఱు+ఎళz= భస్మము రేగునట్లు, శెత్త= చంపిన, పిరాన్= కృష్ణుడు, శూడియ=ధరించిన, తణ్= చల్లని, తుళవమ్= తులసీమాల (లోనిపుప్పొడిని) ఉణ్ణ= భుజించిన, తూ= విశుద్ధమగు, మతు= మధువు గల, వాయ్కళ్కొణ్డు= నోళ్ళతో, ఓడివన్దు= పరుగుతోవచ్చి, ఎన్కుళ్zల్మేల్= నాకొప్పుమీదనున్న, ఒళి= ప్రకాశించుచున్న, మా= మంచి, మలర్= పుష్పమకరందమును, ఊతీర్= త్రాగుడు.

వివ:- ఓ తుమ్మెదలారా! పాండవులకు సారథ్యము చేసి దుర్యోధనాదులతో పాటు వారి పదకొండు అక్షౌహిణుల సేనను బూదిగా చేసిన శ్రీకృష్ణస్వామియొక్క వనమాలపై నున్న మకరందము త్రాగి వానికి నామాటలు వినిపించవచ్చినచో నా కొప్పుమీద నున్న మధురపుష్ప మకరందమును పానము జేయనిత్తును.

విశే:- అర్జునునికి సారథ్యము చేయునపుడు గీతాచార్యు డుపదేశించిన యీ సూ క్తిరత్నము ఇట మననీయము.

శ్లో. తస్మా త్త్వ ముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్;
మయైవై తే నిహతాః పూర్వ మేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ !

-భగవద్గీత.

కాన నోయర్జునా! నీవీహృదయదౌర్బల్యము పారద్రోలుము, క్షత్రియునకు ధర్మయుద్ధ మవశ్యకర్తవ్యము. అట శత్రుమిత్ర భావము తగదు. కాన లేచి యుద్ధము చేసి సర్వదిగ్విజేతవై కీర్తికాంతయొక్క పరిష్వంగభాగ్యము నందుకొనుము, రాజ్యమేలుచు నిష్టసుఖము లందు కొమ్ము. నీవీకదనరంగమున నిమి త్తమాత్రుడవు కమ్ము.

4. తూమతు వాయ్‌కళ్ కొణ్డువ న్దెన్‌ముల్లైకళ్ మేల్ తుమ్బికాళ్;
వూమతు వుణ్ణ చ్చెల్లిల్ వినైయేనై ప్పొయ్‌శెయ్‌తకన్ద,
మామతువార్ తణ్డుళాzయ్‌ముడి వానవర్‌కోనై క్కణ్డు,
యామితువో తక్కవా తెన్న వేణ్డుజ్గణ్డీర్ నుజ్గట్కే.

టీక:– ఎన్‌ముల్లైకళ్‌మేల్= నామొల్లపుష్పములపై (తిరుగుచున్న) తుమ్బికాళ్= ఓతుమ్మెదలారా!, తూ= శుద్ధమై, మతు= మధుర మగు, వాయ్‌కళ్‌కొణ్డు= మాటలు చెప్పుకొని, వన్దు= పూని, పూమతు= పుష్పమధువును, ఉణ్ణ= భుజించుటకు, శెల్లిల్= వెళ్ళితిరేని, వినై యేనై= పాపముగల నన్ను, పొయ్‌శెయ్‌తు= కృత్రిమముగా సంశ్లేషించి, ఆకన్ద= వదలినవాడై, మా= శ్లాఘ్యమగు, మతు= మధువు(తేనె), వార్= జారుచున్న, తణ్= చల్లని, తుళాయ్= తులసిని, ముడి= కిరీటమునగల, వానవర్‌కోనై= దివ్యసూరి ప్రభువగు శ్రీహరిని, కణ్డు= కని, యామ్= మేము, నుజ్గట్కు= మీ, తక్కు+ఆఱు= దయకు పాత్రులైన విధము, ఇతువో= ఇడియా, ఎన్న వేణ్డుమ్‌కణ్డీర్= అని పలుకవలెను సుడీ!

వివ:– ఓ తుమ్మెదలారా! మీరు మధుపానము జేయబోయినపుడు నన్ను క్షణకాలము సంయోగసుఖమున ముంచి తేల్చి వెళ్ళిన శ్రియఃపతిని గాంచి “నీకు స్త్రీలను బాధించుటయే స్వభావమా యేమి” అని నిర్భయముగా ప్రశ్నింపుడు.

విశే:– ఇట గోపికాగీతలలోని యీపద్య ముదాహరణీయము.

ప॥ “ఒక వువ్వందలి తేనె త్రావి మధుపా! యుత్సాహివై నీవు వే
తొకటిం జెందెడుభంగి మమ్మధరపీయూషంబునం దేల్చి మా
యకలంకోజ్జ్వల యౌవనంబు గొని యన్యాసక్తు డయ్యెం బ్రియుం
డకటా! యాతని కెట్లు దక్కె సిరి మిథ్యాకీర్తి యయ్యెం జుమీ!

– భాగవతము

5. నుజ్గట్కు యానురైక్కేన్ వమ్మిన్‌యాన్ వళర్ త్త కిళికాళ్,
వెజ్గణ్ వుళ్ళూర్‌న్దు వన్దు వినై యేనై నెజ్జ జ్గవర్‌న్ద.
శెజ్గట్‌కరుముకిలై చ్చెయ్యవాయ్ చ్చెళుzజ్గఱ్పకత్తై,
ఎజ్గు చ్చెన్టాకిలు జ్గణ్డిదువో తక్కవా తెన్మినే.

టీక:– యాన్= నేను, వళర్త్త= పెంచిన, కిళికాళ్= చిలుకలారా: యాన్= నేను, నుజ్గట్కు= మీకు, ఉరైక్కేన్= (ఒకమాట) చెప్పుదును, వమ్మిన్= రండు, శెమ్= ఎఱ్ఱని, కణ్= కన్నులుగల, పుళ్= పక్షి (గరుడు)ని, ఊర్‌న్దు= నడిపించుకొని, వన్దు= వచ్చి, వినైయేనై= భాగ్యహీనురాల నగు నాయొక్క, నెఞ్జమ్= మనస్సును, కవర్‌న్ద= అపహరించినవాడును, శెమ్‌కణ్= ఎఱ్ఱని కన్నులుగలిగి, కరుముకిలై= నీలమేఘకాంతితో, శెయ్యవాయ్= ఎఱ్ఱవియధరముగల, శెళుzమ్= సుందరమైన, కఱ్పకత్తై= కల్పవృక్షము వంటి శ్రియఃపతిని, ఎజ్గు+ఆకిలుమ్= ఎచట నైనమ, శెన్టు= వెళ్ళి, కణ్డు=చూచి, ఇతువో= ఇదియా, తక్కు+ఆఱు= (నీదయకు) తగిన విధము, ఎన్మిన్= లవి చెప్పుడీ!

వివ:– ఓ చిలుకలారా! మీకు ఒక మాట చెప్పెదను రండు, గరుడునిపై వేంచేసి వచ్చి యతిమనోహరదివ్యావయవసంపదచే నన్ను భ్రమింపజేసి పోయిన శ్రియఃపతిని వెదకి పట్టుకొని అమాయిక లయి నిన్నే నమ్మి నీపై ప్రాణాలు పెట్టుకొనియున్న యబలలను వేధించుట యేనా నీదయయని నిలువదీసి యడుగుడు.

విశే:– ఇట శ్రీకృష్ణుని మధురానగరికి గొనిపోవ వచ్చిన యక్రూరుని గాంచి గోపికలు తలపోసిన తీరును తలచుకొందమా?

మ. “అక్రూరుం డని పేరు పెట్టుకొని నే డస్మన్మనోవల్లభుం
జక్రిన్ మాకడఁ బాపి కొంచు నగరుం జర్చించి యేతెంచినాఁ

దక్రూరుం డట క్రూరుఁ డీతఁడు నిజం బక్రూరుఁ డౌ నేని ని
ర్వక్రత్వంబునఁ గృష్ణుఁ బెట్టి తన త్రోవంబో విచారింపఁడే!

-భాగవతము.

6. ఎన్మిన్ను నూల్మార్వ నెన్కరుమ్బెరుమా నెన్కణ్ణన్ తన్
మన్ను నీళ్ కళzల్మేల్ తణ్డుళాzయ్ నమక్కన్ఱి నల్కాన్,
కన్మిఙ్గ ళెన్టుమ్మైయాన్ కఱ్పియావై త్త మాత్తమ్శొల్లి,
శెన్మిన్కళ్ తీవినైయేన్ వళ ర్త శిఱు పూవైకళే.

టీక:- తీ= క్రూరమగు; వినైయేన్= పాపముగల నేను; వళర్త్త= పెంచిన; శిఱుపూవైకళ్= చిన్న చిలుకలారా! ఎన్మిన్నునూల్ మార్వన్= వక్షఃస్థలమున జన్నిదము ప్రకాశించుచుండగా; ఎన్కరుమ్ పెరుమాన్= నాకు సేవ సాదించిన శ్యామశరీరుడును, ఎన్కణ్ణన్= నాకు భవ్యుడు నగు శ్రీకృష్ణుడు, తన్= తన; నీళ్= పొడ వగు; కళzల్మేల్= శ్రీచరణములపై, మన్ను= అమరియున్న, తణ్= చల్లని, తుళాzయ్= తులసిని, నమక్కు+అన్ఱి= మనకు తప్ప మరొకరికి నల్కాన్= ప్రీతితో ఈయడు, కన్మిన్గళ్+ఎన్టు= అభ్యసింపుడీ అని, ఉమ్మై= మిమ్ము; యాన్= నేను; కఱ్పియావై త్త= చెప్పించిన; మాత్తమ్= మాటలు; శొల్లి= చెప్పి, శెన్మిన్గళ్= వెళ్ళుడీ!

వివ:- ఓ చిలుకలారా! ఇదివరకు భవ్యముగా సేవ సాదించి తాను ధరించి వదలిన తులసిని నాకు ప్రసాదముగా నిచ్చి నా మనోరథమును పూర్తిచేసిన శ్రియఃపతిని చూచి ఇపుడు నన్నెడబాసి యిట్లు బాధింప నగునా యని నా మాటగా నడుగుడు.

7. పూవైకళ్ పోల్ నిఱ త్త న్పుణ్డరీకఙ్గళ్ పోలుమ్ కణ్ణన్,
యావైయుమ్ యావరుమాయ్ నిన్ఱ మాయ నెన్నాzళిప్పిరాన్,
మావై వల్ వాయ్ పిళzన్ద మతుశూతఱ్కెన్ మాత్తమ్ శొల్లి,
పావైకళ్ తీర్కి త్తిరే వినైయాట్టి యేన్ పాశఱనే.

టీక:- పూవైకళ్= ఓ బొమ్మలారా! పూవైకళ్పోల్= రెల్లుపూవు వంటి, నిఱ త్తన్= కాంతి గలవాడును; పుణ్డరీకఙ్గళపోణమ్= పద్మములవంటి; కణ్ణన్= కన్నులు గలవాడును, యావైయుమ్= సర్వ మగు అచేతనములకును, యావరుమ్= సర్వచేతనులకును, అయ్= అంతర్యామియై, నిన్ఱ= ఉన్నవాడును, మాయన్= ఆశ్చర్యశక్తులు గలవాడును; ఎన్= నాస్వామియు, ఆళి+పిరాన్= చక్రాయుధు డైన ఉపకారియు; మావై= గుర్రమై వచ్చిన కేశియొక్క, వల్= క్రూర మగు, వాయ్= నోటిని, పిళన్దానై= చీల్చినట్టివాడునునగు; మతుశూతఱ్కు= మధుసూదనునకు, ఎన్మాత్తమ్= నామాటను, శొల్లి= చెప్పి; వినై యాట్టియేన్= పాపము గల నాయొక్క, పాశఱవు= దుఃఖమును; తీర్కిత్తిరే= తీర్చెదరా?

వివ:- ఓ బొమ్మలారా! పరమసుందరుడై సర్వాంతర్యామియై సమస్త విరోధినిరసనశీలు డగు శ్రియఃపతికి నామాట చెప్పి మీరు నా దుఃఖము నివర్తింపజేయుడు.

8. పాశఱవెయ్తి యిన్నే వినైయే నెనై యూళిz నైవేన్,
అశఱు తూవి వెళ్ళై క్కురుకే అరుళ్శెయ్ తొరునాళ్,
మాశఱు నీలచ్చుడర్ ముడి వానవర్ కోనై క్కణ్డు,
ఏశఱుమ్ నుమ్మైయల్లాల్ మఱునోక్కిలళ్ పేర్తుమత్తే,

టీక:- ఆశు= దోషము; అఱు= లేని, తూవి= రెక్కలు గల, వెళ్ళై= తెల్లరంగు గల, కురుకే= ఓ కొంగా; నినైయేన్= పాపి నగు నేను, పాశఱవు= వైవర్ణ్యమును ఎయ్తి= పొంది, ఇన్నే= ఈ విధముగా, ఎనై+ఊళిz= ఎంతకాలము, నైవేన్= బాధపడుదును, ఒరునాళ్= ఒకరోజు, అరుళ్శెయ్తు= కృప చేసి, మాశు + అఱు= దోషము లేని, నీలమ్ + శుడర్= శ్యామలకాంతి గల, ముడి= కేశపాశముతో గూడిన; వానవర్ కోనై= నిత్యసూరి స్వామి శ్రియఃపతిని, కణ్డు= సేవించి, ఏశు+అఱు= దోషము లేని; నుమ్మై + అల్లాల్= మిమ్ము తప్ప,

పేఱ్త్తు= మరియు; మత్తు + ఒరు= వేరొకరిని, మఱునోక్కిలళ్ = తిరిగి చూడదు (అని విన్నవింపుము).

వివ:– ఓ కొంగా! నేనెంత కాల మిట్లు వ్యథ పడవలయును? నాయెడ కనికరముతో నీవు మా స్వామివద్ద కేగి "ఇంకొకరివైపు కన్నెత్తి యైన చూడక నిన్నే నమ్మికొని యున్న యీమె ని ట్లుపేక్షించుట న్యాయమా? ఇక నైన నీమె ననుగ్రహింపరాదా?" అని యడుగుమీ!

9. **పేర్తు మత్తోర్కళై కణ్వినై యాట్టియేన్ నానొన్ఱి లేన్,**
నీర్తిరై మే లులవి యిరై తేరు మ్బుతావినఙ్గాళ్,
కా ర్తిరళ్ మాముకిల్పో ల్కణ్ణన్ విణ్ణవర్కోనై క్కణ్డు,
వార్తైకళ్ కొణ్డరుళి యురై యీ ర్వైకల్ వన్దిరున్దే.

టీక:– నీర్= నీటియొక్క, తిరైమేల్= అలలమీద, ఉలవి= సంచరించి, ఇరై= ఎరను, తేరుమ్= వెదకు, పుతావు+ఇనఙ్గాళ్= పెద్ద కొంగలగుంపులారా! వినై యాట్టియేన్= పాపిష్ఠురాలనగు, నాన్= నేను, పేర్త్తు= మరియు, మత్తు= మరొక, ఓర్= సాటి లేని, ఒన్ఱు= ఒక, కళైకణ్= రక్షకుని, ఇలేన్= కలవాడను కాను; కార్= వర్షాకాలమున; తిరళ్= గుంపుగా (చేరిన) మా= గొప్ప, ముకిల్పోల్= మేఘమువంటి (కాంతిగల) కణ్ణన్= ఆశ్రితభవ్యుడై, విణ్ణవర్కోనై= నిత్యసూరిసేవ్యుడగు శ్రియఃపతిని, కణ్డు= చూచి, వార్తైకళ్= వాని సంగతులు; కొణ్డువన్దు= తెచ్చి; అరుళి= (నాయెడ)కృపచేసి, వైకల్= ప్రతిదినము, ఇరున్దు= ప్రీతితో ఉండి; ఉరైయీర్= చెప్పుడు.

వివ:– ఓ పెద్ద కొంగలారా : మీకంటె నన్నిపు డెవ్వరును రక్షించు వారు లేరు. మీరు వెళ్ళి శ్రియఃపతికి నామాటలు చెప్పి వాడు చెప్పునట్టి బదులు మాటలు తిరిగి వచ్చి నా కెరింగించి నన్ను బ్రదికింపుడు.

10. **వన్దిరు న్దుమ్ముడై య మణిచ్చేవలుమ్ నీరు మెల్లామ్,**
అన్దర మొన్ఱు మిన్ఱి యలర్ మే లశైయు మన్న ఙ్గాళ్
ఎన్దిరుమార్వ ఱ్కె న్నై యిన్న వాఱివళ్ కాణ్మి నెన్ఱు
మన్దిర త్తొన్నుణర్ త్తియురైయీర్ మఱు మాత్తఙ్గళే.

టీక:– ఉమ్ముడైయ= మీ, మణి= శ్రేష్ఠమైన, శేవలుమ్= మగపక్షియు, నీరుమ్= మీరును, ఎల్లామ్= మీ బంధువు లందరును, వన్దు+ఇరున్దు= వచ్చియుండి, ఒన్ఱు= ఒక, అన్దరముమ్= బాధయు; ఇన్ఱి= లేకుండ, అలర్మేల్= పూవుమీద, అశైయుమ్= సంచరించు, అన్నఙ్గాళ్= హంసలారా!, ఎన్= నాస్వామిని యగు, తిరు= పిరాట్టిని, మార్వఱ్కు= వక్షమునగల స్వామికి, ఇవళ్= ఈమె, ఇన్నవాఱు= ఈ విధముగా ఉన్నది, కాణ్మిన్= చూడుము, ఎన్ఱు= అని, మన్దిరత్తు= మంత్ర (ఏకాంత) మందు, ఎన్నై= నన్నుద్దేశించి, ఒన్ఱు= ఒకమాటను, ఉణర్త్తి= బోధించి, మఱుమాత్తమ్= మారు మాటను, ఉరైయీర్= పల్కుడు.

వివ:– సపరివారముగా పుష్పముపై చరించు నంచలారా! మీరు మాధవుని వద్ద కేగి నీ వియోగార్త యైన యామెను కటాక్షింపరాదాయని విన్నవించి వాని సమాధానము నాకు తెచ్చి పలుకుడు.

11. **మాత్తఙ్గ ళాయ్న్దుకొణ్డు మతుశూత పిరానడిమేల్,**
నా త్తఙ్గొళ్ పూమ్బొళిz శూళ్z కురుకూర్ చ్చడకోవన్ శొన్న,
తోత్తఙ్గ ళాయిర త్తుళ్ళివై యు మొరువత్తుమ్ వల్లార్
ఊత్తిన్కణ్ నుణ్మణ్ణో ల్లురుకానిఱ్పర్ నీరాయే.

టీక:– మాత్తఙ్గళ్= మంచి శబ్దములను; ఆయ్న్దుకొణ్డు= ఏర్చికూర్చి, మతుశూతపిరాన్= మధుసూదనస్వామియొక్క అడిమేల్= శ్రీపాద విషయముగా, నాత్తమ్కొళ్= పరిమళము గల, పూమ్+పొళిల్= పూలతోటలచే, శూళ్z= చుట్టబడిన, కురుకూర్= తిరునగరికి స్వామి యగు, శడకోపన్= నమ్మాళ్వారులు, శొన్న= పల్కిన. తోత్తమ్కళ్= అవతారరూపము లైన. ఆయిరత్తుళ్= వేయిలో, ఒరు= గొప్ప,

ఇవైపత్తుమ్= ఈ పదియు, వల్లార్= చదువువారు, ఊత్తిన్‌కణ్= చెలమయందలి, నుణ్= సన్నని, మణల్‌పోల్= ఇసుకవలె, నీరాయ్= జలమై, ఉరుకానిఱ్పర్= కరుగుదురు.

వివ:– శ్రియఃపతికొరకు అనాది ద్రవిడరూపమైన యీ సహస్రగీతిని సమ్మాళ్వారులు ప్రసాదించినారు. ఆ వేయిలో ఈ పదివి అభ్యసించువారు నమ్మాళ్వారులవలెనే భక్తిచే ద్రవీభూతు లగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

నీరాయ్‌నిలవాయ్

అవ:– దూతను వంపినను రాని శ్రియఃపతికి వరమపదమునకు వినబడునట్లు గొప్పధ్వని చేసి పిలుచుచున్నారు ఆళ్వారులు!

***1. నీరాయ్ నిలనాయ్ తీయాయ్ క్కాలాయ్ నెడువానాయ్,**
శీరార్శుదర్‌క ళిరణ్డాయ్ శివనా యయనానాయ్,
కూరా రాళిz వెణ్శె ఙ్గేన్ది క్కొడియేన్పాల్
వారాయ్, ఒరునాళ్ మణ్ణుమ్ విణ్ణుమ్ మకిళzవే.

టీక:– నీరాయ్= నీరై; నిలనాయ్= భూమియై, తీయాయ్= అగ్నియై, కాల్+ఆయ్= గాలియై, నెడు = గొప్ప, వానాయ్= ఆకాశమై శీర్+ఆర్= ప్రకాశమయ మగు, శుదర్‌కళ్= చంద్రసూర్యులనునట్టి, ఇరణ్డాయ్= ఇద్దరికి నంతర్యామియై, శివనాయ్= రుద్రాంతర్యామియై, అయనాయ్= బ్రహ్మాంతర్యామియు నగు స్వామీ, కూర్= (పదను) వాడితో, ఆర్= నిండిన, ఆళిz= సుదర్శనమును,వెణ్= తెల్లని, శఙ్గు= శంఖమును, ఏన్ది= ధరించి, ఒరునాళ్= ఒక రోజు, మణ్ణుమ్= లీలా విభూతియు, విణ్ణుమ్= నిత్యవిభూతియు, మకిళz= సంతోషించునట్లు, కొడియేన్‌పాల్= పాపి నగు నావద్దకు, నారాయ్= విచ్చేయుమా!

వివ:– సర్వకారణ స్వరూపుడ వగు స్వామీ, నీవే జలము: నీవే భూమివి, వాయ్వాకాశములు, చంద్రసూర్యులు నీవే, రుద్రుడు, బ్రహ్మకూడ నీరూపములే. నిన్ను సేవింపలేక యార్తుడనై నేను ఘోషింపగా దానిచే లోకము లన్నియు నదరుచున్నవి. ఇట్లు గాకుండ లోకము లన్నియు యథాస్థితి నంది సుఖించునట్లు శంఖ చక్రధారివై నాకు సేవ ననుగ్రహింపుము,

ఇట నీ శ్రుతివాక్యము లుపన్యసనీయములు:–

శ్రు. "బ్రాహ్మణోఽ స్య ముఖ మాసీత్; బాహూ రాజన్యః కృతః;
ఊరూ తదస్య య ద్వైశ్యః; పద్భ్యాగ్ం శూద్రో అజాయత,
చన్ద్రమా మనసో జాతిః; చక్షోః సూర్యో అజాయత,
ముఖాదింద్ర శ్చాగ్నిశ్చ ప్రాణా ద్వాయు రజాయత,

నాభ్యా ఆసీదంతరిక్షమ్;శీర్ష్ణో ద్యౌ స్సమవర్తత;పద్భ్యాం భూమిర్దిశః శ్రోత్రాత్; తథా లోకాగ్ం అకల్పయన్."

– పురుష సూక్తము

పరమ పురుషుని ముఖబాహూరు పాదములనుండి బ్రహ్మ క్షత్రియ వైశ్య శూద్రు లుద్భవించిరి. మనస్సునుండి చంద్రుడు, కన్నులనుండి సూర్యుడు, ముఖమునుండి యింద్రాగ్నులు, ప్రాణమునుండి వాయువు జన్మించిరి, నాభినుండి ఆంతరిక్షము, శిరస్సునుండి స్వర్గము, పాదముల నుండి భూమి, శ్రోత్రమునుండి దిక్కులు ప్రభవించినవి.

2. మణ్ణుమ్ విణ్ణుమ్ మకిళz క్కు ఱళాయ్ వలఙ్గాట్టి,
మణ్ణుమ్ విణ్ణుమ్ కొణ్డ మాయవమ్మానే,
నణ్ణియునై నాన్క ణ్డుకన్దు కూత్తాడ
నణ్ణి యొరునాళ్ ఞాలత్తుదే నడవాయే.

టీక:– మణ్ణుమ్= భూమియు, విణ్ణుమ్= స్వర్గాదులును, మకిళz= ఆనందించునట్లు, కుఱళాయ్= మరగుజ్జు బ్రహ్మచారియై, వలమ్= (సౌందర్య) బలమును, కాట్టి= (బలిచక్రవర్తికి) చూపి, మణ్ణుమ్= భూలోకమును, విణ్ణుమ్=ఊర్ధ్వలోకములను, కొణ్డ=స్వీకరించిన,మాయమ్+అమ్మానే= ఆశ్చర్యాన్వితస్వామీ, నాన్ = నేను. ఉన్నై= నిన్ను నణ్ణి= సమీపించి, కణ్డు= సేవించి,

ఉకన్దు= సంతోషించి, కూత్తాడ= నాట్యమాడునట్లు. ఒరునాళ్= ఒక దినము, నణ్ణి= (నన్ను) సమీపించి, ఞాలత్తూదే= భూమియందు, నడవాయ్= సంచరిపుమా.

వివ:– సకలలోకములు సేవించి యాదరించునట్లు అతి సుందర వామన స్వరూపుడవై మహాబలిని వలలో వేసికొని సర్వభువనముల నాక్రమించిన స్వామీ, అప్పుడువారికి సేవ సాయించినట్లిప్పుడు నాకు ప్రత్యక్షమై నన్ను సంతోషపెట్టుము.

3. ఞాలత్తూదే నడన్ద నిన్హుమ్ కిడన్దిరున్దుమ్,
శాలప్పలనా ళుక న్దో ఱుయిర్కళ్ కాప్పానే,
కోల త్తిరుమామకళో దున్నై క్కూడాతే
శాల ప్పలనా ళడియే నిన్నమ్ తళ ర్వేనో.

టీక:– ఞాలత్తూదే= భూమియందు; నడన్దుమ్= (దండకలో) సంచరించియు, నిన్హుమ్= (రావణవధానంతరము) నిలచియు, కిడన్దుమ్= (సముద్రతటమున) పవళించియు, ఇరున్దుమ్= (సీతాదేవితోకలసి) యుండియు, ఉకమ్+తోఱు= ప్రతి యుగమునను, శాల+పలనాళ్= చాలకాలము, ఉయిర్కళ్= ప్రాణులను, కాప్పానే= కాపాడువాడా, కోలమ్= అంద మగు, తిరుమామకళోడు= శ్రీ మహా లక్ష్మితో, ఉన్నై= నిన్ను, కూడాతే= కూడనిచో (పొందనిచో), అడి యేన్= దాసుడ నగు నేను, ఇన్నమ్= ఇంకను, శాల+పలనాళ్= చాలకాలము, తళర్వేన్= శిథిలుడనై యుందును,

వివ:– ఓ శ్రియఃపతీ, రామావతారమున చిరకాల మీ యవనిపై విరాజిల్లి యుండి లోకులకు పలురీతులుగా సేవ సాయించి, రక్షించిన నీవు లక్ష్మీదేవితో కలసియున్న సేవింపక నే నెంతకాల మిట్లు బాధపడవలసియున్నదో గదా!

4. తళర్న్దు ముృతిన్దుమ్ శకడవశుర రుడల్ వేఱా,
ప్పిళన్దు వీయ త్తిరుక్కా లాణ్డ పెరుమానే;

కిళర్న్దు పిరమన్ శిర నిన్దరన్ విణ్ణవర్ శూళz
విళఙ్గ వారునాళ్ కాణవారాయ్ విణ్మీతే.

టీక:– శకడమ్+అశురర్= శకటాసురుడు, తళర్న్దుమ్= శిథిలమై, ముఱిన్దుమ్= విరిగియు, ఉడల్= అవయవములు, వేఱా= వేరు వేరగునట్లుగా, పిళన్దు= బ్రద్దలై, వీయ= నశించునట్లు, తిరు+కాల్= శ్రీపాదమును, అణ్డ= పరిపాలించిన, పెరుమానే= ఓస్వామీ. కిళర్న్దు= (నిన్నుదర్శింప) నుద్యమించి, పిరమన్= బ్రహ్మయు; శివన్= శివుడును, ఇన్దిరన్= ఇంద్రుడును, విణ్ణవర్= దేవతలును, శూళz= చుట్టుకొని స్తుతింపగా, విళఙ్గ= (ఆకాశమంతయు) ప్రకాశించునట్లు, ఒరునాళ్= ఒక దినము, విణ్మీతు= భూలోకమున, కాణ= (నేను) సేవించునట్లు, వారాయ్= విచ్చేయుము.

వివ:– నీవు శకటాసురుని శ్రీపాదముతో తన్ని సంహరించినపు డా యాశ్చర్యము చూచి దేవతలు గుంపులు గుంపులుగా నాకాశము నందు నిలచి స్తుతించునట్లుగా వారికి నీ సేవ ననుగ్రహించినట్లు నాకును నొకనాడు వచ్చి సేవ ననుగ్రహింపుము.

విశే:– ఇట నీగాథ ప్రసక్తము.

పా. **పేణలమిల్లా అరక్కర్ మున్నీర్ పెరు మ్బతివాయ్**
నీళ్zనకర్ నీళెరివై త్తరుళా యెన్ఱు; నిన్నై విణ్ణోర్
తాళ్ నిలమ్ తోయ్న్దు తొఴుzవర్ నిన్మూర్తి వల్కూత్తిలొన్ఱు
కాణలుమాఙ్గొల్ ఎన్ఱే, లైకల్ మా లైయుమ్కాలైయుమే.

– తిరువిరు త్తము

సముద్రవేలావలయితమగు సువేలాద్రిపైలాద్రిపైనున్న లంకలోని రాక్షసులను రూపుమాపవలెనని క్షీరాబ్ధినాథుని ప్రార్థించి యది నెరవేర్చుకొనిరి. వారు స్వప్రయోజన ముమాత్రమే సాధించుకొన్నారు గాని స్వామి దివ్య విగ్రహమును సేవించి యానందింపజాలక పోయిరిగదా, ఎంత దౌర్భాగ్యులు దేవతలు: (అని ఆళ్వారులన్నారు).

5. **విణ్మీ తిరుప్పాయ్ మలైమేల్ నిఱ్పాయ్కడల్ శేర్పాయ్,**
మణ్మీ తుళzల్వా యిమత్తు ళెఙ్గు మ్మఱై న్దుఱైవాయ్;
ఎణ్మీతియన్ఱ పుఱఅణ్డత్తా యెనతావి,
ఉణ్మీతాడి యురుక్కాట్టాతే యొళిప్పాయో.

టీక:– విణ్మీతు= పరమపదమున, ఇరుప్పాయ్= వేంచేసియుండి. మలైమేల్= వేంకటాద్రియందు, నిఱ్పాయ్= నిలచియుండి, కడల్= పాలకడలితో, శేర్పాయ్= పవళించినవాడవై, మణ్మీతు= భువివై. ఉళల్వాయ్= సంచరించువాడవై, ఇవత్తుళ్= ఈ పదార్థములందు, ఎఙ్గుమ్= అంతట, మఱైన్దు= మువిగియుండి, ఉఱవాయ్= నివసించువాఁడవై, ఎణ్= లెక్కకు, మీతు= మించి, ఇయన్ఱ= ఉన్న, పుఱమ్= బై టి, అణ్డత్తాయ్= అండములలోనున్న నీవు, ఎనతు= నా, ఆవి=ఆత్మకు, ఉళ్మీతు= లోపలబైట, ఆడి= సంచరించి, ఉరు= నీరూపము, కాట్టాతే= కనపరుపకుండగనే, ఒళిప్పాయో= దాచుకొందువా?

వివ:– స్వామీ, నీవు పరమపదమున నిండుకొలు వున్నావు. వేంకటాద్రియందు నిలబడియున్నావు. పాలకడలిని పవ్వళించి యున్నావు, భువివై అనేక రూపములతో సంచరించుచున్నావు ఇట్టి సర్వాంతర్యామి వైన నీవు నాలోగూడ నుండి నాకు కనిపింపక యున్నావుగదా! ఇందులకు నిన్ను నిందించి యేమి లాభము? నాదౌర్భాగ్యమును నిందించుకొనవలెను గాని.

6. **పాయో రడివై త్త తన్కీళ్z వరవై నిలమెల్లామ్,**
తాయ్, ఓరడియా లెల్లా వులకున్ఱ దవన్ద;
మాయోన్, ఉనై్ౕ క్కాణ్బాన్ వరున్ది యెననాళుమ్,
తీయో డుడన్ శేర్ మెఴు కా యులకిల్ తిరివేనో.

టీక:– ఓర్+అడి = ఒక పాదమును, పాయ్= అంతట వ్యాపించునట్లు, వై త్తు= ఉంచి; అతన్కీళ్z= అపాదము క్రిందనున్న; పరవై= సముద్రముచే చుట్టబడిన, విలమ్+ఎల్లామ్= భూమియంతయు, తాయ్= కొలిచి, ఓర్+అడియాల్=

మరొకపాదముచే, ఎల్లా+ఉలకుమ్= ఊర్ధ్వలోకముల నన్నింటిని తడవన్ద= స్పృశించిన, మాయోన్= ఆశ్చర్యభూతుడా!, ఉన్నై= నిన్ను; కాణ్బాన్= సేవించుటకై; ఎనైనాళుమ్= ఎల్లప్పుడును; తీయోడు= అగ్నితో; ఉడన్= కూడ; శేర్= చేరిన; మెళుzకు+ఆమ్= మైనమువలె, వరున్ది= బాధపడి, ఉలకిల్= లోకమున, తిరివేనో= తిరుగుదునా?

వివ:– శ్రియఃపతీ! లోకములు కొలుచునప్పుడు యోగ్యాయోగ్య విచక్షణ లేక సర్వులను నీ శ్రీపాదములచే స్పృశించి యుజ్జీవింప జేసిన యపారకరుణ తలచి నిన్ను సేవించు నాశతోనే చావకుండ బ్రదుకకుండ నిట్లు బాధపడుచున్నాను.

7. ఉలకిల్ తిరియు ఙ్కరుమకతియా యులకుమాయ్,
ఉలకుక్కేయో రుయిరుమానాయ్ వుఱవణ్డత్తు;
అలకిల్ పొలిన్దతిశై వత్తాయ వరువేయో,
అలకిల్ పొలిన్ద అతివిలేను క్కరుళాయే,

టీక:– ఉలకిల్= లోకమువ, తిరియుమ్= తిరుగు (నడచు) చున్న, కరుమమ్= పుణ్యపాపరూప కర్మములనునట్టి; కతి= గతు (ఉపాయము)లకు; ఆయ్= ఫలప్రదుడవై, ఉలకుమ్= ఆ కర్మ ననుష్ఠించు నధికారులకు, ఆయ్= ప్రవర్తకుడవై, ఉలకుక్కు= లోకములకు, ఓర్+ఉయిరుమ్= ఒక యాత్మయై, ఆనాయ్= ఉన్నవాడవై, వుఱమ్+అణ్డత్తు= అండమున కవతల, అలకిల్= సంఖ్యలో, పొలిన్ద= పూర్ణులై; (అసంఖ్యేయములై) తిశైపత్తు= దిక్కులు పదింటి యందును, ఆయ= వ్యాప్తు లైన, అరువే= ఆత్మలకు నిర్వాహకుడ వగు శ్రియఃపతీ! అలకిల్పొలిన్ద= అసంఖ్యేయమగు, అతివిలేనుక్కు= అజ్ఞానము గల నాకు, అరుళాయ్= కృపచేయును.

వివ:– లోకములందు నడచుచున్న పుణ్యపాపములకు ఫలప్రదుడవు నీవే, సకలప్రాణులకు నియామకుడవు నీవే. ఈ లోకమున కంతటికి నీవొక్కడవే అంతర్యామి వగు నాత్మవు. ఇట్టి నిన్నతిక్రమించి నేనేసాధనముతోనిన్ను పొందెదను?

8. అతివిలేను క్కరుళా యతివా రుయిరానాయ్.
వెతికొళ్ శోతిమూర్తి యడియే నెడుమాలే;

కితిశెయ్ తెన్నైప్పుఱ త్తి ట్టిన్నమ్ కెడుప్పాయో,
పితితొన్టతియా వడియే నావి తికైక్కవే.

టీక:– అతివార్= జ్ఞానవంతులను, ఉయిరానాయ్= ఆత్మగా, వెతికొళ్= పరిమళించు, శోతి= తేజోమయ మగు, మూర్తి= రూపము, (గలవాడవై) అడియేన్= దాసునియందు, నెడుమాలే= మిక్కిలి వ్యామోహము గలిగిన స్వామీ, అతివిలేనుక్కు= బుద్ధిహీనుడ నగు నాకు, ఆరుళాయ్= కృప చేయుమా, పితితు= (నిన్నుదప్ప) వేరు, ఒన్టు= ఒక యుపాయమును, ఆతియా= ఎరుగని, అడియేన్= దాసుని, అవి= మనస్సు, తికైక్క= భ్రమించునట్లు, కితిశెయ్తు= ఏదో ఉపాయమతో, ఎన్నై= నన్ను; పుఱత్తిట్టు= బాహ్యవిషయ (సంసార) మున పడద్రోసి, ఇన్నమ్= ఇంకను, కెడుప్పాయో= చెడగొట్టెదవా!

వివ:– జ్ఞానుల కాత్మయై పరిమళించుచున్న దివ్యవిగ్రహముతో నొప్పారుచు నాశ్రితవ్యామోహమునకు ప్రసిద్ధుడ వగు స్వామీ, నీ వింత కాలమువరకు నన్ను స్వీకరింపనందున ఏదో యొక కిటుకుతో మరల నన్ను సంసారసాగరమున త్రోసెదవేమో యని భయపడుచున్నాను.

విశే:– ఇట నీశ్లోక ముదాహరణ యోగ్యము.

శ్లో. నిమజ్జతోఽనంతభవార్ణవాంత
శ్చిరాయ మే కూలమివాసి లబ్ధః,
త్వయాఽపి లబ్ధం భగవ న్నిదానీ
మనుత్తమం పాత్ర మిదం దయాయాః.

–స్తోత్రరత్నము

అంతులేని సంసారసాగరమున మునిగి దిక్కు తోచక దరి గానక విలపించుచున్న నాకు ఎంతో కాలమునకు నీవు దరి (తీరము) గా కనిపించినావు. నీకుగూడ

నికృష్టుడనైన నేను నీ దయకు పాత్రుడనై లభించినాను. ఇది కేవలము కాకతాళీయము కారాదు సుమా.

9. ఆవి తికైక్క వైవర్ కుమైక్కుమ్ శి త్తిన్బమ్,
పావియేనై ప్పల నీకాట్టి ప్పడుప్పాయో;
తావి వైయమ్ కొణ్డ తడన్దామరైకట్కే,
కూవి క్కొళ్ళుమ్ కాల మిన్న ఙ్గుఱుకాతో.

టీక:– ఆవి= మనస్సు, తికైక్క= ఆల్లాడునట్లును; ఐవర్= పంచేంద్రియములును, కుమైక్కుమ్= బాధించునట్లును, శిఱు= అల్పములైన, పల= చాల, ఇన్బమ్=సుఖములను, నీ= నీవు, కాట్టి= చూపి, పావియేనై= పాపిష్ఠుడనగునన్ను, పడుప్పాయో= బాధింతువా, తావి= కొలిచి, వైయమ్= భూమిని, కొణ్డ= తీసి కొన్న, తడమ్= విశాలమగు, తామరైకట్కు= శ్రీపాదపద్మముల దరికి, కూవికొళ్ళుమ్= పిలుచుకొనదగిన, కాలమ్= (మంచి) కాలము, ఇన్నమ్= ఇంకను, కుఱుకాతో= సమీపింపదా?

వివ:– ఎంత జితేంద్రియు నైనను కలచి పాడుచేయునట్టి క్షుద్రసుఖములతో నిండిన యీసంసారమున నన్నింతవరకు నుంచి బాధించి నావు. నీ శ్రీపాదపద్మముల దరిని చేర్చుకొనదగిన కాల మెప్పుడో యింకను తెలియలేదుగదా! అయ్యో! నా పాపము!

10. కుఱు కా నీళా విఱుతిరుడా వెనైయూళిz,
శిఱుకా పెఱుకా వళవిలిన్బమ్ శేర్న్దాలుమ్,
మరుకా లిన్ఱ మాయో నునక్కే యాళాకుమ్,
శిఱుకాలత్తై యుఱుమో అన్దో తెరియిలే.

టీక:– కుఱుకా= హ్రస్వము కానిదియు, నీళా= దీర్ఘము కానిదియు, ఇఱుతి= నాశము, కుడా= లేనిదియు, ఎనై+ఊళిz= ఎల్లప్పుడు, శిఱుకా= కృశింపనిదియు, పెఱుకా= లావు కానిదియు; ఆళవు+ఇల్= అవధిలేనిదియునగు, ఇన్బమ్= (ఆత్మానుభవ) సుఖమును; శేర్న్దాలుమ్= చేరి (పొంది) నను, మాయోన్= ఆశ్చర్యభూతుడా! తెరియిల్= విచారించినచో, మఱుకాల్+ఇన్టి= మరొకపుడు లేకయే, శిఱుకాలత్తై= ఒక క్షణకాలము, ఉనక్కే= నీకే, (చేయు) ఆళుమ్= కైంకర్యసుఖమునకు, ఉఱుమో= సాటి యగునా? అన్దో= అయ్యో!

వివ:– వృద్ధిక్షయాదిదోషవిరహిత మగు కేవలాత్మానుభవరూపకైవల్యము నందినను ఆ సుఖము నీ కైంకర్యసుఖముతో నెంత మాత్రమును సమానము గాదు.

11. తెరితల్ నినైత లెణ్ణలాకా త్తిరుమాలుక్కు,
ఉరియ తొణ్డర్తొణ్డర్తొణ్డన్ శడకోవన్;
తెరియ చ్చొన్న వోరాయిరత్తు ళిప్పత్తుమ్
ఉరియ తొణ్డరాక్కు ములక ముణ్డార్క్కే,

టీక:– తెరితల్= శాస్త్రజ్ఞానముచేతను, నినైతల్= మననముచేతను ఎణ్ణల్= ధ్యానముచేతను, ఆకా= పరిచ్ఛేదింప నశక్యుడగు, తిరుమాలుక్కు= శ్రియఃపతికి, ఉరియ= అసాధారణు లగు, తొణ్డర్= దాసులకు, తొణ్డన్= దాసుడగు, శడకోపన్= నమ్మాళ్వారులు, తెరియ= భగవద్గుణములు స్పష్ట మగునట్లు, శొన్న= సాధించిన ఓర్+ఆయిరత్తుళ్= ఒక వేయిలో, ఇప్పత్తుమ్= ఈపదియు (అనుసంధించువారిని), ఉలకమ్+ఉణ్డాఱ్కు= జగద్రక్షకు డగు శ్రియః పతికి, ఉరియతొణ్డర్+ఆక్కుమ్= అనన్య శేషులను చేయును.

వివ:– శ్రవణమననాదులచే తెలిసికొన నసాధ్యు డగు శ్రియఃపతికి భృత్యస్యభృత్యపరిచారకభృత్యభృత్యు లగు శఠకోపమహర్షి ప్రసాదించిన యీగాథాదశకమును భక్తితో నభ్యసించువారికి భగవంతుడు తన యనన్యభక్తిని ప్రసాదించి కటాక్షించును.

విశే:– ఇట నీశ్రుతిసూక్తి మననీయము.

శ్రు. నాఽయ మాత్మా ప్రవచనేన లభ్యో
స మేధయా న బహునా శ్రుతేన;
యమేవైష వృణుతే తేన లభ్యః
తస్యైష ఆత్మా వివృణుతే తనూం స్వామ్.

ఈ యాత్మజ్ఞానము కేవలము ప్రవచనముచేత గాని, మేధచేత గాని, బహుశ్రుతముచేత గాని లభింపదు. ఆ పరమాత్మయే జీవిని అవ్యాజముగ కటాక్షించునో, అదుగో వాడు మాత్రమే వానిని పొందగలడు. అట్టివానికి మాత్రమే ఆ పరమాత్మ తన దివ్యమంగళవిగ్రహస్వరూపము సాక్షాత్కరింపజేయును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

ఉలక ముణ్ణపెరువాయా

అవ:– నన్ను నీ పాదారవిందమూలమున చేర్చుకొ మ్మని లక్ష్మీదేవిని పురుషకారభూతురాలినిగా చేసికొని ఆళ్వారులు శ్రీ వేంకటాచలపతిని ప్రపత్తి చేయుచున్నారు :–

***1. ఉలక ముణ్డ పెరువాయా ఉలప్పిల్ కీర్తి యమ్మానే,**
నిలవుమ్ శుడర్ శూళొzళిమూర్ త్తి నెడియాయడియే నారుయిరే,
తిలత ములకుక్కా య్నిన్ఱ తిరువేఙ్గడ త్తెమ్బెరుమానే,
కులతొలడియే నునపాతమ్ కూడుమాఱు కూఱాయే.

టీక:– ఉలకమ్= లోకమును, ఉణ్డ= భుజించిన, పెరు= పెద్ద, వాయా= నోరుగలవాడా, ఉలప్పు+ఇల్= అవధిలేని, కీర్తి= కీర్తిగల, అమ్మానే= స్వామీ, విలవుమ్= నిత్యమై, శుడర్= తేజస్సుచేత, శూశ్z= వ్యాప్తమై ఒళి= తేజోమయ మగు, మూర్తి= దివ్య విగ్రహము గలవాడా! నెరియాయ్= గొప్పమహిమగలవాడా! అడియేన్= దాసుడ నగు నాకు, ఆర్= పూర్ణమగు, ఉయిరే= ప్రాణమా, ఉలకుక్కు= లోకమునకు, తిలతమ్+ఆయ్= తిలకముగా, తిరువేఙ్గడత్తు= వేంకటాచలమున, విన్ఱ= విరాజిల్లియున్న, ఎన్+ పెరుమానే= నా స్వామీ, కులమ్= కులక్రమాగతమై, తొల్= అనాది యగు, అడియేన్= దాస్యము గలనేను, ఉన=నీ, పాతమ్= శ్రీపాదములను, కూడుమ్+అఱు= కూడియుండు పద్ధతిని, కూఱాయ్= చెప్పుమా!

వివ:– ఓ తిరుమలవాసా, శ్రీవేంకటేశ్వరా, నీ దివ్యమంగళవిగ్రహము నిరవధిక తేజోమయము. నీవు అనంతకల్యాణ గుణగణ సాగరుడవు, సర్వలోకభర్తవు, భూలోకమున కలంకార మగు వేంకటాద్రిపై వేంచేసియున్న స్వామీ, నీ శ్రీపాదయుగళిని నేనెట్లు చేరుకొందునో ఆ యుపాయ మానతిమ్ము.

2. కూరాయ్ నీఱాయ్ నిల నాకి క్కొడు వల్లశురర్కుల మెల్లామ్,
శీఱా వెరియుమ్ తిరునేమి వలవా తెయ్వక్కోమానే;
శేరార్ శునై త్తామరై శెన్దీమలరుమ్ తిరువేజ్గడత్తానే,
ఆఱా వన్బిలడియే నున్నడి శేర్వణ్ణ మరుళాయే.

టీక:– కొడు= క్రూరులై, వల్= బలిష్ఠ లగు, ఆశురర్= ఆసురుల యొక్క, కులమెల్లామ్= వంశ మంతయు, కూఱాయ్= తునాతునకలై, నీఱు+ఆయ్= భస్మమై, నిలన్+ఆకి= నేలయై(మన్నై) పోవునట్లు, శీఱా= కోపించి, ఎరియుమ్= జ్వలించుచున్న, తిరునేమి= సుదర్శనమును, వలవా= దక్షిణ హస్తమున గలవాడా! తెయ్వమ్= నిత్యసూరులకు, కోమానే= నాయకుడా! శేఱు= బురదతో, ఆర్= నిండిన, శునై= చెలమనీటియందలి, తామరై= తామరపూవు, శెమ్= ఎర్రని, తీ= అగ్నివలె (కాంతితో) మలరుమ్= వికసించుచున్న, తిరువేజ్గడత్తానే= వేంకటాచలమునకు స్వామి యైన వాడా, ఆరా= అపరిచ్ఛిన్న మగు, అన్బిల్= (నీవిషయమైన) స్నేహముగల, అడియేన్= దాసుడనగునేను, ఉన్నడి = నీ శ్రీపాదములను, శేర్వణ్ణమ్= చేరు విధమును, అరుళాయ్= కృప చేయుమా.

వివ:– శత్రు మారణశీల మగు సుదర్శనమును శ్రీకరమున దాల్చి రమ ణీయవేంకటాచలమున నివసించియున్న స్వామీ, శ్రీనివాసా, నా పాపములను పోనడచి నీ యీ దాసుని నీ తిరువడిగళులో చేర్చుకొనుము.

3. వణ్ణ మరుళ్కొ ళణిమేకవణ్ణా మాయమ్మానే,
ఎణ్ణ మ్పుకున్దు తి త్తిక్కు మముతే యిమైయో రతివతియే !
తెణ్ణలరువి మణిపొన్ ముత్తలైక్కుమ్ తిరువేజ్గడత్తానే,
అణ్ణలే యున్నడి శేర అడియేఱ్ కావా వెన్నాయే.

టీక:– వణ్ణమ్= కాంతిచే, మరుళ్కొళ్= మోహింపజేయు, అణి= శ్లాఘ్యమగు, మేకమ్ = మేఘమువంటి, వణ్ణా= కాంతిగలవాడా! మాయమ్=

ఆశ్చర్యచేష్టావంతుడవగు, ఎమ్మానే= నా స్వామీ, ఎణ్ణమ్= (నా) మనస్సులో, పుకున్దు= చేరి, తిత్తిక్కుమ్= తీయగానున్న, అముతే= అమృతమా, పొన్= బంగారము, ముత్తు= ముత్యము, అలైక్కుమ్= తీరమున చేరునట్టి, తిరువేజ్గడత్తానే= వేంకటాద్రినివాసి వగు, అణ్ణలే= స్వామీ, ఉన్+అడిశేర= నీ శ్రీపాదము చేరునట్లు; అడియేఱ్కు= దాసునకు, ఆ+ఆ ఎన్నాయే= అయ్యో అని కనికరింపుమా.

వివ:– స్వామీ! 'సదా పశ్యంతి సూరయః' అని శ్రుతిలో చెప్పబడి నట్లు నిత్యసూరులు నిన్నెప్పుడును పరివేష్టించి యుందురు. నీదివ్య మంగళ విగ్రహచేష్ట లత్యంత స్పృహణీయములు. ఇట్టి నీవు నాహృదయ మందు విరాజిల్లి యుండుటకు నేనెంత సుకృతము చేసుకొన్నానో గదా! వక్రమగు నక్రమును బోలిన యీ సంసారచక్రమున తగులుకొన్న న న్నికవైన సనుగ్రహించి నీ శ్రీపాదములందు చేర్చుకొనుమా:

4. ఆవా వెన్నా తులz కత్తై యలైక్కు మశురర్ వాణాల్ మేల్,
తీవాయ్ వాళిz మళైz పొళిzన్దశిలైయా తిరుమామకళ్కేళ్వా,
తేవా, శురర్కళ్ మునిక్కణజ్గళ్ విరుమ్బుమ్ తిణవేజ్గడత్తానే,
పూవార్ కళzళ్క ళరువినైయేన్ పొఋున్దుమాఋ వుణరాయే,

టీక:– ఆ+ఆ+ఎన్ణాతు= అయ్యో, అయ్యో అనక (కనికరింపక); ఉలకత్తై= లోకమును, అలైక్కుమ్= బాధించు; అశురర్= రాక్షసుల, వాళ్నాళ్మేల్= జీవితకాలముమీద, తీవాయ్= నిప్పుముఖముగల, వాళిz= బాణములయొక్క, మళైz= వర్షమును, పొళిzన్ద= కురిపించు, శిలైయా= ధనుస్సు గలవాడా! తిరుమామకళ్= శ్రీమహాలక్ష్మికి, కేళ్వా= వల్లభుడా, తేవా= ఉజ్జ్వలస్వరూపుడా! శురర్కళ్= సురలును, మునిక్కణజ్గళ్= మునిగణములును, వణజ్గుమ్= నమస్కరించుచున్న, తిరువేజ్గడత్తానే= వేంకటాచలపతీ, పూ+ఆర్= పుష్పసమాన మగు, కళzళ్ కళ్= (నీ) శ్రీపాదములను, అరు= క్రూరమగు, వినైయేన్= పాపము గల నేను, పొరున్దుమారు= పొందు విధమును, పుణరాయ్= సంకల్పింపుమా.

వివ:– లోకములను క్రూరముగా బాధించుచున్న రాక్షసుల జీవితములపై నిప్పులు గురిపించిన ధనుస్సుగల స్వామీ, శ్రీమహాలక్ష్మీ వల్లభా, శత్రువినాశకుడా! నా పాపములను నశింపజేసి నీ పాదములందు నన్ను చేర్చుకొన సంకల్పింపుమా.

విశే:– అరణ్యావాస సమయమున యజ్ఞవిఘ్నకరులగు రాక్షసులమూకల నుక్కడగించి మహర్షులకు మహానందము కల్గించిన శ్రీరామ చంద్రుని జూచి సీతాదేవి యానందము పట్టలేక పదిమందిలో గాఢపరిష్వంగమునే ఆతనికి బహుమతిగా నిచ్చిన దను నర్థము నిచ్చు నీ శ్లోకమెంత రమణీయము.

శ్లో. తం దృష్ట్వా శత్రుహంతారం
మహర్షీణాం సుఖావహమ్;
బభూవ హృష్టా వైదేహీ
భర్తారం పరిషస్వజే.

–వాల్మీకి రామాయణము.

5. పుణరానిన్ఱ మరమే ళzన్ఱెయ్త వొరువిల్ వలవావో,
పుణరేయ్ నిన్ఱ మరమిరణ్డి న్నడువే పోన ముతల్వావో,
తిణరార్ మేక మెనక్కళిఱు శేరుమ్ తిరువేఙ్గడత్తానే,
తిణరార్ శార్ఙ్గ త్తునపాతమ్ శేర్వతడియే నెన్నాళే.

టీక:– పుణరానిన్ఱ= గుంపుగా చేరిన, మరమ్+ఏళ్z= ఏడు మద్ది చెట్టను, ఎయ్త= కొట్టిన, ఒరువిల్వలవా= అద్వితీయ ధనుర్ధారీ! పుణర్= చేరికను, ఏయ్= పొంది, నిన్ఱ= ఉన్న, మరమ్+ఇరణ్డిన్= మద్దిచెట్లు రెంటియొక్క, నడువే= నడుమకు, పోన= పోయిన, ముతల్వానే= (జగత్) కారణుడా!, తిణరార్= దట్ట మగు, మేకమ్+ ఎన= మేఘమువంటి, కళిఱు= ఏనుగు, శేరుమ్= చేరిన, తిరువేఙ్గడత్తానే=

వేంకటాచలపతీ! తిణరార్= జలపూర్ణ మగు, శార్ఙ్గమ్= విల్లుగల, ఉన= నీ, పాతమ్= శ్రీ చరణములను, అడియేన్= నేను, శేర్వతు= చేరుట, ఎన్నాళ్= ఎప్పుడు?

వివ:– ఒక వరుసగా లేక గుంపుగానున్న సాలవృక్షము లేడింటిని గొట్టి మద్దిచెట్ల రెంటినడుమకు రోటి నీడ్చుకొని పోయిన కృష్ణస్వామీ, నీవే గదా తిరుమలపై వెలసిన వేంకటాచలపతివి. ఈ సంసార దుఃఖము వదలించి నన్ను నీ శ్రీపాదములవద్ద కెప్పుడు చేర్చుకొందువు ప్రభూ!

విశే:– ఆండాళ్తల్లిగూడ తన విరహతాపమును స్వామి కిట్లే వెళ్ళ బోసికొన్నది:–

పా. మతయానైపో లెళుzన్ద మామకిల్కాళ్, వేఙ్గడత్తై
ప్పతి యాక నాళ్వీzర్ కాళ్ పామ్బణై యాన్వార్త్తై యెన్టే;
కతియెన్టమ్ తానావాన్ కరుతా తోర్పెణ్కొడియై;
వతై శెయ్తా నెన్టమ్ శొల్ వైయకత్తార్ మతియారే.

– నాయ్చ్చియార్ తిరుమొళి

వివ:– తిరుమలనివాసు లగు మేఘములారా! శేషశయానుడగు నాపతి పలుకు వమ్మై పోయినదే! ఆశ్రితాపను డను బిరుదము దాల్చియుండి కూడ నాస్వామి తన స్వభావము మరచి తన్నేగతిగా నమ్మిన యొక యబలను చంపివేసె నను మాట లోకులు నమ్ముదురా!

6. ఎన్నాళే నామ్ మణ్ణళన్ద విణై త్తామరైకళ్ కాణ్బత ఱ్కెన్ఱు,
ఎన్నాళుమ్ నిన్ఱిమైయోర్క ళేత్తి యిఱైఞ్జి యినమినమాయ్,
మెయ్న్నా మనత్తాల్ వళిzపాడు శెయ్యుమ్ తిరువేఙ్గడత్తానే,
మెయ్న్నా నెయ్తి యెన్నా ళున్నుడి క్కళడియేన్ మేవువతే.

టీక:– మణ్= భూమిని, అళన్ద= కొలిచిన, ఇణై= చేరిన, తామరైకళ్= శ్రీపాదపద్మములను, నామ్= మనము; కాణ్బ= తఱ్కు= సేవించుటకు, ఎన్నాళే= ఏనాడు కుదురునోగదా! ఎన్ఱు= అని, ఇమైయోర్కళ్= నిత్యసూరులు, ఎన్నాళుమ్= ఎప్పుడును, ఇనమ్+ ఇనమాయ్= గుంపులు గుంపులుగా, నిన్ఱు= నిలచి, ఏత్తి= స్తుతించి, ఇరఙ్జి= ఆశ్రయించి, మెయ్= శరీరముచేతను, నా= నాలుక చేతను, మనత్తాల్= మనస్సుచేతను, వళిzపాడు= కైంకర్యము, శెయ్యుమ్= చేయు, తిరువేఙ్గడత్తానే= తిరుమలనివాసీ, అడియేన్= దాసుడనైన, నాన్= నేను, మెయ్= యథార్థముగా, ఎయ్తి= పొంది, ఉన్నడిక్కళ్ = నీ పాదములు, మేవువతు= చేరుట, ఎన్నాళ్= ఎప్పుడో?

వివ:– త్రివిక్రముడవై లోకములను కొలిచిన నీ శ్రీపాదములను సేవింప నాశపడి నిత్యసూరులు వచ్చి త్రికరణములతో నీ కైంకర్యము చేయ ననువుగా వేంకటాద్రిపై వేంచేసియున్న స్వామీ, నీ శ్రీపాదములను నేను ప్రత్యక్షముగా సేవించు భాగ్యము నాకెపుడు లభించునో గదా!

7. అడియేన్ మేవియమర్కిన్ఱ వముతే యిమైయో రతిపతియే,
కొడియా వడు పుళ్ళుడైయానే కోలక్కనివాయ్ పెరుమానే,
శెడియార్ వినైకళ్ తీర్ మరున్దే తిరుఙ్గడ త్తెమ్బెరుమానే,
నొడియార్ పొళుzతు మునపాతమ్ కాణనోలా తాత్తేనే.

టీక:– అడియేన్= దాసుడగు నేను, మేవి= సమీపించి, అమర్కిన్ఱ= నిరంతరానుభవము చేయుచున్న, అముతే= అమృతమా, ఇమైయోర్= నిత్యసూరులకు, ఆతిపతియే= స్వామీ, అదు= (శత్రు) నాశనముచేయు, పుళ్= పక్షిని, (గరుత్మంతుని) కొడియా= ధ్వజముగా, ఉడైయానే= కలవాడా! కోలమ్= అందమై, కవి= పండువంటి, వాయ్= అధరము గల, పెరుమానే= గొప్పవాడా! శెడి= పాపములచే, ఆర్= కలిగిన, వినైకళ్= దుఃఖములను, తీర్= తీర్చెడి, మరున్దే= మందు వంటివాడా! తిరువేఙ్గడత్తు= వేంకటాద్రిపై వెలసిన, ఎమ్ పెరుమానే= మాస్వామీ, ఉనపాతమ్= నీపాదములు,

కాణ= సేవింపదగిన, నోలాతు= పుణ్యముచేయ (కుండినను), నొడియార్ పొళుzతుమ్= ఒక క్షణమును, ఆత్తేన్= (నిన్ను సేవింపనిదే) సహింపలేను.

వివ:– వేంకటాద్రిపై వెలసి నాకు పరమభోగ్యుడవై యున్న స్వామీ, నీవు నిత్యసూరినాయకుడవు, ఆశ్రితుల శత్రువులను వారి పాపము లను గూడ నశింపజేయగలవు. నిన్ను పొందుటకు నే నొక పాధనమును చేయక పోయినను అట్టి వారివలెనే నీసేపకై మిక్కిలి త్వరపడుచున్నాను సుమా!

8. నోలా తాత్తే నునపాతమ్ కాణ వెన్ఱు నుణ్ణుణర్విల్,
నీలార్ కణ్డ త్తమ్మానుమ్ నిఱైనాన్ముకను మిన్దిరనుమ్,
శేలేయ్ కణ్ణార్ వలర్ శూళz విరుమ్బుమ్ తిరువేఙ్గడతానే,
మాలాయ్ మయక్కి యడియేన్పాల్ వన్దాయ్పోలేవారాయే.

టీక:– ఉనపాతమ్= నీపాదములను, కాణ= సేవించుటకు, నోలాతు= భాగ్యము పొందకయుండియు, ఆత్తేన్= నిన్ను వదలియుండలేను, ఎన్ఱు= అని పలికి, నుణ్= సూక్ష్మ మగు, ఉణర్విల్= బుద్ధి గల, నీలార్= నీలవర్ణము గల, కణ్డమ్= కంఠము గల, అమ్మానుమ్= ప్రధాని రుద్రుడును, నిఱై= జ్ఞానపూర్తి గల, నాన్ముకనుమ్= చతుర్ముఖుడును, ఇన్దిరనుమ్= ఇంద్రుడును, శెల్+ఏయ్= చేపలను బోలిన, కణ్ణార్= నేత్రములు గల, పలర్= పలువురు (పార్వతి,సరస్వతి మొదలగు స్త్రీలతో) శూళ్z= చుట్టబడి, విరుమ్బుమ్= ప్రీతితో నాశ్రయింపబడుచున్న, తిరువేఙ్గడత్తానే= వేంకటాద్రినాథా, వన్దాయ్పోలే= (వసుదేవాదులముందు) వేంచేసినట్లు, వారాయ్= (నాముందు) వేంచేయుమా !

వివ:– సాధనాంతరనిష్ఠు లైన జ్ఞాను లగు బ్రహ్మరుద్రేంద్రాదులు గూడ తమ తమ గృహిణులతో వచ్చి నిన్నాశ్రయింప ననువుగా, తిరుమలపై వేంచేసియున్నావు గదా! కృష్ణావతారమునెత్తి వసుదేవాదులకు నీసేవ నను గ్రహించినట్లు నన్ను గూడ ధన్యుని జేయుము స్వామీ!

9. వన్దాయ్‌పోలే వారాతాయ్ వారాతాయ్‌పోల్ వరువానే,
శెన్దామరైక్కణ్ శెజ్గనివాయ్ నాత్తోళముతే యెనతుయిరే;
శిన్దామణికళ్ పకరల్లై ప్పకల్‌శెయ్ తిరువేఙ్గడత్తానే
అన్దో! వడియే నునపాత మకలకిల్లే నిఱైయమే.

టీక:– వన్దాయ్‌పోలే= (భక్తిరహితులకు) వచ్చి (చేజిక్కి) నట్లుండి, వారాతాయ్= రానివాడు (దుర్లభుడు)ను, వారాతాయ్‌పోల్= (భక్తులకు) రానివానివలెనుండి, వరువానే= వచ్చువాడ (సులభుడ)వును, శెమ్+తామరై+కణ్= ఎఱ్ఱని పద్మమువంటి నేత్రములును, శెమ్= ఎఱ్ఱని, కని= దొండపండువంటి, వాయ్= అధరమును, నాల్‌తోళ్= నాల్గుభుజములును గల, అముతే= అమృతమా, ఎనతు= నాకు, ఉయిరే= ప్రాణమా, శిన్దామణికళ్= చింతామణులయొక్క, పకర్= కాంతి, అల్లై= రాత్రిని, పకల్‌శెయ్= పగలుగా చేయుచున్న, తిరువేఙ్గడత్తానే= తిరుమలవాసా! ఉనపాతమ్= నీశ్రీపాదములను, అడియేన్= దాసుడమ, ఇఱైయుమ్= క్షణ మైనను, అకల= ఎడబాసి, కిల్లేన్= ఉండలేను.

వివ:– భక్తులకు సులభుడవై ఇతరదుర్లభుడ వైన స్వామీ, అతి రమణీయ దివ్యావయవ సౌందర్యలావణ్యసంపన్నుడ వగు నీవు రాత్రిగూడ పగటిని చేయగలిగిన రత్నములు గల వేంకటాద్రియందు నివసించియున్నావు గదా! నీశ్రీపాదములను వదలి నిమిష మేని నిలువ జాలను స్వామీ!

విశే:– పర్వతములందు గూడ రత్నము లుండు ననుటకు ప్రమాణము–

శ్లో. అనంతరత్న ప్రభవస్య తస్య హిమం న సౌభాగ్యవిలోపి జాతమ్,
ఏకో హి దోషో గుణసన్నిపాతే నిమజ్జతీందోః కిరణేష్వివాంకః.
– కుమారసంభవము

అనంతమైన రత్నసంపదగల ఆ హిమవత్పర్వతరాజుయొక్క సంపద హిమముచే తరుగలేదు సుడీ! అనేకగుణము లున్నపు దేదో చిన్న దోషమున్నను కిరణముల ప్రకాశములో చంద్రుని మచ్చ మరుగుపడినట్లే యగును గదా?

10. అకల కిల్లే నిఱైయు మెన్ఱులర్‌మేల్ మఙ్గైయు ఱైమార్‌పా,
నికరిల్ వుకళాz యులకమూన్ఱుడైయా యెన్నై యాళ్‌వానే,
నికరి లమరర్ మునిక్కణఙ్గళ్ విరుమ్బుమ్ తిరువేఙ్గడత్తానే,
వుక లొన్ఱిల్లా వడియే నున్న డిక్కీళzమర్న్దు వుకున్దేనే.

టీక:– ఇఱైయుమ్= ఒక క్షణమేని, అకల= విశ్లేషించియుండుటకు, కిల్లేన్= సమర్థురాలను కాను, ఎన్ఱు= అని, అలర్‌మేల్‌మఙ్గై= పుష్పవాసిని యగు మగువ, (మహాలక్ష్మి) నికర్+ఇల్= సాటిలేని, పుకళ్z+ఆయ్= కీర్తి గలిగి, ఉలకుమ్= లోకములు, మూన్ఱుమ్= మూటిని, ఉడైయాయ్= కలవాడవై, ఎన్నై= నన్ను, ఆళ్వానే= పాలించువాడవై, నికర్+ఇల్= సాటి లేని, అమరర్= నిత్యసూరులును, ముని+కణఙ్గళ్= మునిగణములును, విరుమ్బుమ్= ఆశించు, తిరు వేఙ్గడత్తానే= వేంకటాద్రీశ్వరా, పుకల్= ఉపాయము, ఒన్ఱు= ఒకటియు, ఇల్లా= లేని, అడియేన్= దాసుడను, ఉన్+అడి+కీళ్z= నీపాదములక్రింద, అమర్న్దు= అమరి, పుకున్దేన్= ప్రవేశించితిని.

వివ:– నిరతిశయసర్వగుణసంపన్న యగు లక్ష్మీదేవిగూడ క్షణకాలము సైతము నీవక్షఃస్థలము నెడబాయజాలదు గదా! నిరుపమ వాత్సల్యాది గుణసాగరుడవై జగద్రక్షకుడవై వేంకటాద్రియందు వేంచేసియున్న శ్రీమన్నారాయణస్వామీ! నేను సర్వము వదలి నీపాదములనే నమ్మినాను.

విశే:– ఇట నీశ్లోకము ప్రకరణోచితము.

శ్లో. లక్ష్మీ చరణలాక్షాంక సాక్షాత్ శ్రీవత్సవక్షసే,
క్షేమంకరాయ సర్వేషాం శ్రీరంగేశాయ మంగళమ్.

లక్ష్మీదేవి శ్రీచరణములందలి లాక్షారసచిహ్నములు వక్షస్సున ప్రకాశించునట్టి సర్వక్షేమంకరు డగు శ్రీరంగనాథునకు మంగళము.

ఈ తిరువాయ్‌మొళి ద్వయమంత్రార్థ వివరణము. ఆ మంత్రము శరణాగతి ప్రతిపాదకము. సర్వమును పరిత్యజించి త్రికరణశుద్ధిగా భగవంతుని శరణు జొచ్చుటయే శరణాగతి. ప్రతిపాశురమునను శరణాగతియే యుండు గాన నీ గ్రంథమునకు దీర్ఘ శరణాగతి యను పేరు సార్థకము. అట్లే చింతయంతియను గోపిక వలెనే సదా స్వామినే స్మరించుచుండువా రయినందున ఈ గ్రంథకర్త నమ్మాళ్వారులకు గూడ దీర్ఘచింత యతి అను నామము రూఢమయినది. అస్తు,

షట్పద పరిమితముగాన ద్వయమునకు షట్పది యని పేరు. ఈ పదముచే సారగ్రాహియగు భ్రమరము ధ్వనించును. కాన దీనిచే ప్రతిపాదింపబడు శ్రీమన్నారాయణ శరణాగతియే సర్వవేదసార మనుట నిశ్చ ప్రచము, ఆదియే యీ యావద్గ్రంథ ప్రతిపాద్యముగూడ.

మంత్రరత్నమగు ద్వయము ఆరుపదములతో నొప్పారునుగదా! ఇంతవరకును నడచిన యీ గ్రంథమందలి ఆరుశతకములును పై ఆరు పదములకును వ్యాఖ్యాప్రాయములు కానపరమార్థ దృష్ట్యా ఇంతటితో ఈ గ్రంథము ముగిసినట్లే.

ఈ మహాదివ్య ప్రబంధము నింతవరకు ఆశుకవితగా.

"అరవిందభవ సపర్యా ప్తగోవింద
చరణారవింద నిష్యందమరంద
వారిధారాకార వరవారిపూర
పూరిత గంభీరభూరి నిర్ఘోష
రంగదభంగ సంభ్రమ భరోత్తుంగ
గంగాతరంగవైఖరులు దీపింప"

– పరమయోగివిలాసము

– ఆళ్వారులు మధుర కవి యను తన శిష్యున కుపదేశించి ఇక స్వామి విరహము సైరింపలేక– "ఇక నిన్ను వదలి క్షణమయినను నేను నిలువజాలను ప్రభూ! నన్ను నీవద్దకు పిలిపించుకొని నాప్రాణము నిలుపు'' మని ప్రార్థించిరి. అపుడు వారిరువురి నడుమ ఇట్లు సంభాషణ నడచెను.

స్వామి : నీవు పరమపదము చేరినచో ఇపుడు నీవు వ్రాయుచున్న ఈ మహాదివ్య ప్రబంధము పూర్తిచేయగల యోగ్యతాసామర్థ్యములు గలవారీ భువిపై కంచుకాగడాతో వెదకినను కానుపింపరు. ఈ గ్రంథము ముగించిన తరువాతనే నీకోరిక నెరవేర్చెదను, కాన త్వరపడుము.

ఆళ్వా : నేనే దీనిని ముగింపు చేయవలెనన్న మాటయేమి? వ్యాస వాల్మీ క్యాది మహర్షు లనేకులున్నారు గదా!

స్వామి : అదేమి యట్లందువు? వారీగ్రంథము పూర్తి చేయలేరు. "శఠకోపుడు పల్కిన వేయి పాశురములు గల ఈ ప్రబంధములో ఈ పదిని పాడిన వారి కీఫలితము లభించును" అని నీవేగదా ఈ గ్రంథమున ప్రతి దశకాంతమునను వ్రాసికొన్నావు? దీనిని ఇతరులు వ్రాయ వీలులేకుండ నీవే చేసినావు. నిన్ను కట్ట త్రాళ్ళు నీవే తెచ్చికొన్నట్లయినది, అయ్యో! ఎట్టి కష్టమున చిక్కు కొన్నావు?

అపుడు విధిలేక ఆళ్వారులు యీ భువిపై ప్రాణము నిలుపుకొని యెట్లో మిగిలిన నాల్గుశతకములను పూర్తిచేసిరి.

ఈడు వ్యాఖ్యలో ఈ పాశురవ్యాఖ్య 20 పేజీలలో విస్తరించియున్నది. ఇట్టి ఘట్టములను ఆచార్య ముఖమున హృదయగోచరము చేసికొని అనుభవించినవారు మాత్రమే ధన్యజీవులు సుడీ!

*11. అడిక్కీ ళzమర్న్దు వుకు న్దడియార్ వాళ్zమి నెన్టె న్దరుళ్ కొదుక్కుమ్,
పడి క్కేళ్లిzల్లా ప్పెరుమానై వ్పళzన క్కురుకూర్ చ్చడకోపన్,
ముడిప్పాన్ శొన్న వాయిరత్తు తిరువేఙ్గడత్తు క్కివై వత్తుమ్
పిడిత్తార్ పిడిత్తార్ వీత్తిరున్దు పెరియవానుళ్ నిలావువరే,

టీక:– అడియార్= ఓ భక్తులారా! అడి+కీళ్z= శ్రీపాదముల క్రింద, అమర్న్దు= అమరియుండి, పుకున్దు= ప్రవేశించి, వాళ్zమిన్= ఉజ్జీవింపుడు, ఎన్టు+ఎన్టు= అని యుపదేశించి, అరుళ్ కొదుక్కుమ్= కృపచేయుచున్న, పడి= విధమునకు, కేళ్z+ఇల్లా= సాటి లేని, పెరుమానై= సర్వేశ్వరు నుద్దేశించి, పళzనమ్= సస్యసమృద్ధ భూములు గల, కురుకూర్= కురుకాపతి, శడకోపన్= శఠకోపులు, ముడిప్పాన్= తన దుఃఖనాశనముకై, శొన్న= పల్కిన, ఆయిరత్తుళ్= వేయిలో, తిరువేఙ్గడత్తుక్కు= తిరుమలను ప్రతిపాదించు, ఇవైపత్తుమ్= ఈ పదిని, పడిత్తార్= ఆశ్రయించిన (అభ్యసించిన) వారిని, పిడిత్తార్= ఆశ్రయించినవారు, పెరియ= గొప్ప, వానుళ్= పరమపదమున, వీత్తు= (తమ) మహిమ ప్రకాశించునట్లు, ఇరున్దు= ఉండి, నిలావువర్= నిత్యానుభవము చేయుదురు.

వివ:– 'భక్తులారా! మీరు మాయీ శ్రీచరణముల నాశ్రయించి యుజ్జీవింపుడు' అని తన శ్రీహస్తములచే శ్రీపాదములను చూపుచునుపదేశించుచుండును సమధిక దయావంతుడు వేంకటాద్రీశుడు. అట్టి స్వామి విషయముగా నమ్మాళ్వారులు ప్రసాదించిన యీపదిని పఠించువారును వారిని సేవించువారును శ్రీవైకుంఠము చేరి నిత్యానందమున నోలలాడుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

సప్తమ శతకము

శ్రీమతే రామానుజాయ నమః

సప్తమ శతకము

మొదటి దశకము

ఉణ్ణిలావియ

అవ: లక్ష్మీపురుషకారముతో సర్వేశ్వరు నాశ్రయించినను వీరిద్వారానే యీ తిరువాయ్‌మొళి ప్రబంధము పూర్తి చేయింపదలచి స్వామి ఆళ్వారులకు మోక్షమీయ లేదు. అపు డాళ్వారులు దుఃఖార్తులై యిట్లు ఘోషించుచున్నారు:

***1. ఉణ్ణిలావియ వైవరాల్ కుమైతీత్తి యెన్నై యున్ పాతపఙ్గయమ్**
నణ్ణిలావకైయే నలివా నిన్న మెణ్ణుకిన్ఱాయ్;
ఎణ్ణిలా ప్పెరుమాయనే యిమైయోర్‌కళేత్తు ములక మ్మూన్దుడై,
అణ్ణలే యముతే యప్పనే యన్నై యాళ్వానే.

టీక: ఎణ్+ఇలా= లెక్క లేని, పెరు= అపరిచ్ఛిన్న మగు, మాయనే ఆశ్చర్యావహప్రకృతి వ్యాపారములు గలవాడా! ఇమైయోర్‌కళ్= నిత్యసూరులచే, ఏత్తుమ్= స్తుతింపబడినవాడవై, ఉలకుమ్ మూన్దు= లోకములు మూడింటిని, ఉడై= శేషము (భోగ్య వస్తువుగా గల, అణ్ణలే= స్వామీ, అముతే= భోగ్యభూతుడా! అప్పనే= నాకుపకారీ, ఎన్నై= నాకు, ఆళ్వానే= పాలకుడా! ఉళ్+నిలావియ= లోపం నున్న; ఐవరాల్= పంచేంద్రియములచే, కుమైతీత్తి= మిక్కిలి బాధించి, ఎన్నై= నన్ను, ఉన్=నీ! పాతపఙ్గయమ్= శ్రీపాదపద్మములను, నణ్ణిలావకై= సమీపింపకుండునట్లు, ఇన్నమ్= ఇంకను, నలివాన్= బాధించుటకై, ఎణ్ణుకిన్ఱాయ్= తలచుచున్నావు.

వివ: శ్రియఃపతీ, ఇదివరకు నాకు నీవే రక్షకుడ వను జ్ఞానము కల్గించి నన్ను కాపాడినావు. ఇపుడు నేను ప్రపత్తి చేసినను నీపాదములను చేరనీయక పంచేంద్రియముల నడుమ పడద్రోసి బాధించుచున్నావు. ఇదేమి న్యాయము స్వామీ!

---

* నక్షత్రచిహ్నితములను రెండేసిమార్లు పఠింపవలెను.

విశే: ఇట నమ్మాళ్వారులదే యగు నీపాశుర ముదాహరణీయము:

పా॥ మనమాళు మోరైవర్ వన్కుఱుమ్బర్ తమ్మై
చ్చినమాళ్విత్తోరిడత్తే శేర్త్తుప్పునమేయ
తణ్డుళాzయా నడియే తామ్కాణు మ తనే
వణ్ తుళాzయ్ శీరార్క్కు మాణ్బు-

పెరియతిరువన్దాతి

మనోనిగ్రహమున నద్వితీయులు శ్రీవైష్ణవులు. కాననే వారు పంచేంద్రియము లను క్రోధమును వశపరుచుకొని సర్వేశ్వరునియందు ప్రావీణ్యము కలిగియుందురు. చల్లని తులసీమాల దాల్చినవాని శ్రీపాదములను తాము సేవించుచు కాలము గడుపుటయే అట్టి శ్రీవైష్ణవుల లక్షణము గదా!

2. ఎన్నైయాళుమ్ వన్గో వోరైన్దివై పెయ్ తిరాప్పకల్ మోతివిత్తిట్టు,
ఉన్నై నానణుకావకై శెయ్తు పోతి కణ్డాయ్
కన్న లే యముతే కార్ముకిల్ వణ్ణనే కడల్ ఞాలమ్ కాక్కిన్ఱ,
మిన్ను నేమియినాయ్ వినై యేనుడై వేతియన్.

టీక: కన్నలే= కలకండ వంటివాడా, అమతే అమృతము వంటి వాడా, కార్= వర్షాకాలమునందలి, ముకిల్= మేఘమువంటి; వణ్ణనే= కాంతిగలవాడా, కడల్= సముద్రముచే చుట్టబడిన, ఞాలమ్= భూమిని, కాక్కిన్ఱ= రక్షించుచున్న; మిన్ను= ఉజ్జ్వల మగు, నేమియినాయ్= సుదర్శనము గలవాడా! వినై యేనుడై= పాపము గల నాకు, (ప్రత్యక్షముగా సేవ సాయింపని) వేతియనే= (వేద) వేద్యుడా, ఎన్నై= నన్ను, ఆళుమ్= వశపరచుకొన్నవై, వన్= క్రూరములై, కో= నన్ను నియమించునవై, ఓర్= అద్వితీయము లగు, ఇవై= ఈ ఐన్దు= పంచేంద్రియములను, శెయ్తు= సృజించియుంచి, ఇరాప్పకల్= రేయింబగళ్ళు, మోతువిత్తిట్టు= పూజింప బడునట్లు

చేసి, ఉన్నై= నిన్ను, నాన్= నేను, అణుకావకై= చేరకుండు విధమును, శెయ్తు పోతికణ్డాయ్= చేసిపోతివి సుమా!

వివ: కలకండవంటి అమృతమువంటిస్వామీ, నీలఘనాభా, సాగరావృత మగు నిలాతలమును రక్షించు చక్రమును చేతబట్టినవాడా! నన్ను పంచేంద్రియము లకు నప్పగించి నీశ్రీపాదములను చేరకుండ జేసితివిగదా!

3. వేతియా నిఱ్ఱుమైవరాల్వినైయేనై మోతివిత్తు ఉన్దిరువడి
చ్చాతియావకై నీతడు త్తెన్ పెఱుతి యన్తో,
ఆతి యాకియకలిడ మ్పడై త్తుణ్డుమిళ్zన్దు కడన్దిన్దిట్ట
శోతి నీణ్ ముడియాయ్ తొణ్డనేన్ మతుశూతననే.

టీక: అతి+ఆకి= జగదాదికారణమవై, అకల్= విశాల మగు, ఇడమ్= భూమిని, పడైత్తు= సృష్టించి, ఉణ్డు= మ్రింగి, ఉమిళ్zన్దు= బైటపెట్టి, కడన్దు= కొలిచి, ఇడన్దిట్ట= (పాతాళమునుండి) తీసిన, శోతి= ప్రకాశించునట్టి, నీళ్= దీర్ఘ మగు, ముడియాయ్= కిరీటము గలవాడా! తొణ్డనేన్ చపలు డగు నాయొక్క (పాపములను) మతుశూతననే= మధురాక్షసుని చంపినట్లు పోగొట్టినవాడా! వేతియానిఱ్ఱుమ్= వేధించుచున్న, ఐవరాల్= పంచేంద్రియములచే, వినైయేనై= పాపముగల నన్ను, మోతివిత్తు= బాధించు, ఉన్తిరువడి= నీచరణములను, శాతియావకై= చేరకుండునట్లు, తడుత్తు= అడ్డగించి, నీ= నీవు, ఎన్= ఏమి (ఫలము) పెఱుతి= పొందెదవు, అన్తో= అయ్యో!

వివ: జగత్తును సృష్టించి సర్వవిధముల రక్షించిన స్వామీ, ఇదివరలో నా పాపములు తీర్చి రక్షించితివి గదా! అట్టి నీవిప్పుడు పంచేంద్రియములతో నన్ను వేధించి నీశ్రీపాదములు నన్ను పొందకుండ చేసినచో నీకేమి లాభము!

4. శూతు నానఱియావకై శుళzత్తి యోరైవరై క్కాట్టి, ఉన్నడి
ప్పోతు న నణుకావకై శెయ్తు పోతికణ్డాయ్,

యాతుమ్ యావరు మిన్ఱి నిన్నకమ్బాలొడుక్కి యోరాలి నీళిలై,
మీతు శేర్కుళzతి వినై యే న్నైనై తీర్ మరున్దే.

టీక: యాతుమ్= అన్ని అచేతనములును, యావరుమ్= సర్వ చేతనములును, ఇన్ఱి ఒకటియు దక్కక, నిన్+అకమ్బాల్ నీ యుదరమున, ఒడుక్కి= అణచి, ఓర్= ఒక, ఆలిన్= మఱ్ఱి చెట్టుయొక్క, నీళ్= పొద వగు, ఇలైమీతు= ఆకు మీద, శేర్= చేరి(పవళించి) నట్టి, కుళవి= బాలుడవై, వినైయేన్= పాపినగు నాయొక్క, వినై= పాపములు, తీర్= తీర్చునట్టి, మరున్దే= మందు వంటి వాడా, ఓర్= క్రూరము లగు, ఐవరై= పంచేంద్రియములను, కాట్టి= చూపి, నాన్= నేను, శూతు= చేయదగిన పనిని, అఱియావకై= ఎరుగకుండునట్లు, శుళzత్తి= భ్రమింపజేసి, ఉన్నడి+పోతు= నీ శ్రీపాదపద్మములను, నాన్= నేను, అణుకావకై పొందకుండునట్లు, శెయ్‌తుపోతికణ్డాయ్= చేసిపోయినావు సుమా!

వివ: ప్రళయసమయమున లోకా లన్నిటిని కుక్షిలో నుంచుకొని ఏమియు నెరుగనివానివలె కనులు మూసికొని పసిపాపవలె మఱ్ఱియాకున పవ్వళించి నీయాపద్బాంధవబిరుదమును బుజువు చేసికొన్న శ్రియఃపతీ ! నన్ను కర్తవ్యాకర్తవ్య జ్ఞానశూన్యుని జేసి ఇంద్రియములను మురికిగుంటలో పడద్రోసి నీ శ్రీపాదములు చేరనీయకుండ చేసినావు గదా! నీ కేమి లాభము దీనిచే గలుగును స్వామీ!

5. తీర్మరు న్దిన్ఱి యైన్దు నోయడుమ్ శెక్కిలిట్టు త్తిరిక్కు మైవరై,
నేర్ మరు ఙ్గుడైత్తావడైత్తు నెకిళ్zప్పా నొక్కిన్టాయ్,
ఆర్ మరు న్దినియాకువా రడలాళిzయేన్ది యశురర్ వన్గులమ్
వేర్ మరు ఙ్గఱుత్తాయ్ విణ్ణుళార్ పెరుమానేయో.

టీక: అడల్= (యుద్ధమునకు) సిద్ధ మైన, ఆళి= చక్రమును, ఏన్ది= ధరించి, అశురర్= అసురుల, వన్= క్రూర మగు, కులమ్= కులమును, మరుఙ్గు= ప్రక్కవేరులతో గూడ, అఱుత్తాయ్= ఛేదించిన స్వామీ, విణ్ణులార్= పరమపదవాసులకు,

పెరుమానే= నిర్వాహకుడా। తీర్= తీర్చదగిన, మరున్దు= మందు, ఇన్ఱి= లేకుండ, ఐన్దు= ఐదు విషయము లనునట్టి, నోయ్= వ్యాధులచే. అడుమ్= బాధపడుచున్న, శెక్కిల్= శరీర మను యంత్రమున. ఇట్టు= వేసి, తిరిక్కుమ్= త్రిప్పునట్టి, ఐవరై= పంచేంద్రియములను, నేర్= ఎదుట, మరుఙ్గు= ప్రక్కలందు, ఉడైత్త= ఉండునట్లు, అడైత్తు= ఉంచి, నెకిళ్ ప్పాన్= తమవద్దకు త్రోయువారికి, ఒక్కిన్టాయ్= సమానుడ వైయున్నావు, ఇని= ఇక. మరున్దు= (దీనికి) మందు (చికిత్స) ఆకువార్= ఆగు (చేయు) వారు, ఆర్= ఎవరు? (కాగలరు)

వివ: ఆశ్రితుల శత్రువులను సమూలముగా నశింపజేయు స్వామీ, నన్నీ శరీరమున నుంచి యింద్రియములను చుట్టుగోడలుగా పెట్టి కదలనీయక శబ్దాదివిషయములందు పడత్రోసి బాధించుట న్యాయముగాదు.

6. విణ్ణులార్ పెరుమా ఱ్కడిమైశెయ్ వారైయుమ్ శెఱుమ్ ఐమ్బులనివై,
మణ్ణు ళెన్నై ప్పెత్తా లెన్‌శెయ్యా మత్తు నీయుమ్ విట్టాల్,
షణ్ణుళాయ్ కవి తన్ను ళాయ్ పత్తియినుళ్ళాయ్ పరమీశనే, వన్దెన్
కణ్ణుళాయ్ నెఞ్జుళాయ్ శొల్లుళా యొన్టు శొల్లాయే.

టీక: విణ్ణుళార్= పరమపదమందలి; పెఱుమార్కు= సర్వేశ్వరుడైన నీకు. అడిమై= కైంకర్యము, శెయ్‌వారైయుమ్= చేయువారినిగూడ, శెఱుమ్= బాధించుచున్న; ఇవై= ఈ, ఇమ్బులన్= పంచేంద్రియములు; మణ్ణుళ్= భూలోకమున, ఎన్నై= ఈ, ఇమ్బులన్= పంచేంద్రియములు; పెత్తాల్= పొందినచో, మత్తు= మరియు; నీయుమ్= నీవును, విట్టాల్= (నన్ను) విడచినచో, ఎన్‌శెయ్యా= ఏమియు చేయవు, పణ్= నాయార్తధ్వని యందు; ఉళాయ్= ఉన్నవాడవై, కవితన్నుళాయ్= నామాటయం దుండి, పత్తియినుళ్ళాయ్= నా భక్తిలో నున్నవాడవై, కన్నుళాయ్= కన్నులలోని వాడవై, నెఞ్జుళాయ్ మనస్సులోనివాడవై, శొల్లుళాయ్= నావాక్కులోని వాడవై, పరమ్ పరముడ వైన, ఈశనే= నియామకుడా? వన్దు= వచ్చి, ఒన్టు= ఒక మాట, శొల్లాయ్= చెప్పుమా !

వివ: వికారరహిత మగు పరమపదమున సైతము గరుడాదిదివ్య సూరులను గూడ భ్రమింపజేయుచున్న పంచేంద్రియములు ఈభూలోకమున నున్న నన్నేల బాధింపవు? నా సకలావయవములందు నివసించుచు నాదుఃఖములను తొలగింప సమర్థుడవైన నీవు నాయార్తనాదమును చెవిని బెట్టి యైన వచ్చి యుపాయ మానతిమ్ము స్వామీ!

విశే: ఇట నీ శ్లోకార్థము మంతవ్యము:-

శ్లో॥ విశ్వామిత్ర పరాశరప్రభృతయో వాతాంబు పర్ణాశనాః
తేzపి స్త్రీ ముఖపంకజం సులలితం దృష్ట్వైవ మోహం గతాః;
శాల్యన్నం సఘృతం పయోదధియుతం భుఞ్జంతి యే మానవాః
తేషా మింద్రియనిగ్రహో యది భవేత్ వింధ్యః ప్ల వేత్ సాగరమ్
-భర్తృహరి

గాలి, పీల్చి, నీరు త్రావి, ఆకులు మాత్రమే తిని తపస్సు చేసి జీవించు విశ్వామిత్ర పరాశరాదులవంటివారు గూడ ముగ్ధమధురమగు లలనాముఖ పద్మము జూచి మోహితు లైనారు. ఇట్టి యెడ సన్నబియ్యపు అన్నము, పెరుగు, నెయ్యి, పిండివంటలు తినునట్టి మనబోటి పామరుల కింద్రియనిగ్రహము కలిగిన దన్న వింధ్యపర్వతము సాగరమున తేలియాడినట్లే యగును ।

7. ఒన్ఱు శొల్లి ఒరుత్తినిల్ నిఱ్కిలాత వోరైవర్ వన్గయవరై,
ఎన్ఱుయాన్ వెల్ కిఱ్ప నున్ తిరువరు ళిల్లై యేల్,
అన్ఱు తేవరశురర్ వాఙ్గ అలైకడ లరవ మళావి, ఓర్
కున్ఱమ్ వైత్త వెన్దాయ్ కొడియేన్ పరుకిన్నముతే.

టీక: అన్ఱు= అప్పుడు, తేవర్+దేవతలును, ఆశురర్= అసురులును, వాఙ్గ= మథనము చేయగా, అలై= అలలు లేచు, కడల్ సముద్రమున, అరవమ్= సర్పమును

(వాసుకిని) అళావి= చుట్టి, ఓర్= ఒక, కున్ఱమ్= మందరపర్వతమును, వైత్త= చలింపకుండ నిలిపిన. ఎన్దాయ్ స్వామీ, కొడియే= పాపినగు నేను. పరుకు= పానము చేయుటకు, ఇన్= భోగ్యమగు, అముతే= అమృతము వంటివాడా! ఉన్= నీ, తిరు+అరుళ్= దివ్యకృప, ఇల్లైయేల్= లేనిచో, ఒన్ఱుశొల్లి= ఒక మాట చెప్పి, ఒరుత్తినిల్= ఒక విధముగా, నిఱ్కిలాత= నిలువని, ఓర్= క్రూరులై, ఐవర్= ఐదు, వన్= బలము గల, కయవరై= ఇంద్రియము లను దుష్టులను, యాన్= నేను, ఎన్ఱు= ఎప్పుడు, వెల్కిఱ్పన్= జయించెదను?

వివ: క్షీరాబ్ధియందు మందరపర్వతము పడవేసి వాసుకిని త్రాడుగా చుట్టి చిలికి నన్ను శరణు జొచ్చిన దేవతల కమృత మిచ్చిన యుదారుడా! నీవు కనికరించినచో కాని ఈ యింద్రియములు నా వశము కావు.

విశే : ఇట నీ శ్లోకము స్మరణీయము. శ్రీరామచంద్రుడు విభీషణుని విషయముగా "ఒక్కసారి నీవాడ నన్నచో నెట్టి ప్రాణికైనను అభయమిత్తును. ఇది నావ్రతము" అని పల్కును.

శ్లో॥ "సకృ దేవ ప్రపన్నాయ తవాస్మీతి చ యాచతే
అభయం సర్వభూతేభ్యో దదామ్యేత ద్వ్రతం మమ."
-శ్రీమద్రామాయణము

8. ఇన్నము తెన త్తోన్ఱి యోరైవర్ యావరైయు మ్మయక్క, నీవైత్త
మున్న మాయ మెల్లా మ్ముళుఉ వేరరిన్దు ఎన్నైఉన్
శిన్నము న్దిరుమూర్త్తియుమ్ శిన్ది త్తేత్తి క్కైతోళz వే యరు ళెనక్కు,
ఎన్నమ్మా! ఎన్‌కణ్ణా! ఇమైయోర్‌త ఙ్గులముతలే!

టీక: ఎన్నమ్మా+నా ప్రభూ, ఎన్+కణ్ణా= నాఉదారుడా! ఇమైయోర్ తమ్‌కులమ్= నిత్యసూరిసమూహమునకు, ముతలే= నిర్వాహకుడా! ఓర్= గొప్ప, ఐవర్=

శబ్దస్పర్శరూపరస గంధములు, ఇన్= మిక్కిలి, అముతు= భోగ్యములు, ఎన= అని, తోన్టి= తోచి, యావరైయుమ్= ఎట్టివారిని గూడ, మయక్క= భ్రమింపజేయుటకై, నీ= నీవు, వైత్త= ఉంచిన, మున్నమ్= అనాది యగు, మాయమ్+ఎల్లామ్= సంసార మంతయు, ముళుఉ = మొత్తము, వేర్= వేరును, ఆరిన్దు= ఛేదించి, ఎన్నై= నన్ను, ఉన్= నీ, శిన్నముమ్= శంఖ చక్రాది చిహ్నములను, తిరుమూర్తియుమ్= దివ్య విగ్రహమును, శిన్దిత్తు= ధ్యానించి, ఏత్తి= స్తుతించి, కైతొళఉ = అంజలి చేయునట్లు, ఎనక్కు= నాకు, అరుళ్= కృప చేయుము.

వివ: నాపై వాత్సల్యరసము చిప్పిలజేయు స్వామీ! చూచునప్పుడే సుఖకరములని తోచి బ్రహ్మాదులనుగూడ భ్రమింపజేయుచున్న శబ్దాది విషయముల నన్ను బాధించకుండునట్లు వానిని సమూలముగా ఛేదించి నీ దివ్యావయవాదులను ధ్యానించి స్తుతించునట్లు నన్ను కృపజూడుము.

విశే: రజోగుణ వ్యాప్తిచే వృద్ధియగు శబ్దాదివిషయస్వరూప మిట్లు గీతాకారుడు వివరించెను:

శ్లో॥ విషయేంద్రియ సంయోగా దృత్తదగ్రేzమృతోపమమ్;
పరిణామే విషమవ తత్సుఖం రాజసం స్మృతమ్ ॥

విషయేంద్రియ సంయోగముచే ముందు అమృతమువలెనుండి విషపరిణామమునిచ్చు సుఖము రజోగుణ సంభూతము ॥

9. కులముత లడు న్దీవినై క్కొడువన్ కుళిzయినవ్ వీళ్zక్కు మైవరై
వలముతల్ కెడుక్కుమ్ పరమే తన్దరుళ్ కణ్డాయ్,
నిలముత లిని యెవ్వులకుక్కుమ్ నిఱ్పన శెల్వన నెన, పొరుళ్
పలముతల్ పడైత్తాయ్ ఎన్కణ్ణా! ఎన్పరఞ్జుడ రే.

టీక: నిలమ్ముతల్= భూమి మొదలగు, ఇని= ఇకనున్న, ఎ+ఉలకుక్కుమ్= సమస్తలోకములందును, నిఱ్పన= స్థావరములు. శెల్వన= జంగమములు, ఎన=అనునట్టి, పలపొరుళ్= అనేక వస్తువులను, ముతల్= సృష్టికాలమున, పడైత్తాయ్= సృష్టించినవాడా! ఎన్కణ్ణా= నాకు భవ్యమైన వాడా! ఎన్= నాకు సేవ సాధించిన, పరమ్‌శుడరే= పరంజ్యోతిస్స్వరూపుడా, కులమ్= వంశమును, ముతల్= సమూలముగా, అడుమ్= నశింపజేయుచున్న, తీవినై= పాపములకు కారణమై, కొడు= క్రూరమై, వన్= దుస్తర మగు, కుళి(జి)యినిల్= (ఈ సంసార మను) గుంటలో, వీళ్(జ్)క్కుమ్= పడద్రోయుచున్న, ఐవరై= పంచేంద్రియములయొక్క, వలమ్= బలమును, ముతల్= సమూలముగా, కెడుక్కుమ్= నశింపజేయుచున్న, పరమే= అనుగ్రహమును, తన్దరుళ్ కణ్డాయ్= ఇమ్మా!

వివ: సకలజగత్స్రష్టవైన ఓ పరంజ్యోతిస్స్వరూపుడా! వంశనాశకరములై సంసారనరకమునకు హేతువగు పంచేంద్రియములు నన్ను బాధించకుండ నశించున ట్లనుగ్రహింపుము!

10. ఎన్పరఞుడరే యెన్నున్నై యలత్తియు న్నిణై త్తామరైకట్కు,
అన్బురుకి నిఱ్కుమతు నిఱ్క చ్చుమడు తన్దాయ్,
వన్బరఙ్గ ళెడుత్తు ఐవర్తిశై వలిత్తెత్తుకిన్డనర్,
మున్బరవై కడై న్దముత ఙ్గొణ్డ మూర్తియో.

టీక: మున్= మునుపు, పరవై= సముద్రమును, కడైన్దు చిలికి, అముతమ్= అమృతమును, కొణ్డ= తీసిన, మూర్తి= ఓ సర్వేశ్వరా! ఎన్= నా, పరఞ్జుడరే పరంజ్యోతిస్స్వరూపుడా, ఎన్ఱు అని, ఉన్నై= నిన్ను, అలత్తి ఘోషించి, ఉన్= నీ, ఇణై= చేరియున్న, తామరైకట్కు= శ్రీపాదపద్మ విషయమై, అన్బు= ప్రేమచే, ఉరుకి= కరగి, నిఱ్కుమ్= ఉండదగిన, అతు= ఆ భాగము, నిఱ్క= ఉండగా (దాని నీయక) శురుడు= శరీర మను భారమును, తన్దాయ్= ఇచ్చితివి, వన్= క్రూరము లగు, పరఙ్గళ్= విషయములను భారమును, ఎడుత్తు వెూయించి; ఐవర్= పంచేంద్రియములు, తిశైతిశై= ప్రతిదిక్కున, వలిత్తు= ఈడ్చి, ఏత్తుకిన్డనర్= బాధించుచున్నవి.

వివ: ఓ స్వామీ! నాకు స్వరూపానురూపముగా నీ తిరునామానుసంధానము చేయదగిన భాగ్యము నీయక ఇంద్రియములతో బాధపడుమని నన్ను సంసారమున పడద్రోసి శరీరమను మహాభారమును నా శిరసున మోపితివిగదా!

***11. కొణ్డమూర్త్తి యోర్ మూవరాయ్ క్కుణఙ్గళ్‌పడైత్తళిత్తు క్కెడుక్కుమ్**
అప్పుణ్డరీక క్కొప్పూళ్z ప్పున ల్పళ్ళి యప్పనుక్కే,
తొణ్డర్ తొణ్డర్ తొణ్ణర్ తొణ్డన్ శడకోపన్ శొల్లాయి రత్తుళిప్పత్తుమ్
కణ్డు పాడువల్లార్ విసై పోమ్ కఙ్గలు ప్పకల్.

టీక: కుణఙ్గళ్= సత్త్వరజస్తమోగుణములచే, కొణ్డ= స్వీకరింపబడిన, మూర్త్తి= శరీరము గల, ఓర్= విలక్షణు లైన, మూవర్+ఆయ్= బ్రహ్మవిష్ణురుద్రు లను ముగ్గురి స్వరూపమై, పడైత్తు= సృష్టించి, అళిత్తు= రక్షించి, కెడుక్కుమ్= సంహరించు చున్నవాడై, అప్పుణ్డరీకమ్= (జగత్కారణ మగు) ఆపద్మమును, కొప్పూళ్(జి)= తిరునాభియందు గలవాడై, పునల్= మహాజలమును, పళ్ళి= పడకగా గల, అప్పనుక్కే= నాస్వామికే, తొణ్డర్= దాసులైనవారికి, తొణ్డర్= దాసులయొక్క, తొణ్డర్= భక్తులైనవారికి, తొణ్డన్ దాసు డగు, శడకోపన్= నమ్మాళ్వారులు, శొల్= ప్రసాదించిన, అయిరత్తుళ్ వేయిలో చేరిన, ఇప్పత్తుమ్= ఈపదియు, కణ్డు= (మనకు రక్షకము అని) తలచి, పాడవల్లార్= గానముచేయు వారికి, కఙ్గులుమ్పకలుమ్ రేబవళ్లలో చేసిన; వినై= పాపములు; పోమ్= నశించును.

వివ: రజస్తమస్స్వరూపులగు బ్రహ్మరుద్రాదుల కంతర్యామియై సృష్టి సంహారములుచేసి తాను సత్త్వస్వరూపమగు విష్ణ్వవతారమెత్తి రక్షించుచున్న శ్రీమన్నారాయణునకు చరమావధిదాసులు నమ్మాళ్వారులు అనుగ్రహించిన ఈ పది ననుసంధించువారు ఇంద్రియములబాధ పడరు.

విశే: ఇట నీ పాశురభావము మంతవ్యము:

పా॥ నాన్ముకనై నారాయణన్ పడైత్తాన్ నాన్ముకనుమ్
తాన్ముకమాయ్ చ్చఙ్గరనైత్తాన్ పడైత్తాన్, యాన్ముకమామ్
అన్దాతిమే లిట్టరివిట్టే నాళ్(జ్)పొరుళై
చ్చిన్దామల్ కొళ్మినీర్ తేర్న్దు

–నాన్ముకన్‌తిరువన్దాతి

శ్రీమన్నారాయణుడు చతుర్ముఖుని సృష్టించెను. అతడు తానే ప్రధానుడై శంకరుని సృష్టించెను. అట్లే నేను ప్రధానుడనై ఈఅంతాదియను ప్రబంధమున గూఢార్థము నిమిడ్చి తెలియపరచినాను. మీరు దీనిని పరిశీలించి యిందలి ప్రతివిషయమును వదలక స్వీకరింపుడు,

ఆళ్వారzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

కఙ్గులుమ్ పకలుమ్

అవ: ఆళ్వారునాయకితల్లి నాకుమార్తెవిషయమై నీ వేమి చేయదలచి యున్నావో చెప్పు మని శ్రీరంగనాథుని ప్రశ్నించుచున్నది:

1. కఙ్గులు మ్పకలు జ్గణ్డయి లఱియాళ్ కణ్ణనీర్ కైకళాలిఱైక్కుమ్,
శఙ్గుశక్కరఙ్గ ళెన్ఱు కైకూప్పుమ్ తామరైక్క ణ్ణెన్ఱేతళరుమ్,
ఎఙ్గనే తరిక్కే నున్నై విట్టెన్ను మిరునిల ఙ్గైతుళాzవిరుక్కుమ్,
శెఙ్గయల్ పాయ్నీర్ త్తిరువరఙ్గత్తా యివళ్ తిఱ త్తైన్ శెయ్కిర్ణాయ్.

టీక: కఙ్గులుమ్= రాత్రియందును, పకలుమ్= పగటియందును, కణ్తుయిల్= కంటికునుకు, అఱియాళ్= ఎరుగదు, కణ్ణనీర్= కన్నీరు, కైకళాల్= చేతులతో, ఇఱైక్కుమ్= చల్లును, శఙ్గుశక్కరఙ్గళ్= (అవిగో) శంఖచక్రములు, ఎన్ఱు= అని, కై కూప్పుమ్= కరములు జోడించును. తామరైక్కణ్= పద్మమువంటి నేత్రములు ఎన్ఱే= అని, తళరుమ్= శిథిల యగును, ఉన్నై విట్టు= నిన్ను వదలి ఎఙ్గనే= ఎట్లు; తరిక్కేన్= ధరిం (జీవిం) చెదను, ఎన్ఱుమ్= అని పల్కును, ఇరు= విశాల మగు, నిలమ్= భూమిని, కై= చేతులతో. తుళా(జా)= తడవును, ఇరుక్కుమ్= ఉండును; శెమ్= సుందర మగు, కయల్= మత్స్యములు, పాయ్= ఎగురుచున్న. నీర్= నీటితో చుట్టబడిన. తిరువరఙ్గత్తాయ్= శ్రీరంగమున శయనించిన స్వామీ. ఇవళ్ తిరత్తు= ఈ పై విషయమై. ఎన్= ఏమి. శెయ్కిన్ఱాయ్= చేయదలచినావు.

వివ: ఓ శ్రీరంగనాథా! ఈ నా బిడ్డ ఆళ్వారునాయకి నీ వియోగార్తి సహింపలేక రాత్రింబగళ్ళు నిద్ర యెరుగక దుఃఖించుచున్నది. నీ దివ్యావయవ దివ్యాయుధశక్తులను కీర్తింప నశక్తురాలై దానికి గూడ శక్తిలేక వానికి చేతులెత్తి నమస్కరించుచున్నది. అనన్యశరణయగు నీమెను నీవేమి చేయదలచినావో తెలియుట లేదు.

విశే: సీతాదేవి యశోకవనికలో నున్నప్పుడు మారుతి యామెను దర్శించి "అమ్మా! పద్మపత్రములనుండి జలబిందువులు జారునట్లు నీ కన్నులనుండి బాష్పములేల రాలుచున్నవి?" అని పలుకు నీశ్లోక మిట సందర్భశుద్ధి కలది:

శ్లో॥ కి మర్థం తవనేత్రాభ్యాం
వారి స్రవతి శోకజం;
పుండరీకపలాశాభ్యాం
విప్రకీర్ణ మివోదకమ్

–శ్రీమద్రామాయణము

2. ఎన్ శెయ్కిన్ఱా యెన్తామరైక్కణ్ణా
వెన్నుమ్ కణ్ణీర్ మల్కవిరుక్కుమ్,
ఎన్ శెయ్కే నెఱినీర్ తిరువరఙ్గత్తా
యెన్నుమ్ వెవ్వుయిర్ త్తుయిర్ త్తురుకుమ్;
మున్శెయ్త వినై యే ముకప్పడా యెన్ను
మ్మకిల్ వణ్ణా తకువితో వెన్నుమ్,
మున్శెయ్ తివ్వులక మణ్డ మిళ్zన్దళన్దా
యెన్గాలో ముడికిన్ఱతినట్కే

టీక: ఎన్= నన్ను (వశపరచుకొన్న) తామరైక్కణ్ణా= పద్మ నేత్రుడా! ఎన్ శెయ్కిన్ఱాయ్= ఏమి చేయుచున్నావు. ఎన్ఱుమ్= అని పల్కును; కణ్= నేత్రములందు; నీర్= నీరు; మల్క నిండునట్లు; ఇరుక్కుమ్= ఉండును. ఎఱి= అలలు ప్రాకుచున్న; నీర్= జలము గల; తిరువరఙ్గత్తాయ్= శ్రీరంగనాథా; ఎన్శెయ్కేన్= ఏమి చేతును; ఎన్ఱుమ్= అని పల్కును; వెమ్= వేడిగా, ఉయిర్త్తు+ఉయిర్త్తు= నిట్టూర్పులు చాల వదలి; ఉరుకుమ్= కరగును; మున్= ముందు (జన్మలో) శెయ్త చేసిన; వినైయే=

పాపమా; ముకప్పడాయ్= నాముందుకు రమ్ము; ఎన్టుమ్= అనును, ముకిల్ వణ్ణా= మేఘవర్ణుడా; తకవు+ఇతో= నీ కిది తగునా, ఎన్టుమ్= అనును, ఇ+ఉలకమ్= ఈలోకములను; మున్శెయ్‌తు= ముందు (పూర్వము) సృష్టించి; ఉణ్డు= మింగి; ఉమిళ్(జ్)న్దు= క్రక్కి; అళన్దాయ్= కొలిచినవాడా; ఇవళ్ తనక్కు= ఈమెకు; ముడివు= ముగింపు (పర్యవసానము) ఎన్గొలో= ఎట్టిదో?

వివ: జగద్రక్షకుడవగు శ్రీరంగనాథా! నా యీబిడ్డ" స్వామీ. నన్నెందుకిట్లు హింసలకు పాలు చేయుచున్నావు. నేనీబాధ నెట్లు సహింతును? నీవిట్లు బాధ పెట్టనేలయ్యా" అని పలుకుచున్నదే? అయ్యో నేనేమి సేతును?

3. వట్కిల ళిత్తైయు మ్మణివణ్ణావెన్నుమ్
వానమే నోక్కు మ్మైయ్యాక్కుమ్,
ఉట్కుడై యశుర రుయి రెల్లా ముణ్డ వొరువనే
యెన్ను ముళ్ళురుకుమ్
కట్కిలీ యున్నై కాణుమా అరుళాయ్
కాకుత్తా కణ్ణనే యెన్నుమ్,
తిట్కొడి మతిళ్‌శూళ్ z తిరువరఙ్గత్తా
యివళ్‌తిఅ త్తెన్ శెయ్‌తిట్టాయే.

టీక: ఇత్తైయుమ్= కొంచెమైనను, వట్కు= లజ్జ. ఇలళ్= కలదికాదు, మణివణ్ణా= (నీల) మణివర్ణుడా ! ఎన్నుమ్= అనును. వానమే= (నీవువచ్చు) ఆకాశమునే; నోక్కుమ్= చూచును; మైయాక్కుమ్= భ్రమించును; ఉట్కుడై= బలము గల; అశురర్= అసురుల; ఉయర్+ఎల్లామ్= ప్రాణము లన్నిటిని; ఉణ్డ= నశింపజేసిన; ఒరువనే= అద్వితీయుడా! ఎన్నుమ్= అని పల్కును; ఉళ్= లోలోననే; ఉరుకుమ్= కరగును; కట్కు= నేత్రములకు; ఇలీ= విషయము కానివాడా! ఎన్నై= నన్ను; కాణుమారు= నిన్ను సేవించునట్లు; అరుళాయ్= కృపచేయుము; కాకుత్తా= శ్రీరామా; కణ్ణనే= శ్రీకృష్ణా; ఎన్నుమ్= అనును,

తిణ్= ధృడమై; కోడి= ధ్వజములుగల; మతిళ్= ప్రాకారములచే; శూళ్(జ్)= చుట్టబడిన; తిరువరఙ్గత్తాయ్= శ్రీరంగమున శయనించిన స్వామీ; ఇవళ్ తిఅత్తు= ఈమె విషయమున; ఎన్‌శెయ్ తిట్టాయే= ఏమి చేసినావు?

వివ : శ్రీరంగధామా! ఈ నా పిల్ల నిర్లజ్జయై నీవు పరమపదమునుండి వచ్చుచున్నావేమో యని యాకసమువైపు చూచుచున్నది. నీవు రానందున "స్వామీ! సాధనాంతరపరుల కగోచరుడ వైనను, నీ నిర్హేతుక కటాక్షమునందిన వారికి రామకృష్ణా ద్యవతారములందు సేవ సాధించి నాకును సేవ సాయింప రాదా!" అని పల్కును. ఈమె విషయమున నీ వేమి నిర్ణయించితివి?

విశే: ఇట నీ శ్లోకార్థము సుసంగతము :

శ్లో॥ తాసా మావి రభూ చ్ఛౌరిః స్మయమానముఖాంబుజః
పీతామ్బరధరః స్రగ్వీ సాక్షా న్మన్మథ మన్మథః

-భాగవతము

గోపికలతో క్రీడించుచున్న శ్రీకృష్ణు డంతలో మాయమయ్యెను. వారు చాలకాలము పలవింపగా స్మేరాననముతో పుష్పమాలాలంకృతుడై, పీతాంబర ధరుడై సాక్షాన్మన్మథమన్మథుడై యా గోపికలనడుమ శౌరి మరల ప్రత్యక్షమాయెను.

4. ఇట్ట కా లిట్ట కైకళా యిరుక్కు
మెళుzన్దులాయ్ మయఙ్గుమ్ కై కూప్పుమ్,
కట్టమే కాత లెన్ను మూర్ చ్ఛిక్కుమ్
కడల్ వణ్ణా కడియైకా ణెన్నుమ్,
వట్టవాయ్ నేమి వలఙ్గైయా వెన్నుమ్
వన్ది డా యెన్నైన్తే మయఙ్గుమ్
శిట్టనే శెళుzనీర్ తిరువరఙ్గత్తా
యివళ్ తిఅ త్తెన్ శిన్దిత్తాయే.

టీక: ఇట్ట= చెలికత్తెలు (ఉంచిన) కాల్= (తన) కాళ్ళును. ఇట్ట= (వారే) ఉంచిన, కైకళ్+ఆయ్= చేతులును గలదై; ఇరుక్కుమ్= (స్మృతిలేక) పడిఉండును. ఎళు(జు)న్దు= లేచి; ఉలాయ్= సంచరించి; మయఙ్గుమ్= తెలివి తప్పును; కై కూప్పుమ్= కరములు జోడించును; కాతల్= ఆశ (మోహము) కట్టమ్= కష్టకరము; ఎన్ను= అని; మూర్చిక్కుమ్= మూర్ఛ నందును, కడల్ వణ్ణా= సముద్ర కాంతి గలవాడా! కడియైకాణ్= (నీవు) మిక్కిలి క్రూరుడవు సుమా! ఎన్నుమ్= అకును; పట్టమ్= చుట్టును; వాయ్= ముఖములు గల నేమి= సుదర్శనము; వలమ్+కైయా= కుడిచేత దాల్చినవాడా! ఎన్నుమ్= అని పల్కును; వన్దిడాయ్= వచ్చి సేవ సాదింపుమా; ఎన్ను+ఎన్ఱే= అని పలుమార్లు పలికి; మయఙ్గుమ్= మోహించును; శిట్టనే= ఓ శిష్టుడా; (యోగ్యుడా) శెళు(జు)= సమృద్ధ మగు; నీర్= జలము గల; తిరువరఙ్గత్తాయ్= శ్రీరంగమున నివసించువాడా! ఇవళ్ తిఱత్తు= ఈమె విషయమున; ఎన్శిన్దిత్తాయ్= ఏమి చింతించితివి?

వివ: స్వామీ! ఈ బాలిక కొంతసేపు స్మృతి తప్పిపడియుండి గూడ లేచి కూర్చున్నది. మరల స్మృతివిహీన యయినది. మరి కొంతకాల మట్లేయుండి స్మృతి కలిగి నీ కంజలి చేసి– "ఓ సుందరుడా! నన్ను కనికరించక మిక్కిలి క్రూరుడ వైనావు సుమా! నీపై నాశ మిగుల చెడ్డదై; నన్ను మిక్కిలి బాధించుచున్నది. దాని చేత నేనింత బాధపడుచున్నాను" అని పల్కుచు నీ సుదర్శనహస్తములతో నాకొకసారి సేవ సాధింపుమా" యని ప్రతిక్షణము మూర్ఛపోవుచుండును. ఇట్లు స్త్రీ వధ చేయుచున్న యోగ్యుడా! నీవేమి చేయదలచినావు?

విశే: అనన్య భగవద్విరహపీడిత యగు మీరాదేవి పాడిన ఈ గీతిక గూడ రాల్గరిగింపక మానదు గదా!

గీ॥ హేరీ మైతో దరదదివాణీ మేరో దరద న జాణైకోయ్,
ఘాయల్ కీ గతి ఘాయల్ జాణై జో కోయి ఘాయల్‌హోయ్.

జౌహరి కీగతి జౌహరి జాణై కీ జిన జౌహరి హోయ్,
సూలీ ఊపరి సేజ్ హమారీ, సోవణ కిస్ విధ్ హోయ్,
గగన మండలవర సేజ్ పియాకీ కిసవిధి మిలణా హోయ్,
దరదకీ మారీ బనబన డోలూఁ బైద మిల్యా నహిఁకోయ్,
మీరాకే ప్రభు పీర మిటైగీ జబ్ బైద సాఁవలియా హోయ్.

అయ్యో! నేను బాధాపీడితురాలను. నాబాధ ఎవరికెట్లు తెలియును? బాణాహతు డైనవానికే ఆదెబ్బ తీక్ష్ణత తెలియును గాని ఇతరుల కెట్లు తెలియునుగాని ఇతరుల కెట్లు తెలియును? రత్నమువిలువ రత్నపరీక్షకునికేగాని యితరులకు తెలియదు గదా! శూలముపై నా శయ్య గలదు. దానిపై నేనెట్లు శయనింతును? నా ప్రియునిశయ్య గగనమండలమున నున్నది. ఎట్లు నిద్రింతును. బాధాసర్పదష్టురాలనై కనుపించిన ప్రతి అడవిలోను తిరుగుచున్నాను – ఎచట నైనను వనమూలికలతో నాకు చికిత్స చేయు వైద్యుడు కన్పించునేమోయని. శ్యామకృష్ణుడు చికిత్స చేసిననేగాని ఈ మీరాయొక్క హృదయార్తి తీరదు సుమండీ!

5. శిన్దిక్కుమ్ తిశైక్కుమ్ తేఱుమ్ కై కూప్పు
న్తిరువరఙ్గత్తుళ్ళా యెన్నుమ్
వన్దిక్కుమ్ ఆఙ్గేమశైzక్కణ్ణీర్‌మల్క
వన్దిడా యెన్ఱెన్ఱే మయఙ్గుమ్,
అన్దిపోప్ తవుణనుడ లిడన్దానే
యలై కడల్ కడైన్ద వారముతే,
శన్దిత్తున్ శరణమ్ శార్వతే వలిత్త
తైయలై మైయల్ శెయ్తానే.

టీక: అన్దిప్పోతు= సంధ్యాకాలమున; అవుణన్= హిరణ్యకశిపుని; ఉడల్= శరీరమును; ఇడన్దానే= చీల్చినవాడవును; అలల్= అలలు గల; కడల్= సాగరమును; కడైన్ద= మథించిన; ఆర్+అముతే= నిరతిశయభోగ్యభూతు డవును; శన్దిత్తు= (నిన్ను) సంధించి (సమీపించి) ఉన్శరణమ్= నీ చరణములను; శార్వతు= చేరవలె నని; వలిత్తు= పటుదలగల; తైయలై= ఈనాయకిని; మైయల్ శెయ్ తానే= భ్రమింపజేసినవాడవును అగు శ్రీరంగనాథా! శిన్దిక్కుమ్= (ఈమెనీ సౌందర్యాదులను) చింతించును; తిశైక్కుమ్= మూర్ఛిత యగును; తేఱుమ్= (అంతలో) తేరుకొనును; కై కూప్పుమ్= చేతులు జోడించును; తిరువరఙ్గత్తు+ఉళ్ళాయ్= శ్రీరంగమున నున్న వాడా! ఎన్నుమ్= అనును; లన్దిక్కుమ్= వందనము చేయును; అఙ్గే= అచటనుండి; మళైz= చల్లని; కణ్ణీర్= బాష్పము; మల్క= నిండునట్లు; వన్దిడాయ్= వేంచేయుమా; ఎన్టు+ఎన్గే= అని పల్కి; మయఙ్గుమ్= స్మృతి తప్పును.

వివ: ఓ రంగనాథా! ఈ నాయకి నీ సౌందర్యాదులను తలచి మోహపడి పలుమరు స్మృతివిహీన యగును. అందరకు సందేహము కల్గునట్లు మధ్య మధ్య లేచి మంచి తెలివితో ప్రవర్తించును. నీ దివ్యనామసంకీర్తనము చేసి నిన్ను పిలచుచు నంజలి చేసి దుఃఖించును." "స్వామీ! నా కెప్పుడు నీ దివ్యదర్శన మనుగ్రహింతువు" అని పలుకును. "నాడు హిరణ్యకశిపుని చీల్చి చెండాడి ప్రహ్లాదుని కాపాడిన నీవు నేడు నిన్ను చేర నాశించిన ఈ నీ నాయిక నిట్లు మూర్ఛిల్లచేయుట న్యాయమా!" అని మొర యిడును.

6. మైయల్ శెయ్ తెన్నై మనఙ్గవర్న్దానే
యెన్నుమ్ మామాయనే యెన్నుమ్,
శెయ్యవాయ్ మణియే యెన్నుమ్ తణ్
పూనల్శూళ్zతిరువరఙ్గత్తుళ్ళా యెన్నుమ్,
వెయ్యవాళ్ తణ్డు శఙ్గ శక్కరమ్

విల్లేన్దుమ్ విణ్ణోర్ ముత లెన్నుమ్,
పైకొళ్ పామ్బణైయా యివళ్తిఱ త్తరుళాయ్
పావియేన్ శెయఱ్పాలతువే.

టీక: ఎన్నై= నన్ను; మైయల్ శెయ్తు= మోహింపజేసి; మనమ్= మనస్సును; కవర్న్దానే= అపహరించినవాడా; ఎన్నుమ్= అనును; మామాయనే= గొప్ప ఆశ్చర్యకర వ్యాపారములు గలవాడా; ఎన్నుమ్= అనును; శెయ్య= ఎఱ్ఱని; వాయ్= అధరము గల్గి; మణియే= రత్నము వలె ప్రకాశించువాడా! ఎన్నుమ్= అనును; తణ్= చల్లని; పునల్= జలముచే; శూళ్z= చుట్టబడిన; తిరువరఙ్గత్తు= శ్రీరంగమున; ఉళ్ళాయ్= ఉన్నవాడా! ఎన్నుమ్= అని పల్కును; చెయ్య= (విరోధుల యెడ) క్రూరమైన; వాళ్= వాలు (నందకము)ను; తణ్డు= (కౌమోదకీ గదా) దండమును; శఙ్గుశక్కరమ్= శంఖచక్రములను; విల్= శార్ఙ్గమును; ఏన్దుమ్= ధరించుచున్న; విణ్ణోర్ముతల్= నిత్య సూరినిర్వాహకుడా! ఎన్నుమ్= అనును; పైకొళ్= విశాల ఫణములు గల; పామ్బు+అణైయాయ్= శేషుని శయ్యగాగల స్వామీ; ఇవళ్అత్తు= ఈ విషయమై; అరుళాయ్= కృప చూపవు; (అది) పావియేన్= పాపము గల నాయొక్క; శెయల్పాలతు= (పాపపు చేతచే కల్గినది (అని పలుకును)

వివ: అనంతశాయీ! రంగనాథా! ఈ నాయకి "నీ సౌందర్యాదులను పంచాయుధములను చూపెట్టి నన్ను భ్రమింపజేసి నామనస్సు నపహరించుకొని పోయినావు గదా, శ్రీరంగమున శయనించిన స్వామీ!" అను పలుమరు పలవించి మూర్ఛిల్లుచున్నను ఈపెను నీవు కటాక్షింపకపోవుట నీ దోషము గాదు. అది నా పాపమే!

విశే: ఇట నీశ్లోకము ప్రస్తావోచితము:

శ్లో॥ "న మంథరాయా న చ మాతు రస్యాః
దోషో న రాజ్ఞో న చ రాఘవస్య;

మత్పాప మేవాత్ర నిమిత్త మాసీత్
వనప్రవేశే రఘునందనస్య" – శ్రీమద్రామాయణము

శ్రీరామవనగమన సందర్భమున భరతు డిట్లనును: ఇది నా మాత దోషముగాని నా తండ్రిదోషముగాని మంథరదోషముగాని కాదు. నా పాపమే శ్రీరాము డడవికేగుటకు కారణము.

7. పాలతున్బజ్గ ళిన్బజ్గళ్ పడైత్తాయ్
పత్తిలార్ పత్తనిన్హానే,
కాలశక్కరత్తాయ్ కడ లిడఙ్గొణ్డ
కడల్వణ్ణా కణ్ణనే యెన్నుమ్;
శేల్కొళ్ తణ్ పునల్ శూళ్z తిరువరఙ్గత్తా
యెన్నుమ్ ఎన్తీర్ త్తనే యెన్నుమ్,
కోల మామళైzక్కణ్ పని మల్క విరుక్కు
మెన్నుడై క్కోమళక్కొళుzన్దే

టీక: ఎన్నుడై= నా; కోమలమ్= మృదువగు; కొళు(జు)న్దు= చిగురు వంటి యీ బిడ్డ; పాల= ఆ యా స్థలములందు; తున్బఙ్గళ్= దుఃఖములకు; ఇన్బఙ్గళ్= సుఖములను; పడైత్తాయ్= సృజించినవాడా; పత్తు= సాధనాంతరము; ఇలార్= లేని వారు; పత్త= ఆశ్రయించునట్లు; నిన్హానే= వేంచేసి యున్నవాడా!; కాలమ్= కాలమును సృష్టించు; శక్కరత్తాయ్= చక్రము దాల్చిన వాడా; కడల్= సముద్రమున ఇడల్+కొణ్డ= నిద్రించుచున్న; కడల్వణ్ణా= సాగరనీలశరీరుడా!; కణ్ణనే= కృష్ణుడా; ఎన్నుమ్= అని పల్కును; శేల్కొళ్= చేపలు గల; తణ్= చల్లని; పునల్= నీటిచే, శూళ్(జ్) = చుట్టబడిన; తిరువరఙ్గత్తాయ్= శ్రీరంగమున నివసించినవాడా!; ఎన్నుమ్= అని పల్కును; ఎన్తీర్తనే= నాకు తీర్థభూతుడా; ఎన్నుమ్= అనును; కోలమ్= సుందరమై; మాగొప్పదై; మళై(జై)= చల్లని; పని= నీరు; కణ్= కన్నులందు; మల్క= నిండునట్లు; ఇరుక్కుమ్= (స్తబ్ధయై) యుండును.

వివ: ఓ రంగనాథా! మృదుస్వభావ యగు నీమె–"విరోధులకు దుఃఖమును, భక్తులకు సుఖమును ఇచ్చుచు అనన్యగతికులను రక్షించుచు అశ్రితరక్షణకై పరముపదమునుండి వచ్చి వ్యూహవిభవాంతర్యామ్యర్చావతార రూపములతో నవతరించిన శ్రీరంగనాథా!" అని పలికి నేత్రములనుండి బాష్పములు సంతతధారగా కార్చుచు నేమియు దోచక స్తబ్ధయై యున్నది సుమీ!

8. కొళుzన్దు వానవర్క ట్కెన్నుమ్,
కున్ఱేన్ది క్కోనిరై కాత్తవ నెన్ఱుమ్,
అళుzన్దొళుz మావి యనల వెవ్వుయిర్క్కు
మఞ్జసవణ్ణనే యెన్నుమ్,
ఎళుzన్దు మేల్ నోక్కి యిమైప్పిల ళిరుక్కు
మెఙ్గనే నోక్కు కే నెన్నుమ్,
శెళుzన్దడ మ్బునల్ శూళ్z తిరువరఙ్గత్తా
యెన్ శెయ్ కే నెన్తిరుమకట్కే.

టీక: వానపర్కట్కు= నిత్యసూరులకు; కొళు(జు)న్దు= నిర్వాహకుడా! ఎన్నుమ్= అని (యీమె) పల్కును; కున్ఱు= (గోవర్ధన) పర్వతమును; ఏన్ది= ఎత్తి; కోనిరై= గోగణమును; కాత్తవన్= రక్షించినవాడా! ఎన్ఱుమ్= అనును; అళుమ్= ఏడ్చును; తొశుzమ్= నమస్కరించును, అవి= ఆత్మ; అనలమ్= (నిప్పుచే) కాలిపోవునట్లు; వె+ఉయిర్క్కుమ్= వేడిగా నిట్టూర్పు వదలును; అఞ్జనవణ్ణనే= శ్యామవిగ్రహుడా!; ఎన్నుమ్= అనును; ఎళుzన్దు= తేచి; మేల్= పైన; నొక్కి= చూచి; ఇమైప్పిలళ్= రెప్పవాల్చక; ఇరుక్కుమ్= ఉండును; ఎఙ్గనే= ఎట్లు; నోక్కుకేన్= (నిన్ను) సేవింతును; ఎన్నుమ్= అనును; శెళుzమ్= సమృద్ధమై; తడమ్= వ్యాపించియున్న; పునల్= జలముచే; శూళ్z= అవృతమగు; తిరువరఙ్గత్తాయ్= శ్రీరంగమున శయనించినవాడా!; ఎన్= నా; తిరుమకట్కు= మహాలక్ష్మితో సమానురాలగు నీమెనుగూర్చి; ఎన్= ఎమి; శెయ్కేన్= చేసెదను?

వివ: ఓ శ్రీరంగా! ఈ నాయకి "దేవాధిదేవా! గోవర్ధనధారీ, శ్యామ సుందరా!" యని నీ దివ్యనామములు కీర్తించి నిన్ను పిలచి వేడి నిట్టూర్పులు పుచ్చుచు దుఃఖించుచుండును. తటాలున లేచి పైకి చూచి నిన్ను గానక "స్వామీ, నిన్ను సేవించు నుపాయము తెలియకున్నది" అని స్మృతిని కోల్పోవుచున్నది. ఇట్టి యీమె స్వస్థచిత్త యగుటకు నే నేమి చేయుదును?

9. ఎన్దిరుమకళ్ శేర్ మార్పనే యెన్నుమ్
ఎన్నుడై యావియే యెన్నుమ్,
నిన్దిరువెయిత్తా లిడన్దు నీకొణ్డ నిలమకళ్
కేళ్ ఎనే యెన్నుమ్,
అన్దురు వేళుzమ్ తళుzవి నీ కొణ్డ
ఆయ్మకళన్బనే యెన్నుమ్,
తెన్దిరువరఙ్గమ్ కోయిల్కొణ్డానే
తెళికిలేన్ ముడివివళ్ తనక్కే.

టీక: ఎన్= నా(కు పురుషకారభూత యగు) తిరుమకళ్= శ్రీమహాలక్ష్మి; శేర్= చేరి యున్న, మార్పనే= వక్షః స్థలము గలవాడా; ఎన్నుమ్= అనును; ఎన్నుడై= నా; అవియే= ప్రాణమా; ఎన్నుమ్= అనును; నీ= నీవు; నిన్‌తిరువెయిత్తాల్= నీసుందరదంతముచే; ఇడన్దుకొణ్డు= విడతీసికొని వచ్చిన; నిలమ్‌మకళ్= భూదేవికి; కేళ్వనే వల్లభుడా! ఎన్నుమ్= అనును; అన్దు= అపుడు; ఉరు= పిడుగు వలె(గర్జించు) ఏళుzమ్= సప్తవృషభములను; తళుzవి= తడిమి (కౌగలించుకొని); నీ= నీవు; కొణ్డ= స్వీకరించిన; ఆయ్‌మకళ్= నప్పిన్నపిరాట్టికి; అన్బన్= ప్రియుడా; ఎన్నుమ్= అని పల్కును; తెన్ దక్షిణమండలి; తిరువరఙ్గమ్= శ్రీరంగమును; కోయిల్= నివాసముగా; కొణ్డానే= స్వీకరించినవాడా;ఇవళ్‌తనక్కు= ఈ పెక్కు; ముడివు= దుఃఖావసానమును; తెళిలేన్= నిర్ణయింపలేను.

వివ: ఓ శ్రీరంగనాథా! ఈ నాయకి "శ్రీభూనీళాదేవులకును, నాకును ప్రాణాధారమైనవాడా! యని నీ పేరు పలుమారు తలచును. శ్రీరంగధామా, ఈమె క్లేశ మెన్నటికి తీర్చెదవు?

10. ముడివివళ్ తనక్కొ న్ఱఱికిలే నెన్నుమ్
మూవులకాళియే యెన్నుమ్
కడి కమళ్zకొన్ఱైచ్చడైయనే యెన్నుమ్
నాన్ముకక్కడవుళే యెన్నుమ్‌।
వడివుడై వానోర్‌తలైవనే యెన్నుమ్
వణ్ తిరువరఙ్గనే యెన్నుమ్
అడి యాడై యాతాళ్ పో లివ ళణుకి యడై
న్దనళ్ ముకిల్ వణ్ణనడియే.

టీక: తనక్కు= తనకు; ఒన్= ఒక; ముడివు= దుఃఖనాశనసాధనము; ఒన్ఱుమ్= ఒకటియు; అఱికిలేన్= తెలిసికొనలేను(అను); ఇవళ్= ఈమె; ఎన్నుమ్= అనును; మూ+ఉలకు= మూడులోకములకును; ఆళియే= నిర్వాహకుడా!; ఎన్నుమ్= అనును; కడికిమళ్(జ్)= మిక్కిలి పరిమళించు; కొన్ఱై= గన్నేరుపువ్వును దాల్చిన; శడైయనే= జటాధారి యగు రుద్రునకు నిర్వాహకుడా! ఎన్నుమ్= అనును; నాన్ముకమ్+కడవుళే= చతుర్ముఖబ్రహ్మకు నిర్వాహకుడా! ఎన్నుమ్= అనును; వడివుడై= దివ్యదేహము గల; వానోర్= నిత్యసూరులకు; తలైవనే= నిర్వాహకుడా; ఎన్నుమ్= అనును; వణ్= ఉదార మగు; తిరువరఙ్గనే= శ్రీరంగమందు నివసించువాడా!; ఎన్నుమ్= అనును; అడి= (నీ)శ్రీపాదములను; అడై యాతాళ్‌పోల్= పొందని దానివలె నుండి; ఇవళ్= ఈమె; ముకిల్‌వణ్ణన్= మేఘకాంతి గల నీయొక్క; అడి= శ్రీపాదములను; అణుకి= సమీపించి; అడైన్దనళ్= పొందినది.

వివ: ఓ శ్రీరంగనాథా! ఈ నాయిక "సమస్తలోకములకును బ్రహ్మరుద్రాదుల కును నిత్యసూరులకును నిర్వాహకుడవై యుండియు సంసారులకు సేవ సాయించుటకై శ్రీరంగమున పవ్వళించిన స్వామీ! నిన్ను సేవింపకపోతినే యని నేను పడుచున్న బాధ నాకెప్పుడు తీరునో" అని పలుకుచున్నది. ఈమెబాధను చూచి నీశ్రీపాదముల నింతలో చేరదనుకొన్నాము. అట్లుగాక యీమె యిపుడే నీ శ్రీపాదముల జేరి యానందించుచున్నది.

11. ముకిల్వణ్ణనడియై యడైన్దరుళ్
శూడి యుయ్న్దవన్ మొయ్పునల్ పొరునల్,
తుకిల్వణ్ణ త్తూనీర్చ్చేర్ప్పన్ వణ్
పొళిzల్ శూళ్zవణ్కురుకూర్చ్చడకోపన్,
ముకిల్వణ్ణ నడిమేల్ శొన్న శొల్మాలై
యాయిరత్తిప్పత్తుమ్ వల్లార్,
ముకిల్వణ్ణవా నత్తిమైయవర్
శూళzవిరుప్పర్ పేరిన్బవెళ్ళత్తే.

టీక: ముకిల్వణ్ణన్= మేఘకాంతి గల శ్రీరంగనాథుని; అడియై= శ్రీపాదములను; అడైన్దు= పొంది; అరుళ్= (వాని) కృపను; శూడి= తాల్చి; ఉయన్దవన్= ఉజ్జీవించినవారును; మొయ్= సమృద్ధమగు; పునల్= జలము గల; పొరునల్= తామ్రపర్ణిలోని; తుకిల్= ధౌతవస్త్రమువలె; తూ= నిర్మల మయిన; నీర్= జలముయొక్క (ప్రక్క ప్రదేశమున) శేర్ప్పన్= వేంచేసియుండువారును. వణ్= చక్కని; పొళిzళ్= తోటలచే; శూళ్z= చుట్టువారుకొని; వణ్= శోభిల్లుచున్న; కురుకూర్= కురుకాపురికి స్వామియు అగు; శడకోపన్= నమ్మాళ్వారులు; ముకిల్వణ్ణన్అడిమేల్= మేఘకాంతి గల శ్రీరంగని విషయమై; శొన్న= అనుగ్రహించిన; శొల్మాలై= శబ్దములతో కూర్పబడిన; ఆయిరత్తుళ్= ఈవేయిలో; ఇప్పత్తుమ్= ఈపదియు వల్లార్=

అభ్యసించువారు; ముకిల్= మేఘమువంటి; వణ్ణమ్= వర్ణము గల; వానత్తు= పరమపదమందలి; ఇమైయవర్= నిత్యసూరులు; శూళz= చుట్టుకొని యుండగా; ఇన్బమ్+వెళ్ళమ్= ఆనందసాగరమున; ఇరుప్పర్= (అవగాహించి) ఉందురు.

వివ: మేఘవర్ణుడగు శ్రీరంగనాథుని శ్రీపాదములము పొంది వాని కృపతో నుజ్జీవించునట్టివారును. నిర్మలజలవాహినియగు తామ్రపర్ణీనదీపరీవృత రమ్యోదానసంపద్యుక్తమగు కురుకాపురాధిపతియునునగు నమ్మాళ్వారుల రసవత్కవితావాహిని ఇది. శ్రీరంగనాథుని శ్రీపాదవిషయముగా వారనుగ్రహించిన శబ్దమాలికయగు నీ సహస్రగీతితోని ఈదశకమును అభ్యసించువారు పరమపదమునందు నిత్యసూరులు పరివేష్టితులై యుండగా అవిచ్ఛిన్నానంద సాగరమున నోలలాడెదరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

వెళ్ళైచ్చురిశజ్గొడు

అవ: తల్లిమాట వినక తిరుప్పేర యను దివ్యదేశమునకు వెళ్ళి తీరెద ననుచున్నా రాళ్వారునాయకీ:-

***1. వెళ్ళై చురిశజ్గొ డాళిzయేన్ది**
తామరైక్కణ్ణ నెన్నెఞ్జినూడే,
పుళ్ళైక్కడాకిన్ఱ వాత్తైక్కాణీ రెన్శొల్లి
చ్చొల్లుకే నన్నైమీర్కాళ్,
వెళ్ళచ్చుక మవన్ వీత్తిరున్ద వేతవొలియుమ్
విళాzవొలియుమ్
పిళ్ళైక్కుళాz విళై యాట్టొలియుమఱా
త్తిరుప్పేరైయిల్ శేర్వన్నా నే.

టీక: అన్నైమీర్కాళ్= తల్లులారా!; వెళ్ళై= తెలుపురంగును; శురి= సుడిని గల; శజ్గొడు= శంఖముతో; ఆళిz= చక్రమును; ఏన్ది= ధరించి; తామరై కణ్ణన్= పద్మనేత్రుడగు సర్వేశ్వరుడు; ఎన్ నెఞ్జిన్= ఊడే నామనస్సులో; పుళ్ళై= పక్షిని; (గరుడుని); కడా కిన్ఱ= నడిపించుచున్న; ఆత్తై= విధమును; కాణీర్ (మీరు) చూచుట లేదు. ఎన్శొల్లి= ఎట్లు; శొల్లుకేన్= సమాధానమిత్తును; వెళ్ళమ్+శుకమ్+అవన్= అపరిమిత సుఖము గల ఆ సర్వేశ్వరుడు; వన్దు= వచ్చి; వీత్తిరున్ద= వేంచేసియుండగా; వేతమ్+ఒలియుమ్= వేద ఘోషమును; విళాzవొలియుమ్= ఉత్సవఘోషమును; పిళ్ళై= బాలుర; కుళాz= గుంపుయొక్క; విళైయాట్టు+ఒలియుమ్= ఆటలధ్వనియు; అఱా= ఎడతెగక యున్నదియు నగు; తిరుప్పేరైయిల్= తిరుప్పేరయను దివ్యదేశమును; నాన్= నేను; శేర్వన్= చేరెదను.

వివ: ఓ తల్లులారా! శంఖ చక్రధరుడై గరుడవాహనారూఢుడై నా మదిలో విజయంచేసియున్న పద్మనేత్రుని సేవింపలేక యా రసము నెరుగక నన్ను నిషేధించుచున్న మిమ్మేమనగలను? అట్టి నిరతిశయానంద స్వరూపుడగు సర్వేశ్వరుని నిత్యోత్సవములందలి వేదపారాయణఘోష నిరంతరము శ్రవణకుహరములలో ప్రతిధ్వనించు తిరుప్పేరనగరమునకు నేను వెళ్ళక తప్పదు.

విశే: ఇట నీ పాశురరస మనుభావ్యము, ఇది పొయ్గై ఆళ్వారులు స్వామిని ప్రప్రథమమున దర్శించిన యనుభవానందము:-

పా॥ తిరుక్కణ్డేన్ పొన్మేని కణ్డేన్, తికళుzమ్
అరుక్క నణి నిఱముమ్ కణ్డేన్ - శెరుక్కిళరుమ్
పొన్నాళిzకణ్డేన్ పురిశఙ్గజైక్కణ్డేన్
ఇన్నాళిz వణ్ణన్పాల్ ఇఙ్గు

-మూన్డామ్తిరువన్దాతి

అహో! ఏమి యానందము, శ్రీమహాలక్ష్మి నా ప్రాకృతనేత్రములకు కనుపించినది. శ్రీహరి సువర్ణ శరీరసౌందర్య మీనాడు నేత్రాంజలులతో తనివితీర గ్రోలగలిగినాను. పాపాత్ములను సమూలముగా ఛేదించునట్టి మాస్వామి హస్తముల నలంకరించిన సుదర్శనాయుధమును గూడ సందర్శింపగల్గిన నేనెంత భాగ్యశాలినో గదా! ప్రళయకాలాభీలమగు పర్జన్యదేవుని గర్జ ననుకరించునట్టి పాంచజన్యమును గాంచి సుకృతిని కాగలిగినాను. నీలఘనాభుడగు శ్రీవైకుంఠుని దివ్యమంగళ విగ్రహమును సందర్శించిన సౌభాగ్యవంతుడనగు నాకిక కోరదగిన దేముండును?

2. నాన క్కరుఙ్గుళzల్ తోళిzమీర్ కా
ళన్నైయర్కా ళయళ్ చేరియీర్కాళ్
నానత్తని నెఞ్జమ్ కాక్కమాట్టే నెన్

వశమన్టి తిరాప్పకల్ పోయ్
తేన్ మొయ్త్త పూమొప్పళిzల్ త్తణ్పణై
శూళ్z తెన్తిరుప్పే రైయిల్ వీత్తిరున్ద
వానప్పిరాన్ మణివణ్ణన్ కణ్ణన్
శెజ్గనివాయిన్ తిఅత్తతువే.

టీక: నాన= పరిమళించుచున్న; కరుమ్= నల్లని; కుళzల్= కొప్పులు గల; తోళిzమీర్కాళ్= ఓ నకియలారా! అన్నైయర్కాళ్= ఓ తల్లులారా!; అయల్+శేరియార్కాళ్= ప్రక్కయూరి పడుచులారా; నాన్= నేను; తని= అద్వితీయ మగు; ఇన్నెజ్జమ్= ఈ నామనస్సు; కాక్కమాట్టేన్= రక్షింప (నిషేధింప) జాలను; ఇతు= ఇది; ఎన్వశమ్= నా వశమున నున్నది; అన్టు= కాదు; ఇరా+పకల్= రేబవళ్ళు; పోయ్= పోయి; తేన్= తుమ్మెలలచే; మొయ్త్త= నిండిన; పూమ్+పొళిzల్= పూదోటలతోను; తణ్= చల్లని; పణై= జలప్రాంతములతోను; శూళ్zన్ద= చుట్టబడిన; తెన్= చక్కని; తిరుప్పేరైయిల్= తిరుప్పేరలో; వీత్తు+ఇరున్ద= వేంచేసియున్న; వానమ్+పిరాన్= అమేయమహిమ గలవాడును; మణివణ్ణన్= మణినిభదేహవర్ణుడును అగు; కణ్ణన్= శ్రీకృష్ణుని; శెమ్= ఎర్రని; కని= పండువంటి; ఇవి= భోగ్య మగు; వాయ్= అధరమున; తిఅత్తతు= లగ్నమయినది.

వివ: సుందరులగు ఓ చెలులారా! ఓ తల్లులారా! మిగిలిన ఇంతు లారా! మీరు నన్ను నిషేధించినను నా మనస్సు నిరతిశయభోగ్యమగు తిరుప్పేరలో వేంచేసియున్న సర్వేశ్వరుని దివ్యావయవసౌందర్యమున మగ్నమై మరల నావశము కాలేదు. దానిని నిషేధించు శక్తి నాకు లేదు. నేనేమి చేతును?

3. శెజ్గనివాయిన్ తిఅత్తతాయుమ్
శెఙ్జుడర్ నీణ్ ముడి త్తాళ్zన్ద తాయుమ్,
శజ్గొడు శక్కరమ్ కణ్డుకన్దుమ్
తామరైక్కణ్కళు క్కత్తు త్తీర్న్దుమ్,

తిజ్గళునాళుమ్ విళాzవఱాత తెన్
తిరుప్పెరైయిల్ వీత్తిరున్ద,
నజ్గళ్పిరాను క్కెన్నెఙ్జు న్దోళీz
నాణు నిఱైయు మిళzన్దతువే

టీక: తోళీz= ఓ సఖీ; ఎన్ నెఙ్జమ్= నా మనస్సు; శెమ్కని= పక్వఫలమువలె; ఇన్= ఇన్ = భోగ్య మగు; వాయ్= అధరముయొక్క; తిఅత్తతాయుమ్= ప్రకారమునకు వశపడినదియు; శెమ్= ఎర్రని; శుడర్= తేజస్సు గల; నీళ్= పెరిగియున్న; ముడి= కిరీటమునకు; తాళ్zన్దతాయుమ్= లోబడినయు; శజ్గొడు= శంఖముతో; శక్కరమ్= చక్రమును; కణ్డు= సేవించి; ఉకన్దుమ్= సంతసించియు; తామరై+కణ్గళుక్కు= పద్మనేత్రములందు; అత్తు= (ఇతరము) వదలి; తీర్న్దుమ్= ప్రవణ మయినదియునై; తిజ్గళుమ్= ప్రతిమాసమునను; విళాz= ఉత్సవము; అఱాత= ఎడతెగని; తెన్= భోగ్యమగు; తిరుప్పేరైయిల్= అచ్చట; వీత్తిరున్ద= వేంచేసియున్న; నజ్గళ్ పిరానుక్కు= మన యుపకారివిషయమున; నాణుమ్= లజ్జను; నిఱైయుమ్= గుణపూర్తిని; ఇళzన్దతు= పోగొట్టుకొన్నది.

వివ: ఓ చెలీ! నా మనస్సు నిత్యకళ్యాణము పచ్చతోరణముగా తిరుప్పేర నగరమున వేంచేసియున్న సర్వేశ్వరుని దివ్యావయవ దివ్యాభరణములను సేవించి యాభోగ్యత యందు మునిగి లజ్జ మొదలగు వానిని పోగొట్టుకొన్నది. ఇక మీ యుపదేశము నాచెవి కెక్కదు.

4. ఇళzన్ద వెమ్మామై త్తిఅత్తుప్పోన
ఎన్నెఞ్జినారు మజ్గే యొళిzన్దార్
ఉళzన్దిని యారై క్కొణ్ణె న్ను శాకో ఓతక్కడ
లొలిపోల, ఎజ్గుమ్
ఎళుzన్ద నల్ వేతత్తొలినిన్టొజ్గుమ్

తెన్‌తిరుప్పేరైయిల్ వీత్తిరున్ద,
ముళZఙ్గు శఙ్గక్కైయన్ మాయత్తాళ్Zన్దే
నన్నైయర్ కా ళెన్నైయెన్ మనిన్దే.

టీక: ఇళన్ద= పోగొట్టుకొన్న; ఎమ్= మా, మామైతిఱత్తు= సౌందర్యమును (వదలించుకొనుటకై) పోన= పోయిన; ఎన్‌నెఞ్జినారుమ్= నామనస్సు గూడ; అఙ్గే= అచ్చటనే; ఒళిZన్దార్= ఆగిపోయినది; ఇని= ఇక; ఉళZన్దు= శ్రమపడి; ఆరై= ఎవరిని; కొణ్డు= (సాయముగా) కొని; ఎన్= ఏమి; ఉశాకో= పల్కెదను; ఓతమ్= అలలు గల; కడల్= సాగరముయొక్క; ఒలిపోల= ఘోషమువలె; ఎఙ్గుమ్= అంతట; ఎళుZన్ద వర్ధిల్లుచున్న; నల్= శ్రేష్ఠ మగు; వేతత్తు+ఒలి= (సామ) వేదఘోష; నిన్ఱు= (ఎల్లప్పుడు) ఉండి; ఓఙ్గుమ్= వర్ధిల్లువాడును; తెన్= చక్కని; తిరుప్పేరైయిల్= తిరుప్పేరలో; వీత్తిరున్ద= వేంచేసియున్నవాడును; ముళZఙ్గు= మ్రోగుచున్న; శఙ్గమ్= శంఖము; కైయన్= కరమున గలవాడును అగు సర్వేశ్వరుని; మాయత్తు= ఆశ్చర్య చేష్టలందు; ఆళ్(జ్)న్దేన్= మునిగినాను; అన్నైయర్‌కాళ్= ఓ తల్లులారా; ఎన్నై= నన్ను; మునిన్దు= కోపించి; ఎన్= ఏమి (లాభము)

వివ: ఓ తల్లులారా! సర్వేశ్వరు డపహరించుకొని పోయిన నా సౌందర్యమును తీసికొనివచ్చెదనని వెళ్ళిన నామనస్సు గూడ ఆ సర్వేశ్వరుని గుణములందే లగ్న మైపోయినది. ఇక యితరులు నాకు సాయముగా లేనందున శ్రీవైష్ణవులు సామగానము చేయుచున్న తిరుప్పేరదివ్యదేశమందలి సర్వేశ్వరుని మందహాసాది దివ్యచేష్టితములందే నేను గూడ మగ్న నైతిని. ఇక నన్ను కోపించినను లాభము లేదు.

విశే: ఇట నీశ్లోకము ప్రసంగ రమణీయము:

శ్లో॥ నపుంసక మితి జ్ఞాత్వా ప్రియాయై ప్రేషితం మనః;
తత్తు తత్రైవ రమతే హతాః పాణినినా వయమ్.

నామనస్సును నపుంసక (లింగ) మనుకొని ప్రియురాలివద్దకు పంపినాను. అది కూడ ఆమెవద్దనే రమించుచున్నది. అయ్యో! పాణిని సూత్రముచే ఎంత భంగపడితిమి!

5. మునిన్దు శకడ ముదైత్తు మాయప్పేయ్
ములైయుణ్డు మమతిదై పోయ్,
కనిన్ద విళవుక్కు క్కన్టెఱిన్ద కణ్ణ
పిరాను క్కెన్ పెణ్మై తోత్తేన్,
ముని న్దిని యెన్ శెయ్‌తీర న్నైమీర్‌కాళ్
మున్ని యవన్‌వన్దు వీత్తిరున్ద
కనిన్ద పొళిZల్ తిరుప్పేరైయిఱ్కే
కాల మ్బెఱ వన్నై క్కాట్టుమినే.

టీక: మునిన్దు= కోపించి; శకడమ్= శకటాసురుని; ఉతైత్తు= తన్ని; మాయమ్= వంచకి యగు; పేయ్= పిశాచియొక్కములై= స్తన్యమును; ఉణ్డు= త్రాగి; మరుతు= మద్ది వృక్షముయొక్క; ఇడై= నడుమకు; పోయ్= పోయి; కనిన్ద= పండిన; విళవుక్కు= వెలగపండునుగూర్చి; కన్ఱు= (అసురరూపు డగు) దూడను; ఎఱిన్ద= విసరికొట్టిన; కణ్ణపిరానుక్కు= శ్రీకృష్ణుని విషయముగా; ఎన్‌పెణ్మై= నాస్త్రీత్వమును; తోత్తేన్= పోగొట్టుకొన్నాను; అన్నైమీర్‌కాళ్= ఓతల్లులారా; ఇని= ఇక; మునిన్దు= కోపించి; ఎన్‌శెయ్‌తీర్= ఏమి చేయదలచితిరి; అవన్= ఆసర్వేశ్వరుడు; మున్ని= ముందుగా; వన్దు= వచ్చి; వీత్తిరిన్ద= వేంచేసియున్నదియు; కనిన్ద= ఫలసమృద్ధ మగు; పొళిZల్= తోటలుగలదియునగు; తిరుప్పేరైయిఱ్కే= తిరుప్పేరకే (తీసికొనిపోయి) కాలమ్+పెఱ= సకాలమున (త్వరగా); ఎన్నై= నాకు; కాట్టుమిన్‌కళ్= (ఆసర్వేశ్వరుని) సేవింప జేయుడు.

వివ: ఓతల్లులారా! పూతనను, శకటాసురుని, వత్సాసురుని, కపిత్థాసురుని చంపిన శ్రీకృష్ణుని దివ్యచేష్టలు సేవించి లజ్జాదులు వదలి వానియందే సంలగ్న

నయితిని. నన్ను కోపగించియు లాభము లేదు. కాన ఆ సర్వేశ్వరుదు వేంచేసి యున్న తిరుప్పేరలోనే నన్ను తీసికొనిపోయి వదలిపెట్టుడు.

6. కాల మ్బెఱ వన్నై క్కాట్టుమిన్కళ్
కాతల్ కడలిన్ మిక ప్పెరితాల్,
నీలముకిల్వణ్ణ త్తెమ్బెరుమాన్ నిఱ్కుమ్
మున్నే వన్దెన్కైక్కు మెయ్తాన్,
ఞాలత్తవన్ వన్దు వీ త్తిరున్ద
నాన్మఱైయాళరుమ్ వేళ్వియోవా
కోలచ్చెన్నెల్కళ్ కవరి వీశుమ్
కూడుపునల్ తిరుప్పేరైయిఱ్కే.

టీక: నీలముకిల్= నీలమేఘమువంటి; వణ్ణమ్= కాంతిగల; ఎమ్+ పెరుమాన్= మనస్వామి; మున్నే= (నా)ముందు; వన్దు= వచ్చి; నిఱ్కుమ్= నిలిచియున్నాడు; ఎన్కైక్కుమ్= నా చేతులకును; ఎయ్తాన్= అందదు; కాతల్= (వానిపైనా) ఆశ; కడలిల్= సముద్రముకంటె; మిక= మిగుల; పెరితు= గొప్పదిగానున్నది; ఞాలత్తు= భూలోకమున; అవన్= ఆ సర్వేశ్వరుడు; వన్దు= వచ్చి; వీత్తిరున్ద= వేంచేసియుండుటయు; నాన్మఱైయాళర్= చతుర్వేదవేత్తలగు శ్రీవైష్ణవులయొక్క; వేళ్వియుమ్= భగవదారాధనయు; ఓవా= ఆగకుండ జరుగుటయు; కోలమ్= సుందరమగు; శెమ్+నెల్కళ్= ఎర్రధాన్యము; కవరి= కబరి (చామరముల) వలె వీశుమ్= (గాలిని) వీచునట్టిదియు నగు; తిరుప్పేరైయఱ్కే= ఆ దివ్యదేశమున ఎన్నై= నాకు; కాలమ్బెఱ= వెంటనే; కాట్టుమిన్గళ్= (ఆసర్వేశ్వరుని) చూపుడు.

వివ: ఓ తల్లులారా! నీలఘనాభుడగు సర్వేశ్వరుడు నా ముందు వేంచేసియుండిగూడ నా చేతికందక నాతో మాట్లాడక యున్నాడు. అయినను వానియందు నాకు ఆశ పెరుగుచునే యున్నది. కాన నన్ను వెంటనే తీసికొనిపోయి తిరుప్పేరలో వేంచేసియున్న సర్వేశ్వరుని సేవింపజేయుడు.

7. పేరైయిల్ శూళ్zకడల్ తెన్నిలఙ్గై
శెత్తపిరాన్వన్దు వీత్తిరున్ద,
పేరైయిఱ్కే పుక్కెన్నెఞ్జమ్ నాడి
ప్పేర్త్తు వర వెఙ్గుమ్ కాణమాట్టేన్
ఆరై యినియి ఙ్గుడై యమ్తోళీz
యెన్నెఞ్జమ్ కూవవల్లారు మిల్లై
ఆరై యిని క్కొణ్డెన్ శాతిక్కిన్ద
తెన్నెఞ్జమ్ కణ్డతువే కణ్డేనే.

టీక: పేర్+ఎయిల్= పెద్ద ప్రాకారములచే; శూళz= చుట్టబడిన; కడల్= సాగరావృత మగు; తెన్+ఇలఙ్గై= సుందరలంకను; శెత్త= నశింపజేసిన; పిరాన్= స్వామి; వన్దు= వచ్చి; వీత్తిరున్ద= వేంచేసియున్న; పేరైయిఱ్కే= తిరుప్పేరనే; పుక్కు= చేరి; ఎన్నెఞ్జమ్= నా మనస్సు; నాడి (వానిని) వెదకి; పేర్త్తు= తిరిగి; వర= వచ్చునట్లు; ఎఙ్గుమ్= ఎచ్చటను; కాణమాట్టేన్= చూడజాలకున్నాను; తోళీz= ఓచెలీ; ఇని= ఇక మీద; ఇఙ్గు= ఇచ్చట; ఆరై= ఎవరిని; ఉడైయమ్= (సహాయముగా) కలవార మగుదుము; ఎన్నెఞ్జమ్= నా మనస్సును; కూవవల్లారుమ్= పిలచి (నావద్దకు) తెచ్చువారును; ఇల్లై= లేరు; ఇని= ఇక; ఆరై+కొణ్డు= ఎవరిసాయము కొని ఎన్+శాతిక్కిన్దతు= ఏమి సాధింపవచ్చును!

వివ: ఓ సఖీ! నా మనస్సు సర్వేశ్వరుడు నివసించియున్న తిరుప్పేరకు వెళ్ళిపోయినది. దానికై ఎంత నిరీక్షించుచున్నను తిరిగివచ్చు జాడలేదు. పోనీ దానిని పిలచి తెచ్చువారును నాకు కనిపింపలేదు. నా మనస్సే నాకు కాకుండ నన్ను వదలిపోయినపు డితరు లెవరు వచ్చి నాకు సహాయము చేయుదురు? ఇక నా కేమి పని నెరవేరును? కాన నా మనస్సున్నచోటికే నేనును వెళ్ళిపోయెదను.

8. కణ్డతువే కొణ్డెల్లారుమ్ కూడి
క్కార్క్కడల్వణ్ణనో డెన్తిఅత్తు
క్కొణ్డు, అలర్తూత్తి త్తతుముతలా
క్కొణ్డవెన్కాత లురైక్కిల్తోళీz,
మణ్డిణిఞాలము మేళz కడలుమ్
నీళ్ విశుమ్బుమ్ కళిzయ ప్పెరితాల్,
తెణ్డిరై శూళ్zన్దవన్ వీత్తిరున్ద
తెన్ తిరుప్పేరైయిల్ శేర్వన్ శెన్తే

టీక: తోళీz= ఓసఖీ; కణ్డతువేకొణ్డు= (దివ్యనామ సంకీర్తనాదులు) చూచి దానినే గ్రహించి; ఎల్లారుమ్= అందరును; కూడి= చేరి; కార్= నల్లని; కడల్= సముద్రమువంటి; వణ్ణన్+ఓడు= కాంతి గల సర్వేశ్వరునితో గూడ; ఎన్తిఅత్తు= నాకున్న స్నేహమును; కొణ్డు= తలచి; అలర్= (ఈమె సర్వేశ్వరాసక్త యయిన దను) అపవాదమును; తూత్తిత్తు= (మీరు) చెప్పినది; ముతలా= మొదలుకొని; కొణ్డ= సాగిన; ఎన్కాతల్= నాస్నేహమును; ఉరైక్కిల్= చెప్పినచో; మణ్= మన్నుచే; తిణ్= దట్ట మగు; ఞాలముమ్= భూమియు; ఏళ్zకడలుమ్= సప్తసాగరములును; నీళ్= విశాలమగు; విశుమ్బుమ్= ఆకసమును; కళిzయ= వెనుక పడునట్లు; పెరితు= (వీనియన్నిటికంటె) పెద్దది. తెళ్= నిర్మల మగు; తిరై= (తామ్రపర్ణి) అలలచే; శూళ్zన్ద= చుట్టబడి; అవన్= ఆ సర్వేశ్వరుడు; వీత్తిరున్ద= వేంచేసియున్న; తెన్= అంద మగు; తిరుప్పేరైయిల్= తిరుప్పేరకు; శెన్రు= వెళ్ళి; శేర్వన్= చేరెదను.

వివ: ఓ చెలీ! ఈపె సర్వేశ్వరునందు మిక్కిలి ప్రేమతో నున్నదని మీరు నిందాగర్భముగ నాతో పల్కినప్పటినుండి నా యాశ మిక్కిలి పెరిగి సప్తసాగరములు మహాపృథివి, ఆకాశమును గూడ తనలో నిముడునట్లు హెచ్చిపోయినది. కాననే నా స్వామి వేంచేసియున్న యా దివ్యదేశమునకే పోయెదను.

9. శేర్వన్ శెన్రెన్నుడై త్తోళిzమీర్కా
ళన్నైయర్ కా ళెన్నై త్తేత్తవేణ్డా,
నీర్క ళురైక్కిన్ఱ తెన్ని తఱ్కు
నెఞ్జు నిఱైవు మెనక్కిఙ్గిల్లై,
కార్వణ్ణన్ కార్కడల్ ఞాల ముణ్డ
కణ్ణపిరాన్ వన్దు వీత్తిరున్ద,
ఏర్వళ వొణ్కళzనిప్పళzన
త్తెన్తిరుప్పేరైయల్ మానకరే

టీక: ఎన్నుడై= నా; తోళిzమీర్కాళ్= చెలులారా! అన్నైయర్ కాళ్= తల్లులారా! ఎన్నై= నాకు; తేత్తవేణ్డా= ధైర్యము చెప్పవద్దు; నీర్కళ్= మీరు; ఇతఱ్కు= ఈయవస్థకు; ఎన్= ఏమి; ఉరైక్కిన్ఱతు= చెప్పుచున్నారు; ఎనక్కు= నాకు; నెఞ్జమ్= మనస్సును; నిఱైవుమ్= గాంభీర్యమును; ఇఙ్గు= ఇచ్చట; ఇల్లై= లేదు; కార్= నీలమగు; వణ్ణన్= కాంతిగల; కార్= నల్లని; కడల్= సముద్రముచే జుట్టబడిన; జాలమ్= భూమిని; ఉణ్డ= భుజించినవాడగు; కణ్ణపిరాన్= కృష్ణస్వామి; వన్దు= వచ్చి; వీత్తిరున్ద= వేంచేసి యున్నదియు; ఏర్= చెరువులయొక్క; వళమ్= సమృద్ధి గలదియు; ఒణ్= అంద మగు కళzని= పొలములను; పళzనమ్= కొలనులను గల; తెన్= అందమగు; తిరుప్పేరైయిల్= తిరప్పేర యను; మానకర్= మహానగరమును; శెన్రు= పోయి; శేర్వన్= చేరెదను.

వివ: ఓ సకియలారా! నాకు మీరు ధైర్యము చెప్పకుడు. నా ప్రకృతి నెరుగని మీ మాటలు నాకు రుచింపవు. నా మనస్సు, నా ధైర్యము గూడ నావద్ద లేవు. ఇక మీమాట వినున దెవరు? జగదవన దీక్షాపరతంత్రు దగు సర్వేశ్వరుడు నివసించు సర్వసంపదాకరమగు తిరుప్పేర దివ్య దేశమునకు నేను వెళ్ళక మానను.

10. నకరముమ్ నాడుమ్ పిఱవుమ్ తేర్
వే న్నాణెనక్కిల్లై యెమ్తోళిzమీర్ కాళ్

శికరమణి నెడుమాడనీడు తెన్
తిరుప్పేరెయిల్ వీత్తిరున్ద,
మకర నెడుజ్కుళైzక్కాతన్
మాయన్ నూత్తువరై యన్డు మజ్గనూత్త
నికరిల్ ముకిల్ వణ్ణ నేమియా
నెన్నెఞ్జమ్ కవర్ న్దైనై యూళిzయానే,

టీక: ఎన్‌తోళిzకాళ్= ఓ నాచెలులారా! శికరమ్= పర్వతశిఖరముల వంటివియు; మణి= రత్నమయ మైనవియు; నెడు= ఉన్నతములునగు; మాడమ్= గృహములుగల; నీకు= గొప్పదైన; తెన్= అందమగు; తిరుప్పేరెయిల్= తిరుప్పేరలో; వీత్తిరున్ద= వేంచేసియున్నవాడును; మకరమ్= మకరాకారమైన; నెడు= పొడవగు; కుళైz= ఆభరణములుగల; కాతన్= చెవులుగలవాడును; మాయన్= ఆశ్చర్యచేష్టితుడును; నూత్తుపరై= దుర్యోధనాదులు నూర్గురను; మజ్గ= నశించునట్లు; నూత్త= తలంచినవాడును; నికర్+ఇల్= సాటిలేనివాడును; ముకిల్ వణ్ణన్= మేఘమువంటి కాంతిగలవాడును; నేమియాన్= చక్రముగలవాడును నగు సర్వేశ్వరుడు; ఎన్‌నెఞ్జమ్= నా మనస్సును; కవర్‌న్దు= అపహరించి; ఎనైయూళిzయాన్= సర్వకాలములవాడై యున్నాడు; నకరముమ్= నగరము లందును; నాడుమ్= దేశములందును; పిఱవుమ్= తక్కిన గ్రామాదులందును; తేర్‌వేన్= నా స్వామిని వెదకెదను; ఎనక్కు= నాకు; నాణ్= సిగ్గు; ఇల్లై= లేదు.

వివ: ఓ చెలులారా! రత్నమయమై పర్వతములవలె నత్యున్నతమైన భవనములుగల తిరుప్పేరలో వేంచేసియుండు "మకరనెడుజ్కుళైzక్కాతన్" అను పేరుగల సర్వేశ్వరుడు నా మనస్సు నపహరించు కొనిపోయినాడు. కాన నచ్చటకు పోయి సిగ్గు వదలి వానిని వెదకెదను.

***11. ఊళిzతోఱూళిz యురువుమ్ పేరుమ్**
శెయ్‌కైయుమ్ వేఱవన్ వైయమ్‌కాక్కుమ్

ఆళిzనీర్ వణ్ణనై యచ్చుతనై
యణి కురుకూర్ చ్చడకోపన్ శొన్న,
కేళిzలన్దాతి యోరాయిరత్తు ళివై
తిరుప్పేరెయిల్ మేయ పత్తుమ్,
ఆళిzయజ్గైయనై యేత్త వల్లా
రవరడిమై తిఱత్తాళిzయారే.

టీక: ఊళిzతోరూళిz= ప్రతికల్పముననను, ఉరువుమ్= రూపములను; పేరుమ్= తిరునామములను; శెయ్‌కైయుమ్= వ్యాపారములను; వేఱవన్= వేర్వేరుగా గలవాడై; వైయమ్= భూమిని; కాక్కుమ్= కాపాడువాడు అగు; ఆళిzనీర్ వణ్ణనై= సముద్రజలమువంటి నీల కాంతి గల అచ్చుతనై= అచ్యుతునై= అచ్యుతుని విషయమై; అణి= (భూమికి) అలంకార మైన; కురుకూర్= కురుకాధిపతి; శడకోపన్= శఠకోప మహాముని; శొన్న= అనుగ్రహించినదియు; కేళుz+ఇల్= సాటి లేనిదియు; అన్దాతి= అన్తాదిరూపమును; ఓర్= అద్వితీయ మగు; అయిరత్తుళ్= వేయిపాశురములలో చేరిన; తిరుప్పేరెయిల్= తిరుప్పేరయను దివ్యదేశ విషయముగా; మేయ= సర్వలక్షణోపేత మగు; ఇవైపత్తుమ్= ఈపది పాశురములచే; ఆళిz= సుదర్శనాయుధమును; అమ్= అందమగు; కైయనై= కరమున గల సర్వేశ్వరుని; ఏత్త వల్లారవర్= స్తుతింపదగినవారు; అడిమైతిఱత్తు= కైంకర్యమున; ఆళిzయార్= సుదర్శనాళ్వారు వంటివా రగుదురు.

వివ: యుగయుగమునను వేరువేరు నామరూపవ్యాపారములతో జగత్పాలన చేయుచున్న శ్రియఃపతి విషయముగా శఠకోపమహర్షి ప్రసాదించిన వేయిపాశురములలో తిరుప్పేరకుచెందిన ఈ పదిని పఠించువారు సుదర్శనాయుధమువలెనే భగవత్కైంకర్యమునం దతిప్రీతి గలవారగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవదశకము

ఆళిzయెళz

అవ: తనవియోగమును సహింపలేని ఆళ్వారులకు సర్వేశ్వరుడు వీరి క్లేశము తీరునట్లు తన విజయవృత్తాంతములు ప్రకాశింపజేసెను. వాని నాళ్వారు లిట్లు వివరించుచున్నారు:

***1. ఆళిzయెళిzచ్చఙ్గుమ్ విల్లు మెళzత్తిశై**
వాళిzయెళzత్తణ్డుమ్ వాళు మెళz; అణ్డమ్
మోళైz యెళz ముడిపాత మెళz అప్పన్
ఊళిz యెళz వులకఙ్కొణ్డ వాఱే.

టీక: ఆళిz= సుదర్శనము; ఎళz= విజృంభించియుండగా; శఙ్గుమ్= శంఖమును; విల్లుమ్= శార్ఙ్గమును; ఎళz= యుద్ధోన్ముఖమై యుండగా; తణ్డుమ్= కౌమోదకియు; వాళుమ్= నందకమును; ఎళz= సిద్ధముగా నుండగా; అణ్డమ్= అండభిత్తి; మోళైzఎళz= పగిలి ఆవరణభిత్తిలో ప్రవేశించునట్లును; ముడి= కిరీటమును; పాతమ్= శ్రీచరణములును; ఎళz= పెరుగునట్లును; ఊళిz= (మంచి) కాలము; ఎళz= కలుగునట్లును; అప్పన్= సర్వేశ్వరుడు; ఉలకమ్= లోకములను; కొణ్డ= స్వీకరించిన; ఆఱు= విధము; ఏ= ఏ మాశ్చర్యము.

వివ: స్వామి త్రివిక్రమావతారముతో లోకములను కొలిచినప్పుడు ఆయన కేమిప్రమాదము వచ్చునోయని పంచాయుధములు మేను పెంచసాగెను. బ్రహ్మాదులు సనకాదులతో కలసి స్వామికి మంగళాశాసనము జేసిరి. స్వామి కిరీటము అండభిత్తికపైనను శ్రీపాదములు అండ భిత్తికి క్రిందను వ్యాపించినందున అండము పగిలి మహాజలము లోనికి వచ్చునేమో యనునట్లుండెను. ఇది మిక్కిలి యాశ్చర్యకరము గదా!

విశే: ఇట నీ పాశురము సందర్భోచితము:

పా॥ ఎన్నితు మాయ మెన్నప్ప నతిన్దిలన్
మున్నైయ వణ్ణమే కొణ్డళవా యెన్న
మన్ను నముశియై వాని ల్చుళzత్తియ
మిన్ను ముడియనే అచ్చో, వచ్చో వేఙ్గడవాణనే! అచ్చో వచ్చో!
–పెరియాళ్వార్ తిరుమొళి

మహాబలివద్ద కేగి వామనుడు మూడడుగుల భూమిని యాచించెను. దానిని స్వీకరించి వెంటనే త్రివిక్రమావతారముతో ఆ బలి నణచివేయ సిద్ధపడెను. ఇంతలో నాతని పుత్రుడు నముచి వచ్చి "ఇదేమి యన్యాయము, నీ మోసము నా తండ్రి తెలిసికొనజాల డయ్యెను. భిక్షాకాలమున నున్న వామనరూపముతోనే దీనిని తీసికొనవలసియున్నది" అని యాక్షేపించెను. అట్టి యా నముచిని వెంటనే అచ్చట కచ్చటనే హతమార్చిన స్వామీ! ప్రకాశించు కిరీటము దాల్చిన కృష్ణా! నన్ను వచ్చి కౌగిలించుకొమ్ము. వేంకటాద్రినిలయా! నన్ను కౌగిలించుకొమ్ము.

2. ఆఱుమలై క్కెతిర్న్దోడు మొలి, అర
వూఱు శులాయ్ మలై తేయ్క్కు మొలి, కడల్
మాఱు శుళzన్దలైzక్కిన్ద వొలి, అప్పన్
శాఱు పడ వముతఙ్కొణ్డ నాన్ఱే.

టీక: అప్పన్= సర్వేశ్వరుడు; శాఱుపడ= (దేవతలకు) మహోత్సవము కల్గునట్లు; అముతమ్= అమృతమును; కొణ్డ= ఎత్తిన; నాన్ఱు= రోజున; ఆఱు= నదులు; మలైక్కు= కొండలకు; ఎతిర్న్దు= ఎదురు మరలి; ఓడుమ్= పరుగిడుచున్న; ఒలి= ధ్వనిని; అరవు= (వాసుకి) సర్పముయొక్క; ఊఱు= దేహమును; శులాయ్= చుట్టి; మలై= (మందర) పర్వతమును; తేయ్క్కుమ్= తరుచుచున్న; ఒలి= శబ్దమును; కడల్= సముద్రము; మాఱు= సవ్యాపసవ్యములుగా; శుళzన్దు= తిరిగి; అళైzక్కిన్ద= ఘోషించుచున్న; ఒలి= మ్రోతయు (కలిగినవి).

వివ: సర్వేశ్వరుడు సముద్రమథనము చేయుచుండెను. తరంగములు భీకరముగ లేచి ఎదురగునపుడు నదులన్నియు పెద్దఘోషతో వెనుదిరిగి పరుగిడెను. మందరపర్వతమునకు వాసుకిని త్రాడుగా జుట్టి లాగుచుండగా దానిశరీరము రాళ్ళతో నొరుసుకొనగా కలిగిన సరసరయను ధ్వనియు సముద్రఘోషచే గలిగిన శబ్దమును మిక్కిలిగా పెరిగెను.

3. నాన్గిల వేళzమణ్ణుమ్ తానత్తవే, పిన్నుమ్
నాన్గిల వేళ్zమలై తానత్తవే, పిన్నుమ్
నాన్గిల వేళ్zకడల్ తానత్తవే, అప్పన్
ఊన్గి యిడ న్దెయిత్తిల్ కొణ్డ నాళే.

టీక: అప్పన్= స్వామి; ఊన్గి= (భూమిని) పెళ్ళగించి; ఇడన్దు= విడదీసి= ఎయిత్తిల్= తనదంతరముమీద; కొణ్డ= ఎత్తుకొని వచ్చిన; నాళ్= దినమున; ఏళ్z= ఏడు ద్వీపములు గల; మణ్ణుమ్= భూమియు; నాన్గు+ఇల= చలనము లేక; తానత్త= స్వస్థానము నందుండెను; పిన్నుమ్= తర్వాత; ఏళ్zకడల్= ఏడుసముద్రములును; నాన్గిల= చలింపక; తానత్త= స్వస్థానమున నుండెను.

వివ: వరాహావతారమున పాతాళమున నంటుకొనియున్న భూమిని తన కొమ్ముచే పెళ్ళగించి విడదీసి యెత్తుకొనివచ్చినప్పుడు స్వామి సప్తద్వీపములును సప్తసాగరములును సప్తకులపర్వతములును కొంచెముగూడ చలింపకుండునట్లు చేసెను.

4. నాళు మెళz నిల నీరు మెళzవిణ్ణుమ్
కోళు మెళz ఎరి కాలు మెళzమలై
తాళు మెళzచ్చుదర్ తాను మెళz అప్పన్
ఊళి యెళz వులక ముణ్డ వూణే.

టీక: నాళుమ్= కాలమును; ఎళz= నశించునట్లును; నిలమ్నీరుమ్= పృథివీజలములును; ఎళz= నశించునట్లును; విణ్ణుమ్= ఆకాశమును; కోళుమ్= సూర్యచంద్రాదులును; ఎళz= నశించునట్లును; ఎరి కాలుమ్= అగ్నియు గాలియు; ఎళz= నశించునట్లును; మలై= కొండలు; తాళ్= సమూలముగా; ఎళz= నశించునట్లును; శుడర్ తానుమ్= తేజోమయనక్షత్రాదులును; ఎళz= నశించునట్లును; అప్పన్= నాతండ్రి; ఊళిz= (లోకములు మ్రింగునపుడు చేసిన) అస్వాదనధ్వని; ఎళz= వ్యాపించునట్లును; ఉలకమ్= లోకములను; ఉణ్డ= ఆరగించిన; ఊణ్= ఆరగింపు; ఏ= ఆశ్చర్యముగా నుండెను!

వివ: శ్రీమహావిష్ణువు ప్రళయకాలమున పృథివ్యాదిపంచభూతములును చంద్రసూర్యనక్షత్రాదులును, పర్వతాదులును, కాలమును, తనలో లీన మగునట్లు వాని నన్నిటిని ఆస్వాదించి యారగించెను.

5. ఊణుదై మల్లర్ తతర్న్ద వొలి, మన్నర్
ఆణుదై చ్చేనై నడుఙ్గ మొలి, విణ్ణుళ్
ఏణుదైత్తేవర్ వెళిప్పట్ట వొలి, అప్పన్
కాణుదై ప్పారతమ్ కైయఱై పోళ్zతే.

టీక: అప్పన్= స్వామి; కాణుదై= కాంచదగిన; పారతమ్= భారతయుద్ధము; కైయఱైపోళ్zతు= ఆరంభించినపుడు; ఊణ్+ఉదై= ఆహారము గలవారై; మల్లర్= మల్లులు; తతర్న్ద= చూర్ణమైన; ఒలి= ధ్వనిని; మన్నర్= రాజులయొక్క; ఆణ్+ఉదై= పౌరుషము గల; శేనై= సేనలోనివారు; నడుఙ్గమ్= (భయముతో) వణకుచున్న; ఒలి= శబ్దమును; విణ్ణుళ్= ఆకసమున; ఏణ్+ఉదై= ఉన్నతస్థానమున నున్న; తేవర్= దేవతలు; వెళిప్పట్ట= (యుద్ధముచూడ) బైలుదేరిన; ఒలి= శబ్దమును (కలిగినవి).

వివ: కురక్షేత్రయుద్ధప్రాంగణమున నిల్చి శ్రీకృష్ణుడు పాండవసేనా విన్యాసముచేయుట చూచి సర్వేశ్వరుడే సాక్షాత్తుగ తమతో యుద్ధము చేయవచ్చె

నని భీష్మద్రోణాదులు గడగడ వణకిరి. మహాబలవంతులగు అతిరథులు సైతము దిక్కులేని చావు చచ్చిరి. ఈ యాశ్చర్యము చూచుటకు దేవతలు వియత్తలమున బారులు తీర్చి నిలిచిరి.

***6. పోళ్zతు మెలిన్ద పున్శెక్కరిల్, వాన్తిశై**
శూళుzమెళున్దుతి రప్పునలా, మలై
కీళ్zతు పిళన్ద శిఙ్గ మొత్తతాల్, అప్పన్
ఆళ్zతుయర్ శెయ్ తశురరై క్కొల్లు మాఱే.

టీక: పోళ్zతు= ప్రొద్దు; మెలిన్ద= క్రుంకిన; పున్శెక్కరిల్= సంధ్యా కాలమున; సూళుzమ్= ఎర్రబడిన; వాన్= ఆకసమందును; తిశై= దిక్కులందును; ఎళుzన్దు= వ్యాపించి; ఉతిరప్పునల్= రక్తప్రవాహము; ఆ= అగునట్లు; అప్పన్= నరసింహస్వామి; ఆళ్zతుయర్= (శత్రువులకు) గొప్ప దుఃఖమును; శెయ్తు= కలుగజేసి; అశురర్= అసురులను; కొల్లుమాఱు= చంపిన విధము; మలై= కొండను; కీళ్zతు= చీల్చి; పిళన్ద= బ్రద్దలుచేసిన; శిఙ్గమ్+ఒత్తతు= సింహముతో సమానముగా నుండెను; ఆల్= ఏమి యాశ్చర్యము!.

వివ: నరసింహస్వామియై సాయంసంధ్యాకాలమున సర్వదేశములందును రక్తమును ప్రవహించునట్లు అసురులను చీల్చి చెండాడిన భీకర దృశ్యము – ఒక సింహము పర్వతమును బ్రద్దలు చేసినట్లు – అత్యాశ్చర్యావహముగా తోచెను.

7. మాఱునిరై త్తిరైక్కుమ్ శరఙ్గళ్, ఇన
నూఱుపిణ మలైపోల్ పురళ, కడల్
ఆఱు మడుత్తుతి రప్పునలా, అప్పన్
నీఱు పడ విలఙ్గై శెత్త నేరే.

టీక: మాఱు= ఎదురుపడి; నిరైత్తు= ఒరుసుకొని; ఇరైక్కుమ్= ఘోషించుచున్న; శరఙ్గళ్= బాణములచే; ఇనమ్నూఱు= పలుగుంపులుగా; పిణమ్= శవములు;

మలైపోల్= కొండవలె; పుపురళ= దొర్లునట్లును; కడల్= సాగరము; ఉతిరప్పునలా= రక్తప్రవాహమయమై; ఆఱు= నదులందు; మడుత్తు= (రక్తమును) ప్రవహింప జేయునట్లును; అప్పన్= సర్వేశ్వరుడు; ఇలఙ్గై= లంకను; నీఱుపడ= భస్మ మగునట్లు; శెత్త= నశింపజేసినది; నేర్= (ఆ) ధర్మయుద్ధము.

వివ: స్వామి శ్రీరామావతారముతో లంకలోని రాక్షసులను చంపునపుడు బాణములు పుంఖానుపుంఖములుగా పడి ఒరసికొనిపోయి అనేక రాక్షసులను చంపగా ఆ రక్తము సముద్రమున నదులు నిండునట్లు ప్రవహించెను గదా!.

విశే: ఇట నీ శ్లోకార్థము ప్రసంగోచితము:

శ్లో॥ ఆపూర్యమాణ మచలప్రతిష్ఠం
సముద్రమాపః ప్రవిశంతి యద్వత్;
తద్వత్ కామా యం ప్రవిశంతి సర్వే
స శాంతి మాప్నోతి న కామకామీ!

–భగవద్గీత

వివ: ఎన్ని ప్రవాహములు వచ్చి చేరినను నిండని యచలప్రతిష్ఠగలిగిన సముద్రమును నదీజలములెట్లు చేరునో, అట్లే అసంఖ్యాకములగు కామము లెవనిలో చేరునో వానికి ఎప్పుడును శాంతియే. కామకామికి శాంతియే యుండదు.

8. నేర్ శరిన్దాన్ కొడి క్కోళిzకొణ్డాన్, పిన్నుమ్
నేర్ శరిన్దా నెరియు మనలోన్, పిన్నుమ్
నేర్ శరిన్దాన్ ముక్కణ్మూర్త్తి ణ్డీర్, అప్పున్
నేర్ శరివాణన్ తిణ్డోళ్ కొణ్డవన్తే.

టీక: అప్పన్= సర్వేశ్వరుడు; నేర్శరి= ప్రధాను డగు; వాణన్= బాణాసురుని; తిణ్= బలిష్ఠము లగు; తోళ్= భుజములను; కొణ్డవన్దు= ఛేదించినపుడు; కోళిz=

నెమలిని; కొడి+కొణ్డాన్= ధ్వజమున గల కుమారస్వామి; నేర్‌శరిన్దాన్= ఆరంభముననే ఓడిపోయెను; పిన్నుమ్= తరువాత; ఎరియుమ్= జ్వలించుచున్న; అనలోన్= అగ్ని; నేర్= ప్రారంభముననే; శరిన్దాన్= ఓడిపోయెను; పిన్నుమ్= పిదప; ముక్కణ్‌మూర్తి= త్రినేత్రుడు; నేర్‌శరిన్దాన్ కణ్డీర్= వెన్ను చూపెను (పారిపోయెను) సుడీ!.

వివ: బాణాసురునితో యుద్ధము చేసి, వానిభుజములను శ్రీకృష్ణుడు ఖండించినపుడు కుమారస్వామియు, అగ్నియు, త్రినేత్రుడును బాణాసురునికి బాసటయైవచ్చి శ్రీకృష్ణునిధాటి కాగలేక పిక్కబలము సూపిరి.

9. అన్ఱు మణ్ణీ రెరి కాల్ విణ్ మలై ముతల్
అన్ఱు శుడ రిరణ్డు పిఱవుమ్, పిన్నుమ్
అన్ఱు మళైzయుయిర్ తేవుమ్ మత్తుమ్, అప్పన్
అన్ఱు ముత లులకమ్ శెయ్‌తతుమే.

టీక: అప్పన్= స్వామి; మణ్= భూమిని; నీర్= జలమును; ఎరి= అగ్నిని; కాల్= గాలిని; విణ్= అకసమును; మలై= పర్వతములను; ముతల్= ఇవి మొదలగు వానిని; అన్ఱు= అపుడు (సృజించెను) ఇరణ్డు= (చంద్రసూర్యులను) రెండు, శుడర్= తేజస్సులను; పిఱవుమ్= తక్కిన నక్షత్రాదులను; అన్ఱు= అప్పుడు (సృష్టించెను) అన్ఱు= ఆసృష్టియప్పుడు; ముతల్= మొదట; ఉలకమ్= లోకములను; శెయ్‌తతు= సృష్టించెను.

వివ: సృష్టికాలమున సర్వేశ్వరుడు పృథివ్యాదిపంచభూతములను, సూర్యచంద్రులను; నక్షత్రములను, పర్వతములను, దేవాది సర్వప్రాణిజాతమును నిర్మించెను.

10. మేయ్ నిరై కీళ్zపుక మా పురళ, శునై
వాయ్‌నిఱై నీర్ పిళఱి చ్చోరియ, ఇన

ఆనిరై పాడి యఙ్గే యొడుఙ్గ, అప్పన్
తీమళైz కాత్తుకున్ఱ మెడుత్తానే.

టీక: మేయ్= మేయుచున్న; నిరై= గోసమూహములు; కీళ్z= క్రింద; పుక= ప్రవేశించునట్లును; మా= మృగములు; పురళ= దొర్లిపడునట్లును; శునైవాయ్= నీటిజలలయందు; నీర్= జలము; పిళరి= ఘోషించుచు; శొరియ= క్రింద జారిపడునట్లును; ఇనమ్= గుంపులుగా నున్న; అనిరై= గోసమూహము; పాడి= గోకులమును; ఉళ్ళే= లోపల; ఒడుఙ్గ= అణుగునట్లు; అప్పన్= శ్రీకృష్ణుడు; తీమళైz= ఈ ఘోరవర్షమును; కాత్తు= (అడ్డగించి) కాపాడుటకై; కున్ఱమ్= గోవర్ధనగిరిని; ఎడుత్తాన్= ఎత్తెను.

వివ: ఒకప్పు డింద్రుడు గోకులమున అఖండ శిలావర్షము కురిపింపగా స్వామి గోగోపసంరక్షణార్థమై గోవర్ధనగిరిని ఎత్తినపుడు ఆ పర్వతమునందలి సర్వమృగములు జలలనీరుతో జారి క్రిందపడెను.

***11. కున్ఱ మెడుత్త పిరా నడియా రొడుమ్**
ఒన్ఱి నిన్ఱ శడకోప నురై శెయల్,
నన్ఱి పునైన్ద ఓరాయిరత్తుళ్ళివై
వెన్ఱి తరుమ్ పత్తుమ్ మేవి క్కఱ్పార్కే.

టీక: కున్ఱమ్= గోవర్ధనపర్వతమును; ఎడుత్త= ఎత్తిన; పిరాన్= శ్రీకృష్ణుని; అడియారొడుమ్= భక్తులతో గూడ; ఒన్ఱి= ఏకీభవించి; నిన్ఱ= ఉన్న; శడకోపన్= నమ్మాళ్వారుల; ఉరైశెయల్= వాచికవృత్తియగు; నన్ఱి= మంచి లక్షణములు; పునైన్ద కలిగియున్న; ఓర్= అద్వితీయము లగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఇవై= ఈ ; పత్తుమ్= పదియును; మేవి= ఆదరముతో; కఱ్పార్క్కు= అభ్యసించువారికి; వెన్ఱి= జయమును; తరుమ్= ఇచ్చును.

వివ: గోవర్ధనధారి యగు కృష్ణుని యత్యంతభక్తులలో నొక రగు నమ్మాళ్వారు లనుగ్రహించిన భగవద్గుణ ప్రతిపాదకములగు వేయి పాశురములలో నీ పదిని ఆదరముతో పఠించువారు సంసారమను శత్రువును జయింతురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

కఱ్పారిరామపిరానై

అవ: రామకృష్ణాద్యవతారములను వదలి దేవతాంతరముల నాశ్రయించి చేతనులు చెడిపోవుచున్నారే యని బాధపడుచున్నారు– ఆళ్వారులు లిందు:

1. కఱ్పా రిరామపిరానై యల్లాల్ మత్తుమ్ కఱ్పరో,
పుఱ్పాము లాప్పుల్లెఱుమ్బాతి యొన్ఱిన్ఱియే,
నఱ్పా లయోత్తియిల్ వాళుzమ్ శరాశరమ్ ముత్తవుమ్
నఱ్పాలు క్కుయ్త్తనన్ నాన్ముకనార్ పెత్త నాట్టుళే.

టీక: నఱ్పాల్= విలక్షణదేశ మగు; అయోత్తియిల్= అయోధ్యలో; వాళుzమ్= నివసించు; పుల్ముతలా= గడ్డి మొదలగు; పా= వస్తువులును; పుల్= అల్ప మైన; ఎరుమ్బు+అతి= చీమలు మొదలగు ప్రాణులు నైన; శరాశరమ్= చరాచరములు; ముత్తవుమ్= మొత్తమును; నాన్ముకనార్= చతుర్ముఖుడు; పెత్త= సృష్టించిన; నాట్టిల్= దేశమున; ఒన్ఱు= ఒక సాధనమును; ఇన్ఱియే= లేకయే; నల్పాలుక్కు= మోక్షమును; ఉయ్త్తవన్= పొందించెను; కఱ్పార్= (ప్రియహితములు) అభ్యసించువారు; ఇరామపిరానై+అల్లాల్= (ఆ) శ్రీరామదేవుని (గూర్చి) తప్ప; మత్తుమ్= వేరొకటి; కఱ్పరో= అభ్యసింతురా!

వివ: తన దివ్యావతారదేశమగు నయోధ్యలో నున్న సర్వచరాచరములకు పరమపద మనుగ్రహించిన శ్రీరామచంద్రుని వదలి తమక్షేమముకోరు జనులు మరొక వస్తువు నాశ్రయింపరు.

విశే: ఇట నీపాశురమున నిట్టిదే యగు వామనావతారప్రాశస్త్యము గలదు:

పా॥ పొల్లాక్కుఱళురువాయ్ పోత్క్కైయిల్ నీ రేత్తు
ఎల్లా వులకు మళన్దు కొణ్ణ పెరుమాన్,
నల్లార్కళ్ వాళుzమ్ నళి రరజ్గనాకణైయాన్
ఇల్లాతోమ్ కైప్పొరుళు మెయ్తువా నొత్తుళనే
-నాయ్చ్చియర్ తిరుమొళి

ఆయన వామనావతారమున బలిచక్రవర్తిదానజలమును తనచేతితో గ్రహించి త్రివిక్రముడై లోకములు కొలిచినాడు. నేను కూడ నన్నపుడే ఆయనకు సమర్పించుకొన్నాను. కాననే ఆ శేషశాయి అనన్యార్హ్నయిన నా చేతివలయము గ్రహించుటకు తప్పక రాగలడు. అని అండాళ్ చెలితో పలికెను.

2. నాట్టిల్ పిఱన్దవర్ నారణఱ్కా ళన్ఱి యావరో,
నాట్టిల్ పిఱన్దు పడాతన పట్టు మనిశర్క్కా,
నాట్టై నలియు మరక్కరై నాడి త్తడిన్దిట్టు,
నాట్టై యళి త్తుయ్యచ్చెయ్తు నడన్దమై కేట్టుమే

టీక: నాట్టిల్= భువిలో; పిఱన్దు= అవతరించి; పడాతన= పడరానిబాధను; పట్టు= పడి; మనిశర్క్కా (కృతఘ్ను)= మనుష్యులకై; నాట్టై= లోకమందలి వారిని; నలియుమ్= బాధించుచున్న; అరక్కరై= రాక్షసులను; నాడి= వెదకి; తడిన్దిట్టు= చంపి; నాట్టై= లోకమును; అళిత్తు= అనుగ్రహించి; ఉయ్య+శెయ్తు= ఉజ్జీవింపజేసి; నడన్దమై= పరమపదమున కేగిన విషయములను; కేట్టుమ్= వినియు; నాట్టిల్= లీలావిభూతిలో; పిఱన్దవర్= పుట్టినవారు; నారణఱ్కు= శ్రీమన్నారాయణునకు; ఆళ్+అన్ఱి= దాసులు కాక; ఆవరో= (మరొకరికి) అగుదురా?

వివ: లోకములను బాధించుచున్న దుష్టులను సంహరించుటకై తా నతి హేయమగు నీ లోకమున నవతరించి సీతావియోగము మొదలగు పడరాని

బాధలు పడి రాక్షసులను చంపి కృతజ్ఞతాహీనులను శిక్షించి వీరందఱికి పరమపదము నిచ్చి యనుగ్రహించి శ్రీవైకుంఠమున కేగిన దశరథరాజకుమారుని దివ్యచేష్టితము లాకర్ణించికూడ భూలోకవాసులు మరొకరికి దాసు లగుదురా?

3. కేట్పార్కళ్ కేశవన్ కీర్తియల్లాల్ మత్తుమ్ కేట్పరో:
కేట్టార్ శెవి శుడు కీళ్zమై వశవుకళే వై యుమ్,
శేట్పాల్ పళzమ్ పకైవన్ శిశుపాలన్ తిరువడి
తాట్పాలడైన్ద తన్మై యఱివారై యఱిన్దుమే.

టీక: కేట్పార్= (కృష్ణనింద) వినగోరినవారి; శెవి= చెవి గూడ; శుడుమ్= కాలునట్లు; కీళై z= నీచములగు; వశవు కళే= నిందోక్తులతో; వైయమ్= నిందించుచున్నవాడును అగు; శేణ్పాల్= చిరకాలముగా; పళzమ్= అనాదియగు; పకైవన్= పగ గల; శిశుపాలన్= శిశుపాలుడు; తిరువడి= స్వామియగు కృష్ణుని; తాళ్పాల్= శ్రీపాదములక్రింద; అడైన్ద= చేరిన; తన్మై= స్వభావమును; అఱివారై= ఎరిగినవారిని; అఱిన్దుమ్= ఎరిగియుండియు; కేట్పార్కళ్= వినువారు; కేశవన్= కేశిసంహారకుడగు కృష్ణుని; కీర్తియల్లాల్= కీర్తితప్ప; మత్తుమ్= మరొకదానిని; కేట్పరో= విందురా?

వివ: కర్ణశూలములగు మాటలతో తన్ను నిందించిన శిశుపాలుని సైతము తన శ్రీపాదములక్రింద చేర్చుకొన్న శ్రీకృష్ణునికల్యాణగుణములతో తప్ప బుద్ధిమంతులు మరొక విషయముతో ప్రొద్దుపుచ్చరు.

4. తన్మై యఱిపవర్ తామవ ఱ్కాళన్ఱి యావరో,
పన్మైప్పడర్ పొరు ళాతుమిల్ పాళ్z నెడుఙ్గాలత్తు
నన్మైప్పునల్ పణ్ణి నాన్ముకనైప్పణ్ణి, తన్నుళ్ళే
తొన్మై మయక్కియ తోత్తియ శూళzల్ కళ్ శిన్దిత్తే.

టీక: పన్మై= (దేవమనుష్యాదులగు) అనేక రూపములుగా; పడర్= వ్యాపించియున్న; పొరుళ్= వస్తువులు; ఆతుమ్= ఏదియు; ఇల్= లేని; పాళ్z= శూన్యమగు; నెడుమ్కాలత్తు= ద్విపరార్థ మగు గొప్ప ప్రళయకాలమున; నన్మై= మంచి (సృష్టికారణ మగు) పునల్= జలమును; పణ్ణి= సృష్టించి; తన్+ఉళ్ళే= తన సంకల్పముచే; నాన్ముకనై= చతుర్ముఖుని; పణ్ణి= సృష్టింపగా తొన్మై= మునుపు; మయక్కియ= చంపినవారిని; తోన్టియ= సృష్టించిన; శూళzల్కళ్= ఉపాయములను; శిన్దిత్తు= చింతించి; తన్మై= తత్వమును; అఱిపవర్= ఎరిగినవారు; తామ్= తాము; అవఱ్కు= జగత్కారణు డగు నాశ్రియఃపతికి; ఆళ్+అన్ఱి= దాసులుగాక; ఆవరో= (మరొకరికి) అగుదురా?

వివ: వివిధ రూపములతో లోకమున నున్న వస్తువు లన్నియు శూన్యమైపోయిన మహాప్రళయసమయమున మొదట మహాజలమును తర్వాత బ్రహ్మను సృష్టించిన శ్రీమన్నారాయణుని తప్ప యథార్థస్థితి నెరిగినవారు మరియొక దేవుని జగత్కారణముగా తలచి ధ్యానింపరు.

5. శూళzల్కళ్ శిన్దిక్కిల్ మాయన్కళzలన్టిచ్చూళ్zవరో,
ఆళzప్పెరుమ్బునల్ తన్ను ళఙుzన్దియ ఞాలత్తై,
తాళzప్పుడామళ్ తన్బాలొను కోట్టిడై త్తాన్ కొణ్డ,
కేళzల్ తిరువుప వాయిత్తు క్కేట్టు ముణర్న్దుమే.

టీక: ఆళమ్= అగాధమై; పెరుమ్= విశాలమగు; పునల్ తన్నుళ్= మహాజలమున; అఙుzన్దియ= మునిగియున్న; ఞాలత్తై= భూమిని; తాఴz+పడామల్= కరగిపోకుండ; తన్బాల్= తన; ఒరు= ఒక; కోట్టిడై= దంతమున; తాన్= తాను; కొణ్డ= తెచ్చిన; తిరు= సుందరమగు; కేఴల్+ఉరువు+ఆయిత్తు= వరాహావతార మెత్తిన విధమును; కేట్టుమ్= వినియు; ఉణర్న్దవర్= మననము చేసినవారు; శూళzల్కళ్= (తమ) ఉజ్జీవనోపాయములను; శిన్దిక్కిల్= చింతించినచో; మాయన్=

ఆశ్చర్యచేష్టితుడగు శ్రియఃపతియొక్క; కఴల్+అన్టి= శ్రీపాదములను తప్ప (మరొకరిని) చూళ్వzరో= ఆశ్రయింతురా?

వివ: ప్రళయసాగరమున మునిగిపోయిన భూమిని వరాహావతారముతో నుద్ధరించిన స్వామినితప్ప, బుద్ధిమంతులు మరొకరిని ఉజ్జీవనోపాయముగ ఆశ్రయించరు.

6. కేట్టు ముణర్న్దవర్ కేశవ ఱ్కాళన్టి యావరో,
వాట్ట మిలావణ్కై మావలి వాతిక్క వాతిప్పుణ్డు
ఈట్టఙ్కొళ్ తేవర్కళ్ శెన్టిరన్దార్ క్కిడర్ నీక్కియ
కోట్టఙ్కై వామననాయ్ చ్చెయ్త కూత్తుక్కళ్ కణ్డుమే.

టీక: వాట్టమ్+ఇలా= తెంపు లేని; వణ్= ఔదార్యశీలమయిన; కై= హస్తము గల; మావలి= మహాబలి; వాతిక్క= బాధింపగా; వాతిప్పు+ఉణ్డు= బాధ పడి; ఈట్టమ్+కొళ్= గుంపుగాజేరి; శెన్టు= వెళ్ళి; ఇరన్దార్= ప్రార్థించిన; తేవర్కట్కు= దేవతలకు; ఇడర్= దుఃఖము; నీక్కియ= పోగొట్టినవాడును; కోడు= (దాన జల సంగ్రహమునకై) చేరిన; అమ్= అందమైన; కై= కరము గల; వామనన్+ఆయ్= వామనుడై; శెయ్త= చేసిన; కూత్తుక్కళ్= విలాసములను; కణ్డుమ్= చూచియు; కేటుమ్= వినియు; ఉణర్న్దవర్= మననము చేసినవారు; కేశవఱ్కు= కేశవునకు; ఆళ్+అన్టి= దాసులు గాక; అవరో (ఇతరులకు) అగుదురా?

వివ: మహాబలిచే బాధింపబడిన దేవతలు తనవద్దకు వచ్చి ప్రార్థింపగా విష్ణువు వామనుడై యవతరించెను. బలియొక్క వితరణగుణమునకు మెచ్చి వానిని చంపక యుక్తిచే భూమిని మాత్రము స్వీకరించి దేవతలకిచ్చి వారి దుఃఖము పోగొట్టె నాస్వామి. ఆ సర్వేశ్వరుని దివ్యచేష్టలు విని చక్కగా పరిశీలించినవారు ఇతరుల నెంతమాత్రము నాశ్రయింపరు.

7. కణ్డుమ్ తెళిన్దుమ్ కత్తార్ కణ్ణ ర్కాళన్ఱి యావరో
వణ్డుణ్ మలర్ త్తొఙ్గల్ మార్క్కణ్డేయనుక్కు వాళుzనాళ్
ఇణ్డైచ్చడైముడి యీశనుడన్ కొణ్డు శాచ్చెల్ల,
కొణ్డఙ్గు త్తన్నొడుమ్ కొణ్డుడన్ శెన్ఱ తుణర్న్దుమే.

టీక: వణ్డు= తుమ్మెదలు; ఉణ్= మధుపానము చేయుచున్న; మలర్= పూలయొక్క; తొఙ్గల్= మాల దాల్చిన; మార్కణ్డేయనుక్కు= మార్కండేయునకు; వాళుzనాళ్= ఆయుస్సుకొరకై; ఇణ్డై= మాలను; శటై= జటను; ముడి= కిరీటమున గల; ఈశన్= రుద్రుడు; ఉడన్‌కొణ్డు= వెంటగొని; ఉశా= (భగవద్గుణములు) ఉచ్చరింపుచు; శెల్ల= (శ్రియఃపతివద్దకు) పోగా; అఙ్గు= ఆ దశలో; కొణ్డు= (మార్కండేయుని) పరిగ్రహించి; తన్నొడుమ్= తనలో; కొణ్డు= చేర్చుకొని; ఉడన్‌శెన్ఱతు= ఎడబాయకయుండుటను; ఉణర్న్దుమ్= తెలిసికొనియు; కత్తుమ్= చదివియు; తెళిన్దుమ్= మననము చేసికొనియు; కణ్డార్= చూచిన (గ్రహించిన) వారు; కణ్ణఱ్కు= శ్రీకృష్ణునకు; ఆళ్+అన్ఱి= దాసులు గాక; ఆవరో= (మరొకరికి) అగుదురా?

వివ: అల్పాయుష్కుడైన మార్కండేయుడు రుద్రునికై తపస్సు చేసెను. రుద్రుడును అతని దీర్ఘాయుస్సుకై ఆతనిని తనవెంట నిడుకొని విష్ణువునొద్ద కేగెను. శ్రియఃపతియు వీడు దేవతాంతరభక్తుడని తలపక మార్కండేయుని తనవద్ద నుంచుకొని కాపాడెను. అట్టి సర్వేశ్వరుని శ్రవణ మనన నిదిధ్యాసనములచే తెలిసికొన్నవారు మరొకరి నాశ్రయింపరు.

8. శెల్ల వుణర్న్దవర్ శెల్వన్ఱన్ శీరన్ఱి కఱ్బరో
ఎల్లై యిలాత పెరున్దవత్తాల్ పలశెయ్ మిఱై
అల్లల మరర్ చ్చెయ్యు మిరణియనాకత్తై,
మల్ల లరి యురువాయ్ చ్చెయ్‌త మాయ మఱిన్దుమే.

టీక: ఎల్లై= ఎల్ల; ఇలాత= లేని; పెరుమ్= గొప్ప; తవత్తాల్= తపస్సుచేత; అమరర్కై= దేవతలకు; పల= పలు; మిఱై= బాధలను; శెయ్= చేసి(పెట్టి); అల్లల్= దుఃఖములను; శెయ్యుమ్= చేయు (కల్గించు) చున్న; ఇరణియన్= హిరణ్యకశిపుని; ఆకత్తై= శరీరమును; మల్లల్= గొప్ప; అరి+ఉరువు+ఆయ్= హరి (సింహ) రూపముతో; శెయ్‌త= (బద్దలు)చేసిన; మాయమ్= ఆశ్చర్యచేష్టితములను; అఱిన్దుమ్= ఎరిగియు; శెల్ల= (శ్రీవైకుంఠము) చేరుటకు; ఉణర్న్దవర్= అధ్యవసించినవారు; శెల్వన్‌తన్= లక్ష్మియుతుడు నరసింహుని; శీర్+అన్ఱి= కల్యాణ గుణములు తప్ప; కఱ్బరో= మరి యొకటి అభ్యసింతురా?

వివ: హద్దు లేని తపస్సు చేసి దేవతల కనేకబాధలు కల్గించిన క్రూరుడగు హిరణ్యకశిపుని జంపిన ఉగ్రనరసింహుని కల్యాణగుణపరంపరను తప్ప మోక్షార్థులు మరొకటి పేర్కొనరు.

9. మాయ మఱిబవర్ మాయవఱ్కా ళన్ఱి యావరో,
తాయమ్ శెఱు మొఱు నూత్తువర్ మఙ్గ వోరైవర్ క్కాయ్,
తేశ మఱియ వోర్ శారతిమాయ్ చ్చెన్ఱు, శేనైయై,
నాశమ్ శెయ్‌తిట్టు నడన్ద నల్ వార్త్తైయఱిన్దుమే.

టీక: తాయ్= (పాండవుల) దాయ (భాగ) మును; శెఱుమ్= చెడగొట్టిన; ఒరు= ఒక; నూత్తువర్= నూర్గురు (దుర్యోధనాదులు); మఙ్గ= నశించునట్లు; ఓర్= నిస్సహాయులకు; ఐవర్క్కాయ్= పంచ పాండవపక్షమున జేరి; ఓర్= అద్వితీయు డగు; శారతియామ్= రథసారథియై; శెన్ఱు= (యుద్ధమున) వెళ్ళి; శేనైయై= సేనలను; నాశమ్ శెయ్‌తిట్టు= నశింపజేసి; నడన్ద= (పరమపదమునకు) వెళ్ళిన; నల్= (మహాభారత మను) మంచి; వార్త్తై= సూక్తిని; అఱిన్దుమ్= ఎరిగియు; మాయమ్= (వాని) ఆశ్చర్యచేష్టితమును; అఱిపవర్= పరిశీలించిన వారు; మాయవఱ్కు= ఆశ్రితసులభుడగు కృష్ణునకు; ఆళన్ది= దాసులుగాక; ఆవరో= (మరొకరికి) అగుదురా?

విశే: శ్రీకృష్ణుని భక్తపరాధీనతను తెలుగువారందరికిని పరిచయముచేసిన ఈ పద్యము మననీయము. ఆయుధము ముట్టనని ప్రతిజ్ఞచేసిన శ్రీకృష్ణుడు భీష్ముని వీరవిహారమునకు తట్టుకొనజాలని పాండవుల దుఃస్థితిని చూచి క్రుద్ధుడై రథచక్రమును చేతబట్టి ఆ భీష్మునిపై కురికెను. అప్పుడు భీష్మాచార్యుడు ముకుళితకరకమలుడై స్వామినిట్లు స్తుతించెను.

ప॥ కుప్పించి యెగసిన కుండలంబులకాంతి
గగనభాగం బెల్లఁ గప్పికొనఁగ;
నురికిన నోర్వని యుదరంబులో నున్న
జగమున వ్రేగున జగతి కదలఁ
జక్రంబు చేఁబట్టి చనుదెంచు రయమునఁ
బై నున్న పచ్చని పటము జార;
నమ్మితి నాలావు నగుబాటు సేయక
మన్నింపు మని క్రీడి మరలఁదిగువఁ

గరికి లంఘించు సింహంబుకరణి మెరసి
నేడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁ గాతు
విడువు మర్జున! యనుచు మద్విశిఖవృష్టిఁ
దెరలి చనుదెంచు దేవుండు దిక్కునాకు;

–ఆంధ్రమహాభాగవతము

***10.వార్ త్తె యఱిబవర్ మాయవఱ్కా ళన్ఱి యావరో,**
పోర్ త్త పిఱప్పొడు నోయొడు మూప్పొ డిఱ ప్పివై
పేర్త్తు, పెరు న్తున్బమ్ వేరఱ నీక్కి త్తన్ తాళిన్ కీళ్z
చ్చేర్త్తు, అవన్ శెయ్యుమ్ శేమత్తై యెణ్ణి తెళివు త్తే.

టీక: వార్త్తై= చరమశ్లోకవార్తను; అఱిపవర్= ఎరిగినవారు; పోర్త్త= ఆత్మను బాధించుచున్న; పిఱప్పొడు= జన్మముతోను; నోయొడు= వ్యాధితోను; మూప్పొడు= ముప్పు (వార్ధకము) లోను; (కూడిన) ఇఱప్పు= మరణము; ఇవై= వీనిని; పేర్త్తు= నశింపజేసి; పెరుమ్+తున్బమ్ = (కైవల్యము అను) మహాదుఃఖమును; వేఱు+అఱ= సమూలముగా; నీక్కి= పోగొట్టి; తన్‌తాళిన్‌కీళ్z= తన శ్రీపాదముల క్రింద; శేర్త్తు= చేర్చుకొని; అవన్= ఆశ్రియఃపతి; శెయ్యుమ్= చేయుచున్న; శేమత్తై= క్షేమకార్యములను; ఎణ్ణి= ఎన్ని; (తలచి) తెళివు తెలివి; నిర్మలజ్ఞానము; ఉత్తు= కలిగినవారై; (భక్తులు) మాయవఱ్కు= ఆశ్రితసులభుడగు కృష్ణునకు; ఆళన్ఱి= దాసులుగాక; ఆవరో= (మరొకరికి) అగుదురా?

వివ: జన్మజరామరణాది సకలదుఃఖములను పోగొట్టి తన శ్రీచరణములందు చేర్చుకొని రక్షించునట్టి శ్రీకృష్ణుడు గీతాచార్యుడై సర్వ జంతుసంతారకముగా ననుగ్రహించిన చరమశ్లోకార్థమును పూర్ణముగా తెలిసికొన్నవారు ఆ శ్రియః పతికి మాత్రమే దాసులగుదురు.

విశే: ఇట నీ పద్యభావము మననీయము:

ప॥ మొదటను గర్భ వేదనలు మూర్ఛలు దుఃఖము పుట్టి భూమిపై
మెదలక బాల్యదుఃఖ మట మీద వయస్సునఁ గామదుఃఖ మా
యదనున సంసృతిం బొరలు నంతట మృత్యువుచేత దుఃఖమౌ;
నది తలపోసి చూచి మనసా ! హరిపాదము లాశ్రయింపుమా!

–మానసబోధశతకము

***11.తెళి వుత్తు వీవిన్ఱి నిన్ఱవర్ కిన్బక్కతిశెయ్యుమ్**
తెళి వుత్త కణ్ణనై త్తెన్‌కురుకూర్ చ్చడకోపన్ శొల్,
తెళి వుత్త వాయిరత్తు ళ్ళివైపత్తుమ్ వల్లారవర్,
తెళి వుత్త శిన్దైయర్ పామరు మూవులకుత్తుళ్ళే.

టీక: తెళివు= (శ్రియఃపతియే ఉపాయము ఉపేయము అను) జ్ఞానమును; ఉత్తు= పొంది; వీవు= (దీనికి) విచ్ఛేదము; ఇన్ఱి= లేనివారై; నిన్ఱవర్క్కు= స్థిరముగానున్నవారికి; ఇన్బమ్= ఆనందరూపమగు; కతి= (గతి) మోక్షమును; శెయ్యుమ్= (కలుగ) జేయువాడును; తెళివు+ఉత్త= సర్వజ్ఞుడునగు; కణ్ణనై= కృష్ణునిగూర్చి; తెన్= దర్శనీయమగు; కురకూర్= కురుకాపతియైన; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= పల్కినవియు; తెళి వుత్త= జ్ఞానప్రదములును నగు; ఆయిరత్తుళ్= వేయిలో చేరిన; ఇవైపత్తుమ్= ఈపదిని; వల్లార్+అవర్= అభ్యసించువారు; పా= పాపములచే; మరు= నిండిన; మూ+ఉలకత్తుళ్ళే= మూడులోకములం దున్నప్పుడే; తెళివుత్త= జ్ఞానవైశద్యము గల; శిన్దైయర్= మనస్సు గలవారుగ నుందురు.

వివ: తననే యుపాయోపేయములుగా నమ్మిన భక్తులకు మోక్షప్రదుడగు శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన సహస్రగీతిలోని ఈ దశకము నభ్యసించినవా రీసంసారమున నున్నపుడే తత్త్వజ్ఞానవంతు లగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

పామరుమూవులకుమ్

అవ: పరమపదమునందు వేంచేసియున్న సర్వేశ్వరునికి వినబడునట్లు వాని ప్రాప్యత్వ ప్రాపకత్వాదిగుణములు ఘోషించుచున్నా రాళ్వారులు:

1. పా మరు మూవులకుమ్ పడైత్త పఱ్పనాపావో,
పా మరు మూవులకు మళన్ద పఱ్పపాతావో,
తామరైక్కణ్ణావో తనియేన్ తనియాళావో,
తామరైక్కైయ్యావో ఉన్నై యెన్ఱుకొల్ శేర్వతు వే.

టీక: పా= వస్తువులతో; మరు= నిండిన; మూవులకుమ్= మూడు లోకములను; పడైత్త= సృష్టించిన; పఱ్పనాపా= పద్మనాభుడా! పామరు= వస్తుపూర్ణమగు; మూవులకుమ్= త్రిలోకిని; అళన్ద= కొలిచిన; పఱ్పపాతా= శ్రీపాదపద్మములు గలవాడా! తామరై+కణ్ణా= పద్మనేత్రుడా; తామరై+కైయా= పద్మహస్తుడా; తని+ఏన్= ఒంటరి నగు నన్ను; తని ఆళా= చక్కగా పరిపాలించుస్వామీ; ఉన్నై= నిన్ను; ఎన్ఱుకొల్= ఎప్పుడు; శేర్వతు= పొందెదనో (గదా).

వివ: స్థావరజంగమాత్మక త్రిలోకములను సృష్టించినవాడా! అట్టి మూడులోకములను శ్రీపాదములతో కొలిచినవాడా! పద్మహస్తుడా! పద్మనేత్రుడా! నిరతిశయ దివ్యదేహావయవ సౌందర్యలావణ్యయుక్తుడవగు నిన్నెపుడు సేవింపగలనో గదా!

2. ఎన్ఱుకొల్ శేర్వతన్దో అరన్ నాన్ముక నేత్తుమ్, శెయ్య
నిన్ఱిరుప్పాతత్తై యాన్నిలనీ రెరి కాల్, విణ్ణుయిర్

ఎన్జివై తాన్ ముతలా ముత్తూమాయ్ నిన్ఱ వెన్దాయో,
కున్ఱెడు త్తానిరై మేయ్త్తవై కాత్త వెజ్కూత్తావో.

టీక: నిలమ్= భూమి; నీర్= జలము; ఎరి= అగ్ని; కాల్= వాయువు; విణ్= ఆకాశము; ఉయిర్= ప్రాణులు; ఎన్ఱు= అను; ఇవైతాన్= ఇవి; ముతలా= మొదలగు; ముత్తుమ్= మొత్తము పదార్థములకు; ఆయ్= అంతరాత్మవై; నిన్ఱ= ఉన్న; ఎన్దాయ్= ఓ నా స్వామీ!; ఆనిరై= ఆలమందను; మేయ్త్తు= మేపి; కున్ఱు= (గోవర్ధన) పర్వతమును; ఎడుత్తు= ఎత్తి; అవై= ఆ గోగోపకులను; కాత్త= రక్షించిన; ఎన్కూత్తా= నాకు నచ్చిన దివ్యచేష్టలు గలవాడా! అరన్= హరుడును; నాన్ముకన్= చతుర్ముఖుడును; ఏత్తుమ్= స్తుతించుచున్న; శెయ్య= అందమగు; నిన్తిరుప్పాతత్తై= నీ శ్రీపాదములను; యాన్= నేను; శేర్వతు= చేరుట; ఎన్ఱుకోల్= ఎప్పుడో; అన్దో= అయ్యో!;

వివ: పృథివ్యప్తేజోవాయ్వాకాశములకును పంచభూతములకును సకల చరాచరములకును నంతర్యామివై రక్షించుచున్న స్వామీ! గోవర్ధనోద్ధారివై గోగోపకులను కాపాడిన ప్రభూ! బ్రహ్మరుద్రాది దేవతాసేవ్యమగు నీ శ్రీపాదములు నేనెపుడు సేవింతునో గదా!

3. కాత్త వెజ్కూత్తావో మలై యేన్ది క్కల్మారితన్నై
పూత్తణ్డుళాzయ్ ముడియాయ్పునై కొన్ఱైయఞ్జెఞ్ దై యాయ్
వాయ్ త్త వెన్నాన్ముకనే వన్దెన్నారుయిర్ నాయానాల్,
ఏత్తరుమ్ కీర్ త్తియినా యున్నై యెజ్గు త్తలైప్పెయ్వనే.

టీక: మలై= కొండను; ఏన్ది= ఎత్తి; కల్మారి తన్నై= రాళ్ళ వానను; కాత్త= ఆపిన; ఎన్కుత్తా= నాకు దర్శనీయమైన చేష్టలు గలవాడా!; పూ=పూవు గల; తణ్= చల్లని; తుళాzయ్= తులసిని; ముడియాయ్= కిరీటమున గలవాడా!; పునై= గ్రుచ్చబడిన; కొన్ఱై= పచ్చగన్నేరు పూవులు గలదై; అమ్= అంద మగు; శెమ్= ఎర్రని; శడైయాయ్= జడ(లు)గల రుద్రునకు; నిర్వాహకుడా! వాయ్త్త= జ్ఞానపూర్తి గల; ఎన్ నాన్ముకనై= బ్రహ్మకు అంతర్యామి వైన స్వామీ; వన్దు= వచ్చి; (రమ్ము); ఎన్= నాకు; నీ= నీవు; ఆర్+ఉయిర్= పరిపూర్ణప్రాణమయినవాడా! ఏత్తు= స్తుతించుటకు; అరు= అశక్యమగు; కీర్తియినాయ్= కీర్తి గలవాడా! ఉన్నై= నిన్ను; ఎజ్గు= ఎచ్చట; తలై+పెయ్వన్= పొందెదను!

వివ: బ్రహ్మరుద్రాదులకును కారణభూతుడవైన స్వామీ! నిర్హేతుక కటాక్షముచే నిదివరలో నీవు నాకు ప్రాణమువలె ధారకమవై యుంటివి. నీ శ్రీచరణ ప్రాప్తికై ఇపుడు నేను చేయవలసిన పనులు నీవే చేసి నీ కైంకర్యము నెరవేర్చుకొనుము.

4. ఎజ్గు త్తలైప్పెయ్వ నెళిzల్ మూవులకుమ్ నీయే,
అజ్గుయర్ ముక్కణ్పిరాన్ పిరమపెరుమానవన్నీ
వెజ్గతిర్ వచ్చిరక్కై యిన్దిరన్ ముతలా త్తెయ్వమ్నీ,
కొజ్గలర్ తణ్ణన్దుళాzయ్ యెన్ముడై క్కోవలనే.

టీక: కొజ్గు= తేనె కలదై; అలర్= వికసించిన; తణ్= చల్లని; అమ్= అంద మగు; తుళాzయ్= తులసిని; ముడి= కిరీటమున గల; ఎన్= నాకు భవ్యుడ వగు; కోవలనే= గోపాలుడా; ఎళిzల్= సుందరమగు; మూవులకజ్గళుమ్= త్రిలోకాతిశయమును; నీయే= నీ యధీనమే; అజ్గు= ఆ లోకమున; ఉయర్= గొప్పవాడగు; ముక్కణ్ యొక్కయు (అతిశయమును); నీ= నీ వశమే; (ఇట్టి, నిన్ను); నాన్= నేను; ఎజ్గు= ఎచ్చట; తలైప్పెయ్వన్= పొందెదను?

వివ: ప్రాభవసూచికమగు దివ్యతులసీమాలాపరిశోభితకిరీటుడా! బ్రహ్మరుద్రేంద్రాది సకలదేవతల ప్రభావమునకు మూలకారణమగు నిన్ను నేను పొందగల యుపాయమును నీవే నాకు తెలియజేయుము.

5. ఎన్నుడై క్కో వలనే యెన్‌పొల్లా క్కరుమాణిక్క మే,
ఉన్నుడై యున్దిమల రులకమవై మూన్డుమ్ పరన్దు,
ఉన్నుడై చ్చోతి వెళ్ళ త్తకమ్బా లున్నై క్కణ్డుకొణ్డిట్టు,
ఎన్నుడై యారుయిరా రెజ్ఞనేకొల్వ న్దెయ్‌తువనే.

టీక: ఎన్నుడై= నాయొక్క; కోవలనే= గోపాలుడా! పొల్లా= మచ్చలేని; ఎన్‌కరుమాణిక్కమే= నీలమాణిక్యమువంటి కాంతి గల స్వామీ!; ఉన్నుడై= నీ; ఉన్ధి= నాభిలో; మలర్= పుట్టిన; మూన్డు+ఉలకమ్+అవై= త్రిలోకవిషయములందు; ఆర్= మిక్కిలి; పరన్దు= ఆసక్తి గల; ఎన్నుడై= నాయొక్క; ఉయిరార్= ఆత్మ వైనవాడా!; ఉన్నుడై= నీ; శోతివెళ్ళమ్= తేజః ప్రవాహము గల శ్రీవైకుంఠముయొక్క; అకమ్బాల్= లోపల; ఉన్నై= నిన్ను; కణ్డుకొణ్డిట్టు= సేవించి; వన్దు= వచ్చి; ఎజ్ఞన్= ఎట్లు; ఎయ్‌తువన్= పొందుదునో!

వివ: స్వామీ! నీవు సృష్టించియుంచిన శబ్దాదివిషయములందు లగ్నమైన నా యాత్మను వదలి అప్రాకృతదివ్యతేజోమయమగు శ్రీవైకుంఠమున విజయంచేసియున్న నిన్ను చేరుట సామాన్యము కాదు. ఆ పని నీవే చేయవలయును.

6. వన్దెయ్‌తుమా ఱతియేన్‌మల్‌కు నీ రచ్చుదర్ తళzప్ప,
శెఙ్జుదర్ చ్చోతికళ్ పూత్తొరుమాణిక్కమ్ శేర్ వతుపోల్,
అన్దరమేల్ శెమ్బట్టో డడియున్ది కై మార్వుకణ్ వాయ్,
శెఙ్జుదర్ చ్చోతి విడవుఱై యెన్‌తిరుమార్ వనై యే.

టీక: మల్కు= వృద్ధి యగుచున్న; నీలమ్+శుదర్= నీలకాంతి; తళైzప్ప= సమృద్ధమై; అన్దరమ్+మేల్= మధ్య; నున్న; శెమ్+పట్టు+ఓడు= పితాంబరముతో గూడ; అడి= శ్రీపాదము; ఉన్ది= నాభి; కై= కరము; మార్వు= వక్షఃస్థలము; కణ్= నేత్రములు; వాయ్= పెదవి; (ఇవి); శెమ్+శుదర్= ఎఱ్రగా వెలుగుచున్న; శోతి= తేజస్సును; విడ= వ్యాపింపజేయగా; శెమ్= ఎఱ్ఱని; శుదర్= కాంతిగల; శోతికళ్= రత్నము లనునట్టి పుష్పములను; పూత్తు= వికసింపజేసికొని; ఒరు= ఒక; మాణిక్కమ్= నీలరత్నము; శేర్వతుపోల్= అమరియుండునట్లు; ఉఱై= పవ్వళించి యున్న; ఎన్= నా స్వామి యగు; తిరుమార్వన్‌తన్నై= లక్ష్మి వక్షస్సునగల శ్రియఃపతిని, వన్దు= సమీపించి; ఎయ్‌తు= పొందువిధమును; అఱియేన్= ఎరుగను.

వివ: ఒక నీలమాణిక్యముమీద ఎఱ్రమాణిక్యములు పుష్పించునట్లు శ్యామలశరీరముమీద ఎఱ్రని కరచరణాది దివ్యావయవములు ప్రకాశింపగా దానిమీద లక్ష్మీదేవి విరాజిల్లియున్న వక్షస్సీమగల స్వామీ! నిన్ను పొందదగిన యుపాయము తెలియకున్నది.

విశే: ఇట నీ శ్లోకార్థము ప్రసంగోచితము:

శ్లో॥ పరిశ్రమా త్ప్రసుప్తా చ రాఘవాం కేఽ ప్యహం చిరమ్;
పర్యాయేణ ప్రసుప్త శ్చ మమాం కే భరతాగ్రజః.
–శ్రీమద్రామాయణము

లంకలో సీతాదేవి మారుతితో ననుచున్నది – "అరణ్యావాసమున నేను రాఘవుని తొడపై అలసి చాలసేపు నిద్రించితిని. తర్వాత నా తొడపై శ్రీరాముడు నిద్రించెను" ఇది కాకాసుర ఘట్టము లోనిది.

7. ఎన్దిరుమార్ వన్దన్నై యెన్ మలై మకళ్‌కూఱు న్దన్నై,
ఎన్ఱు మెన్నామకళై యకమ్బాల్ కొణ్డ నాన్ముకనై,
నిన్ఱ శశిపతియై నిలఙ్కీ ణ్డెయిల్ మూ న్ఱెరి త్త,
వెన్ఱు పుల న్దురన్ద విశుమ్బాళియై క్కాణేనో.

టీక: ఎన్= నా స్వామిని యగు; తిరు= లక్ష్మిని; మార్వన్ తన్నై= పక్షమున గలవాడును; ఎన్= నా; మలైమకళ్= పర్వతరాజ పుత్రి; కూఱన్‌తన్నై= పార్శ్వమున

గల రుద్రుని కంతర్యామియగు నా స్వామియు, నామకళై= వాగ్దేవి సరస్వతిని, ఎన్టుమ్= ఎల్లపుడును; అకమ్‌పాల్‌కొణ్డ= ముఖప్రదేశమునగల; ఎన్ నాన్ముకనై= బ్రహ్మ కంతర్యామియగు నా స్వామియు, నిన్ఱ= వీరిద్దఱితో సమానుడైన, శశిపతియై= ఇంద్రున కంతర్యామియై; నిలమ్= భూమిని; కీణ్డ= విడదీసినవాడును; మూన్టు= మూడు; ఎయిల్= పురములను; కీణ్డ= విడదీసినవాడును; మూన్టు= మూడు; ఎయిల్= పురములను; ఎరిత్త= దహించినవాడును; పులమ్= ఇంద్రియములను; వెన్టు= జయించి; తురన్ద= ఓడించినట్టి; విశుమ్బు= స్వర్గమును; ఆళియై= పరిపాలించు సర్వేశ్వరుని; కాణేనో= చూడజాలనా?

విన: సకల చరాచరాంతర్యామియగు నా స్వామి, సర్వఫలప్రదానసమర్థుడై యున్నను నేను సాధనాంతర విహీనుడనైయున్నను ఇంతవరకు నా కోరికలు తీర్చలేదు. నాకు ఫల మాస్వామి అనుగ్రహింపడేమో యని భయముగా నున్నది.

8. ఆళియై క్కాణ్బరియాయ్ అరికాణ్ నరియామ్, అరక్కర్
ఊళై యి ట్టన్టిలజ్జై కడన్దు పిలమ్బు క్కొళిప్ప,
మూళియ మ్బుళ్ళైక్క డాయ్ విఱల్ మాలియై క్కొన్టు, పిన్నుమ్
ఆళుయర్ కున్టజ్గళ్ శెయ్ తడర్ త్తానైయుమ్ కాణ్డుజ్గోలో.

టీక: అళియై= శరభమును; కాణ్= చూచిన; పరియామ్= గుఱ్ఱము వలెను; అరి= సింహమును; కాణ్= చూచిన; నరి= నక్కవలెను; అరక్కర్= రక్కసులు; అన్టు= అపుడు; ఊళై+ఇట్టు= ఊల(కూత) వేయుచు; ఇలజ్జై= లంకను; కడన్దు= వదలి; పిలమ్= బిలమును; పుక్కు= ప్రవేశించి; ఒళిప్ప= దాగుకొని యుండగా; మిళీ= బలముగల; అమ్= అంద మగు; పుళ్ళై= గరుత్మంతుని; కడాయ్= నడిపించుకొని పోయి; విజల్= బలిష్ఠుడగు; మాలియై= మాలి యను రాక్షసుని; కొన్టు= చంపి; పిన్నుమ్= మరియు; ఆళ్= పరిజనమును; ఉయర్= ఉన్నతమగు; కున్టజ్గళ్= కొండలవలె; శెయ్‌తు= చేసి; అదర్‌త్తానైయుమ్= నశింపజేసిన; ఉపేంద్రుని; కాణ్డుజ్గొలో= సేవింపవచ్చునా?

విన: మాలి సుమాలి మొదలగు రాక్షసులు శరభమును జూచిన గుఱ్ఱము వలెను సింహమును జూచిన నక్కవలెను శ్రీహరిని జూచి భయపడి లంకవదలి పాతాళమునకు పారిపోగా గరుడవాహనారూఢుడై వారిని వెన్నాడి సపరివారముగా చంపిన ఉపేంద్రుని నేనెప్పుడు సేవింతునోగదా!

9. కాణ్డుజ్గొలో నెఞ్జమే కడియ వినైయే ముయలుమ్,
ఆణ్డిఱల్ మీళి మొయ్‌మ్బిలరక్కన్ కులత్తైత్తడిన్దు,
మీణ్డు మవన్ తమ్బిక్కే విరి నీరిలజ్జై యరుళి,
అణ్డుతన్ శోతి పుక్క వమరరరి యేత్తినైయే.

టీక: నెఞ్జమే= మనసా; కడియ= క్రూరమగు; వినైయే= కర్మములనే; ముయలుమ్= చేయుచున్నవాడును; ఆణ్= పౌరుషమున; తిఱల్= గొప్పశక్తి గలవాడును; మీళి= యమునితో సమానమగు; మొయ్‌మ్బిల్= బలముగల; అరక్కన్= రావణుని, కులత్తై= వంశమును, తడిన్దు= చంపి, మీణ్డుమ్= తర్వాత; అవన్‌తమ్బిక్కే= వాని తమ్ముడు విభీషణునకే, విరి= విస్తారమగు, నీర్= జలము గల; ఇలజ్జై= లంకను; ఆరుళి= కృపచేసి; అణ్డు (తనదేశము) పాలించి; తన్‌శోతి= తన దివ్యతేజస్సులో; పుక్కు= ప్రవేశించి; అమరర్= నిత్యసూరులకు (గూడ) అరియేత్తినై= మిక్కిలి గొప్పవాడగు హరిని; (శ్రియఃపతిని) కాణ్డుజ్గొలో= సేవింపవచ్చునా?

విన: దుష్టరావణుని మట్టుబెట్టి వాని రాజ్యము విభీషణునకిచ్చి కౌసల్యా భరతాదుల యానందమునకై ఇక్ష్వాకు రాజ్యమును పరిపాలించి వైకుంఠమునకు వేంచేసిన శ్రీరాముని! ఓ మనసా, మన మెప్పుడు సేవింతుము?

10. ఏత్తరుమ్ వై కున్దత్తె యరుళుమ్ నమక్కు, ఆయర్ కులత్తు
ఈ త్తిళమ్బి యొన్టాయ్‌ప్పుక్కు మాయజ్గళేయి యత్తి,
కూత్తియల్ కఙనైక్కొన్టు ఐవర్‌క్కాయ్ కొడుజ్జేనై తడిన్దు,
ఆత్తల్ మిక్కాన్ పెరియ పరఞ్జోతి పుక్కవరియే.

టీక: ఒన్టాయ్= ఏకీభవించి; పుక్కు= (వివాహమునకు) వెళ్ళి; మాయజ్గళ్= ఆశ్చర్యచేష్టలను; ఇయత్తి= చేసి; కూత్తు= యముని; ఇయల్= స్వభావముగల; కఞ్జనై= కంసుని; కొన్టు= చంపి; ఐవర్క్కాయ్= పంచపాండవులకై; కొడుమ్= క్రూరమగు; శేనై= (దుర్యోధనాదుల) సేనను; తడిన్దు చంపి; అత్తల్మిక్కాన్= గొప్పబలిష్ఠుడై; పెరియ= గొప్ప; పరఞ్జోతి= పరంజ్యోతిస్స్వరూపమును; పుక్క= ప్రవేశించిన; అరి= శ్రేష్ఠుడై (హరి) అయర్ కులత్తు= గోవకులమందుపుట్టిన; ఈఱు= అవధియైన; ఇళమ్= బాల్యము గల (మిక్కిలి బాలుడైన) పిళ్ళై= శ్రీకృష్ణుడు; ఏత్త= స్తుతించుటకు; అరుమ్= అశక్యమగు; వైకున్దత్తై= వైకుంఠమును; నమక్కు= మనకు; అరుళుమ్= కృప జేయును.

వివ: కంసుడు తన యింటికి శ్రీకృష్ణుని పిలువగా అతడువచ్చి కువల యాపీడాదులను; కంసుని చంపి దుష్టశిక్షకుడై తన్నాశ్రయించిన పాండవులను రక్షించెను. అట్టి శ్రీకృష్ణుడు మనకు మోక్షమిచ్చి తీరును.

విశే: ఇట నీ శ్లోకార్థము ప్రసంగోచితము:

శ్లో. రఘువర! య దభూ స్త్వం తాదృశో వాయసస్య
ప్రణత ఇతి దయాళు ర్యస్య చైద్యస్య కృష్ణ!
ప్రతిభవ మపరాద్ధు ర్ముగ్ధ; సాయుజ్యదో ఽ భూః
వద కి మపద మాగ స్తస్య తేఽ స్తి క్షమాయాః. –స్తోత్రరత్నము

టీక: శ్రీరామచంద్రా! మహాపరాధియగు కాకాసురునియెడ దయచూపితివి గదా! శ్రీకృష్ణా. జన్మజన్మమునందు నీ కపరాధము చేసిన శిశుపాలునకు మోక్షసాయుజ్యము నిచ్చినావు గదా! ఇట్టి నీ క్షమకు పాత్రముకానంత దోషమా నాది?

***11. పుక్క వరియురువా యవుణనుడల్ కీణ్డుకన్ద,**
శక్కర చ్చెల్వన్దన్నై క్కురుకూర్ చ్చడకోపన్ శొన్న
మిక్క వోరాయిరత్తు ళ్ళివై పత్తుమ్ వల్లారవరై
తొక్కు ప్పల్లాణ్డిశైత్తు క్కవరిశెయ్వ రేళైzయరే.

టీక: అరి+ఉరువాయ్= (నర) సింహకూపియై; పుక్కు= అవతరించి; అవుణన్= హిరణ్యకశిపుని; ఉడల్= శరీరమును; కీణ్డు= చీల్చి; ఉకన్ద= పరితోషించిన; శక్కరమ్+ శెల్వన్ తన్నై= చక్రధరుడగు శ్రీమంతుని విషయముగా; కురుకూర్ శడకోపన్= తిరునగరీపతి నమ్మాళ్వారులు; శొన్న= అనుగ్రహించిన; మిక్క= అతిశయించిన; ఓర్= విలక్షణమగు; అయిరత్తుళ్= వేయిలో జేరిన; ఇవైపత్తుమ్= ఈ పదిని; వల్లార్+అవరై= అభ్యసించినవారికి; ఏళైzయర్= చపల లగు పరమపదవాసినులగు మగువలు; తొక్కు= గుంపుగాజేరి; పల్లాణ్డు+ఇశైత్తు= మంగళాశాసనముచేసి; కవరి= శెయ్వర్= చామరకైంకర్యము చేయుదురు.

వివ: నరసింహరూపియై హిరణ్యకశిపుని మట్టుబెట్టిన శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారులు ప్రసాదించిన ఈ దశకమును అనుసంధించువారికి భాగవతకైంకర్యత్వం గల శ్రీవైకుంఠవాసినులగు స్త్రీలు చామరములతో వీచెదరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

ఏళైzయ రావియుణ్ణుమ్

అవ: మనస్సులో ననుసంధించిన భగవద్గుణములను ప్రత్యక్షముగా ననుభవింపలేక "అయ్యో, ఇవి మాకు బాధాకరములుగా నున్నవే" అని వాపోవుచున్నారు ఆళ్వారులు:

***1. ఏళైzయ రావి యుణ్ణు మిణై క్కూత్తఙ్గొలో వఱియేన్,**
ఆళిzయ ఙ్గణ్ణపిరాన్ తిరుక్కణ్గళ్ కొలో వఱియేన్,
శూళzవుమ్ తామరై నాణ్ మలర్పోల్ వన్దు తోన్టుమ్ కణ్డీర్,
తోళిzయర్ కాళన్నైమీ రెన్శెయ్కేన్ తుయిరాట్టియేనే.

టీక: ఏళైzయర్= చపలలైన స్త్రీలయొక్క; అవి= ప్రాణమును; ఉణ్ణుమ్= భక్షించుచున్న; ఇణైకూత్తఙ్గొలో= జంట మృత్యువులో; అఱియేన్= ఎరుగను; ఆళిz= సముద్రమువంటిశీతల స్వభావము గల; అమ్= అందమైన; కణ్ణపిరాన్= కృష్ణునియొక్క; తిరుక్కణ్గళ్కొలో= దివ్యనేత్రములా? అరియేన్= ఎరుగను; నాళ్= అప్పుడు వికసించిన; తామరైమలర్పోల్= తామరపూవువలె; శూళzవుమ్= చుట్టును; వన్దు= వచ్చి; తోన్టుమ్ కణ్డీర్= కనుపడుచున్నవి సుడీ; తోళిzయర్కాళ్= ఓ సకియలారా!; అన్నైమీర్= ఓతల్లులారా!; తుయరాట్టియేన్= ఖేదపడుచున్న నేను; ఎన్శెయ్కేన్= ఏమి చేసెదను!

వివ: ఓ నా బంధులారా! ప్రత్యగ్రపద్మములవలెనున్న రెండు నేత్రములు ఎటు చూచినను నాకు కనుపించుచు నన్ను మిక్కిలిగా వేధించుచున్నవి. అవి నా ప్రాణము తీయుటకు వచ్చిన రెండు క్రూర మృత్యువులో లేక శ్రీకృష్ణుని నేత్రములో తెలియుటలేదు.

విశే: ఇట నీ పాశురము ప్రసంగోచితము:

పా. నీల త్తడవరై మే ఱ్పుణ్డరీక నెడు న్తడఙ్గళ్
పోల ప్పొలిన్దెను క్కెల్లా విడత్తవుమ్ పొఙ్గు మున్నీర్
ఞాలప్పిరాన్ విశుమ్బుక్కు మ్బిరాన్మత్తుమ్నల్లోర్ పిరాన్
కోలమ్ కరియపిరాన్ ఎన్పిరాన్ కణ్ణిన్ కోలఙ్గళే.

–తిరువిరుత్తము

ఏటినీరు, ఊటనీరు, వాననీరు అను మూడువిధములగు జలములుగల మహాసముద్రముచుట్టుకొన్న లీలావిభూతికిని నిత్యవిభూతికిని నాయకుడై ఆశ్రితరక్షకుడైనాడు సుమా నా స్వామి. రక్తాంతాయత నయనములకు పరభాగమగు నల్లనిదివ్యదేహముగల ఆ నల్లనయ్య నేత్రసౌందర్యము ఇంద్రనీలమయమగు నల్లనికొండమీద తామరపూవులతో సమృద్ధమైన తటాకమువలె శోభిల్లుచున్నది. స్వామివారి యానేత్ర సౌందర్యము నన్ను వదలిపోకున్నది.

2. ఆట్టియుమ్ తూత్తియుమ్ నిన్టన్నై మీరెన్నై నీర్ సలిన్దెన్,
మాట్టుయర్ కఱ్పకత్తిన్ వల్లియో కొళుzన్దో వఱియేన్,
ఈట్టియ వెణ్ణె యుణ్డాన్ తిరుమూక్కెన తావియుళ్ళే,
మాట్టియ వల్ విళక్కిన్ శుడరాయ్ నిఱ్కుమ్ వాలియతే.

టీక: అన్నైమీర్= ఓతల్లులాలా!; నీర్= మీరు; ఎన్నై= నన్ను; ఆట్టియుమ్= (హితవు చెప్పినట్లు); ఆడించియు; తూత్తియుమ్= నిందించియు; నిన్టు= ఉండి; నలిన్దు= (నన్ను) బాధించి; ఎన్= ఏమి (లాభము); మాడు= ప్రక్కలందు; ఉయర్= వర్ధిల్లుచున్న; కఱ్పకత్తిన్ వల్లియో= కల్పలతయో; కొళుzన్గో= దానిచిగురో; అఱియేన్= ఎరుగను; ఈట్టియ= చిలికియెత్తిన; వెణ్ణెయ్= వెన్నను; ఉణ్డాన్= ఆరగించిన కృష్ణుని; తిరుమూక్కు= సుందర మగు ముక్కు; ఎనతు= నా; ఆవియుళ్ళే= మనస్సు లోపల; మాట్టియ= పైకెత్తబడి!; వాలియతు= పెద్దదై; వల్= స్థిర మైన; విళక్కిన్= దీపమువంటి; శుడరాయ్= తేజస్సు గలదై; నిఱ్కుమ్= (బాధించుచు) ఉన్నది.

వివ: ఓ తల్లులారా, శ్రీకృష్ణుని నాసిక ఇది. నామదిలో నుండి ఇది కల్పలతయా లేక దాని చిగురా అని సందేహము కలిగించుచు పెద్ద దీపజ్వాలవలె నన్ను మిక్కిలి దహించుచున్నది. ఇక మీరు మాటలతో నన్ను నిర్బంధించి కూడ లాభము లేదు.

3. వాలియ తోర్కనికొల్వినై యాట్టియేన్ వల్వినై కొల్,
కోల న్తిరళ్ పవళక్కొళుz న్తుణ్డక్కొలో వతియేన్,
నీలనెడు ముకిల్పోల్ తిరుమేని యమ్మాన్ తొణ్డైవాయ్,
ఏలుమ్ తిశైయు శెల్లామ్ నన్దు తోన్టు మెన్నిన్నుయిర్ క్కే

టీక: వాలియతు= విలక్షణ మగు; ఓర్= ఒక; కనికొల్= పండో; విన్తై యాట్టియేన్= పాపముగల నాయొక్క; వల్= క్రూరమైన; వినైకొల్= పాపమో; కోలమ్= సౌందర్యము; తిరళ్z= చేరియున్న; పవళమ్= పగడముయొక్క; కొళుzమ్= స్నిగ్ధ మగు; తుణ్డమ్+కొలో= తునుక యేమో; అఱియేన్= ఎఱుగను; నీలమ్= నల్లనై; నడుమ్= గొప్ప; ముకిల్పోల్= మొగిలు (మేఘము) వంటి; తిరుమేని= తిరుమేను గల; అమ్మాన్= స్వామియొక్క; తొణ్డై= దొండపండువంటి; వాయ్= దివ్యాధరము; ఏలుమ్= చూచినచో; తిశైకళ్+ఎల్లామ్= దిక్కులన్నిటిలోను; ఎన్= నాయొక్క; ఇన్= మంచి; ఉయిర్క్కు= ప్రాణము (అపహరించుట) కై; వన్దు= వచ్చి; తోన్టుమ్= కనిపించుచున్నది.

వివ: ఓ తల్లులారా! ఒక గొప్ప పండో, నన్ను బాధించెడి పాపమో, అతి సుందరమగు పగడమో లేక శ్యామసుందరవిగ్రహుడగు శ్రియఃపతియొక్క అధరమో వీనిలో ఏదియో నిర్ణయింప వీలులేకున్నది. ఇది నాప్రాణము తీయుటకే సిద్ధముగ నున్నట్లు ఎటుచూచినను కనుపించుచున్నది.

4. ఇన్నుయిర్ క్కేళైzయర్ మేల్ వళైయు మిణై నీలవిల్కొల్,
మన్నియశీర్ మతనన్కరుప్పుచ్చిలైకొల్, మతనన్

తన్నుయిర్ త్తాతైక్కణ్ణ పెరుమాన్ పురువ మవైయే,
ఎన్నుయిర్ మేలనవా అడుకిన్టన నిన్టే.

టీక: ఇన్+ఉయిర్క్కు= మంచి ప్రాణము (అపహరించుట) కు, ఏళైzయర్ మేల్= దుర్బలుల మీద; వళైయుమ్= వంగుచున్న, నీలమ్= నీలవర్ణము గల; ఇణై విల్కొల్= రెండు విల్లులో; శీర్మన్నియ= సౌందర్యపూర్ణుడగు; మతనన్= మదనుని; కరుప్పు+శిలైకొళ్= నల్లని (చెఱకు) విల్లో; మతనన్టన్= మన్మథుని; ఉయిర్= ప్రాణభూతుడై; తాతై= తండ్రి యగు; కణ్ణ పెరుమాన్= కృష్ణ స్వామి యొక్క; పురువమ్+అవైయే= కనుబొమలు; ఎన్= నా; ఉయిర్మేలనవాయ్= ప్రాణము నెదిరించి; ఎన్టుమ్= ఎప్పుడును; నిన్టు= ఉండి; అడుకిన్టన= బాధించుచున్నవి.

వివ: నన్ను చంపుటకై నామీద దూసిన బాణములవలె వచ్చిపడుచున్న ఈ రెండుకన్నులును దుర్బలులను బాధించుటకై పంచిన మన్మథుని ధనుస్సులో లేక కృష్ణునికన్నులో తెలియుటలేదు.

విశే: ఇట నీ పాశురార్థము ప్రసంగోచితము:

పా. తరుమ మఱిమా క్కుఱుమ్బనై త్తన్కైచ్చార్ జ్గ మతువే పోల్
పురువ వట్ట మళzకియ పొరుత్తమిలియైక్కణ్డీరే;
ఉరువు కరితాయ్ ముకమ్ శెయ్తాయుతయప్పరుప్పుతత్తిన్మేల్
విరియుమ్ కతి రే పోల్వానై విరున్దావనత్తే కణ్డోమే.
–నాయ్చ్చియార్ తిరుమొళి

వివ: ఇది ప్రశ్నోత్తరరూపము. పూర్వార్ధమున రచయిత్రి గోదాదేవి ప్రశ్న. ఉత్తరార్ధమున చెలికత్తెల సమాధానము.

అనృశంస్యధర్మము నెరుగని ధూర్తుడాతడు. తనచేత దాల్చిన విల్లువలె అందముగా వంగిన వాతని భ్రూలతలు. ప్రియజనవిముఖుడగునట్టి యువకుని మీరెచ్చటనైన గంటిరా?

అవును. ఆతని బృందావనమున గన్నాము. అతడు మధురనీల దివ్యదేహుడు. ఎఱ్ఱగలువబోలు నాతని నెమ్మోము కనువిందుగానుండును. ఉదయాద్రిపై నుదయించు వేడివెలుగువంటి వా డాతడు.

5. ఎన్టు నిన్టే తికళుzమ్ శెయ్యవీన్‌శుడర్ వెణ్ మిన్నుక్కొల్,
అన్టి యెన్నావి యడుమణి ముత్తజ్గొలో, వఱియేన్,
కున్ట మెడుత్త పిరాన్ ముఱువ లెనతావి యడుమ్,
ఒన్టు మఱికిన్టిలే నన్నైమీ రెనక్కుయ్ విడమే.

టీక: ఎన్టుమ్= ఎల్లపుడును; నిన్టు= స్థిరముగా నుండి; తికళుzమ్= ప్రకాశించుచున్న; శెయ్య= ఎఱ్ఱని; శుడర్= తేజస్సును; ఈన్= పుట్టించుచున్న; వెణ్= తెల్లని; మిన్నుక్కొల్= మెరుపో; అన్టి= అట్లుగాక; ఎన్+అవి= నాప్రాణమును; అడుమ్= బాధించుచున్న; అణి= అందమైన; ముత్తజ్గొలో= ముత్యములో; అఱియేన్= ఎరుగలేకున్నాను; కున్టమ్= పర్వతమును; ఎడుత్త= ఎత్తిన; పిరాన్= ఉపకారి కృష్ణుని; ముఱువల్= చిరునవ్వు; ఎనతు+అవి= నాప్రాణమును; అడుమ్= బాధించుచున్నది; అన్నైమీర్= ఓ తల్లులారా!; ఎనక్కు= నాకు; ఉయ్వు+ఇడమ్= జీవించు ఉపాయము; ఒన్టుమ్= ఒకటియు; అఱికిన్టిలేన్= ఎరుగకున్నాను.

వివ: అమ్మలారా! శ్రీకృష్ణుని రక్తాధరమున నున్న సుందర మందహాసము ఎఱ్ఱనికాంతి విసరుచున్న తెల్లని మెరుపువలెను మంచి ముత్యములవలెను మిగుల మనోహరమై నాప్రాణమును చీల్చివేయుచున్నది. ఈబాధకు నేను తట్టుకొనజాలకున్నాను. ఏమి సేయుట!

6. ఉయ్విడ మేళైzయర్క్కు మశురర్క్కు మరక్కర్కట్కుమ్
ఎవ్విడ మెన్టిలజ్గి మకరమ్ తళైzక్కుమ్ తళిర్కొల్,
పై విడ ప్పామ్బణై యాన్ తిరుక్కుణ్డలక్కాతుకళే,
కైవిడ లొన్టు మిన్టి యడుకిన్టన కాణ్ మిన్కళే,

టీక: ఏళైzయర్క్కుమ్= దుర్బలులకును; అశురర్క్కుమ్= అసురులకును; ఆరక్కర్కట్కుమ్= రక్కసులకును; ఉయ్వు+ఇడమ్= జీవించు స్థానము; ఎ+ఇడమ్= ఏ దేశము; ఎన్టు= అని; ఇలజ్గి= ప్రకాశించుచు; మకరమ్= మకరకుండలాకారముగా; తళైzక్కుమ్= వ్రేలాడుచున్న; తళిర్కొళ్= చిగురో; పై= పడగలుగల; విడమ్= విషముమియు; పామ్బు= ఆదిశేషుని; అణైయాన్= శయ్యగాగల స్వామియొక్క; తిరు= సుందర మగు; కుణ్డలమ్= మకరకుండలములు గల; కాతుకళ్= చెవులు; ఒన్టుమ్= ఏవిధముచేతను; కైవిడల్+ఇన్టి= విడువకుండనుండి; అడుకిన్టన= బాధించుచున్నవి; కాణ్మిన్గళ్= చూడుడు.

వివ: చిగురువలె ననుపెక్కిన శ్రియఃపతిచెవులు రెండును నేను అధీరనని తెలిసికొన్నట్లుగా వచ్చి నన్నే బాధించుచున్నవి. అసురు లాశ్రవణముల సౌందర్యమును సహింపలేక బాధపడుచున్నారు.

7. కాణ్మన్ను ళన్నైయర్కా ళెన్టు కాట్టుమ్వకై యఱియేన్
నాణ్మన్ను వెణ్డిజ్గళ్కొల్ నయన్దార్కట్కు నచ్చిలైకొల్
శేణ్ మన్ను నాల్ తడన్దోళ్ పెరుమాన్టన్ తిరునుతలే,
కోణ్ మన్ని యావియడుమ్ కొడియేనుయిర్ కోళిళైzత్తే

టీక: అన్నైయర్కాళ్= అమ్మలారా!; కాణ్మిన్గళ్= చూడుడు; ఎన్టు= అని; కాట్టుమ్వకై= చూపించువిధమును; అఱియేన్= ఎరుగను; నాళ్= శుక్లపక్షాష్టమితో; మన్ను= చేరిన; వెణ్= తెల్లని; తిజ్గళ్కొల్= చంద్రుడో; నయన్దార్కట్కు= ఆశించుచున్న వారికి; నచ్చిలైకొళ్= విషమూలికయో; శేణ్మన్ను= వృద్ధి కలదై; తడమ్= విశాల మగు; నాల్తోళ్= చతుర్భుజములు గల; పెరుమాన్తన్= సర్వేశ్వరుని; తిరు= అంద మగు; నుతల్= మదురు; కొడియేన్= పాపి నగునా; ఉయిర్= ప్రాణముయొక్క; కోళ్= అందమును; ఇళైzత్తుక్కొళ్= నశింపజేయుటలో; మన్ని= మగ్నమై; ఆవి= నా ప్రాణమును; అడుమ్= బాధించుచున్నది.

వివ: ఓ యమ్మలారా! సర్వేశ్వరుని ముఖము శుక్లపక్షాష్టమీ చంద్రసమానమై ప్రకాశించుచు నన్ను బాధ పెట్టుచున్నది. ఇది అవర్ణనీయము.

8. కోళిళైzత్తామరైయుమ్ కొడియుమ్ పవళzముమ్ విల్లుమ్,
కోళిళైzత్తణ్ ముత్తముమ్ తళిరుఙ్గుళిర్ వాన్‌పిఱైయుమ్
కోళిళైzయాపుడై య కొళుఞ్జోతి వట్టఙ్గొల్, కణ్ణన్
కోళిళైzవాళ్ ముకమాయ్ కొడియే నుయిర్‌కొళ్ కిన్దతే.

టీక: కోళ్= (తన) సౌందర్యము; ఇళైz= భూషణముగా గల; తామరైయుమ్= నేత్ర మను పద్మమును; కొడియుమ్= నాసికయను తీగెయు; పవళzమ్= అధర మను పగడమును; విల్లుమ్= కనుబొమ లను ధనుస్సును; కోళ్z= తనయందమును; ఇళైz= తనకాభరణముగా గల; తణ్= చల్లని; ముత్తముమ్= మందహాస మను ముత్యమును; తళిరుమ్= చెవు లనెడి చిగురును; కుళిర్= చల్లనివై; వాన్= గొప్ప; పిఱైయుమ్= ముఖ మను చంద్రుడును (వీనిని) కోళ్= అలంకరించుకొనదగిన; ఇళైzయా= ఆభరణములుగా; ఉడైయ కలిగియున్న; శోతివట్టమ్‌కోల్= జ్యోతిర్మండలమో; కోళ్= తన ప్రకాశమునే; ఇళzయాఉడైయా= ఆభరణముగాగల; వాళ్= ఉజ్జ్వలమగు; కణ్ణన్= కన్నయ్యయొక్క; ముకమ్+ఆయ్+కొణ్డు= ముఖ స్వరూపమై; కొడియేన్= పాపినగు నా; ఉయిర్= ప్రాణమును; కొళ్‌కిన్దతు= అపహరించుచున్నది.

వివ: నేత్రము లను పద్మములును నాసిక యను తీగెయును. అధరమను పగడమును; కనుబొమలను విల్లును, చల్లని మందహాసమను ముత్యమును, ముఖమను చంద్రుడును కలసి జ్యోతిర్మండలాకారమగు స్వామియొక్క ముఖపద్మ స్వరూపమును దాల్చి నన్ను మిక్కిలి గాసిపెట్టుచున్నవి.

విశే: ఇప్పట్టున నీ శ్లోకభావము రమణీయమగు నీప్రసంగమున కెంతయు నప్పియున్నది.

శ్లో. కస్తూరీ తిలకం లలాటఫలకే వక్షఃస్థలే కౌస్తుభం
నాసాగ్రే నవమౌ క్తికం కరతలే వేణుం కరే కంకణమ్;
సర్వాంగే హరిచందనం చ కలయన్ కంఠే చ ముక్తావళీం
గోపస్త్రీ పరివేష్టితో విజయతే గోపాలచూడామణిః.

నుదుట కస్తూరీ తిలకము, ఱొమ్మున కౌస్తుభమణి, నాసికాగ్రమున నవమౌక్తికము, కరాగ్రమున వేణువు, కరములందు కంకణములు, కంఠమున ముక్తావళి, వీనితో నొప్పారుచు సర్వాంగములందు హరిచందనము నలందుకొని గోపస్త్రీ పరివేష్టితుడగు గోపాలచూడామణి విరాజిల్లుచున్నాడు.

9. కొళ్‌కిన్ద కోళిరుళై చ్చుకిర్‌న్దిట్ట కొళుzఞ్జుగులిన్,
ఉళ్ కొణ్డ నీలనన్నూల్ తళైzకొల్, అన్దు మాయన్ కుళzల్
విళ్ కిన్ద పూమ్‌తణ్డుళాzయ్ విరై నాఱ వన్దెన్నుయిరై
కళ్ కిన్దవా అఱియా రన్నై మీర్ కళzఱూనిత్తిరే,

టీక: కొళ్‌కిన్ద= (లోకములను) ఆక్రమించుచున్న; కోళ్= బలము గల; ఇరుళై= చీకటియొక్క; శుకిర్‌న్దిట్ట= పై భాగము తీసివేసిన; కొళుzమ్= చక్కని; శురుళిన్= ఉండయొక్క; ఉళ్= సారమును; కాణ్డ= గ్రహించిన; నీలమ్= నల్లని; నల్= మంచి; నూల్ తళైzకళ్= దారపుప్రోగులా ? అన్దు= కాదు; మాయన్= శ్రీకృష్ణుని కుళzల్= కేశములు; విళ్(జ్)కిన్ద= వికసించుచున్న; పూ= పూతీగల; తణ్= చల్లని; తుళా(జా)య్= తిరుత్తుళాయియొక్క; విరై= పరిమళము; నాఱు= వ్యాపించునట్లు; వన్దు= వచ్చి; ఎన్+ఉయిరై= నాప్రాణమును; కళ్కిన్ద+అఱు= అపహరించుచున్న విధమును; అఱియార్= (మీరు) తెలిసికొనలేరు; అన్నైమీర్= తల్లులారా! కళ(జ)ఱూనిత్తర్= పరుషవాక్కులనే (నన్ను) బాధించుచున్నారు.

వివ: అమ్మలారా! ఇవి దట్టముగా పేరుకొనిన చీకటియుండ నుండి తీసిన దారములని భ్రమింపకుడు. ఇది శ్రీకృష్ణుని కేశపాశము. దివ్య తులసీపరిమళ

మిందుండి వెలువడి గుప్పున నాసిక నలంకరించుచున్నను నిజముమీరు తెలిసికొనలేకున్నారు.

10. నిత్తి ముత్తత్తు ళెన్ను నెరిత్త కైయినరాయ్ ఎన్నైనీర్,
శుత్తియుమ్ శూళ్ న్దుమ్ వైతిర్ శుదర్చ్చోతి మణినిఱమాయ్.
ముత్త విమ్మూవులకుమ్ విరికిన్ద శుదర్ ముడిక్కే,
ఒత్తు మైక్కొణ్డ తుళ్ళమ్ అన్నైమీర్ నశై యె న్నుజ్గట్కే.

టీక: ముత్తత్తుళ్ = (ఇంటి ముంగిట, నిత్తి= నిలచితివి; ఎన్ను= అని; నెరిత్త= తర్జించుచున్న; కైయినర్+ఆయ్= చేతులు గలవారై; నీర్= మీరు; ఎన్నై= నన్ను; శుత్తియుమ్= పోనీయక అడ్డుపడియు; శూళ్zన్దుమ్= చుట్టుకొనియుండియు; వైతిర్= నిందించుచున్నారు; శుదర్+శోతి= గొప్పతేజస్సు గల; మణి= మణి వంటి; నిజమాయ్= కాంతి గలదై; ఇమ్మూవులకుమ్ ముత్తుమ్= ఈ మూడు లోకములం దంతటను; విరికిన్ద= వ్యాపించియున్న; శుదర్= తేజస్సు గల; ముడిక్కే= కిరీటమునకే; ఎన్+ఉళ్ళమ్= నామనస్సు; ఒత్తుమై+కొణ్డతు= అధీన మైనది; అన్నైమీర్= తల్లులారా; నుజ్గట్కు= మీకు; నశై= ఆశ; ఎన్= ఎందుకు?

వివ: ఓ యమ్మలారా! అందరి కన్నులకు కనుపించుచున్నానని నన్ను మీరు భయపెట్టి యెచ్చటకును పోనీయక చుట్టు ముట్టుకొని యున్నారు. విశ్వవ్యాప్త మగు శ్రీకృష్ణుని కిరీటకాంతియందే నా మనస్సు లగ్నమయిపోయినది. ఇక నాయాశ వదలుకొనుడు.

11. కట్కరియపిరమన్ శివ నిన్దిర నెన్టివర్క్కుమ్
కట్కరియ కణ్ణనై క్కురుకూర్ చ్చదగోపన్ శొన్న;
ఉట్కుడై యాయిరత్తుళివైయు మొరుపత్తుమ్ వల్లార్,
ఉట్కుడై వానవరో డుడనా యెన్టుమ్ మాయారే.

టీక: కట్కు= కన్నులకు; అరియ= తెలియరాని; పిరమన్= బ్రహ్మ; శివన్= శివుడు; ఇన్దిరన్= ఇంద్రుడు; ఎన్ను= అను; ఇవర్= వీరియొక్క; కట్కుమ్= నేత్రములకును; అరియ= తెలియని; కణ్ణనై= కృష్ణుని విషయమై; కురుకూర్+ శఠకోపన్= కురుకాపతి నమ్మళ్వారులు; శొన్న= పలికిన; ఉట్కు+ఉడై= ప్రతిపాదన శక్తిగల; ఆయిరత్తుళ్= వేయిలో; ఒరు= ఒక; ఇవై= ఈ; పత్తుమ్= పదియు; వల్లార్= అభ్యసించినవారు; ఉట్కు= (భగవదనుభవ) శక్తి; ఉడై= కలిగిన; వానవరోడు= నిత్యసూరులతో; ఎన్టుమ్= ఎల్లప్పుడును; ఉడనే= కూడియేయున్నవారై; మాయార్= వియోగము చెందరు.

వివ: బ్రహ్మరుద్రాదుల కగోచరుడగు శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారులు పల్కిన యీ పదిపాశురములు నేర్చిన వారు నిత్యసూరుల గోష్ఠిలో చేరి సదా భగవద్గుణానుభవానంద మత్తచిత్తులగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

మాయా వామననే

అవ: సర్వేశ్వరుడు తన యాశ్చర్య శక్తులు చూడు మని చూపగా ఆళ్వారులు సేవించి యాశ్చర్యపడుతున్నారు.

*** 1. మాయా వామననే మతుశూతా నీయరుళాయ్,**
తీయాయ్ నీరాయ్ నిలనాయ్ విశుమ్బాయ్ క్కాలాయ్
తాయాయ్ తన్దైయాయ్ మక్కళాయ్ మత్తుమాయ్ ముత్తుమాయ్,
నీయాయ్ నీనిన్దవా ఱివై యెన్న నియాయజ్గళే.

టీక: మాయా= ఆశ్చర్యశక్తియుక్తుడా; వామననే= శ్రీవామనుడా!; మతుశూతా= మదుసూధనా; నీ= నీవు; అరుళాయ్= (నాయెడ) దయచూపుమా; తీయాయ్= అగ్నిశరీరా; నీరామ్= జల శరీరా; నిలనాయ్= భూశరీరా; విశుమ్బాయ్= ఆకాశశరీరా; కాలాయ్= వాయుశరీరా; తాయాయ్= (ప్రాణులకు) తల్లి యైనవాడా; తన్దైయాయ్= తండ్రియైనవాడా!; మక్కళాయ్= పుత్రులైనవాడా; మత్తుమాయ్= (తక్కిన) బంధువు లైనవాడా!; ముత్తుమాయ్= సర్వపదార్థనిర్వాహకుడా!; నీయాయ్= నీకసాధారణమైన దివ్యవిగ్రహము దాల్చినవాడా! నీ= నీవు; నిన్ద= (ఈ పదార్థములకు నిర్వాహకుడవుగా) నిలిచిన ఈ ప్రకారములు; ఎన్ననియాయజ్గళ్= ఏమి న్యాయములు (ఉపపత్తులు) కలవి?

వివ: స్వామీ! ఆశ్చర్యశక్తియుక్తుడ వైన నీవు వామనావతారము దాల్చినావు. పరస్పరము మిక్కిలి విజాతీయములగు పృథివ్యప్తేజో వాయ్వాదిసర్వపదార్థములకు నీవే నిర్వాహకుడవు. ప్రాణులలో తల్లి, తండ్రి బిడ్డలు బంధువు మొదలగు వా రందరు నీవే. అట్టి నీ ఆశ్చర్యచేష్టలు నీవు తెలిపినగాని నేను తెలిసికొనలేకున్నాను.

విశే: శ్రీకృష్ణుని అత్యాశ్చర్యకరదివ్యచేష్టలలో మచ్చుకొకటి:

కంసుని పంపున అక్రూరుడు బలరామకృష్ణులను మధురకు తోడు కొనిపోవుచున్నాడు. వారిద్దరను రథముమీదనే వదలి స్నానార్థమై యమునానదిలో దిగిన ఆ భక్తునికి ఆనదీజలమునగూడ రామకృష్ణులే కనుపించినారు. అపు డాశ్చర్యముతో అక్రూరు డిట్లు తలపోయ జొచ్చినాడు:

ప. కంటిన్ మున్ను రథంబుపై, జలములోఁ గంటిందుదిం గ్రమ్మఱం
గంటిం దొంటి రథంబు మీఁద నిది, యీ కల్యాణచారిత్రు లే
వెంటం దోఁచిరి రెండు దిక్కుల? మనో విభ్రాంతియో ? నీటిలో
నుంటాశ్చర్యము చూతు నంచు మరియు న్స్నాహించి మగ్నాంగుడై

ఆశ్చర్యముతో నిది యేమి భ్రాంతియా యని జలమున మరల మునిగిన యా మహాభక్తుడు దర్శించిన దివ్యభవ్య సన్నివేశమిది:

ప. పోషిత బాంధవుండు యదుపుంగవుఁ డాజలమందుఁ గాంచె స
ద్భాషు సహస్రమ స్తకవిభాసిత భూషు నహీశు భూమిభృ
ద్వేషుఁ గృపాభిలాషుఁ బ్రతివీర చమూవిజిగీషు నిత్యసం
తోషు నరోషు నిర్దళితదోషు ననేకవిశేషు శేషునిన్.

వ. మఱియు నీలాంబరసంయుతుండు సిద్ధోరగాది సన్నుతుండును నై యొప్పు నప్పాపఱేనిం దప్పక కనుంగొని.

ప. ఆ భోగిభోగపర్యంక మధ్యంబున
వలనొప్పు పచ్చని వలువవాని.
మేఘంబుపై నున్న మెఱుఁగు చందంబున
నురమున శ్రీదేవి యొప్పువాని;
ముసరు తేటులు విప్వ ముఖచతుష్కముగల

తనయుఁ డాడెడి బొడ్డుఁదమ్మివాని
గదలిన బహుపద క్రమవిశేషంబున
రవము సూపెడి నూపురములవాని.

జలజగర్భరుద్రసనకసనందన
సద్ద్విజామర ప్రశస్యమాన
చరితుఁడైన వాని సౌందర్యఖని యైన
వాని నొక్క పురుషవర్యుఁ గాంచె.

-ఆంధ్రమహాభాగవతము

ఆహా ! ఇట్టిది గదా పోతనార్యుని భక్తిరసస్నిగ్ధ మైన అపూర్వ కవితామధురిమ!

2. అజ్గణ్మలర్ త్తణ్డుళాzయ్ముడి యచ్చుతనే యరుళాయ్,
తిజ్గళుమ్ నాయిఱుమాయ్ చ్చెళుzమ్బల్ శుడరా యిరుళాయ్
పొజ్గు పొళిz మళైzయాయ్ ప్పుకళాzయ్ ప్పళిzయాయ్ ప్పిన్నుమ్ నీ
వెజ్గణ్ వెఙ్గూత్తముమా యివై యెన్న విశిత్తరమే.

టీక: అమ్= విలక్షణమగు; కళ్= తేనె స్రవించు; మలర్= పూవులు గల; తణ్= చల్లని; తుళాzయ్= తులసిని; ముడి= కిరీటమున గల; అచ్చుతనే= అచ్యుతుడా! అరుళాయ్= కృప చేయుమా; తిజ్గళుమ్= చంద్రునికిని; నాయిఱుమ్= సూర్యునికిని; ఆయ్= అంతరాత్మవై; శెళుzమ్= సంచారశీలమగు; పల్= పలువిధములగు; శుడర్+ఆయ్= నక్షత్రాదితేజస్సుల కంతరాత్మవై; ఇరుళాయ్= చీకటి కంతరాత్మవై; పొజ్గు= పొంగుచు (వర్ధిల్లుచు); పొళిz= వర్షించుచున్న!; మళైzయాయ్= వర్షమునకు నిర్వాహకుడవై; పుకళా(జా)య్= కీర్తికి కారణభూతుడవై; పళి(జి)యాయ్= ఆపకీర్తికి కారణభూతుడవై; పిన్నుమ్= మరియు; నీ= నీవు; వెమ్కణ్= క్రూరనేత్రు డగు రుద్రున కంతరాత్మవై; వెమ్కూత్తముమాయ్= క్రూరనేత్రు డగు రుద్రున కంతరాత్మవై;

వెమ్కూత్తముమాయ్= క్రూరమైన మృత్యువున కంతర్యామివై (ఉన్నావు) ఇవై= ఇవి; ఎన్న= ఏమి; విశిత్తరమే= విచిత్రములు.

వివ: శీతకిరణుడగు చంద్రునికిని, ఉష్ణకిరణుడగు సూర్యునికిని. సుఖదుఃఖముల నిచ్చు అంగారకాది గ్రహములకును, అంధకారమునకును వర్షమునకును, కీర్త్యపకీర్తులకును, జగత్సంహారకులగు రుద్రాదులకును, ఇట్టి పరస్పర విరుద్ధము లగు సకలపదార్థములకును నంతర్యామివై సర్వకార్యములు నడిపించుచున్న స్వామీ! నీ చేష్ట లత్యాశ్చర్యకరములు.

3. శిత్తరత్తేర్ వలవా తిరుచ్చక్కరత్తా యరుళాయ్,
ఎత్తనై యేరుకము మవైయా యవత్తుళ్ళియలుమ్,
ఒత్త వొణ్ పల్ పొరుళ్ క ళులప్పిలనవాయ్ వియవాయ్,
విత్తకత్తాయ్ నిత్తి నీ యివై యెన్న విడమజ్గళే.

టీక: తేర్= రథమును; శిత్తిరమ్= (వి) చిత్రముగా; వలవా= (భారతయుద్ధ కాలమున) నడపినవాడా! తిరు+శక్కరత్తాయ్= శ్రీసుదర్శనచక్రధారీ; అరుళాయ్= కృప చేయుము; ఎత్తనై= అనేక విధములయిన; ఓర్= విలక్షణము లగు; ఉకముమ్+అవైయాయ్= చతుర్యుగములకు నిర్వాహకుడా! అవత్తుళ్= ఆకాలములలో; ఇయలుమ్= నడచుచున్నవియు; ఒత్త= (దేవమనుష్యాద్యాకారములతో) సమానమయినవియు; వియవు= (ఆయావ్యక్తిస్వరూపములతో) వేఱు= వేఱుగా నున్నవియు; ఒణ్= విలక్షణము లైనవియు; ఉలప్పు+ఇలన+ఆయ్= లెక్క లేనివియు నగు; పల్పొరుళాయ్= అనేకాత్మ వస్తువులకు నిర్వాహకుడా! విత్తకత్తాయ్= ఇట్టి యాశ్చర్యస్వరూపము గలవాడవై; నీ= నీవు; నిత్తి= నిలచితివి; ఇవై= ఇవి; ఎన్న= ఏమి; విడమజ్గళ్= విషమములు (ఆశ్చర్యకరములు).

వివ: అనేకకాలములందు అనేకవిధము లగు జీవాత్మలకు నిర్వాహకుడవగు స్వామీ! యథాతథముగా నెరుగునట్లు వీనిని విశదీకరించి నన్ను నుగ్రహింపుము.

4. కళ్ళవిళ్z తామరైక్కణ్ కణ్ణనే యెన క్కొన్టరుళాయ్,
ఉళ్ళతు మిల్లతుమా యులప్పిలనవాయ్ వియవాయ్;
వెళ్ళ త్తడజ్గడలుళ్ విడనాకణై మేల్ మరువి,
ఉళ్ళప్పల్ యోకు శెయ్తి యివై యెన్న పుపాయజ్గళే.

టీక: కళ్ = తేనెతో; అవిళ్z= వికసించిన; తామరై= తామరపూవు వంటి; కణ్= కన్నులు గల; కణ్ణనే= శ్రీకృష్ణుడా!; ఎనక్కు= నాకు; ఒన్టు= ఒక మాట; అరుళాయ్= చెప్పవలెను; ఉలప్పు+ఇలన వాయ్= నాశములేని వైన; ఉళ్ళతుమాయ్= నిత్యములగు చేతనములకు నిర్వాహకుడా!; వెళ్ళమ్= జలపూర్ణ మగు; తడమ్= విశాలమయిన; కడలుళ్= క్షీరసముద్రమున; విడమ్= (శత్రువులపై) విషము గ్రక్కుచున్న; నాకు+అణైమేల్= ఆదిశేషుడను శయ్యమీద; మరువి= పవ్వళించి యుండి; ఉళ్ళమ్= మనస్సులో; పల్= అనేకవిధము లగు; యోకు= యోగము (రక్షణోపాయచింత) లను, శెయ్తి= చేసితివి; ఇవై= ఇవి; ఎన్న= ఏమి; ఉపాయజ్గళ్= ఉపాయములు!.

వివ: నిత్యానిత్యములగు సకలచేతనాచేతనములకు నిర్వాహకుడవై, క్షీరాబ్ధిలో శేషశయ్యపై పవళించి లోకముల యోగక్షేమముల నాలోచించుచున్న స్వామీ! నీ ఆలోచన నాకు గూడ చెప్పుము.

5. పాశజ్గళ్ నీక్కి యెన్నై యునక్కే యఱక్కొణ్డిట్టు నీ,
వాశమలర్ త్తణ్డుళాzయ్ముడి మాయవనే యరుళాయ్,
కాయముమ్ శీవనుమాయ్ క్కళివాయ్ ప్పిఱప్పాయ్ ప్పిన్నుమ్ నీ
మాయజ్గళ్ శెయ్తు వైత్తి యివై యెన్న మయక్కుక్కళే.

టీక: పాశజ్గళ్= అవిద్యాది పాశ (బంధ)ములను; నీక్కి= పోగొట్టి; ఎన్నై= నన్ను; ఉనక్కే= నీకే; అఱు= అధీనముగా; కొణ్డిట్టు= స్వీకరించి; వాశమ్= వాసించు (పరిమళించు) చున్న; మలర్= పూవులు గల; తణ్= చల్లని; తుళాzయ్= తులసిని; ముడి= కిరీటమున గల; మాయవనే= ఆశ్చర్యభూతుడా!; నీ= నీవు; కాయముమ్= శరీరమునకును; శీవనున్= జీవులకును; ఆయ్= నియామకుడవై; కళిzపాయ్= నాశకర్తవై; పిఱప్పాయ్= సృష్టి కర్తవై; పిన్నుమ్= మరియు; మాయజ్గళ్= ఆశ్చర్యములను; శెయ్తు వైత్తి= చేసి ఉంచినావు; ఇవై= ఇవి; ఎన్నమయక్కుక్కళ్= ఏమి అనూహ్యవ్యాపారములు; అరుళాయ్= చెప్పుమా!.

వివ: ఓ శ్రియఃపతీ! చేతనాచేతనములకును జన్మజరామరణాదులకును, నియామకుడవైన నీవు నాయజ్ఞానాదులను రూపుమాపి నీ చరణరేణువుగా చేసికొనికూడ ఇంకను నన్నీ సంసారమందే యుంచినావు. ఇ దే మాశ్చర్యము.

6. మయక్కా వామననే మతియామ్ వణ్ణ మొన్టరుళాయ్,
అయర్ప్పాయ్ త్తేత్తముమా యళzలాయ్ క్కుళిరాయ్ వియవాయ్
వియప్పాయ్ వెన్టికళాయ్ వినైయాయ్ ప్పయనాయ్ పిన్నుమ్ నీ
తుయక్కా నీనిన్టవా ఱివై యెన్న తుయరజ్గళే.

టీక: మయక్కా= (బలిచక్రవర్తిని) భ్రమింపజేసిన; వామననే= వామనుడా!; మతియామ్వణ్ణమ్= (నిన్ను) తెలిసికొనువిధమును; ఒన్టు= ఒకటి; అరుళాయ్= అనుగ్రహింపుము; అయర్ప్పాయ్= మరపునకు నిర్వాహకుడవును; తేత్తముమాయ్= తెలివికి నిర్వాహకుడవును; అళzలాయ్= తాపమునకు నిర్వాహకుడవును; కుళిరాయ్= శీతమునకు నిర్వాహకుడవును; వియవాయ్= సర్వాశ్చర్యములకు నిర్వాహకుడవును; వున్టికళాయ్= జయములకు నిర్వాహకుడవును; వినైయాయ్= పుణ్యపాపములకు నిర్వాహకుడవును; పిన్నుమ్= మరియు; తుయక్కాయ్= దుఃఖమునకు నిర్వాహకుడవును నయి; నీ= నీవు; నిన్నవాఱు= ఉన్న ప్రకారములైన; ఇవై= ఇవి; ఎన్న= ఏమి; తయరజ్గళ్= దుఃఖకరవ్యాపారములు!.

వివ: ఓ స్వామీ! పుణ్యపాపములు, సుఖదుఃఖములు, స్మరణ విస్మరణములు, శీతోష్ణములు, జయాపజయములు. ఇవి మొదలగు ద్వంద్వములకు నిర్వాహకుడ వగు నిన్ను తెలిసికొనునట్లు నా పై దయచూపుము.

7. తుయరఙ్గళ్ శెయ్యుఙ్గణ్ణా శుడర్ నీణ్ ముడియా యరుళాయ్,
తుయరమ్ శెయ్ మాయఙ్గళాయ్ మతనాకి యుకవైకళాయ్,
తుయరమ్శెయ్ కామఙ్గళాయ్ త్తులై యాయ్నిలైయాయ్ నడైయాయ్
తుయరఙ్గళ్ శెయ్తువైత్తి యివై యెన్న శుణ్డాయఙ్గళే.

టీక: శుడర్= ఉజ్జ్వలమై; నీళ్= పొడ వగు; ముడియాయ్= కిరీటము గల; తుయరఙ్గళ్శెయ్యుమ్= దుఃఖములు కల్గించునట్టి; కణ్ణా= కృష్ణుడా; తుయరమ్శెయ్= దుఃఖకరమగు; మానఙ్గళామ్= దురభిమాననిర్వాహకుడవును; మతన్+అకి= మద గర్వములకు నిర్వాహకుడవును; ఉకవైకళాయ్= సంతోషములకు నిర్వాహకుడవును; తుయరమ్శెయ్= దుఃఖకర మగు; కామఙ్గళాయ్= శబ్దాదివిషయ నిర్వాహకుడవును; తులైయాయ్= ప్రమాణములకు నిర్వాహకుడవును; నడైయాయ్= నడకలకు నిర్వాహకుడవును నైన నీవు; తుయరఙ్గళ్= దుఃఖములను; శెయ్తువైత్తి= చేసిపెట్టినావు; ఇవై= ఇవి; ఎన్న= ఏమి (ఎట్టి) శుణ్డాయఙ్గళ్= లీలలు; అరుళాయ్= చెప్పుము.

వివ: ఓ శ్రియఃపతీ! నీకిరీటసౌందర్యము సేవించువారికి అయ్యో, సదా దీనినే సేవించుచుండు భాగ్యము మనకు లేదు గదా" అను దుఃఖము కలుగక మానదు గదా! జీవులకు దురభిమానముతోను, గర్వముతోను; సంతోషముతోను, శబ్దాదివిషయములతోను, ప్రమాణములతోను, స్థితితోను, గతితోను, బాధలనే కల్గించుట నీకెట్టి లీలయో నాకు తెలియుట లేదు. దయతో అసంగతి నాకు తెలియజెప్పి పుణ్యము కట్టుకొనుము.

8. ఎన్న శుణ్డాయఙ్గాళాయ్నిన్టిట్టా యెన్నై యాళుమ్ కణ్ణా,
ఇన్నతోర్ తన్మైయే యెన్టున్నై యావర్క్కుమ్ తేత్తరియైz
మున్నియ మూవులకు మవైయా యవత్తైప్పడైత్తు
పిన్నుముళ్ళాయ్ పుఱత్తా యివై యెన్న వియత్మైకళే.

టీక: ఎన్నై= నన్ను; ఆళుమ్= ఏలిన; కణ్ణా= శ్రీకృష్ణుడా!; ఎన్న= ఎట్టి; శుణ్డాయఙ్గళాయ్= లీలలు గలవాడవై; నిన్టిట్టాయ్= ఉన్నావు; ఇన్నకోర్తన్మైయే= ఇట్టి ఒక విధమగు స్వభావము గలవాడవు; ఎన్టు= అని; ఉన్నై= నన్ను; యావర్క్కుమ్= ఎట్టివారికిని; తేత్త= నిశ్చయించుటకు; అరియై= ఆశ్చర్యమగునట్లు; మున్నియ= అనాది యైన; మూవులకుమ్= మూడు లోకములకును; అవైయామ్= నిర్వాహకుడవై; అపత్తై= ఆ లోకములను; పడైత్తు= సృష్టించి; పిన్నుమ్= మరియు; ఉళ్ళాయ్= లోపలవ్యాపించి యున్నవాడవై; పుఱత్తాయ్= బాహ్యమందుగూడ నున్నావు; ఇవై= ఇవి; ఎన్న= ఏమి; ఇయత్మైకళ్= స్వభావములు.

వివ: స్వామీ! నీలీల లెట్టివో తెలియరాకున్నవి గదా! నీస్వభావ మిట్టిదని యెవరును నిర్వచింపజాలరు. లోకములను సృష్టించినవాడవు నీవే. లోపలను బైటను వ్యాపించియుండి వానిని రక్షించుచున్నవాడవు కూడ నీవే కదా!

9. ఎన్న వియత్మై కళాల్ ఎజ్ఞనే నిన్టిట్టా యెన్కణ్ణా,
తున్ను కరశరణ మ్ముతలాక వెల్లా వుఱుప్పుమ్,
ఉన్ను శువై యొళి యూఱొలి నాత్త ముత్తుమ్ నీయే,
ఉన్నై యుణర వుఱి లుల ప్పిల్లై నుణుక్కఙ్గళే.

టీక: ఎన్కణ్ణా!= నాకృష్ణుడా!; ఎన్న= ఎట్టి; ఇయత్మైకళాయ్= స్వభావములు గలవాడవై; ఎజ్ఞనేనిన్టిట్టాయ్= ఏ ప్రకారముగా నున్నావు, తున్ను= దట్ట మైన; కరశరణమ్= కరచరణాదులు, ముతలాక= మొదలగు; ఎల్లా= అన్ని; ఉఱుప్పుమ్= అవయములకును (ఇంద్రియములకును); ఉన్ను= అనుభవింపదగిన; శువై= రసము; ఒళి= రూపము; ఊఱు= స్పర్శ; ఒళి= శబ్దము; నాత్తముమ్= గంధము అను ఈ విషయములకు; నీయే= నీవే (నిర్వాహకుడవు); ఉన్నై= నిన్ను; ఉణర= తెలిసికొనుటకు; ఉరిల్= యత్నించినచో; నుణుక్కఙ్గళ్= (నీ) వైలక్షణ్యములకు; ఉలప్పు= అంతము; ఇల్లై= లేదు.

వివ: ఓ శ్రియఃపతీ! వాక్పాణిపాదపాయూపస్థ లనెడి కర్మేంద్రియముల చేతను, త్వక్చక్షుఃశ్రోత్రజిహ్వాఘ్రాణము లనెడిజ్ఞానేంద్రియములచేతను; ననుభవింపబడుచున్న శబ్దాది విషయములకు నిర్వాహకుడ వైన నీకంటె సూక్ష్మము మరొక వస్తువు లేదు.

10. ఇల్లై నుణుక్కజ్గళే యితనిల్ పిఱి తెన్నుమ్ వణ్ణమ్,
తొల్లై నన్నూలిల్ శొన్న వురువు మరువుమ్ నీయే,
అల్లి త్తుళాzయలజ్గ లణిమార్ ప ఎన్నచ్చుతనే,
వల్లతోర్ వణ్ణమ్ శొన్నాలతువే యునక్కామ్ వణ్ణమే.

టీక: అల్లి= తామరపూవులు చేర్చిన; తుళాzయ్+అలజ్గల్= తులసీ మాలికలచే; అణి= అలంకరింపబడిన; మార్ప= వక్షము గలవాడా!; ఎన్అచ్చుతనే= నాయచ్యుతుడా!; ఇతనిల్= ఇంతకంటె; పిఱితు= వేరొకపదార్థము; నుణుక్కజ్గళ్= సూక్ష్మమయినది; ఇల్లై= లేదు; ఎన్నుమ్= అని పల్కెడు; వణ్ణమ్= విధముగా; తొల్లై= అనాదియై; నల్= మంచి; నూలిల్= వేదమున; శొన్న= చెప్పబడిన; ఉరువుమ్= స్థూల మగు అచేతనములకును; అరువుమ్= సూక్ష్మ మగు జీవాత్మకును; నీయే= నీవే అంతర్యామి వై యున్నావు; వల్లతోర్= వణ్ణమ్= ఒక పద్ధతిని; శొన్నాల్= పల్కినచో; అతువే= అదియే; ఉనక్కు= నీకు; వణ్ణమ్+ఆమే= స్వభావ మగునా?

వివ: ఓ స్వామీ! స్థూలసూక్ష్మాకార మగు ఈజగత్తునకు నీవే అంతర్యామి వనియు నీకు మరొక యంతర్యామి లేదనియు వేదమందు చెప్పుచున్న నీ మహిమను ఎంత గొప్పవా రైనను కొంచెమే వర్ణింపగలరు. కాని పూర్ణముగా వివరింపలేరు.

విశే: ఇట నీ శ్లోకము ప్రసంగోచితము:

శ్లో॥ య ద్వా శ్రమావధి యథామతి వాప్యశక్తః
స్తౌమ్యేవ మేవ ఖలు తేఽ పి సదా స్తువంతః;

వేదా శ్చతుర్ముఖముఖాశ్చ మహార్ణవాంతః
కో మజ్జతో రణుకులాచలయో ర్విశేషః!

-స్తోత్రరత్నము

అశక్తుడనగు నేను శ్రమకలుగువరకు బుద్ధి కందినంతవరకు నిన్ను స్తుతింతును. వేదములు, బ్రహ్మాదులు మొదలగువారుకూడ ఇట్లే నిన్ను స్తుతింతురుగదా! నాకంటె వారెక్కువగ స్తుతింతురు గదా! యనిన పెద్దసముద్రమున పడినపుడు కులపర్వతమయినను పరమాణువయినను మునిగిపోవుట యనునది సమానమే గదా!

11. అమ్వణ్ణ మిన్న తెన్టెన్ఱఱివ తరియ వరియై
అమ్వణ్ణత్తాల్ కురుకూర్చ్చడకోప నఱి న్దురైత్త,
అమ్వణ్ణ వొణ్డమిళ్zక ళివై యాయిరత్తు ళిప్పత్తుమ్,
అమ్వణ్ణత్తా లురైప్పా రమైన్దార్ తమ క్కెన్జెక్కుమే,

టీక: ఇన్నతు= ఇట్టి; వణ్ణమ్= ఒక స్వభావము; ఆమ్= కలవాడు; ఎన్ఱు= అని; అరివతుఅరియ= తెలిసికొనలేని; అరియై= హరిని; ఆమ్+వణ్ణత్తాల్= యథార్థముగా; కురుకూర్+శడకోపన్= కురుకాపతిశఠకోపముని; అఱిన్దు= తెలిసికొని; ఉరైత్త= సాధించిన; వణ్ణమ్+ఆమ్= ఛందస్సులు గల; ఒణ్= సుందరమై; తమిళ్z కళ్= ద్రావిడరూపమగు; ఆయిరత్తుళ్= వేయిలోచేరిన; ఇప్పత్తుమ్= ఈపదిని; ఆమ్వణ్ణత్తాల్= తమ శక్త్యనుసారముగా; ఉరైప్పార్= అభ్యసించువారు; తమక్కు= తమకు; ఎన్జెక్కుమ్= ఎప్పటికిని; అమైన్దార్= అమరియుందురు. (కృతకృత్యు లగుదురు)

వివ: అపరిచ్ఛిన్న మహిమార్ణవు డగు సర్వేశ్వరునివిషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన యీపదిపాశురములను అనుసంధించువారు సర్వప్రకారముల చేతను కృతార్థులగుదురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

ఎన్నైక్కుమెన్నై

అవ: 'మీ యందింత భక్తితో నున్న నన్నింకను ఈసంసారమందుంచుట యేల' యని నమ్మాళ్వారు లడుగ సర్వేశ్వరుడు 'ఈ తిరువాయ్‌మొళి మీచేత పూర్తి చేయించుటకే' యెనెను. అప్పు డాళ్వారులు తమ కృతజ్ఞతను ఇట్లు తెలియజేసికొనుచున్నారు:

1. ఎన్నైక్కు మెన్నై యుయ్యక్కొణ్డు పోకియ
అన్నైక్క న్నైన్నై త్తన్నాక్కి యెన్నాల్‌తన్నై;
ఇన్తమిళ్zపాడియ వీశనై యాతియాయ్
నిన్ఱ వెన్‌శోతియై ఎన్‌శొల్లి నిఱ్పనో,

టీక: ఎన్నైక్కుమ్= సదా (ఉజ్జీవించునట్లు); పోకియ= నడచుచున్న; అన్నైక్కు+ అన్ఱు= ఆ యా కాలములందు; ఎన్నై= నన్ను; ఉయ్యక్కొణ్డు= ఉజ్జీవింపజేసికొని; ఎన్నై= నన్ను; తన్నాక్కి= తనవలె జ్ఞానవంతుని జేసి; ఎన్నాల్= నాచేత; తన్నై= తనవిషయముగా; ఇన్= మధురమై; తమిళ్z= ద్రవిడభాషారూపమగు ఈ తిరువాయ్‌మొళిని; పాడియ= పల్కించిన; ఈశనై= సర్వేశ్వరుడును; అతియాయ్+నిన్ఱ (నాకవితకు) కారణభూతుడును నగు; ఎన్‌శోతియై= నాజ్యోతిస్స్వరూపుడను అగు సర్వేశ్వరునిగూర్చి; ఎన్‌శొల్లి= ఏమి ప్రత్యుపకారముగా పల్కి; నిఱ్పన్= ధరించెదను.

వివ: జ్ఞానహీనుడనైన నన్ను కటాక్షించి జ్ఞానవంతుని జేసి నాచేత తనవిషయముగా "శ్రీముఖసూక్తి" "సహస్రగీతి" "శఠకోపవాక్సుధ" యను దివ్యనామాంతరములతో నొప్పారు నీ తిరువాయ్‌మొళిని నిర్మింపజేయించుచున్న సర్వేశ్వరునకు నేనేమి ప్రత్యుపకారము చేసెదను!

విశే: ఇట నీ పాశురము ప్రస్తావోచితము:

పా. వెన్దిఱల్ వీరరిల్ వీర రొప్పార్ వేతముఱై త్తిమైయోర్ వణఙ్గుమ్,
శెన్దమిళ్zపాడువా రామ్ వణఙ్గుమ్ తేవరివర్‌కొల్ తెరక్కమాట్టేన్,
వన్దు కుఱళురువాయ్ నిమిర్న్దు మావలి వేళ్వియిల్ మణ్ణళన్ద,
అన్దరర్‌పో న్దివరార్‌కో లెన్దవట్టపుయకరత్తే నెన్బారే.

–పెరియతిరుమొళి.

బ్రహ్మాదిదేవతలుగూడ వేదాధ్యయనము చేయుచు నాశ్రయించునట్టి మహావీరుడగు శ్రీరామచంద్రునివలె నున్నా డీస్వామి. అట్లుకాక శ్లాఘ్యములగు ద్రావిడప్రబంధములను పాడునట్టి ముదలాళ్వారులు ఆశ్రయించెడి వేంకటాచలపతియా ఈయన? మహాబలి యజ్ఞవాటికకు వామనుడైవచ్చి మూడడుగుల భూమిని దానము పట్టి త్రివిక్రముడై పెరిగి లోకముల నన్నింటిని కొలిచిన బ్రాహ్మణులవలె నున్న వీరెవరో యని ప్రశ్నింపగా 'నేను తిరువష్టభుజ కరమునే వేంచేసియున్న స్వామిని' అని సమాధానము చెప్పినారని తల్లులకు చెలికత్తెలకు పరకాలనాయకి సమాధానము చెప్పుచున్నది. (పరకాలనాయకి యన స్త్రీ భావము నారోపించు కొన్న తిరుమంగయాళ్వారులు వీరే. యీ పెరియతిరు మొళికర్త.)

2. ఎన్ శొల్లి నిఱ్పనెన్నిన్నుయి రిన్ఱొన్ఱాయ్,
ఎన్‌శొల్లాల్ యాన్‌శొన్న విన్‌కవి యెన్బిత్తు,
తన్‌శొల్లాల్ తాన్దన్నై క్కీర్తిత్త మాయన్, ఎన్
మున్ శొల్లుమ్ మూవురు వాముతల్వనే.

టీక: ఎన్+ఉయిర్= నామంచియాత్మ; ఇన్ఱు= ఇపుడు; ఒన్ఱాయ్= ఒక వస్తువై; ఎన్‌శొల్లాల్= నావాక్కుచేత; యాన్= నేను; శొన్న= చెప్పిన; ఇన్‌కవి= మధురమైన

కృతి; ఎన్బిత్తు= అని ప్రసిద్ధి చేయించి; తన్‌శొల్లాల్= తన సూక్తిచేత; తాన్= తాను; తన్నై= తనను; కీర్త్తి= ప్రతిపాదించిన; మాయన్= ఆశ్చర్యభూతుడును; ఎమ్= నాకు; మున్‌శొల్లుమ్= ముందు సంత చెప్పించు వాడును; మూ+ఉరువా= బ్రహ్మరుద్రాదులకు అంతర్యామియై; ముతల్వన్= (వారివ్యాపారములు) మొదలగు వానికి కారణమైన సర్వేశ్వరుని; ఎన్‌శొల్లి= ఏమిచెప్పి; నిఱ్పన్= ధరింతును!.

వివ: తనకటాక్షముచే నా యాత్మ నొకవస్తువుగా చేసి బ్రహ్మాదుల కంతర్యామియై సృష్ట్యాదులు చేసి ఆ వ్యాపారములు వారు చేసిరని ప్రసిద్ధి చేయించినట్లుగనే నాకు ముందు తాను పల్కి తర్వాత నాచే సంత చెప్పించి తానే నిర్మించిన ఈ తిరువాయ్‌మొళిని నేను రచించినట్లు ప్రసిద్ధి కల్గించిన యా మహోపకారికి తగిన ప్రత్యుపకారము నే నేమి చేయగలను?

3. ఆముతల్వ నివనెన్ఱు తత్తేత్తి, ఎన్
నాముత ల్వన్దు వుకున్దు నల్లిన్ కవి,
తూముతల్ పత్తర్‌క్కు త్తాన్‌తన్నై చ్చొన్న, ఎన్
వాయ్‌ముతలప్పనై యెన్ఱు మఱప్పనో.

టీక: ఇవన్= ఈ శ్రియఃపతియే; ముతల్వన్+ఆమ్= జగత్కారణ మైన వాడు, ఎన్ఱు= అని; తన్= తన విషయమైన; తేత్తి= తెలివిని (నాకు) ఇచ్చి; ఎన్= నాయొక్క; నా= నాలుకలో; ముతల్= ముందుగా; వన్దు= వచ్చి; పుకున్దు= ప్రవేశించి; నల్= సర్వలక్షణ సంపన్నమై; ఇన్= మధురమగు; కవి= కవితను (తిరువాయ్ మొళిని); తూ= పరిశుద్ధుడై; ముతల్= ప్రధానులగు; పత్తర్‌క్కు= భక్తులకు (భోగ్య మగునట్లు) తాన్= తాను; తన్నై= తనను; శొన్న= ప్రతిపాదించినవాడును; ఎన్‌వాయ్= నాకృతికి; ముతల్= కారణభూతుడును నైన; అప్పనై= స్వామిని; ఎన్ఱు= ఎప్పుడు (ఎట్లు!) మఱప్పన్= మరచెదను?

వివ: తానే నా జిహ్వను ప్రవేశించి భక్తిశిరోమణులు గానముచేసి యానందించునట్లు నాకు తిరువాయ్‌మొళిని ప్రసాదించి వీని యన్నింటికిని తానే కారణభూతుడను తెలివిని నా కిచ్చిన మహోపకారకుని ఇక నెన్నటికిని నేను మరువజాలను.

4. అప్పనై యెన్ఱు మఱప్ప నెన్నాకియే,
తప్పుత లిన్ఱి త్తనైక్కవి తాన్‌శొల్లి,
ఒప్పిలా త్తీవినై యేనై యుయ్యక్కొణ్డు,
శెప్పమే శెయ్‌తు తిరికిన్ఱ శీర్ కణ్డే.

టీక: ఎన్నాకియే= నన్ను (ఉపకరణముగా) చేసికొని; తప్పుతల్= తప్పు; ఇన్ఱి= లేకయే; తనై= తన విషయముగా; కవి= కవిత్వమును; తాన్= తానే; శొల్లి= చెప్పి; ఒప్పు+ఇలా= సాటి లేని; తీ= చెడ్డ; వినై యేనై= పాపముగల నన్ను ఉయ్యక్కొణ్డు= ఉజ్జీవింపజేసి; శెప్పమ్‌శెయ్‌తు= రక్షించి; తిరికిన్ఱ= ఉన్న; శీర్= స్వభావమును; కణ్డు= తెలిసికొని; అప్పనై= (నా) స్వామిని; ఎన్ఱు= ఎప్పుడు;(ఎట్లు) మఱప్పన్= మరచెదను?

వివ: నీచాతినీచుడనగు నన్ను స్వాధీనునిగా చేసికొని తానే యీ తిరువాయ్ మొళిని ప్రసాదించి నన్ను కృతార్థుని చేసిన సర్వేశ్వరుని నేను మరచుట యెన్నటికిని సంభవింపదు.

5. శీర్ కణ్డు కొణ్డు తిరున్దు నల్లిన్ కవి
నేర్ పడయాన్ శొల్లుమ్ నీర్మైయిలామైయిల్
ఏర్‌విలా వెన్నై త్తన్నాక్కి యెన్నాల్‌తన్నై
పార్ పర విన్‌కవి పాడుమ్ పరమరే.

టీక: శీర్= కల్యాణగుణములను; కణ్డుకొణ్డు= తెలిసికొని; తిరిన్దు= శిక్షితమై; నల్= లక్షణయుతమై; ఇన్ మధురమగు; కవి= కవిత్వమును; నేర్‌పడ= తగినట్లు; శొల్లుమ్= చెప్పుటకు; (తగిన) నీర్మై= (జ్ఞానాది) గుణములు; ఇలామైయిల్= లేనందున; ఏర్వు+ఇలా= అర్హతలేని; ఎన్నై= నన్ను; తన్నాక్కి= (ఆ సర్వేశ్వరుడు) తనలో

సమానముగాచేసి; ఎన్నాల్= నాచే; తన్నై= తన విషయమై; ఇన్= మధురమగు; కవి= కావ్యమును; పార్= భూలోక మంతయు; పరవి= వ్యాపించునట్లు; పాడుమ్= చెప్పించు కొన్న; పరమర్= పరమోత్తృష్టుడు.

వివ: భగవద్గుణగణముల నెరిగి వానికి తగినట్లుగ కావ్యము వ్రాయదగిన జ్ఞానము లేని నాకు అట్టి జ్ఞానము కల్గించి నాచేత నీ తిరువాయ్ మొళి పల్కించి ప్రసిద్ధి లోనికి తెచ్చినాడు సర్వేశ్వరుడు. వాని మహిమ యపారము గదా!.

విశే: దీని యనువాద మీ పద్యరత్నము:

ప. శీలరమన్ గ్రహించుటకు శిక్షితమున్ ససులక్షణంబు ర
మ్యాలపనంబునున్ భగవదర్హము నైన కవిత్వభంగికిన్
జాలని జ్ఞానహీను నను స్వప్రతిమాను నొనర్చినావచో
జాలము నుర్విపై బరచు చంద మొనర్చె నదెట్టి ప్రీతియో!"
-(శ్రీశఠకోప గీతామృతము).

6. ఇన్‌కవి పాడుమ్ పరమకవికళాల్,
తన్‌కవి తాన్‌తన్నై ప్పాడువియా తిన్దు,
నన్‌కు వన్దెన్నుడనాక్కి యెన్నాల్ తన్నై
వన్‌కవి పాడు మెన్‌వైకున్దనాతనే॥

టీక: ఇన్= మధురమగు; కవి= కవిత్వమును; పాడుమ్= పల్కుచున్న; పరమకవికళాల్= గొప్ప (వ్యాసాది) కవీశ్వరులచేత; తాన్= తాను; తన్‌కవి= తన విషయమగు కవిత్వముచే; తన్నై= తనను; పాడువియాతు= ప్రతిపాదించుకొనక; ఇన్దు= ఇపుడు; నన్గు= మంచిసంతోషముతో; వన్దు= వచ్చి; ఎన్‌ఉడనాక్కి= నన్నొకసాధనముగా తీసికొని; ఎన్‌వైకున్దనాతన్= ఆ వైకుంఠనాతుడు; ఎన్నాల్= నా చేతనే; తన్నై= తన విషయమై; నన్= గొప్ప; కవి= (తిరువాయ్ మొళి యను) కావ్యము; పాడుమ్= చేయించుచున్నాడు.

వివ: మంచివాక్కు కలిగిన మహాకవిచక్రవర్తులైన వ్యాసాదులుండగా వారి కీ ప్రబంధమును రచించు నవకాశ మీయక నాచే దీనిని రచింపజేసి తన్ను కృతార్థునిగా తలచిన సర్వేశ్వరుని సౌశీల్యము వాచామగోచరము గదా!

7. వైకున్దనాత నెన్ వల్వినై మాయ్‌న్దఱ,
శెయ్‌కున్దన్ తన్నై త్తన్నాక్కి యెన్నాల్‌తన్నై,
వైకున్ద నాక ప్పుకళz వణ్డీన్ కవి,
శెయ్‌కున్దన్దన్నై యెన్నాళ్ శిన్దిత్తార్వనో.

టీక: వైకున్దనాతన్= వైకుంఠనాథుడై; ఎన్= నా; వల్= చెడ్డ; వినై= పాపములను; మాయ్‌న్దఱ+శెయ్= నశింపజేయుచున్న; కున్దన్= విశుద్ధస్వభావము గలవాడై; ఎన్నై= నన్ను; తన్నాక్కి= తనతో సమముగా జేసికొని; వైకున్దనాక= తాను వైకుంఠ నాథుడగునట్లు; పుకళz= (నేను) పొగడుటకు వీలగునట్లు; ఎన్నాల్= నాచే; తన్నై= తనవిషయమై; వణ్= ఉదారమై; తీన్+కవి= సుందరమగు కవిత్వమును; శెయ్= చేయించిన; కున్దన్‌తన్నై= పరిశుద్ధ స్వభావముగల స్వామిని; ఎన్నాళ్= ఎన్నిదినములు; శిన్దిత్తు= ధ్యానించి; ఆర్వన్= తృప్తిచెందెదను!

వివ: నా మంగళాశాసనము చేతనే తన సమస్తైశ్వర్యమును సఫలముగా దలచి నాపాపములు పోగొట్టి నాచేత నీ తిరువాయ్‌మొళి చేయించిన శ్రీవైకుంఠనాథుని నేనెంతకాలము స్తోత్రము చేసినను అది వాని యుపకారమునకు తగిన ప్రత్యుపకారము గాదు.

8. ఆర్ వనో వాళిz యజ్జై యెమ్పిరాన్ పుకళ్z
పార్ విణ్ణీర్ ముత్తుమ్ కలన్దు పరుకిలమ్,
ఏర్ విలా వెన్నై త్తనాక్కి యెన్నాల్ తన్నై
శీర్ పెఱ విన్ కవిశొన్న తిఱత్తుక్కే.

టీక: ఏర్వు+ఇలా= యోగ్యత చాలని; ఎన్నై= నన్ను; తన్నాక్కి= తనతో సమానునిజేసి; ఎన్నాల్= నాచేత; శీర్= సౌశీల్యమును; పెఱ= పొందుటకు; తన్నై= తన విషయమై; ఇన్‌కవి= మధుర కవితను; శొన్న= చెప్పించుకొన్న; తిఱత్తుక్కు= విధమునకు; ఆళిz= సుదర్శనము దాల్చుటచే; ఆమ్= అందమైన; కై= శ్రీహస్తము గల; ఎమ్+పిరాన్= సర్వేశ్వరునియొక్క; పుకళ్z= కీర్తిని; పార్= భూలోకవాసుల యొక్కయు; విణ్= ఊర్ధ్వలోకవాసులయొక్కయు; ఏర్ముత్తుమ్= స్వభావమంతయు; కలన్దు= కలసి; పరుకినుమ్= అనుసంధించినను; ఆర్వనో= తృప్తుడనగుదునా?

వివ: నాచేత తనను పాడించుకొని దానిచే తాను సుశీలుడగుటకొఱకై జ్ఞానము కలిగించి ఈ తిరువాయ్‌మొళి చేయించిన సర్వేశ్వరుని సౌశీల్యమును నేను సమస్తభాగవతులయొక్క శక్తితో వారిని సహాయముగా జేసికొని స్తోత్రము చేసినను అది వాని యా సౌశీల్యమునకు సాటిరాదు.

9. తిఱత్తుక్కే తుప్ప రవా న్దిరుమాలిన్ శీర్,
ఇఱ ప్పెతిర్ కాలమ్ పరుకిలు మార్వనో,
మఱప్పిలా వెన్నై త్తన్నాక్కి యెన్నాల్‌తన్నై
ఉఱప్పల విన్‌కవిశొన్న వుతవిక్కే.

టీక: మఱప్పు+ఇలా= జ్ఞానము లేని; ఎన్నై= నన్ను; తన్నాక్కి= తనతో సమానముగా చేసి; ఎన్నాల్= నాచేత; తన్నై= తన విషయముగా; ఉఱ= తగునట్లు; పల= అనేకములై; ఇన్= ఇంపగు; కవి= పాశురములను; శొన్న= పలికించిన; ఉతవిక్కు= ఉపకారమునకు; తిఱత్తుక్కు= ఈ కార్యమునకు తగిన; తుప్పరవాన్= సామర్థ్యము గల; తిరుమాలిన్= శ్రియఃపతియొక్క; శీర్= కళ్యాణ గుణగుణములను; ఇఱప్పు= భూతకాలములందును; ఎతిర్‌కాలమ్= భవిష్యత్కాలములందును; పరుకిలుమ్= అనుసంధించినను; ఆర్వనో= తృప్తిపొందుదునా?

వివ: జ్ఞానహీనుడనగు నాకు జ్ఞానము కలిగించి తనవిషయమై నాచేత ఈ సహస్రగీతిని పలికించిన శ్రియఃపతికి ప్రత్యుపకారముగా వాని కల్యాణ గుణముల నెల్లకాలము నేననుసంధించినను ఆ యుపకారమున కదిచాలదు.

10. ఉతవి క్కైమ్మా ఱెన్నుయి రెన్నవు త్తెణ్ణిల్
అతువు మత్తాఙ్గవ న్దన్న తెన్నాల్‌తన్నై
ప్పతవియ విన్‌కవి పాడియ వప్పనుక్కు,
ఎతువు మొన్రు మిల్లై శెయ్‌వ తిఙ్గుమఙ్గే

టీక: ఉతవి= ఈ యుపకారమునకు; కైమ్మాఱు= ప్రత్యుపకారము; ఎన్‌ఉయిర్= నాయాత్మ; ఎన్న= అని యాలోచించినను; ఉత్తు= పరిశీలించి; ఎణ్ణిల్= చూచినచో; అన్రు= అపుడు; అతువుమ్= ఆ యాత్మయు; మత్తు= తక్కిన వస్తువులను; అవన్‌తన్నతు= దానిదే అయియుండెను; ఎన్నాల్= నాచే; తన్నై= తనవిషయమై; పతవియ= మృదువై; ఇన్= మధురమగు; కవి= పాశురములను; పాడియ= ప్రతిపాదింపజేసిన; అప్పనుక్కు= స్వామికి; శెయ్‌వతు= చేయదగినది; ఇఙ్గుమ్= ఈ లోకమునను; అఙ్గుమ్= పరమపదమునను; ఎతువుమ్= ఎంతమాత్రమయినను; ఒన్రుమ్= ఒకటియును; ఇల్లై= లేదు.

వివ: సర్వేశ్వరుడు చేసిన ఉపకారమునకు ప్రత్యుపకారముగా జ్ఞానానంద స్వరూపమై స్వయంప్రకాశమై విలక్షణమైన నాయాత్మను సమర్పించెదనని ఆలోచింపగా అదికూడ వానిదే అయియుండెను. కాన వానికి ఆ ఉపకారమునకు ప్రతిగా సమర్పింపదగిన వస్తువేదియును దొరకలేదు.

***11. ఇఙ్గు మఙ్గుమ్ తిరుమాలన్రి యిన్మై కణ్డు,**
అఙ్గనే వణ్ కురుకూర్ చ్చడకోపన్,
ఇఙ్గనే శొన్న వోరాయిర త్తిప్పత్తుమ్,
ఎఙ్గవే శొల్లిలు మిన్‌బమ్ పయక్కుమే.

టీక: ఇఙ్గుమ్= ఈలోకమునను; అఙ్గుమ్= పరలోకమునను; తిరుమాల్+అన్ఱి= శ్రియఃపతి తప్ప; ఇన్మై= (వేరొక ఉపాయము) లేని సంగతిని; కణ్డు= అనుసంధించి; అఙ్గనే= అదేవిధ మగు అనుసంధానముతో; వణ్= ఉదారులగు; కురుకూర్+ శడకోపన్= కురుకాపతిశఠకోపులు; ఇఙ్గనే= ఈయభిసంధి (ఉద్దేశ్యము)తో; శొన్న= పల్కిన; ఓరాయిరత్తు= ఒకవేయిలో; ఇప్పత్తుమ్= ఈపదిని; ఎఙ్గనే= ఎట్లు; శొల్లిలుమ్= అనుసంధించినను; ఇన్బమ్= మోక్షానందమును; పయక్కుమ్= కల్గించును.

వివ: ప్రాప్యప్రాపకములన్నియు శ్రియఃపతియేయని యెల్లప్పుడు ననుసంధించుచున్న యీపదిపాశురముల నేవిధముగా ననుసంధించినను వారు బ్రహ్మానందము ననుభవింతురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

ఇన్బమ్ పయక్కవెళిzల్

అవ: తమ అనర్ఘకృతి తిరువాయ్ మొళిని తిరువారన్విళలోని శ్రియఃపతికి విన్నవించి వాచాకైంకర్యము చేసికొనగోరుచున్నా రాళ్వారు లిందు:

***8. ఇన్బమ్ పయక్క వెళిzల్ మలర్**
మాతరుమ్ తాను మివ్వేళుzలకై,
ఇన్బమ్ పయక్క వినితుడన్ వీ
త్తిరున్దాళ్ కిన్ఱ నెఙ్గళ్ పిరాన్,
అన్బుత్తమర్ న్దుఱైకిన్ఱ
వణ్ పొళిzల్ శూళ్z తిరువాఱన్విళై,
అన్బుత్తమర్న్దు వలమ్ శెయ్తు
కైతొళుzమ్ నాళ్ కళు మాకుఙ్గొలో,

టీక: ఎళిzల్= అందము గల; మలర్ మారుతుమ్= పుష్పవాసిని శ్రీ దేవియు; తానుమ్= తానును; ఇన్బమ్పయక్క= సుఖము కలుగునట్లును; ఇ+ఏళుz+ఉలకై= ఈ సప్తలోకములకును; ఇన్బమ్= సుఖము; పయక్క= కలుగునట్లును; ఇనితు+ఉడన్= ప్రీతితో; వీత్తిరున్దు= వేంచేసియుండి; ఆళ్కిన్ఱ= (లోకములను) పరిపాలించుచున్న; ఎఙ్గళ్పిరాన్= మాస్వామి సర్వేశ్వరుడు; అన్బు+ఉత్తు= ప్రీతిగలవాడై; అమర్న్దు= అమరికతో; ఉఱైకిన్ఱ= నిత్యనివాసము చేయుచున్నదియు; అణి= అందమగు; పొళిల్= తోటలతో; శూల్z= పరివృతమును అగు; తిరువాఱన్విళై= అను దివ్యదేశమును; అన్బుత్తు= స్నేహించి; అమర్న్దు= అమరియుండి; వలమ్శెయ్తు= ప్రదక్షిణము చేసి; కైతొళుzమ్= అంజలితో సేవింపదగిన; నాళ్కళుమ్= దినములును; ఆకుఙ్గొల్= సంభవించునా!

వివ: సర్వలోకములు పాలించుచు శ్రీదేవితో గూడ నిరుపమానందముతో వేంచేసియున్న సర్వేశ్వరుడు ఇప్పుడు నా తిరువాయ్‌మొళిని వినుటకై తిరువారన్‌విళ క్షేత్రమునకు వేంచేసియున్నాడు. దానిని నేనెప్పుడు చేరి ప్రదక్షిణము చేసి సాష్టాంగదండప్రణామము చేసెదనో గదా!

2. ఆకుఙ్గొల్ ఐయ మొన్ట్రిన్ట్రి

యకలిడ ముత్తవుమ్ ఈరడియే,

ఆకుమ్ పరిశు నిమర్న్ద తిరు

క్కుఱళప్ప నమర్ న్దుఱైయుమ్,

మాకమ్ తికళ్zకొడి మాడఙ్గళ్

నీడు మతిళ్ తిరువాఱన్‌విళై,

మాకన్ద నీర్‌కొణ్డు తూవి

వలఞ్జెయ్‌తు కైతొళzక్కూడుఙ్గొలో.

టీక: ఒన్టు= ఒక; ఐయమ్= సంశయమును; ఇన్ట్రి= లేక; ఆకుమ్‌కొళ్= ఇది మాకు లభించునా; అకల్= విశాలమగు; ఇడమ్ ముత్తమ్= లోకములన్నియు; ఈర్+అడియే= రెండడుగులే; ఆకుమ్‌పరిశు= అగువిధముగా; నిమిర్న్ద= పెరిగిన; తిరు+కుఱళ్+అప్పన్= శ్రీవామనుడైన; అమర్న్దు= అమరి; ఉఱైయుమ్= వసించు; మా= విశాలమగు; కమ్= ఆకాశమున; తికళ్z= ప్రకాశించుచున్న; కొడి= ధ్వజములుగల; నెడు= ఉన్నతములగు; మాడఙ్గళ్= మేడలను; నీడు= పెరిగిన; మతిళ్= ప్రాకారమునుగలదియునగు; తిరువాఱన్‌విళై= ఆక్షేత్రమునకు; మా= మంచి; కన్దమ్= గంధము (వాసన)గల; నీర్= జలమును; కొణ్డు= కొనిపోయి; తూవి= చల్లి; వలమ్‌శెయ్‌తు= ప్రదక్షిణముచేసి; కైతొళz= ఆశ్రయించుట; కూడుఙ్గొల్= సంభవించునా?

వివ: సర్వలోకములను రెండడుగులతో కొలిచిన వామనుడు వచ్చి వేంచేసియున్న గృహప్రాకారాదులతో నిండిన దివ్యక్షేత్రము తిరువారన్‌విళ. దానిని చేరి సుగంధతీర్థమును చల్లి, ప్రదక్షిణము చేసి ఎపుడు ఆశ్రయింతునో కదా!

3. కూడుఙ్గొల్ వైకలుమ్

కోవిన్దనై మతుశూతనై క్కోళరియై,

ఆడుమ్ పఱవై మిశై క్కణ్డు

కైతొళుzతన్ట్రి యవ నుఱైయుమ్,

పాడుమ్ పెరు మ్పుకళ్z నాన్‌మఱై వేళ్వి యై

న్దా ఱఙ్గమ్ పన్ని నర్ వాళ్z

నీడు పొళిzల్ తిరువాఱన్‌విళై తొళz

వాయక్కుఙ్గొల్ నిచ్చలుమే.

టీక: వైకలుమ్= సర్వదా; కూడుఙ్గొల్= (ఇట్లు) సంభవించునా!; కోనిన్దనై= ఆశ్రితసులభుడును; మతుశూతనై= మధురాక్షస హంతయును; కోళ్+అరియై= తేజోవంతుడగు సింహమును అగుసర్వేశ్వరుని; ఆడుమ్ (అందముగా) నడచుచున్న; పఱవై మిశై= గరుత్మంతునిపై; కణ్డు= సేవించి; కై తొళుzతు= అంజలిచేసి; అన్ట్రి= అంతేగాక; అవన్= ఆయన; ఉఱైయుమ్= వసించునట్టిదియు; పెరుమ్= (వాని) గొప్పపుకళ్z= కల్యాణగుములను; పాడుమ్= ప్రతిపాదించునట్టిదియు; నాలుమఱై= చతుర్వేదములను; ఐన్దువేళ్వి= పంచమహాయజ్ఞములను; అఱు+అఙ్గమ్= షడంగములను; పన్నినర్= అభ్యసించువారు; వాళ్z= వేంచేసియున్నదియు; నీడు= గొప్ప; పొళిzల్= తోటలు గలదియునగు; తిరువాఱన్ విళై= ఆ ఊరును; తోళz= ఆశ్రయించునట్లు; నిచ్చలుమ్= నిత్యమును; వాయ్‌క్కుఙ్గొల్= సంభవించునా?

వివ: ఆశ్రితసులభత గల కృష్ణుడైనవాడును, మధుసూదనుడును, గరుడ వాహనారూఢుడును అగు సర్వేశ్వరునకును–ఋగ్యజుస్సామాథర్వణములను

చతుర్వేదములను, దేవపితృభూతమనుష్యబ్రహ్మ యజ్ఞము లను పంచమహాయజ్ఞములను, శిక్షావ్యాకరణచ్ఛందోనిరుక్త జ్యౌతిషకల్పములను షడంగములను అధ్యయనము చేయుచుండు శ్రీ వైష్ణవులకును– వాసస్థానమగు తిరువాఱన్విళను మన మెప్పుడు సేవించి కృతార్థులమగుదుమో కదా!.

4. వాయ్క్కుఙ్గొల్ నిచ్చలు మెప్పొళుzతుమ్
మన త్తీఙ్గు నినైక్క ప్పెఱ,
వాయ్క్కుమ్ కరుమ్బుమ్ పెరు ఞ్శెన్నెలుమ్
వయల్ శూళ్zతిరువాఱన్విళై,
వాయ్క్కుమ్ పెరుమ్పుకళ్z మూవులకీశన్
వడమతురై ప్పిఱన్ద,
వాయ్క్కుమ్ మణినిఱ క్కణ్ణపిరాన్తన్
మలరడిప్పోతు కళే.

టీక: వాయ్క్కుమ్= సమృద్ధిగా; కరుమ్బుమ్= చెఱకును; పెరుమ్= మంచి; శెమ్+నెలుమ్= ఎఱ్ఱని ధాన్యమును గల; పయల్= చేలచే; శూళ్z= చుట్టబడిన; తిరువారన్విళై= తిరువారన్విళలో వేంచేసినవాడును; వాయ్క్కుమ్= తగినంత; పెరుమ్= గొప్ప; పుకళ్z= కీర్తిగలవాడును; మూవులకు= ముదులోకములకు; ఈశన్= స్వామియును; పడమతురై= ఉత్తరమధురయందు; పిఱన్దాన్= అవతరించినవాడుమ్; వాయ్క్కుమ్= (ఆశ్రితుల కనుభవింప) యోగ్యమగు; మణినిఱమ్= నీలమణివంటికాంతిగల; కణ్ణపిరాన్తన్= శ్రీకృష్ణుని; మలర్= వికసించిన; అడి+పోతుకళ్= శ్రీపాదపద్మములను; ఈఙ్గు= ఇచ్చటనుండియే; మనత్తు= మదిలో; నిచ్చలుమ్= నిచ్చలును; ఎప్పొళుzతుమ్= ఎప్పటికిని; నినైక్క+పెఱ= ధ్యానించుట; వాయ్క్కుఙ్గొల్= సంభవించునా?

వివ: చెఱకుతోటలతోను వరిచేలతోను నిండినట్టి తిరువారన్విళలో వేంచేసియున్న త్రిలోకాధిపతియగు శ్రియఃపతిని మనమిచ్చటనేయుండి సర్వదా యెప్పుడనుభవింతుమో గదా!.

5. మలరడిప్పోతుక ళెన్నెఞ్జ
త్తెప్పొళుzతు మిరుత్తి వణఙ్గ,
పల రడియార్ మున్బరుళియ
పామ్బణై యప్ప సమర్ న్దుఱైయుమ్,
మలరిల్ మణి నెడుమాడఙ్గళ్
నీడు మతిళ్ తిరువాఱన్విళై,
ఉలకమలి పుకళ్zపాడనమ్
మేల్వినై యొన్ఱు నిల్లా కెడుమే.

టీక: మలర్= వికసించిన; అడి+పోతుకళ్= శ్రీపాదపద్మములను; ఎన్నెఞ్జత్తు= నామదిలో; ఎప్పొళు(ఝు)తుమ్= ఎప్పుడును; ఇరుత్తి= స్థాపించి; వణఙ్గ= ఆశ్రయించునట్లు; పలర్ అడియార్ మున్బు= అనేకవైష్ణవులముందు; అరుళియ= కృపచేసిన; పామ్బు+అణై= అనంతుడు శయ్యగా గల; అప్పన్= స్వామి; అమర్న్దు= అమరికతో; ఉఱైయుమ్= నివసించుచున్నదియు; మలరిల్= పుష్పములు గలదియు; మణి= రత్నమయమై; నెడు= ఉన్నతమగు; మాడమ్= భవనములును; నీడు= గొప్ప; మతిళ్= ప్రాకారములును గల; తిరువాఱన్విళై= అచటనుండు స్వామియొక్క; ఉలకుమ్= లోకములందు; మలి= నిండియున్న; పుకళ్z= దివ్యగుణములను; పాడ= పాడగా; నమ్+మేల్= మనమీదనున్న; నినై= పాములును; ఒన్ఱు= ఒకటియు; నిల్లా= నిలువక; కెడుమ్= నశించును.

వివ: తన శ్రీపాదములను సదా ధ్యానించునట్లు నన్ననుగ్రహించి మణిమయ ప్రాకారాదులతో నత్యంతభవ్యముగా నొప్పారియున్న తిరువారన్విళయందు

వేంచేసియున్న శ్రియఃపతియొక్క కల్యాణగుణముల ననుసంధించినచో మన కెట్టిపాపమును అంటదు సుడీ!

6. ఒన్ఱు నిల్లా కెడుమ్ ముత్తవుమ్ తీవినైయుళ్ళి
త్తొళుzమిన్ తొణ్డీర్
అన్ఱఞ్గమర్ వెన్ఱురుప్పిణి నఞ్గై
యణి నెఱు న్దోళ్ పుణర్ న్దాన్;
ఎన్ఱు మెప్పోతు మెన్నెఞ్ఞమ్ తుతిప్ప
వుళ్ళే యిరుక్కిన్ఱ పిరాన్;
నిన్ఱ వణితిరువాఱన్విళై యెన్నుమ్
నీణకర మతువే.

టీక: అన్ఱు= స్వయంవరసమయమున; అఞ్గు= అచ్చట; అమర్= యుద్ధమున; వెన్ఱు= (రుక్మిని) జయించి; ఉరుప్పిణినఞ్గైయై= రుక్మిణీభామను; ఆణి= సుందరమై; నెడుమ్= దీర్ఘమగు; తోళ్= భుజములను; పుణర్న్దాన్= సంశ్లేషించినవాడును; ఎన్ఱుమ్= ప్రతిదినమును; ఎప్పోతుమ్= సర్వదా; ఎన్+నెఞ్జమ్= నా మనస్సు; తుతిప్ప= స్తుతించునట్లు; ఉళ్ళే= నాలోపల; ఇరుక్కిన్ఱ= నివసించుచున్న; అణి= అందమైన; తిరువాఱన్విళై= అను; నీళ్నకరమతు= మహానగరమును; తొణ్డీర్= భక్తులారా; ఉళ్ళి= ధ్యానించి; తొళుzమిన్= ఆశ్రయింపుడు; తీ= చెడ్డ; వినై= పాపము; ఒన్ఱుమ్= ఒకటియు;(కొంచెమును) నిల్లా= నిలువదు; ముత్తవుమ్= మొత్తముగా; కెడుమ్= మొత్తముగా; కెడుమ్= నశించును.

వివ: స్వయంవరమున కేగి యచటి యుద్ధమున రుక్మిని జయించి రుక్మిణీదేవిని వివాహమాడి వచ్చి నా హృదయమున సదా నివసించియున్న సర్వేశ్వరుని నివాసమగు తిరువారన్విళమహానగరము నాశ్రయించినచో సమస్తపాపములును తొలగును. కనుక ఓ భాగవతోత్తములారా! ఆ స్వామిని తప్పక ఆశ్రయింపుడు.

7. నీణకర మతువే మలర్ చ్చోలైకళ్ శూళ్z
తిరువాఱన్విళై,
నీణకర త్తుఱైకిన్ఱ పిరాన్ నెడుమాల్ కణ్ణన్
విణ్ణవర్కోన్,
వాణపుర మ్బుక్కు ముక్కట్పిరానై త్తొలైయ
వెమ్బోర్కళ్ శెయ్తు,
వాణనై యాయిరన్తోళ్ తుణిత్తాన్ శరణన్ఱి
మత్తొన్ఱిలమే.

టీక: నీళ్నకరమ్= మహానగరమగు వైకుంఠము; అతువే= అతిరువారన్విళయే; మలర్= పూవులుగల; శోలైకళ్= తోటలచే; శూళ్z= చట్టబడిన; తిరువాఱన్విళై= అనెడి; నీళ్నకరత్తు= మహానగరమున; ఉఱైత్తు= నిత్యము నివసించు; పిరాన్= ఉపకారియు; నెడుమాల్= (ఆశ్రితులయెడ) గొప్పవ్యామోహము గలవాడును; కణ్ణన్= కృష్ణుడును; విణ్ణవర్కోన్= నిత్యసూరులకు స్వామియు; వాణపురమ్= బాణుని నగరమును; పుక్కు= ప్రవేశించి; ముక్కణ్పిరానై= ఈశ్వరుడను నహంకారము గల శివుడు; తొలైయ= ఓడునట్లు; వెమ్= తీవ్రమగు; పోర్కళ్= యుద్ధములు; శెయ్తు= చేసి; వాణనై= బాణుని; అయిరమ్తోళ్= వేయిభుజములను; తుణిత్తాన్= ఛేదించిన ఆ స్వామియే; శరణ్= (మనకు) శరణము; అన్ఱి= వానినితప్ప; మత్తు+ఒన్ఱు= వేరుపాయము; ఇలమ్= కలవారము కాదు.

వివ: తిరువారన్విళయే శ్రీవైకుంఠము. అట నవతరించిన స్వామియే బాణునితోపాటు శివుని గర్వభంగము గూడ చేసినవాడు. అట్టివాడు తప్ప మీకు మరొక శరణు లేదు.

8. అన్ఱి మత్తొన్ఱిలమ్ నిన్శరణే
యెన్ఱక లిరుమ్ పొయ్కైయిన్ వాయ్,

నిన్టుతన్ నీళ్ కళzలేత్తియ
వానై యిన్నెఞ్జిడర్ తీర్ త్తపిరాన్;
శెన్టజ్గిని తురైకిన్ట శెళుz మ్బొళిzల్ శూళ్z
తిరువాఱన్‌విళై;
ఒన్టి వలఞ్శెయ్య వొన్టుమో తీవినై యుళ్ళత్తిన్ శార్వల్లవే.

టీక: నిన్= నీ; శరణ్+అన్టి= శరణములు తప్ప; మత్తొన్టు= మరొక ఉపాయము; అన్టి= కలవారము కాము; ఎన్టు= అని; అకల్= విశాలమై; ఇరుమ్= అగాథమగు; పొయ్కైయిన్‌వాయ్= మరుగున; నిన్టు= ఉండి; తన్= తన; నీళ్= పొడవగు; కళ(జ)ల్= శ్రీచరణములను; ఏత్తియ= స్తుతించిన; అనైయిన్= గజేంద్రుని; నెఞ్జు+ఇడర్= మనః క్లేశమును; తీర్త్త= తీర్చిన; పిరాన్= స్వామి; శెన్టు= వెళ్ళి; అఙ్గు= అచట; ఇనితు= ప్రీతితో; శూళ్z= చుట్టబడిన; తిరువాఱన్‌విళై= ఆ నగరమును; ఒన్టి= పొంది; వలమ్= ప్రదక్షిణము; శెయ్య= చేయుట; ఒన్టుమో= సంభవించునా! (అప్పుడు) వినై= క్రూరపాపము; ఉళ్ళత్తిన్= మనస్సున; శార్వు= సంబంధము; అల్లవే= కలది కాదుగదా!

వివ: మడుగులో మొసలి తనపాదము పట్టుకొన్నపుడు గజేంద్రుడు నీ శ్రీ చరణములే యుపాయము. అని పల్కగా నపుడు వానిదుఃఖము తీర్చిన సర్వేశ్వరుడు వచ్చి వేంచేసియున్న తిరువారన్‌విళనగరమును ప్రదక్షిణము చేయుభాగ్యము కలవారి కేదుఃఖమును రాదు.

9. తీవినై యుళ్ళ త్తిన్ శార్వల్లవాకి
త్తెళి విశుమ్బేఱ లుత్తాళ్,
నావినుళ్ళు ముళ్ళత్తుళ్ళు
మమైన్దతొళిzలినుళ్ళుమ్‌నవిన్టు,

యావరుమ్ వన్దు వణఙ్గు మ్బొళిzల్
తిరువాఱన్‌విళై యతనై,
మేవి వలఞ్శెయ్తు కై తొళzక్కూడుఙ్గొ
లెన్ను మెన్‌శిన్దనైయే

టీక: తీవినై= చెడ్డపాపము; ఉళ్ళత్తిన్= హృదయమున; శార్వు+అల్ల+ఆకి= సంబంధము వదలికొని; తెళి= నిర్మలజ్ఞానప్రదమగు; విశుమ్బు= పరమపదము; ఏఱల్+ఉత్తాల్= పోయిచేరుట కుదిరినచో; ఎన్= నా; శిన్దనై= మనస్సు; యాపరుమ్= అందరును; వన్దు= వచ్చి; నావినుళ్ళుమ్= నాలుకచేతను; ఉళ్ళత్తినుళ్ళుమ్= మనస్సు చేతను; అమైన్ద= తగిన; తొళి(జి)లినుళ్ళుమ్= వ్యాపారములచేతను; నవిన్టు= పొంది (స్తుతించి) వణఙ్గుమ్= నమస్కరించు చున్నదియు; పొళిzల్= తోపులు గలదియు నగు; తిరువాఱన్‌విళైయతనై= అను దివ్యక్షేత్రమును; మేవి= అమరియుండి; వలమ్‌శెయ్‌తు= ప్రదక్షిణము చేసి; కైతొళz= ఆశ్రయింపగా; కూడుఙ్గొల్= సంభవించునా? ఎన్టుమ్= అని చింతించును.

వివ: నిత్యసూరులు సైతము వచ్చి త్రికరణశుద్ధిగా స్తుతించుచున్న తిరువారన్విళయును – సర్వపాపములును నశించినపిమ్మట పొందదగిన యప్రాకృతమగు పరమపదమును– ఇవి రెండును ఒకేసారి నాకు లభించినచో అప్పుడు నామనస్సు పరమపదమును వదలి తిరువారన్విళనే యాశించును.

10. శిన్దై మత్తొన్టిన్ తిఱత్త తల్లా త్తన్మై
తేవపిరా నఱియుమ్,
శిన్దైయినాల్ శెయ్‌వతా నఱియాతన
మాయఙ్గ ళొన్టు మిల్లై,
శిన్దైయినాల్ శొల్లినాల్ శెయ్‌కైయాల్

నిల త్తేవర్కుళుzవణఙ్గుమ్
శిన్దై మకిళ్z తిరువాఅన్విళై యుఱై
తీర్ త్తను క్కత్తపిన్నే.

టీక: శిన్దైయినాల్= మనస్సుచే; శొల్లినాల్= వాక్కుచే; శెయ్కైయాల్= కాయముచే; నిలత్తేవర్= భూదేవులగు బ్రాహ్మణులయొక్క; కుళుz= గుంపు; వణఙ్గుమ్= ఆశ్రయింపదగినదియు; శిన్దై= మనస్సును; మకిzళ్= సంతోషింపజేయునదియు నగు; తిరువాఅన్విళై= నగరమున; ఉఱై= నివసించు; తీర్తనుక్కు= తీర్థభూతుడగు స్వామికి; అత్తపిన్= శేషమయిన తర్వాత; శిన్దై= (నా) మనస్సుయొక్క; మత్తొన్ఱిన్= మఱొక వస్తువుపై; తిఱత్తతు+అల్లా= ఉద్దేశ్యములేని; తన్మై= స్వభావమును; తేవపిరాన్= సర్వేశ్వరుడు; అఱియుమ్= ఎరుగును; శిన్దైయినాల్= మనస్సుచే; శెయ్వతు= చేయబడిన; మాయఙ్గళ్= వంచనలు; తాన్= ఆ సర్వేశ్వరుడు; అఱియాతన= తెలిసికొన లేనివి; ఒన్ఱుమ్+ఒకటియు ఇల్లై= లేవు.

వివ: శ్రీవైష్ణవులు గోష్ఠిగా చేరి త్రికరణశుద్ధిగా కైంకర్యము చేయుచున్న తిరువారన్విళ యను దివ్యదేశమునకే నామనస్సు శేషభూతమయినది. మరొకదానిని తలవదు. ఇది యా స్వామిగూడ నెరుగును. నేను కోరని పరమపదము నాయన నా కీయడు.

11. తీర్ త్తను క్క త్తపిన్
మత్తోర్ శరణిల్లై యెన్ఱెణ్ణి
తీర్ త్తనుక్కే తీర్ త్త మన త్తన నాకి
చ్చెళుzఙ్గురుకూర్ చ్చడకోపన్ శొన్న
తీర్ త్తఙ్గళాయిరత్తుళ్ళివై
పత్తుమ్ వల్లార్కళై, తేవర్ వైకల్
తీర్ త్తఙ్గళే యెన్ఱు పూశిత్తు నల్కి
యురైప్పర్ తమ్తేవియర్క్కే

టీక: తీర్త్తనుక్కు= పావనుడగు స్వామికి; అత్తపిన్= శేషమైన తర్వాత; మత్తోర్= మరొక; శరణ్= ఉపాయము; ఇల్లై= లేదు; ఎన్ఱు= అని; ఎణ్ణి= ఎన్ని (తలంచి) తీర్త్తనుక్కే= ఆ పాపనునికే; తీర్ త్త= అర్పించిన; మనత్తనర్= మనస్సుగలవారు; అకి= అయి; శెళు(జు)మ్= అందమైన; కురుకూర్= కురుకాపతి; శడకోపన్= శఠకోపులు; శొన్న= పల్కిన; తీర్త్తఙ్గళ్= తీర్థస్వరూపములైన; అయిరత్తుళ్= వెయ్యిలో; ఇవైపత్తుమ్= ఈ పదియును; వల్లార్కళై= అభ్యసించినవారిని; తేవర్= నిత్యసూరులు; వైకల్= ప్రతిదినమును. తీర్త్తఙ్గళే= (వీరు) పావనులే; ఎన్ఱు= అని; పూశిత్తు= భూషించి; తమ్తేవియర్క్కు= తమదేవు(భార్య) లకు; ఉరైప్పర్= ఉపదేశింతురు.

వివ: సర్వేశ్వరునకు నేను శేష (దాసు) డను అని యన్నతర్వాత అతనికంటె మరొక శరణములేదని తలచి ఆయనకే తన మనస్సు నర్పించిన నమ్మాళ్వారులు ప్రసాదించిన దీ తీర్థభూతమగు మహాకావ్యగంగ. ఆ గంగలోని ఈ పదిపాశురము లను అభ్యసించి యవగాహించువారిని నిత్యసూరులు మిగుల భూషింతురు.

విశే: ఇట నీ పాశురభావము సుసంగతము:

పా. అఙ్ఞైయా లడి మూన్ఱు నీరేత్త
యనలర్ కొడు తొళుz తేత్త
కృఙ్ఞైపోతరక్కాళ్ నిమిర్
త్తరుళియ కణ్ణన్ వన్దురై కోయిల్
కొఙ్ఞైజ్ఞకోవై కాట్టవాయ్
కుముతఙ్గళ్ కాట్టుమాడతు మఙ్గళ్

మజ్జైమార్ ముకమ్ కాట్టిడు
నాజ్ఞార్ వణ్ పురుషోత్తమమే.

– పెరియతిరుమొళి

వామనవేషము దాల్చి మహాబలివద్ద మూడడుగుల నేలను దానము తీసికొని వెంటనే బ్రహ్మ పూజించునట్లును బ్రహ్మచే కడుగబడిన పాదమందలి గంగ ప్రవహించునట్లును బ్రహ్మలోకపర్యంతము తనపాదము చాచి కొలిచిన స్వామి సదా నివసించు దివ్యదేశము తిరువణ్ పురుషోత్తమము.(పూరీజగన్నాథక్షేత్రము) కొండగోగుమొగ్గలు స్త్రీల స్తనములవలెను, ఎఱ్ఱకలువపూలు వారియధరముల వలెను, పద్మములు వారిముఖములవలెను ప్రకాశించుచుండును. ఆ నగరవైభవము వాచామగోచరము సుడీ!

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

అష్టమ శతకము

శ్రీమతే రామానుజాయనమః

అష్టమ శతకము

మొదటి దశకము

తేవిమారావార్

అవ : సర్వేశ్వరు డాశ్రితపారతంత్ర్యము లేనివాడని ఆళ్వారులు తలప స్వామి అదికాదని కొన్ని నిదర్శనములు చూపెను. అపుడు వారు స్వామి గుణవిశేషముల నిట్లు అనుసంధించుచున్నారు -

***పా1. తేవిమా రావార్ తిరుమకళ్ పూమి యేవ**
మత్తమర రాట్ చెయ్వార్
మేవియ పులzకమ్ మూన్టవై యాట్చి
వేణ్డు వేణ్డురువమ్ నిన్నురువమ్,
పావియేన్తన్నై ్న యడుకిన్ల కమల
క్కణ్ణతోర్ పవళవాయ్మణియే,
ఆవియే యముతే యలైకడల్ కడైన్ద
పప్పనే కాణుమారరుళాయ్.

టీక: – తేవిమారావార్= నీపట్టమహిషులు; తిరుమకళ్= శ్రీదేవియు; పూమి= భూదేవియు; ఏవ= (నీవు) నియమింపగా; ఆళ్శెయ్వార్= నీకు కైంకర్యము చేయుదురు. మత్తు= వారితో సమానులగు; అమరర్= నిత్యసూరులు; మేవియ= అమరి యున్న; మూన్టు+అవై+ఉలకమ్= ఆ మూడు లోకములును; అట్చి= (నీచే) పరిపాలింపదగినవి. వేణ్డు వేణ్డురువమ్= (ఆయా సమయములకు) తగిన రూపములు; నిన్+ఉరువమ్= నీతిరుమేనులు; పావియేన్+తన్నై= పాపినగు నన్ను; అడుకిన్ట=

* నక్షత్రచిహ్నితములను రెండేసిమార్లు పఠింపవలెను.

బాధించుచున్న; కమలమ్+కణ్ణతు= పద్మనేత్రుడును; ఓర్= అందమైన; పవళమ్= పగడమువంటి; వాయ్= అధరము గలవాడు నైన; మణి= నీలమణివంటి దివ్య దేహము గలవాడా; ఆవియే= (నా) ప్రాణభూతుడా; అముతే= అమృతము వంటివాడా; అలైకడల్= అలలు సాగిచున్న సముద్రమును; కడైన్ద= చిలికిన. అప్పనే= స్వామీ. కాణుమారు= నిన్ను సేవించునట్లు. అరుళాయ్= కృప చేయుమా!

వివ:- నన్ను మోహింపజేయుచున్న దివ్యావయవ సౌందర్యముగల స్వామీ! నా కత్యంత భోగ్యుడవైన నీవు పురుషకారముచేయు శ్రీ భూనీళాదేవులతోను. నిత్యసూరులతో కూడియుండి గూడ నన్నింత వరకు రక్షింపకపోతివి. ఇకమీదనైనను నిన్ను సేవింప ననుగ్రహింపుము.

2. కాణుమా అరుళా యెన్ఱెన్ఱే కలజ్గి
క్కణ్ణనీ రలమర, వినై యేన్
పేణుమా ఱెల్లామ్ పేణి నిన్ పేయరే
పితత్తుమా అరు ళెన క్కన్దో,
కాణుమా అరుళాయ్ కాకుత్తా కణ్ణా
తొణ్డనేన్ కఱ్పకక్కనియే,
పేణువా రముతే పెరియ తణ్ పునల్ శూళ్z
పెరునిల మెడుత్త పేరాళా,

టీక:- కాణుమాఱు+అరుళాయ్= కృప చేయుమా? ఎన్ఱు+ఎన్ఱే= అని పలుమారు పలికి; కలజ్గి= వ్యాకులపడి; కణ్ణనీర్= కన్నీరు; అలమఱ= ప్రవహించునట్లు; వినైయేన్= పావినగు నేను; పేణుమ్+ఆఱు+ఎల్లామ్= ఆశింపదగిన అన్నివిధములచేతను. పేణి= ఆశపడి; నిన్ పెయరే= నీ తిరునామములనే; పితత్తుమాఱు= జల్పించునట్లు; ఎనక్కు= నాకు (నీవు చేసిన); అరుళ్= అనుగ్రహము; అన్దో= అయ్యో; కాకుత్తా= శ్రీరామా; కణ్ణా= శ్రీకృష్ణా; తొణ్డనేన్= చపలుడనగు నాకు;

కఱ్పకమ్+కనియే= కల్పవృక్షముయొక్క ఫలమువంటివాడా; పేణువార్= ఆశించువారికి; అముతే= అమృతము వంటివాడా; పెరియ= గొప్పదైై; తణ్= చల్లని; పునల్= జలముచే; శూళ్z= చుట్టబడిన; పెరు= గొప్ప; నిలమ్= భూమిని; ఎడుత్త= పైకెత్తిన; పేర్+ఆళా= మహాపురుషుడా; కాణుమాఱు= నిన్ను సేవించు నట్లు; అరుళాయ్= అనుగ్రహింపుమా.

వివ:- ఓ సర్వేశ్వరుడా! నే నిదివరలో నిన్ను సేవింపవలెనని యెన్ని విధములుగనో ఆశించినాను. నీ తిరునామములు చెప్పుచు కన్నీరు కార్చుటకు మాత్రమే నీవు నా కవకాశ మిచ్చినావు. ఇది నీవు నాపై చూపిన దయ. ఇకమీద నైనను నిన్ను సేవింప ననుగ్రహింపుము.

విశే:- నమ్మాళ్వారుల యీ విరహకాతరత వంటిదే గోపికలకు కృష్ణునియెడ గల విరహవేదన. కాని గోపికలకు కృష్ణుడు పొడచూపుట మాత్రము విశేషము.

ప. అని యిట్లంగన లంచితస్వరముతో నంకించుచున్ బాడుచున్
తను రావే యని చీరి యేడువ జగత్త్రాణుండు త్రైలోక్య
మోహనుడై మన్మథమన్మథుం డయి మనోజ్ఞాకారియై హారియై
ఘనపీతాంబర ధారియై పొడమెందత్కాంతా సమీపంబునన్.
-ఆంధ్ర మహాభాగవతము.

3. ఎడుత్త పేరాళన్ నన్దకోపన్ఱ
న్నిన్నుయిర్ చ్చిఱువనే, అశోతై
క్కడుత్త పేరిన్బ క్కులవిళ జ్కళితే
యడియనేన్ పెరియ వమ్మానే,
కడుతై పోరవు ణనుడ లిరుపిళవాక్కై
య్యుకిరాణ్డ వెజ్గడలే,

అడుత్త తోరురువా యిన్ఱు నీవారా
యెజ్ఞనమ్ తేఱువరు మరే.

టీక:– ఎడుత్త= (నిన్ను) ఎత్తుకొనిన. పేరాళన్= భాగ్యవంతుడగు. నన్దకోపన్తన్= గోపుడైన నందుని. ఇన్+ఉయిర్= మంచి ప్రాణభూతుడ వగు. శిఱువనే= చిన్నవాడా. అశోత్తైక్కు= యశోదా దేవికి; అడుత్త= (పుట్టకుండ) దక్కిన. పేర్+ ఇన్బమ్= గొప్ప యానందము నిచ్చువాడా; అడియనేన్= దాసునికి. పెరియ= పొందుటకశక్యమైన; అమ్మానే= ఓస్వామీ; పోర్= యుద్ధమున; కడుత్త= దురద గల; అవుణన్= హిరణ్యాసురుని (హిరణ్యకశిపుని); ఉడల్= శరీరమును; ఇరుపిళవా= రెండుబ్రద్ద లగునట్లు; కై= చేతియందలి ఉకిర్= గోళ్ళను; ఆణ్ద= రక్షించిన. ఎఙ్కడలే= నాసముద్రమా. ఇన్ఱు= ఇప్పుడు; అడుత్తతు= అపురూప మగు. ఓర్= ఒక. ఉరువు+ఆయ్= రూపము గలవాడవై; నీ= నీవు; వారాయ్= రాకున్నావు; ఉమర్= నీవారు (భక్తులు) ఎజ్ఞనమ్= ఎట్లు; తేరువర్= విశ్వసింతురు?

వివ:– స్వామీ! యశోదానందులకు నీవు మిక్కిలి సులభుడ వైనావు కదా! ప్రహ్లాదుడు నిన్నాశ్రయింపగా వాని తండ్రి హిరణ్యకశిపుని శరీరము నీవాడిగోళ్ళతో చీల్చివేసినావు గదా. ఇట్టి భక్తపరాధీనుడవగు నీవు నాకందకుండ నున్నచో తక్కిన భక్తులు నిన్నెట్లు నమ్ముదురు?

4. ఉమ రుకన్దుకన్ద వురువమ్ నిన్నురువ మాకి
యున్తన క్కన్బరానార్
అమరుక న్దమర్న్ద శెయ్కై యున్ మాయై
యఱి వొన్ఱుమ్ శఙ్గిప్పన్వినై యేన్
అమరతు పణ్ణి యకలిడమ్ పుడై శూ
ళzదు పడైయ విత్తవమ్మానే,
అమరర్కళముతే యశురర్ కళ్ నెఞ్జే
యెన్నుడై యారుయి రేయో

టీక:– అతు= అట్టి ప్రసిద్ధ మగు; అమర్= సమరమును పణ్ణి= చేసి; అకుల్= విశాలమగు; ఇడమ్+పుడై= భూమియంతయు; శూళz= వ్యాపించినదియు; అడు= బాధించునట్టిదియు అగు; పడై= సేనను; అవిత్త= నశింపజేసిన; అమ్మనే= స్వామీ; అమరర్ కళ్= అమరులకు; అముతే= అమృతము వంటివాడా; అశురర్ కళ్= అసురులకు; నెఞ్జే= విషయము వంటివాడా; ఎన్నుడైయ= నా యొక్క; ఆరుయిరేయో= పూర్ణప్రాణభూతుడా; ఉమర్= నీభక్తులు; ఉకన్దు+ఉకన్ద= మిక్కిలి యాదరించిన; ఉరువమ్= రూపము; ఉన్= నీకు; ఉరువమ్+ఆకి= దివ్యదేహమై; ఉన్తనక్కు= నీయందు; అన్బర్+ఆనార్+అమర్= ప్రీతి గలవారు; ఉకన్దు= సంతోషించి; అమర్న్ద= అనన్యప్రయోజనులై; శెయ్కై= చేయదగిన; ఉన్మాయై= నీఅద్భుత చేష్టావిషయ మగు; అఱివు= జ్ఞానమును; ఒన్ఱుమ్= ఒక్కదానిని మాత్రమే; వినైయేన్= పాపము గల నేను; శఙ్గిప్పన్= శంకించుచున్నాను.

వివ:– స్వామీ! విరోధులను మట్టు పెట్టి ఆశ్రితులను రక్షించి నాకు ప్రాణాధారక మయియున్న నీరూపచేష్టాదులు భక్తజనపరాధీనములని నేనిదివరలో నమ్మియుంటిని. కాని యిపుడు నాపాపాధిక్యముచే నాదుఃఖము నీవు పోగొట్టనందున నీకాగుణము లోపించినదేమోయని నాకు సందేహము కలుగుచున్నది.

5. ఆరుయి రేయో వకలిడముళzతుమ్
పడై త్తి దన్దు ఱుమిళ్zన్దళన్ద,
పేరుయి రేయో పెరియనీర్ పడై
త్తఙ్గుత్తైన్దతు కడైన్దడై త్తుడైత్త,
శీరియ రేయో మనిశర్క్కు త్తేవర్పోల
త్తేవర్క్కుమ్ తేవావో,

ఓరయిరేయో పులకజ్గట్ కెల్లా
మునై ్ననా నెజ్గువ న్దుఱుకో

టీక:– ఆర్+ఉయిరేయో= సంపూర్ణప్రాణభూతుడా!; అకల్= విశాలమగు; ఇడమ్ముళుzతుమ్= భూమి యంతయు; పడైత్తు= సృష్టించి; ఇడన్దు= విడదీసి; ఉణ్డు= మ్రింగి; ఉమిళ్=zన్దు= బయలు పరచి; అళన్ద= కొలిచిన; పేరుయిరే= గొప్పవాడా! పెరియనీర్= మహాజలమును; పడైత్తు= సృష్టించి; అఙ్గు= అచటనే ఉఱైన్దు= పవ్వళించి; అతు= ఆ సముద్రమును; కడైన్దు= చిలికి; అడైత్తు= (సేతువు) బంధించి; ఉడైత్త= (దానిని) తెగగొట్టిన; శీర్ఉయిరే= కల్యాణగుణసమృద్ధుడా; మనిశర్క్కు= మనుష్యులకు; తేవర్ పోల= దేవతలవలె; తేవర్క్కుమ్= దేవతలకును; తేవా= దేవత వైనవాడా; ఉలకఙ్గట్కు+ఎల్లామ్= లోకము లన్నిటికిని; ఓర్+ఉయిరే= ఒక యాత్మవైనవాడా; ఉన్నై= నిన్ను; నాన్= నేను; ఎఙ్గు= ఎచ్చట; వన్దు= వచ్చి; ఉఱుకో= పొందెదను.

వివ:– స్వామీ! సర్వజగత్ సృష్టి చేసినావు. పాతాళమున నున్న భూమిని పైకి తెచ్చినావు. ఆ భూమిని ప్రళయకాలమున నీకడుపులో పెట్టుకొని కాపాడినావు. సృష్టికాలమున దానిని బైట పెట్టినావు. వామనుడవై దానిని కొలిచినావు; క్షీరాబ్ధిని చిలికి దేవతలకు అమృతమిచ్చి రక్షించినావు. సీతాదేవికై సేతువు కట్టినావు. రాక్షసులు దానిని దాటి రాకుండుటకై పడగొట్టించినావు. ఇట్లాశ్రితులను రక్షించి వారికంతరాత్మవై కాపాడుచున్నావు. ఇట్టి నిన్ను నేనెందు వెదకి ఆశ్రయింపగలను! నీవే వచ్చి అనన్య శరణుడనగు నన్ను కాపాడుము.

6. ఎఙ్గు వన్దుఱుకో వెనై ్న యాళ్వానే
యేళzలకఙ్గళుమ్ నీయే,
ఆఙ్గవర్ క్కమైత్త తెయ్వముమ్ నీయే
యవత్తవై కరుమముమ్ నీయే,

పొఙ్గియ పుఱమ్బాల్ పొరుళు ళుళ వేలు
మవైయుమోర్ నీయిన్నే యానాల్
మఙ్గియ అరువాయ్ నేర్ప్పముమ్ నీయే
వాన్పుల నిఱన్దతుమ్ నీయే

టీక:– ఎనై ్న+ఆళ్వానే= నన్నేలినవాడా; ఏళ్z+ఉలకఙ్గళుమ్= సప్తలోకములకును; నీయే= నీవే నిర్వాహకుడవు గదా; ఆఙ్గు= ఆలోకములందు; అవర్క్కు= ఆప్రాణులకు (ఐశ్వర్య మిచ్చుటకై) అమైత్త= ఏర్పరచిన; తెయ్వముమ్= దేవతలకును; నీయే= నీవే నిర్వాహకుడవు గదా; అవత్తవై= వారి కారాధనలగు; కరుమముమ్= కర్మలును; నీవే నీవేర్పరచినవే; పొఙ్గియ= వృద్ధి పొంది; పుఱమ్బాల్= (అండమునకు) బైటనున్న; పొరుళ్= మహదాదితత్వములు; ఉళవేలుమ్= ఉన్నను; అవైయుమ్= ఆ వస్తువులకును; నీ= నీవే నిర్వాహకుడవు మఙ్గియ= (జగత్తు) నశింపగా; అరువాయ్= సూక్ష్మమగు; నేర్ప్పముమ్= అవ్యక్తతత్వమునకును; నీయే= నిర్వాహకుడవు నీవే; వాన్= (తన జ్ఞానముచే) వ్యాపించియున్న; పులన్+ఇరన్దతుమ్= చక్షురాదీంద్రియ జీవులకును; నీయే= నీవే నిర్వాహకుడవు; ఇన్నే+ఆనాల్= (నీవు) ఇట్లయినచో; నాన్= నేను; ఉనై్న= నిన్ను; ఎఙ్గు= ఎచటకి; వన్దు= వచ్చి; ఉఱుకో= పొందెదను.

వివ:– సప్తలోకములకును నీవే అంతరాత్మవు. సర్వప్రాణులకును ఐశ్వర్యము నిచ్చు దేవతలయెడ గూడ నీసామర్థ్యమే పని చేయును. సర్వతత్త్వములకును నీవే అధిపతివి. సర్వజీవులకును నీవే నిర్వాహకుడవు. ఇట్టి నిన్ను కేవలస్వప్రయత్నముచే ఎట్లు పొందగలను!

7. ఇఱన్దతుమ్ నీయే యెతిర్ న్దతుమ్ నీయే
నికళ్zవతోర్ నీయిన్నే యానాల్,
శిఱన్ద నిన్తన్మై యతు వితువుతు వె

స్తుతివొన్నుమ్ శజ్గిప్పన్ విన్నైయేన్,
కఱన్దపాల్ నెయ్యే నెయ్యినిన్ శువైయే
కడలిను ళముతమే అముతిల్
పిఱన్దవిన్ శువైయే, శువై యతుపయనే
పిన్నై తోళ్ మణన్ద పేరాయా.

టీక:– కఱన్ద= (అప్పుడు) పిండిన; పాల్= క్షీరమా; నెయ్యే= ఘృతమా; నెయ్యిన్= నేతిలోని; ఇన్= భోగ్యమగు; శువైయే= రసస్వరూపుడా! శువైయతు= అయారసములచే గలిగిన; పయనే= పురుషార్థస్వరూపుడా; పిన్నై= నప్పిన్నపిరాట్టియొక్క; తోళ్= భుజములతో; మణన్ద= సంశ్లేషించిన; పేరాయా= గొప్పగొల్లవాడా; ఇఱన్దతుమ్= భూతకాలవస్తువులను; నీయే= నీకు శరీరములే; ఎతిర్న్దతుమ్= భవిష్యత్కాల వస్తువులను; నీయే= నీరూపములే; నికళ్zవతు= వర్తమానకాలమం దున్నవి; నీయే= నీకు శేషములే; ఇన్నై యానాల్= ఇట్లయిన; అతు= దూరస్థములను; ఇతు= సమీపస్థములును; ఉతు= మధ్యస్థములను; శిఱన్ద= శ్లాఘ్యమగు; నిన్‌తన్మై= నీస్వభావములు; ఎన్ను= అను; అఱివు= ఒన్నుమ్= ఈజ్ఞానమును; నినైయేన్= పాపము గల; నేను; శజ్గిప్పన్= సందేహించుచున్నాను.

వివ:– స్వామీ! నీవు పాలవలె, నేతివలె, నేతిలోని సారమువలె సముద్రమున బుట్టిన అమృతమువలె పరమభోగ్య మయినవాడవు. నప్పిన్నపిరాట్టితో సదా నీవు సంశ్లేషించియుందువు. భూతభవిష్యద్వర్తమాన కాలములందున్న వస్తువులన్నియు నీయిచ్ఛాధీనములే. దూరమందు సమీపమందు ఉన్న వస్తువులన్నియు నీవే. అయినను నన్ను రక్షింపనందున నీవు సర్వశేషివగుదువో కావో యని నాకు సందేహము కల్గుచున్నది.

8. మణన్ద పేరాయా మాయత్తాల్ ముళుzతుమ్
వల్వినై యేనై యీర్ కిన్ద
కుణజ్గళై యుడైయా యశురర్ వన్జైయర్

కూత్తమే కొడియ పుళ్ళుయర్తాయ్,
పణజ్గళా యిరము ముడైయ పైన్నాకప్పళ్ళియాయ్
పాఱ్కడల్ శేర్‌ప్పా
వణజ్గుమా అఱియేన్ మనముమ్ వాశకముమ్
శెయ్‌కై యుమ్ యాను నీతానే.

టీక:– మాయత్తాల్= అభినివేశముచే; మణన్ద= (నప్పిన్నతో) సంశ్లేషించిన; పేరాయా= గొప్ప గొల్లవాడా; పల్= క్రూరమగు; వినై యేనై= పాపముగల నన్ను; ఈర్‌కిన్ద= బ్రద్దలు చేయుచున్న; ముళzతుమ్= సంపూర్ణములగు; కుణజ్గళై= కల్యాణగుణములు; ఉడైయాయ్= కలవాడా; పన్= బలిష్ఠమగు; కైయర్= చేతులు గల; అశురర్= అసురులకు; కూత్తమే= మృత్యువైనవాడా; కొడియ= (విరోధులకు) క్రూరుడగు; పుళ్= గరుడుని; ఉయిర్ త్తాయ్= ధ్వజముగా నెత్తినవాడా; పై= విశాల మగు; ఆయిరమ్= వేయి; పణజ్గళ్= ఫణములు; ఉడైయ= కలిగియున్న; నాకమ్= శేషుని; పళ్ళియాయ్= పడకగా గలవాడా. పాఱ్కడల్= పాలకడలిలో; శేర్‌ప్పా= పవళించినవాడా; మనముమ్= మనస్సును; వాశకముమ్= వాక్కును; శెయ్‌కై యుమ్= పని చేయు శరీరమును; యానుమ్= నేనును; నీతానే= (వీనికి) నీవే నిర్వాహకుడవు గదా; వణజ్గుమ్+ ఆఱు= నిన్నాశ్రయించు నుపాయములు; అఱియేన్= ఎరుగలేకున్నాను.

వివ:– నప్పిన్నపిరాట్టి నెడబాయని స్వామీ! నాపాపములను భస్మము చేయు సామర్థ్యము గలవాడా! గరుడధ్వజుడా! శేషశాయీ! రాక్షసులకు మృత్యుస్వరూపుడా! క్షీరాబ్ధిశయనా! నాత్రికరణములను నీయధీనములే యైయుండగా నిన్ను నేనెట్లు స్వతంత్రించి యాశ్రయింతును!

9. యాను నీతానే యావతో మెయ్యే
యరు నరకవైయుమ్ నీయానాల్,

వానుయ రిన్బ మెయ్‌తిలెన్ మత్తై
నరకమే యెయ్‌తిలె నెనిలుమ్,
యాను నీతానాయ్ తెళితొఱుమ్ నన్టు
మఞ్జువన్ నరకమ్ నానదైతల్,
వానుయరిన్బమ్ మన్ని వీ త్తిరున్దా
యురుళునిన్ తాళ్ కళై యెనక్కే.

టీక:- యానుమ్= నేనును; నీతానే= నీకు శేషభూతుడును; ఆవతు= అను నర్థము; మెయ్యే= యథార్థమే. అరు= క్రూర మేన; నరకవైయుమ్= నరకములును; నీయానాల్= నీవేయైనచో. వాన్= పరమపదమున; ఉయర్= వర్ధిల్లుచున్న. ఇన్బమ్= సుఖమును; ఎతియిల్= పొందినచో; ఎన్= ఏమి; (లాభము); మత్తై= తద్విలక్షణమగు; నరకమే= నరకమునే; ఎయ్‌తిల్= పొందినను; ఎన్= ఏమి (నష్టము); ఎనిలుమ్= అయినను; యానుమ్= నేనును; నీతానాయ్= నీకు శేషభూతుడనని; తెళితొఱుమ్= తెలిసికొనునపు దంతయు; నాన్= నేను. నరకమ్= నరకమును; అదైతల్= పొందుటయందు; నన్టుమ్= మిక్కిలి; అఞ్జువన్= భయపడుచున్నాను; వాన్= పరమపదమున; ఉయర్= వృద్ధిపొందుచున్న; ఇన్బమ్= సుఖమును; మన్ని= కలవాడవై; వీత్తిరున్దాయ్= వేంచేసియున్న వాడా; నిన్‌తాళ్‌కళై= నీ శ్రీపాదములను; ఎనక్కు నాకు; అరుళ్= కృపచేయుమా.

విశ:- స్వామీ! నేను సదా నీవాడనే. పరమపదము నరకము ఇవి రెండును నీ విభూతులే. సందేహము లేదు. కాన స్వర్గనరకములు రెండును నాకు సమానమే. అయినను సంసారమున నున్నంతకాలము నీవు నాకు శేషి వను జ్ఞానము కలుగదు. కాన నాకీ సంసారము తొలగించి పరమపదము ననుగ్రహింపుము.

10. తాళ్ కళై యెనక్కే తలైతలై చ్చిఱప్ప
త్తన్దపేరుతవి క్కైమ్మాఱా,

తోళ్‌కళై యార త్తళుzవి యెన్నుయిరై
యఱవిలై శెయ్‌త నన్‌శోతీ
తోళ్‌క ళాయిరత్తాయ్ ముడిక ళాయిరత్తాయ్
తుణైమలర్‌క్కణ్‌క ళాయిరత్తాయ్
తాళ్‌క ళాయిరత్తాయ్ పేర్‌క ళాయిరత్తాయ్
తమియనేన్ పెరియపప్పనే.

టీక:- జోతీ= జ్యోతిస్స్వరూపా!; తోళ్‌కళ్= భుజములు. ఆయిరత్తాయ్= వేయి కలవాడా! ముడికళ్= శిరస్సులు; ఆయిరత్తాయ్= వేయి కలవాడా! తుణై= చేరియున్న; మలర్= పువ్వుల వంటి. తాళ్‌కళ్= శ్రీచరణములు; ఆయిరత్తాయ్= వేయి కలవాడా; పేర్ కళ్= దివ్యనామములు; ఆయిరత్తాయ్= వేయి కలవాడా; తమియ నేన్= వంటరి నగు నాకు; పెరియ+అప్పనే= గొప్ప ఉపకారీ; తాళ్‌కళై= నీ శ్రీపాదములను; ఎనక్కే= నాకే. తలై+తలై= పైపైన; శిఱప్ప= నిండుగా; తన్ద= ఇచ్చిన= పేర్+ఉతవిక్కు= గొప్ప ఉపకారమునకు; కైమ్మాఱా= ప్రత్యుపకారముగా; ఎన్+ఉయిరై= నాయాత్మను; తోళ్‌కళై= భుజములను; ఆఱ= చక్కగా; తళుzవి= కౌగిలించుకొని; అఱవిలై= నీకే యగునట్లు; శెయ్‌తనన్= సమర్పించినాను.

విశే:- ఇట నీ శ్రుతిసూక్తి అనుసంధేయము :-

శ్రు. **సహస్రశీర్షాపురుషః; సహస్రాక్షః సహస్రపాత్;**
స భూమింవిశ్వతో వృత్వా, అత్యతిష్ఠ ద్దశాంగులమ్.

పరమపురుషుడు సహస్రశీర్షములు గలవాడు, సహస్రాక్షుడు, సహస్రపాదుడు. ఆయన భూమిని విశ్వతోముఖముగా వ్యాపించి ఎల్లయెడల తానే వెలుగొందియున్నాడు.

ఈ శ్లోకము గూడ సందర్భోచితమే :-

శ్లో. నమోస్త్వనంతాయ సహస్రమూర్తయే
సహస్రపాదాక్షిశిరోరుబాహవే,
సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే
సమస్రకోటీయుగ ధారిణేనమః.

*11. పా. పెరియవప్పనై ప్పిరయనప్పనై
యురుత్తిరనప్పనై మునివర్
క్కురియవప్పనై యమరరప్పనై
యులకుక్కోర్ తనియప్పన్ఱనై ౣ,
పెరియ వణ్ కురుకూర్ వణ్ శడకోపన్
పేణిన వాయిరత్తుళ్ళుమ్,
ఉరియ శొల్మాలై యివైయుమ్ పత్తివత్తా
లుయ్యలామ్ తొణ్డీర్ నఙ్గట్కే

టీక:– పెరియ+అప్పనై= గొప్ప స్వామియు; పిరమనప్పనై= బ్రహ్మకు తండ్రియు; ఉరుత్తిరన్+అప్పనై= రుద్రుని సృష్టించినవాడును; మునివర్క్కు= (సనకాది) మునులకు; ఉరియ+అప్పనై= దేవతలకు నిర్వాహకుడును; ఉలకుక్కు= లోకములకు; ఓర్తని= ఒక (అద్వితీయ మగు) అప్పన్తనై ౣ= నాయకు (డగుసర్వేశ్వరు)ని విషయముగా; పెరియ= గొప్ప; వణ్= సంపద గల; కురుకూర్= కురుకాధిపతియు; వణ్= ఉగారులును అగు; శడకోపన్= నమ్మాళ్వారులు; పేణిన= ఆసక్తితో పల్కిన; ఆయిరత్తుళ్ళుమ్= వెయ్యిలోను; ఉరియ= తగినట్టి; శొల్మాలై= వాఙ్మాలయగు; ఇవై= ఈపదిపాశుములను; పత్తి= భక్తితో; (పల్కినచో) ఇవత్తాల్= వీనితో; తొణ్డీర్= ఓ భక్తులారా; నఙ్గట్కు= మనము; ఉయ్యలామ్= ఉజ్జీవింపనగును.

వివ:– శ్రియఃపతి బ్రహ్మకుతండ్రి రుద్రుని సృష్టించినవాడు. సనకాదుల కారాధ్యుడు, సర్వదేవాధిపతి, సర్వలోకాధిపతి, అట్టి స్వామి విషయమై కురుకాధిపతి శఠకోపులు భక్తితో విన్నవించిన వేయి పాశురములను వాఙ్మాలలో ఈ పదిపాశురము లనుసంధించిన మనము తప్పక ఉజ్జీవనోపాయము పొందగలము.

ఆళ్వాZర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

నజ్గళ్వరివళై

అవ:- నా యందును, నా వస్తువులందును ఆశ తెగగోసికొన్నాను. కాన ఫల మనుగ్రహింపు మని యన్యాపదేశముగా ఆళ్వారులు సాధించుచున్నారు :-

*** 1. నజ్గళ్ వరివళై యాయజ్గాళో**
నమ్ముడై యేతలర్ మున్బు నాణి
నుజ్గట్కు యానొన్రు రైక్కుమాత్తమ్
నోక్కుకిన్రే నెజ్గుమ్ కాణమాట్టేన్
శజ్గమ్ శరిన్దన శాయిళzన్దేన్
తడములై పొన్నిఅమాయ్ త్తళర్న్దేన్
వెజ్గణ్ పఱవైయిన్ పాక నెజ్గోన్
వేజ్గడవాణనై వేణ్డిచ్చెన్రే

టీక:- వరి= సుందరమగు; వళై (కర) మలయములు గల; నజ్గళ్= మనయొక్క; ఆయజ్గాళో= చెలియలారా; నమ్ముడై= మనయొక్క; ఏతలర్= శత్రువులగు తల్లులయొక్క; మున్బు= ముందు; నాణి= నాయవస్థ చెప్పుటకు సిగ్గుపడి; నుజ్గట్కు= మీకు; యాన్= నేను; ఉరైక్కుమ్= చెప్పదగిన; ఒన్రు= ఒక; మాత్తమ్= మాటను; నోక్కుకిన్రేన్= పలుకుచున్నాను; ఎజ్గుమ్= ఏవిధముగను; కాణమాట్టేన్= తెలిసికొన లేకున్నాను; వెమ్కణ్= శత్రువులపై క్రూరదృష్టిగల; పఱవైయిన్= గరుత్మంతుని; పాకన్= నడపించు సారథియై ఎన్కోన్= మనస్వామి యగు; వేజ్గడవాణనై= వేంకటాచలపతిని; వేణ్డి= (సేవింప) వేడి (ఆశించి) శెన్రు= వెళ్ళి; శాయ్+ఇళzన్దేన్= చాయ (నాఅందము) పోగొట్టుకొంటిని; శజ్గమ్= శంఖవలయములు; శరిన్దన= జారిపోయినవి; తడమ్= విశాలములగు; ములై= స్తనములు; పొన్ నిఱమ్+ఆయ్+వివర్ణమై; తళర్న్దేన్= శిథిలమయినాను.

వివ:- ఓ సఖియలారా! గరుడవాహనుడగు వేంకటనాథుని సేవింపనపేక్షించి వాని దిగులుచేతనే చిక్కి సగ మైనాను. మాతల్లి యెదుట నాస్థితి సిగ్గుపడి చెప్పలేక మీకు గూడ చెప్పలేక చెప్పలేక చెప్పుచున్నాను.

2. వేణ్డిచ్చె న్రొన్రు పెఱుకిల్వారిల్
ఎన్నుడై త్తోళిzయర్ నుజ్గట్కేలుమ్,
ఈణ్డి తురైక్కుమ్బడియై యన్నో
కాణ్గిన్డిలే నిడరాట్టియేన్ నాన్,
కాణ్డకు తామరైక్కణ్ణన్ కళ్వన్
విణ్ణవర్కోన్ నజ్గళ్కోనై క్కణ్డాల్,
ఈణ్డియ శజ్గమ్ నిఱైవుమ్ కొళ్వాన్
ఎత్తనై కాల మిళైక్కిన్రేనే

టీక:- శెన్రు= పచ్చి; ఒన్రు= ఒక వరమును; వేణ్డి= వేడి; పెఱుకిల్వారిల్= పొందగిన వారిలో (ప్రధానులై) ఎన్నుడై= నాయొక్క; తోళిzయర్= చెలికత్తెలగు; నుజ్గట్కేలుమ్= మీకు గూడ; ఈణ్డు= ఇప్పుడు; ఇతు= ఈయవస్థను; ఉరైక్కుమ్ పడియై= చెప్పు విధమును; ఇడరాట్టియేన్= పాపము గల; నాన్= నేను; కాణ్గిన్డిలేన్= చూడజాలకున్నాను. అన్నో= అయ్యో; కాణ్తకు= చూడదగిన తామరై= పద్మము వంటి; కణన్= నేత్రములు గలవాడును; కళ్వన్= (నాగుణములను) అపహరించినవాడును; విణ్ణవర్ కోన్= దేవనాథుడును; నజ్గళ్ కోనై= మాస్వామియు నగు సర్వేశ్వరుని; కణ్డాల్= చూచినచో; ఈణ్డియ= (వానివద్ద) చేరియున్న; శజ్గుమ్= కంకణములను; నిఱైవుమ్= గుణపూర్తిని; కొళ్వాన్= తీసికొనుటకై; ఎత్తనైకాలమ్= ఎంత కాలముగా; ఇళైzక్కిన్రేన్= వాడిపోవుచున్నాను?

వివ:- నన్ను మీరేమి యాచించినను ఈయ దగినంత స్నేహము గల చెలులారా! మీకు నేను చెప్పదగిన దేమియు లేదు. సర్వేశ్వరుడు నాగుణము

లన్నియు నపహరించికొని పోయినాడు. ఆతని గాంచి నా గుణములు అడిగి తెచ్చుకొనవలె నని యెంత యత్నించినను కనిపించకున్నాడు.

3. కాలమిళైక్కిలల్లాల్ వినై యేన్
నానిళైక్కిన్ఱిలన్ కణ్డుకొళ్మిన్,
ఞాల మఱియ ప్పళిz శుమన్దేన్
నన్నుతలీ రిని నాణిత్తానెన్,
నీలమలర్ నెడుమ్ శోతి శూళ్zన్ద
నీణ్డ ముకిల్ వణ్ణన్ కణ్ణన్ కొణ్డ,
కోలవళై యొడుయామై కొళ్వాన్
ఎత్తనై కాలముమ్ కూడచ్చెన్ఱే

టీక:– నీలమ్= నల్లని; మలర్= వ్యాపించియున్న; నెడుమ్= గొప్ప; శోతి= తేజస్సుచే; శూళ్z= పరివృతుడగు; నీణ్డ= గొప్ప; ముకిల్ వణ్ణన్= మేఘమువంటి దేహము గల; కణ్ణన్= కృష్ణుడు; కొణ్డ= అపహరించిన; కోలమ్= అందమగు; వళై+ఒడు= కంకణములతో గూడ; మామై= సౌందర్యమును; కొళ్వాన్= తీసికొనుటకై; ఎత్తనై కాలముమ్= చిరకాలముగా; కూడ+శెన్ఱు= వెంట తిరిగి; ఞాలమ్= భూమి యంతయు; అఱియ= ఎరుగునట్లు; పళిz= నిందను; శుమన్దేన్= పొందితిని; నల్ నుతలీర్= ఓ సుందరముఖులారా; ఇని= ఇక; నాణిత్తాన్= సిగ్గు పడినను; ఎన్= ఏమి (లాభము) కాలమ్= కాలము; ఇళైక్కిల్+అల్లాల్= వెనుతీయునే కాని; వినైయేన్ నాన్= పాపినైన నేను; ఇళైక్కిన్ఱిలన్= వెనుదీయను; కణ్డుకొళ్మిన్= చూడుడు.

వివ:– ఓ నెచ్చెలులారా! నేను సర్వేశ్వరుని సేవించి మంచి స్థితి పొందవలెనని వాని వెంటబడి తిరిగి గొప్ప యపనింద కొని తెచ్చుకొన్నాను. ఇకమీకు సిగ్గుపడి యేమిలాభము? కాలమున్నంతవరకు నేను నా స్వామిని వదలుట యెంత మాత్రమును జరుగదు.

4. కూడ చ్చెన్ఱేనినియెన్ కొడుక్కే
కోల్వళై నెఞ్జత్తుడక్క మెల్లామ్,
పాడ త్తొళిzయ విళzన్దు వైకల్
పల్వళై యార్ మున్ పరి శళిzన్దేన్,
మాడక్కొడి మతిళ్ తెన్‌కుళన్దై
వణ్ కుడపాల్ నిన్ఱ మాయక్కూత్తన్
ఆడల్ పఱవై యుయర్ త్త వెల్ పోర్
ఆళిzవలవనై యాతరి త్తే

టీక:– మాడమ్= మేడలను; కొడి= ధ్వజము (జెండా)లను; మతిళ్= ప్రాకారములను (కలిగిన) తెన్= సుందర మగు. కుళన్దై= తిరుక్కుళంద (కుంభకోణము) లో; వణ్= అందమగు; కుడపాల్= పశ్చిమభాగమున; నిన్ఱ= వేంచేసియున్నవాడును; మాయ+కూత్తన్= ఆశ్చర్యకర సుందరనృత్యము గలవాడును; ఆడల్= అందమగు గమనమును గల; పఱవై= గరుత్మంతుని చేత; ఉయర్త్త= మోయబడిన వాడును; పోర్= యుద్ధమున; వెల్= జయము కల్గించుచున్న; ఆళిz= చక్రమును; వలవన్= దక్షిణహస్తమున గల శ్రియఃపతిని; ఆతరిత్తు= ఆదరించి (పొగడి) కూడ+శెన్ఱేన్= అతనితో వెళ్ళినాను. కోల్= అందమగు; వళై= కంకణము; నెఞ్జమ్= మనస్సు; తుడక్కమ్+ఎల్లామ్= ఇవి మొదలగు వాని నన్నిటిని. పాడు+అత్తు= నాప్రక్క లేకుండ; ఒళిzయ= నశించునట్లు; ఇళ(జ)న్దు= పోగొట్టుకొని; వైకల్= ప్రతిదినమును; వల్= వివిధములగు; వళైయార్మున్= కంకణములు గల స్త్రీలముందు; పరిశు= (నా) స్వభావమును; అళిzన్దేన్= పోగొట్టుకొన్నాను; ఇని= ఇకమీద; ఎన్= ఏమి; కొడుక్కేన్= ఇచ్చెదను.

వివ:– కుంభకోణము మంచి భవనములతో ప్రాకారములతో నలంకృతమగు దివ్యనగరి. గరుడధ్వజుడగు శ్రీమహావిష్ణువు శత్రునాశకమగు

సుదర్శనమును చేత బట్టి భక్తాభీష్టప్రదుడై అచట విరాజిల్లి యుండును. ఆయనను సేవింప నాశపడి ఆయన వెంటబడి పోయి మనస్సు మొదలగు వాని నన్నిటిని పోగొట్టుకొంటిని. చక్కని కరకంకణములు దాల్చిన స్త్రీలముందు సిగ్గుపడవలసిన దాన నైతిని. ఇక నాకు పోగొట్టుకొనదగిన దేమియు లేదు.

5. ఆళిzవలవలై యాతరిప్పు
మాజ్గవన్ నమ్మిల్ వరవు మెల్లామ్,
తోళిzయర్ కాళ్ నమ్ముడై యమేతాన్
శొల్లువతో విజ్గరియతుతాన్,
ఊళిzతో ఊూళిz యొరువ నాక
నన్గుణర్ వార్క్కు ముణరలాకా,
శూళzలుడైయ శుడర్కొ ళాతి
త్తొల్లైయఞ్జోతి నినైక్కుజ్గాలే

టీక:– తోళిzయర్ కాళ్= ఓ చెలులారా! నినైక్కుజ్గాల్= విచారించినచో! నన్గ= చక్కగా; ఉణర్వార్క్కుమ్= తెలిసికొనదగిన వారికిని! ఊళిzతోఱ్+ఊళిz= కాలమంతయు (ధ్యానించినను) ఒరువన్+ఆక= ఇట్టి స్వభావము గలవాడని; ఉణరల్+ఆకా= తెలిసికొనుట కసాధ్యుడును; శూళzల్+ఉడై= మంచి ఉపాయము గలవాడును; శుడర్కొళ్= తేజస్సు మొదలగు గుణములు గలవాడును; ఆతి= జగదాదియు; తొల్లై= అనాదియై; అమ్= సుందరమగు; శోతి= తేజోమయవిగ్రహుడును; ఆళిzవలవనై= సుదర్శనాలంకృత దక్షిణహస్తుడుననగు స్వామిని; ఆతరిప్పుమ్= ఆశ్రయించుటయు; ఆజ్గు= అప్పుడు. అవన్= ఆయన; నమ్మిల్= మరవద్దకు; వరవుమ్= వచ్చుటయు; ఎల్లామ్= ఇవి యన్నియు; నమ్ముడైయమేతాన్= మనవశములోని వేనా? ఇజ్గు= ఈవిషయమున; శొల్లువతోతాన్= చెప్పుటయైనను; ఆరితు= కష్టము.

వివ:– జ్ఞానాధికులకు గూడ ధ్యానింప నశక్యమగు మహిమ గలవాడు సర్వేశ్వరుడు. వానిని మన మాశ్రయించుటయు, వాడు మనలనుకనికరించుటయు, అనాదిసిద్ధములుగాన వాని నిప్పుడు వదలుట అసాధ్యము. ఇవి యేమియు విమర్శింపక మీరు వానిని నిందించుట యనుచితము.

6. తొల్లై యఞ్జోతి నినైక్కుజ్గా లెన్
శొల్లళవ న్టిమైయోర్ తమక్కుమ్.
ఎల్లై యిలాతన కూళ్zప్పుచ్చెయ్యుమ్
అత్తిఱమ్ నిఱ్క వెమ్మామై కొణ్డాన్
అల్లి మలర్ త్తణ్డుళాzయుమ్ తారాన్
ఆర్క్కిడుకో విని ప్పూశల్ శొల్లీర్,
వల్లి వళవయల్ శూళ్zకుడన్దై
మామలర్ క్కణ్ వళర్కిన్ట మాలే

టీక:– నినైక్కుజ్గాల్= ఆలోచించినచో; వల్లి= పూలతీగలు గల తోటలను; వయల్= పంటచేలును; శూళ్z= చుట్టుకొనిన; కుడన్దై= కుంభకోణమున; మా= శ్లాఘ్యమగు; మలర్= పుష్పమువంటి; కణ్= కన్నులు; వళర్కిన్టానే= మూసికొని (పవ్వళించి) యున్నవాడును. తొల్లైయై= అనాదియై; అమ్= అందమైన; శోతి= తేజోమయవిగ్రహుడుననగు స్వామి. ఎన్శొల్లు+అళవు+అన్టు= నామాటకు అణగువాడు కాడు (అపరిచ్ఛిన్నుడు). ఇమైయోర్తమక్కుమ్= దేవతలకు గూడ; ఎల్లై+ఇలాతన= అంతము లేని; కూళ్zప్పు= సందేహములను; శెయ్యుమ్= కల్గించును; అల్లి= పూలు గల; మలర్= వికసించిన; తణ్= చల్లని; తుళాzయుమ్= తులసిని గూడ తారాన్= ఇవ్వడు; ఇని= ఇక మీద; ఆర్క్కు= ఎవరి ముందు; పూశల్+ఇడుకో= (నా దుఃఖములు చెప్పుకొని) ఆక్రోశించెదను.

వివ:– తానెంత దుర్లభుడయినను నాకు తనయం దాశ కల్గించి నా యందము దొంగలించి తన తులసీమాలను గూడ నాకీయక బాధించుచున్నాడు సర్వేశ్వరుడు. అట్టివానిని వదలి మరొకరివద్దకు వెళ్ళి నాదుఃఖగాథ లెట్లు వివరించుకొనగలను?

7. మాలరి కేవవన్ నారణన్
శీమాతనన్ కోవిన్దన్ వైకున్ద వెన్టెన్టు,
ఓలమిడ వెన్నై ప్పణ్ణి విట్టి
ట్టొన్టు మురువుమ్ శువడుమ్ కాట్టాన్,
ఏలమలర్ క్కుళzలన్నై మీర్కాళ్
ఎన్నుడై త్తొళిzయర్ కాళెన్ శెయ్కేన్,
కాలమ్ పల శెన్టుమ్ కాణ్బతాణై
యుజ్గళో డెజ్గళిడై యిల్లైయే.

టీక:– మాల్= (అశ్రిత) వ్యాముగ్ధుడు; అరి= (పాప) హారి; కేశవన్= ప్రశస్తకేశవంతుడు; నారణన్= నారాయణుడు (సర్వశేషి) శీమాతవన్= శ్రీమాధవుడు; కోవిన్దన్= గోవిందుడు (సర్వసులభుడు) ఎన్టు+ఎన్టు= అని పలుమరు పలికి; ఓలమ్+ఇడ= ఘోషించునట్లు; ఎన్నై= నన్ను; పణ్ణి= చేసి; విట్టు= విడిచి; ఇట్టు= ఇడి (పడవేసి) ఒన్టుమ్= ఒక విధముగా; ఉరువుమ్= తిరుమేనును; శువడుమ్= (ఒక) గుర్తును; కాట్టాన్= చూపించకుండ నున్నాడు; ఏలమ్= ఏలకి కాయవలె పరిమళించుచున్న; మలర్= పూవులతో నలంకరింపబడిన కుళzల్= కొప్పులు గల; అన్నైమీర్ కాళ్= తల్లులారా; ఎన్నుడై+తోళిzయర్కాళ్= నాసకియలారా; ఎన్= ఏమి; శెయ్కేన్= చేసెదను; పలకాలమ్= అనేకకాలములు (చాలాకాలము) శెన్టుమ్= గడచినను. కాణ్బతు= సేవించుట (తప్పదు). ఆణై= (ఇది) ఆన (నిజము) ఉజ్గళ్+ఓడు= మీతో గూడ; ఎజ్గుళ్+ఇడై= మాకు. సంబంధము ఇల్లై= లేదు.

వివ:– ఓ బంధువులారా! "సర్వేశ్వరుని గుణములందు మగ్నమైయున్న నీవు వానిని చూచుట కష్టము. ఆ యాశ వదలము" అని మీరు చెప్పెడి మాట వినను. నే నెంతకాలమయినను వానిని చూడక మానను. ఇక మీతో మాకేమియు సంబంధము లేదు. వెళ్ళుడు.

8. ఇడై యిల్లై యాన్వళర్త కిళికాళ్
పూవైకళ్ కాళ్ కుయిల్ కాళ్ మయిల్ కాళ్
ఉడైయ వెమ్మామైయుమ్ శజ్గుమ్ నెఞ్జు
మొన్టు మొళిzయ వొట్టాతు కొణ్డాన్,
అడైయుమ్ వైకున్దముమ్ పాఱ్కడలు
మఞ్జన వెఱ్పు మవై నణియ,
కడైయఱ ప్పాశజ్గళ్ విట్టపినై్న
యన్ఱి యవనవై కాణ్కొడానే

టీక:– యాన్= నేను; వళర్త్త= పెంచిన; కాళికాళ్= చిలుకలారా; పూవైకళ్కాళ్= ఓ చిన్న చిలుకలారా! కుయిల్కాళ్= కోకిల లారా; మయిల్కాళ్= నెమలులారా; ఇడై= (నాతో మీకు) సంబంధము; ఇల్లై= లేదు; నమ్+ఉడైయ= మాయొక్క; మామైయుమ్= సౌందర్యమును; శజ్గుమ్= కంకణములును; నెఞ్జుమ్= మనస్సును; ఒన్టుమ్= ఒకటియు; ఒళిzయ= తప్పక; ఒట్టాతు= (కొంచెము గూడ) వదలక; కొణ్డాన్= అపహరించెను; అడైయుమ్= (వాడు) చేరియున్న; వైకున్దమ్= వైకుంఠమును; పాఱ్కడలుమ్= క్షీరసారమును; అఞ్జన= వెఱ్పుమ్= అంజనాచలమును (తిరుపతియును) అయిన; అవై= అవి; నణియ= సమీపించియున్నవి; పాశజ్గుళ్= (సంసార) పాశము (బంధము) కడై+అఱ= వాసనతో; విట్టపినై్న+అన్ఱి= విడిచిన తర్వాతనే కాని; అవన్= వాడు; అవై= వానిని; కాణ్కొడానే= చూడనీయడు.

వివ:– ఓ చిలుకలారా! ఓకోకిలలారా! ఓనెమళులారా! సర్వేశ్వరుడు నా వస్తువుల నేమియు మిగులనీయకపోగా నామనస్సుగూడ దోచుకొన్నాడు.

వాడు వేంచేసియున్న పరమపదము మొదలగు దివ్యదేశములు నాకనుభవింప సిద్ధముగా నున్నవి. అయినను నాకితరవిషయములం దాశ నశించిన తర్వాతనే వానిని నాకీయదలచియున్నాడు. ఇక మనకేమియు సంబంధము లేదు. కాన నావద్దనుండి వెడలి పొండు.

9. కాణ్ కొడుప్పా నల్లనార్క్కుమ్
తన్నై క్కై శెయప్పాల తోర్ మాయన్దన్నాల్
మాణ్ కురళ్ కోల వడివు కాట్టి
మణ్ణుమ్ విణ్ణుమ్ నిఱైయ మలర్న్ద,
శేణ్ శుదర్ త్తోళ్కళ్ పల తళైzత్త
తేవపిరా ఱ్కన్నిఱైవి నోడు,
నాణ్ కొడుత్తే నినియెన్ కొడుక్కే
నెన్నుడై నన్నుతల్ నఙ్గైమీర్కాళ్

టీక:- ఆర్క్కుమ్= ఎవరికిని; (ఎంత జ్ఞానవంతులకును) తన్నై= తనను; కాణ్కొడుప్పాన్+అల్లన్= చూడనీయడు. కై= చేతులతో; శెయ్= చేయదగిన వానిని; అప్పలతు= అతిక్రమించినదై; ఓర్= అద్వితీయమై; కోలమ్= సుందరమైన; మాణ్కురళ్వడివు= మన బ్రహ్మచారి వేషమును; మాయమ్తన్నాల్= వంచనచేసి; కాట్టి= చూపి; మణ్ణుమ్= భూలోకమును; విణ్ణుమ్= ఆకాశమును; నిఱైయ= నిండునట్లు; మలర్న్ద= పెరిగినవా డైన; శేణ్= ఉన్నతములై; శుదర్= ఉజ్జ్వలము లైన; పల్తోళ్కళ్= అనేకభుజములను; తఙైత్త= సంపూర్ణముగా గల; తేవపిరాఱ్కు= దేవాధిదేవునకు; ఎన్నిఱవు+ఇన్+ఓడు= నాగుణపూర్తితోగూడ; నాణ్= లజ్జను; కొడుత్తేన్= ఇచ్చినాను; ఎన్నుడై= నాబంధువులై; నల్+నుతల్= సుందరములగు నుదురులుగల; నఙ్గైమీర్కాళ్= ఓయింతులారా; ఇని= ఇకమీద; ఎన్= ఏమి; కొడుక్కేన్= ఇచ్చెదను.

వివ:- ఓ యమ్మలారా! వామనుడై వంచనతో మహాబలినుండి మూడడుగుల భూమిని పరిగ్రహించి దేవతల కిచ్చినపుడు స్వామి త్రివిక్రముడైనాడు కదా! తదవతారసౌందర్యనిమగ్ననై నాగుణము లన్నిటిని పోగొట్టుకొన్నాను. ఇకమీద పోగొట్టుకొనదగిన వస్తువేదియు నాకు మిగుల లేదు సుడీ!

10. ఎన్నుడై నన్నుతల్ నఙ్గైమీర్ కాళ్
యాని నిచ్చెయ్వ తెనెన్నెఞ్జై న్,
నిన్నిడై యేనల్లే నెన్టునీఙ్గి
నేమియుమ్ శఙ్గు మీరుకైక్కొణ్డు,
పన్నెడుమ్ శూళ్z శుదర్ నాయిత్తోడు
పాల్ మతి యేన్దియోర్ కోలనీల,
నన్నెడుమ్ కున్ఱమ్ వరువ తొప్పాన్
నాణ్ మలర్ ప్పాత మడైన్దతువే,

టీక:- ఎన్నుడై= నాబంధువులై; నల్నుతల్= సుందరముఖులగు; నఙ్గైమీర్కాళ్= ఓభామలారా; ఎన్నెఞ్జు= నామనస్సు; నిన్+ఇడైయేన్+అల్లేన్= నీవద్ద నుండదగినదానను కాను; ఎన్టు= అని; ఎన్నై= నన్ను; నీఙ్గి= వదలి; నేమియుమ్= సుదర్శనమును; శఙ్గమ్= పాంచజన్యమును; ఇరుకై= ఇరు కరములచే; కొణ్డు= కైకొని; పల్= అనేకములై; నెడుమ్= బహుదూరము; శూళ్z= వ్యాపించుచున్న; శుదర్= కిరణములు గల; నాయిత్తోడు= సూర్యునితోగూడ; పాల్= పాలవలె; తెల్లని; మతి= చంద్రుని; ఏన్ది= దాల్చి; ఓర్= అద్వితీయమై; కోలమ్= సుందరమై; నీలమ్= శ్యామలమై; నల్=మిక్కిలి; నెడుమ్= ఉన్నత మగు; కన్ఱమ్= కొండ; వరువతు+ఒప్పాన్= వచ్చుచున్నట్లున్న (సర్వేశ్వరుని) నాళ్= సద్యోవికసిత మగు; మలర్= పద్మము వంటి; పాతమ్= శ్రీపాదములను; అడైవతు= పొందినది; యాన్= నేను; ఇని= ఇక; ఎన్= ఏమి; శెయ్వతు= చేయగలను.

వివ:– ఓ తల్లులారా! చంద్రసూర్యులను దాల్చిన నీలపర్వతము వలె శంఖచక్రధరుడై విరాజిల్లుచున్న శ్రియఃపతిని కన్నుల కరవు తీర సేవించి ఇక నీవద్ద నుండనని నాతో తెగతెంపులు చేసికొని నామనస్సు వాని శ్రీపాదములయందే లగ్నమై పోయినది. ఇక మీమాట విను నవకాశము బొత్తిగా లేదు.

*** 11. పాత మడై వతన్ పాశత్తాలే**
మత్తవన్ పాశజ్గళ్ ముత్త విట్టు,
కోతిల్ పుకళ్zక్కణ్ణన్నడిమేల్
వణ్ కురుకూర్ చ్చడకోపన్ శొన్న,
తీతి లన్దాతి యోరాయిరత్తు
ళ్ళివైయు మోర్ పత్తిశై యొదుమ్ వల్లార్,
ఆతు మోర్ తీతిల రాకి
యిజ్గు మజ్గు మెల్లా మమైవార్కళ్ తామే.

టీక:– పాతమ్= శ్రీపాదములను; అద్దైవతన్= పొందవలెనని; పాశత్తాలే= ఆశచే; మత్త= మిగిలిన; వన్= క్రూరములగు; పాశజ్గళ్= సంగములను; ముత్త= సంపూర్ణముగా; విట్టు= విడచి; కోతు+ ఇల్= అసారము (మచ్చ) లేని; పుకళ్z= కీర్తి గల; కణ్ణన్తన్= శ్రీకృష్ణుని; అడిమేల్= శ్రీపాదవిషయముగా; వణ్= సుందరమగు; కురుకూర్= కురుకకు ప్రభువగు; శడకోపన్= పరాంకుశులను నమ్మాళ్వారులు; శొన్న= పలికిన; తీతు =దోషము; ఇల్= లేనివై; అన్దాతి= అంతాది (ముక్తపదగ్రస్త) రూపములై; ఓర్= సాటిలేని; ఆయిరత్తుళ్= వేయిలో; ఓర్= విలక్షణము లగు; ఇవై= ఈ; పత్తుమ్= పదిని; వల్లార్= నేర్చుకొన్నవారు; ఆతు= ఏవిధముగను; ఓర్= ఒక; తీతుమ్= దోషమును; ఇలర్+ఆకి= లేనివారై; ఇజ్గుమ్= ఈ లోకమునను; అజ్గుమ్= మోక్షనుందును; ఎల్లామ్+అమైవార్కళ్= పూర్ణులై యుందురు.

వివ:– సంసారము వదలి భగవద్విషయపరులై నమ్మాళ్వారులు శ్రియఃపతి విషయముగా ప్రసాదించిన యీపది పాశురముల నభ్యసించువారు ఇహపరములం దేకొరతయు లేక పూర్ణులై యుందురు.

విశే:– ఇట నీశ్లోకము ప్రసంగోచితము :–

శ్లో॥ ప్రాయశః పాపకారిత్వాత్ మృత్యో ర్రుద్విజతే జనః
కృతకృత్యాః ప్రతీక్ష్యంతే మృత్యుం ప్రియమి వాతిథిమ్.

పాపకార్యములు చేసిన జనులు మృత్యువుకు భయపడుదురు. కాని కృతకృత్యులగు మానవులు మృత్యువును ప్రియాతిథిని వలె సంతోషముతో నాహ్వానింతురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

అజ్గుమిజ్గుమ్‌వానవర్

అవ:– అవతారమూర్తియై లీలావిభూతిలో విరాజిల్లుచున్న సర్వేశ్వరునికి మంగళాశాసనము చేయువారు లేరేయని ముందు చింతించి స్వామితోపాటే నిత్య ముక్తులు ఆ పనికే యవతరించిరని తలచి ఆళ్వారులు నిశ్చింతులగుచున్నారు:–

***1. అజ్గుమిజ్గుమ్ వానవర్ తానవర్ యావరుమ్**
ఎజ్గు మినైయై యెన్టునై ౣ యఱియకిలా తలత్తి,
అజ్గుమ్ శేరుమ్ పూమకళ్ మణ్ మకళాయ్‌మకళ్,
శజ్గుశక్కరక్కై యవనెన్బర్ శరణమే

టీక:– అజ్గుమ్= ఊర్ధ్వలోకములందును; ఇజ్గుమ్= భూలోకముననను; ఎజ్గుమ్= పాతాళాదిలోకములం దంతటను; వానవర్= దేవతలును; దానవర్= రాక్షసులును; యావరుమ్= తక్కిన మనుష్యాదులును; ఉనై ౣ= నిన్ను; ఇనైయై= ఇట్టి సుకుమారుడు; ఎన్టు= అని; అఱియకిలాతు= తెలిసికొన లేక; అలత్తి= (నీజ్ఞానశక్త్యాదులు)కీర్తించి; తిరుమకళ్= శ్రీదేవియు; మణ్ మకళ్= భూదేవియు; ఆయ్‌మకళ్= నీళాదేవియు; శేరుమ్= చేరియున్న; అజ్గుమ్= దివ్యశరీరముతో; శజ్గుశక్కరమ్= శంఖచక్రములను; కైయవన్= శ్రీహస్తమున దాల్చిన స్వామి; శరణమ్= రక్షకుడు; ఎన్బర్= అందురు.

వివ:– ఓ స్వామీ! దేవమనుష్యాదు లందరును తమ యిష్టప్రాప్త్యుపాయములు వెదకుచుందురు. "సర్వేశ్వరుడు మనలను రక్షించు శక్తిగలవాడు. వానిపత్నులు శ్రీభూనీళలు మనకు పురుషకారము చేయువారు. మన విరోధి నిరసనమునకు తగిన శంఖచక్రములు వానివద్ద గలవు" అని వారు పలుకుదురేగాని నీ సౌకుమార్యమునకు మంగళాశాసనము చేయరు.

2. శరణ మాకియ నాన్మఱై నూల్‌కుళుమ్ శారాతే
మరణమ్ తోత్తమ్ వాన్పిణిమూ ప్పెన్టివై మాయ్‌త్తోమ్,
కరణప్పల్ పడై పత్తఱ వోడుమ్ కనలాళిz,
అరణ త్తిణ్‌పడై యేన్దియ వీశఱ్కాళాయే.

టీక:– శరణమ్+ఆకియ= (ఐశ్వర్యప్రాప్తికి) ఉపాయములు చెప్పు; నాల్‌మఱై= నాల్గు వేదములను; నూల్‌మఱై= నాల్గు వేదములను; నాల్‌కళుమ్= శాస్త్రములందలి (ఐశ్వర్యాదులను); శారాతే= గ్రహింపక; కరణమ్= ఉపకరణములు గల; పల్= చాల; పడై= సేవలు; పత్తు+అఱ= నిశ్శేషముగా; ఓడమ్= పరుగెత్తునట్లు; కనల్= ప్రజ్వలించుచున్న; అరణ్= రక్షకమగు; ఆళి= చక్రము అను; తిణ్= దృఢమగు; పడై= ఆయుధమును; ఏన్దియ= ధరించిన; ఈశఱ్కు= సర్వేశ్వరునకు; ఆళాయ్= దాసులమై; మరణమ్= మరణమును; తోత్తమ్= జన్మమును; వాన్‌పిణి= గొప్పవ్యాధిని; మూప్పు= వార్ధకమును; ఎన్టు+ఇవై= అను వీనిని; మాయ్‌త్తోమ్= మాపుకొంటిమి.

వివ:– వేదోక్తస్వర్గాదిక్షుద్రపురుషార్థములు వదలి సర్వేశ్వరు నాశ్రయించిన కైవల్యార్థులారా! మీరు కూడ జన్మజరామరణాదులు పోగొట్టుకొని ఆత్మానుభవ మను కేవలస్వార్థమున తత్పరులైతిరి గాని సర్వేశ్వరుని సౌకుమార్యమునకు మంగళాశాసనము చేయలేకపోతిరి గదా!

3. ఆళుమళా రాళిzయుమ్ శజ్గుమ్ శుమప్పార్ తామ్,
వాళుమ్ విల్లుజ్గొణ్డు పిన్‌శెల్వార్ మత్తిల్లై,
తాళుమ్ తోళుమ్ కైకళై యార త్తొళZక్కాణేన్,
నాళుమ్ నాళుమ్ నాడువ నడియేన్ ఞాలత్తే,

టీక:– ఞాలత్తు= భూలోకమున; ఆళుమ్= కైంకర్యపరులను గూడ; ఆళార్= కలవారు కారు; ఆళిzయుమ్= చక్రమును; శజ్గుమ్= శంఖమును; తామ్= తామే; శుమప్పార్= ధరింతురు; వాళుమ్= నందకమును; విల్లుమ్= శార్ఙ్గమును; కొణ్డు=

(తీసి) కొని; పిన్ శెల్వార్= (నిన్ను) వెన్నంటువారు; మత్తు= వేరెవరును; ఇల్లై= లేరు; తాళుమ్= శ్రీపాదములును; తోళుమ్= భుజములను; కైకళై= (నా) చేతులతో; ఆర= పూర్ణముగా; తొళz= ఆశ్రయించునట్లు; కాణేన్= వారిని సేవింపక యున్నాను; అడియేన్= దాసుడనగు చేను; నాళుమ్‌నాళుమ్= ప్రతిదినమును; నాడువన్= వెదకుచున్నాను.

వివ:– శ్రియఃపతి ఈ భువిపై నవతరించినపుడు నిత్యసూరులు వాని సౌశీల్యము ననుభవించుచుండిరి. సంసారులు తమ గృహకృత్యవ్యగ్రులైరి. తన కైంకర్యమున కెవరును లభింపనందున స్వామి తానే తన శంఖచక్రాదిపరికరములను మోసుకొని విచ్చేసెను. నేను మంగళాశాసనము చేయుద మనుకొన్నాను. కాని నాకు సేవ సాయింపనే లేదు.

విశే:– శ్రియఃపతిస్థితి అశోకవనిలో శ్రీరామచంద్రునికై పరితపించుచున్న సీతాదేవిని పోలియుండెను. ఆ శ్లోకమిది :–

శ్లో. సారాక్షసీమధ్యగతా చ భీరు
ర్వాగ్భి ర్భృశం రావణతర్జితా చ;
కాంతారమధ్యేవిజనే విసృష్టా
బాలేవ కన్యా విలలాప సీతా.

– శ్రీమద్రామాయణము

రాక్షసస్త్రీపరివేష్టితయై భీరురాలైన సీతాదేవి రావణతర్జితయై కాంతారమున నేకాంతమున వదలబడిన బాలికవలె మిక్కిలి విలపించెను.

4. ఞాలమ్ పోనక మ్పత్తి యోర్ ముత్తా వురువాకి,
ఆలమ్ పేరిలై యన్నవశమ్ శెయ్యు మమ్మానే,
కాలమ్ పేర్వతోర్ కారిరు ఊళిz యొత్తుళతాల్ ఉన్
కోలమ్ కారెళిzల్ కాణ లుత్తాళుzమ్ కొడియేత్కే

టీక:– ఓర్= సాటిలేని; ముత్తా+ఉరువవు+ఆకి= ముగ్ధశిశువై; ఞాలమ్= జగత్తును; పోనకమ్= భోజనముగా; పత్తి= ఆరగించి; పేర్= వికసించుచున్న; ఆలమ్+ఇలై= వటదళమున; అన్నం+వశంశెయ్యుం= పవళించియున్న; అమ్మానే= స్వామీ; కార్= మేఘముయొక్క; ఎళిzల్ కాంతి గల; ఉన్‌కోలం= నీ అందమును; కాణల్+ఉత్తు= సేవింప నాశించి; అళుzం= (అందు) మగ్నుడవైన; కొడియేఱ్కు= పాపినగు నాకు; పేర్వతు= క్షణముల నడుమ నున్న; కాలం= కాలము; ఓర్= విలక్షణమై; కార్+ఇరుళ్= గాఢాంధకారమయమైయున్న; ఊళిz= కల్పముతో; ఒత్తు+ఉళతు= సమానముగా నున్నది.

వివ:– ఓ ప్రభూ! ప్రళయకాలమున సకలలోకముల నారగించి వటపత్రశయనుడవైన నీ సాహసమును జూచి తల్లడిల్లుచున్న నా కొక్కొక్క క్షణము ఒక్కొక్క యుగముగా గడచుచున్నది.

విశే:– ఇట నీపాశురార్థము సంగతము:–

పా॥ కిడక్కిల్ తొట్టిల్ కిళియ వుతైత్తిడుమ్
ఎడుత్తు క్కొళ్ళిల్ మరుఙ్గై యిరుత్తిడుమ్
ఒడక్కి ప్పుల్‌కిల్ ఉతర త్తే పాయ్న్దిడుమ్
మిడుక్కిలామైయాల్ నాన్ మెలిన్దేన్ నఙ్గాయ్

–పెరియాళ్వార్‌తిరుమొళి

యశోద తనతోడి స్త్రీలతో అనుచున్నది :– ఈ శిశువు తొట్టెలో పరుండినపుడు కాళ్ళతో తొట్టెను పగులగొట్టుచున్నాడు. ఆ పాదములకు దెబ్బ తగులునని తీసి నాయొడిలో పరుండబెట్టు కొనగా ఒడి బరువెక్కుచున్నది. బిడ్డను గాఢాలింగనము చేసికొనగా నారొమ్ము నొప్పిపుట్టుచున్నది. ఈబిడ్డ చేష్టితములు సహింపలేక యెంత బాధ పడుచున్నానో చెప్పజాలకున్నాను.

5. కొడియార్ మాడక్కోళూరకత్తుమ్ పుళిఙ్గుడియుమ్,
మడియాతిన్నే నీతుయిల్ మేవి మకిళ్zన్దతుతాన్,
అడియారల్లల్ తవిర్త్త వశైవో వన్దేల్, ఇ
ప్పడితాన్ నీణ్డుతావియ వశైవో పణియాయే

టీక:– కొడి= ధ్వజముల చేత; అర్= నిండిన; మాడమ్= ఇండ్లుగల; కోళూర్+అకత్తుమ్= తిరుక్కోళూరులోను; పుళిఙ్గుడియుమ్= తిరుప్పుళిం గుడియందును; మడియాతు= చలింపక; ఇన్నే= ఇదే విధముగా; నీ= నీవు; తుయిల్మేవి= నిద్రించి; మకిళ్న్దతు తాన్= సంతోషించినది; అడియార్= (నీ) దాసులయొక్క; అల్లర్= దుఃఖములను; తవిర్త్త= తీర్చిన; అశైవో= ఆయాసముచేతనా; అన్దేల్= లేక; ఇప్పడితాన్= ఈభూమిని; నీణ్డు= పెరిగి; తావియ= కొలిచిన; అశైవో= ఆయాసము చేతనా? పణియాయే= తెలుపుము.

6. పణియా వమరర్ పణివుమ్ పణ్బుమ్ తామేయామ్,
అణియా రాళిzయుమ్ శఙ్గము మేన్దుమవర్ కాణ్మిన్,
తణియా వెన్నో యులకిల్ తవిర్ ప్పాన్ తిరునీల
మణియార్ మేనియో డెన్ మనమ్ శూళzవరువారే.

టీక:– పణియా= ఇతరదేవతల నాశ్రయింపని; అమరర్= నిత్యసూరుల; పణివుమ్= ఆశ్రయణమునకును; పణ్బుమ్= జ్ఞానాదిగుణములకును; తామేయామ్= తామే విషయమైన వారై; ఆణి+ఆర్= సౌందర్యము నిండిన; ఆళిzయుమ్= చక్రమును; శఙ్గముం= శంఖమును; ఏన్దుమ్= ధరించినట్టి; అవర్కాణ్మిన్= వారే సుడీ; తణియా= నాశము లేని; వెమ్= క్రూరము లగు; నోయ్= (అవిద్యాది) వ్యాధులను; తవిర్ప్పాన్= తీర్చుటకై; తిరు+ఆర్= అందము చిందు; నీలమణి= నీలరత్నము వంటి; మేనియోడు= దేహముతో; ఎన్మనమ్= నామనస్సు; శూళz= భ్రమించునట్లు; ఉలకిల్= ఈలోకమున! వరువార్= అవతరింతురు.

వివ:– నిత్యసూరులు మంగళాశాసనములు చేయుచుండగా శంఖచక్రాది దివ్యాయుధధరుడై పరమపదమున వేంచేసియుండు సర్వేశ్వరుడు, మనుష్యుల యజ్ఞానాదులుపోగొట్టుటకై శత్రుబహుళమగు నీ భువిపై నవతరించిన విషయము తలచిన కొలది నామనస్సు మిక్కిలి భయభీతమగుచున్నది.

7. పరువార్ శెల్వార్ వణ్ పరిశార త్తిరున్ద ఎన్,
తిరువాళ్z మార్వ త్ఱెన్తిరమ్ శొల్లార్ శెయ్వ తెన్,
ఉరువార్ శక్కరమ్ శఙ్గు శుమన్ది ఙ్గుమ్మోదు,
ఒరుపా డుళzల్వా నోరడియాను ముళ నెన్దే

టీక:– వరువార్= వచ్చుచున్నవారును; శెల్వార్= పోవుచున్న వారును నగు జనులారా; వణ్= సుందర మగు; పరిశారత్తు= తిరుప్పరిశారమున; ఇరున్ద= వేంచేసియున్న; ఎన్= నాకు స్వామినియైన; తీరు= శ్రీదేవి; వాళ్z= నివసించుచున్న; మార్వఱ్కు= వక్షఃస్థలము గల సర్వేశ్వరునకు; ఉరు= సౌందర్యము; ఆర్= నిండిన; శక్కరమ్= సుదర్శనమును; శఙ్గు= పాంచజన్యమును; శుమన్దు= ధరించుకొని; ఇఙ్గు= ఈలోకమున; ఉమ్మోదు= మీతో గూడ; ఒరుపాడు= ఒక పార్శ్వమున; ఉళzల్వాన్= నిత్యముగా సంచరించు; ఓర్= ఒక; అడియానుమ్= దాసుడును; ఉళన్= ఉన్నాడు; ఎన్దు= అని; ఎన్తిఱమ్= నావిధమును; శొల్లార్= చెప్పక పోతిరి; ఎన్= ఏమి; శెయ్వతు= చేయుట!

వివ:– తిరునగరికిని తిరుపణ్ పరిశారమునకును పోవుచున్న ఓ మనుజులారా! తిరువణ్ పరిశారమందలి శ్రియఃపతి వద్దకేగి నీకు సర్వవిధ కైంకర్యములు చేయుచు నీపార్శ్వమున నెల్లపుడు నుండువా రాళ్వారొకరున్నారని చెప్పకపోతిరి. దీనికి నేనేమి చేతును!

8. ఎన్దే యెన్నై యున్నే రార్ కోల త్తిరున్దడిక్కీళ్z,
నిన్దే యాట్చెయ్య నీకొణ్డరుళ నినై ప్పతుతాన్,

కున్నేళ్z పారేళ్z శూళ్z కడల్ ఞాల ముళుz వేళుzమ్,
నిన్దే తావియ నీళ్ కళzలాళిz త్తిరుమాలే.

టీక:– ఏళ్zకున్రు= సప్తకుల పర్వతములతో; ఏళ్పార్= సప్తద్వీపములు గల్గి; ఏళ్zకడల్= సప్తసాగరములతో చుట్టబడిన; ఞాలమ్= భూమిని; ముళుz= సంపూర్ణముగా; నిన్దే= నిలబడియే; తావియ= కొలచిన; నీళ్కళzల్= పొడవగు శ్రీపాదములను; ఆళిz= చక్రమును గల; తిరుమాలే= ఓ శ్రీపతీ! ఎన్నై= ఎన్ను; ఉన్= నీ; ఏర్+ఆర్= అందము నిండి; కోలమ్= అలంకారములు దాల్చిన; తిరున్దు= సుందరమగు; అడిక్కీళ్z= శ్రీపాదములక్రింద; నిన్రు= స్థిరముగా నుండి; ఆళ్+శెయ్య= కైంకర్యము చేయునట్లు; నీ= నీవు; కొణ్డరుళ= అంగీకరించుట; నినైప్పతుతాన్= సంకల్పించుట; ఎన్రు= ఎప్పుడో?

వివ:– సప్తకులపర్వతములతో సప్తద్వీపములుగల్గి, సప్తసముద్రవేష్టిత మగు విశాలోర్వీతలమును నీ పాదతలముతో కొలిచిన శ్రియఃపతీ! దివ్యాభరణ భూషితమగు నీ సుందర శ్రీచరణయుగళము యొక్క కైంకర్యము చేయునట్లు నన్నెప్పుడు స్వీకరింతువు?

9. తిరుమాల్ నాన్ముకన్ శెఞ్జడైయా నెన్రివర్ కళ్, ఎమ్
బెరుమాన్ తన్మైయై యారరికిఱ్పార్ పేశియెన్,
ఒరుమా ముతల్వా వూళిz ప్పిరా నెన్నైయాళుడై,
కరుమా మేనియ నెన్బ నెన్ కాతల్ కలక్కవే.

టీక:– తిరుమాల్= ఓ శ్రియఃపతీ! నాన్ముకన్= చతుర్ముఖుడు; శెమ్శడైయాన్= ఎర్రని జడలు ధరించిన రుద్రుడు; ఎన్రు= అని (ప్రసిద్ధులగు) ఇవర్కళ్= వీరు; ఎమ్+పెరుమాన్= సర్వేశ్వరుడవగు నీయొక్క; తన్మైయై= సౌకుమార్యాది స్వభావమును; అఱికిఱ్పారార్= తెలిసికొనదగిన వారెవరు? కాతల్= ఆశ; ఎన్= నామనస్సును! కలక్క= కలతపెట్టగా; ఒరు= విలక్షణుడవై; మా= ప్రధానుడవైన; ముతల్వా= కారణభూతుడా; ఊళి= కాలము (మొదలగు సర్వపదార్థముల)కు పిరాన్= స్వామి వైనవాడా; ఎన్నై= నన్ను; ఆళుడై= దాసునిగా చేసికొన్నవాడా; కరు= నీలమై; మా= శ్లాఘ్యమయిన; మేనియన్= శరీరము కలవాడా; ఎన్బన్= అందును; పేశియెన్= (ఇట్లు) పలికి యేమి (లాభము).

వివ:– ఓ శ్రియఃపతీ! బ్రహ్మరుద్రాది దేవత లెవరును నీ మహిమ నెరుగరు. నేను గూడ నీ గుణములందు ప్రీతిచే స్వార్థపరుడనై నీ తిరునామములు చెప్పితిని కాని నీ సౌకుమార్యమునకు తగినట్లు మంగళాశాసనము చేయజాలక పోతిని.

10. కలక్క మిల్లానల్ తవమునివర్ కరై కణ్డోర్,
తుళక్క మిల్లా వానవ రెల్లామ్ తొళుzవార్ కళ్,
మలక్క మెయ్‌త మాకడల్‌తన్నై క్కడైన్దానై,
ఉలక్క నామ్ పుకళ్zకిఱ్పు తెన్‌శెయ్‌వ తురైయీరే

టీక:– కలక్కమ్= (సంసారమున) భ్రాంతి; ఇల్లా= లేనివారై; నల్= మంచి; తవమ్= తపస్సు గలవారగు; మునివర్= సనకాదిమునులును; కరై= (సంసారసముద్ర) తీరమును; కణ్డోర్= చూచిన మూర్తులును; తుళక్కమ్= ఇల్లా= చలనము లేని; వానవర్= నిత్య సూరులును; ఎల్లామ్= అందరును; తొళుzవార్= ఆశ్రయించి (వానికి) మంగళాశాసనము చేయదగినవారు; మా= గొప్ప; కడల్‌తన్నై= సముద్రమును; మలక్కమ్+ఎయ్‌త= క్షోభ కలుగునట్లు; కడైన్దానై= చిలికిన వానిని; నామ్= మనము; ఉలక్క= సంపూర్ణముగా; పుకళ్z కిఱ్పుతు= పొగడుట; ఎన్= ఏమి; శెయ్‌వతు= చేసినట్లగును? ఉరైయీర్= చెప్పుడు.

వివ:– నిత్యులును ముక్తులును సనకాదులునునగు మహా ప్రాజ్ఞులందరు నాశ్రియఃపతికి మంగళాశాసనము చేయ సిద్ధమయియుండగా; అల్పజ్ఞులమగు మనస్తోత్రముచే ప్రయోజనమేమి? వారి మంగళాశాసనము చేతనే వానికి తగిలిన సకల దృష్టిదోషములును నివర్తించును.

*11. ఉరైయా వెన్నోయ్ తవిర అరుళ్ నీళ్ ముడియానై,
వరైయార్ మాడ మన్ను కురుకూర్ చ్చడకోపన్,
ఉరైయేయ్ శొల్తొడై యోరాయిరత్తు ళిప్పత్తుమ్,
నిరైయే వల్లార్ నీడులకత్తు ప్పిఱవారే

టీక:– ఉరైయా= వాచామగోచరమై; వెమ్= (భయ మను) క్రూరమగు; నోయ్= వ్యాధి; తవిర= న్వివర్తించునట్లు; అరుళ్= కృప చేసిన; నీళ్= దీర్ఘమగు; ముడియానై= కిరీటము గల స్వామి విషయముగా; వరై= పర్వతములవలె; ఆర్= సమృద్ధి గల; మాడమ్= గృహములకు; మన్ను= నెలవగు; కురుకూర్= కురుకాపురికి= స్వామి యగు; శడకోపన్= నమ్మాళ్వారుల; ఉరై= శ్రీసూక్తిరూపమై; ఏయ్= అనురూపమై; శొల్తొడై= శబ్దమాలికా రూపమగు; ఓర్= విలక్షణమగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఇవైపత్తుమ్= ఈపది పాశురములను; నిరైయే= సక్రమముగా; వల్లార్= అభ్యసింపగలవారు; నీడు= విశాల మగు; ఉకలత్తు= లోకమున; పిఱవార్= జన్మింపరు.

వివ:– సర్వేశ్వరుని సౌకుమార్యమున కేమి చెరుపు వచ్చునోయని భయ పడినవారికి వారి భయము నివర్తించునట్లు అనుగ్రహించినాడు శ్రియఃపతి. వాని విషయముగా నమ్మాళ్వారులు ప్రసాదించిన ఈ పదిపాశురముల నభ్యసించువారు సంసారమున జన్మించు ప్రసక్తి వదలి పరమపదమునే చేరుకొందురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవ దశకము

వార్కడావరువి

సీవ:– మూడు వేలమంది శ్రీవైష్ణవులుగల తిరుచ్చెంగున్నూరను దివ్యదేశమున వేంచేసియున్న సర్వేశ్వరుని సేవించి వానికి ఆళ్వారులు మంగళాశాసనము చేయుచున్నారు.

*1. వార్కడా వరువి యానై మామలైయిన్
మరుప్పిణై క్కువడిఱు త్తురుట్టి,
ఊర్కొళ్ తిణ్పాక నుయిర్ శెకు త్తరఙ్గిన్
మల్లరై క్కొన్రు శూళ్zపరణ్ మేల్,
పోర్కడా వరశర్ పుఱక్కిడ మాడ
మీమిశైక్కఞ్జనైత్తకర్ త్త,
శీర్కొళ్శిత్తాయన్ తిరుచ్చెఙ్గునూరిల్
తిరుచ్చిత్తాఱెజ్గళ్ శెల్శార్వే

టీక:– వార్= ఓడుచున్న; కడా= మదజల మను; అరువి= కొండ కాలువలు గల; ఆనై= ఏనుగు అనునట్టి; మా= గొప్ప; మలైయిన్= పర్వతముయొక్క; మరుప్పు= దంతములను నట్టి; ఇణై= రెండు; కువడు= శిఖరములను; ఇఱుత్తు= విరచి; ఉరుట్టి; దొర్లించి; ఊర్కొళ్= నడిపించునట్టి; తిణ్= సమర్థుడగు; పాకన్= మావటివాని; ఉయిర్= ప్రాణములను; శెకుత్తు= తీసి; అరఙ్గిన్= చతుష్పథమున; మల్లరై= (చాణూరముష్టికు లను) మల్లురను; కొన్రు= చంపి; శూళ్z= చుట్టునున్న; పరణ్మేల్= మంచములమీద నున్న; పోర్కడా= రణవీరులగు; అరశర్= రాజులు; పఱక్కిడ= వెనుదీయునట్లు; మాడమ్= మేడయొక్క; మీమిశై= పైనున్న; కఞ్జనై= కంసుని; తకర్త్త= చంపినవాడును; శీర్కొళ్= కల్యాణగుణములు గలవాడును (అగు); శిఱు+ఆయన్= చిన్న గోపాలకృష్ణుడు గల;

తిరు+చెజ్గున్నూరిల్= తిరుచ్చెంగున్నూరిలో నున్న; తిఱుచ్చిత్తాఱు= తిరుచ్చిత్తారు అను నది. ఎజ్గళ్= మాకు; శెల్= పోయి చేరదగిన; శార్వు= (భగవంతుని చేరదగు సాధనము) ఉపాయము.

వివ:– నడగొండవంటి కువలయాపీడమును పడగొట్టి, దానిమావటీని మట్టుబెట్టి, చాణూరముష్టికులను సంహరించి ఉన్నతభవనమున నున్న కంసుని నిర్దాక్షిణ్యముగ చంపినాడు మా శ్రీకృష్ణస్వామి. తిరుచ్చెంగున్నూరులో తిఱుచ్చిత్తాఱు అను నదీదీరమున వేంచేసియున్న ఆ స్వామియే నేడు నాకు రక్షకుడు.

2. ఎజ్గళ్ శెల్ శార్వుయాముడై యముత
మిమైయవరప్పు నెన్నప్పన్,
పొజ్గు మూవులకుమ్ పడైత్తళి త్తళిక్కుమ్
పొరున్దు మూవురువ నెమ్మరువన్
శెజ్గయ లుకళుమ్ తేమ్పణై పుడైశూళ్z
తిరుచ్చెజ్గున్నూర్ తిరుచ్చిత్తా,
త్తజ్గమర్ కిన్ద, ఆతియానల్లాల్
యావర్ మ త్తెన్నమర్ తుణైయే

టీక:– ఎజ్గళ్= మాకు; శెల్= పొందదగిన; శార్వు= ఉపాయమును; యాముడై= మా; అముతమ్= అమృతమును; ఇమైయవర్= దేవతలకు; అప్పన్= స్వామియు; ఎన్నప్పన్= నాస్వామియు; పొజ్గు= సమృద్ధమైన; మూ+ఉలకుమ్= మూడు లోకములను; పడైత్తు= సృష్టించి; ఆళిత్తు= రక్షించి; అళిzక్కుమ్= సంహరించుచున్నవాడును; పొరున్దుమ్= వీనికి తగిన; మూ+ఉరువన్= మూడు స్వరూపములు గలవాడును; ఎమ్= మాకు; అరువమ్= అంతర్యామియు; శెమ్= ఎఱ్ఱని; కయల్= చేపలు; ఉకుళుమ్= ఆనందించుచున్నదియు; తేమ్= తేనెగల; పుణ్పుడై= కొలనులచే; శూళ్z= చుట్టబడిన; తిరుచ్చెజ్గున్నూర్= తిరుచ్చిత్తాఱు=

తిరుచ్చిత్తాఱు అను; అజ్గు= ఆ దివ్యదేశమున; ఆతియాన్+అల్లాల్= ఆదికారణమగు సర్వేశ్వరుని తప్ప; ఎన్= నాకు; అమర్= అనురూప మగు; తుణై= సహాయము; మత్తుయావర్= మరి యెవరు? (కలరు)

వివ:– మా యుపాయ మీ స్వామియే. మాకు అమృతము ఈయనయే. ఈయనయే దేవతలకు నాకు కూడ తండ్రి. సర్వజగత్తులకు ఉత్పత్తి స్థితిలయకారకుడు. పరమభోగ్యుడు, నాకు రక్షకుడు ఈయనయే. ఇచట వేంచేసియున్న సర్వేశ్వరుడే నాకు పరమప్రాప్యము. మరొకరు కారు.

3. ఎన్నమర్ పెరుమా నిమైయవర్ పెరుమా
నిరునిల మిడన్ద వెమ్బెరుమాన్,
మున్నై వల్వినైకళ్ ముళుzతుడన్ మాళ
వెన్నై యాళ్కిన్ద వెమ్బెరుమాన్,
తెన్తిశై క్కణికొళ్ తిరుచ్చెజ్గున్నూరిల్
తిరుచ్చిత్తాత్తజ్గరైమీపాల్,
నిన్ద వెమ్బెరుమాన్, అడియల్లాల్ శరణ్
నినైప్పిలుమ్ పిఱితిల్లై యెనక్కే

టీక:– ఎన్= నాకు; అమర్= అనురూమగు; పెరుమాన్= స్వామియు; ఇమైయవర్= దేవతలకు; పెరుమాన్= స్వామియు; ఇరు= విశాలమగు; నిలమ్= భూమిని; అళన్ద= కొలిచిన; ఎమ్బెరుమాన్= నాథుడును; మున్నై= అనాదియై; వల్= క్రూరములైన; వినైకళ్= పాపములు; ముళుzతు= అన్నియు; ఉడన్= వెంటనే; మాళ= నశించినట్లు; ఎన్నై= నన్ను; అళిన్ద= ఏలిన; ఎమ్బెరుమాన్= స్వామియు; తెన్‌తిశైక్కు= దక్షిణదిక్కుకు; అణికొళ్= అలజ్కారముగానున్న; తిరుచ్చెజ్గున్నూరిల్= ఆయూరిలో; తిరుచ్చిత్తాత్తజ్గరైమీపాల్= తిరుచ్చిత్తార్‌నది పశ్చిమభాగమున; నిన్ద= వేంచేసియున్న; ఎమ్బెరుమాన్= స్వామియగు సర్వేశ్వరుని; అడియల్లాల్= శ్రీపాదములు

తప్పు; ఎనక్కు= నాకు; నినైప్పిలుమ్= మనోరథమున గూడ; పిఱితు= వేరు; శరణ్= ఉపాయము; ఇల్లై= లేదు.

వివ:– త్రివిక్రముడై లోకములను గెలిచి దేవతలను కాపాడియు నా పాపములను పోగొట్టి నన్నేలినవాడునునై తిరుచ్చెంగున్నూరులో విరాజిల్లియున్న శ్రియఃపతి యొక్క శ్రీపాదములుతప్ప నాకు ఏ యుపాయమును లేదు.

విశే:– తిరుచ్చిత్తారు ఒక నదికి పేరు. ఒక దివ్యక్షేత్రము పేరును గూడ అది:

4. పిఱితిల్లై యెనక్కు ప్పెరియ మూవులకుమ్
నిఱైయ ప్పేరురువమాయ్ నిమిర్న్ద,
కుఱియ మాణెమ్మాన్ కురైకడల్ కడైన్ద
కోల మాణిక్క మెన్నమ్మాన్,
శెఱికులై వాళైzకముకు తెజ్గణిశూళ్z
తిరుచ్చెజ్గున్నూర్ తిరుచ్చిత్తా
ఱఱియ, మెయ్మ్మైయే నిన్ఱ వెమ్బెరుమా
నడి యిణై యల్లతోరరణే.

టీక:– పెరియ= విశాలమగు; మూవులకుమ్= మూడులోకములను; నిఱైయ= నిండునట్లు; పేర్= గొప్ప; ఉరువమ్+ఆకి= దివ్యదేహముతో; నిమిర్న్ద= పెరిగిన; కుఱియమాణ్= వామన బ్రహ్మచారియగు; ఎమ్మాన్= స్వామియు; కురై= ఘోషించుచున్న; కడల్= సముద్రమును; కడైన్ద= చిలికినవాడును; కోలమ్= సుందరమగు; మాణిక్కమ్= రత్నకాంతిశోభితుడును నగు నన్ను; ఎన్+అమ్మాన్= నాస్వామియు; శెఱి= సమృద్ధమగు; కులై= గెలలు గల; వాళైz= అరటిచెట్లును; కముకు= పోకచెట్లును; తెజ్గు= కొబ్బరి చెట్లును (వీనియొక్క) అణి= పంక్తులతో; శూళ్z= చుట్టబడిన; తిరుచ్చెజ్గున్నూర్= ఆ యూరిలోని; తిరుచ్చిత్తాఱు= ఆ నదీతీరవాసులు; అఱియ= (ఇతడే సర్వేశ్వరుడు అని) తెలిసికొనునట్లు; మెయ్మ్మైయే= యథావత్తుగా; నిన్ఱ= వేంచేసియున్న; ఎమ్బెరుమాన్= స్వామియగు శ్రియఃపతియొక్క; అడి+ఇణై+అల్లతు= శ్రీచరణయుగళి తప్ప; ఎనక్కు= నాకు; పిఱితు+ఒన్ఱు= వేరొక; అరణ్= శరణము; ఇల్లై= లేదు.

వివ:– వామనావతారమున త్రివిక్రముడై యాచరించిన దివ్యచేష్టలను సముద్రమథనవ్యాపారమును నాకు కనుపరచి నన్ను దాసునిగా చేసికొని అనేకఫలవృక్షములతో సమృద్ధమైన తిరుచ్చెంగున్నూరిలో నున్న వారందరును సేవించునట్లు వేంచేసియున్న శ్రియఃపతి యొక్క శ్రీ చరణములుతప్ప నాకు వేరు శరణము లేదు.

5. అల్లతో రరణు మవనిల్ వేఱిల్లై
యతు పొరు ళాకిలుమ్, అవనై,
యల్ల తెన్నావి యమర్న్దణైకిల్లా
తాతలా లవ నుఱైకిన్ఱ,
నల్ల నాన్మఱై యోర్ వేళ్వియుళ్ మడుత్త
నఱుమ్బుకై విశుమ్బొళి మఱై,
నల్ల నళ్ మాడ త్తిరుచ్చెజ్గున్నూరిల్
త్తిరుచ్చిత్తా ఱెనక్కు నల్లరణే

టీక:– అల్లతు= (తిరుచ్చెంగన్నూరు) కాని; ఓర్+అరణుమ్= ఇక దివ్యదేశము గూడ; అవనిల్= ఆయనను విడిచి; వేఱు+ఇల్లై= వేరొకటి లేదు; అతు= ఆ మాట; పొరుళ్= సత్యము; ఆకిలుమ్= అయినను; అవనై+అల్లతు= ఆ స్వామిని తప్ప; ఎన్+ఆవి= నా యాత్మ; అమర్న్దు= అమరి; అణైకిల్లాతు= (మరొక దేశమును) పొందదు; ఆతలాల్= కాన; అవన్= ఆ సర్వేశ్వరుడు; ఉఱైకిన్ఱ= నిత్యవాసము చేయునట్టిదియు; నల్ల= అనన్యప్రయోజను లగు; నాన్

మఱైయోర్= నాల్గు వేదములు చదివిన శ్రీవైష్ణవులయొక్క; వేళ్వియుళ్= యాగమున; మడుత్త= కలిగిన; నఱుమ్= పరిమళము గల; పుకై= పొగ; విశుమ్బు= ఆకసమున; ఒళి= సూర్యాదితేజస్సులను; మఱైక్కుమ్= కప్పునట్టిదియు; నల్ల= సుందరమై; నీళ్= పొడవయిన; మాడమ్= మేడలు కలదియు నగు; తిరుచ్చెఙ్గున్రూరిల్= అందలి; తిరుచ్చిత్తాఱు= అను ప్రదేశము; ఎనక్కు= నాకు; నల్ల+అరణ్= నిర్భయ మగు ప్రాప్యము.

వివ:– ఇతర దివ్యదేశములలో సర్వేశ్వరుడున్నను నా మనస్సుమాత్రము తిరుచ్చిత్తారులో వేంచేసియున్న సర్వేశ్వరుని వదలి మరొకచోటికి పోదు. కాన శ్రీవైష్ణవులు యాగములు చేయుచున్న యా దివ్యసన్నిధియే నాకు పరమప్రాప్యము.

6. ఎనక్కు నల్లరణై యెనతారు యిరై
యిమైయవర్ తన్దై తాయ్తన్నై,
తనక్కుమ్ తన్తన్మై యఱివరియానై
త్తడ ఙ్గడల్ పళ్ళి యమ్మానై,
మనక్కొళ్ శీర్ మూవాయిరవ ర్వణ్
శివను మయను న్తాను మొప్పార్ వాళ్z,
కనక్కొళ్ తిణ్ మాడ త్తిరుచ్చెఙ్గున్రూరిల్
తిరుచ్చిత్తా ఱతనుళ్ కణ్డేనే

టీక:– ఎనక్కు= నాకు; నల్లరణై= మంచి యుపాయమును; ఎనతు= నాకు; ఆర్+ఉయిరై= మంచి ప్రాణభూతుడును; ఇమైయవర్= నిత్యసూరులకు; తన్దైతాయ్తన్నై= తండ్రి తల్లి అయిన వాడును; తనక్కుమ్= తనకును; తన్తన్మై= తన మహిమను; అఱివు+అఱియానై= తెలిసికొన అసాధ్యుడును; తడమ్= విశాలమగు; కడల్= సముద్రమున; పళ్ళి= పవళించిన; అమ్మనై= స్వామియునగు సర్వేశ్వరుని; మనమ్+కొళ్= (వానిని) హృదయమున నుంచుకొన్న; శీర్= భగవద్గుణములు గలవారును; వణ్= జ్ఞానాధికుడగు; శివనుమ్= రుద్రునితోను; అయనుమ్= బ్రహ్మతోను; తానుమ్= తన (సర్వేశ్వరుని) తోను; ఒప్పార్= సమానులైన; మూ+ఆయిరవర్= మూడువేలమంది శ్రీవైష్ణవులు; వాళ్z= వాసము చేయుచుండగా; కనమ్కొళ్= నిబిడములై; తిణ్= స్థిరములగు; మాడమ్=మేడలుగల; తిరుచ్చెఙ్గున్రూరిల్= అందలి; తిరుచ్చిత్తారతనుళ్= ఆ దివ్యదేశమున; కణ్డేన్= సేవించినాను.

వివ:– నాకును నిత్యసూరులకును సకలవిధబంధువై సర్వజ్ఞుడైన తనకు గూడ తెలిసికొన నశక్యమై యపరిచ్ఛిన్న ప్రభావము గల సర్వేశ్వరుని; భాగవతోత్తము లగు మూడువేలమంది శ్రీవైష్ణవులు నిత్యవాసము చేయుచున్న ఆ దివ్యదేశమును సేవించితిని.

7. తిరుచ్చెఙ్గున్రూరిల్ తిరుచ్చెత్తా
ఱతనుళ్ కణ్డవ త్తిరువడి యెన్ఱుమ్,
తిరుచ్చెయ్య కమలక్కణ్ణుమ్
శెవ్వాయుమ్ శెవ్వడియుమ్ శెయ్య కై యుమ్,
తిరుచ్చెయ్య కమలవున్దియుమ్
శెయ్య కమలమార్వుమ్ శెయ్య పుడై యుమ్,
తిరుచ్చెయ్య ముడియు మారముమ్
పడైయుమ్ తికళzవెన్ శిన్దై యుళానే.

టీక:– తిరుచ్చెంగున్నూరిల్= ఆ యూరిలో; తిరుచ్చిత్తారతనుళ్= ఆ దివ్యదేశమున; కణ్డ= (నేను) సేవించిన; అత్తిరువడి= ఆ స్వామి; శెయ్య= ఎర్రని; కమలమ్= పద్మము వంటి; తిరుక్కణ్ణుమ్= సుందరనయనయనములును; శెమ్= ఎర్రని; వాయుమ్= అధరమును; శే= ఎర్రని; అడియుమ్= శ్రీచరణములును; శెయ్య=ఎర్రని; కైయుమ్= కరములును; శెయ్య= ఎర్రని; కమలమ్= పద్మముగల; తిరు+ఉన్దియుమ్= తిరునాభియు; కమలమ్= కమలము వంటి; శెయ్య= ఎర్రని;

మార్పుమ్= వక్షఃస్థలమును; శెయ్య= ఎఱ్రని; తిరుముడియుమ్= సుందరకిరీటమును; ఆరముమ్= హారమును; పడైయుమ్= దివ్యాయుధములును; (కలిగి) ఎన్టుమ్= ఎల్లప్పుడును; ఎన్శిన్దై= నా యెదలో; ఉళానే= కుదురుకొన్నాడు.

వివ:- తిరుచ్చిత్తా రను దివ్యక్షేత్రమున విరాజిల్లియుండు స్వామి పద్మనయనుడు. ఎఱ్రని పెదవి. శ్రీచరణములు. కరములు గలవాడు. పద్మమువంటి దివ్యనాభి గలవాడు. కమలవక్షుడు. పీతాంబరము. సుందర కిరీటము ధరించినవాడు. ఉరమున హారము కల్గి కరములందు దివ్యాయుధములు పూనినవాడు. ఇట్లు తన దివ్యాయవము లన్నిటితో నా హృదయమధ్యమున నా స్వామి సదా విలసిల్లుచున్నాడు.

8. తికళzవెన్ శిన్దైయు ళిరున్దానై
చ్చెళుzనిల త్తేవర్ నాన్మఱై యోర్,
తిశై కై కూప్పియేత్తుమ్ తిరుచ్చెఙ్గున్టూరిల్
తిరుచ్చిత్తా త్తఙ్గరై యానై,
పుకర్కొళ్ వానవర్కళ్ పుకలిడ న్దన్నై
యశురర్ వన్కైయర్ వెఙ్గాతై,
పుకళుzమాఱఱియేన్ పొరున్దు మూవులకుమ్,
పడైప్పొడు కెడుప్పు కాప్పవనే

టీక:- ఎన్శిన్దైయుళ్= నామదిలో; తికళz= విలసిల్లుచు; ఇరున్దానై= వేంచేసియున్నవాడును; నాన్మఱై యోర్= చతుర్వేదవేత్త లగు శెళుz= విలక్షణులగు; నిలమ్+తేవర్= భూదేవతలు (శ్రీవైష్ణవులు) తిశై= అన్నిదిక్కులనుండి; కై=కరములు; కూప్పి= జోడించి; ఏత్తుమ్= స్తుతించుచున్న; తిరుచ్చెంగున్టూరిల్ తిరుచ్చిత్తాత్తఙ్గరై యానై= ఆ దేశవాసియగు; పుకర్కొళ్= తేజస్సు గల; వానవర్కళ్= దేవతలకు; పుకలిడంతన్నై= రక్షకుడును; వన్= బలిష్ఠమగు; కైయర్= చేతులు గల; అశురర్=

అసురులకు; వెమ్= క్రూరమగు; కూతై= మృత్యువు వంటివాడును; పొరున్దు= (తనలో) చేరిన; మూవులకుం= మూడు లోకములకును; పడైప్పు+ఒడు= సృష్టితో గూడ; కెడుప్పు= సంహారమును; కాప్పవన్= రక్షణమును చేయువాడగు సర్వేశ్వరుని; పుకళుzం+ఆఱు= స్తుతించు విధమును; అఱియేన్= ఎరుగను.

వివ:- విలక్షణులగు శ్రీవైష్ణవులు నిత్యముగా మంగళాశాసనము చేయు చున్న తిరుచ్చిత్తా రను దివ్యదేశమునను నా హృదయమునను వేంచేసియున్నవాడును, దుష్టులను నిగ్రహించి శిష్టులను పరిపాలించుచున్న వాడును నగు సర్వేశ్వరుని యథార్థముగా స్తోత్రముచేయు విధమును నేనెరుగను.

9. పడైప్పొడు కెడుప్పు క్కాప్పవన్
పిరమపరమ్బరన్ శివప్పిరా నవనే
ఇడైప్పు క్కోరురువు మోళిz విల్లై
యవనే పుకళ్z విల్లై యావైయుమ్తానే,
కొడై ప్పెరు మ్బుకళాzరినైయర్ తన్నానార్
కూరియ విచ్చైయో డొళుzక్కుమ్,
నడై ప్పలి యియఱ్కై తిరుచ్చెఙ్గున్టూరిల్
తిరుచ్చిత్తా ఱమర్న్ద నాతనే

టీక:- కొడై= (విద్యా) దానముచే; పెరుం= గొప్ప; పుకళాzర్ కీర్తి గలవారై; ఇనైయర్= ఇట్టివారని ప్రసిద్ధులై. తన్నానార్= తనతో సమానులగు వైష్ణవుల యొక్క; కూరియ= సూక్ష్మార్థము= తెలుపుచున్న; విచ్చైయోడు= విద్యతోగూడ; ఒళుzక్కుం= అనుష్ఠానమును; నడై= (నిరంతరముగా) నడుచుచున్న; పలి= బలిని (దేవతార్చనను) ఇయఱ్కై= స్వభావముగాగల; తిరుచ్చెంగున్టూరిల్= ఆ యూరిలోని. తిరుచ్చిత్తాఱు= ఆ క్షేత్రమున; అమర్న్ద= అమరికతో వేంచేసియున్న; నాతన్= (పరమపద) నాథుడే; పడైప్పు+ఒడు= సృష్టితోగూడ; కెడుప్పు= సంహారమును; కాప్పవన్= రక్షణను

చేయువాడు; పరం+పరన్= ఇంద్రాదులకంటెను శ్రేష్ఠమయిన; పిరమన్= బ్రహ్మకును అతడే అంతర్యామి; అవనే= ఆ సర్వేశ్వరుడే; శివ+పిరాన్= రుద్రున కంతర్యామి; ఇడై= (బ్రహ్మరుద్రుల) నడుమ; పుక్కు= ప్రవేశించి; అవనే= ఆ సర్వేశ్వరుడే; ఓర్= ఒక; ఉరువుం= వస్తువును; ఒళిzవు+ఇల్లై= వదలకుండును (అంతర్యామిగా నుండును) యావైయుం= (చేతనాచేతనము) లన్నిటికి; తానే= అంతర్యామి; పుకళ్వుz+ఇల్లై= (ఇది)స్తోత్రము కాదు.

వివ:– ఉభయవేదాంత ప్రతిష్ఠాపనాచార్యులై. శాస్త్రవేత్తలై జ్ఞానానుష్ఠాన పూర్ణులై, విలక్షణులగు శ్రీవైష్ణవులు నివసించు తిరుచ్చిత్తారులో వేంచేసియున్న సర్వేశ్వరుడే జగదుదయరక్షాప్రళయకర్త, బ్రహ్మరుద్రాది సర్వచేతనాచేతనములకు నంతర్యామి యగు పరాత్పరుడాతడే. ఇది యథార్థము.

10. అమర్న్ద నాతనై యవరవ రాకి
యవర్ క్కరుళరుళు మమ్మానై,
అమర్న్ద తణ్ పళzన త్తిరుచ్చెఙ్గున్నూరిల్
తిరుచ్చిత్తా త్తఙ్గరై యానై,
అమర్న్ద శీల్ మూవాయిరవర్ వేతియర్కళ్
తమ్పతి యవని తేవర్ వాళ్zవు
అమర్న్ద మాయోనై ముక్కణమ్మానై
నాన్ముకనై యమర్ న్దేనే.

టీక:– అమర్న్ద= తగిన; నాతనై= స్వామియు; అవర్+అవర్= ఆ యా యాచకులవలె; ఆకి= అయి; అవర్క్కు= వారికి; అరుళ్= అనుగ్రహ (ఫల) మును; అరుళుమ్= కృప చేయు; అమ్మానై= స్వామియు; అమర్న్ద= సమృద్ధమైన; తణ్= చల్లని; పళzనమ్= కొలనులు గల; తిరుచ్చెఙ్గున్నూటిల్= ఆ యూరిలోని; తిరుచ్చిత్తాత్తఙ్గరైయానై= ఆ నదీతీరదేశవాసియును; అమర్న్ద= తగిన; శీర్= ఆత్మగుణములు గల; మూవాయిరవర్= మూడువేలు; వేతియర్తమ్= వైదికబ్రాహ్మణోత్తములకు; పతి= వాసస్థానమును; అవని తేవర్= భూసురులగు శ్రీవైష్ణవులకు; వాళ్వుz= వాస స్థానమునగు నా యూరిలో; అమర్న్ద= ఉన్న; మాయోనై= ఆశ్చర్యాన్వితుడును; ముక్కణ్= ముక్కంటికి; అమ్మానై= అంతర్యామియు; నాన్ముకనై= బ్రహ్మకంతర్యామియునగు స్వామిని; అమర్న్దేన్= పొందినాను.

వివ:– ఆత్మగుణసంపన్నులగు మూడు వేలమంది వైదికశ్రీవైష్ణవులు నిత్యవాసము చేయు తిరుచ్చెంగున్నూరులో యాచకుల మనోరథము నెరవేర్చుచున్న బ్రహ్మరుద్రాది సర్వదేవతలకు నంతర్యామియగు సర్వేశ్వరుని భజించుచున్నాను;

11. తేనై నన్పాలైక్కన్నలై యముతై
త్తిరున్దులకుణ్డ వమ్మానై,
వాననాన్ముకనై మలర్న్ద తణ్ కొప్పూళ్z
మలర్ మిశై ప్పడైత్త మాయోనై,
కోనై వణ్ కురుకూర్ వణ్ శడకోపన్
శొన్న వాయిరత్తు ళిప్పత్తుమ్,
వాని న్నీమేత్తి యరుళ్ శెయ్తు ముడిక్కు
మ్పిఅవి మా మాయక్కూత్తినైయే.

టీక:– తేనై= తేనె వంటివాడును; నల్= మంచి; పాలై= పాలవంటివాడును; కన్నలై= చెరకు వంటివాడును; అముతై= అమృతము వంటివాడును; తిరున్ద+ఉలకు= వ్యవస్థితములైన లోకములను; ఉణ్డ= మ్రింగిన; అమ్మానై= స్వామియు; మలర్న్ద= వికసించిన; తణ్= చల్లని; కొప్పూళ్z= నాభియను; మలర్మిశై= కమలముమీద; వాన్= ఊర్ధ్వలోకమందలి; నాన్ముకనై= చతుర్ముఖుని; పడైత్త= సృష్టించిన; మాయోనై= అద్భుతావహు డగు; కోనై=

సర్వేశ్వరునివిషయమై, వణ్= గొప్పసంపదగల; కురుకూర్= కురుకాపతియై; వణ్= ఉదారులగు; శడకోపన్= శఠకోపదివ్యసూరి; శొన్న= సాధించిన; ఆయిరత్తుళ్= వేయిలో; ఇప్పత్తుమ్= ఈ పదియును; వానిన్మీతు= పరమపదమున; ఏత్తి= ఎక్కించి; అరుళ్= భగవత్కటాక్షమున; శెయ్తు= కలిగించి; పిఱవి= సంసార మను; మా= గొప్ప; మాయం= ఆశ్చర్యకరమగు; కూత్తినై= నాటకమును; ముడిక్కుం+నశింపజేయును.

వివ:– నిరతిశయభోగ్యుడుగు సర్వేశ్వరుని విషయముగా నమ్మాళ్వారులు ప్రసాదించిన ఈ పదిపాశురములును తమను అధ్యయనము చేయువారికి సంసారమును పోగొట్టి భగవత్కటాక్షము కలిగించి మోక్షసామ్రాజ్యము ననుగ్రహించును.

విశే:– సర్వేశ్వరుడగు శ్రీమహావిష్ణువును కీర్తించు నీపద్యము రమణీయము:–

శ్లో॥ జ్యోతీంషి విష్ణుః భువనాని విష్ణుః
వనాని విష్ణు ర్గిరయో దిశ శ్చ,
నద్య స్సముద్రా శ్చ సఏవ సర్వం
యదస్తి యన్నాస్తి చ విప్రవర్య

జ్యోతిస్సు విష్ణువు, భువనములు విష్ణువు, వనములు విష్ణువు, గిరులు విష్ణువు, దిక్కులు విష్ణువు, సముద్రములు విష్ణువు, కనిపించునవి కనిపించనివి అన్ని పదార్థములును ఆ విష్ణువే! "సర్వం విష్ణుమయం జగత్" గదా!

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

మాయక్కూత్తావామనా

అవ:– నీ దివ్యావయవసౌందర్యము చూపుమని శ్రియఃపతిని ప్రార్థించుచున్నారు ఆళ్వారులు :

***1. మాయక్కూత్తా వామనా విన్నైయేన్ కణ్ణా కణ్ కైకాల్,**
తూయ శెయ్య మలర్కళా శోతిచ్చెవ్వాయ్ ముకిళzతా,
శాయల్ శామ త్తిరుమేని తణ్పాశడైయా తామరైనీళ్,
వాశ త్తడమ్పో ల్వరువానే యొరునాళ్ కాణవారాయే

టీక:– మాయమ్= ఆశ్చర్యావహములై; కూత్తా= మనోహరము గల దివ్యచేష్టలు గల; వామనా= వామనావతారా! విన్నైయేన్= పాపము గల నాకు; కణ్ణా= నేత్రము వంటివాడా; కణ్= నేత్రములును; కై= శ్రీహస్తములును; కాల్= శ్రీపాదములను; తూయ= దోషము లేనివై; శెయ్య= సుందరములగు; మలర్కళా= పుష్పములుగానున్న; శోతి= తేజస్సుగల; శెమ్= ఎర్రని; వాయ్= అధరమును; ముకిళ్zతా= మొగ్గవలెనున్న; శాయల్= కాంతి గలదై; శామమ్= శ్యామమయిన; తిరుమేని= దివ్యదేహము; తణ్= చలనై; పాశు+అడైయా= పచ్చని వర్ణముగల ఆకులుగాను (కలిగిన) తామరై= తామరపూవులు గలదై; నీళ్= గొప్పదై; వాశమ్= (సు)వాసన గల; తడమ్పోల్= తటాకమువలె; వరువానే= వచ్చుచున్నవాడా; ఒరునాళ్= ఒకనాడు; కాణ= (నేను) సేవింపవీలుగ; వారాయ్= వేంచేయుమా!

వివ:– అత్యాశ్చర్యాతిమనోహర దివ్య చేష్టలుగల స్వామీ! పద్మములవంటి నేత్రములతోను, మొగ్గవంటి అధరముతోను, పచ్చనియాకు వంటి దివ్యదేహముతోను, శోభిల్లుచు పద్మసరోవరమువలె వచ్చి నాకొక దినమున నీసేవ సాయించి యను గ్రహింపుము.

2. కాణ వారా యెన్జెన్ఱు కణ్ణుమ్ వాయుమ్ తువర్న్ఱు, అడియేన్,
నాణి నన్నాట్టి లమర్న్దా లిరజ్గి యొరునాళ్ నీయన్దో,
కాణవారాయ్ కరునాయిఱు తిక్కుమ్ కరుమా మాణిక్క
నాళ్ నన్‌మలైపోల్, శుడర్ చ్చోతి ముడిశేర్ శెన్ని యమ్మానే.

టీక:– కరు= నల్లని; నాయిఱు= సూర్యుడు; ఉతిక్కుమ్= ఉదయించుచున్న; మా శ్లాఘ్యమై; నాళ్= నవీనమై; కరుమాణిక్కమ్= నీలరత్నమయమైన; మలైపోల్= పర్వతము శుడర్‌శోతి= గొప్ప తేజస్సుగల; ముడి= కిరీటముతో; శేర్= చేరియున్న; శెన్ని= శిరస్సుగల; అమ్మానే= స్వామీ! కాణవారాయ్= (నేను) సేవించునట్లు వేంచేయుమా! ఎన్ఱు+ఎన్ఱు= అని పలుమారు పలికి; కణ్ణుమ్= (చూచిన) నేత్రములును; వాయుమ్= (పిలిచిన) నోరును; తువర్న్ఱు= ఎండిపోయి; నాణి= (నీవు రానందున) సిగ్గుపడి; నల్‌నాడు= మంచిదైన యీలోకమందు; అడియేన్= దాసుడనగు నేను; అలమర్న్దాల్= బాధపడుచున్నాను; ఒరునాళ్= ఒక్క నా డయినను; ఇరన్ఱు= కృపచూపి; నీ= నీవు; కాణావారాయ్= (నేను) సేవించినట్లు రాకపోతివి; అన్దో= అయ్యో!

వివ:– నీలమణి పర్వతమును బోలిన దివ్యదేహమును దానిపై నుదయించిన సూర్యునివలె నత్యుజ్జ్వలమగు కిరీటమునుగల స్వామీ! నిన్ను సేవింపవలెనని నీ చుట్టును తిరిగి చూచియు పిలిచియు నా కన్నులు కాయలు కాచినవి. నానో రెండిపోయినది. నేనింత యవస్థ పడుచున్నను నీ వొకమారుగూడ నాకు నీ దర్శనభాగ్యము కలిగింపవైతివి గదా! అయ్యో; నా భాగ్యహీతను ఏమను కొందును!

సూరదాసు పాడిన ఈ గీతికగూడ ఈ సందర్భమునకు తగినదే గదా:–

గీ॥ **మేరోమన్ అనత్ కహాం సుఖ్‌పావై**
జైసే ఉడి జహాజ్‌కో పంఛీ, పుని జహాజ్‌పై ఆవై

కమల–నైన్‌కో ఛాండి పియాసో, దుర్ మతి కూప్ ఖనావై
జిహిం మధుకిర్ అంబుజ– రస్‌చాఖ్యో, కో కరీర్‌ఫల్ ఖావై
'సూరదాస్' ప్రభు కామధేను తజి, ఛేరీ కాన్ దుహావై

నిన్ను విడచి మరెచ్చటకు వెళ్ళినను నాకు సుఖము లభింపదు. ప్రభూ! ఓడమీద నివసించు పక్షి ఎన్ని చోటులందు తిరిగినను మరల అచటికి వచ్చి చేరనిదే దానికి తోచదు గదా! అతిలోకలావణ్యశోభితుడగు కమలనేత్రుని వదలి మరొకదేవత నెవరు భజింతురు! సమీపమున గంగానది పారుచుండగా దప్పిక తీర్చుకొనుటకై నూయిత్రవ్వ మూర్ఖుడెచటనైన నుండునా! పద్మములందలి మకరంద రసమాస్వాదించు భ్రమరము ఉమ్మెత్తచెట్టు దరికైన ఏగునా? కామధేనువు ఎదుట కనుబడుచుండగా బక్కయావును పాలకై ఎవరాశ్రయింతురు?

3. ముడిశేర్‌శెన్ని యమ్మా! నిన్‌మొయ్‌పూమ్ తామ త్తణ్ణు ళాzయ్,
కడిశేర్ కణ్ణిప్పెరుమానే యెన్జె న్జేజ్గి యఴుzతక్కాల్,
పడిశేర్ మకరక్కుళైzకళుమ్ పవళవాయుమ్ నాళ్ తోళుమ్,
తుడిశేరిడైయు మమైన్దతోర్ తూనీర్ ముకిల్‌పోల్ తోన్ఱాయే

టీక:– ముడి= కిరీటముతో; శేర్= చేరిన; శెన్ని= శిరస్సు గల; అమ్మా; ఓస్వామీ! నిన్= నీకు తగినదై; మొయ్= దట్టముగా గుచ్చబడిన; పూ= అందమై; తణ్= చల్లని; కడిశేర్= పరిమళముగల; తామమ్= మిగుల కాంతివంత మగు; తుళాzయ్ కణ్ణి= తులసీ మాల గల; పెరుమానే= సర్వాధికుడా; ఎన్ఱు+ఎన్ఱు= అని పలుమారు పలికి; అఴుzతక్కాల్= ఏడ్చినచో; పడి= దివ్యదేహముతో; శేర్= చేరిన; మకరమ్ +కుళై z కళుమ్= మకరకుండలములును; పవళzమ్= ప్రవాళము వంటి; వాయుమ్= అధరమును; నాల్‌తోళుమ్= చతుర్భుజములును; తుడిశేర్= పిడికిలి వంటి; ఇడైయుమ్= నడుమును; అమైన్దతు= (వీనితో) చేరియున్న; మా= నిర్మలమై; నీర్= జలపూర్ణ మగు; ముకిల్‌పోల్= మేఘమువలె; తోన్ఱాయ్= సేవ సాదింపుమా!

వివ:– స్వామీ! నిన్ను సేవింప మిక్కిలి ఆరాటపడుచున్నాను. కాన అతి సుందరమగు కిరీటమును వనమాలికను దాల్చి యత్యుజ్జ్వల కోమల దివ్యావయవములతో నాయెదుటకు వచ్చి కాలమేఘమువలె నాకు నీసేవ ననుగ్రహించి నా యార్తి పాపుము.

4. తూనీర్ ముకిల్‌పోల్ తోన్ఱుమ్ నిన్‌శుడర్‌కొళ్ వడివుమ్ కనివాయుమ్,
తేనీర్ కమలక్కణ్‌కళుమ్ వన్దెన్‌శిన్దై నిఱైన్దవా,
మానీర్ వెళ్ళిమలైతన్ మేల్ వణ్ కార్ నీలముకిల్ పోల,
తూనీర్ కడలుళ్ తుయిల్‌వానే యెన్దాయ్ శొల్లమాట్టేనే

టీక:– మా= గొప్ప; నీర్= జలమధ్యమందలి? వెళ్ళిమలై తన్‌మేల్= వెండికొండపై సంచరించుచున్న; పణ్= అందమై; కార్= వర్షాకాలమందలి; నీలముకిల్‌పోల= నీలమేఘమువలె; తూ= పరిశుద్ధమగు; నీర్= జలము గల; కడలుళ్= సముద్రమున; తుయిల్‌వాన్= శేషునిపై నిద్రించుచున్న! ఎన్దాయ్= ఓనాస్వామీ! తూ= నిర్మలమైన; నీర్= జలముతో నిండిన; ముకిల్‌పోల్= మేఘమువలె; తోన్ఱుమ్= ప్రకాశించుచున్న; నిన్= నీ; శుదర్‌కిళ్= తేజస్సుగల; వడివుమ్= దివ్యశరీరమును; కని= పండువంటి; వాయుమ్= పెదవియు; తేన్‌నీర్= తేనె వంటి నీరు గల; కమలమ్= కమలము వంటి; కణ్ కళుమ్= కన్నులును; వన్దు= వచ్చి; ఎన్ శిన్దై= నా మనస్సును; నిఱైన్దవా= నిండిన విధమును; శొల్లమాట్టేన్= చెప్పజాలను.

వివ:– క్షీరాబ్ధిమధ్యమున వెండికొండవలె తెల్లని ఆదిశేషునిపై వర్షాకాల మేఘమువలె శ్యామవిగ్రహుడవై పవ్వళించిన స్వామీ! నీ దివ్యావయవములు నామనస్సు నందు తోచి నన్ను కలచివేయు విధానమును వర్ణింపజాలను,

5. శొల్లమాట్టే నడియే నున్‌తుళఙ్గుశోతి త్తిరుప్పాతమ్
ఎల్లైయిల్‌శీ రిళనాయి ఱిరణ్డుపో లెన్నుళ్ళవా,

అల్ల లెన్ను మిరుళ్ శేర్‌త ఱ్ఱుపాయ మెన్నే ఆళిzశూళ్z,
మల్లై ఞాల ముఴుzతుణ్డ మానీర్ క్కొణ్డల్వణ్ణనే

టీక:– ఆళిz= సముద్రముచే; శూళ్z= చుట్టబడిన; మల్లల్= విశాలమగు; ఞాలమ్= భూమిని; ముఴుzతు= సంపూర్ణముగా; ఉణ్డ= ఆరగించిన; మా= నిండిన; నీర్= జలము గల; కొణ్డల్= మేఘమువంటి; వణ్ణనే= కాంతి కల స్వామీ! ఉన్= నీ; తుళఙ్గు= ప్రకాశించుచున్న; శోతి= తేజస్సు గల; తిరుప్పాతమ్= శ్రీపాదములు; ఎల్లై+ఇల్= అవధి లేని; శీర్= సౌందర్యము గల; ఇరణ్డు= రెండు; ఇళనాయిఱుపోల్= బాలసూర్యులవలె; ఎన్నుళ్ళవా= నామనస్సులో నున్న విధమును; అడియేన్= దాసుడనగు నేను; శొల్లమాట్టేన్= చెప్పలేను; అల్లల్ ఎన్నుమ్= దుఃఖమని చెప్పబడుచున్న (అజ్ఞానమను); ఇరుళ్= చీకటిని; శేర్‌తఱ్ఱు= చేరుటకు; ఉపాయుమ్= ఉపాయము; ఎన్నే= ఏది?

వివ:– ఓ నీలఘనాభదేహా! బాలసూర్యునివలె దేదీప్యమానమగు నీ శ్రీపాదము నాహృదయమున నుండి నన్ను మిక్కిలి బాధించుచున్నది. నాకు సేవ సాయింప నీ కిష్టము లేనిచో నిన్ను మరచి పోవునట్లయినను ఉపాయము పల్కుము.

6. కొణ్డల్వణ్ణా కుడక్కూత్తా వినైయేన్ కణ్ణా కణ్ణా, ఎన్
అణ్డవాణా వెన్ఱెన్నై న్నయాళ క్కూప్పిట్టళైzత్తక్కాల్,
విణ్డమ్మేల్‌తాన్ మణ్మేల్‌తాన్ విరినీర్‌క్కడల్‌తాన్ మత్తుత్తాన్,
తొణ్డనే నున్‌కళzల్ కాణ వొరునాళ్ వన్దు తోన్ఱాయే

టీక:– కొణ్డల్‌వణ్ణా= మేఘమువంటి కాంతిగలవాడా!. కుడమ్+కూత్తా= కుంభనృత్యకారీ; వినైయేన్= పాపి నగు నాకు; కణ్ణా= కన్నువంటి; కణ్ణా= కృష్ణుడా; ఎన్= నన్ను రక్షించుటకై; అణ్డవాణా= అండాధిపతి వైనవాడా; ఎన్ఱు= అని; ఎన్నై= నన్ను; ఆళ= దాస్యపరచుకొనుటకై; కూప్పిట్టు= అరచి; అళైzత్తక్కాల్= పిలచినచో;

విణ్తన్‌మేల్‌తాన్= పరమపదమున నయినను; మణ్‌మేల్‌తాన్= భూలోకమున నయినను; విరి= విశాలమగు; నీర్= జలము గల; కడల్‌తాన్= క్షీరసాగరమున నయినను; మత్తుత్తాన్= వేరువిధముగ నయినను; తొణ్డనేన్= చపలుడ నగు నేను; ఉన్= నీ; కళzల్= శ్రీచరణములను= దర్శన మిమ్మా!

వివ:- స్వామీ! నీ సౌందర్యామృతపాన మాశించుచున్న నామనోరథము ఫలించుటకు ఎప్పుడో వచ్చి నాకు సేవ నిచ్చి నన్ను కృతార్థుని చేయుము.

7. వన్దుతోన్ఱా యన్నేలున్ వైయమ్ తాయ మలరడిక్కీళ్z,
మున్ది వన్దు యాన్ నిఱ్ప ముకప్పే కూవి ప్పణికొళ్ళాయ్,
శెన్దణ్ కమలక్కణ్‌కైకాల్ శివన్దవా యోర్, కరునాయిఱు,
అన్ద మిల్లాక్కతిర్ పరప్పి యలర్న్దతొక్కు యమ్మానే

టీక:- తణ్= చల్లని; శెమ్+తామరై= ఎఱ్ఱదామరపూవువంటి; కణ్= కన్నులను; కై= కరములను; కాల్= పాదములను; శివన్దవాయ్= ఎఱ్ఱని అధరమును గల; ఓర్= ఒక; కరు= నల్లని; నాయిఱు= సూర్యుడు; అన్దమ్+ఇల్లా= అంతము (అవధి) లేని; కతిర్= కిరణములను; పరప్పి= పరపి; అలర్న్దతొక్కుమ్= వికసించినట్లున్న; అమ్మనే= స్వామీ; వన్దు= వచ్చి; తోన్ఱాయ్= ప్రత్యక్షమగుమా; అన్నేల్= అట్లు కానిచో; వైయమ్= భూమిని; తాయ= కొలిచిన; మలర్= పుష్పమువంటి; ఉన్+అడి+కీళ్z= నీ శ్రీపాదములక్రింద; యాన్= నేను; మున్ది= ముందుగా; వన్దు= వచ్చి; నిఱ్ప= నిలచునట్లు; ముకప్పే= నీయెదుట; కూవి= పిలచి; పణి= పని; (కైంకర్యము) కొళ్ళాయ్= స్వీకరింపుము.

వివ:- సుందర దివ్యాయవములతో సూర్యునివలె వెలుగొందు స్వామీ! నీవు నాకు సేవ సాధింపుము. అది నీకిష్టము లేనిచో నీవున్న చోటికి నన్నైన పిలిపించుకొనిపోయి నాచేత కైంకర్యము చేయించుకొనుము.

8. ఒక్కు మమ్మా నురువ మెన్ఱెన్నుళ్ళమ్ కుళైzన్దు నాణాళుమ్,
తొక్క మేకప్పల్ కుళాzఙ్గళ్ కాణున్దోఱుమ్ తులైవన్నాన్,
తక్కవైవర్ తమక్కాయ న్నీరైమ్బతిన్మర్ తాళ్ శాయ,
పుక్కనత్తేర్ త్తని ప్పాకా వారాయితువో పోరుత్తమే.

టీక:- అమ్మాన్= స్వామి వగు నీయొక్క; ఉరువమ్= రూపముతో ఒక్కుమ్= సమానముగా నుండును; ఎన్ఱు= అని; ఎన్నుళ్ళమ్= నామనస్సు; కుళైzన్దు= కరగి; నాళ్+నాళుమ్= ప్రతిదినమును; తొక్కు= గుంపుగా చేరిన; పల్= అనేకము లగు; కుళాzఙ్గళ్= సమూహములను; కాణుమ్+తోరుమ్= చూచినప్పుడెల్ల; నాన్= నేను; తులైవన్= బాధపడుచున్నాను; తక్క= మంచి గుణముగల; ఐవర్‌తమక్కాయ్= పంచపాండవులందలి పక్షపాతముతో; అన్ఱు= ఆ భారతయుద్ధకాలమున; ఈర్+ఐమ్+పతిన్మర్= రెండు ఏబదులు (నూర్గురు) దుర్యోధనాధులు; తాళ్= సమూలముగా; శాయ్= చనిపోవునట్లు; పుక్క= (యుద్ధమున) ప్రవేశించిన; నల్= మంచి; తేర్= రథమునకు; తనిప్పాకా= అద్వితీయసారథీ! వారాయ్= రాకున్నావు. ఇతువో= ఇదియా; పొరుత్తమ్= స్నేహము?

వివ:- పాండవపక్షపాతముచే దుర్యోధనాదులను హతమార్చిన ఆశ్రితవత్సలుడా! నీశరీరమువలె నున్న మేఘములను చూచినప్పుడెల్ల నిన్ను తలచి మిక్కిలి దుఃఖించుచున్నాను. నీవు రాకపోయినావు. నీతో చేసిన స్నేహమునకు నాకు గల్గిన ఫలమింతేనా యేమి?

విశే:- మేఘమును చూచి దాని నొక ప్రాణి యనుకొని ప్రియావిరహకాతరు డగు నొక యక్షుడు దానితో సందేశము పంపదలచిన ఘట్ట మీసందర్భమున స్మృతికి రాక మానదు:-

శ్లో॥ ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతః క్వ మేఘః
సందేశార్థాః క్వ పటుకరణైః ప్రాణిభిః ప్రాపణీయాః;

ఇత్యౌత్సుక్యా దవరిగణయన్ గుహ్యక స్తం యయాచే
కామార్తాహి ప్రకృతికృపణా శ్చేతనాచేతనేషు!

-మేఘసందేశము

పొగ, వెలుతురు, జలము; నీరు వీనితో నేర్పడిన యచేతనమగు మేఘముతో విరహసందేశ మెట్లు పంపనగునని యాలోచింపకుండ ఒక యక్షుడు మేఘమును తన ప్రియురాలికి తనసందేశము చేర్పుమని కోరెను. స్వభావకాతరులగు కామార్తులు చేతనాచేతనవివక్ష చేయరు గదా!

9. ఇతువో పొరుత్త మ్మిన్నాళిzప్పడైయా యేఱు మిరుమ్ శిఱైప్పుళ్,
అతువే కొడియా వుయర్త్తానే యెన్టెన్టేఙ్గి యళుzతక్కాల్,
ఎతువే యాక్కరుతుఙ్గొ లిమ్మాఞాలమ్ పొఱై తీర్పాన్,
మతువార్శోలై యుత్తరమతురై ప్పిఱన్ద మాయనే.

టీక:- మిన్= ప్రకాశించు; ఆళిz= సుదర్శనమును; పడైయాయ్= ఆయుధముగా గలవాడా; ఏఱుమ్= వాహనమై; ఇఱుమ్= విశాలమగు; శిఱై= రెక్కలు గల; పుళ్+అతువే= ఆ గరుత్మంతునే; కొడియాయ్= ధ్వజముగా; ఉయర్తాయ్= ఎత్తినవాడా; ఇతువో= ఇదియా; పొరుత్తమ్= పొత్తు! ఎన్టు= అని పలుమారు పలికి; ఏఙ్గి= వెక్కి వెక్కి; అళుzతక్కాల్= ఏడ్చినచో: ఇ+మాఞాలమ్= ఈగొప్ప భూమియొక్క; పొఱై= భారమును; తీర్ప్పాన్= తీర్చుటకై; మతు= మధువు; వార్= ప్రవహించుచున్న; శోలై= తోపులుగల; ఉత్తరమతురై= ఉత్తర మధురలో; పిఱన్ద= అవతరించిన; మాయన్= ఆశ్చర్యచేష్టితుడగు కృష్ణుడు; ఎతువే+ఆక= ఏమని; కరుతుఙ్గొల్= తలచునో.

వివ:- ఓగరుడవాహనా! ఓగరుడధ్వజా! అని నేను పలుమారు పిలచి ఆక్రోశించినను జగద్రక్షణార్థమై వచ్చి యవతరించిన శ్రీకృష్ణుడు నా విషయమును ఏమి చేయతలచెనో తెలియుట లేదు.

10. పిఱన్ద మాయా పారతమ్ పొరుతు మాయా నీయిన్నే,
శిఱన్దకాల్ తీనీర్ వాన్ మణ్ పిఱవు మాయ పెరుమానే,
కఱన్ద పాలుళ్ నెయ్యేపో లివత్తు ళెఙ్గుమ్ కణ్డుకొళ్,
ఇఱన్దు నిన్ఱ పెరుమాయా వున్నై యెఙ్గే కాణ్గేనే.

టీక:- పిఱన్ద= (రామకృష్ణాదులుగా) అవతరించిన; మాయా= ఆశ్చర్యావహుడా; పారుతమ్= భారతయుద్ధసమయమున; పొరుత= పోరుసల్పిన; మాయా= ఆశ్చర్యశక్తియు క్తుడా! నీ= నీవు; ఇన్నే= ఇట్లు; సులభుడ వైనను; శిఱన్ద= మంచి (బలము గల); కాల్= గాలి; తీ= నిప్పు; నీర్= నీరు; వాన్= ఆకాశము; మణ్= భూమి; (వీనికిని) పిఱవుమ్= తక్కిన వానికిని; ఆయ= అంతరాత్మవగు; పెరుమానే= గొప్పవాడా; కఱన్ద= (అపుడే) పిండిన; పాలుళ్= పాలలోనున్న; నెయ్యేపోల్= నెయ్యివలె; ఇవత్తుళ్= ఈవస్తువులలో; ఎఙ్గుమ్= అంతట; కణ్డుకొళ్= చూచుటకు; ఇఱన్దు+నిన్ఱ= దూరముగా ఉన్న; పెరు= గొప్ప; మాయా= ఆశ్చర్యశక్తి గలవాడా; ఉన్నై= నిన్ను; ఎఙ్గొ= ఎచ్చట; కాణ్గేన్= సేవింతును?

వివ:- శ్రియఃపతీ! శిష్టరక్షణార్థమై నీవు అవతరించిన సమయమున నేను పుట్టియుండకపోతిని. ఇప్పుడు నీవు సర్వాంతర్యామివిగా నున్నను నాకంటికి కనుపడక యున్నావు. ఇక నిన్నెపుడు సేవించెదను?

***11. ఎఙ్గే కాణ్గే నీన్దుళాz యమ్మాన్టనై యా నెన్టెన్టు,**
అఙ్గే తాళ్zన్ద శొఱ్కళా లన్దణ్ కురుకూర్ చ్చడకోపన్
శెఙ్గేళ్zశొన్న వాయిరత్తు ళివైయుమ్ పత్తుమ్ వల్లార్ కళ్,
ఇఙ్గే కాణ విప్పిఱప్పే మకిళ్zవ రెల్లియుమ్ కాలైయే.

టీక:- ఇన్= భోగ్యమగు; తుళాయ్= తులసీమాలగల; అమ్మాన్= తన్నై= సర్వేశ్వరుని; ఎఙ్గే= ఎచట; కాణ్గేన్= సేవించెదను; ఎన్టెన్టు= అని పలికి; అఙ్గే= ఆభోగ్యతయందు; తాళ్zన్ద= ప్రపణమగు; శొఱ్కళాల్= శబ్దములచే; అమ్= సుందరమై;

తణ్= చల్లని; కురుకూర్= కురుకానగరస్వామియగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శెజ్జేళ్z= మంచిప్రకారముచేత; శొన్న= సాధించిన; ఆయిరత్తుళ్= వేయిలో; ఇవైయుమ్ పత్తుమ్= ఈపదియు; వల్లార్కళ్= అభ్యసించువారు; ఇజ్జే= ఈలోకముననే; ఎల్లియుమ్+కాలైయుమ్= రేబవళ్ళు; కాణ= (భగవద్గుణములు) అనుభవించి; మకిళ్వzర్= ఆనందింతురు.

వివ:– శ్రియఃపతిభోగ్యతయం దతిప్రావీణ్యము గల నమ్మాళ్వారులు ప్రసాదించిన ఈ పదిపాశురముల నభ్యసించువా రీభూలోకమున నీ జన్మముననే బ్రహ్మానందము అనుభవింతురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

ఎల్లి యుమ్ కాలై యుల్

అవ:– ఆళ్వారునాయకిఆర్తి కొంత తగ్గిన తర్వాత సంశ్లేషించదలచిన సర్వేశ్వరుడు తిరుక్కడిత్తాన మను దివ్యదేశమున వేంచేసియున్నా డనుచున్నారు :

***1. ఎల్లి యుమ్ కాలై యుమ్ తన్నై నినైన్దెళz**
నల్లవరుళ్ నమ క్కే తన్దరుళ్ శెయ్వాన్,
అల్లియ న్తణ్ణ న్దుళాzయ్ముడి యప్పనూర్,
శెల్వర్ కళ్ వాళుzమ్ తిరుక్కడిత్తానమే

టీక:– ఎల్లియుమ్= రాత్రియు; కాలైయుమ్= పగలును; తన్నై= తనను; నినైన్దు= ధ్యానించి; ఎళz= ఉజ్జీవించునట్లు; నల్ల= మంచి; అరుళ్కళ్= కృపలను; నమక్కే= మనకే; తన్దు= ఇచ్చి; అరుళ్శెయ్వాన్= (ఎల్లపుడును) కృపచేయువాడు; అల్లి= పుష్పములతో; అమ్= అందమైన; తణ్= చల్లని; తుళాzయ్= తులసిని; ముడి= కిరీటమున గల; అప్పన్= స్వామి; (వసించు) ఊర్= దివ్యదేశము; శెల్వర్కళ్= (భగవత్కైంకర్య) సంపన్నులు; వాళుzమ్= నివసించు; తిరుక్కడిత్తానమే= తిరుక్కడిత్తానము.

2. తిరుక్కడిత్తానము మెన్నుదై చ్చిన్దైయుమ్,
ఒరుక్కడుత్తుళ్ళే యుఱైయుమ్పిరాన్ కణ్డీర్,
శెరుక్కడు త్తన్ను తికైత్త వరక్కరై
ఉరుక్కెడ వాళి పొళిzన్ద వొరువనే.

టీక:– అన్ను= రావణయుద్ధకాలమున; శెరుక్కడుత్తు= గర్వించి; తికైత్త= మతిభ్రష్టు లైన; అరక్కరై= రాక్షసులయొక్క ; ఉరు= శరీరము; కెడ= నశించునట్లు;

వాళి= బాణములను; పొళిzన్ద= వర్షించిన; ఒరువన్‌కణ్డీర్= ఏకవీరుడేసుడీ; తిరుక్కడిత్తానముమ్= ఆ ఊరునను; ఎన్నుడై= నా; శిన్దైయుమ్= మనస్సునను; ఒరుక్కడుత్తు= ఒకేసారిగా వ్యాపించి; ఉళ్ళే= నాలోపల; ఉఱైయుమ్= నివసించు; పిరాన్= ఉపకారి.

వివ:– రామావతార మెత్తి దుష్టరాక్షసులను బాణవర్షముతో రూపుమాపిన మహావీరుడే యిప్పుడు తిరుక్కడిత్తానమునను నాహృదయమునను ఏకకాలమున నివసించుచున్నాడు.

విశే:– ఇట నీపాశురార్థ మనుసంధేయము :–

పా॥ శేమమ్ శెఙ్గో నరుళే శెరువారుమ్ పట్టాకువ రెన్టు
ఏమ్ మ్బొఱ వైయమ్ శొల్లుమ్ మెయ్యే, పణ్డెల్లా మఱైకూయ్
యామజ్గళో డెఱి వీశుమ్ నజ్గణ్ణ నన్దణ్ణన్దుళాzయ్
తామ మ్బునైయ, అవ్వాడై యీతో వన్దు తణ్ణెన్టతే

–తిరువిరుత్తము

లోకమునకెల్ల సర్వేశ్వరుని కృపయే రక్షకము. వానికటాక్షముచే శత్రువులుగూడ మిత్రు లగుదురు. ఏలయన మునుపంతయు జంకులేక యెదుట నిలిచి ప్రతినిముషము నామీద నిప్పులు పోయుచున్న గాలి శ్రీకృష్ణానుగ్రహపాత్రుడనై యిప్పుడు వాని ప్రసాద మగు తిరుత్తుళాయిని శిరస్సున దాల్చగానే చల్లగ వీచి నా కాహ్లాదకారి యగుచున్నది.

3. ఒరువ రిరువ రోర్ మూవ రెన నిన్టు
ఉరువు కరన్దుళ్ళున్దోఱుమ్ తిత్తిప్పాన్,
తిరు వమర్ మార్వన్ తిరుక్కడిత్తానత్తై,
మరువి యుఱైకిన్ట మాయప్పిరానే.

టీక:– ఒకరు; ఇరువర్= ఇద్దరు; మూవర్= ముగ్గురు; ఎన= అనునట్లు, నిన్టు= ఉండి; ఓర్= అద్వితీయ మగు; ఉరు= దేహమును; కరన్దు= (వారి కంటికి)

కనుపింపకుండ (చేసిన వాడును) తిరు= శ్రీదేవి; అమర్= వేంచేసి యున్న; మార్వన్= వక్షము గలవాడును; తిరుక్కడిత్తానత్తై= తిరుక్కడిత్తానమున; మరువి= అమరి యుండి; ఉఱైకిన్ట= వసించు; మాయప్పిరాన్= ఆశ్చర్యావహుడును అగు స్వామి; ఉళ్ళమ్+తోఱుమ్= తలచినప్పు డెల్ల; తిత్తిప్పాన్= మధురముగా నున్నాడు.

వివ:– మూలబలముతో పోరునపుడు కొంతకాల మొకరుగాను. కొంతకాల మిద్దరుగాను కొంతకాల మనేకులుగాను. కొంతకాలము కనుపించకయు నుండి యుద్ధము చేసిన రక్కసులను చంపి మహాశూరుడు శ్రీరాముడు శ్రీదేవీసహితుడై తిరుక్కడిత్తానమున వేంచేసియుండి నేను ధ్యానించునపు డెల్ల నాకు మిక్కిలి యానందము కల్గించుచున్నాడు.

4. మాయప్పిరా నెన వల్వినై మాయ్‌న్దఱ,
నేశ త్తినాల్ నెఞ్జమ్ నాడు కుడికొణ్డాన్,
తేశ త్తమరర్ తిరుక్కడిత్తానత్తై
వాశప్పొళిzల్ మన్ను కోయిల్ కొణ్డానే.

టీక:– తేశమ్= తేజస్సు గల; అమరర్= నిత్యసూరులకు (ప్రాప్యమై); వాశమ్= పరిమళించు; పొళిzల్= తోటలు; మన్ని= ఆవరించియున్న, తిరుక్కడిత్తానత్తై= తిరుక్కడిత్తానమును; కోయిల్= నివాసముగా; కొణ్డాన్= స్వీకరించిన; మాయమ్+పిరాన్= ఆశ్చర్యభూతు డగు స్వామి; ఎన్‌వల్‌వినై= నాచెడ్డ కర్మములు; వాయ్‌న్దఱ= నశించిపోవునట్లు; నేశత్తినాల్= స్నేహముచే; నెఞ్జమ్= (నా) మనసనెడి; నాడు= దేశమును; కుడి= వాసస్థానముగా; కొణ్డాన్= చేసికొన్నాడు,

వివ:– మహాతేజస్వులగు నిత్యసూరులకు నివాసభూమి యైన తిరుక్కడిత్తానమున నివసించు సర్వేశ్వరుడు ముందు నాయెదలో చేరి యిపుడు దానినే నివాసముగ చేసుకొనియున్నాడు సుడీ!

5. కోయిల్కొణ్డా న్డన్ తిరుక్కడిత్తానత్తై,
కోయిల్కొణ్డా నతనోడు మెన్నెఞ్జకమ్,
కోయిల్కొళ్ తెయ్వ మెల్లామ్ తొళz, వైకున్దమ్
కోయిల్కొణ్డ కుడక్కూత్త వమ్మానే.

టీక:– కోయిళ్కొళ్= కోవెలలో గల; తెయ్వవ్+ఎల్లావ్= నిత్యసూరులందరు; తొళz= ఆశ్రయించునట్లు; వైకున్దమ్= వైకుంఠమును; కోయిల్కొణ్డ= నివాసముగా గొన్నవాడును; కుడమ్+కూత్తమ్+అమ్మాన్= కుంభనృత్యము చేసినవాడును అగుస్వామి; తిరుక్కుడిత్తానత్తై= తిరుక్కడిత్తానమును; తన్కోయిల్కొణ్డాన్= తనకు నివాసముగా చేసికొనెను; అతనోడుమ్= దానితోపాటు; ఎన్+ఎఞ్జ+అకమ్= నా మనస్సును; గృహమును కోయిల్కొణ్డాన్= వాసస్థానముగానే చేసికొనెను.

వివ:– నిత్యసూరులు పరివేష్టించి యుండగా శ్రీవైంకుంఠమున విజయం చేసియున్న సర్వేశ్వరుడు నన్ను పరిగ్రహించుటకై తిరుక్కడిత్తానమునకు దిగి వచ్చినాడు; అటనుండి తిన్నగా నిప్పుడు వచ్చి నా హృదయాలయమునే నివాసముగా చేసికొని యున్నాడు.

6. కూత్తవమ్మాన్ కొడియే నిడర్ ముత్తవుమ్,
మాయ్త్తవమ్మాన్ మతుశూతవమ్మా నుఱై,
పూత్త పొళిzల్ తణ్ తిరుక్కడిత్తానత్తై,
ఏకత్తనిల్లా కుటిక్కొళ్మి నిడరే.

టీక:– కూత్త= (మధుర) దివ్యచేష్టలు గల; అమ్మాన్= స్వామియు; కొడియేన్= పాపియునగు నా; ఇడర్ ముత్తవుమ్= (భగవత్) విశ్లేష దుఃఖమును; పూర్తిగా; మాయ్త్త= మాపిన; అమ్మాన్= ప్రభువును; ఉఱై= నివసించు; పూత్త= పుష్పించిన; పొళిzల్= తోటలు గల; తణ్= చల్లని; తిరుక్కడిత్తానత్తై= తిరుక్కడిత్తానమును; ఏత్త= స్తుతించగా; ఇడర్= దుఃఖములు; నిల్లా= నిలువవు; కుటి+కొళ్మిన్= (దీనిని మనస్సున; నిలుపు కొనుడు).

వివ:– ఓ చేతనులారా! ఆశ్రితులయొక్క విరోధులను రూపుమాపు సర్వేశ్వరుడు విరాజిల్లియున్న తిరుక్కడిత్తానమును మీరు స్తుతించినచో మీ పాపరాశి భస్మమయిపోవును.

7. కొళ్ మి నిడర్ కెడ వుళ్ళత్తు క్కోవిన్దన్,
మణ్ విణ్ ముళుzతు మళన్ద వొణ్తామరై,
మణ్ణవర్ తామ్ తొళz వానవర్ తామ్ వన్దు,
నణ్ణు తిరుక్కడిత్తాననకరే.

టీక:– మణ్= భూమిని; విణ్= ఆకాశమును; ముళుzతు= మొత్తముగా; అళన్ద= కొలిచిన; కోవిన్దన్= గోవిందుని; ఒణ్= అందమగు; తామరై= శ్రీపాదపద్మములను; మణ్ణవర్తావ్= భూలోకవాసులు; తొళz= ఆశ్రయించునట్టిదియు; వానవర్తామ్= నిత్యసూరులు కూడ; వన్దు= వచ్చి; నణ్ణుమ్= ఆశ్రయించునట్టిదియునగు; తిరుక్కడి త్తాననకరై= తిరుక్కడిత్తాన మను నగరమును; ఇడర్= దుఃఖ మంతయు; కెడ= నశించునట్లు; ఉళ్ళత్తు= హృదయమున; కొళ్మిన్= ఉంచు (నిలుపు) కొనుడు.

వివ:– ఓ చేతనులారా! ఉభయవిభూతులును (పరమపదమును ఇతర లోకములును) తన శ్రీచరణరేణువులను శిరసావహించునట్లు దిగి వచ్చి స్వామివారు వేంచేసియున్న తిరుక్కడిత్తానమను దివ్యదేశమును తలంచినంతనే సమస్తపాపములు పటాపంచలగును.

విశే:– ఈ శ్రీచరణరేణువుల మహిమ మొట్టమొదట తెలియజేసినది అహల్య. శిలయైపడియుండిన గౌతమపత్ని అహల్య శ్రీచరణ స్పర్శకే యథారూపము ప్రాప్తించెను కదా! ఈ చరణరేణువులెచట చెదరిపోవునో యను భయముచేతనే గదా శ్రీరామచంద్రుని

కనన్య మిత్రుడగు గుహుడు గంగాతీర సైకత ప్రదేశమున అంకితమైన చరణముద్రలను నిద్రాహారములు మాని పదునాలుగు సంవత్సరములు కాపాడినాడు.

అంధభక్తికవిశేఖరుడు సూరదాసు తన్మయుడై కేవల జ్ఞాననేత్రములతో ఆ పరాత్పరుని శ్రీచరణకమలములను పాడిన యీగీత భావము సహృదయైకసంవేద్యము గదా:-

గీ॥ **భజ మన్ నంద నందన చరన్**
పరమ పంకజ్ అతి మనోహర్, సకల్ సుఖ కేకరన్
జాసు పద రజ పరస్ గౌతమ్ నారి గతి ఉద్ధరన్
జాసుమహిమాప్రగటికేవట్, ధోయివగ్సిర్ ధరన్,
కృష్ణ పద మకరంద్ పావన్, ఔర్ నహి సర్ బరన్
సూర్ భజి చరనారవిందని మిటైజీవన్ మరన్.

ఈ గీతాభావమిది :- మనసా! నందనందనుని శ్రీచరణములు సదా భజియింపుము. ఆ చరణకమలము లత్యంత మనోహరములు. సకల సుఖప్రదములు. వాని చరణరేణువు స్పర్శతోనే అహల్యాగుహులు తరించినారు. అట్టి చరణారవిందమును పానముచేసిన వారికి జన్మమరణములుండవు సుమీ.

8. తాననకర్కళ్ తలైచ్చిఅ న్దెజ్జెఙ్గుమ్,
వానిన్నిలమ్కడల్ ముత్తు మెమ్మాయత్కే,
ఆనవిడత్తు మెన్నెఞ్జమ్ తిరుక్కడి
త్తాననకరుమ్, తనతాయప్పతియే.

టీక:- వాన్= పరమపదము; ఇన్నిలమ్= ఈ భూలోకము; కడల్= క్షీరాబ్ధి; ఎఙ్గెఙ్గుమ్= అన్ని దేశములందు నున్న; నకర్కళ్= దివ్య దేశములు; ముత్తుమ్ అన్నియు; ఎమ్మాయరేz= నా స్వామికే, తలై+శిఱైన్ద= శ్లాఘ్యములైన; తానమ్= (వాస) స్థానములు; ఆనవిడత్తుమ్= అయియున్నను; ఎన్నెంజుమ్= నా మనస్సును; తిరుక్కడిత్తాననకరుమ్=

తిరుక్కడిత్తాన మను దివ్యదేశమును; తన్= తనకు; తాయమ్= దాయభాగముగా లభించిన; పతి= స్థానముగా (తలచి యున్నాడు.)

వివ:- తాను వేంచేసిన దివ్యదేశము లనేకములున్నను; సర్వేశ్వరుడు నా మనస్సును తిరుక్కడిత్తానమును ఈ రెంటిని మిక్కిలి ఆశించుచున్నాడు.

9. తాయప్పతికళ్ తలైచ్చిఅ న్దెజ్జెఙ్గుమ్,
మాయ త్తినాల్ మన్ని వీ త్తిరున్దానుఱై,
తేశ త్తమరర్ తిరుక్కడిత్తానత్తుళ్
ఆయర్క్కతిపతి యఱ్ఱుతన్దానే.

టీక:- తలై+శిఅన్ద= మిక్కిలి శ్లాఘ్యములై; తాయమ్= అనాది సిద్ధములైన; పతికళ్= దివ్యదేశములు; ఎఙ్గెఙ్గుమ్= అన్నింటిలోను; ఉఱై= నివసించువాడును; ఆయర్క్కు= గోపకులమునకు; అతిపతి= అధిపతియునగు; అచ్చుతన్తాన్= అచ్యుతుడు; తేశమ్= తేజస్సుగల; అమరర్= నిత్యసూరులకు (ప్రాప్యమగు), తిరుక్కడిత్తానత్తుళ్= ఆ దివ్యదేశమున; మాయత్తినాల్= (తన) సంకల్పముతో; మన్ని= అమరి; వీత్తిరున్దాన్= వేంచేసి యున్నాడు.

వివ:- అన్ని దేశములును సర్వేశ్వరుడైన తన కనాదిగా వాసస్థానములే యయి యున్నను, స్వామి నన్నంగీకరింప మిక్కిలి యనుకూలముగా భావించి తిరుక్కడిత్తానమునే మిక్కిలి యాదరించుచున్నాడు.

10. అఱ్ఱుతన్ నారాయణ నరి వామనన్,
నిఱ్ఱుతు మేవి యిరుప్ప తెన్నెఞ్జకమ్,
నఱ్ఱుకళ్z వేతియర్ నాన్మఱై నిఱ్ఱతిర్,
కఱ్ఱుకచ్చోలై తిరుక్కడిత్తానమే.

టీక:- నల్+పుకళ్z= మంచి కీర్తి గల; వేతియర్= వైదికులు (చదువునట్టి, నాల్ మఱై= నాల్గువేదములు; నిన్ఱు= ఎల్లప్పుడు ఉండి; అతిర్= ఘోషించు చున్నదియు;

కఱ్పకమ్+శోలై= కల్పవృక్షోద్యానములు గలదియునగు; తిరుక్కడిత్తానత్తు= అచట వేంచేసి యున్నవాడును; అరి= (ఆశ్రితులపాపములు) హరించువాడును. వామనన్= వామనావతార మెత్తినవాడును; అఱ్పుతన్= అద్భుతుడునుఅగు; నారాయణన్= శ్రీమన్నారాయణుడు; నిఱ్పతుమ్= నిలచుటయు; మేవి+ఇరుప్పతుమ్= అమరికతో వేంచేసియుండుటయు; ఎన్+నెంజు+అకమ్= నా మనస్సను గృహముననే (సుడీ!)

వివ:– ఇదివరలో తిరుక్కడిత్తానమున విరాజిల్లి యుండు శ్రీమన్నారాయణు డిప్పుడు నా మనస్సునందే ప్రేమతో వేంచేసియున్నాడు.

***11. శోలై త్తిరుక్కడిత్తానత్తుఱై తిరు**
మాలై మతిళ్ కురుగూర్ చ్చడకోపన్ శొల్,
పాలోడముతన్న వాయిర త్తిప్పత్తుమ్,
మేలై వైకున్ద త్తిరుత్తుమ్ వియన్దే.

టీక:– శోలై= తోటలుగల; తిరుక్కడిత్తానత్తు= అచట; ఉఱై= నివసించుచున్న; తిరుమాలై= శ్రియఃపతి విషయముగా; మతిళ్= ప్రాకారములుగల; కురుకూర్= కురుకాధిపతి; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= పలికినట్టి; పాల్+ఓడు= పాలలో గలసిన; అముతు+అన్న= అమృతమువంటి; ఆయిరత్తు= వెయ్యిపాశురములలో; ఇప్పత్తుమ్= ఈ పదిపాశురములును; వియన్దు= సంతోషించి; మేలై= మేలయిన; వైకున్దత్తు= శ్రీవైకుంఠమున; ఇయత్తుమ్= స్థాపించియుంచును.

వివ:– తిరుక్కడిత్తానమున వేంచేసియున్న శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన ఈ పదిపాశురముల నభ్యసించువారు దివ్యాను భావసంపత్కరమగు శ్రీవైకుంఠమును పొందుదురు.

విశే:– ఇట నీ శ్లోకభావము సుసంగతము :–

శ్లో॥ తదుపగతసమాససంధి యోగం
సమమధురోపరతార్థ వాక్యబద్ధమ్,
రఘువర చరితం మునిప్రణీతం
దశశిరసశ్చ వధం నిశామయధ్వమ్.

మంచి సంధి సమాసయోగముకలదై; మధురవాక్యనిబద్ధమై; వాల్మీకి మహర్షి ప్రణీతమగు రావణవధను ప్రతిపాదించు నీ శ్రీమద్రామాయణచరిత్ర మాకర్ణింపుడు. సరిగ నిట్టిదే గదా ఈ దివ్యకావ్యప్రబంధము గూడ.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

ఇరు త్తుమ్ వియన్దెన్నె

అవ:– ఆళ్వారులఆర్తి తీరునట్లు సర్వేశ్వరుడు వారితో సంశ్లేషింపగా ప్రీతిపరవశులై వారిట్లనుచున్నారు :–

1. ఇరుత్తుమ్ వియ న్దెన్నె త్తన్పొన్నడిక్కీ ళెzన్టు,
అరుత్తి త్తెనైత్తోర్ పలనాళళెz త్తేఱ్ఱు,
పొరుత్త ముడై వామనన్తాన్ పుకున్దు, ఎన్తన్
కరుత్తై యుఱ వీ త్తిరున్దాన్ కణ్డుకొణ్డే.

టీక:– ఎన్నె = నన్ను; తన్= తన; పొన్= అందమైన; అడి+కీళ్z= శ్రీపాదముల క్రింద; వియన్దు= సంతోషించి; ఇరుత్తుమ్= ఉంచును (అని); అరుత్తిత్తు= అర్థించి; ఎనైత్తోర్ పలనాళ్= అనేక దినములు; అళెzత్తేఱ్ఱు= పిలచిన నా విషయమై; పొరుత్తమ్+ఉడై= పొత్తుగల; వామనన్= వామనుడు; తాన్= తానే; పుకున్దు= ప్రవేశించి; ఎన్తన్= నా యొక్క; కరత్తై= మనోరథమును; ఉఱ= పొంది; కణ్డుకొణ్డు= (నన్ను) కటాక్షించుచు; వీత్తిరున్దాన్= వేంచేసియున్నాడు.

వివ:– ఓ శ్రియఃపతీ! నన్ను నీ శ్రీపాదమూలమున చేర్చుకొమ్మని నేను ప్రార్థింప, నాయనయు నంగీకరించి మిక్కిలియాదరముతో నా మనస్సులో వేంచేసియున్నాడు.

2. ఇరున్దాన్ కణ్డుకొ ణ్డెనతేళెzనెఞ్జాళుమ్,
తిరున్దాతవో రైవరై తేన్దయ్ఱ మన్ని,
పెరున్దాళ్ కళిత్తుక్కరుళ్ శెయ్త పెరుమాన్,
తరున్దా నరుళ్ తా నినియా నతియేనే.

టీక:– ఎనతు= నా; ఏళెz= చపల మయిన; నెంజు= మనస్సును; ఆళుమ్= స్వాధీనము చేసికొన్నవై; తిరున్దాత= అణగని; ఓర్= క్రూరమైన; ఐవరై= పంచేంద్రియములును; తేయ్న్దు= క్షీణించి; అఱ= నశించుచున్నట్లు; కణ్డుకొణ్డు= కటాక్షించుచు; మన్ని= అమరికతో; ఇరున్దాన్= (నాలో) ఉన్నాడు; పెరుమ్= గొప్ప; తాళ్= పాదములుగల; కళిత్తుక్కు= గజేంద్రాళ్వారుకు; అరుళ్శెయ్త= కృపచేసిన; పెరుమాన్= సర్వేశ్వరుడు; తాన్= తాను; తరుమ్= (గజేంద్రునికి) ఇచ్చు; అరుళ్ తాన్= అనుగ్రహమును; ఇని= ఇక మీద; యాన్= నేను; అతియేన్= (ఒక గొప్పదిగా) తలపను.

వివ:– సర్వేశ్వరుడు నా పంచేంద్రియముల దుర్వ్యాపారములు నిరోధించి నన్ననుగ్రహించి నాయెదలో వేంచేసి యుండుటకంటె గజేంద్రునకు స్వామి చేసిన మేలు గొప్పది కాదు.

విశే:– ఇట నీ పాశురార్థ ముదాహరణీయము :–

పా. శూతనాయ్ క్కళ్వ నాకి త్తూర్ త్తరో డిశైన్ద కాలమ్
మాతరార్ కయఱ్కు ణెన్నుమ్ వలైయుట్పట్టళుzన్దువేనై
పోతరే యెన్ను శొల్లి ప్పున్దియిల్ పుకున్దు తన్బా
లాతరమ్ పెరుక వైత్త వళzకనూ రరఙ్గమన్తే!

–తిరుమాల

ఈశ్వరుడు లేడని ధర్మము లేదని కొంత కాలము పలికినాను. కొంతకాలము ఈశ్వరునికి శేషమగు ఆత్మను నాదని వాదించు వంచకులతో సాంగత్యము చేయునట్టి విషయలోలురగు వారితో కలసి స్త్రీలవలలో దగులుకొన్నాను. ఇట్టి అధమాధముడ నగు నన్ను కనికరించి చేరదీసినాడు రంగనాథుడు. తన దివ్యసుందర విగ్రహమును నాకు సేవింపజేసి నా హృదయమున

ప్రవేశించి తన విషయమున భక్తి నభివృద్ధి చేసిన శ్రీరంగనాథుని దివ్యనివాసము శ్రీరంగమే గదా!

3. అరుళ్ తా నినియా నఱియే నవనెన్నుళ్,
ఇరుళ్ తా నఱవీ త్తిరున్దానితువల్లాల్,
పొరుళ్ తా నెనిల్ మూవులకుమ్ పొరుళల్ల,
మరుళ్ తా నీతో మాయమయక్కు మయక్కే

టీక:– అరుళ్ తాన్= (మునుపు చేసిన) అనుగ్రహము గూడ; ఇని= ఇపుడు; యాన్= నేను; అఱియేన్= (గొప్పదిగా) ఎంచను; (ఏలియన) అవన్= ఆ సర్వేశ్వరుడు; నిన్నుళ్= నాహృదయమున నున్న; ఇరుళ్ తాన్= అజ్ఞానము; అఱ= నశించునట్లు; వీత్తిరున్దాన్= వేంచేసి యున్నాడు; ఇతు+అల్లాల్= ఇది గాక; పొరుళ్తాన్+ఎనిల్= (సర్వేశ్వరునకు తన్ను మించిన) పురుషార్థము గలదా అన్నచో; మూ+ఉలకుమ్= మూడు పొరుళ్+అల్ల= వానికి పురుషార్థము కాదు; ఈతు తాన్= ఇది; వరుళ్= (నా యొక్క) భ్రమయో; మాయమ్= ఆశ్చర్యకరములగు; మయక్కు= భ్రమింపజేయు (తన) పనులచే; మయక్కే= (వాడు) భ్రమింపజేసేనేమో.

వివ:– సర్వేశ్వరుడు నా యజ్ఞానము పోగొట్టి నా మనస్సులోనే వేంచేసియుండి తన కింతకంటె గొప్ప పురుషార్థము లేదని నిరూపించినాడు. నాయందు వానికింత యనుగ్రహముండుట అసంభవము గాన నేనే ఈ విషయమున భ్రమపడి యుండవచ్చును.

4. మాయ మయక్కు మయక్కా నెన్నై వఞ్జిత్తు,
ఆయ నమరర్ క్కరియే ఱెనతమ్మాన్,
తూయ శుడర్ చ్చోతితన తెన్ను ళ్వైత్తాన్,
తేశమ్ తికళుzమ్ తన్తిరువరుళ్ శెయ్తే.

టీక:– అమరర్క్కు= నిత్య సూరులకు; అరియేఱు= సింహశ్రేష్ఠమై; ఆయన్= గోపాలుడగు; ఎనతమ్మాన్= నా స్వామి; తేశమ్ తికుళుzమ్= దేశమంతయు ప్రసిద్ధ మగునట్లు; తన్= తన; తిరు+అరళ్= నిర్హేతుక కృపను; శెయ్తు= చేసి; తనతు= తన; తూయ= నిర్మలమై; శుడర్= ఉజ్జ్వలమగు; శోతి= తేజోమయ దివ్యవిగ్రహమును; ఎన్నుళ్= నాహృదయమున; వైత్తాన్= ఉంచెను; ఎన్నై= నన్ను; వఞ్జిత్తు= వంచించి; మాయమ్= ఆశ్చర్యవ్యాపారము చేత; మయక్కాన్= భ్రమింపజేయడు.

వివ:– నిత్యసూరి పరిషన్నిషేవ్యమానుడును, సింహశ్రేష్ఠుడును. గోపాల బాలుడునునగు నాస్వామి నిర్హేతుకకృపతో నామనస్సులోనే భద్రముగా వేంచేసియున్నాడు. ఇది నాభ్రమ కానే కాదు.

5. తికళుzమ్ తన్తిరువరుళ్ శెయ్తులకత్తార్
పుకళుzమ్ పుకళ్z నతు కాట్టి త్తన్దు, ఎన్నుళ్,
తికళుzమ్ మణికున్ఱ మొన్ఱే యొత్తు నిన్ఱాన్,
పుకళుzమ్ పుకళ్z మత్తెనక్కు మోర్ పొరుళే

టీక:– తికళుzమ్= ప్రకాశించుచున్నను; తన్తిరు+అరుళ్= తన నిర్హేతుక కృపను, శెయ్తు= చేసి; ఉలకత్తార్= లోకమందలివారు, పుకళుzమ్= కొనియాడెడి; అతుపుకళ్z= ఆ కొనియాడుటను; తాన్= తాను; కాట్టి+తన్దు= చూపి; ఎన్నుళ్= నాహృదయమున తికళుzమ్= ప్రకాశించుచున్న; ఒన్ఱు= ఒక; మణి+కున్ఱమ్+ఒత్తు= రత్నపర్వతమువలె; నిన్ఱాన్= ఉన్నాడు; ఎనక్కు= నాకు; మత్తు= వేరగు! పుకళుzమ్ పుకళ్z= పొగడునట్టి పొగడ్త; ఓర్= ఒక; పొరుళే= పురుషార్థమగునా?

వివ:– నా విషయమున సర్వేశ్వరు డింత గొప్ప యుపకారము చేసినాడని లోకు లందరు పొగడునట్లు నా హృదయమున మిక్కిలి ప్రేమతో వేంచేసియున్న కీర్తికంటె వానికి మరొక కీర్తి లేదు.

6. పొరుళ్ మత్తెనక్కు మోర్ పొరుళ్ తన్నిళ్ శీర్క్క
త్తరుమేల్, పినై్న్నియా ర్కవన్ తనై్న్న కొ్కడుక్కుమ్
కరుమాణి క్కున్నత్తు త్తామరై పోల్,
తిరుమార్పుకాల్ కణ్కై శెవ్వా యున్దియానే.

టీక:– కరుమాణిక్కమ్+కున్నత్తు= నీలమణి పర్వతముపై నున్న; తామరై+పోల్= పద్మమును బోలె శోభిల్లుచున్న; తిరుమార్పు= శ్రీదేవికి(నెలవగు) వక్షఃస్థలము; కాల్= శ్రీపాదములు; కణ్= నేత్రములు; కై= శ్రీహస్తములు; శెమ్= ఎఱ్ఱని; వాయ్= అధరము; ఉన్దియాన్= దివ్యనాభి ఇవి గల సర్వేశ్వరుడు; మత్తు= వేరగు; పొరుళ్ తన్నిల్= పురుషార్థములలో; ఎనక్కు= నాకు; ఓర్= ఒక; శీర్క్కు= శ్లాఘ్యమగు; పొరుళ్= పురుషార్థమును; తరుమేల్= ఇచ్చినచో; పినై్న్న= మఱియు; అవన్తనై్న్న= వానిని; యార్క్కు= ఎవరికి; కొడుమ్= ఇచ్చును?

వివ:– "ఈ నమ్మాళ్వారులకు మరియొక పురుషార్థము నేనిచ్చినచో నన్ను పురుషార్థముగా స్వీకరించువా రెవ్వరును లేరు గాన వీనికే నన్నిచ్చెద" నని తలచి సర్వేశ్వరుడు నాయందు మిక్కిలి యాదరముతో తన దివ్యస్వరూపము నాకు సేవింప ననుగ్రహించినాడు.

విశే:– ఇట నీ గాథార్థము ప్రకరణోచితము :-

పా॥ మన్ది పాయ్వడ వేజ్గడమామలై, వానవర్ కళ్
శన్ది శెయ్య నిన్ఱా నరఙ్గ త్తరవి నణైయాన్
అన్దిపోల్ నిఱత్తాడైయు మతన్మే లయనై ప్పడైత్త తోరెళిzల్
ఉన్దిమే లతన్రో వడియేనుళ్ళత్తి న్నుయిరే
–అమలనాతిపిరాన్

తిరుమలపై మగకోతులు పనసచెట్ల కొమ్మలనుండి క్రిందకి ప్రాకుచు దూకుచు ఉండును. ఆ పర్వతమున శ్రీనివాసుడు నిత్యసూరులు తనను సేవింప

ననువుగా నిలచియుండి భక్తులకు దర్శన మిచ్చుచుండును. ఆ స్వామి శ్రీరంగనాథుడై శ్రీరంగమున శేషశయ్యపై పవళించియుండును. మిలమిల లాడు నా స్వామిపీతాంబరముమీదను బ్రహ్మను కన్నట్టి నాభీకమలముమీదను నా జీవుడు సదా రమించుచుండును.

7. శెవ్వా యున్ది వెణ్ పల్ శుడర్క్కుళైz, తన్నో
డెవ్వాయ్ చ్చుదరుమ్ తమ్మిల్ మున్వళాయ్కొ్ళ్ళ,
శెవ్వాయ్ ముఱువలో డెనతుళ్ళ త్తిరున్ద
అవ్వా యన్ఱి యానఱియేన్ మత్తరుళే

టీక:– శెమ్= ఎఱ్ఱని; వాయ్= అధరము; ఉన్ది= నాభి; వెళ్= తెల్లని; పల్దంతములు; శుడర్= ప్రకాశించు; కుళైz= (మకర) కుండలములు; తన్నోడుమ్= వీనితోగూడ; ఎవ్వాయ్= సమస్తావయవములయొక్క; శుదరుమ్= కాంతియు; తమ్మిల్= తమలో; మున్= ముందుగా వచ్చి; వళాయ్+కొళ్ళ= (నన్ను) చుట్టుకొనగా; శెమ్= ఎఱ్ఱని; వాయ్= పెదవిపై నున్న; ముఱువల్ ఓడు= మందహాసముతో గూడ; ఎనతు+ఉళ్ళత్తు= నాహృదయమున; ఇరున్ద= వేంచేసియున్న; అవ్వాయన్ఱి= ఆ విధము తప్ప; యాన్= నేను; మత్తు+అరుళ్= వేరొక విధమును; అఱియేన్= ఎరుగను.

వివ:– అత్యద్భుతమగు దివ్యావయవసౌందర్యముతో అందముగా మందహాసము చిందించుచు స్వామి నాహృదయమున వేంచేసిన సంస్థానమును తప్ప మరొకదానిని స్మరించను.

8. అఱియేన్ మత్తరు ళెనై్న్న యాళు మ్పిరానార్,
వెఱితే యరుళ్ శెయ్వర్ శెయ్వార్క ట్కుకన్దు,
శిఱియేనుడై చ్చిన్దైయుళ్ మూవులకుమ్, తన్
నెఱియా వయిత్తి ట్కొణ్డు నిన్ఱొళిzన్దారే

టీక:– మత్తు= అరుళ్+వేఱొక యుపకారమును; అఱియేన్= ఎరుగును; ఎన్నై= నన్ను; ఆళుమ్= దాస్యపరచుకొనిన; పిరానార్= స్వామి; శెయ్‌వార్‌కట్కు= తనచే నంగీకరింపదగినవారికి; ఉకన్దు= సంతోషించి; వెఱితే= నిర్హేతుకముగానే.అరుళ్ శెయ్‌వర్= కృపజేయును; మూవులకుమ్= మూడు లోకములను; నెఱియా= ఒక ప్రమాదమును రాకుండునట్లు; తన్‌వయిత్తిఱ్కొణ్డు= తన యుదరమున నుంచుకొని; శిఱియేనుడై= అతిక్షుద్రుడనగు నాయొక్క; శిన్దైయుళ్= హృదయమున; నిన్ఱొళిzన్దాన్= వేంచేసియుండెను;

వివ:– స్వామి మూడులోకములను తన యుదరమున నుంచుకొని నా హృదయమున వేంచేసియున్నాడు. దానికి కారణము వాని నిర్హేతుకకృపయే.

9. **వయిత్తి ఱ్కొణ్డు నిన్ఱొళిzన్దారుమ్ యవరుమ్,**
వయిత్తి ఱ్కొణ్డు నిన్ఱొరు మూవులకుమ్ తమ్
వయిత్తిఱ్కొణ్డు నిన్ఱ వణ్ణమ్ నిన్ఱ మాలై,
వయిత్తిఱ్కొణ్డు మన్నవైత్తేన్ మతియాలే

టీక:– వయిత్తిఱ్కొణ్డు= కడుపులో పెట్టుకొని; నిన్ఱొళిzన్దారుమ్= రక్షించు క్షత్రియాదులను; యవరుమ్= వారికంటె వేరైన బ్రాహ్మణులను; వయిత్తిల్‌కొణ్డు= వారిని గూడ కడుపులో నుంచుకొన్న; ఒరు= అద్వితీయ మగు; మూవులకుమ్= త్రైలోక్యమును; వయిత్తిల్‌కొణ్డు= తన యుదరమున నుంచుకొని; నిన్నవణ్ణమ్= యథాపూర్వకముగా; నిన్ఱ= వేంచేసియున్న; మాలై= సర్వేశ్వరుని; మతియాలే= సమ్మతిచేత; వయిత్తిల్‌కొణ్డు= హృదయమున స్వీకరించి; మన్న= అమరిఉండునట్లు; వైత్తేన్= ఉంచుకొంటిని.

వివ:– నేను నిషేధింపనందున త్రిలోకములను కుక్షిలో నిడుకొన్న సర్వేశ్వరుడు వచ్చి నామనస్సున ప్రవేశించినాడు. ఇదెంత చమత్కార విషయము!

10. **వై త్తేన్ మతియా లెనతుళ్ళత్తక త్తే,**
ఎయ్‌త్తే యొళిzవేనల్లే నెన్ఱు మెప్పోతుమ్,
మొయ్‌త్తే తిరై మోతు తణ్పాఱ్కడలుళాల్,
పై త్తే శుడర్ ప్పామ్బణై నమ్బరనైయే

టీక:– ఏయ్= తగిన; తిరై= అలలు; మొయ్‌త్తు= నిరంతరముగా; మోతు= సాగుచున్న; పాఱ్కడలుళ్= క్షీరసాగరమున; పైత్తు= విశాలఫణములతో; ఏయ్= అనురూపసౌకుమార్యము గల్గి; శుడర్= తేజస్సుతోనొప్పారు; పామ్బు+అణై= శేషశయ్య గల; నమ్= మన; పరనై= పరుని (స్వామిని); ఎనతు= నా; ఉళ్ళత్తకత్తే= హృదయమున; మతియాల్= అనుమతిచే! వైత్తేన్= ఉంచితిని; ఎన్ఱుమ్= సదా; ఎప్పోతుమ్= అన్ని దేశములందును; ఎయ్‌త్తే= యొళిzవేనల్లేన్= విశ్లేషించి దుఃఖము నందను.

వివ:– చక్కనిఅలలు సదా సాగుచుండగా క్షీరసాగరమున భోగిభోగ పర్యంకమున శయనించిన శ్రియఃపతిని నా హృదయమున నుంచుకొన్నాను. ఇక వాని నెడబాసి క్లేశము ననుభవించు ప్రసక్తి యెంత మాత్రము రానీయను.

విశే:– ఇట నీశ్లోకార్థము సుసంగతము :–

శ్లో॥ **క్షీరసాగరతరంగశీకరా**
పారతారకిత చారుమూర్తయే,
భోగిభోగశయనీయ శాయినే
మాధవాయ మధువిద్విషే నమః

–ముకుందమాల

దీని యర్థమే ఈ పద్యము :–

చ. **శ్రీలక్ష్మితో గూడి క్షీ రాబ్ధియందు**
నీలమేఘచ్ఛాయ బోలు నెమ్మేనిపై

తరగల నలికిడిన్ బరగు తుంపురులు
వరలంగ ముత్యాలవరుసలై యొప్ప
పన్న గాధిపు దివ్యపర్యంకమందు
పన్నుగా పవళించు పరమపదనాథు
భవబంధముక్తి కై భక్తిప్రపత్తి
బవలు రాత్రిళ్ళు నే బ్రణమిల్లువాడ

* **11.** **శుడర్ ప్పామ్బణై నమ్బరనై త్తిరుమాలై,**
అడిచ్చేర్వకై వణ్ కురుకూర్ చ్చడకోపన్,
ముడిప్పాన్ శొన్న వాయిర త్తిప్పత్తుమ్ శన్మమ్
విడ, త్తేయ్న్దఱ నోక్కుమ్ తన్కణ్ కళ్ శివన్దే

టీక:– శుడర్= తేజస్సుగల, పామ్బు= పామును (శేషుని) అణై= పడకగా గల; నమ్ పరనై= మనస్వామి యగు; తిరుమాలై లక్ష్మీ ్మపతి యొక్క; అడి= శ్రీపాదములను; శేర్వకై= చేరునట్లు; ముడిప్పాన్= (సంసారము) పోగొట్టుటకై; పణ్= సుందరమగు; కురుకూర్= కురుకాధిపతి; శడకోపన్= నమ్మాళ్వారులు; శొన్న= సాధించిన; ఆయిరత్తు= వెయ్యి పాశురములలోః ఇప్పత్తుమ్= ఈ పదియు శన్మం= (మన) జన్మములు; అఱతేయ్న్దు= మిక్కిలి క్షీణించి; విడ= నశించునట్లు; తన్కణ్ణళ్= తననేత్రములు; శివన్దు= ఎఱ్ఱనివై; నోక్కుమ్= చూచును.

వివ:– స్వామిశ్రీపాదకమలసన్నిధిని పొందునట్లును భవభయము తొలగునట్లును; నమ్మాళ్వారులు ప్రసాదించిన ఈ పది పాశురములును సంసారభోగివిషనివారక మగును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

క ణ్ గ ళ్ శి వ న్దు

అవ:– "మీ దివ్యాత్మస్వరూపము నాకు కౌస్తుభాదులవలె మిక్కిలి భోగ్యముగ నుండు" నని పల్కి శ్రియఃపతి తన దివ్యమంగళస్వరూపము చూపగా ఆళ్వారులు తత్సౌందర్య మనుభవించుచున్నారు:–

***1.** **కణ్కళ్ శివన్దు పెరియవాయ్ వాయుమ్ శివన్దు కనిన్దు, ఉళ్ళే**
వెణ్బ లిలకు శుడ రిలకు విలకు మకరకుణ్డల త్తన్,
కొణ్డల్వణ్ణన్ శుడర్ ముడియన్ నాన్గుతోళన్ కుని శార్జ్గన్
ఒణ్శఙ్గతై వాళాళిzయా నొరువ నడియే నుళ్ళానే.

టీక:– శివన్దు= ఎఱ్ఱనై; పెరియవాయ్= విశాలములగు; కణ్గళ్= నేత్రములను; శివన్దు= ఎఱ్ఱనై; కనిన్దు= పండిన; వాయుమ్= అధరమును; ఉళ్ళే= లోపల; ఇలకు= ప్రకాశించుచున్న; శుడర్= కాంతిగల; వెణ్= తెల్లని; పల్= పలువరుసయు; ఇలకు= ప్రకాశించుచు; విలకు= చలించుచున్న; మకరకుండలత్తన్= మకరకుండలములతో; కొణ్డల్= మేఘమువంటి; వణ్ణన్= శరీరవర్ణముతో; శుడర్= ఉజ్జ్వల మగు; ముడియన్= కిరీటముతో; నాన్గుతోళన్= చతుర్భుజములతో; కుని= వంగి యున్న; శార్జ్గన్= విల్లుతో; ఒణ్= మనోహరము అగు; శఙ్గు+కతై= శంఖముతో; గదతో; వాళ్+ఆళిzయాన్= నందకముతో చక్రాయుధముతో; ఒరువన్= అద్వితీయుడగు శ్రియఃపతి; అడియేన్= దాసుని; ఉళ్ళాన్= హృదయమున వేంచేసియున్నాడు.

వివ:– సర్వేశ్వరుడు పద్మనేత్రుడై నీలఘనాకారుడై చతుర్భుజుడై చక్రాది దివ్యాయుధవిరాజితుడై దంతపక్తి మిలమిల మెరయుచుండగా మందహాసాంచిత సుందరవదనారవిందముతో నా హృదయపద్మమున కొలువుతీర్చి యున్నాడు.

విశే:- ఇతడే సుడీ ఆదిత్యమండలాంతర్వర్తి శ్రీమన్నారాయణుడు! ఇట నీ శ్రుతిసూక్తి స్మరణీయము:-

శ్రు॥ అథ య ఏషోఽన్తరాదిత్యే హిరణ్మయః పురుషోదృశ్యతే.
హిరణ్యశ్మశ్రుః హిరణ్య కేశః ఆప్రణఖా త్సర్వ ఏవసువర్ణః
తస్య యథా కప్యాసం పుండరీక మేవ మక్షిణీ

ఆదిత్యమండలాంతర్వర్తియై హిరణ్యశ్మశ్రువులతో హిరణ్య కేశములతో పాదాదికేశాంతము హిరణ్మయదేహుడుగా గోచరుడగు ఈ పురుషుడే పరమపురుషుడు. ఆయన నేత్రములు ప్రత్యగ్రకిరణజాతముచే వికసింప జేయబడుచున్న సూర్యునివలెనే వెలుగొందుచుండును.

శ్లో॥ ధ్యేయ స్సదా సవితృమండలమధ్యవ ర్తీ
నారాయణ స్సరసిజాసన సన్నివిష్టః,
కేయూరవాన్ మకరకుండలవాన్ కిరీటీ
హారీ హిరణ్మయవపు ర్ధృతశంఖచక్రః

2. అడియే నుళ్ళా నుడనుళ్ళా నణ్డత్తకత్తాన్ పుఱత్తుళ్ళాన్,
పడియే యితు వెన్నురైక్కలామ్బడియ నల్లన్ పరమ్‌పరన్
కడిశేర్ నా త్తత్తుళ్ళాలై యిన్బత్తున్బ క్కళిzనేరై మ్,
ఒడియా నిన్బప్పెరుమైయో నుణర్విలుమ్బ రొరువనే

టీక:- అణ్డత్తు+అకత్తాన్= అండాంతర్వర్తి సర్వాపదార్థాంతర్యామియు; పుఱత్తు+ఉళ్ళాన్= అండబహిర్భూతమహదాదుల కంతర్యామియు; ఇతువే= ఇదే; పడి= సమాన మయినది; ఎన్నలామ్= అని చెప్పదగిన; పడియన్+అల్లన్= పోలిక లేనివాడును; పరమ్+పరన్= పరాత్పరుడరును; కడినాత్తమ్= శ్లాఘ్య మయిన

పరిమళము యొక్కయు; ఆలైయుళ్= తేనెయొక్క అనుభవముచే గలిగినదియు; తున్బమ్‌కళిz= దోషములు లేనిదియు నగు; ఇన్బమ్= సుఖముయొక్క; నేరై మ్= సారాంశముతో; శేర్= ఒప్పి యున్న; విడియా= విచ్ఛేదము లేని; ఇన్బమ్= నిరతిశయమగు; పెరుమైయోన్= ఆనందము గలవాడును; ఉణర్విల్= జ్ఞానమున; ఉమ్బర్= మేలయినవాడును; ఒరువన్= అద్వితీయుడును నగు శ్రియఃపతి; అడియేన్= దాసుని; ఉళ్ళాన్= హృదయమున నున్నాడు; ఉడల్+ఉళ్ళాన్= (నా) శరీరమందును నున్నాడు.

వివ:- సర్వగతుడై నిరుపముడై పరాత్పరుడగు సర్వేశ్వరుడు నిరతి శయానందముతో నా హృదయమునను అత్యంతవిహీనమగు నా శరీరమునందును గూడ వసించుచున్నాడు.

3. ఉణర్విలుమ్బ రొరువనై యవనతరుళా లుఱల్‌పొరుట్టు, ఎన్
ఉణర్వినుళ్ళే యిరుత్తినేనతువు మవన తిన్నరుళే,
ఉణర్వు ముయిరు ముడమ్బుమ్ మత్తులప్పిలనవుమ్ పళుzతే యామ్
ఉణర్వై ప్పెఱవూర్న్దఱ వేఱి యానుమ్ తానా యొళిz న్దానే

టీక:- ఉణర్విల్= జ్ఞానాధికులగు; ఉమ్బర్= నిత్యసూరి నిర్వాహకుడై; ఒరువనై= అద్వితీయుడగు శ్రియఃపతిని; అవనతు= వాని; అరుళాల్= కృపచేత; ఉఱల్‌పొరుట్టు= పొందుటకై; ఎన్+ఉణర్వినుళ్ళే= నాజ్ఞానమున; ఇరుత్తినేన్= స్థాపించినాను; అతువుమ్= ఆస్థాపనయు; అవనతు= ఆ శ్రియఃపతియొక్క; ఇన్‌అరుళే= నిర్హేతుక కృపయే; ఉణర్వుమ్= సంసారవిషయకజ్ఞానమును, ఉయిరుమ్= ప్రాణమును; ఉడమ్బుమ్= శరీరమును; మత్తు= ఇంతకంటె వేరైన; ఉలప్పిలనవుమ్= లెక్కలేని మహదాదితత్త్వములును; పళుzతే= హేయములు; ఆమ్= అగును; ఉణర్వై = జ్ఞానమును; పెఱ= పొందునట్లు; ఊర్న్దు= నడిపించి; అఱవేఱి= తుది వరకు నెరవేర్చి; యానుమ్= నేనును; తానాయొళిzన్దాన్= తానే యాయెను.

వివ:– శ్రియఃపతి నిర్వేతుకదయచే తనయందు నా కాశ కలిగించి నాతో సంశ్లేషించి శరీరాదులందు విరక్తి కల్గించి తన కనన్యార్హ శేషమగు నా యాత్మస్వరూపమును సైతము నాకు కనుపింపజేసెను.

4. యానుమ్ తానాయొళిzన్దానై యాతుమ్ యవర్కుమ్ మున్నోనై
తానుమ్ శివనుమ్ పిరమను మాకి ప్పదైత్త తనిముతలై,
తేను మ్బాలుమ్ కన్నలు మముతు మాకి త్తిత్తు, ఎన్
ఊని లుయిరి లుణర్విల్ నిన్గవొన్దై యుణర్న్దేనే.

టీక:– యాతుమ్= అచేతనులకును; యవర్కుమ్= చేతనులకును; మున్నోనై= ఆదియు; తానుమ్= విష్ణు వగు తానును; శివనుమ్= రుద్రుడును; పిరమనుమ్= బ్రహ్మయును; ఆకి= ఈ ముగ్గురి స్వరూపముతో; పదైత్త= (జగములు) సృష్టించిన; తనిముతలై= అద్వితీయ కారణుడును; తేనుమ్= తేనెవలెను; పాలుమ్= పాలవలెను; అముతుమ్+అకి= అమృతమువలెను అయి; తిత్తిత్తు= (సర్వేశ్వరునికి) తీయగా నుండి; ఎన్+ఊనిల్= నా శరీరమునను; ఉయిరిల్= ప్రాణమునను. ఉణర్విల్= జ్ఞానమునను; నిన్గ= వ్యాపించియున్న; ఒన్దై= (నాయాత్మను శరీరముగాగల్గి) సాటిలేనివాడై; యానుమ్= నేనును; తానాయ్ ఒళిzన్దానై= తనకు శేషభూతుడు అను జ్ఞానము కల్గించినవానిని; ఉణర్న్దేన్= ఎరిగితిని.

వివ:– సకల జగత్సృష్టికర్త యగు సర్వేశ్వరుడు. నేను తనకు శేషభూతుడ నను జానము నాకు కల్గించుటయే గాక నా యాత్మస్వరూపము తన కత్యంత భోగ్య మయినదని గూడ తెలియజేసెను.

5. నిన్గ వొన్దై యుణర్ న్దేనుక్కతనుళ్ నేర్మైయతు వితు వెన్ఱు,
ఒన్ఱు మొరువర్ క్కుణరలాకా తుణర్న్దే మేలుమ్ కాణ్బ రితు,
శెన్ఱు శెన్ఱు పరమ్పరమాయ్ యాతు మిన్ఱి త్తేయ్న్దత్తు,
నన్ఱు తీతెన్ఱ ఱివరితాయ్ నన్దాయ్ ఞానమ్ కడన్దతే.

టీక:– నిన్గ= (నిత్యమై) యున్న; ఒన్దై= విలక్షణమగు ఆత్మవస్తువును; ఉణర్న్దేనుక్కు= పరిశీలించిన నాకు; అతనుళ్ళ్= ఆ యాత్మయొక్క; నేర్మై= వైలక్ష ణ్యము; ఒన్ఱుమ్= కొంచెము గూడ; ఒరువర్క్కు= ఎవరికిని; ఉణరల్+ఆకాతు= తెలిసికొన సాధ్యము కాదు; ఉణర్న్దుమ్= తెలిసికొన్నాను; మేలుమ్= మరియు; కాణ్బరితు= (ఆ యాత్మను) సాక్షాత్కరింప శక్యము గాదు (ఆ యాత్మ) పరమ్బరమాయ్= పరంపరగా; శెన్ఱు శెన్ఱు= పోయి పోయి; యాతుమ్+ఇన్ఱి= (ప్రకృతి సంబంధము) ఏమియు లేనిదై; తేయ్న్దు+అత్తు= సవాసనగా వదిలి; నన్ఱు తీతు ఎను= మంచిది చెడ్డది అని; అఱివు+అరితాయ్= తెలిసికొనుట కశక్యమై; నన్దాయ్= విలక్షణమై; ఞాలమ్= చక్షురాదులచే కల్గిన జ్ఞానములకు; కడన్దతు= అవిషయమై యుండును.

వివ:– భగవదనుగ్రహముచే నేనెరిగిన జీవాత్మస్వరూపము మరియొకరికి తెలిసికొన నసాధ్యము; ఒకవేళ శ్రమపడి తెలిసికొన గలిగినను దేహాదివిలక్షణమై ప్రకృతిసంబంధశూన్యమై యింద్రియాతీతమగు నట్టిదానిని చూచుటమాత్ర మతిదుస్తరము.

విశే:– ఇట నీ శ్లోకార్థము సుసంగతము :–

శ్లో॥ భక్త్యా త్వనన్యయా శక్య అహ మేవంవిధోఽర్జున,
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప

–భగవద్గీత

గీతాచార్యు దర్జునునితో అనుచున్నాడు :– ఓ పరంతపా! అనన్యమైన భక్తిచేత మాత్రమే నన్ను తెలిసికొన నగును. ఇతరవిధములచే నెంత యత్నించినను నా స్వరూపము తెలిసికొన జాలరు.

6. నన్దాయ్ ఞానమ్ కడన్దుపోయ్ నల్లిన్దిరియ మెల్లా మీర్త్తు
ఒన్దాయ్ క్కిడన్ద వరుమ్ పెరుమ్బాళుzలప్పి లతనై
యుణర్ న్దుణర్న్దు

శిన్గా జ్ఞిన్బత్తున్బజ్గళ్ శెత్తు క్కళైన్దు పశై యత్తాల్,
అన్డే యప్పోతే వీడతువే వీడు వీడామే.

టీక:– ఞానమ్= శబ్దాది విషయములను; కడన్దుపోయ్= దాటిపోయి; నల్= సామర్థ్యము గల; ఇన్దిరియమ్+ఎల్లామ్= ఇంద్రియము లన్నిటిని; ఈర్త్తు= జయించి; ఒన్గాయ్+కిడన్ద= (ఆత్మతో) ఏకీభవించియున్నదై, అరుమ్= (వదల) నశక్యమై; పరుమ్= అపరిచ్ఛిన్నమై; ఉలప్పిల్= నాశములేని; అతనై= ఆ ప్రకృతితత్వమును! ఉణర్న్దు+ఉణర్న్దు= చక్కగ విచారించి; నన్గాయ్= లెస్సగా; ఆజ్ఞు= ఆయాత్మ స్వరూపమందు శెన్డు= ప్రవేశించి; ఇన్బమ్ తన్బమ్= సుఖదుఃఖములను; శెత్తు+కళైన్దు= సవాసనగా ఛేదించి; పశై= ఆసక్తి; అత్తాల్= నశించినచో; అన్డే= ఆ దినముననే; అప్పోతే= ఆ క్షణముననే; వీడు= (సంసార) మోక్షము; (కలుగును) అతువే= అదే; వీడు= కైవల్యరూప మోక్షమగును; వీడామ్= (అదే) పురుషార్థమగును.

వివ:– యోగశాస్త్రానుసారము జితేంద్రియుడై దేహాదుల స్వభావ మాలోచించి సుఖదుఃఖములు వదలి ఈ దేహాదులయందు విరక్తి కలిగినప్పుడు డాత్మతత్వము ప్రత్యక్ష మగును. అదే కైవల్యరూప మోక్షము.

7. అతువే వీడు వీడుపే త్తిన్బన్దాను మతు తేఱి,
ఎతువే తానుమ్ పత్తిన్ఱి యాతుమిలిక ళాకిట్కిల్,
అతువే వీడు వీడుపే త్తిన్బన్దాను మతు తేఱాతు,
ఎతువే వీడేతిన్బమె న్టెయ్ త్తారెయ్త్తా రెయ్త్తారే.

టీక:– అతువే= ఆ యాత్మానుభవమే; వీడు= (కైవల్య మను) మోక్షము; వీడు పేరు= ఆమోక్షముచే పొందదగిన; ఇన్బమ్తానుమ్= ఆనందమును; అతు= అదే; తేఱి= (ఇట్లు) బాగుగా తెలిసికొని; ఎతువే తానుమ్= అన్ని వస్తువులలోను; పత్తు+ఇన్ఱి= సంబంధము లేక; యాతుమ్= రుచివాసనల నన్నిటిని; ఇలికళాకిట్కిల్= సమూలముగా వదలినచో; అతువే= ఆ ఆత్మప్రాప్తియే; వీడు= మోక్షము; వీడుపేఱు= ఆ యాత్మానుభవమే; తేఱాతు= అని ఇట్లు తెలిసి కొనక; వీడు= మోక్షము; ఎతు= ఏది; ఎన్డు= అని; ఎయ్త్తార్= దుర్బల చిత్తులు; ఎయ్త్తార్+ఎయ్త్తారే= ఎల్లప్పుడు దుఃఖపడుదురు.

వివ:– యోగశాస్త్రమున జెప్పినట్లు జితేంద్రియులై యోగాభ్యాసముచేసి కైవల్యమను మోక్షమును పొందక ఆ సంశయముతోనే కాలము గడుపువారు ఎప్పుడును సంసారచక్రములోనే పరిభ్రమించుచుందురు. వారిగతి "ఇతో భ్రష్ట స్తతో భ్రష్టః" అన్నట్లగును.

8. ఎయ్త్తా రెయ్త్తా రెయ్త్తా రెన్ఱిల్లత్తారుమ్ పుఱత్తారుమ్
మొయ్త్తు, ఆజ్ఞ లఱి ముయజ్ఞ త్తామ్పోకుమ్పోతు ఉన్మత్తర్ పోల్,
పిత్తే యేఱి యనురాగమ్ పొళిzయుమ్పో తెమ్పెమ్మానో
డొత్తే శెన్డు అజ్ఞుళ్ళమ్కూడ కూడిత్తాకిల్ నల్లుఱైప్పే.

టీక:– ఎయ్త్తార్+ఎయ్త్తార్+ఎయ్త్తార్ఎన్డు= చచ్చెను చచ్చెను చచ్చెను అని; ఇల్లత్తారుమ్= ఇంటివారును; పుఱత్తారుమ్= బైటివారును; మొయ్త్తు= చుట్టుకొని; ఆజ్ఞు= ఆ యవస్థలో; అలఱి= భయంకరముగా అరచి; ముయజ్ఞ= కట్టుకొనగా; తామ్= తాము (చచ్చువారు); పోమ్పోతు= (శరీరము వదలి) పోవునపుడు; ఉన్మత్తర్పోల్= పిచ్చివారి వలె; పిత్తేయేఱి= పైత్య ప్రకుపితులై; అనురాకమ్= ప్రీతి; పొళియుమ్+పోతు= వృద్ధి నందెడు కాలమున; ఎమ్పెమ్మాన్+ఓడు= మనస్వామి శ్రియఃపతితో; ఒత్తు= సమానుడైయుండు నని; అజ్ఞు= ఆజీవాత్మను; శన్డు=ధ్యానించి; ఉళ్ళమ్= మనస్సు; కూడ+కూడిత్తాకిల్= అనుసంధించుట కనుకూలమైనచోనల్= మంచి! ఉఱైప్పు= సిద్ధి యగును.

వివ:– ఎంత జితేంద్రియు డయినను చచ్చునపుడు బంధువులందరు వచ్చి వానిని పట్టుకొని యేడువగా నప్పుడు మతిభ్రష్టుడై పుత్రాదుల నాశించియుండును; అట్లు గాక నా యాత్మస్వరూపము సర్వేశ్వరునికి శ్రేష్ఠమై, వానివలె పరిశుద్ధమైయుండు నని యంతిమస్మృతి చేసినచో నట్టివాడు మాత్రమే

పరమపదమున కేగి సాయుజ్యరూపమోక్షము నందుకొనును. అంతిమస్మృతి లేనిచో చిరకాలము చేసిన ఆ యోగాభ్యాసమును బూడిదలో వ్రేల్చిన హవ్యమే యగును.

9. కూడిత్తాకిల్ నల్లుఱైప్పు క్కూడామైయై క్కూడినాల్,
ఆడల్ పఱవై యుయర్కొడి యెమ్మాయనావ తతు వతువే,
వీడై ప్పణ్ణి యొరు పరిశే ఎతిర్ వుమ్ నికళ్zవుమ్
కళిzవుమాయ్,
ఓడి త్తిరుయుమ్ యోకికళు ముళరు మిల్లై యల్లరే.

టీక:– కూడిత్తు+ఆకిల్= అంతిమస్మృతి గలిగినచో; నల్= మంచి; ఉఱైప్పు= ఫలసిద్ధి; (యగును) కూడామైయై= గగనకుసుమాదులు; కూడినాల్= లభించినచో; అతు= ఆ యాత్మ వస్తువు; ఆడల్= నృత్యమాడుచున్న; పఱవై= గరుత్మంతుని ధ్వజముగా; ఉయర్= పైకెత్తిన; ఎమ్మాయనావతు= మన యాశ్చర్యచేష్టితుడగు స్వామి యగుట (సంభవించును) (కాన) అతు= ఆ యాత్మ వస్తువు; ఆతువే= అజీవాత్మయే యగును; ఒరుపరిశు= ఒక విధముగా; వీడై= మోక్షమును; పణ్ణి= కల్పించి; ఎతిర్వుమ్= భవిష్యత్కాలముల యందును; నికళ్వzమ్= వర్తమానకాలమందును, కళిzవుమ్= భూతకాలమందును; ఆయ్= ఉన్నవారై; ఓడి= తడ మాడుచు; తిరియుమ్= తిరుగుచున్న; యోకికళుమ్ యోగులును; ఉళరుమ్= ఉన్నారు; ఇల్లైయల్లరే= లేక పోలేదు.

వివ:– జీవబ్రహ్మములకు భేదము సహజము; ఆ రెంటికి నభేదము చెప్పుట కుందేలుకు కొమ్ము మొలచిన దనియు గాడిద గుఱ్ఱమైన దనియు చెప్పు మాటలవలె యసంబద్ధముగా నుండును.

10. ఉళరు మిల్లై యల్లరా యుళరాయిల్లై యాకియే,
ఉళ రెమ్మొరువ రవర్ వ న్దెన్నుళ్ళత్తుళ్ళే యుఱైకిన్ఱార్,

వళరుమ్ పిఱైయుమ్ తేయ్ ప్పిఱైయు మ్పోలవుమ్, అశైవు మాక్క
వళరుమ్ శుదరు మిరుళమ్పోల్ తెరుళు మ్మరుళు మ్మాయ్త్తోమే

టీక:– ఇల్లై+అల్లరాయ్= (ఆశ్రితులకు) లేనివారు కానివారై; ఉళరుమ్= ఉన్నవారును; ఇల్లై+ఆకియే= (భక్తిరహితులకు) లేనివారే: ఉళరాయ్= ఉన్నవారును; ఎమ్= మనస్వామియునై; ఒరువర్= అద్వితీయుడగు శ్రియఃపతి; ఉళల్= ఉన్నాడు; అవర్వన్దు= వారు వచ్చి, ఎన్ఉళ్ళత్తుళ్ళే= నా హృదయమున, ఉఱైకిన్ఱార్= నిత్యవాసము చేయుచున్నారు; వళరుమ్= వృద్ధి పొందుచున్న; పిఱైపోల్= చంద్రకళవంటి; ఆక్కవుమ్= (శరీర) వృద్ధిని; తేయ్= క్షీణించుచున్న; పిఱైయుమ్+పోల= చంద్రకళవలె నున్న; అశైవుమ్= నాశమును; వళరుమ్ వృద్ధి నందుచున్న; శుదరుమ్+పోల్= తేజస్సువంటి; తెరుళుమ్= శబ్దాది విషయక జ్ఞానములను; ఇరుళుమ్+పోల్= చీకటిని బోలిన; మరుళుమ్= అజ్ఞానమును; మాయ్త్తోమ్= మాపుకొంటిమి.

వివ:– దుర్మతమున ప్రవేశింపకుండ నన్ను వశపరచుకొని నా హృదయమున స్వామి నిత్యనివాసము చేయుచున్నాడు. కాన నేను నా శరీరముచేతను మనస్సుచేతను వచ్చిన సర్వదుఃఖములను పోగొట్టుకొన్నాను.

***11. తెరుళుమ్ మరుళుమ్ మాయ్త్తు త్తన్తిరున్దు శెమ్పొ ళzలడిక్కీళ్z**
అరుళి యిరుత్తు మమ్మానా మయనామ్ శివనామ్ తిరుమాలాల్
అరుళప్పట్ట శడకోప నోరాయిరత్తు ళిప్పత్తాల్
అరుళి యడిక్కీ ళిzరుత్తుమ్ నమ్మణ్ణల్ కరుమాణిక్కమే

టీక:– తెరుళుమ్= (సంసార) జ్ఞానమును; మరుళుమ్= అజ్ఞానమును; మాయ్త్తు= మాని; తిరన్ది= మనస్సును బంధించి; శెమ్= సుందరమై; పొన్= స్పృహణీయమై; కళzల్= ఆభరణములు గలవైన; అడి+కీళ్z= శ్రీపాదములక్రింద; అరుళి= కృపచేసి; ఇరుత్తుమ్= స్థాపించుకొనుచున్న; అమ్మానామ్= స్వామియు; అయనామ్= బ్రహ్మ కంతర్యామియు; శివనామ్= రుద్రున కంతర్యామియునైన;

తిరుమాలాల్= శ్రియఃపతిచేత; అరుళప్పట్ట= కృపచేయబడిన; శఠకోపన్= నమ్మాళ్వారులు సాధించిన; ఓర్= అద్వితీయమైన; ఆయిరత్తుళ్= వేయిపాశురములలో చేరిన; ఇప్పత్తాల్= ఈ పది పాశురములచే; కరుమాణిక్కమ్= నీలమాణిక్యమువంటి కాంతిగల; నమ్ ఆణ్ణల్= మనస్వామి; అరుళి= కృప చేసి; అడి+కీళ్z= (తన) శ్రీపాదములక్రింద; ఇరుత్తుమ్= ఉంచును.

వివ:– భగవత్కటాక్షపాత్రులైన నమ్మాళ్వారులు సాధించిన ఈ పదిపాశురముల నభ్యసించువారిని శ్రియఃపతి కటాక్షించి తన శ్రీపాదములందు చేర్చుకొని యుజ్జీవింపజేయును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

కరుమాణిక్కమలై

అవ:– భగవచ్ఛేషత్వము ననుసంధించుచు నమ్మాళ్వారులు ఆ ప్రీతిచేత నాయికయై తన యవస్థ నన్యాపదేశముగా నిట్లు వివరించుచున్నారు:–

1. కరుమాణిక్కమలై మేల్ మణిత్తడ న్దామరైక్కాడుకళ్ పోల్,
తిరుమార్వువాయ్ కణ్కై యున్ది కాలుడై యాడైకళ్ శెయ్యపిరాన్
తిరుమా లెమ్మాన్ శెళుzనీ ర్వయల్ కుట్టనాట్టు త్తిరుప్పులియూర్
అరుమాయన్ పేరన్ఱి ప్పేచ్చిల ళన్నైన్మీ రితఱ్కెన్ శెయ్కేన్

టీక:– కరుమాణిక్క మలై మేల్= నీలరత్నమయ పర్వతమున; మణి శ్లాఘ్యమయిన; తడమ్= తటాకమందలి; తామరై= కాడుకళ్ పోల్= పద్మవనములవంటి; తిరుమార్వు= సుందరవక్షఃస్థలము; వాయ్= అధరము; కణ్= నేత్రము; కై= శ్రీహస్తము; ఉన్ది= నాభి; కాల్= శ్రీచరణము; శెయ్య= ఎఱ్ఱని; ఉడైయాడైకళ్= పీతాంబరము (ఇవి గలవాడును); పిరాన్= ఉపకారియు; తిరుమాల్= శ్రియఃపతియు; ఎమ్మాన్= నాకు స్వామియు; శెళుz= సమృద్ధమగు; నీర్= జలపూర్ణమగు; వయల్= చేలు గల; కుట్టనాట్టు= అను దేశములోని; తిరుప్పుయూలిర్= అను దివ్యదేశమున విలసిల్లి యుండు వాడును; అరు= (భక్తవిరహితులకు) దుర్లభుడును; మాయాన్= ఆశ్చర్యభూతుడుననగు సర్వేశ్వరుని; పేర్+అన్ఱి= తిరునామము తప్ప; పేచ్చిలళ్= వేరుమాట చెప్పదు; అన్నై మీర్= తల్లులారా; ఇతఱ్కు= దీనికి; ఎన్శెయ్కేన్= ఏమి చేసెదను?

వివ:– ఓ తల్లులారా! ఈ నా బిడ్డ తామరపూవువంటి హస్తపాదాది దివ్యావయవములను నీలమేఘాదిదివ్యదేహమును కలిగి తిరుప్పులియూర విజయం చేసియున్న శ్రియఃపతియొక్క సౌందర్యము ననుభవించి వాని తిరునామములనే సదా కీర్తించుచున్నది.

2. అన్నైన్మీ రిత ఱ్కెన్శెయ్ కేనణి మేరువిన్ మీ తులవుమ్.
తున్ను శూళ్zశుదర్ నాయిఱు మన్ఱియుమ్ పల్ శుదర్ కళుమ్బోల్,
మిన్నునీణ్ముడి యారుమ్ పల్కలన్హా నుడైయెమ్బెరుమాన్,
పున్నైన్నయ మొళిzల్ శూళ్zతిరుప్పులియూర్ పుకళుzమివళే

టీక:– అణి= అందమైన; మేరువిన్మీతు= మేరుపర్వతముమీద; ఉలవుమ్= సంచరించుచు; తున్ను= దట్టముగా; శూళ్z= వ్యాపించియున్న; శుదర్= తేజస్సుగల; నాయిఱుమ్ పోల్= సూర్యునివలెను; అన్ఱియుమ్= ఇంకను; పల్= అనేకములగు; శుదర్ కళుమ్బోల్= (నక్షత్రాది) తేజస్సులవలెను; మిన్ను= ప్రకాశించుచున్న; నీళ్= దీర్ఘమైన; ముడి= కిరీటమును; ఆరుమ్= హారమును; పల్= (ఇంకను) పలు; కలన్+ఉడై= ఆభరణములనుగల; ఎమ్బెరుమాన్= సర్వేశ్వరుడు వేంచేసియున్న; అమ్+అందమగు; పున్నై+పొళిzల్= పొన్ను తోటలతో; శూళ్z= చుట్టబడిన; తిరుప్పులియూర్= ఆ ఊరును; ఇవళ్= ఈమె; పుకళుzమ్= స్తుతించును; అన్నైన్మీర్= తల్లులారా; ఇతఱ్కు= దీనికి; ఎన్శెయ్కేన్= ఏమి చేసెదను?

వివ:– అమ్మలారా! ఈమె మేరుపర్వతముపై నుజ్జ్వలముగా వెలుగొందు సూర్యచంద్రులవలె ప్రకాశించుచున్న సర్వేశ్వరుని కిరీటహారాది దివ్యావయవ సౌందర్యము ననుభవించుచు వాని తిరుప్పులియూరునే స్తుతించుచున్నది.

3. పుకళుzమివళ్ నిన్ఱిరాప్పకల్ పొరు నీ ర్కడల్ తీప్పట్టెఙ్గుమ్,
తికళుz మెరియొడు శెల్వ తొప్ప చ్చెళుzక్కతి రాళి ముతల్,
పుకళుzమ్ పొరు పడై యేన్ది ప్పోర్ పుక్కశురరై కొన్ఱు విత్తాన్
తికళుzమణి నెడు మాడ నీడు తిరుప్పులియూర్వళమే.

టీక:– పొరు= అలలతో నొప్పారు; నీర్= జలము గల; కడల్= సముద్రము; తీ+పట్టు= జ్వలించి; ఎఙ్గుమ్= అంతటను; తికళుzమ్= ప్రకాశించు; ఎరియొడు=

మంటతో గూడ; శెల్వతు+ఒప్ప= సంచరించుచున్న ట్లున్నవాడై; శెళుzమ్= సమృద్ధమైన; కతిర్= కిరణములుగల; ఆళిzముతల్= చక్రము మొదలయినవియు; పుకళుzమ్= పొగడదగినవియు; పొరు= పోరదగిన; పడై= ఆయుధములు; ఏన్ది= తాల్చి; పోర్= యుద్ధమున; పుక్కు= ప్రవేశించి; అశురరై= అసురులను; కొన్ఱువిత్తాన్= చంపిన శ్రియఃపతి యున్నదియును; తికళుzమ్= ప్రకాశించుచున్న; మణి= రత్నమయములై; నెడు= ఉన్నతములగు; మాడఙ్గళ్= మేడలు గలదియునగు; నీడు= స్థిరమైన; తిరుప్పులియూర్= తిరుప్పులియూరుయొక్క; వళమ్= సౌందర్యమును; ఇవళ్= ఈమె; ఇరా+పకల్= రాత్రింబగళ్ళు; నిన్ఱు= స్థిరముగా నుండి; పుకళుzమ్= పొగడును.

వివ:– ప్రళయకాలమున జగత్తును తన యుదరమున నుంచుకొని రక్షించిన ఆ స్వామి, తిరుప్పులియూరులో ఆపత్సఖుడై వేంచేసియున్నాడు. అట్టి ఆ శ్రియఃపతి నామమునే ఈ లేమ పలుకుచున్నది.

4. ఊర్వళమ్ కిళర్ శోలైయుమ్ కరుమ్బుమ్ పెరు ఞ్జెన్నె
లుమ్ శూళ్zన్దు,
ఏర్వళమ్ కిళర్ తణ్పణై క్కుట్టనాట్టు తిరుప్పులియూర్,
శీర్వళమ్ కిళర్ మూవుల కుణ్డుమిళ్z తేవపిరాన్
వేర్వళమ్ కిళర్ న్దన్ఱి ప్పేచ్చిల ళిన్ఱిప్పునై యిళ్విళైzయే

టీక:– ఊర్= తిరుప్పులియూరియొక్క; వళమ్= సమృద్ధిని; కిళర్= చెప్పుచున్న; శోలైయుమ్= తోపులతోను; కరుమ్బుమ్= చెరకు గడలతోను; పెరుమ్= గొప్ప; శెన్నెలుమ్= ఎర్ర ధాన్యములతోను; శూళ్zన్దు= చుట్టబడినదై; ఏర్= తటాకముల; వళమ్కిళర్= సమృద్ధి గల; తణ్= చల్లని; పణై= కొలనులు గల; కుట్టనాట్టు+ తిరుప్పులియూర్= కుట్టనాడులోని ఆ యూరిలోనుండి; శీర్వళమ్= కల్యాణగుణసమృద్ధి; కిళర్= ప్రసిద్ధి యగునట్లు; మూవులకు= మూడులోకములను; ఉణ్డు= ఆరగించి; ఉమిళ్z= బయలు పరచిన; తేవపిరాన్= దేవాధిదేవుని; పేర్=

తిరునామములయొక్క; వళమ్= సమృద్ధిని; కిళర్న్దు+అన్ఱి= విజృభించియనుసంధించుట తప్ప; పునై= అలంకరించుకొన్న; ఇవ్విళై= ఆభరణములు గల యీమె; ఇన్ఱు= ఇప్పుడు; పేచ్చిలళ్= వేరుమాట లాడదు.

వివ:– ప్రళయకాలమున లోకములను తనయుదరమున పెట్టుకొనిరక్షించి యాపత్సఖుడై తిరుప్పులియూరులో వేంచేసియున్న శ్రియఃపతి తిరునామములనే యీమె జపించుచున్నది.

5. పునై యిళైzక ళణివు మాదై యురైయుమ్ పుతుక్కణిప్పుమ్,
నినైయుమ్ నీరై మ్రయత న్ఱివట్కితు నిన్ఱునినైక్క ప్పుక్కాల్,
శునైయినుళ్ తడన్దామరై మలరుమ్ తణ్ తిరుప్పులియూర్
మునైవన్ మూవులకాళి యప్పన్ తిరువరుళ్ మూళ్zకినళే

టీక:– ఇవట్కు= ఈమెకు; పునై= అలంకరించుకొనదగిన; ఇళైzకళ్= ఆభరణములయొక్క; అణివుమ్= అలంకారమును; పుతుక్కణిప్పుమ్= (దేహముయొక్క) నవీనకాంతిని; నిన్ఱు= స్థిరముగానుండి; నినైక్క+పుక్కాల్= తలంచినచో; ఇతు= ఈసౌందర్యము; నినైయుమ్= తలంచదగిన; నీర్మైయతన్ఱు= స్వభావముగలది గాదు; శునైయినుళ్= జలలందు; తడమ్= విశాలముగా; తామరై= తామరపూవులు; మలర్= వికసించుచున్న; తణ్= చల్లని; తిరుప్పులియూర్= తిరుప్పులియూరికి; మునైవన్= ప్రధానుడును; మూవులకు= మూడులోకములను; ఆళి= పరిపాలించుచున్న; అప్పన్= స్వామియు నగు శ్రియఃపతియొక్క; తిరు+అరుళ్= అనుగ్రహమున; ఇవళ్= ఈమె; మూళ్zకినళ్= మునిగినది.

వివ:– తిరుప్పులియూరులో వేంచేసియున్న త్రిలోకాధిపతియగు శ్రియఃపతియొక్క కల్యాణగుణముల నీమె యెంతకాల మనుభవించినను తృప్తి పొందక ఆ స్వామియనుగ్రహముననే మునిగియున్నది.

6. తిరువరుళ్ మూళ్zకి వైకలుమ్ శెళుzనీర్ నిఱక్కణ్ణపిరాన్
తిరువరుళ్ కళుమ్ శేర్న్దమైక్కడై యాళమ్ తిరున్దవుళ,

తిరువరు ళరుళా లవన్ శెన్ఱు శేర్ తణ్ తిరుప్పులియూర్,
తిరువరుళ్ కముకొణ్ పళzత్తతు మెల్లియల్ శెవ్వితళేz

టీక:– తిరువరుళ్= నిర్హేతుకకృపచే; అరుళ్= (అందరను) అంగీకరించుటకై; అవన్= ఆ సర్వేశ్వరుడు; శెన్ఱు= వెళ్ళి; శేర్= చేరియున్న; తణ్= చల్లని; తిరుప్పులియూర్= ఆ ఊరిలో; తిరువరుళ్= (వాని) అనుగ్రహముచేత (పెరిగిన); కముకు= పోకచెట్లయొక్క; ఒణ్= అందమైన; పళzత్తతు= పండు వంటి; మెల్= మృదువైన; ఇయల్= స్వభావము గలదై; శెమ్= ఎర్రని; ఇతళ్z= అధరముగల్గి: శెళుz= సమృద్ధమగు; నీర్= జలముగల సాగరముయొక్క; నిఱమ్= కాంతిగల; కణ్ణపిరాన్= కృష్ణస్వామియొక్క; తిరువరుళ్= అనుగ్రహమందు; వైకలుమ్= ప్రతిదినమును; మూళ్కిz= మునిగి! తిరువరుళ్కళుమ్= (వాని) అంగీకారములను; శేర్న్దమైక్కు= పొందియుండుటకు; అడైయాళమ్= చిహ్నము; తిరున్ద= స్పష్టముగా; ఉళ= ఉన్నది.

వివ:– ఈ నాయకిఅధరము తిరుప్పులియూరులో వానికటాక్షముచే వృద్ధి నందుచున్న పోకపండువలె నున్నది. ఇది సర్వేశ్వరుని యనుగ్రహము నీమె పొందిన దనుటకు చిహ్నమే గదా!

7. మెల్లిలై చ్చెల్వ వణ్ కొడి ప్పుల్క వీఙ్గిళన్దాళ్ కముకిన్,
మల్లిలై మడ లాళైzయీన్ కని శూళ్zన్దు మణ ఙ్కమళ్zన్దు,
పుల్లిలై తైఙ్గినూడు కాలులవుమ్ తణ్ తిరుప్పులియూర్,
మల్లలమ్ శెల్వక్కణ్ణన్ తాళడైన్దా ళిమ్మడవరలే

టీక:– మెల్= మృదువగు; ఇలై= ఆకులు గలవై; శెల్వమ్= శ్రద్ధతో; వణ్= ఉదారమగు; కొడి= తీగె; పుల్క= చుట్టుకొనగా; వీఙ్గు= పెరుగుచు; ఇళమ్= వృద్ధి పొందుచున్న; తాళ్= మూలప్రదేశము గల; కముకిన్= పోకచెట్లతోచేరిన; మల్= దట్టమైన; ఇలై= ఆకులను; మడల్= కాండమును గల; నాళై= అరటిచెట్లు; ఈన్= కాసిన; కని= పండ్లను; శూళ్zన్దు= వ్యాపించి; మణమ్= పరిమళమును; కమళ్న్దు=

తీసికొని; పునల్= దట్టమగు; తెజ్గినూదు= కొబ్బరిచెట్ల నడుమ; తణ్= చల్లని; కాల్= గాలి; ఉలవుమ్= వీచుచున్న; తిరుప్పులియూర్= ఊరిలోని; మల్లలమ్= గొప్ప సంపదగల; కణ్ణన్= శ్రీకృష్ణుని; తాళ్= శ్రీపాదములను; ఇమ్మడ వరల్= ఈ బాలిక; అడైన్దాళ్= పొందినది.

వివ:– చక్కని తీగెలతో చుట్టబడిన పోకచెట్లును. అరటిచెట్లును; కొబ్బరి చెట్లును; ఒండొంటితో రాచుకొని నిండియున్న తోటలు గలది తిరుప్పులియూరు; ఆ తోటలలో ప్రవేశించి యటనున్న పరిమళమును తీసుకొని వీచుచున్న మలయవాయువులు వీచు నాయూరులో వేంచేసియున్న శ్రియఃపతియొక్క శ్రీపాదముల నీమె శరణు జొచ్చినది.

8. మడవర లన్నైమీర్క ట్కెన్ శొల్లి చ్చొల్లుకేన్, మల్లై చ్చెల్వ
వడమొళిz మత్తై వాణర్ వేళ్వియుళ్ నెయ్యళzల్ వాన్ పుకై పోయ్
తిడ విశుమ్బి లమరర్ నాట్టై మత్తైక్కుమ్ తణ్ తిరుప్పులియూర్,
పడవర వణైయా న్తన్నామ మల్లాల్ పరవా ళివళే

టీక:– అన్నైమీర్కట్కు= తల్లులైన మీకు; ఎన్శొల్లి= ఏమని; శొల్లుకేన్= చెప్పెదను; మల్లై= గొప్ప; శెల్వం= సంపద గలవారై; వడమొళి= సంస్కృత (పురాణాది) భాషకును; మత్తై= వేదములకును; వాణర్= (అధికారులగు) బ్రాహ్మణులయొక్క; వేళ్వియుళ్= యాగమందలి; నెయ్= నేతులుగల; అళzల్= అగ్నినుండి వెలువడిన; వాన్= గొప్ప; పుకై= పొగ; పొయ్= వెళ్ళితిడం= దృఢమై; విశుమ్బిల్= ఆకాశమందున్న; అమరర్ నాట్టై= దేవలోకమును; మత్తైక్కుం= కప్పుచున్న; తణ్= చల్లని; తిరుప్పులియూర్= అచటి; పడం= పడగలు; గల; అరువు= ఆదిశేషుని; అణైయాన్తన్= శయ్యగా గల సర్వేశ్వరుని; నామం= తిరునామము; అల్లాల్= తప్ప; ఇవళ్= ఈ; మడవరల్= బాలిక; పరవాళ్= మరొక మాట పలుకదు

వివ:– అమ్మలారా! వేదాధ్యయనశీలురగు బ్రాహ్మణోత్తములు స్వర్గము కంటి కగుపడకుండునట్లు చీకట్లు వ్యాపింపజేయునట్లు యాగాదులు చేయుచున్న తిరుప్పులియూరులో శేషశయ్యపై పవళించియున్న సర్వేశ్వరుని తిరునామసంకీర్తనము తప్ప నీ నాయకి మరొకపని చేయుట లేదు.

9. పరవా ళివల్ నిన్ఱిరాప్పకల్ పని నీర్ నిఱ క్కణ్ణపిరాన్,
విరవా రిశై మత్తై వేతియ రొలి వేలైయిల్ నిన్ఱొలిప్ప,
కరవార్ తడ న్దొఱుమ్ తామరై వాయుమ్ తీవికై నిన్ఱలరుమ్,
పురవార్ కళzనికల్ శూళ్z తిరుప్పులియూర్ పుకళzన్ఱి మత్తే

టీక:– పని= చల్లని; నీర్= నీరమువంటి; నిఱం= రూపము గల; కణ్ణపిరాన్= కృష్ణునినివాసమై; విరవు= వ్యాపించి; ఆర్= (అంతట) నిండియున్న; ఇశై= స్వరము గల; మత్తై= (సామ) వేదాధ్యయన (ప్రసూత మగు); వేతియర్= వైదికుల; ఒలి= ఘోషము; వేలైయిల్= సముద్రముకంటె; నిన్ఱు= అధికముగా; ఒలిప్ప= ఘోషించుచుండగా; కరవు= మొసళ్ళతో; ఆర్= నిండి; తడమ్+తొఱుమ్= ప్రతితటాకముననను; తామరై= తామరపూవుల; కయమ్= సమూహము; తీవికై నిన్ఱు= మంగళదీపమువలె నుండి; అలరుమ్= వికసించుచున్నది; పురవు+ఆర్= (భూ) సారము గల; కళzనికళ్= పొలములచే; శూళ్z= చుట్టబడిన; తిరుప్పులియూర్= ఆ యూరియొక్క; పుకళ్z+అన్ఱి= కీర్తిని తప్ప; మత్తు= వేరొక దానిని; ఇవళ్= ఈమె; నిన్ఱు= ఉండి; ఇరా+పకల్= రేబవళ్ళు; కరవాతు= పలకదు.

వివ:– సామవేదమును సుస్వరముతో శ్రావ్యముగా గానము చేయుచు వేదార్థ ప్రవచనపరులగు శ్రీవైష్ణవుల సంపత్తుతో పూర్ణమైన తిరుప్పులియూరునే ఈ బాల రేబవళ్ళు స్తుతించుచుండును.

10. అన్ఱి మత్తో రుపాయ మెన్ని వళ న్దణ్డుళాzయ్ క్కమళ్zతల్,
కన్ఱ మామణి మాడమాళికై క్కోలక్కుళాzగ్గళ్ మల్కి,

తెన్దిశై త్తిలతమ్ పురై కుట్టనాట్టు త్తిరుప్పులియూర్,
నిన్ద మాయప్పిరాన్ తిరువరుళా మివళ్ నేర్పట్టతే

టీక:– కున్దమ్= పర్వతమువలె; మా= గొప్పవై; మణిమాడమ్= రత్న భవనములతో; కోలమ్= ఒప్పారు; కుళాzజ్గళ్= గుంపులు; మల్కి= నిండి; తెన్‌తిశై= దక్షిణదిక్కుకు; తిలతమ్‌పురై= తిలకము వంటి; కుట్టనాట్టు+తిరుప్పులియూర్= ఆ యూరిలో; నిన్ద= వేంచేసియున్న; మాయ+పిరాన్= ఆశ్చర్యావహుడగు ఉపకారియొక్క; తిరు+అరుళ్= ఘనకృపను; ఇవళ్= ఈనాయకి; నేర్పట్టుతామ్= పొందినది; అన్ది= ఇట్లు కానిచో; ఇవళ్= ఈమె యందు; అమ్= అందమై; తణ్= చల్లని; తుళాzయ్= తులసి; కమళ్zతల్= పరిమళించుటకు; మత్తు+ఓర్= మరొక; ఉపాయమ్= ఉపాయము; (కారణము) ఇల్లై= లేదు.

వివ:– తల్లులారా? అతిమనోహరమగు తిరుప్పులియూర వేంచేసియున్న శ్రీమాధవుని అనుగ్రహము నీమె పూర్తిగా పొందినది. లేనిచో నీమెయం దింత తులసీపరిమళము నిండి యుండదు.

*** 11. నేర్పట్ట నిఱై మూవులకుక్కుమ్ నాయకన్దన్నడిమై,**
నేర్పట్ట తొణ్డర్ తొణ్డర్ తొణ్డర్ తొణ్ణన్ శడకోపన్‌శొల్,
నేర్పట్ట తమిళ్zమాలై యాయిరత్తుళ్ళివైపత్తుమ్,
నేర్ పట్టారవర్ నేర్పట్టార్ నెడుమాఱ్కడిమై శెయ్యవే.

టీక:– నిఱై= మొత్తము; మూవులకుక్కుమ్= త్రిలోకములకును; నేర్పట్ట= తగిన; నాయ్‌కన్‌తన్= స్వామి యగువానియొక్క; అడిమై= కైంకర్యమును; నేర్పట్ట= పొందిన; తొణ్డర్= భక్తులకు; తొణ్డర్= భక్తులైనవారికి; తొణ్డర్ భక్తులగు శ్రీవైష్ణవులకు; తొణ్డన్= భక్తుడగు; శడకోపన్= శఠకోపులయొక్క; నేర్పట్ట= అనురూపమగు; శొల్= శ్రీసూక్తులు గల; తమిళ్zమాలై= ద్రావిడ శబ్దసందర్భము గల; ఆయిరత్తుళ్= వేయిలోని; ఇప్పత్తుమ్= ఈ పదిని; నేర్పట్టారవర్= అభ్యసించినవారు; నెడుమాఱ్కు= సర్వేశ్వరునికి; అడిమై= కైంకర్యము; శెయ్య= చేయుటకు; నేర్పట్టార్= తగిన భాగ్యము గలిగి యుందురు.

వివ:– త్రిలోకాధిపతియగు శ్రియఃపతియొక్క కైంకర్యలక్ష్మియను సంపద గల భక్తులకు భక్తులకు భక్తులకు భక్తులగు నమ్మాళ్వారులు ప్రసాదించిన ఈ పదిపాశురముల నభ్యసించువారికి స్వరూపాను రూపకైంకర్యము లభింపగలదు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

నె డు మా ఙ్కా డి మై

అవ:– భాగవతశేషత్వమే ఐశ్వర్యకైవల్యభగవల్లాభములను నట్టి తక్కిన పురుషార్థములకంటె శ్రేష్ఠ మనుచున్నా రాళ్వారులు:–

* **1. నెడుమా ఱ్కడిమై శెయ్ వేన్పో లవనై క్కరుత వఞ్జిత్తు,**
తడుమా త్తత్త తీక్కతికళ్ ముత్తుమ్ తవిర్న్ద శతిర్ నినైన్దాల్,
కొడుమా వినైయే నవనడియా రడియే కూడు మితు వల్లాల్
విడుమా ఱెన్ప తెన్నన్దో వియన్ మూవులకు పెఱినుమే

టీక:– నెడుమాఱ్కు= మిక్కిలి గొప్పవాడగు; సర్వేశ్వరుని= ఆడిమై= దాస్యము; శెయ్‌వేన్‌పోల్= చేయువారివలె; అవనై= ఆ సర్వేశ్వరుని; కరుత= తలచిన మాత్రముననే; తడుమాత్తు+అత్త= అప్రతిరూపము లగు; తీక్కతికళ్= అజ్ఞానాదిదోషములు; ముత్తుమ్= అన్నియు; వఞ్జిత్తు= వంచించి; తవిర్న్ద= విడిచిపోయిన! శతిర్= విధమును; నినైన్దాల్= తలచినచో; అవన్= ఆ సర్వేశ్వరుని, అడియార్= దాసులయొక్క; అడియే= శ్రీపాదములనే; కూడుమ్+ఇతు+అల్లార్= పొందుట తప్ప; వియన్= విశాలమగు; మూవులకు= మూడు లోకములను; పెఱినుమ్= పొందినను; కొడుమా వినైయేన్= మిక్కిలి క్రూరపాపము గల నేను; విడుమ్+ఆఱు+ఎన్బతు= (భాగవతుల శ్రీపాదములు) విడుచుట యనునది; ఎన్= ఎట్టిది; అన్దో= అయ్యో!

వివ:– సర్వేశ్వరుని భక్తునివలె నటించినపుడే నాసర్వదోషములు నశించినవి. కాన అట్టివానికి భక్తులైన శ్రీవైష్ణవుల శ్రీపాదకైంకర్యశ్రీని వదలి త్రిలోకైశ్వర్యమును గూడ నే నాశింపను.

విశే:– ఇట నీ పాశుర ముదాహరణీయము:–

పా॥ వానో మఱి కడలో మారుతమో తీయకమో
కానో వరుఙ్గిత్తు కణ్డిలమాల్ – ఆనీన్ద
కన్తుయర త్తామఱిన్తు కాయుతిర్‌త్తార్ తాళ్ పణిన్దోమ్
వణ్ తుయరై యావా మరిన్దు

–పెరియతిరువన్దాది

శ్రీకృష్ణుడు వ్రేపల్లెలో పెరుగుచున్నాడని, వానివలన తనకు మృత్యువు తప్పదని తెలుసుకొని కంసు డా బాలుని చంపుట కనేకమాయలు పన్నెను. ఆ పసివానిని సంహరించిరమ్మని యొకరాక్షసుని పంపగా వాడు ధేనుకాసురుడై కృష్ణుని సమీపించెను. మరొకడు వెలగచెట్టు రూపము దాల్చి తనకాయలందు విషము ధరించి దారిలో నుండెను. వాడే కపిత్థాసురుడు. భయంకరమైన కొమ్ములతో తనను పొడుచుటకు వచ్చుచున్న యాధేనుకాసురుని కృష్ణకిశోరు డవలీలగా మేకపిల్లను వలె నెత్తి పట్టుకొని వెలగచెట్టుకు వేసి కొట్టెను. కాని విచిత్రము – ఆ యసురు లిద్దరును కృష్ణునిదెబ్బ తాకిడికి నుగ్గు నుగ్గయి పోయిరి.

2. వియన్ మూవులకు పెఱినుమ్బోయ్‌త్తానే తానే యానాలుమ్
పుయల్ మేకమ్పోల్ తిరుమేనియమ్మాన్ పునైపూ ఙ్గళzలడిక్కీళ్z
శయమే యడిమై తలైనిన్తార్ తిరుత్తాళ్ వణఙ్గి, యిమ్మైయే
పయనే యిన్బమ్ యాన్‌పెత్త తుఱుమో పావియేనుక్కే.

టీక:– వియన్= విశాలమగు; మూవులకు= మూడు లోకములను; పెఱినుమ్= పొందినను; పోయ్= సంసారము దాటిపోయి తానే తానే యానాలుమ్= తనను తానే యనుభవించినను (కైవల్యము నందినను అది); పుయల్= వర్షోన్ముఖ మగు; మేకమ్బోల్= మేఘమువలె; తిరుమేని= దివ్యశరీరముగల; అమ్మాన్= సర్వేశ్వరుని; పునై= కట్టబడిన: పూ= పూవులు; కళzల్= వీరకటకము కలిగిన;

అడి+కీళ్z= శ్రీపాదముల క్రింద (చేయదగిన); శయమే= స్వయంప్రయోజనమైన; అడిమై= దాస్యముయొక్క; తలై= పైభాగమున; నిన్ఱార్= ఉన్నదారి; తిరుత్తాళ్= శ్రీపాదములను; వణఙ్గి= నమస్కరించి; పావియేనుక్కు= పాపినగు నాకు; ఇమ్మైయే= ఈలోకముననే; పయనే= పురుషార్థముగా; యాన్= నేను; పెత్తతు= లభించిన; ఇన్బమ్= సుఖమునకు; ఉఱుమో= సమానము అగునా?

వివ:- సర్వేశ్వరుని శ్రీపాదములం దనన్యప్రయోజనములతో కైంకర్యము చేయుచున్న శ్రీవైష్ణవుల శ్రీపాదముల నాశ్రయించి నేను పొందిన సుఖమునకు ఐశ్వర్యకై వల్యములు గూడ సమానము కావు.

3. **ఉఱుమో పావియేను క్కివ్వులక మూన్టు ముడన్ నిఱైయ**
శిఱుమా మేని నిమిర్ త్త వెన్ శెన్దామరైక్కణ్ తిరుక్కుఱళన్,
నఱు మా విరై నాణ్మలరడిక్కీళ్z ప్పుకుత లన్టి యవనడియార్,
శిఱుమా మనిశరా యెన్నై యాణ్డా రిఙ్గే తిరియవే,

టీక:- అవన్= ఆ వామనునికి, అడియార్= శేషభూతులై; శిఱు= చిన్నవారై; మా= (మహిమలో) గొప్పవారైన; మనిశర్+ఆయ్= మనుజులై; ఎన్నై= నన్ను; ఆణ్డార్= పరిపాలించు శ్రీవైష్ణవులు; ఇఙ్గే= ఈ లోకముననే; తిరియ= సంచరింపగా; అన్టి= వారిని వదలి; ఇవ్వులకమ్ మూన్టుమ్= ఈ త్రిలోకములను; ఉడన్= ఒకప్పుడే; నిఱైయ= నిండినట్లు; శిఱు= చిన్నదై; మా= శ్లాఘ్యమగు; మేని= తిరుమేనును; నిమిర్త్త= పెంచినవాడును; ఎన్= నాకు (భాగ్యమై) తామరై= పద్మమువంటి; కణ్= నేత్రములుగల; తిరు+కుఱళన్= శ్రీవామనుని; మా= శ్లాఘ్యమై; నఱు= (మిక్కిలి) పరిమళించుచున్న; నాణ్= నవ్యమగు; మలర్= పూవువంటి; అడి+కీళ్= శ్రీపాదముల క్రింద; పుకుతల్= ప్రవేశించుట; పావియేనుక్కు= పాపినగు నాకు; ఉఱుమో= తగునా!

వివ:- సర్వలోకములు కొలుచుటకై త్రివిక్రముడై పెరిగిన వామనుని దివ్య శ్రీచరణముల శరణము నందుటకంటె వాని నాశ్రయించిన శ్రీవైష్ణవుల నాశ్రయించుటయే శ్రేష్ఠము.

విశే:- ఇట నీ శ్రుతి సూక్తి అనుష్ఠేయము:-

శ్రు॥ "యాన్యస్మాకగ్ం సుచరితాని, తాని త్వయోపాస్యాని, నో ఇతరాణి."

సుచరిత్రులును వైదికనిష్ఠాగరిష్ఠులును నగు మన పూర్వు లాచరించిన సత్కర్మలనే మనము సైత మనుష్ఠించి యభ్యుదయనిశ్రేయసముల నందవలెను, ఇతరముల నాచరింపరాదు.

4. **ఇఙ్గే తిరిన్దే ఱ్కిళిz క్కుత్తెన్నిరు మానిల మున్ను ణ్డుమిళ్zన్ద,**
శెఙ్గోలత్త పవళవాయ్ చ్చెన్దామరైక్క ణెన్నమాన్,
పొఙ్గేళ్z పుకళ్zకళ్ వాయవాయ్ ప్పులన్గొళ్ వడివెన్ మనత్తతాయ్,
అఙ్గేయ్ మలర్కళ్ కైయవాయ్ వళిzపట్టోడ వరుళిలే.

టీక:- ఇరుమా= చాల విశాల మగు; నిలమ్= భూమిని; మున్= మునుపు; ఉణ్డు= మ్రింగి; ఉమిళ్zన్ద= క్రక్కినవాడును; శెమ్= ఎఱ్ఱని; కోలత్తు= అందమైన; పవళమ్= పగడమువంటి; వాయ్= అధరమును; శెమ్= ఎఱ్ఱని; తామరై= పద్మములవంటి; కణ్= కన్నులును గల; ఎన్+ అమ్మాన్= నాస్వామి; పొఙ్గు+ఏళ్z= మిక్కిలి వర్ధిల్లుచున్న; పుకళ్z= కల్యాణగుణముల; వాయవాయ్= నోటిలో నున్నట్లును; పులన్కొళ్= తనయందముచే నింద్రియముల నాకర్షించుచున్న; వడివు= తిరుమేను; ఎన్మనత్తతాయ్= నామదిలో నుండునట్లును; అఙ్గు= ఆ స్వామికి; ఏయ్= తగిన; మలర్కళ్= పూవులు; కైయవాయ్= చేతులో నున్నట్లును; వళిపట్టు= సన్మానమార్గమున నుండి; ఓడు= నడచునట్లు; అరుళిల్= కృపచేసినచో; ఇఙ్గే= ఈలోకమున తిరిన్దేఱ్కు= సంచరించుచున్న నాకు; ఎన్= ఏమి; ఇళిzక్కుత్తు= హీనత గలదు!

వివ:- సర్వేశ్వరునికి సర్వవిధకైంకర్యములను మనోవాక్కాయములతో శ్రీవైష్ణవులు నివసించుచున్న ఈ లోకమందే చేయునట్లు శ్రియఃపతి కటాక్షించినచో నీ లోకమున నుండుట యొక కొరత యెంతమాత్రమును కాదు.

5. వళిz పట్టోడ వరుళ్ పెత్తు మాయన్ కోలమల రడిక్కీళ్z
శుళిzపట్టోడుమ్ శుడర్చ్చోతి వెళ్ళత్తిన్బు త్తిరున్దాలుమ్,
ఇళిzపట్టోడు ముదలి నిప్పిఱన్దు తన్శీరియాన్ కత్తు,
మొళిz పట్టోడుమ్ కవియముతమ్ నుకర్చ్చియుఱుమో
ముళుzతుమే

టీక:- వళిzపట్టు= మంచిమార్గమున నుండి; ఓడ= అదే విధముగా నడచునట్లు; అరుళ్= అనుగ్రహమును; పెత్తు= పొంది; మాయన్= ఆశ్చర్యభూతుని; కోలమ్= అందమైన; మలర్= పూవువంటి; అడి+కీళ్z= పాదముల క్రింద; శుళిzపట్టు= పూర్తిగా; ఓడుమ్= వ్యాపించియున్న; శుడర్= కాంతిగల; శోతివెళ్ళత్తు= మిక్కిలి తేజోరూప మగు పరమపదమున; ఇన్బు+ఉత్తు= ఆనందమంది; ఇరున్దాలుమ్= ఉండినను; ముళుzతుమ్= మిగిలిన; పురుషార్థములను; ఇళిzపట్టు= నిహీనమై; ఓడుమ్= నడచుచున్న; ఉడలినిల్= శరీరమున; పిఱన్దు= జన్మించి; తన్= తన; శీర్= దివ్యగుణములను; యాన్= నేను; కత్తు= అభ్యసించి; మొళిzపట్టు= శబ్దస్వరూపమై; ఓడమ్= ప్రవహించుచున్న; కవి+అముతమ్= తిరువాయ్ మొళిz అను నీ కవితామృతమును; నుకర్చ్చి= అనుభవించుటకు; ఉఱుమో= ఒప్పగునా?

వివ:- భగవత్కటాక్షముచే శ్రీవైకుంఠము నంది నిత్యానందము ననుభవించినప్పటికిని అదికూడ ఈ తిరువాయ్మొళిz అనుసంధానముచే గలిగిన ఆనందమునకు సాటి కాదు.

6. నుకర్చ్చి యుఱుమో మూవులకిన్ వీడువేఱు తన్ కేళిzల్,
పుక ర్చెమ్ముక త్త కళిఅట్ట పొన్నాళిzకై క యెన్నమ్మాన్
నిక ర్చెమ్మఙ్గి యెరివిళిzకళ్ నీణ్డ వశుర రుయిరెల్లామ్,
తకర్త్తు ణ్ణుళzమ్ పుట్పాకన్ పెరియ తనిమా ప్పుకళేz

టీక:- తన్= తనకు; కేళ్z+ఇల్= సాటిలేని; పుకర్= తేజస్సుతో శెమ్+ముకత్త= ఎఱ్ఱని ముఖము గల; కళిఱు= కువలయాపీడమును; అట్ట= సంహరించిన; పొన్= సుందరమగు; ఆళిz= చక్రమును; కై= కరమునగల; ఎన్+అమ్మాన్= నా స్వామియు; నికర్= (రాక్షసజాతికి) తగిన; శెమ్= ఎఱ్ఱని; పఙ్గి= కేశములు గల్గి; ఎరి= జ్వలించుచున్న; విళిzకల్= నేత్రములు గల; నీణ్డ= పొడవగు; అశురర్= అసురుల; ఉయిర్+ఎల్లామ్= ప్రాణములన్నిటిని; తకర్త్తు= పీడించి; ఉణ్డు= చంపి; ఉళzలుమ్= సంచరించుచున్నవాడును; పుళ్= గరుత్మంతుని; పాకన్= నడపించువాడుననగు స్వామియొక్క; పెరియ= గొప్ప; తని= సాటిలేని; మా= శ్లాఘ్యమయిన; పుకళ్z= కల్యాణగుణములను; నుకర్చ్చి= అనుభవించుటకు; మూవులకిన్= మూడు లోకముల యొక్క; వీడు= సంహారమును; పేఱు= సృష్టియు; ఉఱమో= సమానమగునా!

వివ:- భాగవతముఖోల్లాసముకొరకై కువలయాపీడమును సంహరించిన సుదర్శనాయుధుని కల్యాణగుణముల ననుభవించి తిరువాయ్మొళి నభ్యసించుటకు త్రిలోకముల యైశ్వర్యము సైతము సాటి కాదు.

7. తనిమా ప్పుకళేz యొఞ్ఞాన్రుమ్ నిఱ్కుమ్బడియాయ్ తాన్తోన్రి,
మునిమా ప్పిరమ ముతల్విత్తా యులక మూన్రుమ్ ముళైప్పిత్త,
తనిమా త్తెయ్వత్తళి రడిక్కీళ్z ప్పుకుతలన్రి యవనడియార్,
ననిమా క్కలవి యిన్బమే నాళుమ్ వాయ్క్క నఙ్గట్కే.

టీక:- తని= సాటిలేని; మా= శ్లాఘ్యమైన; పుకళ్z= కీర్తి; ఎఞ్ఞాన్రుమ్= ఎప్పుడును; నిఱ్కుమ్బడియాయ్= నిలచునట్లు; మా+పిరమమ్= పరబ్రహ్మమగు; తాన్= తాను; మునిమాయ్= సంకల్పము గలవాడై; ముతల్= నిమిత్తకారణమై; విత్తాయ్= ఉపాదానకారణమై; తోన్రి= అవతరించి; ఉలకమ్ మూన్రుమ్= మూడులోకములను; ముళైప్పిత్త= సృజించిన; తని= అద్వితీయమైన; మాత్తెయ్వమ్= పరదేవతయగు శ్రీమన్నారాయణుని; తళిర్= చిగురువంటి; అడిక్కీళ్z=

శ్రీపాదములక్రింద; పుకుతల్+అన్ఱి= ప్రవేశించక; అవన్+అడియార్= వాని దాసులయొక్క; ననిమా= మిక్కిలి శ్లాఘ్యమగు; కలవి+ఇన్బమే= సంశ్లేషసుఖమే; నాళుమ్= ప్రతిదినమును; నఙ్గట్కు= మనకు వాయ్క్క= లభింపవలెను.

వివ:– స్వయంపురుషార్థమగు భగవదనుభవము నాకు వలదు, భాగవతులతో సంశ్లేషించి వారిప్రీత్యర్థమై చేయుచున్న భగవదనుభవమునే నే నెల్లప్పుడు లభింప వాంఛించుచున్నాను.

8. నాళుమ్ వాయ్క్క నఙ్గట్కు నళిర్ నీర్కడలై పడైత్తు, తన్
తాళు న్తోళుమ్ ముడికళుమ్ శమనిలాత పల పరప్పి,
నీళుమ్ పడర్ పూ ఙ్కఱ్పకక్కావుమ్ నిఱైపన్నాయిత్తిన్
కోళు ముడైయ మణిమలైపోల్ కిడన్దాన్ తమర్కళ్ కూట్టమే

టీక:– నళిర్= చల్లని; నీర్= జలముగల; కడలై సముద్రమును పడైత్తు= సృష్టించి; తన్= తన; శమన్+ఇలాత= ఒప్పులేనిదై; పల= పలు; తాళుమ్= శ్రీపాదములను; తోమ్= శ్రీభుజములను; ముడికళుమ్= శిరస్సులను; పఱప్పి= పరపి; నీళుమ్= పెరిగియు; పడర్= వ్యాపించియున్నదై; పూ= పుష్పములు గల; కఱ్పకమ్+కావుమ్= కల్ప వృక్షముల తోటయు; నిఱై= (కిరణములతో) నిండిన; నాయిత్తిన్= సూర్యునియొక్క; పల్= గొప్ప; కోళుమ్+ఉడైయ= తేజస్సునుగల; మణిమలైపోల్= రత్నపర్వతమువలె కిడన్దాన్= పవ్వళించినవాని; తమర్కళ్= భక్తులయొక్క; కూట్టమ్= సమూహము; నాళుమ్= ప్రతిదినమును; నఙ్గట్కు= మనకు; వాయ్క్కు= లభించుగాక.

వివ:– మహాజలమును సృష్టించి దానిమీద దివ్యాయవములతో పవ్వళించియున్న శ్రీమన్నారాయణునకు దాసులగు శ్రీవైష్ణవులను సేవించుటయే నా యభీష్టము.

9. తమర్కళ్ కూట్ట వల్వినైయై నాశఙ్జెయ్యుమ్ శతిర్మూర్తి,
అమర్కొ ళాళిzశఙ్గువాళ్ విల్తణ్డాతి ప్పల్పడైయన్,
కుమరన్ కోల వైఙ్గణై వేళ్ తాతై కోతి లడియార్తమ్,
తమర్కళ్ తమర్కళ్ తమర్కళామ్ శతిరే వాయ్క్క తమియేఱ్కే

టీక:– తమర్కళ్కూట్టమ్= శ్రీవైష్ణవసంఘమునకు సంభవించు; వల్ వినైయై= క్రూరవైరమును; నాశమ్శెయ్యుమ్; నశింపజేయుచున్న; శతిర్మూర్తి= చతుర్మూర్తులుగా నవతరించినవాడును; అమర్కళ్= యుద్ధోన్ముఖము లగు; ఆళిz= చక్రము; శఙ్గు= శంఖము; వాళ్= ఖడ్గము; విల్= విల్లు; తణ్డు= గద; అతి= మొదలగు; పల్= చాల; పడైయన్= ఆయుధములు గలవాడును; కుమరన్= నిత్యయువకుడును; కోలమ్= సుందరుడై= ఐమ్+కణై= పంచబాణములు గల; వేళ్= మన్మథునికి; తాతై= తండ్రియునగు సర్వేశ్వరునుకు; కోతు+ఇల్= దోషము లేని; అడియార్తమ్= దాసులయొక్క; తమర్కళ్ తమర్కళ్ తమర్కళామ్= దాసులకు దాసులకు దాసులగుటయను; శతిర్= పురుషార్థము; తమియేఱ్కు= ఒంటరినగు నాకు; వాయ్క్క= లభించుగాక!

వివ:– శ్రీవైష్ణవలోకమునకు సంభవించు క్రూరవిరోధమును నశింప చేయుటకు వాసుదేవ సంకర్షణానిరుద్ధప్రద్యుమ్నులను నాల్గువిధములుగా నవతరించి శంఖచక్రాది దివ్యాయుధములతో నాశ్రితవిరోధులను నశింపజేయుచున్న శ్రీమన్నారాయణునకు చరమావధిదాసు డగుటయను పరమపురుషార్థమొక్కటి మాత్రమే నాకు కావలసినది.

10. వాయ్క్కు తమియే ఱ్కూళిzతో ఱూళిz యూళిz మాకాయామ్
పూక్కొళ్ మేని నాన్గుతోళ్ పొన్నాళిzక్కై యెన్నమ్మాన్,
నీక్క మిల్లా వడియార్త మ్మడియా రడియా రడియా రెమ్
కోక్కళ్, అవర్కే కుడికళాయ్ చెల్లుమ్ నల్లకోట్పాడే.

టీక:– మా= శ్లాఘ్యమగు; కాయామ్+పూక్కొళ్= రెల్లు పువ్వు రంగుగల; మేని= దివ్యదేహమును; నాన్గుతోళ్= నాలుగు భుజములును. పొన్= అందమగు. అళిz= సుదర్శనము దాల్చిన; కై= కరము గల; ఎన్అమ్మాన్= నా స్వామిని; నీక్కమ్+ఇల్లా= విశ్లేషించని. అడియార్ తమ్= దాసులకు. అడియార్+అడియార్= దాసులకు దాసులు. ఎమ్‌కోక్కళ్= మనకు స్వాములు; అవర్కే= వారికే; కుడికళాయ్= దాసులమై; శెల్లుమ్= నడచుచున్న; నల్లకోట్పాడు= మంచి పురుషార్థము; తమియేఱ్కు= అద్వితీయుడనగు నాకు; ఊళిz= ఎల్లప్పుడును; వాయ్క్క= కలుగు గాక!

వివ:– శ్యామవిగ్రహుడై చతుర్భుజుడై చక్రధరుడగు శ్రీమన్నారాయణునకు చరమావధిదాసు లైనవారే నాకును నా కులమునకును ప్రాప్యులై యుందురుగాక!

***పా.11. నల్ల కోట్పాట్టులకజ్గళ్ మూన్డినుళ్ళుమ్ తాన్‌నిఱైన్ద,**
అల్లిక్కమలక్కణ్ణనై యన్దణ్ కురుకూర్చ్చడకోపన్,
శొల్లప్పట్ట వాయిరత్తు ళివైయుమ్ పత్తుమ్ వల్లార్‌కళ్,
నల్లపతత్తాల్ మనైవాళzవ్వర్ కొణ్ణపెణ్డీర్ మక్కళే.

టీక:– నల్లకోట్పాడు= మంచి వ్యవస్థగల; ఉలకజ్గళ్‌మూన్డినుళ్ళుమ్= లోకములు మూడింటిలోను; తాన్= తాను; నిఱైన్ద= వ్యాపించినిండినవాడును; అల్లి= వికసించిన; కమలమ్+కణ్ణనై= పద్మములవంటి నేత్రములు గల శ్రీమన్నారాయణునిగూర్చి; అమ్= అందమై తణ్= చల్లని; కురుకూర్= కురుకాధిపతి; శడకోపన్= శఠకోపులు, శొల్లప్పట్ట= సాయించిన; ఆయిరత్తుళ్= సహస్రగీతికి చెందిన; ఇవైయుమ్ పత్తుమ్= ఈ గాథాదశకమును; వల్లార్‌కళ్= అభ్యసించినవారు, కొణ్డ= తాము స్వీకరించిన; పెణ్డీర్‌మక్కళ్= దారపుత్రాదులతో గూడ; నల్లపతత్తాల్= (భాగవతశేషత్వ మను) మంచి మార్గముచే; మనై= గృహస్థాశ్రమమున నుండి; వాళ్వzర్= సుఖింతురు.

వివ:–సర్వేశ్వరుని విషయముగా నమ్మాళ్వారులు ప్రసాదించిన తిరువాయ్‌మొళిలోని ఈ పదిపాశురములు పఠించువారు సపరివారముగా భాగవతకైంకర్యలక్ష్మీ సంపన్నులగుదురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పII ముద్దు మొగంబు, కెంజిగురుమోవి, దయారసమొల్కు కన్నులున్
నిద్దపు జెక్కులున్, పసిడినిగ్గులుతేఱెడు మేను, బాగుగా
దిద్దిన యూర్ధ్వపుండ్రములు, తెల్లని జన్నిదమున్, త్రిదండమున్
తద్దయునొప్పు, జిన్నిశిఖ దాల్చిన మా యతిరాజు గొల్చెదన్.

నవమ శతకము

శ్రీమతే రామానుజాయనమః

నవమ శతకము

మొదటి దశకము

కొణ్డపెణ్డీర్

అవ: – సోపాధికబంధువు లగు దారపుత్రాదులను వదలి మనకు ప్రాప్యమును ప్రాపకుడును నిరుపాధికసకలవిధబంధువును నగు శ్రియఃపతి నాశ్రయింపుడని చేతనుల కాళ్వారులుప దేశింపుచున్నారు.

*1. **కొణ్డపెణ్డీర్ మక్కళుత్తార్ శుత్తత్తవర్ పిఱరుమ్,**
కణ్డతోడు పట్టతల్లాల్ కాతల్ మత్తియాతు మిల్లై,
ఎణ్డిశైయుమ్ కీళుzమ్ మేలుమ్ ముత్తవు ముణ్డపిరాన్,
తొణ్డరోమా యుయ్యలల్లా లిల్లై కణ్డీర్ తుణైయే.

టీక: – కొణ్డ= (బంధువులుగా) స్వీకరించిన; పెణ్డీర్= భార్యలును; మక్కళ్= పుత్రులును; ఉత్తార్= ఆప్తులును; శుత్తత్తవర్= చుట్టములును; పిఱరుమ్= ఇతరభృత్యాదులును; కణ్డతోడు= చూచినపుడే; పట్టతల్లాల్= స్నేహించియుండుట తప్ప; మత్తు= మరొకపుడు; కాతల్= స్నేహము; యాతు= ఎంతమాత్రమును; ఇల్లై= లేదు (కాన); ఎణ్తిశైయుమ్= అష్టదిక్కులందును; కీళుzమ్= అధోలోకములందును; మేలుమ్= ఊర్ధ్వలోకములందును; (ఉన్న) ముత్తవుమ్= సమస్తప్రాణులను; ఉణ్డ= మ్రింగి (కాపాడి)న; పిరాన్= ఉపకారి సర్వేశ్వరునకు; తొణ్డరో మాయ్= భక్తులమై; ఉయ్యల్+అల్లాల్= ఉజ్జీవించుటతప్ప; తుణై= వేరు సహాయము; ఇల్లైకణ్డీర్= లేదు సుడీ !

వివ:– ఓచేతనులారా! మీ కాపద సంభవించినచో మీ భార్యాపుత్రాదు లెవ్వరు నుపయోగపడరుకాన వారిని వదలి ఆపద్బంధు వగు సర్వేశ్వరునే ఆశ్రయించి యుజ్జీవింపుడు.

2. తుణైయుమ్ శార్వు మాకువార్పోల్ శుత్తత్తవర్ పిఱరుమ్,
అణైయవన్ద ఆక్క ముణ్డే లట్టైకళ్పోల్ శువైప్పర్,
కణై యొన్టాలే యేళ్zమరము మెయ్‌త వెజ్కార్ ముకిలై,
పుణై యొన్టుయ్యపోకిలల్లా లిల్లై కణ్డీర్ పొరుళే

టీక:– తుణైయుమ్= సహాయభూతులును; శార్వుమ్= రక్షకులును; ఆకువార్పోల్= అయ్యెడివారివలె నున్న; మత్తత్తవర్= జ్ఞాతులును; పిఱరుమ్= తక్కిన వారును; అణైయవన్ద= తమచేతి కందిన; ఆక్కమ్= ప్రయోజనము; ఉణ్డేల్= ఉన్నచో; అట్టైకళ్పోల్= జలగలవలె; శువైప్పర్= (ధనము) పీల్చుదురు; కణై ఒన్టాకి= ఒక బాణము చేత; ఏళ్zమరముమ్= సప్త(సాల) వృక్షములను; ఎయ్‌త= కొట్టిన; ఎమ్= మన; కార్ముకిలై= కాలమేఘవర్ణుని; పుణై= రక్షకము; ఎన్టు= అని తలచి; ఉయ్యప్పోకిల్+అల్లాల్= ఉజ్జీవింపవలెనే తప్ప; పొరుళ్= (వేరురీతిగా) ప్రయోజనము; ఇల్లై= లేదు.

వివ:– మీబంధువులు మీవద్ద ధన మున్నంతవరకు ఆప్తులవలె నటించి యిచ్చకము లాడుదురు, ఉపాయముగా మీధనము హరించి మిమ్మువదలి వెళ్ళిపోవుదురు. కానవారిని నమ్మక ఆపద్బాంధవు డగు శ్రీరామునే యాశ్రయించి యుజ్జీవించుడు.

3. పొరుళ్కై యుణ్డాయ్ చ్చెల్లక్కాణిల్ పోత్తి యెన్టేత్తెళుzవర్,
ఇరుళ్కొళ్ తున్బ త్తిన్మైకాణిల్ ఎన్నే యెన్బారుమిల్లై,
మరుళ్కొళ్ శెయ్కై యశురర్ మజ్గ వడమతురై ప్పిఱన్దాఱ్కు,
అరుళ్కొళాళా యుయ్యలల్లా లిల్లై కణ్డీరరణే.

టీక:– కై= చేతిలో; పొరుళ్= ధనము; ఉణ్డాయ్= ఉండి; శెల్ల= నడచుచున్నదానిని; కాణిల్= చూచినచో; పోత్తి= క్షేమ మగుగాక; ఎన్టు= అని; ఏత్తి= స్తుతించి; ఎళుzవర్= లేచి నిలబడుదురు; ఇరుళ్కొళ్= అజ్ఞానకరమును; తున్బత్తు= దుఃఖకరమునగు; ఇన్మై= దారిద్ర్యమును; కాణిల్= చూచినచో; ఎన్నే ఎన్బారుమ్= అయ్యో అనువారును; ఇల్లై= లేరు; మరుళ్కొళ్= భ్రమింపచేయు; శెయలై= వ్యాపారములు గల; అశురర్= అసురులు; మజ్గ= నశించునట్లు; వడమతురై= ఉత్తరమథురానగరిలో; పిఱన్దాఱ్కు= అవతరించిన కృష్ణునకు; అరుళ్కొళ్= కృపాపాత్రమగు; ఆళాయ్= దాసులై; ఉయ్యల్+అల్లాల్= ఉజ్జీవించుట తప్ప; అరణ్= (వేరు) రక్షకము; ఇల్లైకణ్డీర్= లేదు సుడీ!

వివ:– బంధువులు లాభ మున్నంతవరకు మీవద్దనే యుండి మీకాపద కలిగినపుడు మిమ్మెంతమాత్రమును కనికరింపరు, కాన వారిని వదలి ఆపద్బంధు వగు శ్రీకృష్ణు నాశ్రయించి యుజ్జీవింపుడు.

4. అరణ మావరత్త కాలై క్కెన్టె న్టమైక్కప్పట్టార్,
ఇరణ జ్కొణ్డ తేప్ప రా వరిన్టి యిట్టాలు మంఁదే,
వరుణి త్తెన్నే వడమతురైప్పిఱన్దవన్ వణ్ పుకళేz
శరణె న్టుయ్యప్పోకిలల్లా లిల్లైకణ్డీర్ శదిరే

టీక:– అత్తకాలైక్కు= ద్రవ్యము లేనపుడు; అరణమ్= రక్షకులు; ఆవర్= అగుదురు; ఎన్టు+ఎన్టు= అని ఆలోచించి; అమైక్క+పట్టార్= వశీకరింపబడినవారు; ఇరణమ్కొణ్డ= అప్పు ఇచ్చి తీసుకొనినవారివలె; తేప్పర్+ఆవర్= తుచ్ఛులగుదురు; ఇన్టి+ఇట్టాలుమ్= వారు చనిపోయినను; అంఁతే= అంతే; వరుణిత్తు= (సంసారులను) వర్ణించి; ఎన్నే= ఏమి లాభము?; వడమతురై= ఉత్తరమధురలో; పిఱన్దవర్= అవతరించిన కృష్ణుని; వణ్పుకళేz= కల్యాణగుణములే; శరణ్ ఎన్టు= రక్షకము లని తలచి; ఉయ్యప్పోకిల్+అల్లాల్= ఉజ్జీవించి పోవలసినదే తప్ప; శతిర్= మంచి ఉపాయము; ఇల్లై కణ్డీర్= లేదు సుడీ !

వివ:– మన కాపద వచ్చినపుడు కాపాడుదు రని తలచి ధన మిచ్చి సహాయపడినను, వారాధనమును తీసికొని ఆపత్సమయమున వదలి వెళ్ళియే పోదురు. కాన వారిని వదలి నిర్హేతుక కృపతో నవతరించిన ఆపద్బాంధవుడగు శ్రీకృష్ణునే యాశ్రయింపుడు.

5. శదిర మెన్ఱు తమ్మైత్తామే శమ్మతిత్తిన్ మొళిzయార్,
మతురపోకమ్ తుత్తవరే వైకి మత్తొన్ఱుఱువర్,
అతిర్కొళ్ శెయ్కై యశురర్ మఙ్గ పడమతురై ప్పిఱన్దాఱ్కు
ఎతిర్కొ ళాళా యుయ్యలల్లా లిల్లై కణ్డీ రిన్బమే

టీక:– శతిరమ్= చతురత గలవారము; ఎన్ఱు= అని; తమ్మై= తమను; తామ్= తామే; శమ్మతిత్తు= (సమ్మతితో) స్తుతించుకొని; ఇన్= మధురమగు; మొళిzయార్= మాటలు గల స్త్రీలను; మతురమ్+భోగమ్= మధుర మగు సంభోగాదులను; తుత్తువరే= అనుభవించినవారే; వైకి= కొంతకాలముగడువగా; మత్తు+ఒన్ఱు= మరొకదానిని (అవమానమును); ఉరువర్= పొందుదురు; అతిర్కొళ్= (లోకము) అదరునట్టి; శెయలై= వ్యాపారముగల; అశురర్= అసురులు; మఙ్గ= నశించునట్లు; వడమతురై= ఉత్తరమధురలో; పిఱన్దాఱ్కు= అవతరించిన కృష్ణునికి; ఎతిర్కొళ్= అభిముఖ్యము గల; ఆళాయ్= దాసులై; ఉయ్యల్+అల్లాల్= ఉజ్జీవించుట తప్ప; ఇన్బమ్= సుఖము; ఇల్లైకణ్డీర్= లేదు సుడీ!

వివ:– యౌవనధనసంపన్నులు అయిన పురుషులు మదోన్మత్తులై స్త్రీలతో అవి యున్నంతవరకు దేవేంద్రభోగము లను భవింతురు. ఆ రెండును నశించిన తర్వాత అస్త్రీలచేతనే గొప్ప తిరస్కారమును పొందుదురు. కాన ముందుగనే యట్టి కామ సుఖములపై నాసలు తెగగోసి విరక్తులై నిరుపాధికబంధు వగు శ్రీకృష్ణు నాశ్రయించి సుఖింపుడు.

॥సీ॥ సుఖము ప్రాప్తింపగా సొక్కి సోలెదు నరు
దుప్పొంగిపోవుఁ దా నూర్ధ్వదిశకు,
నేమి జన్మం బిది యేమి జీవిత మిది
యెంత యద్భుత మని యెగసిపడును;
కష్టముల్ ప్రాప్తింపగా నాతడే క్రుంగు
నగ్నిలో బడబోవునాతనివలె
నేమి జన్మం బిది యేమి జీవిత మిది
యెంత నిష్ఠుర మని వంత గుందు
కష్టసుఖములు పడుగుపేకలుగ నల్లి
చిత్రపటమును దాల్చి విశిష్టసృష్టి
భ్రాంతి వీడెడువాడె పో పరమయోగి
శాంతి నందును వాడె నిస్సంశయంబు.

– కవితాశారద.

6. ఇల్లై కణ్డీ రిన్బ మన్దో ఉళ్ళతు నినైయాతే,
తొల్లై యార్ కళెత్తనైవర్ తోన్ఱి క్కళిన్దొళిzన్దార్
మల్లై మూతూర్ వడమతురై ప్పిఱన్దవన్ వణ్ పుకళేz
శొల్లి యుయ్యప్పోకిలల్లాల్ మత్తొన్ఱిల్లై శురుక్కే.

టీక:– ఇన్బమ్= సుఖము (వేరే); ఇల్లై కణ్డీర్= లేదు సుడీ; అన్దో= అయ్యో; ఉళ్ళతు= భగవత్స్వరూపమును; నినైయాతే= తలచక; తొల్లైయార్కల్= ప్రాచీనులైన; ఎత్తనైవర్= ఎందరో; తోన్ఱి= జన్మించి; కళిzన్దు+ఒళిzన్దార్= నశించిరి; మల్లై= భగవత్సంబంధ మను సంపద గల; మూతు+ఉర్= అనాదినగరము; వడమతురై= ఉత్తరమధురలో; పిఱన్దవర్= అవతరించిన కృష్ణుని; వణ్ పుకళేz= కల్యాణగుణములనే;

శొల్లి= కీర్తించి; ఉయ్య+పోకిల్+అల్లాల్= ఉజ్జీవించుటకంటె; మత్తు+ఒన్టు= వేరొకటి; శురుక్కు= గ్రహించి చెప్పదగినది; ఇల్లై= లేదు.

వివ:– నిరతిశయపురుషార్థమగు భగవత్స్వరూపము నెరుగక ముందనేకులు మట్టిలో కలసిపోయిరి. మీరును నట్లు కాకుండ ఆశ్రితరక్షణార్థమై యవతరించిన శ్రీకృష్ణుని కల్యాణ గుణములననుసంధించి యుజ్జీవింపుడు. అంతకంటె వేరుపాయము లేదు.

విశే:– ఇట నీ పద్యార్థ మనుభవైక వేద్యము:–

ప. ఏవేవో కళ లందఁగాంచితిని గానీ చారుకావ్యేందిరా
సేవం జేయగలాఁడ నంచు మదిలోఁజింతింపలేనైతి త్వ
ద్భావాధీనకటాక్ష మిట్టిదిగనే భావింతు సారస్వత
శ్రీవాత్సల్యము జెందినాఁడ నిను సంసేవించి నారాయణా.
– కవితాశారద.

7. మత్తొ న్ఱిల్లై శురుజ్గ చ్చొన్నోమ్ మానిల త్తెవ్వుయిర్క్కుమ్,
శిత్తవేణ్డా శిన్ది ప్పే యమైయుమ్ కణ్డీర్గళన్దో,
కుత్త మన్ఱెజ్గళ్ పెత్త త్తాయన్ పడమతురైప్పిఱన్దాన్,
కు త్తమిల్ శీర్ కత్తు వైకల్ వాళ్zతల్ కణ్డీర్ కుణమే

టీక:– మత్తు+ఒన్టు= వేరుపాయము; ఇల్లై= లేదు; శురుజ్గ+శొన్నోమ్= సంగ్రహముగా చెప్పినాము; మానిలత్తు= గొప్ప భూమియందలి; ఎవ్వుయిర్క్కుమ్= ఏప్రాణియును; శిత్తవేణ్డా= ఆయాసపడనక్కర లేదు; శిన్దిప్పే= చింత మాత్రమే; అమైయుమ్= చాలును; కణ్డీర్కళ్= కంటిరి (తెలుసుకొంటిరి) గదా!; అన్దో= (తెలిసికొనకపోవుట) దుఃఖకరము; కుత్తమ్+అన్టు= (ఫలము లభింపకపోయినను) దోషము కాదు; ఎజ్గళ్= మా; పెత్త+తాయన్= గోపాలకుడగు; వడమతురై= ఉత్తర

మధురలో; పిఱన్దాన్= అవతరించిన కృష్ణుని; కుత్తమ్+ఇల్= దోషము లేని; శీర్= కల్యాణగుణములను; కత్తు= అభ్యసించి, వైకల్= ప్రతిదినమును; వాళ్zతల్= జీవించుట; కుణమ్కణ్డీర్= గుణము (స్వరూపానురూపము) సుడీ!

వివ:– ఓ చేతనులారా! సర్వేశ్వర స్మరణమే సర్వపురుషార్థ ప్రదము. దీని కధికార నియమములేదు, శ్రమ లేదు. భగవత్ప్రాప్తికి దీనిని మించిన యుపాయము లేదు. దీనికి ఫలము వెంటనే సిద్ధింపక పోయినను ఇది స్వరూపానురూపముగాన వాని కల్యాణ గుణములనే యెల్లపుడు ననుసంధించి యుజ్జీవింపుడు.

8. వాళ్zతల్ కణ్డీర్ కుణ మితన్దో మాయవనడి పరవి,
పోళ్zతు పోక వుళ్ళకిఱ్కుమ్ పున్మైయిలాతవర్క్కు
వాళ్zతుణైయా వడమతురై ప్పిఱన్దవళ్ వణ్పుకళేz
వీళ్zతుణైయా ప్పోమితనిల్ యాతు మిల్లైమిక్కతే.

టీక:– ఇతు= ఈ; వాళ్zతల్= (తద్గుణకీర్తనతో) ఉజ్జీవించుట; కుణమ్= (స్వరూపమునకు తగిన) గుణము; కణ్డీర్= (ఇది) ప్రసిద్ధము; అన్దో= అయ్యో; మాయవన్= ఆశ్చర్యావహు డగు స్వామియొక్క; అడి= శ్రీపాదములను; పరవి= స్తుతించి; పోళ్zతుపోక= ప్రొద్దు పుచ్చవలె నను; ఉళ్ళకిఱ్కుమ్= అధ్యవసాయముతో; పున్మై= బలహీనత; ఇలా తవర్క్కు= లేనివారికి; వాళ్zతుణైయా= ఉజ్జీవన హేతువై; వడమతురై= ఉత్తరమధురలో; పిఱన్దాన్= పుట్టినవాని; వణ్పుకళ్z= భవ్యగుణములను; వీళ్z= ఆశింపదగిన; తుణైయా= సహాయముగా చేసుకొని; పోమ్+ఇతనిల్= నడుచుచున్న దీనికంటె; మిక్కతు= మేలైనది; యాతుమ్= ఏదియు; ఇల్లై= లేదు.

వివ:– భగవద్గుణానుసంధానముతో కాలము సద్వినియోగము చేయుట స్వరూపానురూపము, ఉభయతారకము, ఇహపరలాభప్రదము. అట్టివారికి

ఉత్తరమధురలో నవతరించిన శ్రీకృష్ణుని దివ్యగుణకీర్తనకంటె మేలైన పురుషార్థము మరొకటి లేనేలేదు.

9. యాతు మిల్లై మిక్కతని లెన్టెన్టతు కరుతి,
కాతుశెయ్‌వాన్ కూతై శెయ్‌తు కడైముతై వాళ్zకైయ మ్బోమ్,
మాతుగిలిన్ కొడి క్కోళ్zమాడ వడమతురై పిఱన్ద,
తాతు శేర్‌తోళ్ కణ్ణనల్లా లిల్లై కణ్డీర్ శరణే.

టీక:– అతనిల్= అంతకంటె; మిక్క= మేలైనది; ఆతుమ్+ఇల్లై= ఏదియులేదు; ఎన్ఱు+ఎన్ఱు= అని పలుమరు పలికి; అతువే= దానినే; కరుతు= (రక్షకముగా) తలచి; కాతుశెయ్యాన్= చెవిని పెద్దదిగా చేసుకొని; కూతుశెయ్‌తు= ముందున్న యోగ్యత పోగొట్టుకొని; కడై= అల్పమై; ముఱైవాళ్zకైయుమ్= పూర్వ సంపద కూడ; పోకు= పోగొట్టుకొందురు; మా= శ్లాఘ్య మగు; తుకిలిన్= వస్త్రములయొక్క; కొడికొ్కళ్= ధ్వజములు గల; మాడమ్= మేడలతో నిండిన; వడమతురై= ఉత్తర మధురలో; పిఱన్ద= ప్రభవించిన; తాతుశేర్= మాలలు చేరిన; తోళ్= భుజములు గల; కణ్ణన్+అల్లాల్= శ్రీకృష్ణుడు తప్ప; శరణ్= వేరొక రక్షకము; ఇల్లై కణ్డీర్= లేదు సుడీ!

వివ:– దేవతాంతరభజన చేయువారు ముందున్న ఐశ్వర్యమును, పోగొట్టుకొని అనర్థము పొందుదురు. కాన ఉత్తములకు శ్రీకృష్ణదివ్యౌషధ పానము కంటె భవరోగమునకు మరొక మందు లేదు.

విశే:– దీనినే శ్రీకుల శేఖరాళ్వారు లిట్లు ప్రశంసించినారు:–

శ్లో॥ వ్యామోహ ప్రశమౌషధం మునిమనోవృత్తి ప్రవృత్త్యౌషధం
దైత్యేంద్రా ర్తికరౌషధం త్రిభువనే సంజీవనై కౌషధమ్;
భక్తాత్యంత హితౌషధం భవభయ ప్రధ్వంస నైకౌషధం
శ్రేయః ప్రాప్తికరౌషధం పిబ మనః శ్రీకృష్ణ దివ్యౌషధమ్.
– ముకుందమాల

సర్వ వ్యామోహములను శమింపజేయు నౌషధ మది. మునీంద్రుల మనోవృత్తులను భగవదేక ప్రవృత్తులను చేయునది. మహాబలు లగు రాక్షసవీరులకు పీడాకర మామందు. త్రిభువన సంజీవన మదే. భక్తుల కత్యంతహిత కరమును, భవ భయ సంహారకమును, శ్రేయఃప్రాప్తికరము నగు శ్రీకృష్ణుడను నా దివ్యౌషధము నోచిత్తమా! పానము చేయుము.

10. కణ్ణనల్లా లిల్లై కణ్డీర్ శరణతు నిఱ్కవన్దు,
మణ్ణిన్ పారమ్ నీక్కుతఱ్కే వడమతురైప్పిఱన్దాన్,
తిణ్ణ మానుమ్ముడైమై యుణ్డే లవనడి శేర్‌త్తుయ్‌మినో,
ఎణ్ణ వేణ్డా నుమ్మతాతు మవనన్ఱి మత్తిల్లైయే.

టీక:– కణ్ణనల్లాల్= కృష్ణునికంటె; శరణ్= రక్షకము; ఇల్లై కణ్డీర్= లేదు సుడీ!; అతు= దానిని; నిఱ్క= నిలుపుటకును; మణ్ణిన్ పారమ్= భూభారమును; నీక్క త్తఱ్కు= పోగొట్టుటకును; వడమతురై= ఉత్తర మధురలో; వన్దు= వచ్చి; పిఱన్దాన్= అవతరించెను; నుమ్+మై= మీకు సొమ్ము; ఉణ్డేల్= ఉన్నచో; అవన్+అడి= వాని శ్రీపాదములందు; తిణ్ణమ్+ఆ= దృఢముగా; శేర్‌త్తు+ఉయ్‌మినో= సమర్పించి ఉజ్జీవింపుడు; ఎణ్ణవేణ్డా= సందేహము వలదు; అవన్+అన్ఱి= వానిదే తప్పు; మత్తు= మిగిలినది; నుమ్మతుమ్= మీవస్తువేదియు; ఇల్లై= లేదు.

వివ:– సర్వపదార్థములకు తానేకైకరక్షకము అనుమాట స్థాపించుటకై భూభారముహరించిన శ్రీకృష్ణుని శ్రీపాదములందు నాదియను భ్రమ పెంచుకొన్న వస్తువు లన్నింటిని శ్రీకృష్ణార్పణముగా సమర్పించి వానినాశ్రయించి ధన్యులు కండు.

విశే:– దీని భావమును ప్రతిబింబించునదే యీ పద్యమణి:–

ప॥ హరికంటెన్ బరమై శరణ్య మిక లేదంచున్ నిరూపింప భూ
భరమున్ మాన్పగ నుత్తరంపుమధురన్ ప్రాపించి తాఁ బుట్టె మీ
సిరి కృష్ణార్పణ మస్తటంచు గని యుజ్జీవింపుడీ సందియం
బొరయం బోకుఁడి వానియర్థములె కావో అన్ని? లేవన్యముల్
– శ్రీశఠకోపగీతామృతము.

11. అతు మిల్లై మత్త వని లెన్టతువే తుణిన్దు,
తాతుశేర్ తోళ్ కణ్ణనై క్కురుకూర్ చ్చడకోపన్‌శొన్న,
తీతిలాత వొణ్ తమిళ్zక ళివైయాయిరత్తు ళిప్పత్తుమ్,
ఓతవల్ల పిరాక్కళ్ నమ్మై యాళుడై యార్‌కళ్ పణ్డే.

టీక:– అవనిల్= ఆశ్రీహరికంటె; మత్తు= వేరురక్షకము; ఆతుమ్= ఏదియు; ఇల్లై= లేదు; ఎన్టతువే= అను, దానినే; తుణిన్దు= నమ్మి; తాతు= మాలతో; శేర్= చేరిన; తోళ్= భుజములు గల; కణ్ణనై= కృష్ణుని గూర్చి; కురుకూర్+శడకోపన్= కురుకాపతి శఠకోపులు; శొన్న= పల్కినవియు; తీతు= దోషము; ఇలాత= లేనివియు; ఒణ్= మధురములు; తమిళ్zకళ్= ద్రావిడభాషారూపములును, అగు; ఆయిరత్తుళ్= వేయిలో చేరిన, ఇప్పత్తుమ్= ఈ పదింటిని; ఓతవల్ల= అధ్యయనము చేయదగిన; పిరాన్+కళ్= ఉపకారకులు; నమ్మై= మనను; పణ్డే= మునుపే; ఆళ్+ఉడైయార్‌కళ్= దాసులుగా గలవారు(అగుదురు)

వివ:– శ్రియఃపతికంటె వేరు రక్షకము లేదని గట్టిగ నమ్మి పుష్పమాలాలంకృతు డగు శ్రీకృష్ణస్వామి విషయముగా కురుకాపురమం దవతరించిన నమ్మాళ్వారులు ప్రసాదించిన యీపదిపాశురముల నభ్యసించిన వారే మనకు పరమప్రావ్యులు.

విశే:– ఇట నీశ్లోకము ప్రకరణోచితము:–

శ్లో॥ అధ్యేష్యతే చ య ఇమం ధర్మ్యం సంవాదమావయోః,
జ్ఞానయోగేన తే నాఽహ మిష్టః స్యామితి మే మతిః.
– భగవద్గీత.

గీతాచార్యు డర్జునునితో ననుచున్నాడు:– ఎవరు ధర్మబద్ధ మగు మనయుభయుల యీసంవాదము నధ్యయనము చేయుదురో వారికి జ్ఞానయోగముతో నేనిష్టుడను కాగలను.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

పణ్డైనాళాలే

అవ:– తిరుప్పుళింగుడిలో సర్వేశ్వరుని సేవించి "కటాక్షించి నాతో మాట్లాడ వలె" నని ప్రార్థించుచున్నారు ఆళ్వారులు:–

1. **పణ్డై నాళాలే నిన్తిరువరుళుమ్**
పఙ్గయత్తాళ్ తిరువరుళుమ్,
కొణ్డు, నిన్‌కోయిల్ శీయ్‌త్తు ప్పల్ పడికాల్
కుడికుడి వళిzవ న్దాట్చెయ్యుమ్,
తొణ్డరోర్‌క్కరుళి చ్చోతివాయ్‌తిరన్దున్
తామరైక్క ణ్గళాల్ నో క్కాయ్;
తెణ్డిరై ప్పొరునల్ తణ్ పణై శూళ్zన్ద
తిరుప్పు ళిఙ్గుడిక్కిడన్దానే.

టీక:– తెణ్= నిర్మల మగు; తిరై= అలలు గల; పొరునల్= తామ్ర పర్ణీతీర మందలి; తణ్= చల్లని; పణై= కొలనులతో; శూళ్zన్ద= చుట్టబడిన; తిరుప్పుళిఙ్గుడి= అను నగరమున; కిడన్దానే= పవ్వళించినవాడా; పణ్డైనాళాలే= చిరకాలముగా; ఉన్ తిరువరుళుమ్= నీయనుగ్రహమును; పఙ్గయత్తాళ్= కమలవాసిని లక్ష్మియొక్క, తిరువరుళుమ్= నీ అనుగ్రహమును; కొణ్డు= కలిగి; నిన్‌కోయిల్= నీ దివ్యదేశమున; శియ్‌త్తు= స్వరూపోచిత కైంకర్యము చేసి; పల్‌పడికాల్= అనేక పురుషాంతరములుగా; వళిzవన్దు= (శాస్త్రోక్త) మార్గమున వచ్చి; ఆళ్ శెయ్యుమ్= దాస్యము చేయు; తొణ్డరోర్‌క్కు= దాసులమగు మాకు; అరుళి= కృప చేసి; శోతి= ఉజ్జ్వల మగు; వాయ్= నోరు; తిఱన్దు= తెరచి; (మాట చెప్పి) ఉన్= నీ; తామరై+కణ్గళాల్= పద్మనేత్రములతో; నోక్కాయ్= కటాక్షింపుము.

వివ:– తిరుప్పుళింగుడిలో పవళించిన స్వామీ, చిరకాలముగా మీ దంపతుల కృపాపాత్రులమై దివ్యదేశములందు కైంకర్యములు చేయుచున్న మాతో నిప్పుడు కొంచెము పలికి నీకటాక్షము పరపుము.

2. **కుడిక్కిడ న్దాక్కఞ్జేయ్‌తు నిన్ తీర్ త్త**
వడిమై కు త్తేవల్ శెయ్‌తు,
ఉన్‌పొన్నడిక్కడ వాతే వళిz వరుకిన్ఱ
పడియరోర్ క్కరుళి నీయొరునాళ్
పడిక్కళవాగ నిమిర్‌త్త నిన్ పాత
పఙ్గయమే తలైక్కణియాయ్,
కొడిక్కొళ్ పొన్మతిళ్ శూళ్zకుళిర్వయల్‌శోలై
త్తిరుప్పుళి ఙ్గుడిక్కిడన్దానే,

టీక:– కుడిక్కొళ్= ధ్వజాలంకృతమై; పొన్= స్పృహనీయమగు; మతిళ్= ప్రాకారములతోను; కుళిర్= చల్లని; వయల్= పొలములతోను; శోలై= తోపులతోను; శూళ్z= చుట్టబడిన; తిరుప్పుళిఙ్గుడి= అందులో; కిడన్దానే= పవళించిన స్వామీ; కుడిక్కిడన్దు= కులమర్యాదలో నుండి; ఆక్కమ్ శెయ్‌త్తు= అతిశయము కల్గించి; తీర్‌త్త= (సంసారమునుండి) మరలించిన; నిన్ అడిమై= నీకైంకర్యమున; కుత్తేవల్= అంతరంగ కైంకర్యమును; శెయ్‌తు= చేసి; ఉన్= నీ; పొన్= అందమగు; అడి= శ్రీపాదమును; కడవాతే= దాటకుండ; వళిz= (శేషత్వ) మార్గమున; వరుకిన్ఱ= వచ్చుచున్న; అడియరోర్‌క్కు= శేషభూతుల మగు మాకు; అరుళి= కృపచేసి; నీ= నీవు; ఒరునాళ్= ఒకప్పుడు; పడిక్కు= భూమికి; అళవాక= కొలతగా; నిమిర్‌త్త= పెంచిన; ఉన్+పాతపఙ్గయమే= నీ శ్రీపాదపద్మములతో; తలైయణియాయ్= నాశిరస్సు నలంకరింపుము.

వివ:– తిరుప్పుళింగుడిలో పవ్వళించిన స్వామీ ! అనన్యగతి కులమై నీ తిరువడికళులో స్వరూపానురూపముగా కైంకర్యము చేసిన మాపై కృప చేసి నీ పాదములు మా శిరస్సులపై నుంచుము.

3. కిడన్దనాళ్ కిడన్దా యెత్తనైకాలమ్
కిడత్తి యున్‌తిరువుడ మ్బశైయ,
తొడర్‌న్దు కుత్తేవల్ శెయ్‌తు తొల్లడిమై
వళిzవరుమ్ తొణ్డరోర్ క్కరుళి,
తడఙ్గోళ్ తామరై క్కణ్విళిzత్తు నీయెళుzన్దున్
తామరై మఙ్గైయుమ్ నీయుమ్,
ఇడఙ్గోళ్ మూవులకుమ్ తొళzవిరు న్దరుళాయ్
తిరుప్పుళిఙ్గుడిక్కిడన్దానే.

టీక:– తిరుప్పుళిఙ్గుడి+కిడన్దానే= తిరుప్పుళింగుడిలో పవళించిన స్వామీ!; కిడన్దనాళ్= పవళించినప్పటినుండి; కిడన్దాయ్= అట్లే పరుండియున్నావు; ఉన్ తిరు+ఉడమ్బు= నీతిరుమేను; అశైయ= నొచ్చునట్లు; ఎత్తనై కాలమ్= ఎంతకాలము; కిడత్తి= పవళింతువు?; తొడర్‌న్దు= అనుసరించి; కుత్తేవల్= అంతరంగ కైంకర్యములు; శెయ్‌తు= చేసి; తొల్= అనాదియగు; అడిమైవళిz= శేషత్వమార్గమున; వరుమ్= నడచుచున్న; తొణ్డరోర్క్కు= దాసులమగు మాకు; అరుళి= కృప చేసి; తడమ్= తటాకమును; కొళ్= ఆక్రమించుచున్న; తామరై= తామరపూవువంటి; కణ్= నేత్రములను; విళిzన్దు= తెరచి; నీ= నీవు; ఎళుzను= లేచి; ఉన్= నీ; తామరై మఙ్గైయుమ్= కమలవాసిని లక్ష్మియు; నీ= నీవును; ఇడమ్‌కొళ్= విశాలమగు; మూవులకుమ్= మూడులోకములును; తొళz= ఆశ్రయించునట్లు; ఇరున్దరుళాయ్= వేంచేసియుండుము.

వివ:– తిరుప్పుళింగుడిలో పవళించిన స్వామీ! నీ దివ్య దేహము నొప్పి కలుగునట్లు నీ వెంతకాలము పరుండి యుందువు? పరంపరగా నీకు

మేము శేషభూతులము. నీవు మాయెడ కృపచేసి నీపట్టమహిషితో పేరోలగముండి మాకు సేవ సాయింపుము.

విశే:– ఇట నీ పాశురార్థము రమణీయము:–

పా. మారి మలైముళzఞ్జిల్ మన్ని క్కిడ న్దుఱఙ్గుమ్
శీరియశిఙ్గ మఱివుత్తు త్తీవిళిzత్తు
వేరిమయిర్ పొఙ్గ వెప్పాడుమ్ పేర్‌న్దుదఱి.
మూరి నిమిర్‌న్దు ముళzఙ్గిప్పుఱప్పట్టు,
పోతరుమాపోలే నీపూవై ప్పూవణ్ణా, ఉన్
కోయిల్‌ని న్ఱిఙ్గనే పోన్దరుళి, కోప్పుడైయ,
శీరియశిఙ్గాశన త్తిరున్దు, యామ్‌పన్ద
కారియ మారాయ్ న్దరుళేలో రెమ్బావాయ్

– తిరుప్పావు.

వర్షాకాలమున పర్వతగుహలో మృగరాజగు కేసరి హాయిగా ఒడలు మరచి నిద్రించును. అది మేలుకొనగనే భయంకరముగ జూచి మెడమీద నున్న జూలునుండి పరిమళము వెలువడుచుండగా నలుప్రక్కలు పారజూచి ఇటునటు తలత్రిప్పుచు, తర్వాత నొడలు దులుపుకొని సాగదీసుకొని గుహనుండి బైటికి వచ్చి తన యాశ్రితమృగముల రాజకార్యములు తీర్చును, ఆ మృగరాజువలెనే అతసీకుసుమాభ శరీరాభ గల నీవును నీ గృహాంతరసీమనుండి బైటకు వచ్చి జయశీలమగు నీసింహాసనము నధిష్ఠించి మాకష్టములు విచారించి తగు పరిహార మను గ్రహింపవలెను సుమా,

4. పుళిఙ్గుడి క్కిడన్దు వరకుణమఙ్గై
యిరున్దు వైకున్దత్తుళ్ నిన్ఱు,

తెళిన్ద వెన్శిన్దైయక ఙ్గళిzయాదే
యెన్నై యాళ్వా యెనక్కరుళి,
నళిర్న్ద శీరులకమ్ మూన్ఱుడన్ వియప్ప
నాఙ్గళ్కూ త్తాడి నిన్ఱార్ప,
పళిఙ్గు నీర్ ముకిలిన్ పవళమ్బోల్ కనివాయ్
శివప్ప నీకాణవారాయే

టీక:– పుళిఙ్గుడి= తిరుప్పుళింగుడిలో; కిడన్దు= పవ్వళించి; వరకుణమఙ్గై= వరగుణమంగయను చోట; ఇరున్దు= వేంచేసియుండి; వైకున్దత్తిల్= వైకుంఠ మను దివ్యదేశమున; నిన్ఱు= నిలచి; తెళిన్దు= నిర్మల మైన; ఎన్= నా; శిన్దైయకమ్= హృదయమున; కళిzయాతే= కదలకయుండి; ఎన్నై= నన్ను; ఆళ్వాయ్= ఏలినవాడా; ఎనక్కు= నావిషయమై; అరుళి= కృపచేసి; నళిర్న్ద= చల్లని; శీర్= కల్యాణగుణములను; (తలచి) ఉలకమ్ మూన్ఱు= మూడులోకములను; ఉడన్= ఒక విధముగా; వియప్ప= విస్మయపడునట్లును; నాఙ్గళ్z= మేము; కూత్తాడి= నృత్య మాడి; నిన్ఱు= నిలచి; ఆర్ప్ప= ఆర్చునట్లును; పళిఙ్గు= నిర్మలమగు; నీర్= జలము గల; ముకిలిన్= మేఘముననున్న; పవళమ్+పోల్= పగడమువలె; కని= సుందర మయిన; వాయ్= అధరముయొక్క; శివప్ప= ఎరుపుతో గూడ; కాణ= (మేము) సేవించునట్లు; వారాయ్= వేంచేయుము.

వివ:– తిరుప్పుళింగుడిలో పరుండి వరగుణమంగలో కూర్చుని వైకుంఠముననిలచియుండి నా హృదయమును వదలకుండ నన్ను రక్షించుచున్న స్వామీ, నీ సౌందర్యము మేము సదా సేవించు నట్లు మాముందు వేంచేసియుండి మా మనోరథము నెరవేర్చుము.

5. పవళమ్బోల్ కనివాయ్ శివప్ప నీకాణ
వన్దు నిన్ పన్నిలాముత్తమ్,

తవళ్zకదిర్ ముఱువల్ శెయ్తు నిన్తిరు
క్కణ్తామరై త్తయఙ్గ నిన్ఱరుళాయ్
పవళనన్ పడర్క్కీళ్z చ్చఙ్గుఱై పొరునల్
తణ్ తిరుప్పుళిఙ్గుడి క్కిడన్దాయ్
కవళమా కళిత్తి నిడర్కెడ త్తడత్తు
క్కాయ్శినప్పఱవై యూర్న్దానే

టీక:– నల్ పవళమ్= మంచి పగడముయొక్క; పడర్కొళ్z= పొదక్రింద; శఙ్గు= శంఖములు; ఉఱై= చేరియున్న; పొరునల్= తామ్రపర్ణి గల; తణ్= చల్లని; తిరుప్పుళిఙ్గుడి= అచ్చట; కిడన్దాయ్= పవళించినవాడా; కవళమ్= కబళము (ఆహారము) చే బలిసిన; మా= గొప్ప; కళిత్తిన్= గజేంద్రుని; ఇడర్= దుఃఖము; కెడ= నశించునట్లు; తడత్తు= తటాకమున; కాయ్= విరోధులను, దహించుచున్న; శినమ్= కోపము గల; పఱవై= గరుత్మంతుని; ఊర్న్దానే= నడిపినవాడా; పవళమ్+పోల్= పగడమువలె; కని= స్నిగ్ధ మగు; వాయ్= అధరము; శివప్ప= ఎర్రనగునట్లు; నిన్= నీ; పల్= దంతములయొక్క; నిలాకతిర్= గొప్ప తేజస్సు; ముత్తమ్= అధరమున; తవళ= సంచరించునట్లు; ముఱువల్ శెయ్తు= మందహాసము చేసి; కాణ= (నేను) సేవించునట్లును; నీ= నీవు; వన్దు= వచ్చి; నిన్= నీ; తిరుక్కణ్తామరై= నేత్ర పద్మములు; తయఙ్గ= ప్రకాశించినట్లు; నిన్ఱరుళాయ్= నిలచియుండుము.

వివ:– అతిరమణీయ మగు తిరుప్పుళింగుడియందు పవ్వళించిన శ్రియఃపతీ, గజేంద్రున కాపద వచ్చినపుడు గరుడవాహనా రూఢుడవై వానికి సేవసాయించినట్లు నీదివ్యావయవ సౌందర్యముతో వచ్చి నాకు నీసేవాభాగ్య మనుగ్రహింపుము.

విశే:– ఇట నీపాశురార్థము సందర్భోచితము:–

పా॥ "తడమాల్వరైపోలుమ్ పోరానై పొయ్కై వాయ్కోట్పట్టు విన్డలతి
నీరార్ మలర్క్కమలమ్ కొణ్డోర్ నెడుఙ్గైయార్ నారాయణా వో
మణివణ్ణా నాకణైయాయ్, వారా యెన్నారిడిరై నీక్కాయ్-ఎనవై
కుణ్ణతీరాత శీత్తత్తార్ శెన్టిరణ్డు కూత్తాక ఈరావతనై యిడర్
కడిన్దా నెమ్బెరుమాన్.

– శిరియతిరుమడల్

విశాలోన్నతపర్వతమువలె పోరుచున్న గజేంద్రుడు మకరికి చిక్కెను. ఆతడప్పుడు పెద్ద బొబ్బ నిడి వికసించిన పద్మమును తనతొండముతో గ్రహించి "ఓసర్వస్వామీ, నీల మణినిభాకారా, అనంతశయనా, వేగమే విచ్చేసి నాదుఃఖమును పోగొట్టుము" అని ఘోషపెట్టగా శ్రీమహావిష్ణువు హుటహుటిగా మహాకోపముతో వెళ్ళి తనచక్రధారచే నామొసలిని రెండుతుండెములుగా చేసి గజేంద్రవరదుడైనాడు గదా! సహస్రనామధారి యగు నట్టి యాశ్రితావనుని వైభవ మెట్లు వర్ణింపనగును!

6. కాయ్శిన ప్పఱవై యూర్న్దు పొన్మలైయిన్
మీమిశై క్కార్మకిల్ పోల,
మాశిన మాలి మాలియా నెన్టఙ్గమర్
పడక్కణన్టు మున్నిన్ట,
కాయ్శిన వేన్దే కతిర్ముడియానే
కలియవల్ తిరుప్పుళిఙ్గుడియాయ్
కాయ్శిన వాళిzశఙ్గువాళ్ లిల్ తణ్డేన్ది
యెమ్మిడర్ కడివానే.

టీక:– పొన్= బంగారపు; మలైయిన్మీమిశై= కొండ మీద నున్న; కార్ ముకిల్ పోల్= కాలమేఘమువలె; కాయ్= (శత్రువులను) దహించునట్టి; శినై= కోపము గల; పఱవై= గరుత్మంతుని; ఊర్న్దు= నడిపించుకొని; కాయ్= దహించుచున్న; శినమ్= క్రుద్ధ మైన; ఆళిz= చక్రము; శఙ్గు= శంఖము; వాళ్= నందకము; విల్= శార్ఙము; తణ్డు= కామోదకి (వీనిని); ఏన్ది= తాల్చి; మా= గొప్ప; శినమ్= కోపముగల; మాలి మాలియన్= గొప్ప; మాలి (సుమాలి)ఎన్టు= అను; అవర్= ఆయసురులు; అఙ్గు= ఆయుద్ధమున; పడ= చచ్చునట్లు; కనన్టు= కోపగించి; మున్= (దారి) ముందు; నిన్ట= నిలచి నట్టి; కాయ్= శత్రుదహనము చేయు; శినమ్= క్రోధము గల; వేన్దే= స్వామీ; కతిర్= కిరణములు గల; ముడియానే= కిరీటము గలవాడా!; కలి= సమృద్ధముగు; వయల్= పొలములుగల; తిరుప్పుళిఙ్గుడియాయ్= తిరుప్పుళింగుడియందు పరుండియున్నవాడా; ఎమ్+ఇడర్= మాదుఃఖమును; కడివానే= నశింపజేయువాడా; నిన్టు+అరురాయ్= నాకు సేవసాదింపుమా.

వివ:– బంగారుకొండవలె నొప్పారు గరుత్మంతునిపై కాల మేఘమువలె నారోహించి పంచాయుధములు దాల్చిన స్వామీ, మాలిసుమాలి మొదలగు రాక్షసులను సంహరించి నట్లే నాకుగల అరిషట్కాదిశత్రువులను రూపుమాపి నాకు సేవ సాదింపుము.

7. ఎమ్మిడర్ కడి న్దిఙ్గెన్నై యాళ్వానే
యిమైయవర్తమక్కు మాఙ్గనైయాయ్,
శెమ్మడల్ మలరుమ్ తామరై ప్పళzన
త్తణ్ తిరుప్పుళఙ్గుడి క్కిడన్దాయ్,
నుమ్ముడైయడియర్ కవ్వైకణ్డుకన్దు
నాఙ్గళిత్తుళ నలఙ్గూర,
ఇమ్మడ వులకర్ కాణనీ యొరునా
శిరున్దిడా యెఙ్గళ్ కణ్ముకప్పే.

టీక:– ఎమ్+ఇడర్= మూదుఃఖమును; కడిన్దు= నశింపజేసి; ఇఙ్గు= ఈలోకముననే; ఎన్నై= నన్ను; ఆళ్వానే= పాలించుస్వామీ; ఇమైయవర్తమక్కుమ్= దేవతలకు గూడ; అఙ్గు= ఆ దేవలోకమునకు; అనైయాయ్= నిర్వాహకుడా; శెమ్= ఎఱ్ఱని; మడల్= దళములు; మలరుమ్= వికసించుచున్న; తామరై= పద్మములుగల; పళzనమ్= కొలనులచే; తణ్= చల్లని; తిరుప్పుళింగుడి= ఆచ్చోట; కిడన్దాయ్= పవ్వళించినవాడా; నుమ్మడై= మీయొక్క; అడికళ్= దాసులగు; శ్రీవైష్ణవులయొక్కకవ్వై= కోలాహలమును; కణ్డు= చూచి; ఉకన్దు కళిత్తు= మిగుల సంతోషించి; ఉళమ్= హృదయమున; నలమ్= ప్రేమ; కూర= వృద్ధి పొందునట్లు; మడమ్= జ్ఞానశూన్యులగు; ఇవ్వులకర్= ఈ లోకవాసులు; కాణ= చూచునట్లు; నీ= నీవు; ఒరునాళ్= ఒకరోజు; ఎఙ్గళ్కణ్ముకప్పే= మాకంటిముందు; ఇరున్దు+అరుళాయ్= వేంచేసియుండుము.

వివ:– దుఃకమును నశింపజేసి యీలోకములో నన్ను కాపాడు స్వామీ, దేవతలకు గూడ నిర్వాహకుడా; ఎఱ్ఱని రేకులు విచ్చుచున్న పద్మములుగల సరోవరములతో నొప్పారు తిరుప్పుళింగుడిని నివాసస్థానముగాగలవాడా, శ్రీవైష్ణవులు నీ గుణానుసంధానముతో చేయుచున్న కోలాహలమునకు సంతుష్టులమై నిన్ను సేవించునట్లు మాయెదుట నొకసారి నిలచి సేవ సాదింపుము.

8. ఎఙ్గళ్కణ్ ముకప్పే యులకర్క ళెల్లా
మిణై యడి తొళుz తెళుzదిఱైఞ్జి
తఙ్గళన్బార త్తమతుశొల్వలత్తాల్
తలై త్తలై చ్చిఱన్దు పూశిప్ప,
తిఙ్గళ్ శేర్ మాడ త్తిరుప్పుళిఙ్గుడియాయ్
తిరువై కున్దత్తుళ్ళాయ్ తేవా,
ఇఙ్గణ్ మాఞాల త్తితనుళు మొరునా
శిరున్దిడాయ్ వీత్తిడఙ్గొణ్డే.

టీక:– తిఙ్గళ్= చంద్రుడు; శేర్= తిరుగుచున్న; మాడమ్= భవనములు గల; తిరుప్పుళిఙ్గుడియాయ్= తిరుప్పుళింగుడిలో పవళించినవాడా; తిఱువైకున్దత్తు= శ్రీవైకుంఠ మను దివ్య దేశమున; ఉళ్ళాయ్= వేంచేసినవాడా; తేవా= గొప్ప తేజోవంతుడా; ఎఙ్గళ్ కణ్ముకప్పే= మాకంటిముందు; ఉలకర్కళ్+ఎల్లామ్= లోకులందరును; అడియిణై= పాదయుగమును; తొళుzతు= ఆశ్రయించి; ఎళుzతు= లేచి; ఇఱైఞ్జి = నమ్రులై; తఙ్గళ్= తమ; అన్బు= ప్రీతి; ఆర= వృద్ధినందగా; తమతు= తమ; నలత్తు= బలమునకు తగిన; శొల్లాల్= ఉక్తిచేత; తలై+తలై+శిఱన్దు= ఆహమహమికతో ముందుకువచ్చి; పూశిప్ప= పూజించునట్లు; కణ్= విశాలమై; మా= శ్లాఘ్య మగనట్లు; ఇఞ్ఞాలత్తు= ఈ భూమియందలి; ఇతనుళ్= ఈతిరుప్పుళింగుడిలో; వీత్తిడఙ్గొణ్డు= మహిమ ప్రకాశించునట్లుండి; ఒరునాళ్= ఒక రోజు; ఇరున్దు+అరుళాయ్= సేవ సాయింపుము.

వివ:– చంద్రుడు సంచరించు ఉప్పరిగెలతో నొప్పారు తిరుప్పుళింగుడి లోను, శ్రీవైకుంఠములోను వేంచేసియున్న స్వామీ, నీవు సకలైశ్వర్యసంపన్నుడవై వేంచేసియున్న విధమును మేమందరమును సేవించి కృతార్థుల మగునట్లు మమ్మను గ్రహింపుము.

9. వీత్తిడఙ్గొణ్డు వియన్ఞాళ్ మాఞాల
త్తితనుళు మిరున్దిడాయ్, అడియోమ్
పోత్తియోవాదే కణ్ణిణై కుళిర
ప్పుతుమల రాగత్తై ప్పరుగ,
శేత్తిళవాళై శెన్నె లూడుకళుమ్
శెళుzమ్బణై త్తిరుప్పుళిఙ్గుడియాయ్
కూత్తమా యశురర్ కులముతలరిన్ద
కొడు వినై ప్పడైకళ్వల్లానే.

టీక:– శేఱు= బురదలో; ఇళమ్‌వాళై= మంచివయస్సు గల ముత్యములు; శెన్నెల్+ఊడు= ఎఱ్ఱధాన్యసస్యముల మధ్య; ఉకళుమ్= త్రుళ్ళిపడుచున్న; శెఱుzమ్= అందమైన; పణై= కొలనులు గల; తిరుప్పుళిఙ్గుడియాయ్= అందు వేంచేసియున్నవాడా; కూత్తమాయ్= మృత్యువువలె నుండి; అశురర్= అసురలయొక్క; కులమ్= వంశమును; ముతల్= సమూలముగా; అరిన్ద= ఛేదించిన; కొడువినై= క్రూరవ్యాపారము గల; పడైకళ్= ఆయుధములు దాల్చిన; వల్లానే= సమర్థుడా; అడియోమ్= దాసులము; ఓవాతే= ఎడతెగక; పోత్తి= మంగళాశాసనము చేసి; కణ్ణిణై= లోచనద్వయము; కుళిర= చల్లబడునట్లు; పుతమలర్= నవీన పుష్పమువంటి; ఆకత్తై= దివ్యదేహమును; పరుక= పానము చేయునట్లు; వీత్తిడమ్‌కొణ్డు= వేంచేసి యుండి; వియన్‌కొళ్= విశాలమై; మా= శ్లాఘ్యమైన; ఇఞ్ఞాలత్తుళ్= ఈ భూలోకమునకు; ఇరున్దిడాయ్= వేంచేయుమా.

వివ:– మంచి ముత్యములు వరిచేలనడుమ సమృద్ధిగా పెరుగుచుండు తిరుప్పుళింగుడిలో శత్రుసంహారముచే కలిగిన బడలికను తీర్చుకొనుటకు పరుండియున్న స్వామీ! లోకులు నీమహిమ నెరుగకపోయినను నీయందు భక్తిగల మేము నిన్ను సేవించి యానందించున ట్లొకదినమున వేంచేయుము.

10. కొడువినై ప్పడైకళ్ వల్లైయా యశురర్
క్కిడర్‌కెడ వశురర్ క్కిడర్‌శెయ్,
కొడువినై నఞ్జే యెన్నుడై యముతే
కలి వయల్ తిరుప్పుళిఙ్గుడియాయ్,
పుడవిణై యిల్లా మలర్మకళ్ మత్తై
నిలమకళ్ పిడిక్కు మ్మెల్లడియై,
కొడు వినై యేనుమ్ పిడిక్క నీయొరునాళ్
కూవుతల్ వరుతల్ శెయ్యాయే.

టీక:– కొడువినై= క్రూరవ్యాపారము గల; పడైకళ్= ఆయుధములు దాల్చిన; వల్లైయాయ్= సమర్థుడా; అమరర్‌క్కు= దేవతలకు; ఇడర్= దుఃఖము; కెడ= నశించునట్లు; అశురర్‌క్కు= అసురులకు; ఇడర్‌శెయ్= దుఃఖము కల్గించు; కొడువినై= క్రూరవ్యాపారము గల; నఞ్జే= విషము వంటివాడా; ఎన్నుడై= నాకు; అముతే= అమృతము వంటి వాడా; కలి= సమృద్ధ మగు; వయల్= పొలములు గల; తిరుప్పుళి ఙ్గుడియాయ్= అచ్చట నివసించువాడా; వడివు= తిరుమేనికి; ఇణై+ ఇల్లా= సాటి లేని; మలర్‌మకళ్= కమలవాసిని లక్ష్మియు; మత్తై= అట్టి స్వభావము గల; నిలమకళ్= భూదేవియు; పిడిక్కుమ్= స్పృశింపదగిన; మెల్లడియై= మృదు వగు శ్రీచరణములను; కొడువినైయేనుమ్= చెడు పాపము గల నేనును; పిడిక్క= స్పృశించునట్లు; నీ= నీవు; ఒరునాళ్= ఒకనాడు; కూవుతల్= (నన్ను పరమపదమునకు) పిలుచుట (గాని); వరుతల్= నావద్దకు; వచ్చుట (గాని) శెయ్యాయే= చేయుము.

వివ:– నీవు దాల్చిన దివ్యాయుధములు శత్రువులయెడల మహాక్రూరముగా నిర్దాక్షిణ్యముగా వ్యవహరించును. రాక్షసులకు విషముగను ఆశ్రితుల కమృతముగను తోచునట్టి శ్రియఃపతీ! ఆసుమసుకుమార మగు నీ శ్రీచరణముల కైంకర్యము చేయుటకు వీలుగా నన్ను నీ వద్దకైన పిలుచుకొని పొమ్ము. లేదా నీవైనను నావద్దకు వేంచేయుము.

విశే:– స్వామి ఆశ్రితుల కమృతము శత్రువులకు విషము వలెనగును అనునిట్టి భావసాదృశ్యము గల యీ శ్లోకము పరిశీలనార్హము:–

శ్లో॥ నాఽమృతం న విషం కించి దేకాం త్యక్త్వా నితంబినీమ్
సైవామృతలతా రక్తా విరక్తా విషవల్లరీ!

– భర్తృహరి.

స్త్రీని మించిన అమృతము గాని విషముగాని మరొకటి లేదు. ఆమె అనురక్తయైన అమృతవల్లి, విరక్తయైన విషవల్లియే.

11. కూవుతల్ వరుతల్ శెయ్‌తిడా యెన్ఱు
కుఱై కడల్ కడైన్దవణ్ణన్నై,

మేవిన స్గమర్న్ద వియన్బునల్ పొరునల్
వళుzతి నాడన్ శడకోపన్,
నావియల్ పాడలా యిరత్తుళ్ళ
మివ్వైయు మోర్ పత్తుమ్ వల్లార్కళ్,
ఓవుత లిన్ది యులక మ్మూన్డళన్దా
నడియిణై యుళ్ళత్తోర్వారే.

టీక:– కూవుతల్= (నన్ను) పిలుచుకొనుట; వరుతళ్= (నీవు నా వద్దకు) వచ్చుట; శెయ్‌తిడాయ్= చేయుము; ఎన్ఱు= అని; (ప్రార్థించి) కురై= ఘోషించుచున్న; కడల్= సముద్రమును; కిడైన్దవన్‌తన్నై= చిలికినవానిని; మేవి= సమీపించి; నన్ఱు= చక్కగా; అమర్న్దు= అమరి; వియల్= సమృద్ధమగు; పునల్= జలము గల; పొరునల్= తామ్రపర్ణిగల; వళుzతినాడన్= వళుzతినాడు దేశమునకు స్వామి యగు; శడకొపన్= నమ్మాళ్వారులు సాయించిన; నావియల్= జిహ్వా వ్యాపారమై; పాడల్= పాశురరూప మగు; ఆయిరత్తుళ్ళుమ్= వేయిలో చేరిన; ఇవైపత్తుమ్= ఈపదియు; వల్లార్కళ్= అభ్యసించువారు; మూన్ఱు+ఉలకమ్= మూడులోకములను; ఆళన్దాన్= కొలిచినవాని; ఆడియిణై= శ్రీచరణయుగళిని; ఉళ్ళత్తు= ఎదలో; ఓవుతల్+ఇన్ని= ఎడతెగక; ఓర్వార్= అనుసంధింతురు.

వివ:– నన్నైన నీవద్దకు పిలిపించుకొనుము. నీవైన నావద్దకు రమ్ము అని ప్రార్థించి తరంగఘోషభీషణ మగు సాగరమును చిలికిన శ్రీమహావిష్ణువును చేరుకొనప్రార్థించినారు తామ్రపర్ణీతీరకురుకాపురీ నివాసి నమ్మాళ్వారులు, వారి వాగ్వ్యాపారరూప మగు సహస్రగతిలో నీపదిపాశురముల సభ్యసించువారు నిరంతరముగా శ్రియఃపతి ననుభవింతురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

ఓరాయిరమాయ్

అవ:– నన్ను చేరుటకు మీరు ప్రార్థింపవలెనా? నేనే మీ సంబంధము వాంఛించుచున్నానని సర్వేశ్వరుడు పలుకగా ఆళ్వారులు వాని సౌశీల్య సౌలభ్యగుణముల నిందు ప్రస్తుతించుచున్నారు:–

1. ఓరాయిరమా యులకే ళzళిక్కుమ్,
పేరాయిరమ్ కొణ్డతోర్ పీడుడైయన్,
కారాయిన కాళ నన్మేనియినన్,
నారాయణన్ నజ్గళ్ పిరా నవనే.

టీక:– ఓర్= ఒకనామమే; ఆయిరమ్= అనేకమై; ఉలకు+ఏళ్z= ఏడు లోకములను; ఆళిక్కుమ్= రక్షించదగిన; పేర్= పేరులు; ఆయిరమ్= వేయిని; కొణ్డతు= కల్గియుండువాడును; కాళ= నల్లని; కారాయిన= మేఘము వంటి; నల్= మంచి; మేనియినన్= దేహము గల; నారాయణన్+అవనే= ఆనారాయణుడే; నజ్గళ్ పిరాన్= మనకు స్వామి.

వివ:– ఒక నామమే అనేకవిధములుగా ఆశ్రితులను రక్షించునట్టి మహాప్రభావము గల వేయి తిరునామములు గల స్వామి శ్రీమన్నారాయణుడే. వాడే సకలాభీష్టప్రదాతయని నమ్ముకొందము.

2. అవనే యకల్ ఞాలమ్ పడైత్తిడన్దాన్,
అవనేయ ఃింతుణ్డుమిళ్ న్దా నళన్దాన్,
అవనే యవను మవను మవనుమ్
అవనే మత్తెల్లాము మతిన్దనమే

టీక:– అకల్= విశాలమగు; ఞాలమ్= భూమిని; పడైత్తు= సృజించి; ఇడన్దాన్= (ప్రళయమున) విడదీసినవాడు; అవనే= ఆశ్రీమన్నారాయణుడే; అంఁతు= ఆభూమిని; ఉణ్డు= మ్రింగి; ఉమిళ్న్దాన్= సృష్టికాలమున బయలు పరచెను; అళన్దాన్= (మహాబలి నుండి తీసికొని) కొలిచెను; అవనుమ్= ఆ బ్రహ్మయు; అవనుమ్= ఆ రుద్రుడును; అవనుమ్= ఆ యింద్రుడును; అవనే= వాడే (వారు వానికి శేషభూతులే); మత్తు+ఎల్లాముమ్= తక్కిన వన్నియు; అవనే= వాడే (అని); అఱిన్దనమ్= తెలిసికొంటిమి.

వివ:– శ్రీమన్నారాయణుడే జగత్తును సృష్టించి పాలించి సంహరించును. బ్రహ్మరుద్రాది సమస్త చేతనులకు వాడే స్వామి. వాని నొక్కని నాశ్రయించిన మనభవబాధ లన్నియు నడగును.

విశే:– ఇట నీ పద్యార్థము సుసంగతము:–

ప. ఘనలీలాగుణచాతురిన్ భువనముల్ కల్పించి రక్షించి భే
దనమున్ చేయు దురంతశక్తికి, ననంతజ్యోతికిం జిత్ర వీ
ర్యునికిన్, నిత్యపవిత్రకర్మునికి, నే నుత్కంఠతో నవ్యయా
త్మునికిన్, వందన మాచరించెద కృపాముఖ్య ప్రసాదార్థినై
–శ్రీమదాంధ్రభాగవతము

3. అఱిన్దనవేత వరుమ్ పొరుళ్ నూల్కళ్,
అఱిన్దన కొళ్గ వరు మ్బొరుళాతల్,
అఱిన్దన రెల్లా మరియై వణఙ్గి,
అఱిన నర్ నోయ్ కళఱుక్కు మ్మరున్దే.

టీక:– అరుమ్= తెలిసికొన నశక్యమగు; పొరుళ్= వస్తువులను; అఱిన్దన= ఎరిగిన; వేతమ్ నూల్కళ్= వేద శాస్త్రములు; అరుమ్+పొరుళ్+ఆతల్= తెలిసికొనుట

కశక్యమని; అఱిన్దనకొళ్క= (ఆ శ్రీమన్నారాయణుని) తెలిసికొనుట అవసరమని (ఎరుంగుడు); అఱిన్దనర్+ఎల్లామ్= జ్ఞానాధికు లందరును; అరియై= పాపహరి యగు వానిని; వణఙ్గి= ఆశ్రయించి; నోయ్కళ్= సంసారబాధలను వ్యాధులను; అఱుక్కుమ్= ఛేదింపదగిన; మరున్దు= ఔషధముగా; అఱిన్దనర్= తెలిసికొనిరి.

వివ:– సకలార్థముల నెరిగిన వేదములు గూడ వానిమహిమను యథాతథముగా తెలిసికొన లేవు. కాననే ఆ మహా మహిముని సంసారభేషజముగా వ్యాసాదు లాశ్రయించిరి.

విశే:– ఇట నీ పద్యార్థ ముదాహరణయోగ్యము:–

ప. మనువు నిత్యము గాదు మరణంబు నిజ మని
యెరిగి మోక్షస్థితి నిచ్చగించు
నల్పాయువు లగు మా కన్య దుర్జనచరి
త్రము లోలి కర్ణరంధ్రముల బెట్టి
బంగారు వంటి యీ బ్రతికెడు కాలంబు
బోనాడగా నేల పుణ్యచరిత
మాధవపదపద్మ మకరంద పానంబు
సేయింపవే? యేము సేయునట్టి
సత్ర యాగమునకు సన్మునీంద్రులు చేర
వాడె దండధరుడు వచ్చెఁజూడు
చంప నొల్లడు మమ్ము జన్మ మయ్యెడుదాక
వినుచు దగిలి యుండు విష్ణుకథలు.
–ఆంధ్ర మహాభాగవతము

సత్రయాగము చేయుచున్న శౌనకాది మహామునులు సూతుని పైన పలికినట్లు ప్రార్థించిరి.

4. మరున్దే నజ్గళ్పోక మకిళ్zచ్చి క్కెన్డు,
పెరున్దేవర్ కుళాzజ్గళ్ పిదత్తు మ్బిరాన్,
కరున్దేవ నెమ్మాన్ కణ్ణన్ విణ్ణులకమ్,
తరున్దేవనై చ్చోరేల్ కణ్డాయ్ మనమే.

టీక:– సజ్గళ్= మన; పోకమ్+మకిళ్(జ్)చ్చిక్కు= భోగరసమును; మరున్దే= (వృద్ధిచేయు) మందువంటివాడా; నిత్యసూరి= సమూహములు; పితత్తుమ్= ప్రస్తుతించు చున్న; పిరాన్= మహోపకారియు; కరుమ్= శ్యామలగాత్రుడును; తేవన్= ఉజ్జ్వలుడును; ఎమ్మాన్= మాస్వామియు; కణ్ణన్= శ్రీకృష్ణుడై యవతరించినవాడును; విణ్+ఉలకమ్= పరమపదమును; తరుమ్= ఇచ్చువాడును నగు; తేవనై= శ్రీమన్నారాయణుని; మనమే= ఓమనసా; శోరేల్కణ్డాయ్= విడువకుము సుమా!

వివ:– నిత్యసూరులు "సదా మా భోగరసమును వృద్ధిచేయు బలవర్ధక మగు ఔషధమా" యని ప్రస్తుతించునట్టి ఉపకారి శ్రీవిష్ణువు. అతడే లీలామానుష విగ్రహముతొ శ్రీకృష్ణుడై ఆశ్రితరక్షణార్థ మవతరించినవాడు, అట్టి నిత్య భోగ్యుడగు శ్రీమన్నారాయణమూర్తినే ఓమనసా! విడువక ఆశ్రయింపుమా.

5. మనమే యున్నై వల్వినైయే నిరన్దు
కనమే శొల్లినే నితు శోరేల్ కణ్డాయ్,
పున మేవియ పూన్దణ్డుళాzయలజ్గల్,
ఇన మేతు మిలానై యదైవతుమే.

టీక:– మనమే= ఓ మనసా; వల్వినైయేన్= క్రూరపాపము గల నేను; ఉన్నై= నిన్ను; ఇరన్దు= యాచించి; పునమ్= స్వస్థానమున; మేనియ= పెరుగుచున్న; పూ= సుందరమగు; తుళాzయ్= తులసి యొక్క; అలజ్గల్= మాలతో; ఇనమ్= సాటియైనది; ఏతుమ్= ఏదియు; ఇలానై= లేని శ్రీమన్నారాయణుని; అదైవతుమ్= ఆశ్రయింపవలెనని; కనమే= ఘనముగా; శొల్లినేన్= పల్కినాను; ఇతు= దీనిని; శోరేల్కణ్డాయ్= వదలకు సుమా!

వివ:– ఓ మనసా! సుందరతులసీమాలాలంకృతవక్షఃస్థలుడై ఉపమారహితు డైన శ్రీమన్నారాయణుని నీవాశ్రయింపు మని మహాపాపి నగు నేనెంతో కాలము నుండి నిన్ను ప్రార్థించుచున్నాను. నాప్రార్థన ముపేక్షింపకు సూమా!

6. అణైవతు మణియార్ మలర్ మజ్గై తోళ్,
మిదైవతు మశురర్ క్కు వెమ్బోర్కళే,
కదైవతుమ్ కదలు ళముతమ్ ఎన్మన,
ముదైవతు మవత్కే యొరుజ్గాగవే.

టీక:– మలర్ మజ్గై= పద్మవాసిని యగు లక్ష్మియొక్క; అణి= సౌందర్యముతో; ఆర్= నిండిన; తోళ్= భుజములను; అణైవతు= సంశ్లేషించుటయు; అశురర్క్కు= రక్కసులయుక్క; వెమ్= క్రూరమగు; పోర్కళ్= మరణోపాయములను; మిదై వతుమ్= చింతించుటయు; కడలుళ్= క్షీరాబ్ధి నుండి; అముతమ్= అమృతమును; కదైవతుమ్= చిలికి (వెలికి) తీయుటయు (చేయుచున్న); అవత్కే= ఆ శ్రీమన్నారాయణునకే; ఎన్మనమ్= నామనస్సు; ఉరుజ్గాక= ఒక్కరీతిగా; ఉదైవతుమ్= శిథిల మగుచున్నది.

వివ:– నిత్యానపాయిని యగు లక్ష్మీదేవి యలంకరించిన వక్షము గల శ్రీమన్నారాయణుడు విరోధులను నశింపచేసి యాశ్రితులను రక్షించుటకే బద్ధకం కణు డైయుండును. ఇందుకు రాక్షసులను మాయోపాయముచే వంచించి దేవతల

కమృతము నందించుటయే చక్కని యుదాహరణము గదా! అట్టి స్వామినే నామనస్సు సదా యనుభవించుచుండును.

7. అకమ్ శేర్ నరశిఙ్గమ తాకి, ఓ
రాకమ్ వళ్ళుకిరాల్ పిళన్దా నుఱై,
మాకవైకున్దమ్ కాణ్బతఱ్కు, ఎన్మన
మేక మెణ్ణు మిరాప్పక లిన్ఱియే.

టీక:– ఆకమ్= హృదయము; శేర్= అమరిన; నరశిఙ్గమతాకి= నరసింహ రూపముతో; ఓర్= కఠినమగు; ఆకమ్= (హిరణ్యకశిపుని) శరీరమును; వళ్= త్రీక్ష్ణమగు; ఉకిరాల్= నఖములచే; పిళన్దాన్= చీల్చినవాడు; ఉఱై= నివసించు; మాకమ్= పరమాకాశమందలి; వైకున్దమ్= వైకుంఠమును; కాణ్బతఱ్కు= కాంచుటకు; ఎన్మనమ్= నామనస్సు; ఇరా+పకల్= రేబవళ్ళు; ఇన్ఱి= ఎడతెగక; ఏకమ్= ఏకరితిగా, ఎణ్ణుమ్= ధ్యానించును.

వివ:– నరసింహుడై యవతరించి హిరణ్యకశిపుని సంహరించి ప్రహ్లాదుని కాచిన శ్రీమన్నారాయణుడు వేంచేసియున్న శ్రీ వైకుంఠమును సేవింప నామనస్సు వేగిరపడుచున్నది.

8. ఇన్ఱి ప్పోక విరువినై యు ఙ్కెడుత్తు,
ఒన్ఱి యాక్కై ప్పుకామై యుయ్యక్కొళ్వాన్
నిన్ఱ వేఙ్గడమ్ నీణిల త్తుళ్ళతు,
శెన్ఱు తేవర్కళ్ కైతొళుzవార్కళే.

టీక:– ఇరువినైయుమ్= పుణ్యపాపములు రెంటిని; ఇన్ఱి+పోక= సమూలముగా పోవునట్లు; కెడుత్తు= నశింపజేసి; ఒన్ఱి= (ఆత్మతో) ఏకీభవించియున్న; ఆక్కై= ప్రకృతి సంబంధులగు శరీరములందు; పుకామై= ప్రవేశింపకుండునట్లు; ఉయ్య+కొళ్వాన్= ఉజ్జీవింపజేయు శ్రియఃపతి; నిన్ఱ= వేంచేసియున్న; వేఙ్గడమ్= వేంకటాచలము; నీళ్= శ్లాఘ్యమగు; నిలత్తు= భూమియందు; ఉళ్ళతు= ఉన్నది; శెన్ఱు= అచ్చటకు వెళ్ళి; కైతొళుzవార్కళ్= ఆశ్రయించువారు; తేవర్కళ్= దేవతలు (మంచి భాగ్యవంతులు).

వివ:– కర్మాధీన మగు ప్రకృతిసంబంధము వదలి శ్రీవైకుంఠమునకు వెళ్ళి సేవింపదగిన శ్రీమన్నారాయణుడు భూలోకముననే తిరుమలపై వేంచేసి యున్నాడు. అచ్చటకుపోయి వానినాశ్రయించుట మహాభాగ్యము కదా!

9. తొళుzతు మామలర్ నీర్శుడర్ తూపఙ్గొణ్డు,
ఎళుzతు మెన్ను మితు మిఙై యాతలిల్,
పళుzతిల్ తొల్ పుకళ్z పామ్బణై ప్పళ్ళియాయ్,
తళుzవుమా ఱఱియే నునతాళ్కళే.

టీక:– మా= శ్లాఘ్యమగు; మలర్= పుష్పము; నీర్= తీర్థము; శుడర్= దీపము; తూపమ్= ధూపము (వీనిని); కొణ్డు= సంపాదించుకొని; తొళుzతు= ఆశ్రయించి; ఎళుzతుమ్= ఉజ్జీవింతుము; ఎన్ఱుమ్+ఇతు= అని తలచుట; మిఙై= అధికముగ నున్నది; ఆతలిల్= కాన; పళుzతు+ఇల్= కళంకహీనుడవును; తొల్+పుకళ్z= అనాదికీర్తి మంతుడవును; పామ్బు+అణై= ఆదిశేషశయ్యపై; పళ్ళి యాయ్= పవళించిన వాడవును అగు; ఉన= నీ; తాళ్కళ్= శ్రీపాదములను; తళుzవుమ్+ఆఱు= సంశ్లేషించు విధమును; అఱియేన్= ఎరుగను.

వివ:– పుష్పధూపదీపాదులచే నిన్నర్చింపదలచి అప్పుడే మా యందు ప్రీతిగల నీవాత్సల్య సౌశీల్య సౌలభ్యాది దివ్యకల్యాణ గుణ పరంపర ననుసంధించి పరవశుడనై నీకు నేనేమియు చేయజాలక కింకర్తవ్యతావిమూఢుడనై పోయినాను. ఇట్టి నేను నీ కేమి కైంకర్యము చేయగలను!

10. తాళతామరై యానున తున్దియాన్,
వాళ్‌కొళ్ నీళ్ మళుzవాళి యున్నాకత్తాన్,
ఆళరాయ్ త్తొళుzవారు మమరర్‌గళ్,
నాళు మెన్‌పుకళ్‌zకో వునశీలమే.

టీక:– తాళ= ప్రశస్తనాళముగల; తామరైయాన్= కమల మందుద్భవించిన చతుర్ముఖుడు; ఉనతు= నీ; ఉన్దియాన్= నాభియందున్నవాడు; వాళ్‌కొళ్= తేజస్సు గల; నీళ్= పొడ వగు; మళుzవు+ఆళి= గొడ్డలి గల రుద్రుడు; ఉన్+ఆకత్తాన్= నీదివ్యదేహనివాసి; ఆళర్+ఆయ్= దాసులై; తొళు వారుమ్= పరిచరించుచుందురు; అమరర్‌కళ్= దేవతలును(అంతే); ఉనశీలమ్= నీమంచిస్వభావములను; నాళుమ్= ఎంతకాలము చెప్పి; ఎన్‌పుకళ్‌zకో= ఏమని స్తుతించెదను?

వివ:– అజుడ నని శివుడ నని దురహంకారము గల బ్రహ్మరుద్రాదులును తక్కిన దేవతలును గూడ నిన్నాశ్రయించి నీకే పరిచర్య చేయుచుందురు కదా. ఇట్టి నీసౌశీల్య స్వామిత్వాది సద్గుణసంపద వర్ణింప నెవరితరము?

11. శీల మెల్లై యిలానడి మేల్, అణి
కోల నీళ్ కురుకూర్చ్చడకోపన్, శొల్
మాలై యాయిరత్తుళ్ళివై, పత్తినిన్
పాలర్, వైకున్ద మేఋతల్ పాన్మైయే

టీక:– శీలమ్+ఎల్లై+ఇలాన్= అవధి లేని సద్గుణములు గల వాని; అడిమేల్= శ్రీచరణములమీద; అణి= సమర్పింపబడినదై; నీళ్‌కోలమ్= గొప్పసౌందర్యము గల; కురుకూర్‌శడకోపన్= కురుకాపతి శఠకోపమునియొక్క; శొల్‌మాలై= శ్రీసూక్తిమాల యగు; ఆయిరత్తుళ్= సహస్రగీతిలో; ఇవైపత్తినిన్= ఈపదిపాశురములయొక్క; పాలర్= సమీపమున నున్నవారు (సంబంధులు); వైకున్దమ్= శ్రీవైకుంఠమును; ఏఋతల్= పొందుట; పాన్మై= స్వభావము.

వివ:– శ్రియఃపతియొక్క సౌశీల్యగుణవిషయముగా శఠకొపమునివర్యులు భగవత్సూక్తిమాలారూపముగా ప్రసాదించిన సహస్రగాథాపరిమిత దివ్యప్రబంధ మందలి యీదశకముతో సంబంధము గల ప్రతివారును పరమపద మంది శ్రీమన్నారాయణసాయుజ్యమును తప్పక యందుకొందురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాల్గవ దశకము

మైయ్యార్ కరుజ్గణ్ణి

1. మైయార్ కరుజ్గణ్ణి కమలమలర్ మేల్
శెయ్యాళ్, తిరుమార్వినిల్ శేర్ తిరుమాలే,
వెయ్యార్ శుదరాళిzశురిశఙ్గ మేన్దుమ్
కైయ్యా, ఉన్నై క్కాణ క్కరుతు మెన్కణ్ణే.

టీక:– మై+అర్= కాటుక పెట్టిన; కరు= నల్లని; కణ్ణి= నేత్రములు కలద్రై; కమలమ్+మలర్మేల్= తామర పువ్వుమీద నున్నద్రై; శెయ్యార్= సుందరి యగు శ్రీదేవి; తిరుమార్వినిల్= వక్షమున; శేర్= నివసించుచున్న; తిరుమాలే= శ్రియఃపతీ; వెయ్యార్= అత్యుష్ణమగు; శుదర్= తేజస్సు గల; ఆళిz= చక్రమును; శురి= గీతలు గల; శఙ్గమ్= శంఖమును; ఏన్దుమ్= ధరించుచున్న; కైయా= శ్రీహస్తములు గలవాడా; ఉన్నై= నిన్ను; కాణ= సేవించుటకై; ఎన్కణ్= నానేత్రము; కరుతు= ఆశించుచున్నది.

వివ:– శ్రియఃపతీ, అంజనాలంకృతనేత్రములు గల శ్రీదేవి వేంచేసియున్న శ్రీవక్షమును సుదర్శనపాంచజన్యాలం కృతములగు శ్రీహస్తములను సేవించుటకు నానేత్రములు వేగిరపడుచున్నవి.

విశే:– ఇట నీపాశురభావము సుసంగతము:–

పా॥ కొణ్డల్ వణ్ణనై క్కోవలనాయ్ వెణ్ణె
యుణ్డవాయ నెన్నుళ్ళ జ్గవర్న్దానై
అణ్డర్కో నణియరఙ్గ, నెన్నముతనై
క్కణ్ద కణ్గల్ మత్తొన్రినై క్కాణావే

– అమలనాదిపిరాన్

నా ప్రభువు నీలఘనాభుడు. గొల్లలకులమున బుట్టి వెన్న మ్రింగుట పనిగా పెట్టుకొన్నవాడు. సమర్థులు యువతులునగు స్త్రీలను మాత్రమే నమ్మిన నాహృదయమును దొంగిలించినవాడు; సర్వబ్రహ్మాండములకు నిర్వాహకుడు, జగత్తు కాభరణ ప్రాయ మగు శ్రీరంగదివ్యక్షేత్రమున పరుండియున్నవాడు. ఎంత త్రావినను తృప్తి కల్గింపజాలని యమృతమువలె భోగ్యుడైన యట్టి శ్రీరంగనాథుని దర్శించిన నానేత్రము లితరవిషయముల నెంతమాత్రమును చూడవు. ఇది నిశ్చయము.

2. కణ్ణే యున్నై క్కాణ క్కరుతి, ఎన్నెఞ్జమ్
ఎణ్ణే కొణ్డ శిన్దైయతాయ్ నిన్టి యమ్బుమ్,
విణ్ణోర్ మునివ ర్కెన్టుమ్ కాణ్బరియాయై,
నణ్ణాతొళిzయే నెన్టు నానళైzప్పనే

టీక:– కణ్ణే= నాకు నేత్రములయినవాడా; ఉన్నై= నిన్ను; కాణ= సేవించుటకు; కరుతి= ఆశించి; ఎన్నెఞ్జమ్= నామనస్సు; ఎణ్ణేకొణ్డ= అసంఖ్యేయములగు; శిన్దైయతాయ్= మనోరథములు గలద్రై; నిన్టు= నిరంతరముగా నుండి; ఇయమ్బుమ్= ఘోషించును; నాన్= నేను; విణ్ణోర్= బ్రహ్మాదులకును; మునివర్క్కు= సనకాదులకును; కాణ్బరియాయై= దర్శింపనలవి కాని నిన్ను; నణ్ణాతు ఒళిzయేన్= పొందక మానను; ఎన్టు= అని; అళైzప్పన్= పిలుచుచున్నాను.

వివ:– ఓ శ్రియఃపతీ! నా మనస్సు నిన్ను సేవింపవలె నని పరి పరివిధముల పాటుపడుచున్నది. బ్రహ్మాదిదేవతలకు సనకాది మహర్షులకు దర్శింప నసాధ్యుడ వగు నిన్ను నేను సేవింపక మాన నని దృఢాధ్యవసాయముతో నున్నాను.

విశే:– ఇట నీశ్రుతిసూక్తి సరిపడును:–

శ్రు. చక్షుశ్చ ద్రష్టవ్యఞ్చ నారాయణ; శ్రోత్రఞ్చ శ్రోతవ్యఞ్చ నారాయణః

నేత్రములును, దర్శింపదగినదియును శ్రీమన్నారాయణుడే; చెవులును చెవులకు వినబడువాడును నారాయణుడే.

3. అళైzక్కిన్ర వడినాయేన్ నాయ్కూళైzవాలాల్,
కుళైzక్కిన్రతుపోల వెన్నుళ్ళమ్ కుళైzయుమ్,
మళైzక్కుక్కున్న మెడుత్తానిరైకాత్తాన్
పిళైzక్కిన్ర తరుళెన్ను పేతుఱువనే.

టీక:– అళైzక్కిన్ర= నిన్ను పిలుచుచున్న వాడనై; నాయేన్= నీచుడనై; అడి= దాసుడునైన; ఎన్= నాయొక్క; ఉళ్ళమ్= హృదయమును; నాయ్= కుక్క; కూళైz= చిన్న; వాలాల్= తోకచే; కుళైzక్కిన్రతుపోల= తనభావము తెలుపునట్లు; కుళైzయుమ్= శిథిలమగుచున్నది; అన్రు= అపుడు; మళైక్కు= ఇంద్రుడు వర్షించినవానకై; కున్రమ్= గోవర్ధనమును; ఎడుత్తు= ఎత్తి; ఆనిరై= గోగణమును; కాత్తాన్= కాపాడిన కృష్ణుని; అరుళ్= దయ; పిళైzక్కిన్రతు ఎన్ను= తప్పిపోవునో యని; పేతుఱువన్= వ్యాకులపడు చున్నాను.

వివ:– ఓ స్వామీ! కుక్క తోక యాడించి యజమానునికి తన యభి ప్రాయము నెట్లు తెలుపజాలదో అట్లే నాదుఃఖము నీకు తెలుపుటకు మార్గములేక ఆశ్రితరక్షకుడ వయిన నీవు నన్ను కటాక్షింపకపోవుదు వేమో అప్పుడు నాగతి యేమగునో అని బాధపడుచున్నాను.

4. ఉఱువతితు వెన్రున క్కాట్పట్టు నిన్కణ్
పెఱువ తెతు కా లెన్ను పేతైయేన్ నెఞ్జమ్
మఱువల్ శెయ్యుమ్ వానవర్ తానవ ర్కెన్రుమ్,
అఱివ తరియ వరియాయ వమ్మానే.

టీక:– వానవర్= దేవతలకును; తానవర్= దానవులకును; ఎన్రుమ్= ఎప్పుడును; అఱివతు= తెలిసికొనుటకు; అరియ= దుర్లభుడగు; అరి+ఆయ= నరసింహ రూపుడవైన; అమ్మానే= స్వామీ; ఇతు= ఈ శేషత్వము; ఉఱువతు= తగినది; ఎన్రు= అని; ఉనక్కు= నీకు; ఆళ్పట్టు= దాసుడనై; నిన్గణ్= నీవద్ద; పెఱువతు= పొందదగినది; ఎతుకొల్ ఎన్రు= ఏదై యుండునని; పేతైయేన్= అకించనుడనగు నా యొక్క; నెఞ్జమ్= హృదయము; మఱువల్ శెయ్యుమ్= వ్యాకులమై యున్నది.

వివ:– ఓ శ్రియఃపతీ, దేవాదులకుకూడ దుర్లభుడవగు నీవు నీదాసుడనగు నాకుగూడ దుర్లభుడ వయ్యెద వేమోయని నామనస్సు భ్రమించుచున్నది.

5. అఱియాయ వమ్మానై యమరర్ పిరానై,
పెరియానై ప్పిరమనై మున్ పడైత్తానై,
వరివా శరవిననణై ప్పళ్ళికొళ్ కిన్ర,
కరియాన్ కళzల్ కా ణక్కరుతున్ కరుత్తే.

టీక:– అమ్మానై= సర్వేశ్వరుడును; అమరర్= నిత్యసూరులకు; పిరానై= ఉపకారియు; పెరియానై= అపరిచ్ఛిన్నప్రభావుడును; మున్= మునుపు; పిరమనై= బ్రహ్మను; పడైత్తానై= సృష్టించినవాడును; అరియాయ= నరసింహావతార మెత్తినవాడును; వరి= సౌందర్యమును; వాళ్= తేజస్సును గల; అరవు= ఆదిశేషుడను; అణై= శయ్యమీద; పళ్ళికొళ్కిన్ర= పవ్వళించియున్న; కరియాయ్= నల్ల నయ్యయొక్క; కళ(ఙ)ళ్= శ్రీచరణములను; కాణ= సేవింపవలెనని; కరుత్తు= (నా) మనస్సు; కరుతు= కోరుచున్నది.

వివ:– సర్వేశ్వరుడును, నిత్యసూరులక త్యంతోపకారియు, అపరిచ్ఛిన్న ప్రభావయుతుడును, చతుర్ముఖుడు సృష్టించిన వాడును, నరకేసరి రూపము దాల్చినవాడును ఆది శేష శయానుడును, శ్యామల విగ్రహుడును నగు శ్రియః పతిని సేవించుటకు నామనస్సు మిక్కిలిగా వేగిరపడుచున్నది.

6. కరుత్తే యున్నైక్కాణ క్కరుతి, ఎన్నెఞ్జ
త్తిరుత్తాక విరుత్తినేన్ తేవర్కట్కెల్లామ్
విరుత్తా విళఙ్గుమ్ శుడర్చ్చోతి యుయర
త్తరుత్తా, ఉన్నై యుళ్ళ మెన్నుళ్ళ ముకన్దే.

టీక:– కరుత్తే= మనోబలము నిచ్చు స్వామీ!; ఉన్నై= నిన్ను; కాణ= సేవించుటకు; కరుతి= తలచి; ఎన్నెఞ్జత్తు= నాహృదయమున; ఇరుత్తాక= స్థిరముగా; ఇరుత్తినేన్= స్థాపించినాను; తేవర్‌కట్కెల్లామ్= నిత్యసూరులందరికిని; విరుత్తా= గొప్పవాడా; విళఙ్గుమ్= ప్రకాశించుచున్నదై; శుడర్= కాంతిగలదై; శోతి= తేజోమయమై; ఉయరత్తు= ఉన్నత స్థానమగు పరమపదమందున్న; పెరుత్తా= అద్వితీయడా; ఎన్‌ఉళ్ళమ్= నా మనస్సు; ఉనై= నిన్ను; ఉకన్దు= సంతోషించి; ఉళ్ళుమ్= ధ్యానించును.

వివ:– నిత్యసూరి నిర్వాహకుడవై పరమపదమున విరాజిల్లి యుండు స్వామీ! నిన్ను నామదిలో స్థిరముగా నుంచుకొని యనుభవించుచు, ఆపరిచ్ఛిన్నా నందము ననుభవించుచున్నాను.

విశే:– ఇట నీ పాశురార్థము సుసంగతము:–

పా. పార్ వణ్ణ మడమఙ్గై పనినన్ మామలర్ కిళ(జ)త్తి,
నీర్‌వణ్ణన్ మార్వత్తి లిరుక్కైయై మున్ నినైన్దనూర్,
కార్ వణ్ణత్తు మున్నీర్ కడల్ మల్లైత్తల శయనమ్,
ఆరెణ్ణుమ్ నెఞ్జుడైయా రవరమ్మై యాళ్వారే.

–పెరియతిరుమొళి.

ఆత్మగుణ సంపన్నురాలగు భూదేవి సముద్రవర్ణుడగు స్వామి వామపార్శ్వమునను చల్లని శ్రేష్ఠమగు పద్మమున నవతరించిన లక్ష్మీ దేవి వక్షస్థలములను ఉండును; ఆ దివ్యదేశమున ఆసంగతి ముందుగా తలచి స్వామివారి దివ్యదేశమై నల్లని సముద్రమునకు సమీపమున నున్న తిరుక్కడల్ మల్ల యను దివ్యక్షేత్రమందలి స్థలశయనమును అనుసంధించు మనస్సు గలవారే మమ్మేలుకొనువారు.

7. ఉకన్దే యున్నై యుళ్ళు మెన్నుళ్ళత్తు అకమ్పాల్
అకన్దా నమర్‌న్దే యిడ జ్గొణ్డ వమలా

మికుమ్ తానవన్ మార్‌వకల మిరుకూఱా,
నకన్దాయ్ నరశిఙ్గమదాయ వురువే.

టీక:– ఉకన్దు= సంతోషించి; ఉన్నై= నిన్ను; ఉళ్ళుమ్= ధ్యానించుచున్న; ఎన్ ఉళ్ళత్తు= నాహృదయముయొక్క; అకమ్పాల్ అకన్దాన్= లోలోపల; అమర్‌న్దు= అమరికతో; ఇడమ్+కొణ్డ= విలాసముగా వేంచేసియున్న; అమలా= పరిశుద్ధుడా; మికుమ్= వర్ధిల్లుచున్న; తానవన్= (హిరణ్యకశిపుడను) దానవుని; అకమ్= విశాలమగు; మార్వు= వక్షఃస్థలమును; ఇరుకూఱా= రెండుభాగములుగా చీల్చిన; నగమ్‌తాయ్= నఖములు గల; నరశిఙ్గమ తాయ= నరసింహమైన; ఉరువే= రూపము గలవాడా (నిన్ను ధ్యానించితిని)

వివ:– నిన్ను సదా ధ్యానించుచున్నందున నాహృదయమున సావకాశముగా వేంచేసియున్న స్వామీ, హిరణ్యకశిపుని విశాలమగు వక్షః స్థలమును రెండుగా చీల్చిన వాడి గోళ్ళతో నొప్పరియున్న నీనరసింహరూపముచే నన్ను సర్వదా సంతోషపరచు చున్నావు గదా!

8. ఉరు వాకియ అఱు శమయఙ్గ ట్కెల్లామ్,
పొరు వాకి నిన్ఱా నవనెల్లా ప్పొరుట్కుమ్,
అరు వాకియ వాతియై త్తేవర్‌క ట్కెల్లామ్,
కరు వాకియ కణ్ణనై క్కణ్డుకొణ్డేనే.

టీక:– ఉరువు+ఆకియ= ఒకశాస్త్రమువంటి; అఱుశమ యఙ్గట్కు+ఎల్లామ్= జైనబౌద్ధాది షణ్మతముల చేతను; పొరువు+ఆకినిన్ఱాన్+అవన్= అవిచాల్యముగా నున్నవాడు; ఎల్లా+పొరుట్కుమ్= అన్ని వస్తువులకు; అరువు+ఆకియ= అంతరాత్మయయిన; ఆతియై= ప్రధానుడును; తేవర్‌కట్కెల్లామ్= దేవతలందరికిని; కరువు+ఆకియ= కారణభూతు డునయిన; కణ్ణనై= శ్రీకృష్ణుని; కణ్డుకొణ్డేన్= సేవించితిని.

వివ:- బౌద్ధాది షణ్మతముల కతీతుడును, సకల పదార్థములకు నంతర్యామియు బ్రహ్మాది దేవతలకు కారణభూతుడుననగు శ్రీకృష్ణుని నేను సేవింపగంటిని.

9. కణ్డుకొ ణ్డెన్ కణ్ణిణై యార క్కళిత్తు,
పణ్డై విన్నైయాయిన పత్తోడఱుత్తు,
తొణ్డ ర్కముతుణ్ణ చ్చొన్ మాలైగళ్ శొన్నేన్,
అణ్డత్తమరర్ పెరుమా నడియేనే.

టీక:- ఎన్+కణ్+ఇణై= నానేత్రద్వయము; ఆర= పూర్ణమగు నట్లు; కణ్డుకొణ్డు= సేవించి; కళిత్తు= సంతోషించి; పణ్డై= అనాదియగు; విన్నైయాయిన= కర్మము లన్నిటిని; పత్తోడు= వాసనతో; అఱుత్తు= చేదించి; అణ్డత్తు= అణ్డమునకు; అమరర్= నిత్యసూరులకు; పెరుమాన్= స్వామి శ్రియఃపతికి; అడియేన్= దాసుడగు నేను; తొణ్డర్క్కు= శ్రీవైష్ణవులకు; అముతు+ఉణ్ణ= అమృతపానము చేయునట్లు; శొల్‌మాలైకళ్= శబ్దసందర్భరూప మగు నీసహస్రగీతిని; శొన్నేన్= పల్కితిని.

వివ:- నయన ద్వంద్వముతో, తృప్తితీర స్వామిని సేవించితిని. నా కర్మల నన్నింటిని సవాసనముగా ఛేదించితిని. అండమునకును, నిత్యసూరులకును, స్వామి కిని, దాసుడ నగు నేను శ్రీవైష్ణవులు భగవదనుభవామృతపానము చేయుటకు వీలుగ నీసూక్తి రత్నమాల నిర్మించి ధన్యత చెందితిని.

10. అడియా నివనెన్ఱెనక్కోరరుళ్ శెయ్యుమ్
నెడియాన్నై నిఱై పుకళzఞ్జిఱై ప్పుళ్ళిన్
కొడియాన్నై, కున్ఱామ లులక మళన్ద
వడియాన్నై, అడై న్దడియే నుయ్‌న్దవాఱే.

టీక:- ఇవన్= ఇతడు; అడియాన్= దాసుడు; ఎన్ఱు= అని; ఎనక్కు= నావిషయమై; అరుళ్= పూర్ణానుగ్రహమును; శెయ్యుమ్= చేయుచున్న; నెడియాన్నై=

గొప్పవాడును; నిఱైపుకళ్z= పరిపూర్ణ కీర్తిమంతుడును; అమ్= అందమగు; శిఱై= రెక్కలుగల; పుళ్ళిన్= గరుత్మంతుని; కొడియాన్నై= ధ్వజముగా గలవాడును అగు; కున్ఱామల్= సంకోచము లేక; ఉలకమ్= లోకములను; అళన్ద= కొలచిన; అడియాన్నై= శ్రీచరణములు గల శ్రియఃపతిని; అడియేన్= దాసుడనగు నేను; అడైన్దు= పొంది; ఉయ్‌న్ద+ఆఱు= ఉజ్జీవించిన విధము (ప్రశస్తమైనది).

వివ:- దాసుడ నైన నాయందు పరిపూర్ణానుగ్రహము చూపుచున్న పరిపూర్ణ కీర్తిమంతుడగు గరుడధ్వజు నాశ్రయించితని. లోకము లన్నియు తన శ్రీచరణములతో నిలచి కొలచిన యా స్వామి నన్ను సైత మనుగ్రహింపక మానడు.

11. ఆఱా మతయాన్నై యడర్త్తవతన్నై,
శేఱార్ వయల్ తెన్‌కురుకూర్ చ్చడకోపన్;
నూఱే శొన్న వోరాయిరత్తు ళిప్పత్తుమ్,
ఏఱే తరుమ్ వానవర్‌త మిన్నుయిర్క్కే.

టీక:- ఆఱా= ఎడతెగని; మతమ్= మదజలముగల; యాన్నై= కువలయా పీడమును; అడర్త్తవన్‌తన్నై= చంపినవాని విషయముగా; శేఱు= బురదతో; ఆర్= నిండిన; వయల్= చేలుగల; తెన్= సుందరమగు; కురుకూర్= కురుకాపతిలోని; శడకోపన్= నమ్మాళ్వారులు; నూఱేశొన్న= నూరు నూరుగా చెప్పిన; ఓర్= అద్వితీయ మగు; ఆయిరత్తుళ్= వేయిలో; ఇప్పత్తుమ్= ఈపదియు; వానవర్‌తమ్= నిత్య సూరులయొక్క; ఇన్= సరసమగు; ఉయిర్క్కు= హృదయమునకు; ఏఱు= ప్రహారమును (బాధను); తరుమ్= ఇచ్చును.

వివ:- నమ్మాళ్వారులు కువలయాపీడముయొక్క మద మడచి నట్టి శ్రీకృష్ణుని విషయముగా చెప్పిన వెయ్యిలోని యీ పది పాశురములును, భోగ్యతాతిశయముచే నిత్యసూరుల హృదయము కరిగించును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!

జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

ఇన్నుయిర్ చ్చేవలుమ్

అవ:– సర్వేశ్వరుని స్మృతికి తెచ్చు కొన్నివస్తువులను చూచి వానిగుణాదుల ననుభవించుచు ఆళ్వారు లిట్లు పలవరించుచున్నారు:–

1. **ఇన్నుయిర్ చ్చేవలుమ్ నీరుమ్ కూవిక్కొణ్డిజ్గ్త్తనై**
ఎన్నుయిర్ నోవ మిళzత్తేల్మిన్ కుయిల్ పేడైకాళ్;
ఎన్నుయిర్ క్కణ్ణప్పిరానై నీర్ వరక్కూవుకిలీర్,
ఎన్నుయిర్ క్కూవి క్కొడుప్పార్క్కు మిత్తనై వేణ్డుమో.

టీక:– కుయిర్ పేడైకాళ్= ఆడు కోకిలములారా; ఇన్‌ఉయిర్= మీకు మంచిప్రాణమై యున్న; శేవలుమ్= మగపక్షియు; నీరుమ్= మీరును; కూవి+కొణ్డు= శబ్దించుచు; ఇజ్గు= ఇచ్చట; ఎన్+ఉయర్= నాప్రాణము; నోవ= బాధపడునట్లు; ఎత్తనై= మిక్కిలి; మిళzత్తేల్ మిన్= రతి కూజితము చేయవలదు; ఎన్‌ఉయిర్= నాప్రాణనాథుడు; కణ్ణపిరానై= శ్రీకృష్ణుని; నీర్= మీరు; వర+కూవుకిలీర్= వచ్చునట్లు పిలవక యున్నారు; ఎన్నుయిర్= నాప్రాణమును; కూవి= అపహరించి; కొడుప్పార్క్కు= (నాస్వామికి) ఇచ్చు వారికి; ఇత్తనై= ఇంత; వేణ్డుమో= కావలయునా?

వివ:– ఓకోకిలములారా! మీరు మీ భర్తలతో సంశ్లేషించి చేయుచున్న రతికూజితము నన్ను మిక్కిలి బాధించుచున్నది. నన్ను నాపతితో చేర్చక బాధించుట మీకు తగదు.

2. **ఇత్తనై వేణ్డువతన్తన్డో వన్టిల్ పేడైకాళ్**
ఎత్తనై నీరుమ్ నుజ్జేవలుమ్ కరైన్దేజ్గుతిర్,
విత్తకన్ కోవిన్దన్ మెయ్యనల్ల నొరువర్క్కుమ్,
అత్తనై యామిని యెన్నుయి రవన్కైయతే.

టీక:– అన్టిల్ పేడైకాళ్= ఓ ఆడుక్రౌంచపక్షులారా; నీరుమ్= మీరును; నుమ్‌శేవలుమ్= మీ మగపక్షులను; ఎత్తనై= ఎంతకాలము; కరైన్దు= (సంశ్లేషానందమున) కరిగి; ఏజ్గుతిర్= అనక్షర శబ్దము చేయుచున్నారు; ఇత్తనై= (నన్ను బాధించుటకు) ఇంత; వేణ్డువతు+అన్టు= అవసరములేదు; అన్దో= అయ్యో; విత్తకన్= ఆశ్చర్య భూతుడగు; కోవిన్దన్= శ్రీకృష్ణుడు; ఒరువరుక్కుమ్= ఒకనికిని; మెయ్యన్+అల్లన్= సత్యమైనవాడు కాడు; ఎన్+ఉయిర్= నాప్రాణము; ఇని= ఇకమీద; అవన్‌కైయతే+ఆమ్= వానిచేతిలో చిక్కుటయే; ఇత్తనై= ఇంతే (అయినది).

వివ:– ఓక్రౌంచములారా! మీరు మీపతులతో జతగూడి మిక్కిలి యానందముతో అనక్షరరసముగా శబ్దించుట నాకు చాల బాధాకరముగ నున్నది. నాయల్పప్రాణమును తీయుటకై మీరింత గొప్పయత్నము చేయకుడు. నాప్రాణము నపహరించిన శ్రీకృష్ణుని మీరు సత్యసంధు డని నమ్మవలదు.

విశే:– సన్నాశ్రయించిన వానిని రక్షింపక మాన నని స్వామి చేసిన ప్రతిజ్ఞ వ్యర్థ మగుచున్నదే యను బాధ యిట వ్యంజితము:–

శ్లో॥ **సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ,**
అహం త్వా సర్వపాపేభ్యో మోక్షాయిష్యామి మా శుచః,

అన్ని ధర్మములు వదలి నన్ను శరణుజొచ్చినవారి బాధలన్నియు తీర్చెద నని స్వామి ప్రతిజ్ఞ చేసెను గదా! ఇప్పుడిట్లు నన్ను తన వియోగదుఃఖముచే బాధించుట యుచితమా?

3. **అవన్కైయతే యెనదారుయి రన్టిల్పేడైకాళ్,**
ఎవమ్ శొల్లి నీర్కుడైన్దాడుతిర్ పుడై శూళzవే;
తవమ్ శెయ్‌తిల్లా వినైయాట్టియే నుయిరిజ్గుణ్డో
ఎవఞ్జొల్లి నిత్తుమ్ నుమ్మేజ్గు కూక్కురల్ కేట్టుమే.

టీక:– అన్రిల్ పేడైకాళ్= ఓఆడు క్రౌంచములారా; ఎనతు= నాయొక్క; ఆర్+ఉయిర్= ప్రాణములన్నియు; అవన్కైయతు= వాని వశ మైనవి; నీర్= మీరు; కుడైన్దు= (సంశ్లేషరసమున) అవగాహించి; ఎవమ్శొల్లి= ఏవేవో మాటలుచెప్పి; పుడై శూళz= చుట్టుప్రక్కలందు; ఆడుతిర్= సంచరించుచున్నారు; తవమ్శెయ్తిల్లా= పుణ్యము చేయని; వినైయాట్టియేన్= పాపిష్ఠురా లగు నాయొక్క; ఉయిర్= ప్రాణము; ఇల్లు+ఉణ్డో= ఇచ్చట (నావద్ద) నున్నదా?; (లేదు) నుమ్= మీ; ఏబ్బు= అనక్షరమైన; కూక్కురల్= శబ్దమును; కేట్టుమ్= విన్నతర్వాత; ఎవమ్శొల్లి= ఏకారణము చెప్పి; నిత్తుమ్= ధరించియుందుము!

వివ:– ఓక్రౌంచపక్షులారా! మీరు మీభర్తలతో సంశ్లేషించి శబ్దింపగా దానిని విని సహింపక నాప్రాణము సర్వేశ్వరుని వద్దకు పోయినది. ఇక మీరు బాధించుటకు నాప్రాణ మిచ్చుట లేదు.

4. కూక్కురల్ కేట్టుమ్ నజ్గణ్ణన్ మాయన్ వెళిప్పడాన్
మేత్కిళై క్కొళ్ళేల్మిన్ నీరుమ్ శేవలుమ్ కోళిzకాళ్;
వాక్కుమ్ మనముమ్ కరుమముమ్ నమక్కాజ్గతే,
అక్కైయు మావియు మన్దరని న్టుళzలుమే.

టీక:– కోళిzకాళ్= ఓమయూరములారా; కూక్కురల్= మీకూత; కేట్టుమ్= వినియు; నమ్= మనవాడును; మాయన్= ఆశ్చర్యభూతుడును అగు; కణ్ణన్= శ్రీకృష్ణుడు; వెళ్ళిపడాన్= బైలుదేరుచున్నాడు; నీరుమ్= మీరును; శేవలుమ్= మగపక్షియు; మేల్= అధికముగా; కిళై= శబ్దమును; కొళ్ళేమిన్= చేయవద్దు; నమక్కు= మాకు; మనముమ్వాక్కుమ్కరుమమ్= మనోవాక్కాయములు; ఆజ్గతు= వానివద్ద చేరినవి; అక్కైయుమ్= శరీరమును; ఆవియుమ్= ప్రాణమును; అన్దరమ్నిన్టు= నడుమ ఉండి; ఉళzలుమ్= బాధపడుచున్నవి.

వివ:– ఓ నెమళులారా! నా మనోవాక్కాయములు సర్వేశ్వరునివద్దకు వెళ్ళిపోయినవి. శరీరప్రాణములు మాత్రమే యిచ్చటనున్నవి. మీరు పెద్దగా ధ్వని చేసి వానిని బాధింపకుడు.

5. అన్దరనిన్టుళzల్కిన్ట యానుడై ప్పూవైకాళ్
నున్దిఅత్తేతు మిడై యిల్లై కుళzతేన్మినో,
ఇన్దిరఞాలజ్గళ్ కాట్టి యివ్వేళుzలకుమ్ కొణ్డ
నన్దిరుమార్వన్ నమ్మావి యుణ్ణ నన్గెణ్ణినాన్.

టీక:– అన్దరమ్= అంతరము(నడుమ)న ఉండి; ఉళzల్కిన్ట= వ్యర్థవ్యాపారము చేయుచున్న; యానుడై+పూవైకాళ్= నాచిలుకలారా; నుమ్+తిఅత్తు= మీకు; ఏతుమ్= (నన్ను బాధింప మీకు) ఏమియు; ఇడై= అవకాశము; ఇల్లై= లేదు; కుళzరేల్మిన్= (అనక్షరముగా) శబ్దింపకుడు; ఇన్దిరఞాలజ్గళ్= ఇంద్రజాలములను; కాట్టి= చూపి; ఇవ్వేళ్ళుzలకుమ్= ఈస ప్తలోకములను; కొణ్డ= స్వాధీనపరచుకొన్న; నమ్తిరుమార్వన్= శ్రీదేవివక్షమున గల మనస్వామి; నమ్ఆవి= మనప్రాణములను; ఉణ్డ= నశింపజేయుటకు; నన్గు= మంచి ఉపాయము; ఎణ్ణినాన్= తలచెను.

వివ:– ఓ చిలుకలారా! నన్నేల బాధింతురు? ఊరక కిచకిచ లాడి నాప్రాణము తీయకుడు. తన సౌందర్యసౌశీల్యాదులగు మాయలు చూపి శ్రియః పతియే నన్ను చంపయత్నించుచున్నాడు. మీకు శ్రమ ఏల?

6. నన్గెణ్ణి నాన్ వళర్త్త శిఱు కిళిప్పైతలే,
ఇన్గురల్ నీమిళ్టzతే లెన్నారుయిర్ కాకుత్తన్,
నిన్ శెయ్య వాయొక్కుమ్ వాయన్ కణ్ణన్ కైకాలినన్
విన్ పశుఞ్జామనిఱ త్తనన్ కూట్టుణ్ణు నీజ్గినాన్

టీక:– ఎన్= నాకు; ఆర్+ఉయిర్= సంపూర్ణప్రాణభూతుడును; నిన్= నీ; శెయ్య= ఎర్రని; వాయ్= ఒక్కుమ్= అధరమువంటి; కణ్ణన్= నీనేత్రములవంటి నేత్రములు గల; కైకాలినన్= నీ హస్తపాదములవంటి హస్త పాదముల గల; నిన్= నీ; పశుమ్= చల్లనై; శామమ్= శ్యామలమగు; నిఱత్తనన్= కాంతి గలవాడును నగు; కాకుత్తన్= కాకుత్సుడు; కూట్టుణ్ణు= నాతో సంశ్లేషించి; నీజ్గినాన్= ఇప్పుడు నన్ను

వదలిపోయెను; నన్గు+ఎణ్ణి= నాకు సాయము చేతు వని తలచి; నాన్= నేను; వళర్త్త= పెంచిన; పైతల్= జ్ఞానము లేని; శిఱుకిళియే= చిన్న చిలుకా! నీ= నీవు; ఇన్కురల్= మధుర (కంఠ) ధ్వనిచే; మిళzత్తేల్= (సరస మైన అర్థోక్తులు) పలుకకుము.

వివ:– ఓ చిన్న చిలుకా! నీవాపత్కాలమున కుపయోగింతు వని నిన్ను పెంచితిని. సుందరావయవములు గల శ్రియఃపతిని వీడి బాధ పడుచున్న నన్ను వాని తిరునామములు చెప్పుమని బాధించుట తగునా? కొంచె మూరకుండుము! నీకు పుణ్యముండును.

7. కూట్టుణ్ణు నీజ్గియ కోలత్తామరైక్క ట్చెవ్వాయ్,
వాట్టమి లెన్కరుమాణిక్కమ్ కణ్ణన్ మాయన్ పోల్,
కోట్టియ విల్లొడు మిన్ను మేక క్కుళాzజ్గళ్ కాళ్,
కాట్టేల్మి న్నుమ్మురు వెన్నుయిర్ క్కతుకాలనే.

టీక:– కూట్టుణ్ణు= (నాతో) సంశ్లేషించి; నీజ్గియ= విశ్లేషించి; కోలమ్= సుందరమై; తామరై= పద్మము వంటి; కణ్= నేత్రములను; శెమ్= ఎఱ్ఱని; వాయ్= అధరమును గలవాడై; వాట్టమిల్= మాసిపోని; కరుమాణిక్కమ్= నీలమాణిక్యము వంటివాడై; మాయన్= ఆశ్చర్యావహుడగు; ఎన్ కణ్ణన్పోల్= నాకృష్ణునివంటి; కోట్టియ= వంగిన; విల్లొడు= ధనస్సుతో; మిన్నువ్= మెరయుచున్న; మేకమ్+కుళాzఙ్గళ్ కాళ్= మేఘములగుంపులారా!; నుమ్మురు= మీరూపములను; కాట్టేల్మిన్= చూపవలదు; అతు= ఆరూపము; ఎన్నుయిర్క్కు= నాప్రాణమునకు; కాలన్= మృత్యువైయున్నది.

వివ:– ఓ మేఘములారా! శ్రీకృష్ణుని విశ్లేషించి బాధపడుచున్న నాకు వాని తిరుమేను వలె నున్న మీరూపము మిక్కిలి బాధాకరమైయున్నది. కాన మీరూపము నాకు కనుపరచవలదు.

విశే:– పత్నీ విశ్లేష (వియోగ)మును సహింపజాలని రాఘవుని స్థితి ఈ సందర్భమున స్మరణీయము. హనుమ లంకలోనున్న సీతకు ఆయనయొక్క దుఃస్థితి నిట్లు విన్నవించుచున్నాడు:–

"తనశరీరమున ప్రాకుచున్న ఈగలను, దోమలను గూడ త్వదేకహృదయు డైనందున రాఘవుడు తోలకుండ బాధపడుచున్నాడు సుమా."

శ్లో. "నైవ దంశాన్న మశకాన్న కీటాన్న సరీసృపాన్,
రాఘవోఽపనయే ద్గాత్రాత్ త్వద్గతేనాంతరాత్మనా.
–శ్రీమద్రామాయణము

8. ఉయిర్ క్కతు కాల నెన్టుమ్మైయా నిరన్దేఱ్కు, నీర్
కుయిల్ పైతల్కాళ్ కణ్ణన్ నామమే కుళ(జ)తి క్కొన్డీర్;
తయిర్ ప్పళzమ్ శోత్తొడు పాలడిశిలుమ్ తన్దు, శొల్
పయిత్తియ నల్వళ మూట్టినీర్ పణ్బుడైయీరే.

టీక:– పైతల్కుయిల్కాళ్= జ్ఞానము లేని కోకిలలారా; ఉయిర్క్కు= నాప్రాణమునకు; అతు= ఆభగవన్నామము; కాలన్= మృత్యువువంటి దైనది; ఎన్టు= అని; నాన్= నేను; ఉమ్మై= మిమ్ము; ఇరన్దేఱ్కు= యాచింపగా; నీర్= మీరు; కణ్ణన్ నామమే= శ్రీకృష్ణుని తిరునామములనే; కుళzరి= పలికి; కొన్డీర్= చంపితిరి; తయిర్= పెరుగు కలిపిన; పళzమ్శోఱు+ఒడు= చద్దియన్నముతో పాటు; పాల్= పాలుపోసిన; అడిశిలుమ్= ప్రసాదమును; తన్దు= ఇచ్చి; శొల్= వానిదివ్యనామమును; పయత్తియ= అభ్యసించినందుకు; నన్వళమ్= మంచి ప్రత్యుపకారమును; ఊట్టినీర్= అనుభవింప జేసితిరి; పణ్బు+ఉడైయీర్= ఎంత మంచి స్వభావము గలవారయితిరి! (నిర్దయులైతిరి)

వివ:– ఓ కోకిలములారా! శ్రీకృష్ణుని తిరునామములు నాకు మిగుల బాధాకరముగనున్నవి. కాన నావద్ద అవి పలుక వలదని పలుమారు మిమ్ము

వేడుకొనుచున్నను మీరు వానినే మాటిమాటికి పలికి నన్ను చంపుచున్నారు. మిమ్ము పెంచినందుకు నాకు మంచి ప్రత్యుపకారమునే చేయుచున్నారు.

9. పణ్బుడై వణ్డొడు తుమ్బివాళ్ వణ్ మిళzత్తేల్మిన్,
పుణ్పురై వేల్ కొడుకుత్తా లొక్కుమ్ నుమ్మిన్కురల్,
తణ్ పెరు నీర్ తడన్దామరై మలర్న్దా లొక్కుమ్,
కణ్ పెరుమ్ కణ్ణన్, నమ్మావి యుణ్డెళzనణ్ణినాన్.

టీక:– పణ్బొడు= గాన సౌష్ఠవము గల; వణ్డొడు= తుమ్మెదలతో గూడిన; తుమ్బికాళ్= చిన్నతుమ్మెదలారా!; పణ్మిళzత్తేల్ మిన్= పాట పాడకుడు; నుమ్= మీ; ఇన్కురల్= మధురధ్వని; పుణ్పురై= పుండులో; వేల్కొడు= ఈ టెతో; కుత్తాల్+ఒక్కుమ్= పొడిచినట్లున్నది; తణ్= చల్లని; పెరు= నిండిన; నీర్= నీరుగల; తడమ్= తటాకములోని; తామరై= తామరపూవు; మలర్న్దాలొక్కుమ్= వికసించినట్లున్న; పెరుమ్కణ్= పెద్దకండ్లుకల; కణ్ణన్= శ్రీకృష్ణుడు; నమ్+ఆవి= మన ప్రాణమును; ఉణ్డు= అపహరించుకొని; ఎళzనణ్ణినాన్= విశ్లేషించెను.

వివ:– ఓ తుమ్మెదలారా! శ్రీకృష్ణుడు నాతో సంశ్లేషించి నాప్రాణము నపహరించి నన్ను వదలి వెళ్ళిపోయినాడు. ఇపుడు మీగానము పుండును పుల్లతో పొడిచినట్లు నాకు చాలా బాధాకరముగ నున్నది. కాన మీరిపుడు పాడవలదు.

విశే:– ఇట గోపికా గీతలలోని యీ పద్యసాదృశ్యము గమనార్హము:-

వ. భృంగా! కృష్ణుడు మంచివాఁ డనుచు సంప్రీతిన్ ప్రశంసించె దీ
సంగీతంబున నేము చొక్కుదుమె, తచ్చారిత్రముల్ వింత
అంగీకారము కావు మాకుఁబురకాంతాగ్రప్రదేశంబులన్
సంగీతం బొనరింపు వారిడుదు రోజ న్నీకు నిష్టార్థముల్.
– ఆంధ్ర మహాభాగవతము

10. ఎళzనణ్ణి నాముమ్ నమ్వాననాడనో డొన్టినోమ్,
పళzనన్నారై కుళాzజ్ఞళ్కాళ్ పయిన్టెన్నిని,
ఇళైzనల్ల వాక్కైయుమ్ పైయవే పుయక్కత్తతు
తళైzనల్ల విన్బమ్ తలైప్పెయ్ తెఙ్గుమ్ తళైzక్కవే.

టీక:– పళzనమ్= కొలనులందున్న; నల్= సామర్థ్యము గల; నారై+కుళ్గాzజళ్ కాళ్= సారసపక్షులారా!; నాముమ్= మేమును; ఎళzనణ్ణి= పోయి వాని శ్రీపాదములు పొందదలచిన; నమ్వాననాడనోడు= మనపరమపదవాసునితో; ఒన్టినోమ్= కలసిపోతిమి; ఇని= ఇకమీద; పయిన్టు+ఎన్= గుంపుగా చేరి యేమిలాభము?; ఇళైzనల్ల= ఆభరణమువలె విలక్షణమైన; ఆక్కైయుమ్= శరీరమును; పైయవే= క్రమముగా; పుయక్కత్తతు= పోవ యత్నించినది; ఎఙ్గుమ్= అంతటను; తళైz= సమృద్ధమైన; నల్ల+ఇన్బమ్= మంచి సుఖమును; తలై+పెయితు= పొంది; తళైzక్కు= సమృద్ధ మైయుండును గాక!

వివ:– ఓ సారసపక్షులారా! నన్ను చంపుటకు మీరు గుంపు గూడి యోచించి ఏమియు లాభము లేదు. నేనుముందు గానే శిథిలుడనై సర్వేశ్వరుని శ్రీచరణములందు లీనమయితిని. నా శరీరము సైతము నశించిపోవ సిద్ధముగా నున్నది. లోక మంతయు నావలె బాధపడకుండు గాక!

11. ఇన్బమ్ తలైప్పెయ్ తెఙ్గుమ్ తళైzత్త పల్లూళిzక్కు
త్తణ్పుకళేzత్త త్తనక్కరుళ్ శెయ్త మాయనై,
తెన్కురుకూర్ చ్చడకోపన్ శొల్లాయిరత్తు ళ్ళివై,
ఒన్బతో డొన్టుక్కుమ్ మూవులకు మురుకుమే.

టీక:– ఎఙ్గుమ్= అంతట; తళైzత్త= సమర్థమైయున్న; ఇన్బమ్= సుఖమును; తలైప్పెయ్తు= పొంది; పల్+ఊళిzక్కు= చిరకాలము; తన్పుకళ్z= తన కల్యాణ

గుణములను; ఏత్త= స్తుతించునట్లు; తనక్కు= తనకు; అరుళ్ శెయ్త= కృప చేసిన; మాయనై= ఆశ్చర్యావహుని విషయముగా; తెన్= మనోహర మగు; కురుకూర్ శడకోపన్= కురుకాపురీపతి శఠకోపులు; శొల్= సాధించిన; ఆయిరత్తుళ్= వెయ్యిలో చేరిన; ఇవై= ఈ; ఒన్బతోడు= తొమ్మిది పాశురములతో కూడ; ఒన్టుక్కుమ్= ఒక (పదవ) పాశురమును (అనుసంధించినచో); మూవులకుమ్= మూడు లోకములును; ఉరుకుమ్= (ప్రేమచే) కరగును.

వివ:– తన కల్యాణగుణముల ననుసంధించునట్లు శ్రియఃపతి యనుగ్రహింపగా పరమకృపతో నమ్మాళ్వారులీ ప్రబంధము ప్రసాదించిరి. ఇందలి యీదశకములో తొమ్మిది పాశురములును అంతకంటె మిక్కిలి దుఃఖముతో సాధించిన పదవ పాశురమును అభ్యసించినవారి మనస్సు భగవత్ప్రీతి పరవశమై ద్రవీభూత మగును.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

ఉరుకుమాల్ నెఞ్జమ్

అవ:– ఇట్లు బాధపడుచున్న ఆళ్వారులు, సర్వేశ్వరుడు పూర్వము తమతో సంశ్లేషము చేసినపుడు తాము పొందిన యానందము తలచికొని విశ్లేష దుఃఖము మరచి సంతోషించి యిట్లు పలుకుచున్నారు:–

1. ఉరుకుమాల్ నెఞ్జ ముయిరి న్పరమన్ఱి
ప్పెరుకుమాల్ వేట్కైయు మెన్ శెయ్కేన్ తొణ్డనేన్,
తెరు వెల్లామ్ కావి కమళ్(జ్)తిరుక్కాట్కరై,
మరువియ మాయన్తన్ మాయమ్ నినైతొఱే.

టీక:– తెరువు+ఎల్లామ్= ప్రతివీథిలోను; కావి= నల్లకలువ పూలు; కమళ(జ)= పరిమళించు; తిరుక్కాట్కరై= తిరుక్కాట్కర యను దివ్యదేశమున; మరువియ= వేంచేసి యున్న; మాయన్తన్= ఆశ్చర్యావహు డగు స్వామియొక్క; మాయమ్= ఆశ్చర్యచేష్టలను; నినైతొఱుమ్= తలచినప్పుడంత; నెఞ్జమ్= మనస్సు; ఉరుకుమాల్= కరగుచున్నది; ఉయిరిన్పరమన్ఱి= ఆత్మ సహింపలేనట్లు; వేట్కైయుమ్= వేడుక (అభిని వేశము) ను; పెరుకుమ్= పెరుగుచున్నది; తొణ్డనేన్= చపలుడ నగు నేను; ఎన్= ఏమి; శెయ్కేన్= చేసెదను?

వివ:– తిరుక్కాట్కరలో వేంచేసియున్న శ్రియఃపతి దివ్య చేష్టలు తలచి నా మనస్సు ప్రేమచే శిథిలమై నిలువ లేక వానియందు మిక్కిలి వ్యామోహము కలిగియున్నది.

2. నినై తొఱుమ్ శొన్గొల్లుఱుమ్ నెఞ్జి డిన్దుకుమ్,
వినై కొళ్శీర్ పాడిలుమ్ వేమెన తారుయిర్,

శునై కొళ్ పూఞ్జోలై త్తెన్‌కాట్కరై యెన్నప్పా,
నినైకిలేన్ నానున క్కాట్చెయ్యుమ్ నీర్మైయే.

టీక:– శునైకొళ్= తటాకములు గల; పూమ్+శోలై= పూలతోటలతో చుట్టబడిన; తెన్= అందమగు; కాట్కరై= తిరుక్కాట్కరలోనున్న; ఎన్నప్పా= నాస్వామీ; వినైకొళ్= పాపములు హరించుచున్న; శీర్= (నీ) కల్యాణ గుణములను; నినైతొఱుమ్= తలచినప్పు డెల్ల; శొల్లుమ్+తొఱుమ్= పల్కినప్పుడెల్ల; నెఞ్జు= మనస్సు; ఇడిన్దు= శిథిలమై; ఉకుమ్= కరగుచున్నది; పాడిలుమ్= పాడినను; ఎనతు= నాయొక్క; ఆర్+ఉయిర్= సంపూర్ణాత్మ; (ప్రాణ మంతయు) వేమ్= పరితపించుచున్నది; నాన్= నేను; ఉనక్కు= నీకు; ఆట్చెయ్యుమ్= కైంకర్యము చేయుచున్న; నీర్మై= ప్రకారమును; నినైకిలేన్= తలంపలే కున్నాను.

వివ:– తిరుక్కాట్కరనివాసీ, శ్రియఃపతీ, నీగుణముల నను సంధించి నపుడును తలంచినపుడును నామనస్సు నీ ప్రేమచే కరిగిపోవుచున్నది. నాయాత్మ నీదివ్యమంగళ విగ్రహ కల్యాణ గుణపరంపర ననుభవింపవలెనని వేగిర పడుచున్నది. నీవు నాయెడ చూపిన సౌశీల్యవాత్సల్యములను మరువలేకున్నాను.

విశే:– సీతావియోగముచే పీడింపబడుచున్న శ్రీరాముని దురవస్థను చూచి లక్ష్మణుడు హనుమతో పల్కిన మాట లీయదనున నుదాహరణీయము:–

శ్లో॥ ఏష దత్వా చ విత్తాని ప్రాప్య చాఽనుత్తమం యశః,
లోకనాథః పురా భూత్వా సుగ్రీవం నాథమిచ్ఛతి.

– శ్రీమద్రామాయణము.

శ్రీరామచంద్రు దర్థులకు భూరిదానము చేసి యత్యుజ్జ్వలకీర్తినార్జించి లోకనాథుడని ప్రఖ్యాతి వహించిగూడ నిపుడు సీతాన్వేషణకై సుగ్రీవునాశ్రయింపవలసి వచ్చినది గదా. ఏమి కాలవైపరీత్యము!

3. నీర్మైయాల్ నెఞ్జత్తు వఞ్జిత్తు ప్పుకున్దు, ఎన్నై
ఈర్మై శెయ్ తెన్నుయిరా యెన్నుయి రుణ్డాన్,
శీర్మల్‌కు శోలై త్తెన్‌కాట్కరై యెన్నప్పన్,
కార్ముకిల్వణ్ణన్తన్ కళ్వ మఱికిలేన్.

టీక:– నెఞ్జమ్= (నా) మనస్సును; వఞ్జిత్తు= వంచించి; పుకున్దు= ప్రవేశించి; నీర్మైయాల్= సౌశీల్యముచే; ఎన్నై= నన్ను; ఈర్మైశెయ్తు= ఆర్ద్రచిత్తునిచేసి; ఎన్+ఉయిరాయ్= నాకంతరాత్మయై యుండి; ఎన్+ఉయిర్= నాఆత్మను; ఉణ్డాన్= అనుభవించెను; శీర్మల్‌కు= మిక్కిలి సౌందర్యము గల; శోలై= తోటలు గల; కాట్కరై= తిరుక్కాట్కరలో నున్న; ఎన్+అప్పన్= నాస్వామియై; కార్+ముకిల్= నీలమేఘము వంటి; వణ్ణన్‌తన్= వర్ణము గల స్వామియొక్క; కళ్వమ్= వంచనవ్యాపారములను; అఱికిలేన్= ఎరుగజాల కున్నాను.

వివ:– నీవు నాకు కైంకర్యము చేయవలెనని నాతో పల్కినాడు స్వామి. తర్వాత నన్ను వంచించి నామనస్సున ప్రవేశించి నాకు కైంకర్యముచేయుచు నన్ననుభవించు చున్నాడు. ఇట్టి యాసర్వేశ్వరుని మాయలు సత్యమో అసత్యమో నిర్ణయింపలేకున్నాను.

4. అఱికిలేన్ తన్ను ళనై త్తులకుమ్ నిఱ్క,
నెఱిమైయాల్ తాను మవత్తుళ్ నిఱ్కుమ్పిరాన్,
వెఱి కమళ్zశోలై త్తెన్‌కాట్కరైయెన్నప్పన్,
శిఱియ వెన్నా రుయిరుణ్డ తిరువరుళే.

టీక:– తన్నుళ్= తనసంకల్పమున; అనైత్తులకుమ్= సర్వలోకములును; నిఱ్క= ఉండగా; నెఱిమైయాల్= శేష శేషిభావ సంబంధము చేత; తానుమ్= తానును; అవత్తుళ్= ఆపదార్థములందు; నిఱ్కుమ్= అంతరాత్మగానున్న; పిరాన్= ఉపకారియు;

వెతికమళ్z= పరిమళించుచున్న; శోలై= తోటలు గల; తెన్= స్పృహణీయమైన; కాట్కరై= కాట్కరలోని; ఎన్+అప్పన్= నాస్వామి; శిఱియ= క్షుద్రమైన; ఎన్= నా; ఆర్+ఉయిర్= ఆత్మను; ఉణ్డ= అనుభవించిన; తిరు+అరుళ్= వ్యామోహమును (సౌశీల్యమును); అఱికిలేన్= తెలిసికొనలేకున్నాను.

వివ:– తాను సర్వస్వామియై యెల్లరను తనకు శేషభూతులనుగా చేసికొనియున్న సర్వేశ్వరుడు గూడ అతిక్షుద్రుడ నగు నాపై నింత వ్యామోహము పెంచుకొనుటకు కారణము నెరుగలేకున్నాను.

5. తిరువరుళ్ శెయ్‌పవన్‌పోల వెన్నుళ్ పుకున్దు,
ఉరువము మారుయిరు ముడనేయుణ్డాన్,
తిరువళర్ శోలై త్తెన్‌కాట్కరై యెన్నప్పన్
కరు వళర్ మేని నజ్కణ్ణన్ కళ్వజ్గళే.

టీక:– తిరు+అరుళ్= దివ్య మగు అనుగ్రహమును; శెయ్‌పవన్+పోల= చేయువాని వలె; ఎన్నుళ్= నా హృదయములో; పుకున్దు= ప్రవేశించి; ఉరువముమ్= నా శరీరమును; ఆరుయిరుమ్= ఆత్మను; ఉడనే= ఒకేపర్యాయుముగా; ఉణ్డాన్= అనుభవించినాడు; తిరు= సౌందర్యము; వళర్= వృద్ధి చెందుచున్న; శోలై= తోపులుగల; తెన్= స్పృహణీయ మగు; కాట్కరై= కాట్కరలోని; ఎన్+అప్పన్= నాస్వామియు; కరువళర్= శ్యామల మగు; మేని= తిరుమేను గల; నమ్= మన; కణ్ణన్= శ్రీకృష్ణుని; కళ్వజ్గళ్= మాయలు (ఇట్టివి కదా)

విశే:– ఇప్పట్టున నీపాశురము మంతవ్యము:–

పా. యాతాను మోరాక్కైయి ఱ్పుక్కు అజ్గాప్పుణ్ణు మాప్పవిల్డ్zనుమ్,
మూతావియల్ తడుమాఱు ముయిర్ మున్న మే అతనాల్
యాతానుమ్ పత్తి నీజ్గుమ్ విరత త్తై నల్వీడు శెయ్యుమ్
మాతావినై ప్పితువై తిరుమాలై వణజ్గువనే
–తిరువిరుత్తమ్

నాయాత్మ అనాది కాలమునుండి అనేక దేహములందు ప్రవేశించి సుఖదుఃఖముల ననుభవించెను. అనేక సూక్ష్మ శరీరములతో స్వర్గనరకాదులందు తడమా డెను. కాన ఇప్పటి కైనను తల్లివలె ప్రియకరుడును, తండ్రివలె హితకరుడునగు శ్రియఃపతి నాశ్రయింతును.

6. ఎన్‌కణ్ణన్‌కళ్వ మెనక్కు చ్చెమ్మాయ్ నిఱ్కుమ్,
అజ్గణ్ణ నుణ్డ వెన్నారుయిర్ క్కోతితు,
పున్‌కణ్ మై యెయ్‌తి పులమ్బి యిరాప్పకల్,
ఎన్‌కణ్ణ నెన్ఱవన్ కాట్కర్ యేత్తుమే.

టీక:– ఎన్‌కణ్ణన్= నాశ్రీకృష్ణుని; కళ్వమ్= కపటకార్యములు; ఎనక్కు= నాకు; శెమ్మాయ్‌నిఱ్కుమ్= యాథార్థముగా తోచుచున్నవి; అజ్గణ్ణన్= అతిచపలుడగు వాడు; ఉణ్డ= అనుభవించుటచే; కోతు= అపారమగు; ఎన్నారుయిర్+ఇతు= ఈ నాయాత్మ; పున్‌కణ్మై= దైవత్వమును; ఎయ్‌తు= పొంది; ఎన్‌కణ్ణన్+ఎన్ఱు= నాకు భవ్యుడైన శ్రీకృష్ణుడాయని; ఇరా+పకల్= రేబవళ్లు; పులమ్బి= ఘోషించి; అవన్‌కాట్కరై= ఆయన నివసించు కాట్కరను; ఏత్తుమై= స్తుతించుచున్నది.

వివ:– సర్వేశ్వరుని కపటవ్యాపారములు నాకిప్పుడు యధార్థములుగా తోచినందున వానిని నిషేధింపనైతిని. ఆయన నాయత్మలోని సారపదార్థ మంతయు ననుభవించి వేసినాడు, ఇప్పుడది నిస్సారమై గూడ వాని దివ్యత్వమునే యనుభవించు చున్నది.

7. కాట్కరై యేత్తు మతనుళ్ కణ్ణా వెన్నుమ్,
వేట్కై నోయ్ కూర నినైన్దు కరై న్దుకుమ్,
అట్కొళ్వా నొత్తె న్నుయిరుణ్డ మాయనాల్,
కోట్కుఱై పట్ట తెన్నారుయిర్ కోళుణ్డే

టీక:– ఆట్కొళ్వాన్+ఒత్తు= నాకైంకర్యము స్వీకరించువాని వలె (నాలో ప్రవేశించి); ఎన్+ఉయిర్= నాయాత్మను; ఉణ్ణ= అనుభవించిన; మాయనాల్= వంచకు దగువానిచే; కోళ్+ఉణ్డే= అపహరింపబడి; కోళ్‌కుఱైపట్టతు= కొంచెము మిగిలినట్లున్న; ఎన్నారుయిర్= నాయాత్మ; కాట్కరై= కాట్కరను; ఏత్తుమ్= స్తుతించును; అతనుళ్= అందుండి; కణ్ణా= నాకు భవ్యమైనవాడా; ఎన్నుమ్= అని పిలుచును; వేట్కై= అభినివేశ మను; నోయ్= వ్యాధి; కూర= పెరుగునట్లు; నినైన్దు= ధ్యానించి; కరైన్దు= శిథిలమై; ఉకుమ్= కరగును.

వివ:– నాచే సేవలు గొనువానివలె ముందు నాహృదయమున ప్రవేశించి తర్వాత నన్న భవించియు ననుభవించనివాని వలె నున్న సర్వేశ్వరుని స్తుతించి వానిని ధ్యానించినాయత్మ ద్రవించుచున్నది.

8. కోళుణ్డా నన్ఱి వన్దెన్నుయిర్ తానుణ్డాన్,
నాళునాళ్ వన్దె న్నైముత్తవు న్దానుణ్డాన్,
కాళనీర్ మేకత్తెన్ కాట్కరై యెన్నప్పఱ్కు,
ఆళన్ఱేపట్ట తెన్నారుయిర్ పట్టతే.

టీక:– కోళుణ్డాన్+అన్ఱి= నాయుపకారము స్వీకరింపకయే; వన్దు= వచ్చి; ఎన్+ఉయిర్= నాయాత్మను; తాన్= తాను; ఉణ్డాన్= అనుభవించెను; నాళుమ్+నాళ్= ప్రతి దినము; వన్దు= వచ్చి; ఎన్నై= నన్ను; ముత్తవుమ్= మొత్తముగా; తాన్= తాను; ఉనాన్= అనుభవించెను; కార్= నల్లని; నీర్= నీరు గల; మేకమ్= మేఘమువంటి; తెన్= అందమగు; కాట్కరై= కాట్కరలో నున్న; ఎన్+అప్పఱ్కు= నాస్వామికి; ఆళ్+పట్టతు+అన్ఱే= దాసుడను గూడ అయినాను; ఎనతు+ఉయిర్‌పట్టతు= నాయాత్మ పడిన బాధను (ఏమని చెప్పెదను?)

వివ:– సర్వేశ్వరుడు నిత్యముగా నన్ననుభవించుచున్నను తృప్తినందడు. పదే పదే నన్ననుభవించుచున్న వాని సౌశీల్యము నన్ను మిక్కిలి బాధించుచున్నది.

9. ఆరుయిర్ పట్ట తెనతుయిర్ పట్టతు,
పేరితళ్ తామరై క్కట్కనివాయతోర్,
కారెళిzల్ మేకత్తెన్ కాట్కరై కోయిల్‌కొళ్,
శీరెళిzల్ నాత్తడన్దోళ్ తెయ్‌వవారిక్కే

టీక:– పేర్+ఇతళ్z= పెద్ద రేకులు గల; తామరై= తామర పూవువంటి; కణ్= నేత్రములను; కని= స్నిగ్ధ మగు; వాయత్తు= అధరమునుగలవాడును; ఓర్= ఒక; కార్= నల్లని; ఎళిzల్= సౌందర్యముగల; మేకమ్= మేఘము వంటివాడును; తెన్= సుందరముగల; కాట్కరై= కాట్కరను; కోయిల్‌కొళ్= వాసస్థానముగాగలవాడును; శీర్+ఎళిzల్= వీర శ్రీని సౌందర్యమును గలవాడును; నాల్= నాలుగు; తడమ్= విశాలమగు; తోళ్= భుజములు గలవాడును; తెయ్‌వమ్= దేవతలకు; వారిక్కు= ఉత్పత్తిస్థాన మగు సముద్రమును బోలిన సర్వేశ్వరుని విషయమై; ఎనతు= నా; ఉయిర్= ఆత్మ; పట్టతు= పడుచున్న బాధను; ఆర్+ఉయిర్= ఎవరి యాత్మ; పట్టతు= పడుచున్నది?

వివ:– పద్మనేత్రుడును చతుర్భుజుడును నీలమేఘశ్యాముడును నగు సర్వేశ్వరుని కల్యాణగుణముల విషయముగా నేను పడుచున్న బాధను మరెవరును పడజాలరు.

10. వారిక్కొ ణ్డున్నై విళుzఙ్గువన్ కాణిలెన్ఱు,
ఆర్‌వుత్త వెన్నై యొళిzయ వెన్నిల్ మున్నమ్;
పారిత్తు, తానెన్నై ముత్తప్పరుకినాన్
కారొక్కుమ్ కాట్కరై యప్పన్ కడియనే

టీక:– ఉన్నై= నిన్ను; కాణిల్= చూచినచో; వారి+కొణ్డు= (సర్వకైంకర్యములను) ప్రోగు చేసుకిని; విళుzఙ్గువన్+ఎన్ఱు= కబళించి యనుభవించెదనని; ఆర్వు+ఉత్త= అభినివేశము గల; ఎన్నై+ఒళిzయ= నాకంటె

నధికమై; ఎన్నిల్‌మున్నమ్= నాకంటె ముందుగానే; పారిత్తు= ఆశించి; తాన్= తాను; ఎన్నై= నన్ను; కార్+ఒక్కుమ్= మేఘమువలె నుదారుడై; కాట్కరై+అప్పన్= తిరుక్కాట్కరలో నున్న స్వామి; కడియన్= మిక్కిలి త్వరగలిగియున్నాడు.

వివ:– సర్వేశ్వరుని చూచినపుడే వానికి సర్వవిధకైంకర్యములు చేయవలె నని యాశించుచున్న నాకంటె నెక్కుడుగా సర్వేశ్వరుడు నన్ననుభవింప నాశించు చున్నాడు. ఇది నాభాగ్యముగాక మరేమి?

11. కడియనాయ్ క్కఞ్జనై క్కొన్ఱ పిరాన్ఱన్నై,
కొడి మతిళ్ తెన్‌కురుగూర్ చ్చడకోపన్ శొల్,
వడివమై యాయిర త్తిప్పత్తినాల్, శన్మమ్
ముడి వెయ్‌తి నాశఙ్కణ్డీర్‌క ళెజ్ఞానలే.

టీక:– కడియనాయ్= కోపము గలవాడై; కఞ్జనై= కంసుని; కొన్ఱ= చంపిన; పిరన్‌తన్నై= కృష్ణునివిషయముగా; కొడి= ధ్వజము గల; మతిళ్= ప్రాకారముతో; తెన్= అందమగు; కురుకూర్= కురుకాపతి; శడకోపన్= నామ్మాళ్వారులు; శొల్= సాధించిన; వడివమై= అంద మైన; ఆయిరత్తు= వెయ్యిలో; ఇప్పత్తినాల్= ఈ పదిచేత; ఎమ్‌శన్మమ్= మాజన్మము; ముడివు+ఎయ్‌తు= ముగింపుపొంది; (నశించి) నాశమ్+కణ్డీర్‌కళ్= నశించును సుడీ.

వివ:– క్రుద్ధుడై కంసుని చంపిన శ్రీకృష్ణుని విషయముగా నమ్మాళ్వారులు ప్రసాదించిన వేయిలోని యీపదిపాశురములను నభ్యసించువారికి జన్మతో పాటు తత్కారణ మగు సంసారము కూడ నశించును.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

ఎజ్ఞానలకమ్‌కళిzవాయ్

అవ:– సర్వేశ్వరుని ప్రత్యక్షముగా సేవింప నాశించి ఆళ్వారులు పక్షులను వానివద్దకు దూతగా పంపుచున్నారు:–

1. ఎజ్ఞానలక ఙ్కళిzవా యిరైతేర్ న్దిఙ్గిని తమరుమ్,
శెఙ్గాల మడనారాయ్ తిరుమూళిzక్కళ త్తుఱైయుమ్,
కొఙ్గార్ పూన్దుళాzయ్‌ముడి యెఙ్గుడక్కూత్తర్ క్కెన్‌తూతాయ్,
నుఙ్గార్‌క ళెన్‌తలై మేల్ కెళుzమీరో నుమరోడే.

టీక:– ఎమ్= మన; కానలకమ్= సముద్రప్రాంతవనములందలి; కళిzవాయ్= ఉప్పుకాలువలో; ఇరై= ఎరను; తేర్న్దు= వెదకికొని; ఇఙ్గు= ఇచట; ఇనితు= సుఖముగా; అమరుమ్= ఉన్న; శెమ్‌కాల= ఎర్రనిపాదములు గల; మడమ్= భవ్యమైన; నారాయ్= సారసపక్షీ; తిరుమూళిzక్కళత్తు= తిరుమూళిzక్కళ మను దివ్యదేశములో; ఉఱైయుమ్= నివసించువాడును; కొఙ్గు+ఆర్= తేనె గల; పూ= సుందర మగు; తుళాzయ్= తులసిమాలను; ముడి= కిరీటమున గలవాడును; ఎమ్‌కుడమ్+ కూత్తఙ్కు= కుంభనృత్యము చేసిన మనస్వామికి; ఎన్ తూతాయ్= నాదూతయై= (వెళ్ళి); నుమర్+ఒడే= నీబంధువులతో గూడ; నుమ్‌కాల్‌కళ్= మీసాదములను; ఎన్‌తలై మేల్= నాశిరస్సుమీద; కెళుzమీర్= ఉంచండి.

వివ:– ఓ సారసపక్షీ! తిరుమూళిzక్కళమున వేంచేసియున్న శ్రియః పతివద్దకు వెళ్ళి నాబాధను చెప్పివచ్చి దానికి ప్రత్యుపకారముగా నీపాదములను నాశిరస్సుమీద నుంచుము.

2. నుమరోడుమ్ పిరియాతే నీరుమ్ నుమ్‌శేవలుమాయ్
అమర్ కాతల్ కురుకినఙ్గా ళణి మూళిzక్కళత్తుఱైయుమ్,

ఎమరాలుమ్ పళిzప్పు ణ్డిజ్జెన్తమ్మా లిళిzప్పుణ్డు,
తమరోడు ఝ్గుఱైవార్క్కు త్తక్కిలమే కేళీరే.

టీక:– నుమరోడుమ్= మీబంధువులను; పిరియాతే= ఎడబాయక; నీరుమ్= మీరును; నుమ్శేవలుమ్+ఆయ్= మీమగపక్షియు; అమర్= నిరంతర మగు; కాతల్= ప్రీతి గల; కురుకు+ఇనజ్గాళ్= నీరుకోడులారా!; ఎమరాలుమ్= మాబంధువుల చేతను; పళిzప్పు+ఉణ్డు= అపవాదము పొందియు; అణి= అంద మగు; మూళిz+కళత్తు= తిరుమూళిzక్కళమున; ఉఱైయుమ్= నివసించు; తమ్మాల్= తమచేత; ఇళిzప్పుణ్డు= ఉపేక్షింపబడియు; ఇఝ్గు= ఇచ్చట నున్నందున; ఎన్= ఏమి లాభము; అఝ్గు= అచ్చట; తమ రోడు= తమభక్తులతో కూడ; ఉఱైవార్క్కు= సంశ్లేషించి యుండువారికి; తక్కిలమే= (మేము) తగినవారము కాము; కేళీర్కళ్= (అని) అడుగుడు.

వివ:– ఓ నీరుకోడులారా! సర్వేశ్వరుడు నన్ను వదలి వెళ్ళిపోయెను. వాని నాశించినందుకు మావారందరు నన్ను నిందించుచున్నారు. ఇక నేనిచ్చట నుండుట మంచిది గాదు. కాన మీరు వానివద్ద కేగి మీగోష్ఠి కీమె యోగ్యురాలు కాదా యని అడుగుడు.

3. తక్కిలమే కేళీర్కళ్ తడమ్బునల్వా యిఱైతేరుమ్,
కొక్కినజ్గాళ్! కురుకిజ్గాళ్! కుళిర్ మూళిzక్కళత్తుఱైయుమ్;
శెక్కమల త్తలర్పోలుమ్ కణ్కైకాల్ శెఙ్గనివాయ్
అక్కమల త్తిలైపోలుమ్ తిరుమేనియడికళుక్కే.

టీక:– తడమ్= తటాకమునందలి; పునల్వాయ్= జలమున; ఇఱై= ఎరను; తేడుమ్= వెదకుచున్న; కొక్కినజ్గాళ్= కొంగలారా; కురుకినజ్గాళ్= నీరుకోడులారా!; కుళిర్= చల్లని; మూళిz+కళత్తు= తిరుమూళిక్కళమున; ఉఱైయుమ్= నివసించు; శెమ్+కమలత్తు= ఎఱ్రతామర యొక్క; అలర్పోలుమ్= పూవువంటి; కణ్= నేత్రములు; శెమ్= ఎఱ్ఱని; కని= పండుమంటి; వాయ్= అధరము; అక్కమలత్తు= ఆతామరయొక్క; ఇలైపోలుమ్= ఆకులవలె నున్న; తిరుమేను= దివ్యవిగ్రహము (వీనిని గల);

అడికళుక్కు= స్వామి యగు శ్రియఃపతికి; తక్కిలమే= తగినవారము కామాయని; కేళీర్కళ్= అడుగుడు.

వివ:– ఓ కొంగపక్షులారా! మీరు తిరుమూళిక్కళమున వేంచేసియున్న శ్రియఃపతివద్ద కేగి స్వామీ! ఈమెకు నీవేల సేవ సాదింపవు? నీ దివ్యావయవ సౌందర్యము సేవించుట కీమెకు యోగ్యత లేదాయే అని యొక మాట అడుగుడు.

4. తిరుమేని యడికళుక్కు త్తీవినైయేన్ విడుతూతాయ్
తిరుమూళిzక్కళ మెన్నుమ్ శెళుzనకర్ వా యణి ముకిల్ కాళ్!
తిరుమేని యవర్క్కరుళీ రెన్టక్కాల్, ఉమ్మైత్తన్
తిరుమేని యొళియకత్తి త్తెళివిశుమ్బు కడియుమే

టీక:– అణి= అంద మైన; ముకిల్కాళ్= మేఘములారా; తిరుమూళిzక్కళమ్+ ఎన్నుమ్= తిరుమూళిక్కళ మను పేరు గల; శెళుzనకర్వాయ్= సుందర దివ్యదేశవాసియై; తిరుమేని= దివ్యవిగ్రహము దర్శింపచేసి; అడికళుక్కు= లోకులను వశీకరించుకొన్న శ్రియఃపతికి; తీవినైయేన్= చెడ్డ పాపముగల నాచేత; విడు= విడువ (పంప) బడిన; తూతాయ్= దూతలై వెళ్ళి; తిరుమేని= (నీ) శరీరమును; అవర్క్కు= ఆయాళ్వారులకు; అరుళుమ్= ఇమ్ము; ఎన్టక్కాల్= అని పల్కినచో; ఉమ్మై= మిమ్ము; తన్తిరుమేని= మీశరీరము లందలి; ఒళి= కాంతిని; అకత్తి= పోగొట్టి; తెళివిళుమ్బు= నిర్మలాకాశమునుండి; కడియుమే= వెళ్ళగొట్టునా?

వివ:– ఓ మేఘములారా! మీరు తిరుమూళిక్కళమున వేంచేసియున్న స్వామివద్ద కేగి “ఆళ్వారులను నీదివ్యదేహముతో సంశ్లేషించున ట్లనుగ్రహింపుము” అని పలుకుడు. ఇంతమాత్రము చెప్పినందున ఆతడు మీ దేహకాంతిని పోగొట్టి మిమ్మాకాశమునుండి వెళ్ళగొట్టడు.

5. తెళివిశుమ్బు కడితోడి త్తీవళైత్తు మిన్నిలకుమ్,
ఒళిముకిల్కాళ్ తిరుమూళిzక్కళత్తుఱైయు మొణ్శుదర్క్కు,

తెళివిశుమ్బు తిరునాడా త్తీవినైయేన్ మనత్తుఱైయుమ్
తుళివార్కళ్ కుళzలార్ క్కేన్ తూతురైత్తల్ శెప్పుమినే

టీక:– తెళివిశుమ్బు= నిర్మలాకాశమున; కడితు= శీఘ్రముగా; ఓడి= తిరిగి; తీవళైత్తు= అగ్ని చక్రమువలె; మిన్ఇలకుమ్= మెరపులచే ప్రకాశించుచున్న; ఒళిముకిల్కాళ్= సుందర మేఘములారా; తిరుమూళిక్కళత్తు= తిరుమూళిక్కళమున; ఉఱైయుమ్= నివసించు; ఒణ్= సుందర మగు; శుడర్క్కు= కాంతి గలవాడును; తెళివిశుమ్బు= నిర్మలాకాశ మగు పరమపదమును; తిరునాడా= విభూతిగా గలవాడును; తీవినైయేన్= పాపి నైన నాయొక్క; మనత్తు= మనస్సున; ఉఱైయుమ్= నివసించు; తుళి= బిందువులు; వాన్= ప్రవహించు; కడి= తేనెగల; కుళ(జ)లార్క్కు= శిఖాబంధము గల శ్రియఃపతికి; ఎన్= నా; తూతు+ఉరైత్తల్= దూతవాక్యమును; శెప్పు మిన్కళ్= చెప్పుడు.

వివ:– ఓ మేఘములారా! మీ రేమియు సందేహింపవలదు, వాడు నాహృదయమున మిక్కిలి యాసక్తితో చేరి నివసించువాడు కాన మీమాట తప్పక యంగీకరించి నావద్దకు వచ్చును. కాన వెళ్ళి నామాట నాతనివద్ద విన్నవింపుడు.

6. తూతురైత్తల్ శెప్పుమిన్కళ్ తూమొళిzవాయ్ వణ్డినఙ్గాళ్,
పోతిరైత్తు మితు నుకరుమ్ పొళిzల్ మూళిzక్కళత్తుఱైయుమ్,
మాతరైత్తమ్మార్వకత్తే వైత్తార్ క్కేన్వాయ్ మాత్తమ్,
తూతురైత్తల్ శప్పుతిరేల్ శుడర్వళైయుమ్ కలైయుమే

టీక:– తూ= మధుర మగు; మొళిz= మాటలను; వాయ్= ముఖమునందు గల; వణ్డు+ఇనఙ్గాళ్= తుమ్మెద గుంపులారా!; పోతు= పుష్పములందు; ఇరైత్తు= శబ్దించుచు; మతు= మకరందమును; కరుమ్= పానముచేయదగిన; మూళిzక్కళత్తు= మూళిక్కళమున; ఉఱైయుమ్= నివసించు వాడును; మాతరై= శ్రీదేవిని; తన్= తన; మార్వకత్తే= వక్షఃస్థలముననే; వైత్తార్క్కు= ఉంచుకొనువాడునునగు శ్రియఃపతికి;

ఎన్వాయ్మాత్తమ్= నాపాశురమైన; తూతు రైత్తల్= దూతవాక్యమును; శెప్పుతిరేల్= చెప్పినచో; శుడర్= ఉజ్జ్వల మైన; వళైయుమ్= (జారిన) కంకణములను; కలైయుమ్= వస్త్రములనుగూర్చి; శెప్పుమిన్గళ్= చెప్పుడు.

వివ:– ఓ తుమ్మెదలారా! తిరుమూళిక్కళమున లక్ష్మీదేవితో గూడి వేంచేసియున్న శ్రియఃపతికి "నీవిరహముచేత నాళ్వారులకు కంకణములును వస్త్రములును జారిపోయినవి" అని చెప్పుడు.

7. శుడర్ వళైయుమ్ కలైయుమ్ కొణ్డరువినైయేన్ తోళ్తుఱన్ద
పడర్ పుకళాzన్ తిరుమూళిzక్కళత్తుఱైయుమ్ పఙ్గయక్కణ్,
శుడర్ పవళవాయనై క్కణ్డీరునాళోర్ తూయ్మాత్తమ్,
పడర్పోళిzల్ వాయ్క్కురుకినఙ్గాళ్ ఎనకొన్టు వణియారే.

టీక:– పడర్= విశాల మగు; పొళిzల్వాయ్= తోటలో తిరుగుచున్న; కురుకినఙ్గాళ్= నీరుకోడులారా!; శుడర్= ఉజ్జ్వల మగు; వళైయుమ్= కంకణములను; కలైయుమ్= వస్త్రమును; కొణ్డు= అపహరించి; అరువినైయేన్= క్రూరపాపము గల నాయొక్క; తోళ్= భుజములతో; తురన్ద= విశ్లేషించినవాడును; పడర్= అంతట వ్యాపించిన; పుకళాzన్= కీర్తిగలవాడును; తిరుమూళిzక్కళిత్తు= తిరుమూళిక్కళమున; ఉఱైయుమ్= నివసించు; పఙ్గయమ్+కణ్ణన్= పద్మనేత్రుడును; శుడర్= ఉజ్జ్వల మగు; పవళమ్= పగడమువంటి; వాయనై= అధరముగలవాడును నగు స్వామిని; కణ్డు= చూచి; ఎనక్కు= నానిమిత్తమై; ఒరునాళ్= ఒకనాడు; ఓర్= విలక్షణమై; తూయ్= మధురమగు; ఒన్టుమాత్తమ్= ఒకమాటను; పణియార్= పలుకుడు.

వివ:– ఓ నీరుకోడులారా! తనకభిమత మగు నా కంకణవస్త్రా దుల నపహరించి నన్ను వదలిపోయి తిరుమూళిక్కళమున నివసించియున్న సుందరాంగుని చూచి "ఆ బేల నిట్లు చేయవచ్చునా" అని ఒక మాట నన్ను గూర్చి అడుగుడు.

8. ఎనక్కొన్టు పణియీర్క ళిరుమ్పొళిzల్ వాయిరై తేర్న్దు,
మనక్కిన్బమ్ పడమేవుమ్ పణ్డినఙ్గాళ్ తుమ్బికాళ్,
కనక్కొళ్ తిణ్ మతిళ్ పుడైశూళ్zక్కళత్తుఱైయుమ్
పునక్కొళ్ కాయా మేని ప్పూన్దుళాzయ్ ముడియార్క్కే

టీక:– ఇరుమ్= విశాల మగు; పొళిzల్ వాయ్= తోటలందు; ఇరై= ఎరను; తేరన్దు= వెదకికొని; మనక్కు= మనస్సుకు; ఇన్బమ్పడ= సుఖము కలుగునట్లు; మేవుమ్= సంశ్లేషించుచున్న; వణ్డినఙ్గాళ్= తుమ్మెదలారా!; తుమ్బికాళ్= ఓ చిన్నతుమ్మెదలారా; కనక్కొళ్= దట్టమై; తిణ్= దృఢమైన; మతిళ్= ప్రాకారములతో; పుడై= చుట్టును; శూళ్z= చుట్టబడిన; తిరుమూళిక్కళత్తు= తిరుమూళిక్కళమున; ఉఱైయుమ్= నిత్యనివాసము చేయువాడును; పునక్కొళ్= స్వస్థానమున నున్న; కాయా= రెల్లుపూవు వంటి; మేని= తిరుమేను గలవాడును!; పూమ్+తుళాzయ్= అంద మగు తులసీమాలను; ముడియార్క్కు= కిరీటమందు గలవాడును నగు సర్వేశ్వరునకు; ఎనక్కు= నానిమిత్తమై; ఒన్టు= ఒక మాట; పణియీర్కళ్= పలుకుడు.

వివ:– ఓ తుమ్మెదలారా! దట్టమగు ప్రాకారములు గల తిరుమూళిక్కళిమున వేంచేసి యున్న సర్వేశ్వరుని వద్దకు పోయి నేనిట్లు బాధపడుచున్నా నని నానిమిత్తమై ఒక మాట చెప్పుడు.

9. పూన్దుళాzయ్ ముడియార్క్కు ప్పొన్నాళిzక్కైయార్క్కు
ఏన్దు నీరిళమ్ కురుకే తిరుమూళిzక్కళత్తార్క్కు,
ఏన్దు పూణ్ములై పయన్దె న్నిణైమలర్ కణ్ణీర్ తతుమ్బ,
త్తాన్తమ్మై క్కొణ్డకల్తల్ తకవ న్టెన్టు రై యీరే.

టీక:– ఏన్దు= (నిన్ను) ధరించుచున్న; నీర్= నీటిలోనున్న; ఇళమ్= చిన్న; కురుకే= నీరుకోడీ; పూ= అందమైన; తుళాzయ్= తులసీమాలచే అలంకరింపబడిన; ముడియార్క్కు= కిరీటము గలవాడును; పొన్= అంద మైన; ఆళిz= చక్రాయుధమును; కైయార్క్కు= శ్రీహస్తమున గలవాడును అగు; తిరుమూళిzక్కళత్తార్క్కు= తిరుమూళిక్కళ

వాసి సర్వేశ్వరునకు; పూణ్= ఆభరణములను; ఏన్దు= ధరించుచున్న; ములై= స్తనములు; పయన్దు= వివర్ణమై; ఇణై= జత గలసిన; మలర్= రెండుపూవులవంటి; ఎన్కణ్= నానేత్రములందు; నీర్= కన్నీరు; తతుమ్బ= నిండునట్లు; తామ్= తాము; తమ్మై+కొణ్డు= తమవిగ్రహమును; అకల్తల్= తీసుకొని పోవుట; తకవు= (దయకు) తగినది; అన్టు= కాదు; ఎన్టు= అని; ఉరైయీర్= చెప్పుడు.

వివ:– ఓనీరుకోడీ, నీవు తిరుమూళిక్కళమున నున్న శ్రియఃపతివద్దకు వెళ్ళి "నాయవయవములు నీ దుఃఖమున వివర్ణమై విశీర్ణ మగుచున్నవి. నన్నిట్లు వియోగవ్యథాభారమునకు గురి చేయుట నీకుచితము కాదు. ఇట్లు చేసినచో నిర్దయుడ వను పేరు నీకు ప్రపంచమున వ్యాపించును" అని పల్కుము.

విశే:– ఇట శ్రీరామచంద్రుని గూర్చిన దశరథవిలాపఘట్టము లోని యీశ్లోక ముదాహరాణీయము:–

శ్లో॥ ఆతో ను కిం దుఃఖతరం సోఽహ మిక్ష్వాకునందనమ్,
ఇమామవస్థామాపన్నో నేహ పశ్యామి రాఘవమ్
– శ్రీమద్రామాయణము

"ఇంతకంటె దుఃఖకరవిషయ మేముండును? అవసాన కాలమున గూడ శ్రీరామచంద్రుని గాంచనైతిని గదా! అయ్యో, నేనెంత పాపిని"

తన కోడలు సావిత్రియొక్క పాతివ్రత్యమహత్తుచే దృష్టి సంపాదించుకొన్న ద్యుమత్సేనుడు ఏకపుత్రుడగు సత్యవంతుడు తన సమీపమున లేకుండుటకు శోకించిన యీపద్యరత్నము గూడ నీసందర్భమున నుదాహరణీయము:–

ప॥ కన్నులు వచ్చి ఎల్లెడెలఁ గన్గొని వృద్ధనరేంద్రుఁడాత్మకుం
గన్నులువోలె నైన తన గాదిలిపుత్రుఁడు కాననంబులో
నెన్నడు లేని యింతతడ వేటికిఁ జిక్కెనొ యంచు నార్తుడై
కన్నులు లేనియట్లొకడు కానక యేడ్చె సతీసమేతుడై
– ఆంధ్రమహాభారతము

10. తకవన్టె న్టురైయిార్కళ్ తడమ్బునల్ వాయిరైతేర్న్దు,
మిక విన్బమ్పడ మేవుమ్ మెన్నడైయ వన్నజ్గాళ్,
మికమేని మెలివెయ్తి మేకలై యు మీడళిzన్దు, ఎన్
అకమేని యొళిzయామే తిరుమూళిzక్కళత్తార్క్కే,

టీక:– తడమ్= విశాలమగు; పునల్వాయ్= జలముమీద; ఇరై= ఆహారము; తేర్న్దు= వెదకుచు; మిక= మిగుల; ఇన్బమ్= సుఖము; పడి= కలుగునట్లు; మేవుమ్= అమరియున్న; మెల్నడైయ= మందగమనముగల; అన్నజ్గాళ్= అంచలారా; మేని= శరీరము; మిక= మిక్కిలి; మెలివు+ఎయ్తి= కృశించి; మేకలైయుమ్= మొలనూలును; ఈడళిzన్దు= జారిపోయి; ఎన్అకమ్+మేని= నాఆత్మస్వరూపము; ఒళిzయామే= నశించుటకు ముందే; తిరుమూళిzక్కళత్తాన్క్కు= తిరుమూలిక్కళమును వేంచేసియున్న స్వామికి; తకవు+అన్టు+ఎన్టు= (ఇది) యుక్తము కాదని; ఉరైయిార్= చెప్పుడు.

వివ:– ఓ హంసలారా! నాశరీరము మిగుల కృశించి నాయాభరణము లన్నియు జారిపోయినవి. ఇక నాప్రాణము పోవుటకు ముందయినను మీరు వెళ్ళి తిరుమూళిక్కళమున వేంచేసియున్న స్వామికి “ఈ ముగుదను ఇట్లు బాధపెట్టుట నీకు యుక్తము కాద” ని చెప్పుడు.

11. ఒళిzవిన్టి త్తిరుమూళిzక్కళ త్తుఱై యుమొణ్ శుడరై,
ఒళిzవిల్లా వణి మళzలై క్కిళిమొళిzయా ళలత్తియ శౌల్,
వళుzవిల్లా వణ్కురుగూర్ చ్చడగోపన్ వాయ్ న్దురైత్త,
ఆళిzవిల్లా వాయిర త్తిప్పత్తుమ్ నోయఱుక్కుమే.

టీక:– ఒళిzవు+ఇన్టి= విశ్లేషము లేకుండ; (నిరంతరముగ) తిరుమూళిzక్కళత్తు= తిరుమూళిక్కళమున; ఉఱైయుమ్= నివసించు; ఒణ్శుడరై= అందమైన తేజస్సు గల శ్రియఃపతివిషయముగా; ఒళిzవు+ఇల్లా= (వానిని) విశ్లేషించని; అణి= సుందరమగు; మళzలై= ముగ్ధవాక్కులు గల; కిళి= చిలుకయొక్క; మొళిzయాళ్= మాటలవంటి మాటలు గల ఆళ్వారునాయకి; అలత్తియ= విశ్లేషదుఃఖముచే పల్కిన;

శౌల్= శ్రీసూక్తులను; వళిzవు+ఇల్లా= న్యూనత లేనివాడై; వణ్= అంద మగు; కురుకూర్= కురుకాపురికి, స్వామి యగు; శడగోపన్= శఠకోపుని; వాయ్న్దు= (భావ బంధముతో) సమీపించి; ఉరైత్త= సాధించినవై; అళిzవు+ఇల్లా= (అభ్యసించినవారిని) వదలనివై; ఆయిరత్తు= వేయిలోని; ఇప్పత్తు= ఈపదియు; నోయ్= (భగవద్విశ్లేష మను) వ్యాధిని; అఱుక్కుమ్= పోగొట్టును.

వివ:– తిరుమూళిక్కళమున వేంచేసియున్న సర్వేశ్వరుని విషయముగా విరహార్తితో పాటలు కట్టి బాలశుకివలె మధురమగు కవితను తన స్వామికర్పించిన ఆళ్వారునాయకి సాధించిన శ్రీసూక్తులను ప్రతిపాదించెడి యీపదిపాశురముల నభ్యసించువారు భగవద్వియోగము నందరు.

విశే:– నాయ్చ్చియార్ తిరుమొళిలోని తనియన్ ఈ పాశురము దీని భావము గూడ ఈ సందర్భమున స్ఫురణకురాక తప్పదు గదా:–

పా. కోలచ్చురిశజ్గై మాయన్ శెవ్వాయిన్ కుణమ్ వినవుమ్,
శీలత్తినళ్, తెన్ తిరుమల్లి నాడి శెళుజ్గుళzల్మేల్,
మాలైత్తొడై తెన్నరజ్గరు క్కీయుమ్ మతిప్పుడైయ
శోలైక్కిళి, అవళ్ తూయ నఱ్పాతమ్తుణై నమక్కే.

చెవికింపైన ధ్వనినిచ్చు పాంచజన్యము దాల్చినట్టి స్వామివారి దివ్యమంగళ విగ్రహవిశిష్ట సంపద గల్గినది గోదాదేవి. తన పెన్నెఱివేణిని ధరించిన పుష్పమాలికలను శ్రీరంగ నాథున కర్పింప దగిన ఘనత గల ద్రావిడ వేదవాటికలో సంచరించుచుండు బాలశుకవాణి ఆమె. పవిత్రము, భోగ్యము అగు నాతల్లి శ్రీచరణ రేణువే యెల్లప్పుడును మనకు శరణము సుడీ!

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

అఱుక్కుమ్వినైయాయిన

అవ:– తిరునావాయి యను దివ్య దేశమున నివసించు శ్రియఃపతిని ఎప్పుడు సేవించి కైంకర్యము చేయుదునా యని త్వరపడుచున్నారు ఆళ్వారులు:–

1. అఱుక్కుమ్ వినై యాయిన వాకత్తవనై,
నిఱుత్తు మ్మనత్తొన్షియ శిన్దైయినార్క్కు,
వెఱిక్కుమ్ మలర్ చ్చోలైకళ్ శూళ్z తిరునావాయ్,
కుఱుక్కుమ్ వకై యుణ్డుకొలో కొడియేఱ్కే.

టీక:– అకత్తు= హృదయమున; అవనై= ఆసర్వేశ్వరుని; నిఱుత్తుమ్= నిలుపుకొనవలె నను; మనత్తు= అధ్యవ సాయమున; ఒన్షియ= ఉద్యోగించిన; శిన్దైయినార్క్కు= మనోరథముగలవారియొక్క; వినై+ఆయిన= పాపములన్నింటిని; అఱుక్కుమ్= పోగొట్టునదియు; వెఱి= పరిమళముగల; తణ్= చల్లని; మలర్= పూవులుగల; శోలైకళ్= తోపులతో; శూళ్z= చుట్టబడినదియునగు; తిరునావాయ్= తిరునావాయ్ అను దివ్య దేశమును; కొడియేఱ్కు= పాపముగల నాకు; కుఱుక్కుమ్వకై= పొందుట కుపాయము; ఉణ్డు కొలో= కలదా?

వివ:– తిరునావాయియను దివ్యదేశము సర్వేశ్వరుని హృదయమందుంచు కొన్నవారికి భగవత్ప్రాప్తి విరోధులనన్నిటిని పోగొట్టును. దానిని పొందుటకు నా కుపాయమేమైన నున్నదా?

విశే:– భగవత్ప్రాప్తి విరోధులను పోగొట్టుమందు కేశవుడను వైద్యుడొకడేయని ఆవైద్యుని చూడగనే మేరుమందర సదృశమగు పాపరాశికూడ పటాపంచలయి పోవునని యీ శ్లోకమున పేర్కొనబడినది:–

శ్లో॥ మేరుమందరమాత్రోఽపి రాశిః పాపస్య కర్మణః
కేశవం వైద్యమాసాద్య దుర్వ్యాధిరివ నశ్యతి.

2. కొడియే రిడైక్కో కనక త్తవళ్ కేళ్వన్,
వడివేల్ తడఙ్గణ్ మడప్పిన్నై మణాళన్,
నెడియాను ఱైచ్చోలైకళ్ శూళ్z తిరునావాయ్,
అడియే నణుక ప్పెఱునాళ్ యవైకొలో.

టీక:– కొడి= తీగవలె; ఏర్= సుందరమగు; ఇడై= నడుముగలదై; కోకనకత్తు+అవళ్= కమలవాసివి లక్ష్మికి; కేళ్వన్= వల్లభుడును; వడి= వాడి(పదను) గల; వేల్= ఆయుధమువంటి; తడమ్= విశాలమగు; కణ్= నేత్రములను; మడమ్= ఆత్మగుణములనుగల; పిన్నై= నప్పిన్న పిరాట్టి (స్వామిని)కి; మణాళన్= వల్లభుడును; నెడియాన్= అపరిచ్ఛిన్న మహిమగలవాడును నగు సర్వేశ్వరుడు; ఉఱై= వసించుచున్న; శోలైకళ్= తోపులతో; శూళ్z= చుట్టబడిన; తిరునావాయ్= తిరునావాయిని; అడియేన్= దాసుడనగునేను; అణుక+పెఱుమ్= పొందదగిన; నాళ్= దినములు; యవైకొలో= ఏవోగదా!

వివ:– తీగెవంటి నడుముగల కమలవాసిని లక్ష్మీదేవికిని, నప్పిన్న పిరాట్టికిని వల్లభుడైన అపరిచ్ఛిన్న ప్రభావుడగు శ్రియఃపతి నిత్యనివాసము చేయుచున్న తిరునావాయిని నేనెపుడు పొందగలనో!

3. యవైకొ లణుకప్పెఱు నాళె న్ఱెప్పోతుమ్,
కవైయిల్ మన మిన్షి క్కణ్ణీర్కళ్ కలుళుzవన్,
నవైయిల్ తిరునారణన్ శేర్ తిరునావాయ్,
అవైయుళ్ పుకలావతోర్నా ళఱియేనే.

టీక:– అణుక+పెఱునాళ్= (తిరునావాయిని) పొందదగిన దినములు; యవైకొల్= ఏవో; ఎన్ఱు= అని; ఎప్పోతుమ్= ఎప్పుడును; కవైయిల్= మరొక

విషయమున; మనమ్+ఇన్ఱి= మనస్సు లేనివాడనై; కణ్ణీర్‌కళ్= బాష్పములు; కలుళుzవన్= ప్రవహించునట్లుండెదను; నవై+ఇల్= దోషములేని; తిరునారణన్= శ్రీమన్నారాయణుడు; శేర్= వసించుచున్న; తిరునావాయ్= తిరునావాయిలోని; అవైయుళ్= ఆగోష్ఠిలో; పుకల్+ఆవతు= ప్రవేశించుటకు; ఒరునాళ్= ఒక దినముగూడ; అఱియేన్= ఎరుగలేకున్నాను.

వివ:– ఏకాగ్రచిత్తుడనై కన్నీరు ప్రవహింపజేయుచు దుఃఖించుచున్న నేను శ్రీమన్నారాయణునకు నిత్యనివాసమైయున్న తిరునావాయిలోని శ్రీ వైష్ణవగోష్ఠిలో నెప్పుడు చేరుదునోగదా!

4. నాళేలఱియే నెనక్కుళ్ళన నానుమ్
మీళావడిమైప్పణి శెయ్య ప్పుకున్దేన్,
నీళార్‌మలర్ చ్చోలైకళ్ శూళ్z తిరునావాయ్,
వాళేయ్ తడఙ్గణ్ మడప్పిన్నై మణాళా.

టీక:– నీళ్= పొడవై; ఆర్= చుట్టును వ్యాపించి; మలర్= పూవులుగల; శోలైకళ్= తోపులతో; శూళ్z= చుట్టబడిన; తిరునావాయ్= తిరునావాయిలోనున్న; వాళ్+ఏయ్= మత్స్యములనుబోలిన; తడమ్= విశాల మగు; కణ్= కన్నులను; మడమ్= గుణపూ ర్తియుగల; పిన్నై= నప్పిన్న పిరాట్టికి; మణాళా= వల్లభుడవగు స్వామీ!; నానుమ్= నేనును; మీళా= ఎడతెగక; ఆడిమై+పణి= దాస్యకృత్యము; శెయ్య= చేయుటకు; పుకున్దేన్= పూనితిని; (అందుకై) ఎనక్కు= నాకు; ఉళ్ళన= ఏర్పడియున్న; నాళ్= దినములు; అఱియేన్= ఎరుగను.

వివ:– సర్వేశ్వరునకు సర్వకైంకర్యములు చేయుటకు సిద్ధమైయున్న నేను నప్పిన్న పిరాట్టి (నీళాదేవి) తో వేంచేసి యున్నట్టి యా స్వామి కెప్పుడు కైంకర్యము చేయుదునోగదా!

5. మణాళన్ మలర్ మఙ్గైక్కుమ్మణ్ మడన్దైక్కుమ్,
కణ్ణాళ నులకత్తుయిర్ తేవర్‌క ట్కెల్లామ్,
విణ్ణాళన్ విరుమ్బి యుఱైయుమ్ తిరునావాయ్,
కణ్ణార క్కళిక్కిన్ఱ దిఙ్గెన్ఱుకొల్ కణ్డే.

టీక:– మలర్ మఙ్గైక్కుమ్= కమలవాసిని లక్ష్మికిని; మణ్ మడన్దైక్కుమ్= భూదేవికిని; మణాళన్= ప్రియుడును; ఉలకత్తు= లోకమందలి; ఉయిర్= ప్రాణులకును; తేవర్‌కట్కెల్లామ్= దేవతలందరికిని; కణ్ణాళన్= నిర్వాహకుడును; విణ్ణాళన్= శ్రీవైకుంఠ నాథుడును నగుస్వామి; విరుమ్బి= ఆశించి; ఉఱైయుమ్= నిత్యనివాసముచేయు; తిరునావాయ్= తిరునావాయిని; కణ్ణార= కన్నులార; కణ్డు= సేవించి; ఇఙ్గు= ఇచ్చట; కళిక్కిన్ఱతు= ఆనందించుట; ఎన్ఱుకొల్= ఎప్పుడో.

వివ:– ఉభయ విభూతినాథుడై శ్రీదేవీపతియగు సర్వేశ్వరుడు వేంచేసియున్న తిరునావాయిని నేనెప్పుడు నేత్ర పర్వముగా సేవించి యానందింతునో గదా!

6. కణ్డే కళిzక్కిన్ఱ దిఙ్గెన్ఱుకొల్ కణ్గళ్,
తిణ్డేయునక్కా యొళిzన్దేన్ తురిశిన్ఱి,
వణ్డార్ మలర్ చ్చోలైకళ్ శూళ్z తిరునావాయ్,
కొణ్డే యుఱైకిన్ఱ వెఙ్గోవలర్కోవే.

టీక:– వణ్డు= తుమ్మెదలు; ఆర్= నిండిన; మలర్= పూవులు గల; శోలైకళ్= తోపులతో; శూళ్z= చుట్టబడిన; తిరునావాయ్= తిరునావాయిని; కొణ్డు= ఆదరించి; ఉఱైకిన్ఱ= వసించుచున్న; ఎమ్+కోవలర్‌కోవే= మాకును గోపకులకును స్వామీ; తురిశు+ఇన్ఱి= విషయాంతరసంబంధము లేక; ఉనక్కే= నీకే; తొణ్డాయ్+ఒళిన్దేన్= దాసుడనైతిని; కణ్గళ్= (నా) కన్నులు; ఇఙ్గు= ఇచ్చట; కణ్డే= సేవించి; కళిzక్కిన్ఱతు= సంతోషించుట; ఎన్ఱుకొల్= ఎప్పుడో కదా!

వివ:– తువ్వెుదల ఝుంకారములతో నిండిన తోపులు గల తిరునావాయిలో నివసించు స్వామీ! విషయాంతరములు వదలి నీకే దాసుడ నైనాను. నా నేత్రములు నిన్నెప్పుడు కన్నులార గాంచు భాగ్యము నందునో గదా!

7. కోవాకియ మావలియై విలజ్కొణ్డాయ్,
తేవాశురమ్ శెత్తవనే తిరుమాలే,
నావా యుఱైకిన్ఱ వెన్నారణనమ్బీ,
ఆవా వడియా వివనె వ్ఱరుళాయే.

టీక:– కో+ఆకియ= రాజై యున్న; మావలియై= మహాబలిని (యాచించి); నిలమ్= భూమిని= కొణ్డాయ్= స్వీకరించినవాడా; తేవాశురమ్= దేవాసురయుద్ధమున; శెత్తవనే= (శత్రువులను) చంపి; నావాయ్= తిరునావాయిలో; ఉఱైకిన్ఱాయ్= నివసించువాడా; ఎన్= నా స్వామియు; నారణన్= సర్వాంతర్యామియు; నమ్బీ= పూర్ణుడ వును అగు; తిరుమాలే= ఓ శ్రియఃపతీ; ఆ ఆ= అయ్యో,అయ్యో; ఇవన్= ఈయాళ్వారులు; ఆడియాన్ ఎన్ఱు= మనదాసుడు అని; అరుళాయ్= కృపచేయుము.

వివ:– మహాబలిని యాచించి భూమిని స్వీకరించినవాడా, దేవా సుర యుద్ధమున శత్రునిగ్రహము చేసినవాడా, తిరునావాయినగరమున నివసించుచున్న శ్రియఃపతీ, శ్రీమన్నారాయణా, అనన్యశరణ్యుడ నయిన నన్ను అనుగ్రహింపుము.

8. అరుళా తొళిzవా యరుళ్ శెయ్తు, అడియేనై
ప్పొరుళాక్కి యున్ పొన్నడిక్కీళ్z పుకవైప్పాయ్,
మరుళే యిన్ఱే యున్నె యెన్నెఞ్జ త్తిరుత్తుమ్,
తెరుళే తరు, తెన్ తిరునావా యెన్తేవే.

టీక:– అరుళాతు+ఒళిzవాయ్= నీవు కృప చేయకపోయి నను సరే; అరుళ్ శెయ్తు= కృప చేసి; అడియేనై= దాసుని; పొరుళ్+ఆక్కి= ఒక వస్తువుగా చేసి; ఉన్= నీ; పొన్= స్పృహణీయ మగు; అడి+కీళ్z= శ్రీపాదముల క్రింద; పుకవైప్పాయ్= ప్రవేశింపజేసి యుంచినను సరే; తెన్= సుందర మగు; తిరునావాయ్= అచటనున్న; ఎన్ తేవే= నాదేవా; మరుళ్+ఇన్ఱి= అజ్ఞానము లేక; ఉన్నై= నిన్ను; ఎన్నెఞ్జత్తు= నాహృదయమున; ఇరుత్తుమ్= ఉంచదగిన; తెరుళ్= జ్ఞానమునే; తరు= ఇమ్ము.

వివ:– తిరునావాయిలో వేంచేసియున్న స్వామీ! నీవు కృప చేసి నన్ను నీ శ్రీపాదమూలమున చేర్చుకొన్నను చేర్చు కొనకపోయినను రెండును నాకొకటే – నిన్నెల్లప్పుడును నా మనస్సులో చింతించునట్లు మాత్ర మనుగ్రహింపుము.

విశే:– ఇట కుల శేఖరాళ్వారుల యీసూ క్తిసుధ మననీయము:–

శ్లో॥ దివి వా భువి వా మమాஉస్తు వాసో
నరకే వా నరకాంతకప్రకామమ్!
అవధీరితశారదారవిందౌ
చరణౌ తే మరణేஉపి చింతయామి

– ముకుందమాల

దీని యనువాద మిది :–

ప. **పరగ భూలోకమే యైన స్వర్గ మైన**
నా నివాసము నిజముగా నరక మైన
దనుజమర్దన! నీదు పాదాంబుజములు
మరణకాలమునందును స్మరణ సేతు.

9. తేవర్ మునివర్ క్కెన్ఱు ఞ్జాణ్డ ఱ్కరియన్,
మూమర్ ముతల్వ నొరు మూవుల కాళి,
తేవన్ విరుమ్బి యుఱైయుమ్ తిరునావాయ్,
యావ రణుక ప్పెఱువా రిని యన్నో.

టీక:– తేవర్ మునివర్క్కు= దేవతలకును మునులకును; ఎన్డుమ్= ఎల్లప్పుడు; కాణ్డఱ్కు= సేవించుటకు; అరియన్= దుర్లభుడును; మూవర్= బ్రహ్మరుద్రేంద్రులు ముగ్గురకును; ముతల్వన్= కారణభూతుడును; ఒరు= అద్వితీయ మగు; మూ+ఉలకు= త్రిలోకములను; ఆళి= పరిపాలించువాడును అగు; తేవన్= దేవుడు సర్వేశ్వరుడు; విరుమ్బి= ఆశించి; ఉఱైయుమ్= వసించుచున్న; తిరునావాయ్= తిరునావాయిని; ఇని= ఇక మీద; అణుక+పెఱువార్= పొందదగినవారు; యావర్= ఎవరో?; అన్దో= అయ్యో!

వివ:– దేవతలకు బ్రహ్మర్షులకు దుర్లభుడును, బ్రహ్మరుదేంద్రులకు కారణభూతుడును త్రిలోకాధిపతియు దేవాధి దేవుడును నగు శ్రియఃపతి వేంచేసియున్న తిరువానాయిని నేను చేరలేకపోతిని. ఇక మీద నా దివ్య దేశము చేరి నివసింపదగిన భాగ్యవంతు లెవరో గదా!

విశే:– ఇట నీపాశురార్థము ప్రసంగోచితము:-

పా. వేతనై వెణ్ పురి నూలనై విణ్ణోర్ పరవ నిన్ఱ
నాతనై ఞాలమ్ విళఙ్గు మనాతనై;
పాతనై ప్పాఱ్కడల్ పామ్బణై మేల్ పళ్ళికొణ్డరుళుమ్
శీతనై యే తొఴుzవార్, విణ్ణుళారిలుమ్ శీరియరే.

– తిరువిరుత్తము

వేదప్రతిపాద్యుడును, స్వచ్ఛయజ్ఞోపవీత ధారియు, నిత్యసూరిస్తోత్ర పాత్రుడును, భూమిని గర్భమున బెట్టుకొని కాపాడు స్వయంనియంతయును, భూమిని శ్రీపాదములచే కొలచినవాడును, క్షీరాబ్ధిలో నాగపర్యంకమున శయనించి యుండువాడును నగు శ్రీమన్నారాయణుని సేవింప నోచుకొన్న మహానుభావులు నిత్యసూరులకంటె గూడ నిస్సంశయముగా శ్రేష్ఠు లైనవారు సుడీ.

10. అన్దో వణుక ప్పెఱునా ళెన్ఱెప్పోతుమ్,
శిన్దై కలఙ్గి త్తిరుమాలె న్ఱళైzప్పన్,
కొన్దార్ మలర్ చ్చోలైకళ్ శూళ్zతిరునావాయ్,
వన్దే యుఱైకిన్ఱ వెమ్మా మణివణ్ణా.

టీక:– కొన్దు+ఆర్= గుత్తులుగా నున్న; మలర్= పూలతో నిండిన; శోలైకళ్= తోటలతో; శూళ్z= చుట్టబడిన; తిరునావాయ్= తిరునావాయికి; వన్దు= వచ్చి; ఉఱైకిన్ఱ= నివసించు; ఎమ్= మా; ఎణివణ్ణా= శ్లాఘ్య నీలరత్నమువంటి మాస్వామీ; అన్దో= అయ్యో; అణుక+పెఱువాళ్= (నిన్ను) పొంద దగినదినము; (ఏదో) ఎన్ఱు= అని; ఎప్పోతుమ్= ఎప్పుడును; శిన్దైకలఙ్గి= మనోవ్యాకులత నంది; తిరుమాల్= ఓ శ్రియఃపతీ; ఎన్ఱు= అని; అళైzప్పన్= పిలచెదను.

వివ:– ఆశ్రితరక్షణార్థమై తిరునావాయిలో వచ్చి వేంచేసియున్న స్వామీ, నేనెపుడు పొందెదనో యని చింతించుచు వ్యాకులితాంతఃకరణముతో నిన్నే పిలచుచున్నాను.

11. వణ్ణమ్మణిమాడ న్నన్నావా యుళ్ళానై,
తిణ్ణమ్మతిళ్ తెన్కురుకూర్ చ్చడకోపన్,
పణ్ణార్ తమిళాzయిర త్తిప్పత్తుమ్ వల్లార్,
మణ్ణాణ్డు మణఙ్కమళ్వzర్ మల్లికైయే.

టీక:– వణ్ణమ్= వివిధ వర్ణములు గల; మణి= రత్నములు చెక్కిన; మాడమ్= భవనములు గల; నల్= అంద మగు; తిరునావాయ్= తిరునావాయిలో; ఉళ్ళానై= వేంచేసియున్న శ్రియఃపతి విషయముగా; తిణ్= దృఢమై; అమ్= అందమైన; మతిళ్+ప్రాకారములు గల; తెన్= స్పృహణీయ మగు; కురుకూర్= కురుకాపతి

యగు; శఠకోపన్= నమ్మాళ్వారులు (పల్కిన); పణ్+ఆర్= గానముతో నిండి; తమిళ్= ద్రావిడరూప మగు; ఆయిరత్తు= వేయి పాశురములలోని; ఇప్పత్తుమ్= ఈపదియు; వల్లార్= అభ్యసించువారు; మణ్= భూలోకమున; ఆణ్డు= శ్రీవైష్ణవ (సంపదను) అనుభవించి; మల్లికై మణమ్= మల్లె మొదలగు కుసుమముల సుగంధమును; కమళ్zవర్= అనుభవింతురు.

వివ:– తిరునావాయిలో వేంచేసియున్న శ్రియఃపతి విషయముగా నమ్మాళ్వారు లనుగ్రహించిన యీపది పాశురములు నేర్చినవారు ఇహలోకమున నున్నంతవరకు భాగవతోత్తము లయియుండి తర్వాత సర్వగంధు డగు సర్వేశ్వరుని చేరి మహానంద మనుభవింతురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

మల్లికైకమళ్zతెన్నల్

అవ:– ఆళ్వారులు గోపికలలో తానొక గోపికయై అడవిలో గోవులు మేపుచున్న శ్రీకృష్ణు డింకను గోకులమునకు రాడాయెనే యని వెతగూరుచున్నారు:–

1. **మల్లికై కమళ్zతెన్ఱ లీరుమాలో**
వణ్ కుఱిఞ్జియిశై తవరుమాలో,
శెల్ కతిర్ మాలైయుమ్ మయక్కుమాలో
శెక్కర్ నల్మేకఙ్గళ్ శితైక్కుమాలో
అల్లి య న్దామరై కణ్ణ నెమ్మా
నాయర్కళే ఱరియే ఱెమ్మాయోన్,
పుల్లి యములై కళుమ్ తోళుమ్ కొణ్డు
పుకలిడ మఱికిలమ్ తమియమాలో.

టీక:– మల్లికైకమళ్z= మల్లెపూల పరిమళము గల; తెన్ఱల్= మలయమారుతము; ఈరుమ్= (నన్ను); బ్రద్దలు చేయుచున్నది; వణ్= అంద మగు; కుఱిఞ్జి= కురుంజియను; ఇశై= రాగము; తవరుమ్= వేధించుచున్నది; ఆల్= అయ్యో; శెల్= అస్తమించుచున్న; కతిర్= సూరుయడు గల; మాలైయుమ్= సంధ్యాకాలమును; మయక్కుమ్= మోహింపజేయుచున్నది; శెక్కర్= ఎర్రని; నల్= దర్శనీయ మగు; మేకఙ్గళ్= మేఘములు; శితైక్కుమ్= కోయు(బాధించు) చున్నవి; అల్లి= వికసించుచున్న; అమ్= అంద మైన; తామరై= తామరలవంటి; కణ్ణన్= నేత్రములు గలవాడును; ఎమ్మాన్= మాస్వామియు; ఆయర్కళ్+ఏఱు= గోపశ్రేష్ఠుడును; అరియేఱు= సింహశ్రేష్ఠుడును; ఎమ్మాయోన్= ఆశ్చర్యభూతుడును నగు సర్వేశ్వరుడు; పుల్లియ=

సంశ్లేషించిన; ములైకళుమ్= స్తనములను; తోళుమ్= భుజములను; కొణ్డు= తీసికొనిపోయి; తమియమ్= ఒంటరిగా నున్న మనము; పుకల్= ప్రవేశింపదగిన; ఇడమ్= స్థానమును; అఱికిలమ్= ఎరుగలేము.

వివ:– మల్లెల పరిమళము గల మలయమారుతమును సంధ్యాకాలమున అప్పుడే వ్యాపించిన నీలమేఘమును శ్రీకృష్ణునిపై అనురాగమును పెంచి నన్ను మిక్కిలి బాధించుచున్నవి సర్వేశ్వరుడు సంశ్లేషించిన నాస్తనములను నాభుజములను మరొకప్రక్క నన్ను పీడించుచున్నవి. అయ్యో, ఈబాధతో నేనెచ్చటకు పోగలను?

విశే:– ఇట నీపాశురార్థ మనుసంధేయము:–

పా. పని ప్పియల్వాక వుదైయ తణ్వాడై, ఇక్కాలు మిప్పూర్
పనిప్పియ ల్వెల్లామ్ తవిర్ న్దెరి వీశుమ్ అన్దణ్ణ న్దుళా(జా)య్
ప్పని ప్పియల్ శోరుమ్ తడజ్గణ్ణి మామై త్తిఱత్తు కొల్లామ్
వనిప్పియల్ వణ్ణన్ శెఙ్గో లొరునాన్టు తడావియతే
– తిరువిరుత్తము.

ఆళ్వారునాయకి పడువిరహతాపము చూడలేక ఆమె చెలికత్తెలిట్లు వెత గుందుచున్నారు.–ఎప్పుడును చల్లగ వీచును త్తరపువాయువు గూడ నాపై నిప్పులు చెరగుచున్న దే? గరుత్మంతుడీమెమనస్సు నెట్లు కొనిపోయెను. ఇపు డీగాలి యీమె శరీరకాంతిని గూడ నపహరించుచున్నది గదా. స్వామీ, నీపరివార మెంతటిదయ్యా, ఏల మీకింతనిర్దయ? ఈమె కన్నీరు మున్నీరుగా కార్చుచుండగా మీమనస్సు కొంచెమైన కరుగలేదా? మీరు ధరించిన తిరుత్తుళాయిమాల చూచినను నీమె తాపము తీరునే? చివర కదియేని యీమెకు చూపరాదా?

2. పుకలిడ మఱికిలమ్ తమియుమాలో
పులమ్బుఱుమణితెన్ట లామ్బలాలో,

పకలడు మాలై వణ్ శాన్ద మాలో,
పఙ్చమమ్ ముల్లైతణ్వాడైయాలో,
అకలిడ మ్పడైత్తిడ న్దుణ్డుమిళ్(జ్)న్దళన్దెఙ్గు
మళిక్కిన్ఱ వాయన్ మాయోన్,
ఇకలిడ త్తశురర్గళ్ కూత్తమ్ వారా
నిని యిరు న్దెన్నుయిర్ కాక్కుమాఱెన్?

టీక:– తమియమ్= సహాయము లేని మనము; పుకల్+ఇడమ్= రక్షకస్థానమును; అఱికిలమ్= ఎరుగలేము; పులమ్బురు= ధ్వనించుచున్న; మణి= ఘంటను; తెన్దల్= మలయమారుతమును; ఆమ్బల్= వేణునాదమును; పకల్= పగటిని; అడు= నశింపజేయుచున్న; మాలై= సంధ్యాకాలమును; వణ్= సుందర మగు; శాన్దమ్= చందనమును; పఙ్చమమ్= పంచమరాగమును; ముల్లై= మొల్లపూవును; తణ్= చల్లని; వాడై= ఉత్తరవాయువును (బాధించుచిన్నవి); అకల్+ఇడమ్= విశాల మగు భూమిని; పడైత్తు= సృష్టించి; ఇడన్దు= విడదీసి; ఉణ్డు= ఆరగించి; ఉమిళ్(జ్)న్దు= కొలిచి; ఎఙ్గుమ్= సర్వవిధములుగా; అళిక్కిన్ఱ= రక్షించుచున్న; ఆయన్= గోపాలుడును; మాయన్= ఆశ్చర్య చేష్టితుడును; ఇకల్+ఇడత్తు= యుద్ధమున; అశురర్కళ్= అసురులకు; కూత్తమ్= మృత్యువు అగు శ్రియఃపతి; వారాన్= రాడు; ఇని+ఇరున్దు= వస్తువుల సమీపమున నుండి; కాక్కుమ్+ ఆఱు= రక్షించు విధము; ఎన్= ఏమి?

వివ:– వృషభముల మెడలందు గట్టిన గంటల ధ్వని, మలయ మారుతము, వేణునాదము, గోధూళిలో ఏవస్తువులును కనుపడని సంధ్యాకాలము, చందనము, మొల్ల పూవుల సుగంధము, ఉత్తరపుగాలి ఇవన్నియు నన్ను చాల బాధించుచున్నవి. అయినను నిట్టిసమయమున గూడ త్రిలోకరక్షకు డగు స్వామి నన్ను రక్షింప రాడయ్యెను. ఇక నేనెట్లు జీవించుటయో తెలియకున్నది గదా!

3. ఇనియిరున్దెన్నుయిర్ కాక్కుమాఱె
న్నిణై ములై నముక నుణ్ణిడై నుడుఙ్గ
తుని యిరుమ్ కలవిశెయ్ తాకమ్ తోయ్న్దు
తుఱ న్దెమ్మై యిట్టకల్‌కణ్ణన్, కళ్వ
త్తనియిళమ్ శిఙ్గమెమ్మాయన్ వారాన్
తామరైక్కణ్ణుమ్ శెవ్వాయుమ్, నీల
ప్పనియిరుమ్ కుళzల్‌కళుమ్ నాన్గుతోళు
మ్పావియేన్ మన త్తేనిన్ఱీరుమాలో.

టీక:– ఇణైములై= క్రిక్కిరిసియున్న స్తనములు; నముక= మృదువగునట్లును; నుణ్= సన్నవి; ఇడై= నడుము; నుడుఙ్గ= వణకునట్లును; తుని= దుఃఖకరములై; ఇరుమ్= వివిధ మగు; కలవి= సంశ్లేషమును; శెయ్‌తు= చేసి; ఆకమ్= (నా) శరీరమున; తోయ్న్దు= ఏకీభవించి యుండి; ఎమ్మై= మమ్ము; తుఱన్దు= విశ్లేషించి; ఇట్టు= (ఇచ్చట) పడవేసి; అకల్= దూరముగా పోయిన; కణ్ణన్= కృష్ణుడును; కళ్వన్= వంచకుడును; తని= సాటి లేని; ఇళమ్‌శిఙ్గమ్= సింహకిశోరమును; ఎమ్మాయన్= నాయందు వ్యాముగ్ధుడును నగు శ్రియఃపతి; వారాన్= (ఇంతవరకు) రాడు; తామరై+కణ్ణుమ్= పద్మనేత్రములను; శెమ్+వాయుమ్= ఎఱ్ఱని అధరమును; నీలమ్= శ్యామమై; పని= చల్లనై; ఇరుమ్= విశాల మగు; కుళzల్‌కళుమ్= కేశపాశమును; నాన్గుతోళుమ్= నాల్గుభుజములును; పావియేన్= పాపి నగు నా; మనత్తు= మనస్సులో; నిన్ఱు= ఉండి; ఈరుమ్= (నన్ను) బ్రద్దలు చేయుచున్నది; ఇని+ఇరున్దు= ఇకనుండి; ఎన్+ఉయిర్= నాప్రాణమును; కాక్కుమ్+ఆఱు= రక్షించువిధము; ఎన్= ఏది?

వివ:– సర్వేశ్వరుడు నన్ను పూర్వము సరసరతిక్రీడలందు తేల్చి తర్వాత నన్నిచ్చట వదలి వెళ్ళిపోయి యింత వరకు రాలేదు, విరహపీడాకరములై బాధించుచున్న యీ ప్రకృతిలోని చందనకుసుమాదులను చూడలేక నేను కన్నులు

మూసికొనగా హృదయమున వాని దివ్యావయవములు భాసించి నన్ను మిక్కిలి గాసి పెట్టుచున్నవి. ఇక నేను జీవించువిధము తెలియుట లేదు.

విశే:– పరబ్రహ్మతత్త్వము నాళ్వారులు ప్రత్యక్షము కావించుకొను తలంపుతో కన్నులు మూసికొనగా నదియును పీడాకరమే యాయెననుట యిందలి చమత్కారము. బ్రహ్మ పదార్థస్వరూపమెట్టిదో యీ శ్లోకమున వర్ణితము:

శ్లో॥ త్యక్త్వా కామం భయం క్రోధం లోభం మోహం చ మత్సరమ్
ఏష బ్రహ్మప్రవిష్టోఽస్మి గ్రీష్మే శీతమివ హ్రదమ్

కామక్రోధ మదమాత్సర్యాదులు అను అరిషడ్వర్గములు విసర్జించి గ్రీష్మఋతువున శీతలహ్రదమును ప్రవేశించినట్లు బ్రహ్మ యను సరోవరమున నిదిగో ప్రవేశించుచున్నాను.

4. పావియేన్ మనత్తే నిన్ఱీరుమాలో
వాడై తణ్‌వాడై వెవ్వాడై యాలో,
మేవు తణ్మతియమ్ వెమ్మతియమాలో
మెన్మలర్ ప్పళ్ళి వెమ్పళ్ళియాలో,
తూవియ మ్పుళ్ళుడై త్తెయ్‌వవణ్డు
తుతైన్ద వెమ్‌పెణ్మైయమ్ పూవితాలో,
ఆవియన్ పరమల్ల వకై కళాలో
యాముడై నెఞ్జముమ్ తుణైయన్ఱాలో.

టీక:– వాడై= ఉత్తరపుగాలి; పావియేన్= పాపినగు నా యొక్క; మనత్తు= మనస్సులో నుండి; ఈరుమ్= బ్రద్దలు చేయుచున్నది; తణ్= చల్లని; వాడై= ఉత్తర పవనము; వెమ్+వాడై= మండుచున్న ఉత్తరపుగాలిఆయెను; మేవు= ఆశింపదగిన; తణ్= చల్లని; మతియమ్= చంద్రుడును; వెమ్+మతియమ్= వేడిమి గల చంద్రు

డయ్యెను; మెల్= మృదువైన; మలర్ పళ్ళి= పుష్పశయ్య; వెమ్+పళ్ళి= వేడి పడక (అయ్యెను); అమ్= అంద మైన; తూవి= రెక్కలు గల; పుళ్= గరుత్మంతుని; ఉడై= వాహనముగా గల; తెయ్వమ్= పరదేవత యగు; వణ్డు= తుమ్మెద చేత; తుతైన్ద= మర్దింపబడిన; ఎమ్పెణ్మై= మాస్త్రీత్వమును; అమ్= సుందర మగు; పూ= పూవు; ఇతు= ఇట్లు; (అయినది) వకైకళ్= (బాధక వస్తువుల) వ్యాపారములు; ఆవియన్పరమ్+అల్ల= నాయాత్మయం దణగకుండ నున్నవి, యాముడై= మా; నెఞ్జముమ్= మనస్సుగూడ; తుణై+అన్ఱు= సహాయము కాలేకపోయెను.

వివ:– చల్లని యుత్తరవాయువు శీతలచంద్రుడు మృదు వగు పుష్పశయ్య ఇవి యన్నియు నాకు బాధనే కల్గించుచున్నవి. సర్వేశ్వరుడు నన్ను రతిసుఖమున ముంచి తేల్చి వదలిపోయిన నాశరీరమిట్లు శిథిల మైపోయినది. ఈ సమయమున మామనస్సుగూడ మాకు సాయముచేయుట మాని వేసినది.

విశే:– ఇట నీ భావము వుణికిపుచ్చుకొన్న యీపద్యములోని రమణీయత నెట్లు నిర్వచింపనగును:–

స॥ "ఉత్తరపవనంబు లుల్లమందునఁ జొచ్చి
విచ్చెడి నేనెంత విగతభాగ్య,
నకట చల్లని యుత్తరాశానిలంబులే
మండెడి గాడ్పులై యుండసాగె,
నాసింపఁదగు చల్లనైన జాబిల్లియె
వేడిమిఁగల చంద్రబింబమయ్యె,
నతిమృదుకుసుమశయ్యయె నాకు వేడెక్కె,
బాలుపు రెక్కలు గల పుల్గుతేని,

తేజిఁ గొను విష్ణుదేవుడన్ తేఁటి తినగ
నాదు స్త్రీత్వసుమంబు జీర్ణత్వమొందె,

వగ లడంగక నాత్మలోఁ బొగులుకొనియె
సాయ మింతయు నా మన సీయకుండె.॥"

– శ్రీ శఠకోపగీతామృతము.

5. యాముడై నెఞ్జముమ్ తుణై యన్ఱాలో
వాపుకు మాలైయు మాకిన్ఱాలో,
యాముడై యాయన్ఱన్ మనమ్ కల్లాలో
అవనుడై త్తీఙ్గుళzలీరుమాలో,
యాముడై త్తుణైయెన్నుమ్ తోళిzమారు
మెమ్మిల్ మున్నవనుక్కు మాయ్వరాలో,
యాముడై యా రుయిర్ కాక్కుమాఱె
న్నవనుడై యరుళ్ పెఱుమ్బో తరితే.

టీక:– యాముడై= మాయొక్క; నెఞ్జముమ్= మనస్సును; తుణై+అన్ఱు= సహాయము కాకపోయెను; ఆ= ఆవులు; పుకుమ్= ప్రవేశింపదగిన; మాలైయుమ్= సంధ్యాకాలమును; ఆకిన్ఱ= ఆయెను; యాముడై= మవయొక్క; ఆయన్తన్= గోపాలుని; మనమ్= మనస్సు; కల్= పాషాణము; (వంటిది అయ్యెను) అవనుడై= వానియొక్క; తీ= తియ్యని; కుళ(ఴ)ల్= వేణునాదము; ఈరుమ్= చీల్చుచున్నది; యాముడై= మనకు; తుణై= సహాయము; ఎన్ఱుమ్= అనదగిన; తోళి(ఴి)మారుమ్= చెలికత్తెలును; ఎమ్మిన్మున్= మనకంటెముందే; అవనుక్కు= వానికొరకై; మాయవర్= మోహింతురు; అవనుడై= వానియొక్క; అరుళ్= అనుగ్రహము; పెరుమ్బోతు= పొందుట; అరితు= దుర్లభము; యాముడై= మనయొక్క; ఉయిరార్= ప్రాణమును; కాక్కుమాఱు= రక్షించువిధము; ఎన్= ఏది?

వివ:– సంధ్యాకాల మైనది, కఠినహృదయు డగు కృష్ణుడు రాలేదు. వాని వేణునాదము నన్ను బాధించుచున్నది. నాసఖియలు నాయవస్థను చూచి

నాకంటె నధికముగా దుఃఖించుచున్నారు. వాడనుగ్రహించువరకు నేను జీవించుట దుస్తరము.

6. అవనుడై యరుళ్ పెఱుమ్బోతరితా
లవ్వరుళల్లన వరుళు మల్ల,
అవనరుళ్ పెఱు మళ వావి నిల్లా
తడుపకల్ మాలైయుమ్ నెఞ్జమ్ కాణేన్,
శివనొడు పిఱమన్ వణ్ తిరుమడన్దై
శేర్ తిరువాక మెమ్మావి యీరుమ్,
ఎవమిని ప్పుకలిడ మెవమ్ శెయ్కేనో
అరుక్కెన్శొల్లుకే నన్నై మీర్కాళ్.

టీక:– అవనుడై= వాని; అరుళ్= అనుగ్రహము; పెరుమ్బోతు= పొందుట; అరితు= అశక్యము; అవ్వరుళ్+అల్లన= వానియనుగ్రహము కాని యితరులమాటలు; అరుళుమ్= జీవనహేతువులును; అల్ల= కావు; అవన్+అరుళ్= వానియనుగ్రహమును; పెఱుమ్+అళవు= పొందు వరకు; ఆవి= నాప్రాణము; నిల్లాతు= నిలువదు; పకల్= పగటిని; అడుమ్= నశింపజేయుచున్న; మాలైయుమ్= సంధ్యాకాలమును; నెఞ్జమ్= మనస్సును; కాణేన్= చూడజాలక యున్నాను; శివనొడు= రుద్రునితో గూడ; పిరమన్= బ్రహ్మ; వణ్= కల్యాణగుణములుగల; తిరుమడన్దై= శ్రీదేవియు (చేరియున్న); తిరు= సౌశీల్యసమృద్ధిగల; ఆకమ్= దేహము; ఎమ్+ఆవి= మాప్రాణమును; ఈరుమ్= బ్రద్దలు చేయుచున్నది; ఇని= ఇకమీద; పుకల్= రక్షకమైన; ఇడమ్= స్థానము; ఎవమ్= ఏది; శెయ్కేనో= చేసెదనో; అన్నైమీర్కాళ్= అమ్మలారా!; ఆర్క్కు= ఎవరికి; ఎన్= ఏమి; శొల్లుకేన్= చెప్పెదను.

వివ:– ఓ తల్లులారా! స్వామి యింతవరకు నన్ను అనుగ్రహింప డాయెను. వాడనుగ్రహించువరకు వేచియుందుమన్న అంతవరకు నాప్రాణము

నిలువదు. వాని యనుగ్రహము తప్ప వేరొకటి నేను కోరను. బ్రహ్మరుద్రాదులకును శ్రీదేవికిని ఆశ్రయ మగు వాని దివ్యసుందర దేహముయొక్క సౌశీల్యము నన్ను మిక్కిలి బాధించుచున్నది. ఇక నేనేమి సేతును?

7. ఆరు క్కెన్శొల్లుకే నన్నైమీర్కా
ళారుయి రళవన్ఱి క్కూర్తణ్వాడై,
కారొక్కు వేనినఙ్కణ్ణన్ కళ్వమ్
కవర్న్ద వత్తనినెఞ్జ మవన్కణంఒిందే,
శీర్త్త వకిఱ్పురై యాళ్zనరమ్బు
పఞ్జమమ్ తణ్ పశుమ్ శాన్దణైన్దు,
పోర్త్త వాడైతణ్ మల్లికైప్పూ
ప్పుతు మణ ముకన్దు కొణ్డెఱియుమాలో,

టీక:– కార్+ఒక్కుమ్= మేఘములతో సమాన మగు; మేని= తిరుమేను గల; నమ్కణ్ణన్= మనకృష్ణుని; కళ్వమ్= కపటవ్యాపారముచే; కవర్న్ద= అపహరింపబడిన; అత్తని= అట్టి; నెఞ్జమ్= మనస్సు; అవన్కణతు**ంఒిం**= వాని వద్దకు పోయి చేరినది; శీర్+ఉత్త= పరిమళము గల; అకిల్పుకై= అగరు (సాంబ్రాణి) పొగ; యాళ్zనరమ్బు= వీణా తంత్రులయందు గల ధ్వని; పఞ్జమమ్= పంచమస్వరము; తణ్= చల్లని; పశుమ్= మంచిరంగు గల; శాన్దు= చందనము (వీనితో); అణైన్దు= సంశ్లేషించి; పోర్+ఉత్త= యుద్ధమునకు సిద్ధ మయిన; వాడై= ఉత్తరపుగాలి; తన్= చల్లని; మల్లికై+పూ= మల్లెపూవుయొక్క; పుతుమణమ్= కొత్త పరిమళమును ముకన్దుకొణ్డు= ప్రోగుజేసి తెచ్చి; ఎఱియుమ్= విసరుచున్నది; ఇ+కూర్= ఇంత క్రూరమైన; తణ్= చల్లని; వాడై= ఉత్తరపుగాలి; ఆర్+ఉయిర్= నాయాత్మయందు; అళవు+అన్ఱు= అణగునట్టది కాదు; అన్నైమీర్ కాళ్= ఓతల్లులారా!; ఆర్క్కు= ఎవరికి; ఎన్ శొల్లుకేన్= ఏమి చెప్పెదను?

వివ:– ఓ తల్లులారా! నీలఘనశ్యాము డగు శ్రీకృష్ణుని కృత్రిమ వ్యాపారములచే అపహరింపబడిన నామనస్సు అతని వద్దకే వెళ్ళి చేరినది. వీణా నాదమును అగరుధూపములును చందనపుష్పములును ఉత్తరగాలియు నన్ను మిక్కిలి బాధించుచున్నవి, నాయవస్థ యిట్టి దని యితరులకు చెప్పుకొన గల స్థితిలో లేను.

8. పుతు మణ ముకన్దుకొ ణ్డెఱియుమాలో
పొఙ్గిళ వాడై పున్శెక్కరాలో,
అతు మణ న్దకన్ఱ నఙ్కణ్ణన్ కళ్వమ్
కణ్ణని త్కొడి తిని యతని లుమ్బర్,
మతు మణ మల్లికై మన్దకోవై
వణ్ పశుమ్ శాన్దినిల్ పఞ్జమమ్ వైత్త
అతు మణ న్దిన్నరుళాయ్చ్చియర్క్కే
యూతు మత్తీఙ్కుళzత్కే యుయ్యేన్ నాన్.

టీక:– పొఙ్గు= పొంగు (వృద్ధి యగు) చున్న; ఇళమ్+వాడై= మందమారుతము; పుతుమణమ్= నవీన పరిమళమును; ముకన్దుకొణ్డు= కొనితెచ్చి; ఎఱియుమ్= విసరుచున్నది; శెక్కర్= సంధ్యారాగము; పున్= కొంచెమైనది; అతు= అట్లు; మణన్దు= సంశ్లేషించి; అకన్ఱ= విశ్లేషించిన; నమ్కణ్ణన్= మన శ్రీకృష్ణుని; కళ్వమ్= వంచన వ్యాపారము; కణ్ణనిల్= శ్రీకృష్ణునికంటె; కొడితు= క్రూరమై (ఉన్నది); ఇని= ఇంకను; అతనిల్+ఉమ్బర్= దానిపైన; మతు= తేనెను; మణమ్= పరిమళమును గల; మల్లికై= మల్లెపూవులచే; మన్దమ్= దట్ట మైన; కోతై= మాల; వణ్= విలక్షణమై; పశుమ్= మంచిరంగు గల; శాన్దినిల్= చందనము (వీనికంటెను బాధించు); పఞ్జమమ్వైత్తు= పంచమరాగమున నుంచి; అతు= అట్లు; మణన్దు= సంశ్లేషించుటకై; ఇన్= మంచి; అరుళ్= అను గ్రహమునకు; (విషయ మగు) ఆయ్చ్చియర్కే= గోపికల

కొరకే; ఊతుమ్= ఊదుచున్న; అ+తీమ్+కుళzత్కే= ఆమధుర వేణునాదమువిని; నాన్= నేను; ఉయ్యేన్= జీవింపను

వివ:– మందమారుతము మంచి పుష్పసుగంధములతో నన్ను తాకి ఆహ్లాదపరచుచున్నది. సంధ్యారాగము దిక్కులందు దట్టముగా నలుముకొనుచున్నది. శ్రీకృష్ణుని కపటవ్యాపారములు అతనికంటె క్రూరములై నన్ను బాధించుచున్నవి. మల్లెపూల మలయమారుతమును మంచి గంధపు పరిమళమును శ్రీకృష్ణుని వేణునాదమును ఇవన్నియు ఒకదానికొకటిగా మించి నన్ను వేధించుచున్నవి. వీనిని నేనెట్లు తట్టుకొందును?

9. ఊతు మత్తీఙ్కుళzత్కే యుయ్యేన్ నా
నతుమొళిz న్దిడైయిడై త్తన్ శెయ్కోల
తూతుశెయ్ కణ్గళ్ కొణ్డొన్ఱు పేశి
త్తూమొళిzయిశైకళ్ కొణ్డొన్ఱు నోక్కి,
పేతుఱు ముకమ్ శెయ్తు నొన్దునొన్దు
పేతై నెఞ్జఱవఱ ప్పాడుమ్ పాట్టై,
యాతుమొన్ఱరికిల మమ్మవమ్మ
మాలైయుమ్ వన్దతు మాయన్వారన్.

టీక:– ఇడై+ఇడై= మధ్య మధ్య; అతు= ఆరసోక్తులను; మొళిzన్దు= పలికి; ఊతుమ్= ఊదుచున్న; అత్తీ ఙ్కుళzత్కే= ఆమధురవేణునాదమునకే; నాన్= నేను; ఉయ్యేన్= జీవింపను; తన్= తాను; శెయ్= దూత్యము చేయుచున్న; (భావము తెలుపు) కణ్గళ్ కొణ్డు= నేత్రములచే; ఒన్ఱు= ఒక అభిప్రాయమును; పేశి= తెలిపి; తూ= స్వచ్ఛ మగు; మొళిz= సూక్తులు గల; ఇశైకొళ్ కొణ్డు= గానములచేత; ఒన్ఱు= ఒక అభిప్రాయమును; నోక్కి= కటాక్షించి; పేతుఱు= బాధించుట; ముకమ్శెయ్తు= ముఖమున తోచునట్లు చేసి; నొన్దునొన్దు= మిక్కిలి బాధపడి; పేతై= బాలలగు

స్త్రీలయొక్క; నెఞ్జు= మనస్సులో గలసిన; అఱవు= ప్రణయరోషము; అఱ= నశించునట్లు; పాడుమ్= పాడుచున్న; పాట్టై= గానమును; ఆతుమ్+ఒన్ఱు= ఏవిధము గను; అఱికిలమ్= ఎరుగ లేము; అమ్మఅమ్మ= అమ్మమ్మా!; మాలైయుమ్= సాయంకాలమును; వన్దతు= వచ్చినది; మాయణ్= ఆశ్చర్యావహుడగు శ్రీకృష్ణుడు; వారాన్= రాకున్నాడు.

వివ:– వేణునాదము చేయుచున్నపుడు నడుమనడుమ కొన్ని పరిహాస వచనములు పలికియ నేత్రచాలనముచే కొన్ని యభిప్రాయములు తెలియజేసియు, ఈ వేణునాదముచే గోపిక లెంతదుఃఖపడుదురో యని చింతించి యాదుఃఖమును తన ముఖమున దోచునట్లు ముఖభంగిమ పెట్టుకొని కొంటెకృష్ణుడు చేసిన వేణునాదము విని నేను భరింపలేకున్నాను. వానిరాకను తెలుపు వేణునాదము వినబడుచున్నదే కాని సంధ్యాకాలము వచ్చినను వాడింకను ఏల ఇల్లు సేరకున్నాడో తెలియకున్నది.

10. మాలై యుమ్ వన్దతు మాయన్ వారాన్
మామణి పులమ్బ వల్లేఱణైన్ద,
కోలన న్నాకుక ళుకలుమాలో
కొడియన కుళzల్కళుమ్ కుళzఱుమాలో,
వాలొళి వళర్ ముల్లైక్కరుముకైకళ్
మల్లికై యలమ్బి వణ్డాలుమాలో,
వేలైయుమ్ విశుమ్బిల్ విణ్డలఱుమాలో
ఎన్ శొల్లి యుయ్వ విఙ్గవనై విట్టే

టీక:– మాలైయుమ్= సాయంకాలము గూడ; వన్దతు= వచ్చినది; మాయన్= శ్రీకృష్ణుడు; వారాన్= రాలేదు; మామణి= గొప్పగంట; పులమ్బి= మ్రోగునట్లు; వల్= బలిష్ఠ మగు; ఏఱు= వృషభముతో; అణైన్ద= సంశ్లేషించి నవియు;

కోలమ్= అంద మైనవియు; నల్= శ్లాఘ్యములు అయిన; నాకు కళ్= గోవులు; ఉకళుమ్= సంచరించు చున్నవి; కుళzల్కళుమ్= వేణువులును; కొడియన= క్రూరముగ; కూవుమ్= ధ్వనించుచున్నవి; వాళ్= తెల్లని; ఒళి= కాంతి; వళర్= వృద్ధి చెందుచున్న; ముల్లై= మొల్లపూవులందును; కరుముకై= నల్లకలువలందును; మల్లికైకళ్= మల్లెపూవు లందును; అలమ్బి= అవగాహించి; వణ్డు= తుమ్మెదలు; ఆలుమ్= శబ్దించుచున్నవి; వేలైయుమ్= సముద్రమును; విశుమ్బిల్= ఆకాశమున; విణ్డు= ముక్తకంఠమై; అలరుమ్= ఘోషించుచున్నది; ఇఙ్గు= ఈయవస్థలో; అవనై= వానిని; విట్టు= వదలి; ఎన్శొల్లి= ఏమాటలు చెప్పి; ఉయ్వన్= జీవించెదను!

వివ:– శ్రీకృష్ణుడు రాదగిన సంధ్యాకాలము వచ్చినది కాని ఆతడు రాలేదు. ఆవులు వృషభములతో గూడ పెద్ద ఘంటలనాడించుచు వచ్చుచున్నవి. ఆవులను బిలచెడు వేణు నాదము వినబడుచున్నది. తుమ్మెదలు పూవులమీద నెక్కి మధురఝుంకారము చేయుచున్నవి. సముద్రముకూడ ఘోషించుచున్నది. ఇపుడు వానిని వదలి యుండలేను.

11. అవనై విట్టకన్ఱు యిరాత్తకిల్లా
వణి యిళైzయాయ్చ్చియర్ మాలైప్పూశల్
అవనై విట్టకల్వతర్కే యిరఙ్గి
యణి కురుకూర్చ్చడకోపన్ మాఱన్,
అవని యుణ్డు మిళ్zన్దవన్ మేలురైత్త
వాయిరత్తు ళ్ళివైపత్తుమ్ కొణ్డు,
అవని యుళలత్తి నిన్టుయ్మిన్ తొణ్డీర్
చ్చొన్నమాలై నణ్ణి త్తొళుzతే

టీక:– అవనై+విట్టు+అకన్ఱు= శ్రీకృష్ణుని వదలి; ఉయిర్+ఆత్తకిల్లాతు= ప్రాణము నిలుపుకొనలేనివారై; అణి= అంద మగు; ఇళై= భూషణములు గల;

ఆయ్చ్చియర్= గోపికలు; మాలై= సాయంకాలమున; పూశల్= పల్కిన విధమును; అవనై విట్టు+అకల్వతఱ్కు= ఆశ్రీకృష్ణుని విశ్లేషనిమిత్తమై; ఇరఙ్గి= బాధ పడి; అణి= అంద మగు; కురుకూర్= కురుకాపతి యగు; మాఱన్= మారన్ అను నామాంతరము గల; శడకోపన్= నమ్మాళ్వారులు; అవని= అవనిని; ఉణ్డు= మ్రింగి; ఉమిళ్zన్దవన్ మేల్= క్రక్కిన సర్వేశ్వరుని విషయమై; ఉరైత్త= సాధించిన; ఆయిరత్తుళ్= వేయిలోచేరిన; ఇవైవత్తుమ్కొణ్డు= ఈపదియు చదివి; అవనియుళ్= భూలోకములో; నిన్టు= గుంపుగానుండి; అలత్తి= ఘోషించి; తొణ్డీర్= ఓభక్తులారా; అచ్చొన్నమాలై= అట్లు చెప్ప బడిన సర్వేశ్వరుని; నణ్ణి+తొళుzతు= నిరంతరముగా నాశ్రయించి; ఉయ్మిన్= ఉజ్జీవించుడు.

వివ: – శ్రీకృష్ణుని వదలి ప్రాణము నిలుపుకొనలేని విలక్షణభూషణాంచిత లగు గోపికలు సాయంకాలములందు ముచ్చటించు కొన్నట్లుగా శ్రీకృష్ణుని విశ్లేషము భరింపజాలని నమ్మాళ్వారులు సాధించిన యీపదిపాశురముల నభ్యసించినవారు సుఖముగా సర్వేశ్వరుని పొందెదరు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

మాలైనణ్ణిత్తొళుzతెళుzమినో

అవ: – సంసారులకు ఆళ్వారులు "మీరు తిరుక్కణ్ణ పురమున వేంచేసియున్న శ్రియఃపతిని భక్తితో శరణు పొంది యుజ్జీవింపుడు. దానికి శక్తిలేనిచో ఈ పదిపాశురముల ననుసంధింపుడు'' అని యుపదేశించుచున్నారు: –

1. మాలై నణ్ణి త్తొళుzమినో వినై కెడ,
కాలై మాలై క్కమలమల రిట్టునీర్,
వేలై మోతుమ్ మతిళ్ శూళ్z తిరుక్కణ్ణపురత్తు
ఆలిన్ మేలా లమర్న్దా నడియిణైకళే

టీక: – వేలై= సముద్ర తరంగములు; మోతుమ్= తాకుచున్న; మతిళ్= ప్రాకారములతో; శూళ్z= చుట్ట బడిన; (తిరుక్కణ్ణపురవాసియు) ఆలిన్ మేల్= మఱ్రిఆకుపై; అమర్న్దాన్= శయనించినవాడు నగు స్వామియొక్క; అడియిణైకళ్= శ్రీపాదద్వంద్వమునందు; నీర్= మీరు; మాలై= వ్యామోహమును; నణ్ణి= పొంది; వినై= ప్రతిబంధకములు; కెడ= నశించునట్లు; కాలైమాలై= ఉదయ సాయం సంధ్యలలో; కమలమ్+మలర్= తామరపువ్వులు; ఇట్టు= ఉంచి; తొళుzతు= ఆశ్రయించి; ఎళు(జు)మిన్= ఉజ్జీవించుడు.

వివ: – చేతనులారా! సముద్రతరంగములు తాకుచున్న ప్రాకారములతో నొప్పారు తిరుక్కణ్ణపురమున వటపత్రశయనుడు పవళించియున్నాడు. అహోరాత్రులు వానిశ్రీపాదములను భక్తియుక్తులై ఆశ్రయించి ఉజ్జీవింపుడు.

2. కళ్ళవిళుzమ్ మలరిట్టు నీరిఱైఞ్జుమిన్,
నళ్ళి శేరుమ్ వయల్ శూళ్z కిడఙ్గి న్పుడై,

వెళ్ళి యేయ్న్ద మతిళ్శూళ్z తిరుక్కణ్ణపురమ్
ఉళ్ళి నాళుమ్ తొళుzతెళుzమినో తొణ్ణరే

టీక:– తొణ్డర్= ఓ చపలులారా!; నీర్= మీరు; కళ్+అవిళుzమ్= తేనెకారుచున్న; మలర్= పూవులను; ఇట్టు= సమర్పించి; ఇఱైంజుమిన్= ఆశ్రయింపుడు; నళ్ళి= పీతలు; శేరుమ్= చేరిన; వయల్= పొలములతో; శూళ్z= చుట్టుకొనియున్న; కిడజ్గిన్= అగడ్తయొక్క; పుడై= సమీపమును; వెళ్ళి+ఏయ్న్ద= వెండిచే నిర్మింపబడిన; మతిళ్= ప్రాకారములతో; శూళ్z= పరివేష్టిత మగు; తిరుక్కణ్ణపురమ్= ఆనగరమును; నాళుమ్= ప్రతిదినమును; ఉళ్ళి= అనుసంధించి; తొళుzతు= ఆశ్రయించి; ఎళుzమిన్= ఉజ్జీవింపుడు.

వివ:– భక్తులగు ఓ చేతనులారా! జలపూర్ణ పరిఖలతో రజత ప్రాకారములతో సురక్షిత మగు తిరుక్కణ్ణపురము ననుసంధించి యా స్వామిని తేనె స్రవించుచున్న పుష్పములతో నారాధించి యుజ్జీవింపుడు.

3. తొణ్డర్ నున్దమ్ తుయర్ పోక నీరేకమాయ్
విణ్డు వాడా మలరిట్టు నీరిఱైంజుమిన్,
వణ్డు పాడు మ్బొళిzల్ శూళ్z తిరుక్కణ్ణపుర
త్తణ్డవాణన్ అమరర్ పెరుమానైయే.

టీక:– తొణ్డర్= ఓ భక్తులారా!; నీర్= మీరు; నున్దమ్= మీ; తుయర్= దుఃఖము; పోక= పోవునట్లు; ఏకమ్+ఆయ్= ఏకమై; వణ్డు= తుమ్మెదలు; పాడుమ్= పాడుచున్న; పొళిzల్= తోటలతో; శూళ్z= చుట్టబడిన; తిరుక్కణ్ణపురత్తు= తిరుక్కణ్ణపురవాసియు; అణ్డమ్+వాణన్= బ్రహ్మాండాధి పతియు; అమరర్= నిత్యసూరులకు; పెరుమానై= స్వామి యునగు శ్రియఃపతిని; విణ్డు= వికసించుచున్న; వాడా= వాడని; మలర్= పుష్పములను; ఇట్టు= సమర్పించి; ఇఱైంజుమిన్= ఆశ్రయింపుడు.

వివ:– ఓ భాగవతులారా! మీరందరును ఏకీభవించి ఉభయ విభూతి నాయకుడై తిరుక్కణ్ణపురమున వేంచేసియున్న శ్రియఃపతిని ఆశ్రయించి ఆరాధించి యుజ్జీవింపుడు.

విశే:– ఇట నీశ్లోక ముపాదేయము:–

శ్లో॥ అగ్నౌ తిష్ఠతి విప్రాణాం హృది తిష్ఠతి యోగినామ్,
ప్రతిమాస్వప్రబుద్ధానాం సర్వత్ర సమదర్శినామ్.

భగవంతుడు విప్రులు వ్రేల్చు నగ్నిలో నుండును. యోగులహృదయమున నుండును. అజ్ఞానులకు ప్రతిమలలో నుండును. సమదర్శనముగల వారలకు సర్వత్ర నుండును.

4. మానై నోక్కి మడప్పిన్నైతన్ కేళ్వనై,
తేనై వాడామల రిట్టు నీరిఱైంజుమిన్,
వానై యున్దు మతిళ్ శూళ్z తిరుక్కణ్ణపురమ్,
తాన్ నయన్ద పెరుమాన్ శరణాకుమే.

టీక:– మాన్= లేడి; నై= సిగ్గుపడునట్లున్న; నోకి= చూపులు గలదియు; మడమ్= స్త్రీత్వపూర్తిగల; పిన్నైతన్= నప్పిన్నపిరాట్టికి; కేళ్వనై= వల్లభుడై; తేనై= తేనెవంటి భోగ్యుడగు(శ్రియఃపతిని); వాడామలర్= వాడనిపులతో; నీర్= మీరు; ఇఱైంజుమిన్= ఆశ్రయింపుడు; వానై= ఆకాశమున; ఉన్దు= త్రోయుచున్న; (ఉన్నత మగు) మతిళ్= ప్రాకారములతో; శూళ్z= చుట్టబడిన; తిరుక్కణ్ణపురమ్= తిరుక్కణ్ణపురమున; తాన్= తానే; నయన్ద= ఆశపడిన; పెరుమాన్= సర్వేశ్వరుడు; శరణ్+ఆకుమ్= రక్షకు డగును.

వివ:– ఓ భక్తులారా! లేడిని సిగ్గుపరచు చూపులు గల నప్పిన్నపిరాట్టికి వల్లభు డైన శ్రియఃపతిని నవనవ పుష్పములతో ఆమెనే పురుషకారముగా చేసికొని మీరు అంద రేకీభవించి యాశ్రయింపుడు. మిమ్మాస్వామి తప్పక రక్షించును.

**5. శరణ మాకుమ్ తనతా ళడైన్దార్కెల్లామ్,
మరణ మానాల్ వైకున్ద జ్కొడుక్కు మ్బిరాన్,
అర ణమైన్దణమతిళ్ శూళ్z తిరుక్కణ్ణపుర,
త్తరణియాళన్, తనతన్బ ర్కన్బాకుమే.**

టీక:– తనతాళ్= తన శ్రీపాదములను; అడైన్దార్క్కు+ఎల్లామ్= (ఉపాయముగా) పొందినవారందరికి; శరణమ్+ఆకుమ్= రక్షకుడగును; మరణమ్+ఆనాల్= మరణము పొందిన తరువాత; వైకున్దమ్= వైకుంఠమును; (మోక్షము) కొడుక్కుమ్= ఇచ్చునట్టి; పిరాన్= ఉపకారియు; అరణ్= రక్షణార్థమై; అమైన్ద= నిర్మితమైన; మతిళ్= ప్రాకారము లతో; శూళ్= చుట్టబడిన; తిరుక్కణ్ణపురత్తు= ఆపురమున; అరణియాళన్= సంసారుల రక్షణార్థమైయున్న స్వామిని; తనతు+ అన్బర్క్కు= తనయెడప్రీతి గలవారియెడ; అన్బు+ఆకుమ్= ప్రీతినిచూపుము.

వివ:– తన శ్రీపాదములనే యుపాయముగా నాశ్రయించిన వారికి ఆశరీరావసానమున మోక్ష మిచ్చువాడై తిరుక్కణ్ణపురము నందుగల స్వామి తనభక్తులను మిక్కిలి ప్రీతితో రక్షించును.

విశే:– ఇట నీ శ్లోకార్థము ప్రకరణోచితము:–

**శ్లో॥ మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయం కథం చన,
దోషో యద్యపి తస్య స్యాత్ సతామేతదగర్హితమ్.**

–శ్రీమద్రామాయణము

నా మైత్రి (శరణము) గోరి నన్ను చేరినవానిని నేనెంతి ప్రమాదములో చిక్కుకొన్నను లెక్కచేయను. వానిని రక్షించి తీరెదను. అని గదా శ్రీరామచంద్రుడు విభీషణుడు తన్నాశ్రయింప వచ్చినపుడు చేసిన ప్రతిజ్ఞ!

**6. అన్బ నాకుమ్ తనతా ళడైన్దార్కెల్లామ్,
శెమ్బొ నాక త్తవుణనుడల్ కీణ్డవన్,
నన్బొ నేయ్న్ద మతిళ్ శూళ్z తిరుక్కణ్ణపుర,
త్తన్బన్, నాళుమ్ తన మెయ్యర్కు మెయ్యనే.**

టీక:– తన తాళ్= తన శ్రీచరణములను; ఆడైన్దార్క్కు+ఎల్లామ్= పొందినవారందరి విషయముగా; అన్బన్+ఆకుమ్= ప్రీతిచేయువాడును; శెమ్= ఎర్రని; పొన్= బంగారమువంటి; ఆకత్తు= శరీరముగల; అవుణన్= హిరణ్యకశిపుని; ఉడల్= శరీరమును; కీణ్డవన్= చీల్చినవాడును; నన్‌పొన్= మేలిమిబంగారముచే; ఏయ్న్ద= నిర్మింపబడిన; మతిళ్= ప్రాకారముతో; శూళ్z= చుట్టబడిన; తిరుక్కణ్ణపురత్తు= ఆపురములో; అన్బన్= ప్రీతితోనిలిచిన స్వామి; తన్‌మెయ్యర్క్కు= తనయందు పరమార్థబుద్ధి గలవారికి; నాళుమ్= సదా; మెయ్యన్= పరవార్థబుద్ధితోనే యుండును.

వివ:– ఆశ్రితవ్యామోహముతో హిరణ్యకశిపుని సంహరించి తిరుక్కణ్ణ పురమున వేంచేసియున్న శ్రియఃపతి అనన్య ప్రయోజనముతో తన్నాశ్రయించిన చేతనుల ననన్యప్రయోజనముగానే రక్షించును.

**7. మెయ్య నాకుమ్ విరుమ్బి త్తొళుzవార్కెల్లామ్,
పొయ్య నాకుమ్ పుఱమే తొళుzవార్కెల్లామ్,
శెయ్యిల్ వాళై యుకళుమ్ తిరుక్కణ్ణపుర
త్తైయన్, ఆకత్తణైప్పార్ క ట్కణియనే.**

టీక:– విరుమ్బి= ఆశపడి; తొళుzవార్క్కు+ఎల్లామ్= (అనన్యప్రయోజనులై) ఆశ్రయించినవారందరికి; మెయ్యన్+ఆకుమ్= యథార్థముగా సేవ సాదించును; పుఱమే= ప్రయోజనాంతరులై; తొళుzవార్క్కు+ఎల్లామ్= ఆశ్రయించువారందరికి; పొయ్యన్+ఆకుమ్= తనస్వరూపము ప్రకాశింపజేయుడు; శెయ్యిల్= పొలములందు; వాళై= మత్స్యములు; ఉకళుమ్= త్రుళ్ళింతలాడుచుండు; తిరుక్కణ్ణపురత్తు+ఐయన్=

పరమబంధు వగు శ్రియఃపతి; ఆకత్తు= హృదయమున; అణైప్పార్కట్కు= ధ్యానించువారికి; అణియన్= సులభుడు (అగును).

వివ:– ఆ పురమందలి శ్రియఃపతి ధనాదిప్రయోజనాంతరములతో తన్ను కోరినవారి కవి ఇచ్చి తాను మాత్రము వారికి దుర్లభుడుగ నుండును. అవి యేవియు గోరక యనన్యప్రయోజనులై తన నాశ్రయించినవారి కత్యంత సులభు డగును.

8. అణియ నాకుమ్ తనతాళడైన్దా ర్కెల్లామ్,
పిణియుమ్ శారా పిఱవి కెడుత్తాళుమ్,
మణిపొ నేయ్న్ద మతిళ్ శూళ్z తిరుక్కణ్ణపురమ్
పణిమిన్, నాళుమ్ పరమేట్టితన్ పాతమే.

టీక:– మణి= రత్నములతోను; పొన్= బంగారముతోను; ఏయ్న్ద= నిర్మితమైన; మతిళ్= ప్రాకారములతో; శూళ్z= చుట్టబడిన; తిరుక్కణ్ణపురమ్= అచ్చట నున్న; పరమేట్టితన్= వైకుంఠనాథుని; పాతమ్= శ్రీపాదములను; నాళుమ్= అనుదినము; పణిమిన్= ఆశ్రయింపుడు; తనతాళ్= తన శ్రీపాదములను; అడైన్దార్క్కు+ఎల్లామ్= పొందినవారందరకును; అణియన్+ఆకుమ్= సులభు డయి ఉండును; పిణియుమ్= వ్యాధులును; శారా= చేరవు (నశించును); పిఱవి= జన్మమును; కెడుత్తు= పోగొట్టి; (స్వామి) ఆళుమ్= పరిపాలించును.

వివ:– రత్నములనడుమ చెక్కిన బంగారపుప్రాకారములు గల తిరుక్కణ్ణపురవాసి యగు శ్రీవైకుంఠనాథుని శ్రీపాదముల నాశ్రయించిన వారందరకు నాస్వామి యత్యంత సులభుడై సకలదుఃఖములను సంసారమునుగూడ పోగొట్టును.

9. పాతనాళు మ్బణియ త్తణియుమ్ పిణి,
ఏతమ్ శారావెనక్కే లిని యెన్ కుఱై,

వేతనాపర్ విరుమ్బుమ్ తిరుక్కణ్ణపుర
త్తాతియానై, అడైన్దా ర్కల్ల లిల్లైయే.

టీక:– పాతమ్= (తన) శ్రీపాదములను; నాళుమ్= ప్రతిదినము; పణియ= ఆశ్రయింపగా; పిణి= పాపములు; తణియన్= నశించును; ఏతమ్= ఉత్తరాఘములు; శారా= చేరవు (శేషింపవు); ఇని= ఇక; ఎనక్కు= నాకు; ఎన్= ఏమి; కుఱై= కొరత (కలదు); వేతమ్+నావర్= వేదములు జిహ్వాపైగల బ్రాహ్మణులు; విరుమ్బుం= ఆశించు; తిరుక్కణ్ణపురత్తు= ఆపురమున; అతియానై= జగత్కారణుని; అడైన్దార్క్కు= ఆశ్రయించిన వారికి; అల్లల్= దుఃఖము; ఇల్లై= లేదు.

వివ:– తన శ్రీచరణములను శరణముగా చేరినవారందరికిని సర్వ పాపములను పోగొట్టునట్టియు, సంతత వేదపారాయణముచే ధన్యులగు శ్రీవైష్ణవు లాశ్రయించు నట్టిదియునగు తిరుక్కణ్ణపుర మునందలి స్వామిని నేను రక్షకునిగా నంది కృతార్థుడ నైనాను.

10. ఇల్లై యల్ల లెనక్కే లిని యెన్ కుఱై,
అల్లి మాత రమరుమ్ తిరుమార్పినన్,
కల్లి లేయ్న్ద మతిళ్ శూళ్z తిరుక్కణ్ణపురమ్
శొల్ల, నాళుమ్ తుయర్ పాడు శారావే

టీక:– అల్లి= కమలవాసినియగు; మాతర్= మగువ (లక్ష్మీ దేవి); అమరుమ్= నివసించు; తిరుమార్పినన్= సుందర వక్షము గలవాడు నివసించునట్టిదియు; కల్లిల్= రాళ్ళచే; ఏయ్న్దు= కట్టబడిన; మతిళ్= ప్రాకారములచే; శూళ్z= చుట్టబడిన; తిరుక్కణ్ణపురమ్= ఆ పురమున; శొల్ల= పలుకునపుడే; నాళుమ్= ప్రతిదినము; తుయర్= దుఃఖము; పాడు= దరినిగూడ; శారా= చేరదు; ఎనక్కు= నాకు; అల్లల్= దుఃఖము; ఇల్లై= లేదు; ఇని= ఇక; ఎన్కుఱై= ఏమికొంత! (కలదు).

వివ:– లక్ష్మీవిరాజమాన వక్షఃస్థలముతో స్వామి వారు వేంచేసియున్న తిరుక్కణ్ణపురముయొక్క తిరునామము ననుసంధించిన చాలును. అట్టివారి సకలదుఃఖములును నశించి పోవును.

11. పాడు శారా వినై పత్తఱ వేణ్డువీర్,
మాడ నీడు కురుకూర్చడకోపన్, శొల్
పాడిలాన తమిళాzయిరత్తు ళిప్పత్తుమ్,
పాడి యాడి ప్పణిమి నవన్తాళ్కళే.

టీక:– వినై= దుఃఖములు; పాడు= ప్రక్కను; శారా= చేరకుండునట్లు; పత్తఱవేణ్డువీర్= సమూలముగ నశింపజేయ దలచితి రేని; మాడం= భవనములచే; నీడు= ఉన్నత మగు; కురుకూర్= కురుకాధిపతి; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= సాయించిన; పాడల్+ఆన= గానరూపమై; తమిళ్z= ద్రావిడ వేద మైన; ఆయిరత్తుళ్= వేయిలో; ఇప్పత్తుం= ఈపదిపాశురములను; పాడి= పాడి; ఆడి= అభినయించి; అవన్తాళ్కళ్= వాని= శ్రీపాదములు; పణిమిన్= ఆశ్రయింపుడు.

వివ:– ఓ చేతనులారా! మీ పాపములు సవాసనముగా పొగొట్టుకొన దలచినచో నమ్మాళ్వారుల యీపది పాశురములను భక్తితో ననుసంధించి శ్రియఃపతి శ్రీపాదముల నాశ్రయింపుడు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

దశమ శతకము

శ్రీమతే రామానుజాయ నమః

దశమ శతకము

మొదటి దశకము

తాళతామరై

అవ :- అవిద్యాదివిరోధులను నిరసించి కాలమేఘమువంటి సర్వేశ్వరుడే తన్ను శ్రీవైకుంఠమునకు తీసికొనిపోవునని

నిశ్చయించి వానినే ప్రపత్తి చేయుచున్నారు ఆళ్వారులు:-

1. తాళతామరై త్తడమణివయల్ తిరుయోకూర్
నాళు మేవి నన్గమర్న్దు నిన్ఱశురరై త్తకర్క్కుమ్,
తోళు నాన్గుడై చ్చురికుళzల్ కమలక్కణ్ కనివాయ్,
కాళమేకత్తై యన్ఱి మత్తొన్ఱిలమ్ కతియే.

టీక :- తాళ=మంచి నాళముగల, తామరై= తామర పూవులు, తడమ్= తటాకమును, అణి= అలంకరించుచున్న, వయల్= పంటచేలుగల; తిరుమోకూర్= ఆశించి; నన్గు= టత్తదా; అమర్న్దు నిన్ఱ= అమరియున్న వాడును' అశురరై= అసురులను; తకర్క్కుమ్= నుగ్గు చేయవాడును; నాన్గుతోల్+ఉడై= నాల్గు భుజములను; శురి= సుదులు తిరిదిన; కుళzల్= కేశములను; కమలమ్+కణ్ = కమలములవంటి నేత్రములను; కని= స్నిగ్ధమగు; వాయ్= అధరమునుగల; కాలమేకత్తై+అన్ఱి= కాలమేఘమువంటి సర్వేశ్వరుని తప్ప; మత్తు+ఒన్ఱు+కతి = వేరొకగతి; (ఉపాయము) ఇలమ్= కలవారము కాము.

వివ :- మంచి కాడలు గల తామర పువ్వులు తటాకములు నలంకరించుచున్న పొలములతో చుట్టబడినది అందమైన తిరుమోకూరు పట్టణము.

అందు వేంచేసియున్న దివ్యావయవసుందరు డగు కాలమేఘప్పెరుమాళ్ అను స్వామితప్ప మరణ మను మహాభయమునుండి నన్ని తరులు రక్షింపజాలరు. కాన వానినే ఆశ్రయించెదను.

2. ఇలజ్గతి మత్తో న్టెమ్మైక్కుమ్ ఈన్దణ్డుళాzయిన్,
అలజ్గల ఙ్కణ్ణి యాయిరమ్ పేరుడై యమ్మాన్.
నలజ్గొళ్ నాన్మఱై వాణర్కళ్ వాళ్z తిరుమోకూర్,
నలజ్గళzలవనడినిళzల్ తరు మన్డియామే.

టీక :– ఈన్= వెలికివచ్చు పూతగల; తణ్= చల్లని; తుళాz యిన్= తులసియొక్క; అలజ్గల్= చలించుచున్న; అమ్= అంద మగు; కణ్ణి= మాలను; ఆయిరమ్= వేయి; నలమ్కొళ్= దయాగుణము గల; అమ్మాన్= స్వామియు; నలమ్కొళ్= దయాగుణము గల; నాల్+మఱై= నాలుగు వేదములకును; వాణర్= నిర్వాహకు లగు శ్రీవైష్ణవులు; వాళ్z= నివసించుచున్న; తిరువోకూర్= తిరువోగూరులో విజయం చేసియున్న వాడును అగు; నలమ్= మంచి; కళzల్+అవన్= శ్రీపాదములుగల సర్వేశ్వరుని; అడినిళzల్= పాద మల నీడ అను; తడమ్+అన్డి= తటాకమును తప్ప; మత్తు+ఒన్టు= మరొకదానిని; యామ్= మనము; ఎమ్మైక్కుమ్= సమస్త జన్మములందును; కతి+ఇలమ్= ఉపాయముగా గల వారము కాము,

వివ:– నిరతిశయ భోగ్య మగు సౌందర్యమును, అనుసంధించి యుజ్జీవింపదగిన తిరునామ సంపదయు–గలిగియుండి తిరుమోకూరులో వేంచేసియున్న సర్వేశ్వరుని శ్రీపాదచ్ఛాయ తప్ప మనకు మరొక రక్షణ లేదు.

3. అన్డియా మొరుపుక లిడ మిలమెన్టెన్టల త్తి,
నిన్టు నాన్ముక నరనొడు తేవర్కళ్ నాడ,
వెన్టి మ్మూవుల కళిత్తుళzల్ వాన్ తిరుమోకూర్,
నన్టు నామిని నణుకుతుమ్ నమతిడర్ కెడవే.

టీక :– అన్డి= (నిన్ను) తప్ప; యామ్= మేము; ఒరుపుకల్+ ఇడమ్= వేరొక ఉపాయము; ఇలమ్= కలవారము కాము; ఎన్టు+ఎన్టు+అలత్తి= అని పలుమారు ఘోషించి; నిన్టు= (అనన్య ప్రయోజనులై) నిలచి; నాన్ముకన్+అన నొడు= బ్రహ్మరుద్రాదులతో గూడ; తేవర్కళ్= దేవతలు; నాడ= ఆశ్రయించుటకై; వెన్టు= (వారి విరోధులను), జయించి; ఇమ్మూవులకు= ఈమూడులోకములను; అళిత్తు=రక్షించి; ఉళzల్వాన్= సంచరించు సర్వేశ్వరుని; తిరువోకూర్= తిరుమోకూరును; నామ్= మనము, నమతు= మన; ఇడర్= విరోధులు; కెడ= నశించునట్లు; నణ్ణు= చక్కగా నణకుతుమ్= ఆశ్రయించెదము.

వివ :– నీవు తప్ప మాకు వేరుపాయము లేదు అని పలుమారు పలికి బ్రహ్మరుద్రాది దేవతలు గూడ ఆశ్రయించునట్టి తిరుమోకూరులో వేంచేసియుండు నిన్ను అనన్యప్రయోజనులమైన మేముమాదుఃఖములు నశింపజేయుటకు ఆశ్రయింతుము

4. ఇడర్ కెడ వెమ్మై ప్పోన్దళియా యెన్టెన్టేత్తి,
శుడర్కొళ్ శోతియై త్తేవరుమ్ మునివరుమ్ తొడర,
పడర్కొల్ పామ్బణై ప్పళ్ళికొళ్వాన్ తిరుమోకూర్,
ఇడర్కెడ వడిపరవుతుమ్ తొణ్డీర్ వమ్మినే

టీక :– ఇడర్=(మా) ఎదరు; (దుఃఖము) కెడ= నశించునట్లు సోన్డు= వేంచేసి; ఎమ్మై= మనలను; అళియాయ్= రక్షింపుము. ఎన్టు+ఎన్టు = అని పలుమరు స్తుతించి; శుడర్ కొళ్= ఉజ్జ్వలమై; శోతియై= తేజోమయుడగు తన్ను; తేవరుమ్= దేవతలును; మునివరుమ్= మునులును; తొడర= ఆశ్రయించునట్లు; తిరుమోకూర్= తిరుమోకూరులో; పడర్కొళ్= విశాలఫణములు గల; పామ్బు= ఆది శేషువను; అణై= శయ్యపై; పళ్ళికొళ్వాన్= ఓభ క్తులారా! ఇడర్= (మన) దుఃఖము; కెడ= నశించునట్లు; పరవుతుమ్= స్తుతింతము. వమ్మిన్= రండు.

వివ:- "స్వామీ; మాదుఃఖములు నశించునట్లు నీవు వచ్చి మమ్ము రక్షింపుము" అని పలుమూరు స్తుతించి దేవతలు సైతమాశ్రయింపనను వగునట్లు తిరుమోకూరులోనున్న ఓ శ్రీవైష్ణవులారా! శేషశయ్యపై శయనించి యున్న శ్రియః పతిని ఆశ్రయించి ఉజ్జీవింతము రండు.

5. తొణ్డీర్ వమ్మిన్ నమ్శుడరొళి యొరు తని ముతల్వన్,
అణ్ణ మూవుల కళన్దవనణి తిరుమోకూర్,
ఎణ్డిశైయు మీన్కరుమ్బొడు పెరుఞ్జెన్నె ల్విళైయ,
కొణ్ణ కోయిలై వలఞ్జెయ్ తిఙ్గాడుతుమ్ కూత్తే.

టీక:- నమ్= మనకు ప్రాప్యుడై; శుదర్+ఒళి= మిక్కిలి ప్రకాశించు శరీరముతో; ఒరుతనిముతల్వన్= ఉపాదానకారణము, నిమి త్తకారణము తానేయయి; అణ్ణమ్= బ్రహ్మాండమున నున్న; మూవులకు= మూడు లోకములకను; అళన్దవన్= కొలచిన స్వామి; అణి= శ్లాఘ్య మైన; తిరుమోకూర్= ఆయూరిలో; ఎణ్తిశైయుమ్= ఎనిమిది దిక్కులందు; ఈన్= పండుచున్న; కరుమ్బొడు= చెరుకులతో పెరుమ్= గొప్ప; శెమ్+నెల్= ఎర్రధాన్యము; విళైయ= పండునట్లు; కొణ్ణ= తనకు నివాసముగాగొన్న; కోయిలై= కోవెలను; వలమ్ శెయ్తు=ప్రదక్షిణము చేసి; ఇఙ్గు= ఈ లోకమున; కూత్తాడుతుమ్= నృత్యము చేసెదము; తొణ్డీర్= ఓ భక్తులారా! వమ్మిన్= రండు.

వివ:- అప్రాకృతోజ్జ్వల విగ్రహుడై సర్వకారణభూతుడై మూడు లోకములను కొలచిన సర్వేశ్వరుడు చక్కని చెరుకు, మంచి ధాన్యము పండుచున్న తిరుమోకూరులో వేంచేసియున్నాడు. అట్టి దివ్య మందిరమునకు ప్రదక్షిణము చేసి అచట నృత్యము చేసి నిరతిశయ బ్రహ్మానందానుభవము నందెదము రండు.

6. కూత్తన్ కోవలన్ కుతత్తువల్లశురర్కళ్ కూత్తమ్,
ఏత్తుమ్ నఙ్గట్కు మమరర్కుమ్ మునివర్క్కు మిన్బన్,

వాయ్ త్త తిణ్పణై వళవయల్శూళ్z తిరుమోకూర్,
ఆత్తన్, తామరైయడియన్హి మత్తిలమరణే.

టీక:- కూత్తన్= కుంభనృత్యము చేయువాడును. కోవలన్= గోపాలుడును; కూత్తత్తు ఉన్మత్తులై; వల్= బలిష్ఠులైన; అశురర్= అసురులకు; కూత్తమ్= మృత్యువైన వాడును; ఏత్తుమ్= స్తుతించుచున్న; నఙ్గట్కుమ్= మనకును; అమరర్క్కుమ్= నిత్యసూరులకును; మునివర్క్కుమ్= మునులకును; ఇవ్బన్= భోగ్యభూతుడును; వాయ్త్త= సమృద్ధమై; తణ్= చల్లని. పణై= కొలనులతోను; వళమ్= పండిన; వయల్= పొలములతోను; ఆత్తన్= ఆప్తముడగు సర్వేశ్వరుని; తామరైయడియన్హి= శ్రీపాదపద్మములు తప్ప; మత్తు+అరణ్= ఇతరరక్షణ; ఇలమ్= కలవారము కాము.

వివ :- కుంభనృత్యము చేయు గోపాలుడును, బలిష్ఠు లగు రాక్షసులపాలిటి మృత్యుదేవతయును, మనకును నిత్య సూరులకును, ఋషులకును భోగ్యభూతుడును, సమృద్ధ మైన చల్లని కొలనులతోను, పండిన పొలములతోను నిండిన తిరుమోకూరున వేంచేసియున్నవాడును, నగు సర్వేశ్వరుని శ్రీపాదములు తప్ప మనకు వేరు రక్షణ లేదు.

వివ :- స్వామి వరాహరూపియై భూదేవి కనుగ్రహించిన యా శ్లోకద్వయ మిట సంగ్రహణీయము:-

శ్లో॥ స్థితే మనసి సుస్వస్థే శరీర సతి యో నరః,
ధాతుసామ్యే స్థితే స్మర్తా విశ్వరూపం చ మా మజమ్,

శ్లో॥ తత స్తం మ్రియమాణం తు కాష్ఠపాషాణసన్నిభమ్,
అహం స్మరామి మద్భక్తం నయామి పరమాం గతిమ్.
-వరాహ పురాణము

మనస్సు, శరీరము సరియగు స్థితిలో నుండి సప్తధాతువులు పనిచేయుచున్నపుడు నన్నేమానవుడు స్మరించునో అట్టివాడు స్మృతికోల్పోయి

కాష్ఠపాషాణములవలె పడియుండినపుడు వానిని నేనే స్మరించి ఆ నాభక్తులకు ఉత్తమగతిని ప్రసాదింతును.

7. మత్తి లమరణ్ వాన్ పెరుమ్బాళ్z తనిముతలా,
శుత్తు నీర్ పడై త్తత న్వళిzత్తోన్ ముని ముతలా,
మత్తుమ్ తేవరోడులకు శెయ్‌వాన్ తిరుమోకూర్,
శుత్తి నామ్ వలమ్ శెయ్యు నమ్‌తుయర్ కెడుమ్‌కడితే.

టీక :– వాన్= అపరిచ్ఛిన్నమై; పెరుమ్= గొప్ప; తని= సాటిలేని; పాళ్z= మూలప్రకృతి; ముతలా= మొదలుగా; శుత్తుమ్= అండమునకు చుట్టునున్న; నీర్ మహాజలమును; పడైత్తు= సృష్టించి; అతన్‌వళిz= ఆమామున; తోల్= అనాదిమై; ముని= మననశీలు డగు బ్రహ్మ, ముతలా= మొదలగు; మత్తుమ్‌తేవరోడు= సమస్త దేవలతోగూడ; ఉలకు = లోకములను; శెయ్‌వాన్= సృష్టించు సర్వేశ్వరుడున్నట్టి, తిరుమోకూర్= తిరుమోకూరును, నామ్= మనము; శుత్తి= చుట్టి; వలయ్‌శెయ్యు= ప్రదక్షిణము చేయగా; కడితే= శీఘ్రముగనే; నమ్‌తుయర్= మనదుఃఖము; కెడుమ్= నశించును.

వివ :– బ్రహ్మాది సకల చరాచరాత్మకములను సృష్టించి రక్షించిన శ్రియః పతియొక్క నివాసభూమి తిరుమోకూరును ప్రదక్షిణము చేసినవారి సకల దుః ఖములును నశించును.

8. తుయర్ కెడుమ్ కడితడైస్తు వన్దడియవర్ తొళుzమిన్,
ఉయర్‌కొళ్ శోలై యొణ్ణడమణి యొళి తిరుమోకూర్,
పెయర్‌క ళాయిర ముడైయ వల్ల రక్కర్ పుక్కుళుzన్ద,
తయరతన్ పెత్త మరతకమణిత్తడ త్తినైయే.

టీక :– ఉయర్‌కొళ్= ఉన్నత మగు; శోలై= తోటలును; ఒణ్ = సుందర మగు; తడమ్= తటాకములను; అణి= అలంకారముగా గల; ఒళి= ఉజ్జ్వల మగు; తిరుమోకూర్= తిరుమోకూరులో వేంచేసియున్న వాడును; ఆయిరమ్= వేయి; పెయిర్‌కళ్= వేరులను; ఉడైయ= కలిగిన; వల్= బలిష్టులగు; అరక్కర్= రాక్షసులు; పుక్కు=ప్రవేశించి; అళుzన్ద= మునుగునట్లు; తయరతన్= దశరథ చక్రవర్తి; పెత్త= కన్నట్టి; మరతక మణి+తడ త్తినై= మరకత మణివలెనంద మగు తటాకమువంటి శ్రీరామునియొక్క అడియవర్= ఓ భక్తులారా; వన్దు= వచ్చి; అడైస్తు= సమిపించి; తొళుzమిన్= ఆశ్రయింపుడు; కడితు= శీఘ్రముగనే; తుయర్=(మి) దుఃఖము; కెడుమ్= నశించును.

వివ:– ఆకసము నంటు వృక్షముల గల తోటలును చల్లని తటాకములును అలంకారముగా గల తిరుమోకూరులో వేంచేసియున్ని వాడును, యజ్ఞశత్రువు బ్రహ్మశత్రువు మొదలగు పేర్లు గల అనేక రాక్షసులు ప్రవేశించి మునిగిపోవునట్టి సుందర తటాకము వంటివాడును అగు శ్రీరామచంద్రు నాశ్రయించినచో మీ పాపము లన్నియు తక్షణమే నశించును.

విశే :– శ్రీరామచంద్రుడు జటాయువున కుత్తమగతి ననుగ్రహించిన యీశ్లోకద్వయ మిట ననుసంధేయము :–

శ్లో॥ యా గతి ర్యజ్ఞశీలానా మాహితాగ్నే శ్చ యాగతిః,
అపరావర్తినాం యా చ యా చ భూమిప్రదాయినామ్,

శ్లో॥ మయా త్వం సమనుజ్ఞాతో గచ్ఛ లోకా ననుత్తమాన్,
గృధ్రరాజ మహాసత్య సంస్కృతశ్చ మయాప్రజ.

–శ్రీ మద్రామాయణము

యజ్ఞశీలులకు ఆహితాగ్నులకు అపరావర్తులకు భూమిప్రదాతలకు లభించు గతియే నీకు గూడ కలుగుగాక; మహాసత్వుడవగు గృధ్రరాజా నీవు నాచేత సంస్కృతుడవై నా యనుజ్ఞనంది యుత్తమ లోకముల నందుకొమ్ము.

9. మణి త్తడ త్తడిమలర్‌కణ్గళ్ పవళచ్చెవ్వాయ్,
అణిక్కొళ్ నాత్తడన్దోళ్ తెయ్‌వ మశురరై యెన్టుమ్,

తుణిక్కుమ్ నల్లరట్ట నుఱై పొళిzల్ తిరుమోకూర్,
నణిత్తు నమ్ముడై నల్లరణ్ నామడైన్దనమే.

టీక :– మణి= మణివలె నిర్మల మును; తడత్తు= తటాకము వలె చల్లనివియు అగు; అడి= శ్రీపాదములును; మలర్కణ్గళ్= పద్మనేత్రములను; పవళమ్= పగడము వలె; శెమ్= ఎఱ్ఱని; వాయ్= అధరమును; అణిక్కొళ్= అలంకారమైన; తడమ్= విశాలమైన; నాల్తోళ్= నాలుగు భుజములును గల; తెయ్వమ్= దేవతయైన వాడును; అశురరై= అసురులను; ఎన్రుమ్=ఎల్లప్పుడును; తుణిక్కుమ్= తునకలుగా చేయుచున్న; వల్లరట్టన్= బలిష్ఠుడునుఅగు సర్వేశ్వరుడు; ఉఱై= నివసించు; పొళిzల్= తోటలుగల; తిరుమోకూర్= తిరుమోకూరను; నమ్ముడై= మన; నల్+అరణ్= మంచి రక్షక దేశము; నణిత్తు= సమిపించినది; నామ్= మనము; అడైన్దనమ్=(దానిని) పొందినాము.

వివ:– మణివంటి నిర్మల మయిన తటాకమువలె చల్లనైన శ్రీపాదములును, పద్మనేత్రములును, పగడమువలె ఎఱ్ఱని అధరమును విశాల చతుర్భుజములును గలిగి రాక్షసులను తునాతునకలుగ చేయు సర్వేశ్వరుడు వేంచేసియున్న మనకు రక్షక మైన తిరుమోకూరును చేరినాము.

10. నామడైన్ద నల్లరణ్ నమక్కెన్రు నల్లమరర్,
తీమై శెయ్యుమ్ వల్లశురరై యఞ్జి చ్చెన్రడైన్దాల్
కామరూపమ్ కొళుణ్డెzన్దళిప్పాన్ తిరుమోకూర్,
నామమే నవి న్రెణ్ణుమి నేత్తుమిన్ నమర్ కాళ్.

టీక :– నమక్కు= మన రక్షణార్థమై; నామ్అడైన్ద= మన మాశ్రయించిన; నల్+అరణ్= మంచి రక్షకస్థానము; ఎన్రు= అని, నల్+ అమరర్= ఉపాయము గల దేవతలు; తీమైశెయ్యుమ్= బాధ పెట్టుచున్న; వల్ – బలము గల; అశురరై= అసురులకు; అఞ్జి=భయపడి; శెన్రు= వెళ్ళి; అడైన్దాల్= ఆశ్రయించుటచేత; కామరూపమ్+కొణ్ణు= మోహనావతార మెత్తి; ఎళుzన్దు= బయలుదేరి; అళిప్పాన్= (వారిని) రక్షించిన సర్వేశ్వరు దున్న; తిరుమోకూర్= తిరుమోకూరుయొక్క; నామమే= తిరునామములనే; నమర్కాళ్= ఓ మనబంధువులారా!; నవిన్రు= పలికి; ఎణ్ణుమిన్= ధ్యానించుడు; ఏత్తుమిన్= స్తుతించుడు.

వివ:– ఓ బంధువులారా! దేవతలు; అసురులచేత అమృతము నకై బాధింపబడి తిరుమోకూరు చేరి ప్రపత్తి చేయగా అప్పుడు మోహిన్యవతార మెత్తి యసురులను మోహింపజేసి దేవతలను రక్షించిన శ్రియఃపతికి నివాస మగు తిరుమోకూరు యొక్క తిరునామముల ననుసంధించి స్తుతింపుడు.

11. ఏత్తుమిన్ నమర్కాన్రుళ్ తాన్ కుడమాడు
కూత్తనై, క్కురుకూర్చ్చడకోపన్ కుత్తేవల్కళ్,
వాయ్త్త వాయిరత్తు ళ్ళివైవణ్ తిరుమోకూర్క్కు
ఈ త్తప త్తివై యేత్తవల్లార్ క్కిడర్ కెడుమే.

టీక :– నమర్ కాళ్= ఓ బంధువులారా! ఏత్తుమిన్= స్తుతింపుడు, ఎన్రు= అని ఉదేశించి; తాన్= తాను; కుడమ్+ఆడుమ్+కూత్తనై= కుంభనృత్యము చేసినవాని విషయముగా, కురుకూర్+శడకోపన్= కురుకాధిపతి నమ్మాళ్వారులు పలికిన; కుత్తేవల్= అంతరంగకైంకర్యరూపమై; వాయ్త్త= అనురూప మయిన; ఇవై ఆయిరత్తుళ్= ఈ వేయి పాశురములలో; వణ్= సుందర మగు; తిరుమోకూర్ = తిరుమోకూర్ కు; ఈత్త= సమర్పించిన; ఇవై పత్తుమ్= ఈ పదియు; ఏ త్తవల్లార్క్కు= స్తుతించువారికి; ఇడర్= దుఖము; కెడుమ్= నశించును.

వివ :– కుంభనృత్యము చేసిన సర్వేశ్వరుని విషయమై అంతరంగ కైంకర్యరూపముగ కురుకాధిపతి నమ్మాళ్వారులు సాయించిన యాపదిపాశురముల సభ్యసించువారికి మోక్షవిరోధు లగు సర్వప్రతిబంధకములును ఆ కాలమేఘ స్వామి సహాయముచే నశించును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

రెండవ దశకము

కెడుమిడరాయవెల్లామ్

అవ :- పరమపదమున చేయదగిన కైంకర్యములు తిరువనంతపురమున అనంతపద్మనాభస్వామికి చేయవలె నను చున్నారు ఆళ్వారులు:-

1. **కెడుమిడరాయ వెల్లామ్ కేశవా వెన్న, నాళుమ్,**
కొడువినై శెయ్యమ్‌కూత్తిన్ తమర్ కళుమ్ కుఋకల్లార్,
విడముడై యరవిళ్ వళ్ళి విరుమ్బినాన్ శురుమ్బలత్తుమ్,
తడముడై వయలనన్దపురనకర్ ప్పుకుతు మిన్హే.

టీక :- కేశవా ఎన్న= కేశవా అని పల్కగా; ఇడర్+ఆయ+ఎల్లామ్= దుఃఖము లన్నియు; కెడుమ్= నశించును; నాళుమ్= ప్రతిదినమును; కొడువినై= క్రూర కర్మములను; శెయ్యుమ్= చేయుచున్న; కూత్తిన్ తమర్ కళుమ్= యముని దూతలును; కుఋకకిల్లార్= దగ్గరకు రారు; విడమ్= ఉడై= విషము గల, అరవిల్= ఆది శేషునిపై, పళ్ళివిరుమ్బినాన్= పవ్వళింపగోరిన పద్మనాభు డున్నదియు, శెరుమ్బు= తుమ్మెదలు, అలత్తు= ఝుంకారము చేయు చున్న, తడమ్+ఉడై= తటాకములు గలదియు అగు అనన్దపురమ్+ నకర్= అనంతపురమను మహానగరమును; ఇన్హే= ఇపుడే; పుకుతుమ్= ప్రవేశింపుదు.

వివ:- ఓ భక్తులారా! కేశవ నామసంకీర్తనము చేసిన వెనువెంటనే సర్వపాపములును నశించును. యమ దూతలు బాధింపరు. కాన పద్మనాభస్వామి అనంతశాయియై పవ్వళించియున్న తిరువనంతపురమును వెంటనే చేరుకొనుదు.

విశే :- యముడు తనదూతలతో విష్ణుభక్తులను చెనకబోకు డని పల్కిన మాట లిట నుదాహరణీయము :-

శ్లో: **స్వపురుష మభివీక్ష్య పాశహస్తం**
పదతి యమః కిల తస్య కర్ణమూలే;
పరిహర మధుసూదన ప్రపన్నాన్
ప్రభు రహ మన్యనృణా మవైష్ణవానామ్.
క్రిందిపద్య మీభావమునే విశదీకరించును:-

ప. **పరమదయానిధే; పతితపావననామ; హరే; యటంచు సు**
స్థిరమతులై సదా భజనసేయు మహాత్ముల పాదధూళి నా
శిరమున దాల్తు మీరటకు చేరకుడంచు యముండు కింకరో
త్కరముల కానవెట్టునట- దాశరథీ; కరుణాపయోనిధీ:
-దాశరథీ శతకము.

ఈ విషయమే యాక్రింది పాశురమున గూడ వివరింపబడినది:-

పా. **కావలిన్ పులనై వైత్తుక్కలితన్నై క్కడక్క ప్పాయ్న్దు**
నావలి ట్టుళిzతరుకిన్హోమ్ నమన్దమర్ తలైకళ్‌మీతే;
మూవుల కుణ్డుమిళ్zన్ద ముతల్వ ; నిన్ నామమ్‌క త్త
ఆవలిప్పుడైమై కణ్ణా యరఙ్గమానకరుళానే.
- తిరుమాల

ఆశ్రితులను కాపాడుటకై ఉభయకావేరి మధ్యమున కోవెలలో నిత్యనివాసము చేయు స్వామీ, మహాప్రళయసమయమున లోకము లన్నిటిని చిరుబొజ్జలో నుంచుకొనిమరల సృష్టించిన జగత్కారణభూతుడా, నీ తిరునామములను ఆచార్యముఖమున అభ్యసింవ గలిగినందున యముని తలమీదను, యమదూతల తలలమీదను పాదము లుంచి దిగ్విజయము చేయుచు సంచరించుచున్నాము. ఇక మాకేమి భయము? మాకేమి లోపము :

2. ఇన్టుపోయ్ పుకుతిరాకి లెళుzమైయు మేతమ్‌శారా,
కున్టు నేర్ మాడమాడే కురున్దు శేర్ శెరున్ది పున్నై,
మన్టలర్ పొళిz లనన్ద పురనకర్ మాయ న్నామమ్,
ఒన్టు మోరాయిరమా ముళ్ళువార్ క్కుమ్బ రూరే.

టీక :– ఇన్టు= ఇప్పుడు; పోయ్= పోయి; పుకుతిర్+ఆకిల్=ప్రవేశించినచో; ఎళుzమైయుమ్= ఎల్లప్పుడును; ఏతమ్= దుఃఖము; శారా= చేరదు; కున్టునేర్= పర్వతము వంటి; మాడమ్= గృహములు గలదై; మాడే= వానిప్రక్క; శేర్ = చేరిన; కురున్దు= బండి గురువింద వృక్షములును; శెరున్ది= శెరున్ది వృక్షములును; పున్నై= పొన్నవృక్షములును గలిగి; మన్ను=పరిమళము; అలర్= వ్యాపించిన; పొళిzల్= తోటలు గల; అనన్దపురనకర్= తిరువనంతపురమందలి; మాయన్= ఆశ్చర్యభూతుడగు స్వామియొక్క; ఒన్టు= ఒక నామమ్= తిరునామము; ఓర్+ఆయిరమ్+ఆమ్=సహస్ర ముఖములుగా రక్షించును; ఉళ్ళువార్క్కు= (దానిని) ఉచ్చరించువారికి, ఉమ్బర్+ఊర్= పరమపదమే (ప్రాప్యము).

వివ:– ఓ భాగవతులారా! పద్మనాభుడు వేంచేసియున్న తిరువనంతపురము చేరినవారి సకలపాపములును పెనుగాలికి దూదిపింజెలవలె తూలిపోవును. వానియొక్క తిరునామ మనుసంధించినచో అది సహస్రముఖములుగా పెరిగి భక్తులకు పట్టనికోటయై కాపాడును.

3. ఊరుమ్ పుట్కొడియు మఃఁతే యులకెల్లా ముణ్డు మిళ్zన్దాన్,
శేరుమ్ తణ్ణనన్దపురమ్ శిక్కెన ప్పుకుతి రాకిల్,
తీరుమ్ నోయ్‌వినైక ళెల్లామ్ తిణ్ణనా మఱియచ్చొన్నోమ్
పేరు మోరాయిరత్తు ళొన్టు నీర్ పేశుమినే.

టీక :– పుళ్= గరుడుని; ఊరుమ్=(వాహనముగా) నడిపించును. కొడియుమ్= ధ్వజమును; అఃఁతే= ఆ గరుత్మంతుడే; ఉలకు, ఎల్లామ్= లోకముల నన్నిటిని; ఉణ్డు= మ్రింగి; ఉమిళ్zన్దాన్= క్రక్కినవాడు; శేరుమ్=చేరియున్న; తడమ్= చల్లని; అనన్దపురమ్= తిరువనంతపురమును; శిక్కెన= అనన్య ప్రయోజనులై; పుకుతిర్+ ఆకిల్= ప్రవేశించితి రేని; నోయ్= దుఃఖములును; వినైకళ్+ఎల్లామ్= పాపములును అన్నియు; తీరుమ్= తీరిపోవును; నామ్= మేము; అఱియ= (మీరు) ఎరుగునట్లు; తిణ్ణమ్= దృఢముగా; శొన్నోమ్= చెప్పినాము; పేరుమ్+ఓర్+ఆయిరత్తుళ్= ఒక వెయ్యి తిరునామములలో; ఒన్టు= ఒకటి; పేశుమిన్= పలుకుడు.

వివ :– ఓ శ్రీవైష్ణవులారా! గరుత్మంతుడు వాహనముగాగల గరుడధ్వజుడే లోకముల నన్నిటిని ప్రళయకాలమున మ్రింగి సృష్టికాలమున వెలికి గ్రక్కినాడు. అట్టి స్వామి అనంతునిపై శయనించిన తిరువనంతరపురమును చేరినపుడే మీ సర్వప్రతిబంధకములును నశించును. మీరు వాని దివ్య నామములు కీర్తించి తద్గుణానుభావామృతాస్వాదమత్త చిత్తులు కండు.

విశే:– ఇట నీశ్లోకము ప్రసంగరమణీయము.

శ్లో॥ మో మాం నామసహస్రేణ స్తోతు మిచ్ఛతి పాండవ,
సోఽహ మేకేన శ్లోకేన స్తుత ఏవ న సంశయః.
(విష్ణుసహస్రనామ స్తోత్రము)

సహస్రనామములతో స్వామిని కీర్తింపదలచి శక్తిలేక ఒకనామము పల్కినను ఆ ఒక్కదానితోనే శ్రీ మహావిష్ణువు ప్రహృష్టాంతరంగుడై ఆ సహస్రనామ పారాయణఫలమును అనుగ్రహించును.

4. పేశుమిన్ కూశ మిన్టి ప్పెరియనీర్ వేలై శూళ్zన్దు,
వాశమే కమళుzమ్‌శోలై వయలణి యనన్దపురమ్,
నేశమ్ శెయ్‌తుఱైకిన్టానై నెఱిమైయాల్ మలర్‌కళ్ తూవి,
పూశనై శెయ్‌కిన్టార్‌కళ్ పుణ్ణియమ్ శెయ్‌తవాఱే.

టీక:– పెరియ= గొప్ప; నీర్= జలము గల; వేలై= సముద్రముచే, శూzళ్= చుట్టబడి, వాశమ్= (సు) వాసన, కమళుzమ్= వీచుచున్న; శోలై=

తోపులు గల; వయల్= పంటచేలతో; అణి= అలంకరింపబడిన; అనన్దపురమ్= తిరువనంతపురమున; నేశమ్ శెయ్తు= నేస్తము(ఆశ)చేసి; ఉఱైకిన్టానై= నివసించు స్వామిని; నెఱిమైయాల్= అనన్యప్రయోజనముగా; మలర్కళ్= పూవులు; తూవి= సమర్పించి; పూశనై= పూజన (భగవదారాధన)ను; శెయ్కిన్టార్కళ్= చేయునారు; పుణ్ణియమ్= పుణ్యము; శెయ్త+ఆఱు= చేసినవిధమును; కూశమ్+ఇన్టి= సంకోచము లేక; పేశుమిన్= పల్కుడు.

వివ:– మహాజలసాగర పరివేష్టితమై సుగంధమహోద్యానముల తోను పంటచేలతోను అలంకరింపబడిన తిరువనంతపుర మహానగరముపై మోజుపడిస్వామి అచట నిత్యనివాసము చేయుచున్నాడు. అట్టి అనంత పద్మనాభస్వామిని అనన్య ప్రయోజనులై పుష్పములతో పూజించి యారాధించు పుణ్యాత్ములభాగ్యమే భాగ్యముగదా!

5. పుణ్ణియమ్ శెయ్తు నల్ల పునలొడు మలర్కళ్ తూవి,
ఎణ్ణుమి నెన్దైనామ మిప్పిఱ ప్పఱుక్కు మప్పాల్,
తిణ్ణనా మఱియ చ్చొన్నోమ్ శెఱిపొళిz లనన్దపురత్తు,
అణ్ణలార్ కమలపాత మణుకువా రమర రావార్.

టీక :– పుణ్ణియమ్= (భక్తిరూప) పుణ్యము; (భాగ్యము) శెయ్తు= చేసి; నల్లపునల్+ఒడు= మంచి తీర్థముతోగూడ; మలర్కళ్= పుష్పములను; తూవి= ఉంచి; ఎన్దై= నాస్వామియొక్క; నామమ్= తిరునామములను; ఎణ్ణుమిన్= కీర్తింపుడు; (అది) ఇ+పిఱప్పు= ఈ జన్మములను; అఱుక్కుమ్= ఛేదించును; అప్పాల్= తర్వాత; శెఱి=నిబిడమగు; పొళిzల్= తోటలు గల; అనన్దపురత్తు= తిరువనంతపురమున విరాజిల్లియున్న; అణ్ణలార్= స్వామివారియొక్క; కమలపాతమ్= కమలములను బోలిన శ్రీపాదములను; అణుకువార్= ఆశ్రయించువారు; అమరర్+ఆవార్=నిత్య సూరు లగుదురు; నామ్= మేము; తిణ్ణమ్= దృఢముగా; అఱియ (అందరు)= తెలిసికొనునట్లు; శొన్నోమ్= పల్కినాము.

వివ :– తిరువనంతపురమున పవళించియున్న పద్మనాభస్వామి భక్తితో నారాధించి యాశ్రయించినవారు సకలపాపములు పోనెట్టి మోక్షమును చేరుదురు. ఇది ముమ్మాటికి యథార్థము.

6. అమరరాయ్ త్తిరికిన్టార్క ట్కాతిశే రనన్దపుర త్తు,
అమరర్కోనర్ చ్చిక్కి న్దఙ్గకప్పణి శెయ్వర్ విణ్ణోర్,
నమర్గళో శొల్ల క్కేణ్మిన్ నాముమ్బోయ్ నణుక వేణ్డుమ్,
కుమరనార్ తాతై తున్బమ్ తుడై త్త కోవిన్దనారే.

టీక :– కుమరనార్= కుమారస్వామికి; తాతై= తండ్రి రుద్రునికి; తున్బమ్= (బ్రహ్మహత్యా) దుఃఖమును; తుడైత్త= పోగొట్టిన; కోవిన్దనార్= గోవిందుడును; అమరరాయ్= దేవతలై; తిరికిన్టార్కట్కు= తిరుగుచున్న దేవతలకు; ఆతి= ఆదికారణము అగు సర్వేశ్వరుడు; శేర్= పవళించిన; అనన్దపురత్తు= తిరువనంతపురమున; అమరర్కోన్= నిత్యసూరిస్వామి విష్వక్సేనుడు; అర్చిక్కిన్టు= అర్చించు చున్నాడు. అఙ్గు= ఆయారాధనలో; విణ్ణోర్= నిత్యసూరులు; అకమ్+ పణి= అంతరంగసేవ; శెయ్వర్= చేయుదురు; నమర్కళో= ఓ బంధువులారా! శొల్ల+ కేణ్మిన్= (నేను) చెప్పుమాట వినుడు; నామమ్= మనమును; పోయ్= పోయి; నణుకవేణ్డుమ్ = ఆ (దివ్యదేశము) పొందవలెను.

వివ :– రుద్రుని బ్రహ్మహత్యా పాతకమును తుడిచిపెట్టిన వాడును సర్వదేవతలకు మూలకారణమును నగు సర్వేశ్వరుడు పవళించి యున్న తిరువనంతపురమునకు వచ్చి నిష్వక్సేనాది నిత్యసూరులు కూడ ఆ స్వామికైంకర్యము చేయుచుందురు. అట్టి ఆ దివ్యదేశమే మనకు ప్రాప్యము.

7. తుడైత్త కోవిన్దనారే యులకుయిర్ తేవుమ్ మత్తుమ్,
పడైత్త వెమ్పరమమూర్ త్తి పామ్బణై ప్పళ్ళికొణ్డాన్,
మడైత్తలై వాళై పాయుమ్ వయలణి యనన్దపురమ్,
కడైత్తలై శీయ్క్క ప్పెత్తాల్ కడువినై కళైయలామే.

టీక :– ఉలకుమ్ = లోకములను; తేవుమ్= దేవతలను మత్తుమ్= మిగిలిన; ఉయిర్= ప్రాణులను; తుదై త్త= సంహరించిన; కోవిన్దనార్= గోవిందు డగు శ్రీకృష్ణుడును పడైత్త= వానిని సృష్టించిన; ఎమ్ పరమమూర్తి= మన సర్వ శేషియు; పామ్పు+అణై= పాపసెజ్జమిద; పళ్ళికొణ్డాన్= పవలించినస్వామి యున్నదియు; మడై+తలై= నీరుపారు ప్రదేశములందు; వాళై= మత్స్యములు; పాయుమ్= ఎగురుచున్న; వయల్= పొలములు; అణి= అలంకారముగా గలదియు; అనన్దపురమ్= అనంతపురముయొక్క; కడై+తలై= ముంగిళ్ళ యందు; శీయ్క్క+పెత్తాల్= సమ్మార్జనము చేయు భాగ్యము పొందినచో; కడువినై= చెడ్డదుఃఖములను (గూడ), కళైయలామ్= పోగొట్టుకొన వచ్చును.

వివ :– సర్వలోకములను సర్వదేవతలను ఇతరప్రాణులను సంహరించిన గోవిందుడే పద్మనాభుడై ఆదిశేషుడను పడకమీద తిరువనంతపురమున పవ్వళించియున్నాడు. మత్స్యములు త్రుళ్ళిపడుచున్న పంటచేలు అలంకారముగా గల ఆనగరమున మనము స్వామివారి కైంకర్యము చేసినచో ఇతర దివ్య దేశములకు పోయి కైంకర్యము చేయలేకపోతిమేయను మహా దుఃఖము మనకు తీరును.

8. **కడువినై కళైయ లాకుమ్ కామనై ప్పయన్ద కాళై,**
ఇడవకై కొణ్డతెన్బ రెళిzలణి యనన్దపురమ్,
పడముడై యరవిల్ పళ్ళి పయిన్టవన్పాతమ్ కాణ,
నడుమినో నమర్గళుళ్ళీర్ నాము మక్కతియ చ్చొన్నోమ్

టీక :– కడువినై= క్రూరపాపములను; కళై యల్+ఆకుమ్= పోగొట్టుకొనవచ్చును; కామనై= మన్మథుని; పయన్ద= పుట్టించిన; కాళై= యువకుడు కృష్ణుడు; ఎళిzల్= సౌందర్యమును; అణి= అలంకారముగా గల; అనన్దపురమ్= తిరువనంతపురమును; ఇడమ్+ వకై= వాసస్థానముగా; కొణ్డతు= స్వీకరించెను; ఎన్బర్= అందురు; పడమ్+ఉడై= పడగలు గల; అరవిల్= ఆదిశేషునిపై. పళ్ళి=

ఆదరముతో; పయిన్టవన్= పవ్వళించినవాని; పాతమ్= శ్రీనాదములను; కాణ= సేవించుటకై; నమర్కళ్+ఉళ్ళీర్= మన బంధువులారా!; నడుమినో= వెళ్ళుడు; (ఈమాట) నామ్= మేము, ఉమక్కు= మీకు, అఱియ= తెలియునట్లు; శొన్నోమ్= చెప్పితిమి.

వివ:– ఓ అనుకూలులారా! తిరువనంతపురమున ఆది శేషునిపై పవ్వళించిన పద్మనాభస్వామివారి శ్రీచరణయుగళిని సేవింప పయనముకండు. మీసకల దుఃఖములును నశించును. నా యీ మాటను గట్టిగా విశ్వసింపుడు.

9. **నాముమ క్కతియ చ్చొన్న నాళ్గళుమ్ నణియవాన,**
శేమన న్గుడైత్తు క్కణ్డీర్ శెఱిపొళిz లనన్దపురమ్,
తూపనల్ విరై మలర్కళ్ తువళఱ వాయ్న్దుకొణ్డు,
వామననడి క్కెన్టేత్త మాయ్న్దఱుమ్ వినైకళ్ తానే,

టీక :– నామ్= మేము; ఉమక్కు= మికు; అఱియ= తెలియనట్లు; శొన్న= చెప్పిన; నాళ్కళుమ్= దినములును; నణియవాన= సమీపించినవి; శెఱి= నిబిడ మైన; పొళిzల్= తోటలు గల; అనన్దపురమ్= తిరువనంతపురము; నన్గు= మంచి; శేమమ్= క్షేమమును; ఉడైత్తు+కణ్డీర్= కలది సుడీ; తూపమ్= ధూపము; నల్= మంచి; విరల్= పరిమళమును గల; మలర్= పూవులు; తువళ్+అఱ= దోషములేకుండు నట్లు; ఆయ్న్దు+కొణ్డు= తెచ్చి; వామనన్+అడిక్కు+ ఎన్టు= (ఇవి) వామనునిపాదముల కని; ఏత్త= స్తుతింపగా ; వినైకళ్= కైంకర్యవిరోధులు; తానే= స్వయముగా; మాయ్న్దు+అఱుమ్= నశించిపోవును.

వివ :– ఓ బంధువులారా! నాకిపుడు కాలము సమీపించినది. ఇక మీద మీకు తత్వముపదేశించువా రెవరునులేరు. కాన మీరు శీఘ్రముగనే తిరువనంతపురమునకు వెళ్ళి కైంకర్యము చేయుడు. మీ ప్రతిబంధకము లన్నియు నశించును.

10. మాయ్న్దఱుమ్ విణైకళ్ తానే మాతవా వెన్న, నాళుమ్
ఏయ్న్దపొన్ మతి ళనన్దపురనక రెన్దై క్కెన్ఱు,
శాన్దొడు విళక్కమ్ తూపమ్ తామరై మలర్కళ్ నల్ల,
ఆయ్న్దు కొణ్డేత్తవల్లా రన్దమిల్ పుకళ్zనారే

టీక :– మాతవా= శ్రీమాధవ; ఎన్న= అని పల్కినపుడే; విణైకళ్= పాపములు; తానే= స్వయముగానే; మాయ్న్దఱుమ్= నశించును; ఏయ్న్ద= అనురూప మైన; పొన్మతిళ్= సువర్ణప్రాకారము గల; అనన్దపురనకర్= తిరువనంతపురమున పవ్వళించిన; ఎన్దైక్కు+ఎన్ఱు= మాస్వామికి అని; నల్ల= మంచి; శాన్దు+ఒడు= చందనముతో గూడ; విళక్కమ్= దీపమును; తూపమ్= ధూపమును; తామరై మలర్కళ్= తామరపూవులను; నాళుమ్= ప్రతిదినమును; ఆయ్న్దుకొణ్డు= శోధించి గ్రహించి; ఏ త్తవల్లార్= స్తుతింపగలవారు; అన్దమ్+ఇల్= అంతము లేని; పుకళ్zనార్= శేషత్వప్రసిద్ధిగలవా రగుదురు.

వివ :– స్వర్ణప్రాకారపరివేష్టిత మగు తిరువనంతపురమున వేంచేసి యున్న శ్రియఃపతిని పుష్పాద్యుపకరణములు సంపాదించుకొని వెళ్ళి ఆశ్రయించినవారు గొప్ప కీర్తి నందుకొందురు.

11. అన్దమిల్ పుకళ్z నన్దపురనకరాతి తన్నై,
కొన్దలర్ పొళిzల్ కురుకూర్ మాఱన్ శొల్లాయిరత్తుళ్
ఐన్దినోడైన్దుమ్వల్లారణైవర్పో యమరులకిల్,
పైన్దొడి మడన్దైయర్ తమ్ వేయ్మరు తోళిణైయే.

టీక :– అన్దమ్+ఇల్= అనంత మగు; పుకళ్z= కీర్తిగలవాడై; అనన్దపురనకర్= తిరువనంతపురమునపవళించి; ఆతితన్నై= జగత్కారణు డగు శ్రియః పతివిషయమై; కొన్దు= పూవులు; అలర్= వికసించుచున్న; పొళిzల్= తోటలు గల; కురుకూర్= కురుకాధిపతి; మాఱన్= నమ్మాళ్వారులు; శొల్= పల్కిన; ఆయిరత్తుళ్= వేయిలో; ఐన్దునోడు+ఐన్దుమ్= ఐదుతో ఐదు; (పది) వల్లార్= అభ్యసించువారు;

పోయ్= వెళ్ళి; అమర్+ఉలకిల్= శ్రీవైకుంఠమున; పై= సుందరము లగు; తొడి= హస్తాభరణములు గల; మడన్దైయర్తమ్= అప్సరసలయొక్క; వేయ్మరు= వెదురువలె విలక్షణ మగు; తోళ్–ఇణై= భుజములతో చేయబడిన బ్రహ్మాలంకారములను; అణైవర్= పొందుదురు.

వివ :– అవధిలేని కీర్తితో తిరువనంతపురమున పవళించియున్న యనంతపద్మనాభస్వామిని గురించి పుష్పసమృద్ధోపవనోపశోభిత మగు కురుకాపురి నుండు నమ్మాళ్వారులు ప్రసాదించిన యాపదిపాశురములనభ్యసించువారు శ్రీవైకుంఠమును చేరి మంచి హస్తాభరణములు గల అప్సరః స్త్రీలచే తమ విలక్షణ హస్తములతో బ్రహ్మాలంకారము చేయించుకొను భాగ్యము పడయుదురు.

విశే :– ఇట నీ శ్రుతి వాక్యము ప్రమాణము :–

శ్రు. తంపంచశతా న్యప్సరసాం ప్రతిధావంతి
శతం మాలాహస్తాః, శత మంజనహస్తాః, శతం వాసోహస్తాః
శతం భూషాహస్తాః, శతం చూర్ణహస్తాః,
తంబ్రహ్మాలంకారే ణాలంకుర్వంతి.

అర్చరాది మార్గమున వైకుంఠమును చేరిన ముక్తపురుషునికి ఐదు వందలమంది అప్సరఃస్త్రీలు ఎదుర్కొని ఘనస్వాగత మిత్తురు. నూరు మంది పుష్పమాలాహ స్తములతో, నూరుగురు అంజనహ స్తములతో, నూరుగురు వస్త్రహ స్తములతో. నూరుమంది సుగంధ చూర్ణహస్తములతో నూరుమంది భూషణహ స్తములతో ఆతనిని బ్రహ్మాలంకారముతో నలంకరించి శ్రీమన్నారాయణునివద్దకు కొనిపోదురు. అహో ఏమి యీ ముక్తాత్మ యొక్క భాగ్యపరిపాకము.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

మూడవ దశకము

వేయ్మరుతోళిణై

అవ :– తమ వియోగావస్థ నొకనాయకి మాటలుగా నన్యాపదేశముగా ఆళ్వారులు సాయించుచున్నారు:

1. వేయ్మరు తోళిణై మెలియుమాలో
మెలివు మెన్తనిమైయుమ్ యాతుమ్నోక్కా
కామరు కుయిల్కళుమ్ కూవుమాలో
కణమయి లవై కల న్దాలుమాలో,
ఆమరు విననిరై మేయ్క్క నీపో
క్కొరు పక లాయిర మూళిzయాలో,
తామరైక్కణ్గళ్ కొణ్డీర్తియాలో
తకవిలై తకవిలైయేనీ కణ్ణా

టీక :– వేయ్–మరు= వెదురును బోలిన; తోళిణై= భుజములు రెండును; మెలియుమ్= వాడిపోవుచున్నవి; ఎన్= నా; మెలివుమ్= శైథిల్యమును; తనిమైయుమ్= విశ్లేషమును; యాతుమ్= దేనిని; నోక్కా= చూడకుండ; కామరు= పరస్పర మనురాగము గల; కుయిల్కళుమ్= కోకిలలును; కూవుమ్= కూయుచున్నవి; కణమ్= గణములుగా నున్న; మయిల్–అవై= నెమళ్ళు; కలన్దు= (పరస్పరము) కలసికొని; ఆలుమ్= నృత్యము చేయుచున్నవి; మరువు= (నీయందు) స్నేహముగల; ఇనమ్= గుంపుగా నున్న; ఆనిరై= గోగణమును; మేయ్క్క= మేపుటకు; నీ= నీవు; పోక్కు= పోవుచున్న; ఒరుపకల్= ఒకదినము; ఆయిరమ్–ఊళిz= యుగములు వేయిగా నున్నది; తామరై= పద్మములవంటి; కణ్గళ్కొణ్డు= నేత్రములతో చూచి; ఈ ర్తి= బాధించుచున్నావు; కణ్ణా= కన్నయ్యా; నీ= నీవు; తకవు– ఇలై= దయగలవాడవు కావు; తకవు–ఇలై= దయగల వాడవు కావు.

వివ :– ఓ కృష్ణా! నీవికమీద గోవులను మేపుటకు అడవి కేగినచో నీవు సాయంకాలము ఇల్లు చేరువరకు నాకు ప్రొద్దు మిక్కిలి కష్టముతో గడచును. ఇప్పుడే కోకిలలు మయూరములు మధురకూజితములతో నన్ను మిగుల బాధించుచున్నవి. ఈయవస్థలో నన్ను విడిచిపోవుచున్న నీ నిర్దయకంత మెక్కడ?

విశే :– ఇట నీపద్యరత్న ముదాహరణీయము :–

నీవడవిం బగ ల్దిరుగ నీకుటిలాలకలాలితాస్య మి
చ్ఛావిధిఁ జూడకున్న నిమిషంబులు మాకు యుగంబులై చనున్,
కావున రాత్రులైన నినుఁ గన్నుల నెప్పుడుఁ జూడకుండ ల
క్ష్మీవర! ఱెప్ప లడ్డముగఁ జేసె నిదేల విధాత క్రూరుఁడై,
–ఆంధ్ర భాగవతము

2. తకవిలై తకవిలైయే నీకణ్ణా
తడములై పుణర్తో ఱుమ్ పుణర్ చ్చిక్కారా
శుక వెళ్ళమ్ విశుమ్బిఱ న్దటివై మూళ్zక్క
చ్చూళ్zన్దతు కనవెన నీఙ్గి యాఙ్గే
అకవుయి రకమకన్దోఱు ముళ్ పు
క్కావియిన్ పరమర్ల వేట్కైయన్దో,
మికమిక విని యున్నైప్పిరివైయామాల్
వీవనిన్ పశునిరై మేయ్క్కప్పోక్కే.

టీక :– కణ్ణా = కృష్ణా; నీ= నీవు; తకవిలై తకవిలై= మిక్కిలి నిర్దయుడవు. తడమ్= విశాల మగు; ములై= స్తనములను; పుణర్తొరుమ్= సంశ్లేషించినపుడెల్ల; పుణర్ చ్చిక్కు= సంశ్లేషమునకు; ఆరా= లోబడని; శుకమ్= వెళ్ళమ్= సుఖ ప్రవాహము; విశుమ్బిఅన్దు= ఆకాశము నతిక్రమించి; అటివైమూళ్zక్కు= బుద్ధి చెడునట్లు;

శూళ్zన్దు= వ్యాపించి; అతు= ఆసుఖము; కనవు+ఎన= స్వప్నము వలె; నీజ్గి= నశించి; ఆజ్గే= ఆ యవస్థలో; ఉయిరకమ్= ప్రాణమున కాధార మగు; అకమకన్దోఋమ్= లోలోల; వేట్కై= అభినివేశము; ఉళ్ పుక్కు= ప్రవేశించి; అవియిల్ పరమ్+అల్ల= ఆత్మ కసహ్యమై యున్నది; అన్దో= అయ్యో; మిక మిక= పలుమారు; ఉన్నై= నిన్ను; పిరివై+ఆమ్= విశ్లేషించునట్లున్న; నిన్= నీ; పశునిరై; మేయ్క్క+ పోక్కు= ఆవులను మేపుటకై వెళ్ళుట; వీవ= నశించుగాక!

వివ :- కృష్ణా! నీవు సంశ్లేషించినపుడు కలిగిన గొప్పయా నందము కూడ నీ విశేషమును తలచినపుడు స్వప్నము పలె నత్యల్పముగా కనుపడు చున్నది. అంతలో నీయందున్న ప్రేమ నన్ను మిక్కిలి బాధించుచున్నది, ఇక మీద నైన నీవు ఆవులను మేపుటకు వెళ్ళకుము.

3. **వీవనిన్ పశునిరై మేయ్క్కప్పోక్కు**
వెవ్వుయిర్ కొ ణ్డెనతావి వేమాల్,
యావరుమ్ తుణై యిల్లై యానిరున్దు
న్నఞ్జనమేనియై యాట్టమ్ కాణేన్,
పోవత న్టొరుపకల్ నీయకన్టాల్
పొరుకయల్ కణ్ణిణై నీరుమ్‌నిల్లా,
శావతివ్వాయ్ క్కులత్తాయ్‌చ్చి యోమాయ్
పిఱన్దవి త్తణ్ణియో న్తనిమై తానే.

టీక :- నిన్ పశునిరై= నీపు ఆవులను మేవుటకు; మేయ్క్క+పోక్కు= వెళ్ళినయెడల; వీవన్=(నేను) నశించెదను. ఎనతు+శీవి= నా యాత్మ; వెవ్వుయిర్– కొణ్డు= వేడి వేడిగా నిట్టూర్పు వదలుచు; వేమ్= దగ్ధ మగుచున్నది; తుణై= సహాయము; యావరుమ్= ఎవరును; ఇల్లై= లేరు; యాన్= నేను; ఇరున్దు; బ్రతికి యుండియు; అఞ్జనమ్+ మేనియై= శ్యామమగు తిరుమేను గల; ఉన్= నీ; ఆట్టమ్= సంచారమును; కాణేన్= చూడకయున్నాను; నీ = నీపు; అకన్టాల్= విశ్లేషించినచో; ఒరుపకల్= (ఆ) ఒక దినము గూడ; పోవతు+ అన్టు= పోకుండ నున్నది; పొరు=పోరు పోరునట్టి; కయల్+మత్స్యములవంటి; కణ్ణినై= నేత్రద్వయమున; నీరుమ్‌నిల్లా= నీరు నిలువకుండ కారుచున్నది; ఆయ్+కులత్తు= గొల్లకులమున; ఆయ్‌చ్చియోమ్+ఆయ్= గోపికయై పుట్టుట యను; తొళుzత్తైయోమ్లోపము గల తణ్ణియోమ్= భాగ్యము లేని మేమనుభవించుచున్న; ఇత్త నిమైతానే= ఈ విశ్లేషమే; శావతు= మరణప్రాయముగానున్నది.

వివ :- నీవు ఆవులను మేపుటకు వెళ్ళినచో నేను నిలువలేను, నాకు మరణము తప్పదు. నేను బ్రతికియుండి నీ నీలదేహము చూచుభాగ్యమునకు నోచుకొననైతిని గదా! నీవు నాకు కనుపడకుండ నున్నదినము ఒక యుగముగా నున్నది. నారెండుకన్నులనుండి నీరు ధారలు కట్టుచున్నది. గోపికలుగా పుట్టిన మాకు నీ విశ్లేషము మరణప్రాయముగా నున్నది.

4. **తొళుzత్తైయోమ్ తనిమైయుమ్ తుణై పిరన్దార్**
తుయరముమ్ నినై కిలై కోవిన్దా, నిన్
తొళుzత్తనిల్ పశుక్కళైయే విరుమ్బి
త్తుఅన్దెమ్మై యిట్టవై వేయ్క్క ప్పోతి,
పళుzత్త నల్లముతినిన్ శాత్తు వెళ్ళ
మ్మావియేన్ మనమకన్దోఋముళ్‌పు
క్కళుzత్త, నిన్ శెజ్గనివాయి న్కళ్వ
ప్పణి మొళిzనినైతొఱు మావి వేమాల్.

టీక :- కోవిన్దా= ఓ గోవిందా; తొళుzత్తైయోమ్= దాసులమై మే మనుభవించుచున్న; తనిమైయుమ్= విశ్లేషమును; తునై= సహాయభూతుడ వైన నిన్ను; పిరిన్దార్= విశ్లేషించిన మేమనుభవించుచున్న; తుయరముమ్= వ్యసనమును; నినైకిలై=

తలచక యున్నావు; ఉన్= నీ; తొళుzత్తనిల్= పశువులపాకలో నున్న; పశుక్కళై= ఆవులను; విరుమ్బి= ఆశించి; ఎమ్మై= మమ్ము; తురన్దు= వదలి; ఇట్టు= పడవేసి; అవై= ఆయావులను; మేయ్క్క= మేపుటకై; పోతి= పోతివి; పళzత్త= పరిపక్వమయిన; నల్ల+అముతినిన్= మంచి అమృతముయొక్క; ఇన్= మధుర మగు; శాత్తు వెళ్ళమ్= రసప్రవాహమువంటి; నిన్= నీ; శెమ్–కని= ఎర్రని పండు వంటి; వాయ్= అధరమున పుట్టిన; కళ్వమ్= కృత్రిమ మగు; పణిమొళిzనైచ్య వాక్యములను; నినైతొఱుమ్= తలచినపు డెల్ల; పావియేన్= ప్రతిబంధకము గల నా; మనమ్+అకమ్+తోఱుమ్= మనస్సులో నంతయు; ఉళ్ పుక్కు= ప్రవేశించి; అళుzత్త= స్థిరపరచగా; ఆవి= నా ప్రాణము; వేమ్= పరితపించు చున్నది.

వివ :– ఓ శ్రీకృష్ణా, మా ప్రావేణ్యమును; మా వైలక్షణ్యమును, చూడక మమ్ము వదలిపెట్టి గోరక్షణమం దాసక్తితో వెళ్ళినపుడు మాతో కొన్ని ఉపచారవాక్యములు పలికినావు. ఆమధురవాక్కులు మా మనస్సులో ఉండి మమ్ము మిక్కిలి బాధించుచున్నవి,

విశే :– ఇట నీపాశురభావము మననీయము :-

పా. పత్తు మఞ్జళ్ పూణి ప్పాలై మారొడు పావియల్
శిత్తల్ శితై తైఝ్గుమ్ తీమై శెయ్తు తిరియామే,
కత్తు త్తూళియుదై వేదర్ కానిదై క్కన్టిన్ పిన్
ఎత్తుక్కెన్పిళ్లై ళ్ళియై ప్పోక్కినేన్ ఎల్లే పావమే.

– పెరియాళ్వార్ తిరుమొళి

"ఈ గోకులమున నా గోపాలకృష్ణుడు పసుపలదిన బంగారు ఛాయగల దేహకాంతితో గొల్లపడుచుల గూడి యిటునటు తిరుగుచుండునుగదా! పిల్లలు వేడుకగా నిసుకతో చేసిన యిండ్లు కూలద్రోయుట మొదలగు తుంటరిపనులు చేయుచు నా బిడ్డ తిరుగుచుండును గదా! అతని నీపనులను జేయనీయక గోధూళితో నిండి కరకుబోయలు తిరుగునట్టి ఘోరవిపినముల కావులను మేపుటకు వంపినాను గదా! అయ్యో, నే నెంత పాపిని" అని యశోద వాపోవుచున్నట్లు పెరియాళ్వారులు చిత్రించుట యిందు గాననగును.

5. పణిమొళిzనినైతొఱు మావివేమాల్
పకల్నిరై మేయ్క్కియ పోయకణ్ణా
పిణి య విళ్zమల్లికై వాదై తూవ
ప్పెరుమతమాలైయుమ్ వన్దిన్టాలో,
మణిమికు మార్విల్ ముల్లైప్పో తెన్
వనములై కమళ్zవిత్తున్ వాయముతమ్ తన్దు,
అణిమికు తామరైక్కైయై యన్దో
అడిచ్చియో న్దలై మిశై నీయణియాయ్.

టీక :– పణిమొళిz=(నీ) ఓదార్పు మాటలను; నినైతొఱుమ్= తలచినపు డెల్ల; ఆవి= నాయాత్మ; వేమ్= దగ్ధ మగుచున్నది. పకల్= దినమున; నిరై= ఆవులను; మేయ్క్కియ= మేపుటకై; పోయ= పోయిన; కణ్ణా= కృష్ణా; పిణి= మొగ్గలు; అవిళ్z=వికసించుచున్న; మల్లికై= మల్లెపూవుల మిదుగా వచ్చిన; వాదై= ఉత్తరపు గాలి; తూవ= విసరుచుండగ; పెరుమతమ్= గొప్ప మదముగల; మాలైయుమ్= సాయంకాలమును; వన్దిన్టు= వచ్చినది; మణి= కౌస్తుభము; ముల్లై+పోతు= మొల్లపూవు; ఎన్ వనములై= నాసుందరస్తనములను; కమళ్విzత్తు= పరిమళింపజేసి; ఉన్ వాయముతమ్= నీ వాగమృతమును; తన్దు= ఇచ్చి; అణి= అలంకారముచే; మికు= సుందర మైన; తామరై= పద్మమువంటి;కైయై =శ్రీహస్తమును; అడిచ్చియోమ్తలైమిశై= దాసుల మగు మా తలల మీద; నీ= నీవు; అణియాయ్= ఉంచవలెను; అన్దో= అయ్యో!

వివ :– కృష్ణా! నీవు ఆవులను మేపుటకు వెళ్ళితివి. సంధ్యా కాలమును ఉత్తరపుగాలియు నన్ను మిక్కిలి బాధించుచున్నవి, కాన నీవు నన్ను కౌగలించుకొని నా శిరసుననీ శ్రీహస్తము నుంచి యోదార్పుము.

6. **అడియోచ్చి న్తలైమిశై నీయణియా**
యాళిzయఙ్కణ్ణా ఉన్కోలప్పాతమ్,
పిడి త్తతు నడువున క్కరివై యరు
మ్పలరతునిఱ్క వెయ్పెన్మై యాత్తోమ్
వడి త్తడ ఙ్గణ్ణినై నీరుమ్ నిల్లా
మనముమ్ నిల్లా వెమక్కతు తన్నాలె,
వెడుప్పు నిన్ పశునిరై మేయ్క్క ప్పోక్కు
వేమెమ తుయిరళzల్ మెళుzకిలుక్కే.

టీక :– ఆళిz= సాగర గంభీరమై; అమ్= అంద మైన; కణ్ణా= కన్నులు గల కృష్ణా; అడిచ్చియోమ్= దాసులమగు మాయొక్క; తలైమిశై= శిరస్సులిమిద; నీ= నీవు; అణి యాయ్= శ్రీహస్తము నుంచుము; నడువు= మధ్యమార్గమున; ఉన్= నీ; కోలమ్= అంద మగు; పాతమ్= శ్రీపాదములను; పిడి త్తతు= పట్టుకొనుటకై; అరివైయరుం= యువతుగల స్త్రీలు; ఉనక్కు= నీకు; పలర్= పలువురు (కలరు); అతునిఱ్క= అదితీ యుండగా; ఎంపెన్మై= మా స్త్రీత్వము ధరించి; ఆత్తోం= సహించియుండలేము; వడి= తీక్ష్ణమై. తడం= విశాల మగు; కణ్+ఇనై= రెండు నేత్రములందు; నీరుమ్= నీరును; నిల్లా= అడ్డులేక ప్రవహించుచున్నది; మనముమ్= మనస్సును; నిల్లా= స్థిరముగ లేదు; అతుతన్నాలే= కాన; నిన్= నీ; పశునిరై= గోగణమును; మేయ్క్క= మేపుటకై పోవుట; ఎమక్కు= మాకు; వెడిప్పు= హానికరముగ నున్నది. ఎమతు+ఉయిర్= మా యాత్మ; అళzల్= నిప్పువద్ద నున్న; మెళుzకిల్= మైవమువలె; ఉక్కు= కరగి; వేం= దగ్ధ మయిపోవుచున్నది.

వివ :– కృష్ణా, నీవెచ్చటి కేగినను, నీకు వలసిన గోపిక లనేకులున్నారు కాన నీ కేమియు తక్కువ లేదు. కానివేేము మాత్రము నిన్ను వదలియుండజాలము. మి విశ్లేషము మా కసహ్యాముగ నున్నది.

విశే :– ఇట నీ పాశురభావము సుసంగతము :–

పా. **అరియన యామిన్రు కాణ్గిన్టన, కణ్ణన్ విణ్ణినై యాయ్**
పెరియన కాతమ్ పొరుట్కో పిరివెన, ఞాల మెయ్త
ఉ్కరియన వొణ్ముత్తుమ్, పైమ్బొన్నుమ్ మేన్టియో రోకుడఞ్జై
ప్పెరియన కెణ్డైక్కులమ్, ఇలై యో వన్దు పేర్కిన్టవే.
–తిరువిరుత్తము

ఇందు భాగవతు లాళ్వారుల నేత్రసౌందర్యమను నిరుపమాన జ్ఞానమున కచ్చెరు వందుచున్నారు, శ్రీకృష్ణుని పరమపదమువలె పరమభోగ్య మగు నాయికా, నీనేత్రసౌందర్యమును మాభాగ్యవశమున జూచి మేమిప్పుడనుభవించుచున్నాము. భగవద్విరహకాతరతచే నాకులములై నీనేత్రములు వైవర్ణ్య మందినను, అవి ముక్తాభరణములు స్వర్ణాభరణములు ధరించినట్లు బాష్పముల మూలముగా శోభిల్లుచునే యున్నవి. శైత్యము చేతను, శోభచేతను తరళత్వము చేతను మీ నేత్రములు మత్స్యములను బోలుచున్నవి.

7. **వేమెమ తుయిరళzల్ మెళు కిలుక్కు**
వెళ్ళ్వళై మేకలై కళzన్టు వీళz
తూమలర్ క్కణ్ణినై ముత్తమ్ శోర
తునైములై పయన్దెన తోళ్కళ్ వాడ,
మామణివణ్ణావున్ శెఙ్గమలవణ్ణ
మెన్మలరడి నోవ నీపోయ్,
ఆమకిళ్zన్దుకన్దవై మేక్కిన్టున్నో
డశురర్కళ్ తలైప్పెయ్యిల్ యవఙ్గొలాఙ్గే

టీక :- వెళ్వళై= తెల్లని కరవలయములును; మేకలై= మేఖలయు (మొలనూలు)ను; కళzన్ఱువీళz= జారిపడునట్టును; తూ= స్వచ్ఛమైన; మలర్= (తామర) పూవు వంటి; కణ్ణినై= నేత్రద్వయమున; ముత్తమ్= ముత్తెమును బోలిన బాష్పబిందువులు; శోర= ప్రవహించునట్లును; తునైములై= క్రిక్కిరిసిన స్తనములు; పయన్టు= వివర్ణము లై; ఎనతోళ్కళ్= నాభుజములు; వాడ= వాడిపోవునట్లును మామణి= నీలరత్నమువంటి; వణ్ణా= కాంతిగలవాడా; శెవ్‌కమలవ్= ఎర్రతామరపూవు వలె; వణ్ణమ్= సుందరమై; మెన్‌మలర్= సుమసుకుమార మగు; ఉన్ ఆడి= నీశ్రీపాదము; నోవ= నొచ్చునట్లు; నీ= నీవు; పోయ్= పోయి; ఆ= ఆవులను; మకిళ్zన్దు= ఆశపడి. ఉకన్దు= ఆదరించి; అవై= ఆ యావులను; మేయ్క్కిన్టు= మేపుచున్న సమయమున; ఉన్+ఓడు= నీతోగూడ; అశుర్‌కళ్= అసురులు; తలై+పెయ్యిల్= యుద్ధమునకు పూనుకొన్నచో; యవఙ్గొల్= ఏమగునో(అని) ఎమతు+ఉయిర్= మాయాత్మ; అళzల్= అగ్నివద్దనున్న; మెళుzకిల్= మైనము వలె; ఉక్కు= కరగి; వేమ్= దగ్ధ మగుచున్నది.

విశే :- అడవికి పోయిన నీవిరహము భరింపలేక మాకరకంకణములు మొలనూలు జారిపోవుచున్నవి. కన్నులనుండి బాష్పములు ప్రవహించుచున్నవి. స్తనములు వివర్ణములై శిథిలము లగుచున్నవి. మాభుజములు వాడిపోవుచున్నవి. మేమిట్టి యవస్థలో నుండగా నీవావులను మేపుట కడవికి పోయినపుడు అచట నీతో రాక్షసులు యుద్ధము చేయవచ్చినచో నీ కేమి యుపద్రవము కలుగునో యని మేము మిక్కిలి భయపడుచున్నాము.

8. అశురర్గళ్ తలై ప్పెయ్యిల్ యవఙ్గో లాఙ్గె
న్నాళుzమె న్నారుయిరాన్ పిన్పో కేల్,
కశికైయుమ్ వేట్కైయు మళ్కలన్దు
కలవియుమ్ నలియు మెన్కై కళిzయేల్
పశిశెయున్ తామరైక్కణ్ణుమ్ వాయుమ్

కైకళుమ్ పీతకవుడై యుమ్ కాట్టి
ఒశిశెయ్ నుణ్ణిడై యిళవాయ్చ్చియర్ నీ
యుకక్కు నల్లవరొడు ముళిzతరాయే.

టీక :- అశురర్‌కళ్= అసురులు; తలై+పెయ్యిల్= పోరుకు తలపడినచో; యవఙ్గొల్+అఙ్గు+ఎన్టు= ఏమగునోయని; ఎన్+ఆరుయిర్= నాయాత్మ; ఆళుమ్= (దుఃఖమునమునిగి) బాధపడుచున్నది (కాన) ఆన్+పిన్= గోవులవెంట; పోకేల్= పోకుము; కశికైయుమ్= నీయెడ ప్రేమయును; వేట్కైయుమ్= వేడుకయు; కలవియుమ్= (నీ) కలయికయు; ఉళ్= లోపల; కలన్దు= కలసి; ప్రవేశించి; నలియుమ్ (మమ్ము) బాధించుచున్నవి; (కాన) ఎన్‌కైకళిzయేల్= నన్ను వదలిపోకుము; పశిశెయ్= వశీకరించుచున్న; తామరై= పద్మమువంటి; ఉన్‌కణ్ణుమ్= నీ నేత్రములును; వాయుమ్= అధరమును; కైకళుమ్= శ్రీహస్తములును; పీతక+ఉడైయుమ్= పీతాంబరమును; కాట్టి= చూపి; ఒశిశెయ్= శైథిల్యము గలిగి; నుణ్= నూక్ష్మ మగు; ఇడై= నడుము గల; ఇళ+ఆచ్చియర్= యువతు లగు గోపిక లయిన; నీ= నీవు; ఉకక్కుమ్= ఆశించు; నల్లవర్+ ఒడుమ్= విలక్షణ లగు స్త్రీలతోకూడ; ఉళిzతరాయ్= సంచరింపుమా!

వివ :- రాక్షసులకు నీకు నడుమ పోరు ఘోర మగుచో నీ కేమి యపాయము కలుగునో యని నాయాత్మ మిగుల బాధపడుచున్నది. కాన నీవు గోవులవెంట పోవలదు. నీయెడ ప్రేమయు అభిని వేశమును పెనవేసికొని నాలో చేరి నన్ను పీడించుచున్నది; కాన నన్ను వదలి వెళ్ళబోకుము. నీవచ్చుటకు వెళ్ళి గోపికలతో విహరింపదలచిన మాముందరనే యట్లు చేయుము. మాకూరట లభించును.

9. ఉకక్కు నల్లవరొడు ముళిzత న్దన్టన్
తిరువుళ్ళమిడర్ కెడు న్గోఱుమ్, నాఙ్గళ్
వియక్క విన్బుఱుతు మెన్పెన్మై యాత్తో

మెమ్బెరుమాన్ పశు మేయ్క్క ప్పోకేల్;
మిక ప్పల వశురర్గళ్ వేణ్డురువజ్గోణ్డు
నిన్డుళిzతరువర్ కఞ్జ నేవ
అకప్పడి లవరొడు నిన్నొడాఙ్గే
యవ త్తఙ్గళ్ విళైయు మెన్శొల్ కొళన్దొ

టీక :– ఉకక్కుమ్= నీవాశించుచున్న; నల్లవర్+ఒడుమ్= విలక్షణలగు స్త్రీలతో; ఉళిzతన్దు= విహరించి; ఉన్‌తన్= నీ; తిరు+ ఉళ్ళమ్= శోభాకర హృదయ మందలి; ఇడర్= వ్యసనము; కెడుమ్+తోఱుమ్= నశించునపుడెల్ల; నాఙ్గళ్= మేము; వియక్క= మిక్కిలి; ఇన్బుఱుతుమ్= సంతోషింతుము; ఎమ్+పెన్మై= మా స్త్రీత్వమును; ఆత్తోమ్= సహింపలేము; ఎమ్బెరుమాన్= ఓస్వామి; పశు= పశువులను; మేయ్క్క= మేపుటకు; పోకేల్= పోకుము; పల అశురర్= అనేక రాక్షసులు; కఞ్జనేవ= కంసునిచే ప్రేరేపింపబడి; వేణ్డు= వలసిన; ఉరువమ్= రూపములను; కొణ్డు= కైకొని; మిక= మిక్కిలి; నిన్డు= (నీముందుండి) ఉళిzతరు; వర్= సంచరింతురు; అకప్పడిల్= (వారికి) చిక్కినచో; అవరొడుం= వారితోను. నిన్నొడు= నీతోను; ఆఙ్గే= అచట; అవత్తఙ్గళ్= కపటయుద్ధములు; విళై యుం= కలుగును; ఎన్‌శొల్= నామాటలను; కొళ్= పరిగ్రహింపుము; అన్దో= అయ్యో!

వివ :– స్వామీ, నీతో కలసి సుఖించుట మాకు పరమసంతోష ప్రదము. కాననే నీవడవికి పోపుట మాకు మిక్కిలి సంతాపకరముగా నున్నది. మా సుఖముకంటె నీ సుఖమే మా కత్యంతాభీష్టము. కాన నీవడవికి పోకుండ నీకిష్టమైన గోపికలతో మాకండ్ల యెదుటనే విహరించి మాకానందము కల్గింపుము. రాక్షసభూయిష్ఠ మగు క్రూరాటవులకు వెళ్ళి మాకు క్లేశము కల్గింపకుము.

10. అవత్తఙ్గళ్ విళైయు మెన్‌శొళ్ కొళన్దొ
అశురర్గళ్ వన్‌కైయర్ కఞ్జ నేవ,
తవత్తవర్ మఱుకని న్డుళిzతరువర్

తనిమైయుం పెరితున క్కిరామనైయుం,
ఉవర్ త్తలై, ఉడన్ తిరికిలైయు మెన్టె
న్టూడుఱ వెన్నుడై యావి వేమాల్,
తివత్తిలుం పశునిరై మేయ్ప్పుకత్తి
చ్చెఙ్గనివా యెఙ్గళాయర్ తేవే.

టీక :– శెమ్= ఎర్రనై; కని= స్నిగ్ధమైన; వాయ్= అధరము గల; ఎఙ్గళ్= మా; ఆయర్ తేవు= గోపకులకు దేవా; (స్వామీ) వన్= బలిష్ఠ మగు. కైయర్= చేతులు గల; అశురర్= అసురులను; కఞ్జన్= కంసుదు; ఏవ= ప్రేరేపింపగా; తవత్తవర్= తపోనిష్ఠు లగు మునులు; మఱుక= మనోవ్యాకులులై; నిన్డు= ఉండి; ఉళిzతరువర్=సంచరింతురు; ఉనక్కు= నీకు; తనిమైయుం= ఒంటరిగాపోవుట; పెరితు= అధికముగానున్నది; ఇరామనైయిమ్= ఒలరామునితో గూడ= ఉవర్‌తలై మనస్సు కలుపుకొనక; ఉడన్= వానితో; తిరికిలైయుమ్= తిరుగకుండ నున్నావు; అవత్తఙ్గళ్= కపటయుద్ధములు; విళైయుమ్= సంభవించును; ఎన్డు+ఎన్డు= అని తలచి; ఎన్నుడై= నా; ఆవి= ఆత్మ; ఊడు+ఉఱ = లోపల తగులనట్లు; వేమ్= దగ్ధ మగుచున్నది; అన్దో= అయ్యో; ఎన్‌శొల్= నామాటను; కొళ్= వినుము; తివత్తిలుమ్– దివము (పరమపదము) న వసించుట కంటె; పశునిరై మేయ్ప్పు= గోవులను మేపుట; ఉకత్తి= ప్రియముగా నెంచి తివి గదా!

వివ :– స్నిగ్ధ మైన యధరముతో నొప్పుచున్న మాగోపకుల స్వామీ! బలిష్ఠు లైన రాక్షసులు కంసునిచే ప్రేరితులయి నిన్ను బాధించుటకు అడవులలో సంచరించుచున్నారు. బలరాముని గూడ వదలి నీవడవిలో ఏకాకిగా తిరుగు చున్నావు. నిన్ను తలచినంతనే నా మనస్సు మిక్కిలి భీతి చెందుచున్నది.

11. శెఙ్గనివా యెఙ్గళాయర్ తేవ
త్తిరువడి తిరువడిమేల్, పొరునల్
శఙ్గణి తుఱైవన్ వణ్ తెన్ కురుగూర్

వణ్ శడకోపన్ శొల్లాయిరత్తుళ్,
మజ్ఞెయ రాయ్చ్చియ రాయ్న్ద మాలై
యవనొడుమ్ పిరివత ట్కిరఙ్గి, తైయల్
అజ్ఞవన్ పశునిరై మేయ్ప్పొళిzప్పా
నురైత్తన వివై యుమ్ పత్తవ త్తిన్శార్వే

టీక :– శెమ్కని= ఎఱ్ఱనిపండువంటి; వాయ్= పెదవి గల; ఎజ్గళ్= మా; ఆయర్తేవు= గోపకులదేవు డగు; అప నొడు= ఆ శ్రీకృష్ణునితో; పిరివతఱ్కు= విశ్లేషించుటకు ఇరఙ్గి= భయపడి; మజ్ఞెయర్= యువతు లగు; ఆయ్చ్చియర్= గోపికలు; ఆయ్న్ద= పరిశీలించి పల్కిన; మాలై= పాశురమాలను అజ్గు= అచ్చట; అవన్= ఆ శ్రీకృష్ణుని; పశునిరైమేయ్ప్పు= గోవులను మేవుటకు వెళ్ళుటను; ఒళిప్పాన్= అడ్డగించుటకై; తైయల్= (ఒక) గోపిక; ఉరైత్తన= చెప్పిన సూక్తిని; అత్తిరువడి= అట్టి కృష్ణ స్వామియొక్క; తిరువడిమేల్= శ్రీపాదవిషయముగా; పొరు నల్= తామ్రపర్ణీనది యొక్క; శఙ్గు+అణి= శంఖాలం కృతమగు; తుఱైవన్= తీరమున వసించు; వణ్= సమృద్ధమై; తెన్= సుందర మగు; కురుకూర్= కురుకాపురీ స్వామియు. వణ్= ఉదారులు నగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొత్= పల్కిన; ఆయిరత్తుళ్= వేయిపాశురములలో చేరిన; ఇవైయుమ్ పత్తు= ఈపదిని; అవత్తిన్= వెనుక దశకములతో గూడ; శార్వు= సమానఫలితము (ఇచ్చును)

వివ :– ఆవులను మేపుటకు వెళ్ళవల దని గోపికలు నిషేధించిన పలుకులను గుంపుతో కలిసి పోవుచున్న యా కృష్ణుడు వినలేదు. ఆ వివరమును ఏకాంతమున నొక గోపిక పాశుర రూపమున పలుకగా దానినే ఆ సర్వేశ్వరుని విషయముగా నమ్మాళ్వారులు సాధించిన యా దశకము వెనుక పలికిన సమస్తదశకముల ఫళితమును అనుసంధించువారి కను గ్రహించును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

నాలుగవ దశకము

శార్వేతవనెరిక్కు

అవ :– 'ఉయర్వఱ' అను ప్రథమశతక ప్రథమదశమున తమ కుపాయముగా సర్వేశ్వరుడు సాయించిన ప్రపత్తి స్వరూపమును ఆళ్వారులు వివరించుచున్నారిందు :–

1. శార్వే తవనెఱిక్కు త్తామోతరన్తాళ్కళ్,
కార్మేకవణ్ణన్ కమలనయనత్తన్,
నీర్వానమ్ మణ్ణెరికాలాయ్ నిన్ఱ నేమియాన్,
పేర్వానవర్కళ్ పితత్తుమ్ పెరుమైయనే.

టీక :– కార్మేకమ్= కాలమేఘమువంటి; వణ్ణన్= కాంతిగలవాడును; కమలమ్+నయనత్తన్= పద్మనయనుడును; నీర్= జలమునకు; వానమ్= ఆకాశమునకు; మణ్= భూమికి; ఎరి= అగ్నికి; కాల్= గాలికి; ఆయ్నిన్ఱ= అంతరాత్మీ యైనవాడును; నేమి యాన్= సుదర్శనధారియు; పేర్= గొప్ప; వానవర్కళ్= నిత్యసూరులు; పితత్తుమ్= స్తుతించుచున్న; పెరుమైయన్= మహిమ గలవాడును అగు; తామోతరన్= దామోదరుని; తాళ్కళ్= శ్రీపాదములు; తవ నెఱిక్కు= భక్తిమార్గమునకు; శార్వు= చేరిక (ప్రాప్యముగా నుండును)

వివ :– నీలఘనాభుడై, కమలనేత్రుడై, పంచభూతాంతర్యామియై, సుదర్శనాలంకృతకరతలుడై, నిత్యసూరిస్తుతి పాత్రుడగు దామోదరుని శ్రీపాదములే భక్తియోగలభ్యములు.

2. పెరుమైయనే వాన త్తియైయోర్క్కుమ్, కాణ్డఱ్
కరుమైయనే యాక త్తనై యాతాఱ్కు, ఎన్ఱుమ్

తిరుమెయ్యుఱైకిన్ఱ శెజ్గణ్మాల్, నాళుమ్
ఇరుమై వినైకడి న్దిజ్గెన్నై యాళ్ కిన్ఱానే

టీక :– వానత్తు= ఊర్ధ్వలోకమందలి; ఇమైయోర్క్కుమ్= దేవతలకును; పెరుమైయన్= గొప్పవాడును; ఆకత్తు= హృదయమున; అనైయాతాఋ్కు= ఉంచుకొననివారికి; కాణ్డఋ్కు= చూచుటకు; అరుమైయన్= దుర్లభుడును; ఎన్ఱుమ్= సర్వదా; తిరు= శ్రీదేవి; మెయ్= తిరుమేనున; ఉఱైకిన్ఱ= నివసించువాడును; శెమ్కణ్= ఎఱ్ఱనికన్నులు గలవాడును నగు; మాల్= సర్వేశ్వరుడు; ఇరుమైవినై= (పుణ్యపాపరూప మగు) రెండు కర్మలను; కడిన్దు= పోగొట్టి; ఎన్నై= నన్ను; ఆళ్కిన్ఱాన్= పరిపాలించుచున్నాడు.

వివ :– ఊర్ధ్వలోకములం దున్న దేవతలకంటె గూడ గొప్పవాడును, తనను హృదయమున ధ్యానింపనివారికి దుర్లభుడును, సర్వదా శ్రీదేవి విరాజిల్లుచున్న వక్షఃస్థలముగల వాడును, ఎఱ్ఱని నేత్రములు గలవాడును నగు సర్వేశ్వరుడు తనసౌల భ్యముచే నా విరోధులను పోగొట్టి నన్నిహముననే పరిపాలించుచున్నాడు.

3. **ఆళ్ కిన్ఱా నాళిzయా నారాల్ కుఱై వుడై యమ్,**
మీళ్కిన్ఱ తిల్లై ప్పిఱవి త్తుయర్ కడిన్దోమ్,
వాళ్ కెణ్డై యొణ్కణ్ మడప్పిన్నై తన్కేళ్వన్,
తాళ్ కణ్డుకొ ణ్డెన్తలైమేల్ పునైన్దేనే.

టీక :– ఆళిzయాన్= చక్రధరు డగు నాప్రభువు; ఆళ్zకిన్ఱాన్= నన్ను పాలించుచున్నాడు; పిఱవి+తుయర్= సంసార దుఃఖమును; కడిన్దోమ్= పాపుకొన్నాము; మీళ్కిన్ఱతు+ ఇల్లై= (అది) మరల అంటదు; ఆరాల్= ఎవరిచేతగూడ; కుఱైవు+ఉడైయమ్= కొరత గలవారముకాము; వాళ్= తేజస్సు గల; కెణ్డై= మత్స్యమువలె; ఒణ్= సుందర మగు; కణ్= నేత్రములతో; మడం= ఆత్మగుణములు

గల; పిన్నై తన్= నప్పిన్న దేవికి; కేళ్వన్= ప్రియు డగు శ్రియఃపతియొక్క; తాళ్= శ్రీపాదములను; కణ్డుకొణ్డు= సేవించి; ఎన్తలైమేల్= నాశిరస్సున; పునైన్దేన్= ధరించితిని.

వివ :– చక్రధరు డగు స్వామియే నారక్షకుడు, ఆయనచేతనే నాసర్వదుఃఖములు నశించినవి. మాకేకొరతయు లేదు, మీనాక్షి యగు నప్పిన్నకు ప్రియుడగు సర్వేశ్వరుని శ్రీపాదములనే నాశిరోభూషణముగా ధరించినాను.

విశే :– ఇట నీపాశుర ముదాహరణీయము :–

పా. **ఇలై తణై మత్తైన్నెఞ్జే ఈశనై వెన్ఱ**
శిలై కొణ్ణ శెజ్గణ్మాల్ శేరా– క్కులైకొణ్డ
ఈలై న్ఱలై యా నిలజ్గెయ్యె యీడళిzత్త
కూరమ్బనల్లాల్కుఱై

–నాన్ముకన్ తిరువన్దాతి

రుద్రుని జయించిన ధనుస్సును చేపట్టిన ఎఱ్ఱని నేత్రములుగల సర్వేశ్వరుడును, తన్నాశ్రయించక, మృతి చెందిన దశగ్రీవుని లంకాపురిని మసి జేసిన తీక్ష్ణబాణుడును నగు శ్రీరామచంద్రుడు తక్క నా కొరతలు తీర్చుటకు వేరు దిక్కు లేదని, ఓ మనసా! నమ్మియుండుము.

4. **తలైమేల్ పునైన్దేన్ శరణజ్గళ్, ఆలిన్**
ఇలైమేల్ తుయన్ఱా నిమైయోర్ వణజ్గ,
మలైమేల్ తాన్నిన్ఱెన్ మనత్తు ళిరున్దానై,
నిలై పేర్క్క లాకామైనిచ్చి త్తిరున్దేనే.

టీక :– శరణజ్గళ్= (వాని శ్రీ) చరణములను; తలై మేల్= (నా) శిరస్సున; పునైన్దేన్= ధరించితివి; ఆలిన్+ఇలై మేల్= వట దళము మీద; తుయిన్ఱాన్=

నిద్రించువాడును; ఇమైయోర్= నిత్యసూరులు; వణజ్గ= ఆశ్రయించునట్లు మలైమేల్= తిరుమలపై; తాన్= తాను; నిన్రు= ఉండి; ఎన్ మనత్తుళ్= నామనస్సున; ఇరున్దానై= ఉన్న స్వామి యొక్క; నిలై వేర్క్కల్+ఆకామై= చలింపకుండ నున్న దానిని; నిచ్చిత్తు= నిశ్చయించి; ఇరున్దేన్= (కృతకృతుడనై) యుంటిని.

వివ :- వాని శ్రీపాదములు శిరమున దాల్చినాను. వటదళమున నిద్రించువాడై నిత్యసూరు లాశ్రయింప ననువుగా వేంకటాచలమున నుండుటయే గాక నాహృదయమున స్థిర నివాసము చేయు శ్రియః పతిని తలచి కృతకృత్యుడ నయినాను.

5. **నిచ్చి త్తిరున్దే నెన్నెఞ్జమ్ కళిzయామై,**
కైచ్చక్కర త్తణ్ణల్ కళ్వమ్ పెరితుడై యన్,
మెచ్చప్పడాన్ పిఱర్క్కు మెలియ్పోలన్ పొయ్వల్లన్,
నచ్చప్పడుమ్ నమక్కు నాకత్తణైయానే.

టీక :- ఎన్ నెఞ్జమ్= నామనస్సును; కళిzయామై= విశ్లేషించని (స్వామి స్వభావమును) నిచ్చిత్తు+ఇరున్దేన్= నిశ్చయించుకొన్నాను; శక్కరమ్= సుదర్శనమును; కై= కరమున గల; అణ్ణల్= న్వామియు; కళ్వమ్= వంచనను; పెరితు+ఉడైయన్= గొప్పస్వభావముగా గలవాడును. పిఱర్క్కు భక్తిరహితులకు; మెచ్చప్పడాన్= స్తుతింపరాని వాడును; మెయ్కోలన్= (అభ క్తులకు) సత్యము చేయువానివలె నుండి; పొయ్వల్లన్= అసత్యము చేయువాడును; నాకమ్+ అణైయాన్= ఆదిశేషుని పడకగా గలవాడును నగు నా స్వామి; నమక్కు= మనకు; నచ్చప్పడుమ్= ఆశింపదగిన వాడు.

వివ :- సర్వేశ్వరుడు నాహృదయము వదలువాడు కాడని నిశ్చయించుకొన్నాను. అనాశ్రితుల కాతడందడు. అట్టివారికి సత్యము చేయువానివలె కనుపడి అసత్యమునే చేయును. ఆది శేషునిపై శయనించు నాస్వామి నాకు చేయదలచిన యుపకారముయొక్క స్వరూపము నితరు లెవరును తెలుసుకొనజాలరు.

6. **నాకత్తనై యానై నాడోఱుమ్ ఞానత్తాల్,**
ఆక త్తణై ప్పార్ క్కరుళ్ శెయ్యు మమ్మానై,
మాకత్తిళ మతియమ్ శేరుమ్ శడైయానై,
పాకత్తు వైత్తాన్తన్ పాతమ్ పణిన్దేనే,

టీక :- నాకమ్= ఆది శేషుని; అణై యానై= పడకగా గల వాడును; నాళ్తోఱుమ్= ప్రతిదినమును; ఞానత్తాల్= భక్తిచేత; ఆకత్తు= హృదయమున; అణైప్పార్క్కు= నిలువుకొనువారికి; అరుళ్ శెయ్యుమ్= కృపజేయుచున్న; అమ్మానై= స్వామియు; మాకత్తు= గొప్ప ఆకాశమున నున్న; ఇళమ్+మతియమ్= బాలచంద్రుడు; శేరుమ్= చేరియున్న; శడైయానై= జటగల రుద్రుని; పాకత్తు= (తనశరీరమున) ఒక భాగమున; వైత్తాన్తన్= ఉంచుకొన్న వాడును నగు సర్వేశ్వరుని; పాతమ్= శ్రీపాదములను; పణిన్దేన్= ఆశ్రయించినాను.

వివ :- శేషశయనశీలు డను నాస్వామి తన్ను హృదయమం దుంచుకొను తనభక్తుల కు సదా అనుగ్రహమునే చూపును. చంద్రార్ధశేఖరుని తనదివ్య దేహమున నొకభాగ ముగా గలిగిన సర్వేశ్వరునే నే నాశ్రయించినాను.

7. **పణి నెఞ్జే నాళుమ్ పరమపరమ్ పరనై,**
పిణి యొన్టుమ్ శారా ప్పిక్షవి కెడుత్తాళుమ్,
మణి నిన్ట శోతి మతుశూత నెన్నమ్మాన్,
అణి నిన్ట శెమ్బొ, నడ లాళిzయానే.

టీక :- మణి నిన్టశోతి= నీలరత్నము వంటి కాంతిగలవాడును; మతుశూతన్= మధురాక్షసహంతయు; ఎన్+ అమ్మాన్= నాస్వామియు; అణినిన్ట= అలంకారమైన; శెమ్+ పొన్= పచ్చని బంగారమువలె స్పృహణీయమై; అడల్= యుద్ధోన్ముఖ మగు; ఆళిzయాన్= సుదర్శనముగల స్వామి; పిఱవి= సంసారమును; కెడుత్తు= చెరచి; ఆళుమ్= (నన్ను) పరిపాలించును; పిణి+ ఒన్టుమ్= దుఃఖము

ఒక్కటియు; శారా= (నన్ను) చేరదు; నెఞ్జే= ఓమనసా; పరమపరమ్బరనై= సర్వోత్కృష్ట డగు సర్వేశ్వరుని; నాళుమ్= ప్రతి దినమును; పణి= ఆశ్రయింపుము.

వివ :– ఓమనసా, నాస్వామి మధుసూదను డగు నీలరత్న దేహుడు సుమి. పచ్చని బంగారము వలె మెరయు చక్రము చేతబట్టి నాసంసారము రూపుమాపి నన్ను కాపాడును. ఇక సంసారమున సంభవించు జన్మజరామరణాది దుఃఖములు నన్నంటవు. కాన నట్టి స్వామినే అంటిపెట్టికొనియుండి యుజ్జీవింపుము.

8. **ఆళిzయా నాళిz యమరర్క్కు మప్పాలాన్,**
ఊళిzయానూళిz పడైత్తా నిరై మేయ్త్తాన్,
పాళిz యన్దోళాన్ వరై యెడుత్తాన్ పాతఙ్గళ్,
వాళిz యెన్నెఞ్జే మఱవాతు వాళ్z కణ్డాయ్

టీక :– ఆళిzయాన్= సుదర్శనధారియు; ఆళిz= గంభీరస్వభావులగు; అమరర్క్కుమ్= నిత్యసూరులకును; అప్పాలాన్= అందని మహిమ గలవాడును;ఊళియాన్= ప్రళయకాలమున గూడ నుండువాడును, ఊళిzపడైత్తాన్= కాలాది సర్వపదార్థ స్రష్టయును; నిరై మేయ్త్తాన్= (గో)సమూహమును; మేపినవాడును; పాళిz= బలము గల; అమ్= చక్కని; తోళాల్= భుజము చేత; వరై= గోవర్ధనగిరిని; ఎడుత్తాన్= ఎత్తినవాడు నగు సర్వేశ్వరుని; పాతఙ్గళ్ = శ్రీపాదములను ఎన్–నెఞ్జే= నామనసా; వాతు= మరువకుండ; వాళ్z కణ్డాయ్= నిత్యానుభవమును చేయుమా; వాళిz= (ఇది) నిత్యముగ నుండుగాక.

వివ :– ఓ మనసా, సకలచేతనాచేతనములను నిర్మించి వానియాపదలు పోగొట్టి రక్షించువా డగు శ్రియఃపతి శ్రీచరణములే నీకు శరణ మనుమాట మరువకుండ నాశ్రయించి యుజ్జీవింపుము.

9. **కణ్డేన్ కమలమలర్ పాతమ్, కాణ్డలుమే**
విణ్డే యొళిzన్ద వినై యాయిన లెల్లామ్
తొణ్డే శెయ్ తెన్జుమ్ తొళుzతు వళిzయొళుzక,
పణ్డే పరమన్ పణిత్త పణివకైయే

టీక :– తొణ్డే= భక్తిని; శెయ్తు= చేసి; ఎన్జుమ్= ఎల్లప్పుడును; తొళుzతు= ఆశ్రయించి; వళిz+ ఒళుzక= అదేమార్గముగా నడచునట్లు; పణ్డె= ముందుగ నే; పరమన్= సర్వేశ్వరుడు; పణిత్త= ప్రసాదించిన; పణివకైయే= చరమ శ్లోకార్థము ననుసరించి; కమలమలర్= తామరపూవులవంటి; పాతమ్= శ్రీపాదములను; కణ్డెన్= సేవించితిని; కాణ్డలుమే= చూచిన వెంటనే; వినై+ఆయిన+ఎల్లామ్= (నా) దుఃఖములు అయినవి అన్ని యు; విణ్డె+ఒళిzన్ద= విడచిపోయినవి.

వివ :– తనయెడ భక్తిచేసి యాశ్రయించి యుజ్జీవించునట్లు ముందు తానే గీతాముఖమున కృపచేసిన చరమ శ్లోకార్థము ననుసరించి వాని యనుగ్రహముచే వాని శ్రీపాదములు సేవించి సర్వపాపములు పోగొట్టుకొన్నవాడనయినాను.

10. **వకైయాల్ మన మొన్జి మాతవనై, నాళుమ్**
పుకైయాల్ విళక్కాల్ పుతుమలరాల్ నీరాల్,
తిశైతో ఱమరర్గళ్ శెన్జిఱైఞ్జ నిన్ద,
తకై యాన్ శరణమ్ తమర్గట్కోర్ పత్తే.

టీక :– వకైయాల్ = శాస్త్రో క్తముగా; మనమ్= మనస్సును; ఒన్జి = ఏకాగ్రము చేసి; మాతవనై= శ్రియఃపతియగు తనను; నాళుమ్= ప్రతిదినమును; పుతు= నవ్యమగు; పుకైయాల్= ధూపముతోను; విళక్కాల్= దీపము తోను; మలరాల్= పూవులతోను; నీరాల్= తీర్థముతోను; తిశైతోఱు= ప్రతిదిక్కునను; అమరర్కళ్=

దేవతలు; శెన్ఱు= సమీపించి; ఇఱైఞ్జ= ఆశ్రయించునట్లు; నిన్ఱ= వేంచేసియున్న; తకైయాన్= స్వభావము గల శ్రియఃపతి యొక్క; శరణమ్= శ్రీచరణములు; తమర్కట్కు= భక్తులకు; ఓర్= గొప్ప; పత్తు= ప్రాప్యము.

వివ :– దేవతలుగూడ శాస్త్రోక్తవిధానమున మనస్సు నేకాగ్రముచేసి శ్రియఃపతిని ప్రతిదినమును అప్పటికప్పుడు నేకరించిన ధూపదీప పుష్పతీర్థాదులతో నర్చింతురు. కాన అట్టి స్వామివారి శ్రీపాదములే ప్రయోజనాంతరపరులకును సాధనాంతరవరులకును ప్రపన్ను లకును పరమప్రాప్యము.

విశే :– ఇట నీశ్లోకము ప్రసక్తము :–

శ్లో. జన్మాంతరసహస్రేషు తపోధ్యాన సమాధిభిః
ననారాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తిః ప్రజాయతే.
తపోధ్యాన సమాధులతో అనేకవేల జన్మలతో పాపములు క్షీణిం చినవారికి మాత్రమే శ్రీమహావిష్ణువు నెడ భక్తి యేర్పడును.

11. పత్తెన్ఱు పత్తి ప్పరమపరమ్పరనై,
మత్తిణ్డోళ్ మాలై వళుzతివళనాడన్
శొత్తొడై యన్దాతి యోరాయిత్తు ళిప్పత్తుమ్,
కత్తార్ క్కోర్ పత్తాకుమ్ కణ్ణన్ కళzలిణై యే

టీక :– పరమపరమ్పరనై= పరాత్పరుడును; మల్= మల్ల యుద్ధమున; తిణ్= బలిష్ఠ మగు; తోళ్= భుజములు గల; మాలై= సర్వేశ్వరుని; పత్తు+ఎన్ఱు= ప్రాప్యము అని పత్తి= ఆశ్రయించి; వళుzతివళనాడన్= వళుతివళనా దను దేశమునకుస్వామి నమ్మాళ్వారులు; శొల్= అనుగ్రహించిన; తొడై= పదమాలారూపమై; అన్దాతి= అంతాదిమయ మగు; ఆయిరత్తుళ్= వేయిలో చేరిన; ఇప్పత్తుమ్= ఈపదియు

కత్తార్క్కు= నేర్చుకొన్న వారికి; కణ్ణన్కళzల్+ ఇణై= శ్రీకృష్ణుని చరణయుగళి; ఓర్= అద్వితీయ మగు; పత్తు+ ఆకుమ్= ప్రాప్యముగా నుండును.

వివ :– సర్వేశ్వరుడే ప్రాప్యప్రాపకములుగా నమ్మాళ్వారులు ప్రసాదించిన యాపదిపాశురముల నభ్యసించువారికి శ్రీకృష్ణుని శ్రీచరణద్వయ మతి సులభ మగును,

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఐదవ దశకము

కణ్ణన్‌కళzలిణై

అవ :- భక్తులు చేయదగిన కృత్యము లుపదేశించుచున్నారు.

1. **కణ్ణన్ కళzలిణై,**
నణ్ణుమ్ మనముడై యార్,
ఎణ్ణుమ్ తిరునామమ్,
తిణ్ణమ్ నారణమే.

టీక :- కణ్ణన్= కృష్ణుని; కళzల్+ ఇణై= శ్రీపాద ద్వంద్వమును; నణ్ణుమ్= పొందదగిన; మనమ్+ఉడైయార్= మనస్సు గల భక్తులారా! ఎణ్ణుమ్= (మీరు) అనుసంధింపదగిన; తిరునామమ్= తిరునామము; నారణమే= నారాయణ అనునదే తిణ్ణమ్= నిశ్చయము.

వివ :- భగవద్భక్తులు ప్రణయపూర్వకముగ ననుసంధింపదగిన తిరునామము ప్రణవపూర్వక మగు "సమోనారాయణయను మహా మంత్రము మాత్రమే. ఇతరము కాదు,

విశే :- ఇట నీశ్లేకార్థము మంతవ్యము :-

శ్లో. **న దేహంన ప్రాణాన్ నచ సుఖ మశేషాభిలషితం**
న చాత్మానం నాన్యత్ కిమపి తవ శేషత్వవిభవాత్;
బహిర్భూతం నాథ క్షణ మపి సహే యాతు
శతథా వినాశం తత్సత్యం మధుమథన! విజ్ఞాపన మిదమ్.
- స్తోత్రరత్నము

నీ కైంకర్యము (శేషత్వము)న కుపయోగింపని శరీరము నాక క్కర లేదు. ప్రాణము లక్కర లేదు. అందరును కోరు సుఖమక్కర లేదు. వేయేల? అట్టి అత్మతో గూడ నాకు పని లేదు. అట్టి ఆత్మ క్షణములో నశించుపోవుగాక. మధుమథనుడ వైన నీవు తలచినచో నా యీ కోరిక తీరదా? నీకసాధ్యమయిన దేది?

ఈ శ్లోకమున నమశ్శబ్దార్థ మిమిడియున్న దని విజ్ఞుల భావన ఆ భావనతోనే మనము నారాయణమంత్రము స్మరించవలెను.

2. **నారణ నెమ్మాన్,**
పారణ జ్గాళన్,
వారణమ్ తొలైత్త,
కారణమ్ తానే.

టీక :- అమ్మాన్= నాస్వామియు; పారణమ్+ కాళన్= భూదేవీవల్లభుడును; వారణమ్= కువలయాపీడమును; తొలైత్త= చంపినవాడును; కారణన్‌తానే= జగత్కారణ మైనవాడును; నారణన్= శ్రీమన్నారాయణుడే.

వివ :- శ్రీమన్నారాయణుడే ఉభయవిభూతియుక్తుడు. విరోధులను పోగొట్టువాడు, సకలజగత్కారణుడు.

3. **తానే యులకెల్లామ్,**
తానే పడై త్తిడన్దు,
తానే యుణ్డుమిళ్zన్దు,
తానే యాళ్వానే,

టీక :- తానే= తానే; పడైత్తు= (లోకములు) సృష్టించి; ఇడన్దు= విడదీసి; తానే= తానే; ఉణ్డు= (లోకములు) మ్రింగి; ఉమిళ్zన్దు= (వెలికి) క్రక్కి; తానే= తానే; ఆళ్వాన్= పరిపాలించువాడు; తానే= తానే; ఉలకు+ఎల్లామ్= లోకములకు శరీరియై నిర్వహించు శ్రీమన్నారాయణుడు.

వివ :– సృష్టి స్థితిలయకారకు డయినందున లోకమున కేవిధమగు నాపదను రాకుండ రక్షించి నిర్వహించువాడు శ్రీమన్నారాయణుడే.

4. ఆళ్వా నాళిzనీర్,
కోళ్వా యరవనై యాన్,
తాళ్వాయ్ మలరిట్టు,
నాళ్వాయ్ నాడీరే.

టీక :– ఆళిzనీర్= మహాసముద్రజలమున; కోళ్= బలమును; వాయ్= (స్తుతింపదగిన) ముఖములును గల; అరవు+ అనైయాన్= శేషునిపై పవళించినవాడై; ఆళ్వాన్= (జగత్తును) పరిపాలించువాని; తాళ్ వాయ్= శ్రీపాదములందు; మలర్= పుష్పములు; ఇట్టు= సమర్పించి; నాళ్ వాయ్= ప్రతిదినమును; నాడీర్= ఆశ్రయింపుడు.

వివ :– ప్రళయసాగరమున శేషశాయియై పవళించియుండి లోకములను రక్షించిన శ్రీమన్నారాయణుని శ్రీపాదములను పుష్పాదులతో పూజించి యాశ్రయింపుడు.

5. నాడీర్ నాడోరుమ్,
వాడా మలర్ కొణ్డు,
పాడి రవన్ నామమ్,
వీడే పెఱలామే.

టీక :– నాళ్– తోఱుమ్= ప్రతిదినమును; వాడా= వాడని; మలర్= పూవులు; కొణ్డు= చేకొని; నాడీర్= (వానిని) ఆశ్రయింపుడు; అవన్= వాని; నామమ్= తిరునామములను; పాడీర్= పాడుడు; (అట్లయిన) వీడు= మోక్షము. పెఱలామ్= పొందవచ్చును.

వివ :– వాని తిరునామముల ననుసంధించుచు పుష్పాదులతో వాని శ్రీచరణముల నర్థించి యాశ్రయించినచో మనకు మోక్షము కరతలామలకము.

6. మేయాన్ వేఙ్గడమ్,
కాయామలర్ వణ్ణన్,
వేయార్ ములైయుణ్డ,
వాయాన్ మాతవనే.

టీక :– కాయామలర్= రెల్లుపువ్వువంటి; వణ్ణమ్= కాంతిగల వాడును; పేయార్= పూతనయొక్క; ములై= స్తన్యమును; ఉణ్డ= ఆరగించిన; వాయాన్= నోరుగలవాడును అగు; మాతవన్= శ్రియఃపతి; వేఙ్గడమ్= తిరుమలలో; మేయాన్= నివసించుచున్నాడు.

వివ :– శ్యామవిగ్రహు డగు శ్రియఃపతి మన మాశ్రయించునట్లత్యంత సులభుడై వేంకటాద్రిని విరాజిల్లుచున్నాడు.

7. మాతవ నెన్రెన్రు,
ఓత వల్లీ రేల్,
తీతొన్రు మడైయా,
ఏతమ్ శారావే!

టీక :– మాతవన్= శ్రియఃపతి; ఎన్రు+ఎన్రు= అని నిరంతర ముగా; ఓతవల్లీ రేల్= అనుసంధింపగలిగినచో; తీతు+ ఒన్రుమ్= పాప మొకటియును; అడైయా= చేరదు; ఏతమ్= ఉత్తర పాపము; శారా= చేరదు.

వివ :– ఓ భక్తులారా! మీరు ద్వయానుసంధానము చేసినోచో మీ పూర్వోత్తరపాపము లన్ని యు నశించును.

8. శారా వేతజ్గళ్,
నీరార్ ముకిల్వణ్ణన్,
పేరా రోతువార్,
ఆరా రమరరే,

టీక :– ఏతజ్గళ్= పాపములు; శారా= చేరవు; నీరార్= జలపూర్ణమై; ముకిల్= మేఘమువంటి; వణ్ణన్= కాంతిగలవానియొక్క; పేర్= తిరునామములను; ఓతువార్= అను సంధించువారు; ఆర్= ఎవరో; ఆరార్= వా రేజన్మ మె త్తియేపని చేసినను; అమరర్= నిత్యసూరు లగుదురు.

వివ :– ఈ మంత్రము ననుసంధించువా రేజాతివారైనను ఏ యకృత్యము లాచరించినను ఈ మంత్రప్రభావముచే నిత్యసూరు లగుదురు.

9. అమరర్ క్కరియానై,
తమర్గ ట్కెళియానై,
అమరర్ తొళుzవార్కట్కు,
అమరా విన్కైకళే.

టీక :– అమరర్క్కు= బ్రహ్మాదులకు; అరియానై= పొంద నశక్యుడును; తమర్కట్కు= భక్తులకు;ఎళియానై= సులభుడును నగువానిని; అమర= అనన్యప్రయోజనులై అమరి; తొళుzవార్కట్కు= ఆశ్రయించువారికి; వినైకళ్= బంధములు; అమరా= అడ్డు రావు.

వివ :– ప్రయోజనాంతరపరులకు దుర్లభు డగు శ్రియఃపతిని అనన్య ప్రయోజనులు సులభముగా నాశ్రయింప నగును.

10. వినై వల్లిరుళెన్నుమ్,
మునైకళ్ వెరువి ప్పోయ్,

శునై నన్ మల రిట్టు,
నినై మిన్ నెడియానే.

టీక :– వినై= కర్మములు; వల్ఇరుళ్= క్రూర మైన అజ్ఞానము; ఎన్నుమ్= అనువాని; మునైకళ్= సమూహములు; వెరువి+పోయ్= భయపడి నశించును; శునై= జలలందున్న; నన్+మలర్= మంచి పూవులను; ఇట్టు= సమర్పించి. నెడియాన్= ఉపకారశీలి యగు శ్రియఃపతిని; నినైమిన్= ధ్యానింపుడు;

వివ :– కైంకర్య ప్రతిబంధకము లగు నజ్ఞానాదు లన్నియు నశించుటకై మంచి పుష్పాదులతో వాని నర్చించి యాశ్రయింపుడు.

***11. నెడియా నరుళ్ శూడుమ్,**
పడియాన్ శడకోపన్,
నొడి యాయిర త్తిప్పత్తు,
అడియార్ క్కరుళ్ వేపే.

టీక :– నెడియాన్= సర్వేశ్వరుని; అరుళ్= కృపను; శూడుమ్= ధరించుటను; పడియాన్= స్వభావముగా గల; శడ కోపన్= నమ్మాళ్వారుల; నొడి= నుడి (శ్రీసూక్తి) యగు; ఆయిరత్తు= ఈ వేయిలో; ఇప్పత్తు= ఈపదియు; అడి యార్క్కు= భక్తులకు; అరుళ్= అనుగ్రహమను; పేఱు= పురుషార్థమును (కలిగించును).

వివ :– ఈ పది పాశురముల ననుసంధించువారు నమ్మాళ్వారుల వలె భగవత్కృపకు పాత్రు లగుదురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఆరవ దశకము

అరుళ్ పెరువారడియార్

అవ :– తనను పరమపదమునకు తీసుకొనిపోవుటకు త్వరపడుచున్న తనఫలగౌరవమును ఆళ్వారులు మనసా అభినందించుచున్నారు :–

***1. అరుళ్ పెఱువారడియార్ తమ్మడియనేఱ్కు, ఆళిzయా,**
నరుళ్ తరువా నమైకిన్గా నతునమతు వితి వకైయే,
ఇరుళ్ తరుమాఞాలత్తుళి నిప్పిఱవి యాన్ వేణ్డేన్,
మరుళొళిz నీమడనెఞ్జే వాట్టాత్తానడి వణజ్గే.

టీక :– అరుళ్= భగవత్కృపను; పెఱువార్= పొందదగిన; అడియార్తమ్= భాగవతులకు; అడియనేఱ్కు= దాసుడనగు నాకు; ఆళిzయాన్= చక్రధరుడు; అరుళ్తరువాన్ కృపచేయుటకై; అమైకిన్గాన్= ఉద్యోగించుచున్నాడు; అతు= అదియును; నమతు= మన; వితివకైయే= నియమన ప్రకారమే చేయుచున్నాడు; ఇరుళ్= అజ్ఞానము; తరుమ్= కలిగించు; మా= గొప్ప; ఞాలత్తుళ్= భూమిపై; ఇని= ఇకమీద; పిఱవి= జన్మమును; యాన్= నేను; వేణ్డేన్= కోరను; మడమ్= పట్టుదల గల; నెఞ్జే= మనసా; మరుళ్= అజ్ఞానమును; ఒళి= విడువుము; నీ= నీవు; వాట్టాత్తాన్= తిరువాట్టాత్తారులో ఉన్నవానియొక్క; అడి= శ్రీపాదములు; వణఙ్గు= ఆశ్రయింపుము.

వివ :– ఓమనసా! సర్వేశ్వరుడు నాయిష్టానుసారము నన్ను స్వీకరింప బూనినాడు; ఇక నీపట్టు వదలి సంసారమున తిరిగి జన్మింపకుండ తిరువాట్టారున వాని శ్రీపాదముల నాశ్రయింపుము.

2. వాట్టాత్తానడి వణజ్గి మాఞాల పిఱప్పుఱుప్పాన్,
కేట్టాయే మడనెఞ్జే కేశవ నెమ్బెరుమానై,
పాట్టాయ పలపాడి ప్పళzవినైకళ్ పత్తఱుత్తు,
నాట్టారో డియల్ వొళిzన్ద నారణనై నణ్ణినమే.

టీక:– మాఞాలమ్= గొప్పభూమియందు; పిఱప్పు= జన్మమును; అఱుప్పాన్= పోగొట్టుటకై; వాట్టాత్తాన్= వాట్టారులో నున్నవాని; అడి= శ్రీపాదములను; వణజ్గి= ఆశ్రయించి; కేశవన్= కేశవు డను; ఎమ్బెరుమానై= నాస్వామిని; పలపాట్టాయ్= పలుపాశురరూప మగు తిరువాయ్ మొళులచే; పాడి= స్తుతించి; పళzవినైకళ్= అనాదికర్మములు; పత్తు+అఱుత్తు= సహవాసనముగా పోనెట్టి; నాట్టారోడు= లౌకికులతో; ఇయల్వు= సహవాసమును; ఒళిzన్దు= వదలి; నారణనై= శ్రీమన్నారాయణుని; నణ్ణినమ్= పొందినాము; మడమ్= విధేయ మగు; నెఞ్జే= ఓమనసా; కేట్టాయే= (ఈమాటలు) వింటివా?

వివ :– ఓ మనసా! తన యనుభవమునకు విరోధి యగు మన సంసారమును; పూర్వపాపములను పామరసహవాసమును పూర్తిగా పోనెట్టి, తనను స్తుతించి యాశ్రయించునట్లు వాడు మనకు చేసిన యుపకారమును గుర్తింపుము.

విశే :– ఇట నీపాశురము మంతవ్యము, ఇందు స్వామి మనకు చేసిన యుపకారపరంపర వర్ణితము :–

పా. ఓడి ఉలకిన తియల్వే, ఈన్రోడిరుక్క
మనై నీరాట్టి, ప్పడ త్తిడ న్దుణ్దుమిళ్z
న్దళన్దు తేర్ న్దులకళిక్కు ముతల్పేరుమ్
కడవుళ్ నిఱ్ప, ప్పుడై ప్పులత్తానతి
తెయ్వమ్ సేఱుతల్, తనాతు
పుల్ల రివానై పొరున్ద క్కాట్టి,
క్కొల్వన ముతలావల్లన ముయలుమ్
ఇనైయ శెయ్కై యిన్బుతున్బళి
ప్పన్మామాయ త్తళుzన్దు మానళిర్న్దే.

– తిరువాశిరియమ్

ప్రథమసృష్టిలో సర్వేశ్వరుడు సంసారులకు కరణకళేబరములనిచ్చెను. ప్రళయార్ణవమున మునిగిన భూమిని వరాహరూపమున నుద్ధరించెను. మధ్యకాలమున దుష్టులు బాధింపగా త్రివిక్రముడై యాభూమిని రక్షించెను. ఇట్టిపరమోదారు డగు శ్రీమన్నారాయణు నుపేక్షించితమవలెసంసారు లగు రుద్రాదిక్షుద్రదేవతల నాశ్రయించు నట్టి సంసారుల వ్యాపారములు చిత్రాతి చిత్రములు, దయనీయములు. అవి అనాది యగు నీసంసారమందలి శబ్దాది విషయము లను నడుసులో ఈ చేతనులను పడవేయునట్టివి.

3. నణ్ణినమ్ నారాయణనై నామజ్గళ్ పలశొల్లి,
మణ్ణులకిల్ వళమ్మిక్క వాట్టాత్తాన్ వన్దు ఇన్దు,
విణ్ణులకమ్ తరువానాయ్ విరైకిన్ఱాన్ వితివకైయే,
ఎణ్ణినవాఱాకావి క్కరుమజ్గ ళెన్నెఞ్జే.

టీక :– ఎన్+నెఞ్జే= నామనసా; పలనామజ్గళ్= అనేక తిరునామములను; శొల్లి= చెప్పి; నారాయణనై= శ్రీమన్నారాయణుని; నణ్ణినమ్= పొందినాము; మణ్+ఉలకిల్= భూలోకమున; మణమ్+మిక్క= సంపదపెరుగగా; వాట్టాత్తాన్= వాట్టారున నున్నస్వామి; వన్దు= వచ్చి; ఇన్దు= ఇప్పుడు; విణ్+ఉలకమ్= పరమపదమును; వితివకైయే= (మన) నియమన ప్రకారముగా; తరువానాయ్– ఇచ్చుటకై; విరైకిన్ఱాన్= త్వరపడుచున్నాడు; ఇ+కరుమజ్గళ్= ఈకార్యములు; ఎణ్ణినవాఱాకా= తలచినటు మాత్రమే కాదు.

వివ :– ఓ మనసా! ఒకపనికై ఒకని నాశ్రయించినచో అది నెరవేరు వరకు వాని నాశ్రయించుట తప్పదుగదా! అట్లు కాకుండ సర్వేశ్వరునే మన మాశ్రయించిన మన కోరికలు తీర్చుటతోపాటు అంతమున పరమపదము గూడ ఆస్వామి యనుగ్రహించును.

4. ఎన్నెఞ్జత్తు ళ్ళిరు న్దిజ్గిరు న్దమిళ్zనూలివై మొళిzన్దు,
వన్నెఞ్జ త్తిరణియనై మార్ విడన్ద వాట్టాత్తాన్,

మన్నఞ్జ ప్పారతత్తు ప్పాణ్డవర్ క్కాయ్ పడైతొట్టాన్,
నన్నెఞ్జే, నమ్పెరుమాన్ నమక్కరుళ్తాన్ శెయ్వానే.

టీక :– నల్+నెఞ్జే= మంచి మనసా!; వన్నెఞ్జత్తు= క్రూరహృదయు డగు; ఇరణియనై= హిరణ్యకశిపుని; మార్వు= రొమ్మును; ఇడన్ద= చీల్చినవాడును; వాట్టాత్తాన్= వాట్టారున నున్నవాడును; మన్= రాజులు; అఞ్జ= భయపడు నట్లు; పారతత్తు= భారతయుద్ధమున; పాణ్డవర్క్కాయ్= పంచ పాండవులకుగా; పడై= ఆయుధమును; తొట్టాన్= ఎత్తిన వాడును; నమ్బెరుమాన్= మనస్వామియు నగు సర్వేశ్వరుడు; ఎన్నెఞ్జత్తు= నాయెదయొక్క; ఉళ్+ఇరున్దు= లోపల నుండి; ఇజ్గు= ఈలోకమున; ఇరుమ్= శ్లాఘ్యమై; తమిళ్z= ద్రావిడరూపమై; నూల్= శాస్త్ర మైన; ఇవై= ఈతిరువాయ్ మొళిని; మొళిzన్దు= ప్రవర్తింపజేసి; నమక్కు= మనకు; అరుళ్= కృపను; తాన్= తానే; శెయ్వాన్= చేయు చున్నాడు.

వివ :– భక్తరక్షణార్థమై హిరణ్యకశిపుని చంపియు భారత యుద్ధమున నాయుధ మెత్తనని చేసిన తనప్రతిజ్ఞను గూడ వదలి యాయుధ మెత్తియు, నాహృదయమున నుండి తిరువాయ్మొళిని ప్రవర్తింపజేసిన స్వామి మన సకలాభీష్టములను తీర్చును.

5. వానేఱ వళిzతన్ద వాట్టాత్తాన్ పణి వకైయే,
నానేఱ ప్పెఱుకిన్ఱేన్ నరకత్తైనకు నెఞ్జే,
తానేఱు మలర్త్తుళపమ్ తికళ్zపాతమ్ శెలుzమ్పుఱవై,
తానేఱి త్తిరువాన తాళిణై యెన్తలైమేలే.

టీక :– వాన్+ఏఱ= పరమపదము చేరుటకై; వళిz= అర్చిరాది మార్గమును; తన్ద= ఇచ్చిన; వాట్టాత్తాన్= వాట్టారునందున్న స్వామియొక్క; పణివకైయే= (చరమశ్లోక) సూక్తిప్రకారము; నాన్= నేను; ఏఱ+పెఱుకిన్ఱేన్= పొందదగినవాడ నైతిని; నెఞ్జే=

ఓమనసా; నరకత్తై= నరకమును; నకు= పరిహరించుము; తేన్= తేనె; ఏఱు= ప్రవహించుచున్న; పాతమ్= శ్రీపాదములు గలవాడును; శెళుzమ్= సుందరమగు; పఱవై= గరుడుని; తాన్= తాను; ఏఱి+తిరువాన్= ఎక్కి తిరుగువాడునగువాని; తాళ్+ఇణై= పాదద్వంద్వము ఎన్‌తలైమేల్= నాశిరస్సున (కలదు)

వివ :– ఓమనసా! సర్వేశ్వరుడు ఏర్పరచిన అర్చిరాదిమార్గమున పరమపదమును చేర సిద్ధమయినాను. వాడును నాశిరస్సుపై తన శ్రీపాదములు మోపెను. ఇక నీవు నరకమును జయించితివి.

6. తలైమేల తాళిణైకళ్ తామరైక్క ణెన్నమ్మాన్,
నిలైపేరా నెన్నెఞ్జ త్తెప్పొళుzతు మెమ్పెరుమాన్,
మలైమాడ త్తరవణై మేల్ వాట్టాత్తాన్ మతమ్మిక్క,
కొలైయానై మరుప్పొశిత్తాన్ కురైకళzల్‌కళ్ కుఱుకినమే.

టీక :– తాళ్+ఇణైకళ్= వాని శ్రీపాదములు; తలై మేల= (నా) శిరస్సున నున్నవి; తామరై+కణ్= పద్మనేత్రుడగు; ఎన్+అమ్మాన్= నాస్వామి; ఎన్+నెఞ్జత్తు= నా హృదయమున నుండి; ఎ+పొళుzతుమ్= ఎప్పుడును; నిలై పేరాన్= చలింపడు; మలై= పర్వతము వంటి; మాడమ్= గృహములు గల; వాట్టాఱు= తిరువాట్టారులో; అఱవణైమేల్= ఆదిశేషునిపై పవళించినవాడును; మతమ్మిక్క= గొప్పమదము గల; కొలై= చంపవచ్చిన; యానై= కువలయా పీడముయొక్క; మరుప్పు= దంతములను; ఒశిత్తాన్= విరచినవాడును నగు; ఎమ్పెరుమాన్= స్వామియొక్క; కురైకళzల్‌కళ్= శ్రీచరణములను; కుఱుకినమ్= సమీపించినాము.

వివ :– తిరువాట్టారులో వేంచేసియుండి నన్ను సర్వప్రకారములుగ విడవకుండ స్వీకరించుచున్న సర్వేశ్వరుని శ్రీపాదములను నేను శిరసావహించినాను.

7. కురైకళzల్‌కళ్ కుఱుకిన నఙ్గోవిన్దన్ కుడికొణ్డాన్,
తిరైకళుzవు కడల్ పుడైశూళ్z తెన్నాట్టు త్తిలతమన్న,
వరైకళుzవు మణిమాడ వాట్టాత్తాన్ మలరడిమేల్,
విరై కళుzవు నఱున్తుళపమ్ మెయ్‌నిన్ఱు కమళుzమే.

టీక :– కురై= (ఆభరణములు) మ్రోగు; కళzల్‌కళ్= శ్రీపాదములను; కఱుకినమ్= నమీపించినాము; నమ్‌కోవిన్దన్= మన శ్రీకృష్ణుడు; కుడికొణాన్= నామనస్సున నివాసముగా నున్నాడు; తిరై= అలలయొక్క; కళుzవు= సమూహము గల; కడల్= సముద్రములచే; పుడై= ప్రక్కలందు; శూళ్z= చుట్టబడినదియు; తెన్ నాడు= దక్షిణదేశమునకు; తిలతమ్+అన్న= తిలకమువంటిదియ; వరై= కొండల యొక్క; కళుzవు= సమాహమువంటి; మణిమాడమ్= రత్న ఖచితగృహములు గల; వాట్టాత్తాన్= వాట్టారులో వేంచేసిన స్వామియొక్క; మలర్= పుష్పమువంటి; అడిమేల్= శ్రీపాదములమీద నర్పింపబడిన; విరైకళుzవు= మిగుల పరిమళించుచున్న; నఱుమ్‌తుళపమ్= మంచితిరుత్తుళాయి; మెయ్ నిన్ఱు= నాశరీరమున నుండి; కమళుzమ్= పరిమళించుచున్నది.

వివ :– అతి సుందర మగు తిరువాట్టారున వేంచేసియున్న సర్వేశ్వరుడు నామదిలో వేంచేసియున్నాడు. వాని శ్రీపాదమూలమున నున్న తులసి నాశరీరమును పరిమళభరితము చేయుచుండుటయే నామాటకు నిదర్శనము.

8. మెయ్‌నిన్ఱు కమళ్zతుళప విరై యేఱు తిరుముడియన్,
కైనిన్ఱ శక్కర త్తన్ కరుతు మిడమ్ పొరుతు పునల్,
మైనిన్ఱ వరైపోలుమ్ తిరువురువ వాట్టాత్తాఱ్కు,
ఎన్నన్ఱి శెయ్‌తేనా వెన్నెఞ్జిల్ తికళ్zవతు వే.

టీక :– మెయ్‌నిను= దివ్య విగ్రహ మంతటినుండి; కమళ్z= పరిమళించుచున్న; తుళపమ్= తులసియొక్క; విరై= పరిమళము; ఏఱు=

వ్యాపించియున్న; తిరుమ డియన్= కిరీటము గలవాడును; కరుతుమ్+ఇడమ్= తలచినచోటికి వెళ్ళి; పొరుతు= యుద్ధము చేయున్నట్టి; కైనిన్ఱ= కరమున గల; శక్కరత్తన్= చక్రముగలవాడును; పునల్= సముద్రజలము వలెను; మై= కాటుకవలెను; నిన్ఱవరైపోలుమ్= నిలచిన పర్వతమువ లెను; తిరు+ఉరువ= తిరుమేను గలవాడునునై; వాట్టాత్తాఱ్కు= తిరువాట్టాత్తారున పవళించినవానికి; ఎన్+ నన్ఱి= ఏమి యుపకారము; శెయ్‌తేనా= చేసినా నని; ఎన్– నెఞ్జిల్= (స్వామి) నామనస్సున; తికఴ్వతు= ఉజ్జ్వలుడై వేంచేసి యుండుట.

వివ :– తిరువాట్టారున విలక్షణుడై వేంచేసియున్న మిక్కిలి సులభు డగు సర్వేశ్వరునికి నేనేమియు మేలు చేయక పోయినను ఆయన నాహృదయమున అత్యుజ్జ్వలరూపముతో వేంచేసియున్నాడు.

9. తికళ్zకిన్ఱ తిరుమార్‌పిల్ తిరుమఙ్గై తన్నోడుమ్,
తికళ్zకిన్ఱ తిరుమాలార్ శేర్విడమ్‌తిణ్ వాట్టాఱు,
పుకళ్zనిన్ఱ పుళ్ళూర్‌తి పోరరక్కర్ కులఙ్కెడుత్తాన్,
ఇకళ్zవిన్ఱి యెన్నెఞ్జ త్తైప్పొళుzతు మ్పిరియానే.

టీక :– తికళ్zకిన్ఱ= ప్రకాశించున్న; తిరుమార్పిల్= రొమ్మున(ఉన్న); తిరుమఙ్గైతన్నోడుమ్= లక్ష్మీదేవితో గూడ; తికళ్zకిన్ఱ= ప్రకాశించుచున్న; తిరుమాలార్= శ్రియఃపతి; శేర్‌పడమ్= నివసించు స్థానము; తణ్= చల్లని; వాట్టాఱు; పుకళ్zనిన్ఱ= గొప్పకీర్తి గల; పుళ్= గరుత్మం తుడు; ఊర్ త్తి= (వాని) వాహనము; పోర్= పోరుకువచ్చిన; అరక్కర్= రక్కసుల; కులమ్= కులమును; కెడుత్తాన్= మట్టుపెట్టిన స్వామి; ఎన్‌నెఞ్జత్తు= నామదిలో; ఇకళ్zవు+ఇన్ఱి= అనాదరము లేక; ఎప్పొళుzతుమ్= ఎప్పుడును; పిరియాన్= ఎడబాయ కున్నాడు.

వివ :– లక్ష్మీపతియై, గరుడవాహనారూఢుడై, అసురసంహారకుడై, మహామహిము డగు సర్వేశ్వరుడు సర్వదా నామిద నపారకరుణావ్యామోహములు కలిగి నామనస్సున నెలకొని యున్నాడు.

10. పిరియాతా ట్చెయ్యెన్ఱు పిఱప్పఱుత్తా ళఱక్కొణ్డాన్,
అరియాకి యిరణియనై యాకఙ్కీణ్డా నన్ఱు,
పెరియార్ క్కాట్ పట్టక్కాల్ పేఱాత పయన్ పెఱుమాఱు,
వరివాళ్వా యరవణైమేల్ వాట్టాత్తాన్ కాట్టిననే.

టీక :– పిరియాతు= ఎడబాయక; ఆళ్‌శెయ్= కైంకర్యము చేయుము; ఎన్ఱు= అనిచెప్పి; పిఱప్పు= జన్మమును; అఱుత్తు= ఛేదించి; అఱ= మిక్కిలి; ఆళ్ కొణ్డాన్= దాస్య పరచుకొనెను; అన్ఱు= అప్పుడు; అరి+ఆకి; నరహరియైన; ఇరణియనై= హిరణ్యకశిపుని; ఆకమ్= శరీరమును; కీణ్డాన్= చీల్చిన వాడును; వరి= గీతలును; వాళ్= కాంతియును; వాయ్ అనేక ముఖములును గల; అరవణై మేల్= ఆదిశేషు డను శయ్యమీద; వాట్టాత్తాన్= వాట్టారున పవళించిన స్వామి; పెరియార్‌క్కు= గొప్పవారికి; అట్పట్టక్కాల్= దాసుడైనచో; పేరాత= పొందదగిన; పయన్= పురుషార్థమును; పెఱుమాఱు= పొందువిధమును; కాట్టినన్= చూపెను.

వివ :– మహాపురుషులను పొందినచో ఆశ్రితుల గుణావగుణములను చూడక ఎతగొప్ప పురుషార్థ మయినను వారిచ్చెద రను నర్థమును తిరువాట్టారులోని శ్రియఃపతి నా విషయమున తెలియపరచెను.

11. కాట్టిత్తెన్ కనైకళzల్‌కళ్ కడునరక మ్పుక లొళిత్త
వాట్టాత్తె మ్బెరుమానై వళ ఙ్కురుకూర్ చ్చడకోపన్
పాట్టాయ తమిళ్zమాలై యాయిరత్తు ళిప్పత్తుమ్,
కేట్టు, ఆరార్ వానవర్‌కళ్ శెవిక్కినియ శెఞ్జొల్లే.

టీక :– తన్= తన; కనై= శబ్దించుచున్న; కళzల్‌కళ్= శ్రిపాదములను; కాట్టి= చూపి; కడునరకమ్= క్రూరసంసారమున; పుకల్= ప్రవేశించుటను. ఒళిత్త= పోగొట్టిన వాడును; వాట్టారు= ఆనగర వాసియు నగు ఎమ్బెరుమానై= సర్వేశ్వరుని గూర్చి; వళమ్= సమృద్ధ మగు; కురుకూర్= కురుకాపురికి స్వామి యగు;

శడకోపన్=నమ్మాళ్వారులు; పాట్టాయ= పాశురములుగా సాధించిన; తమిళ్zమాలై= ద్రావిడశబ్ద సందర్భరూప మైన; ఆయిరత్తుళ్= వేయిలో చేరిన; శెవిక్కు+ఇనియ= చెవి కింపైన; శెమ్- శొల్= ఋజుసూక్తియగు; ఇప్పత్తుమ్= ఈపదిని; వానవర్కళ్= నిత్యసూరులు; కేట్టు= విని; ఆరార్= సంతృప్తి చెందెదరు.

వివ :- తిరువాట్టారున నున్న సర్వేశ్వరునివిషయముగా నమ్మాళ్వారులను గ్రహించిన యీపదిపాశురములను విని నిత్య సూరులు గూడ మిగుల నానందింతురు.

ఆళ్వార్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఏడవ దశకము

శెఙ్గొల్కవికాళ్

అవ :- శరీరముతో గూడ ఆళ్వారులను తీసుకొని పోవలయునని సర్వేశ్వరుడు తలపగా వారీ హేయశరీరము నచటికి తీసికొని పోవల దని యనుచున్నారు.

***1. శెఙ్గొల్కవికా ళుయిర్ కాత్తా**
ట్చెయ్‌మిన్ తిరుమాలిరుఞ్జోలై,
వఞ్జక్కళ్వన్ మామాయన్
మాయక్కవియాయ్ వన్దుఎన్
నెఞ్జ ముయిరు ముళ్కలన్దు
నిన్ఱారఱియావణ్ణమ్, ఎన్
నెఞ్జ ముయిరు మవై యుణ్డు
తానే యాకి నిఱైన్దానే.

టీక :- తిరుమాలిరుంజోలై= తిరుమాలిరుంజోలలో నుండి; వఞ్జమ్+కళ్వన్= వంచనతో భక్తుల సర్వస్వము అపహరించుచు; మామాయన్= గొప్ప ఆశ్చర్యగుణములు గలస్వామి; మాయమ్+కవియాయ్= కృత్రిమ కవియై (తిరువాయ్‌మొళి చెప్పింపవలె ననుమిషతో) వను= వచ్చి; ఎన్ నెఞ్జ= నా మనుస్సునందును; ఉయిరుముళ్ నె= ఆత్మ యందును; కలన్దు= కలసియుండి; నిన్ఱార్= ప్రక్కనున్న శ్రీదేవి మొదలయిన వారికిని; అఱియావణ్ణమ్= తెలియకుండ; అవై= ఆ; ఎన్‌నెఞ్జమ్+ ఉయిరుమ్= నామనస్సును ఆత్మను; ఉణ్డు= అనుభవించి; తానే+ఆకి = తానే నాయభిమానియై; నిఱైన్దాన్= పూర్ణుడయినాడు; శెమ్= సుందరమగు; శొల్= శబ్దములచేత; కవికాళ్= కవిత్వము చెప్పదగినవారా? ఉయిర్‌కాత్తు= (మీ) ఆత్మను రక్షించి; ఆట్చెయ్‌మిన్= కైంకర్యము చేయుడు (కవిత పల్కుడు).

వివ :- ఓ కవీశ్వరులారా! సర్వేశ్వరుడు నాచేత తిరువాయ్ మొళి పల్కించవలె నని తలచి కపటముతో నామనస్సున చేరినాడు. ఎవరికిని తెలియకుండ నన్ను చక్కగ ననుభవించి పరిపూర్ణుడయినాడు. కాన మీరును వానిసాకల్యాది గుణముల యందంతర్వీతులైయుండి మంగళాశాసనము చేయుడు.

2. తానే యాకి నిఱైన్దెల్లా వులకు ముయిరుమ్ తానేయాయ్,
తానీ యానెన్బానాకి తన్నైత్తానే తుతిత్తు, ఎనక్కు
త్తేనే పాలే కన్న లేయముతే తిరుమాలిరుఞ్జోలై,
కోనే యాకి నిన్ఱొళిన్దా నెన్నై ముత్తు ముయిరుణ్డే.

టీక :- ఎన్నై= నా; ఉయిర్= ఆత్మను; ముత్తమ్= సంపూర్ణముగా; ఉణ్డు= అనుభవించి; తానేయాకి= ప్రధానుడై; నిఱైన్దు= పరిపూర్ణుడై నవాడును; ఎల్లా+ఉలకుమ్= సకలలోకములకును; ఉయిరుమ్= ప్రాణులకును; తానేయాయ్= తానే నిర్వాహకు డయినవాడును; యాన్+ఎన్బాన్= నేను అనుబుద్ధికి విషయమగు వస్తువును; తానే+ఆకి= తానే అయిన వాడును; తన్నై= తనను; తానే= తానే; తుతిత్తు= స్తుతించుకొన్నవాడును; ఎనక్కు= నాకు; తేనే= తేనెవలెను; పాల్= పాలవలెను; కన్నలే= శర్కరవలెను; అముతే= అమృతమువలెను భోగ్యమయిన స్వామి; తిరుమాలిరుఞ్జోలై= తిరుమాలిరుంజోలకు; కోనే+ఆకి స్వామియై; నిన్ఱొళిన్దాన్= వేంచేసియున్నాడు.

వివ:- నాయాత్మను పూర్ణముగా ననుభవించిన తర్వాతనే సకలలోకాధిపతియై సంపూర్ణు డయినాడు. నన్ను ఏకైక కారణముగా గొని నాకవిత్వముచే తన్ను తానే స్తుతించు కొన్నాడు. తేనెవలె పాలవలె శర్కరవలె అవృతమువలె తిరుమాలిరుంజోలలో కృతకృత్యుడై వేంచేసియున్నాడు.

విశే :- ఇట నీపాశురము ప్రసంగోచితము **:-**

పా . ఇన్ఱాక నాళైయే యాక ఇని చ్చిఱితుమ్!
నిన్ఱాక నిన్నరుళెన్బాలతే-నన్ఱాక
నానున్నై యన్ఱియిలేన్ కణ్డాయ్, నారణనే
నీయెన్నై యన్ఱియిలై;

-నాన్ముకన్ తిరువన్దాది.

నేడయినను, రేపయినను, కొన్నిదినముల తర్వాతనయినను నీ కృపనాపై పారక తప్పదు. ఓ నారాయణా, నేను నిన్నువదలి యెంత మాత్రమును జీవించియుండలేను. నీవు నన్ను వదలినచో పరిపూర్ణుడవు కానేకావు.

3. ఎన్నై ముత్తు ముయిరు ణ్డెన్ మాయవాక్కై యితనుళ్ పుక్కు,
ఎన్నై ముత్తుమ్ తానేయాయ్ నిన్ఱ మాయవమ్మాన్ శేర్,
తెన్నన్ తిరుమాలిరుఞ్జోలై తిశైకైకూప్పి చ్చేర్న్దయాన్,
ఇన్నమ్పోవేనేకొలో ఎన్గొలమ్మాన్ తిరువరుళే,

టీక :- ఎన్నై= నా; ఉయిర్= ఆత్మను; ముత్తుమ్= పూర్తిగా; ఉణ్డు= అణుభవించి; ఎన్=నా; మాయమ్= అతిహేయ మగు; ఆక్కైయితనుళ్= శరీరమున; పుక్కు= చేరి; ఎన్నై= నాకును; ముత్తుమ్= నావస్తువు లన్నిటికిని; తానే+ఆయ్= తానే నిర్వాహకుడై; నిన్ఱ= ఉన్న; మాయమ్= ఆశ్చర్యభూతు డగు; అమ్మాన్= సర్వేశ్వరుడు; శేర్= వసించుచున్నదియు తెన్= దక్షిణమందలి; నల్= మంచి; తిరుమాలిరు ఞ్జోలై= తిరుమాలిరుంజోలలో నున్న; తిశై= దిక్కుకు; కైకూప్పి= అంజలిచేసి; శేర్న్ద= (పరమ ప్రాప్యముగా) పొందిన; యాన్= నేను; ఇన్నమ్= మరొకచోటుకు; పోవేనేకొలో= పోయెదనా? అమ్మాన్= సర్వేశ్వరుని; తిరువరుళ్= ఔదార్యము; ఎన్గొల్= ఎట్టిదో!

వివ :- నాయందును నాశరీరమునందును నా వస్తువులందును వ్యామోహియై నాచే సర్వకైంకర్యములు పొందియు తృప్తి నందని సర్వేశ్వరుడును, వాడున్న తిరుమాలిరుంజోలయును అదియున్న దిక్కును మాత్రమే నాకు పరమ ప్రాప్యము.

4. ఎన్గొలమ్మాన్ తిరువరుళ్ క ళులక ముయిరు న్తానేయాయ్,
నెన్గెన్నుడల ఙ్కైవిడాన్ ఞాలత్తూడే నడన్దుళzక్కి,
తెన్గోళ్ తిశైక్కు త్తిలతమాయ్ నిన్ఱ తిరుమాలిరుఞ్జోలై,
నన్గళ్ కున్ఱ మ్ కైవిడాన్ నణ్ణా వశురర్ నలియవే.

టీక :– ఉలకుమ్= లోకములకును; ఉయిరుమ్= ప్రాణులకును; తానేయాయ్= తానే స్వామియయి; ఞాలత్తూడే= భూమియం దంతట; నడన్దు+ఉళzక్కి= సంచరించి తిరిగి; నణ్ణా= ఆశింపని; అశురర్= అసురులు; నలియ= నశించు నట్లును; తెన్‌కొళ్= దక్షిణపు; తిశై= దిక్కు; తిలతమ్+ఆయ్= తిలకమై; నిన్ఱ= ఉన్నట్టి; తిరుమాలిరుఞ్జోలై= అను; కున్ఱమ్= పర్వతమును; కైవిడాన్= వదలకున్నాడు; నన్గు= ప్రాప్యముగా తలచి; ఎన్+ఉడలమ్= నాశరీరమును; కైవిడాన్= వదలక యున్నాడు; అమ్మాన్= సర్వేశ్వరుని; తిరువరుళ్= వ్యామోహము; ఎన్గొళ్= ఎంత నిరవధికము!

వివ :– సర్వలోకనాథుడై పరిపూర్ణు డైన సర్వేశ్వరుడు నాయందు మిక్కిలి వ్యామోహముతో నన్ను పరిగ్రహించుటకు తిరుమాలిరుంజోలను సాధనము చేసికొనియచ్చట గొప్ప ప్రీతితో వేంచేసియున్నాడు.

5. నణ్ణా వశురర్ నలివెయ్‌త నల్లవమరర్ పొలివెయ్‌త,
ఎణాతనక ళెణ్ణుమ్ నన్మునివ రిన్బన్తలై చ్చిఱప్ప,
పణ్ణార్ పాడ లిన్‌కవికళ్ యానాయ్ తన్నై త్తాన్‌పాడి,
తెన్నా వెన్ను మెన్నమ్మాన్ తిరుమాలిరుఞ్జోలైయానే.

టీక :– నణ్ణా= (తనను) ఆశింపని; అశురర్= అసురులు; నలివు+ఎయ్‌త= నాశము పొందునట్లును; నణ్ణ= అనుకూలు లైన; అమరర్= దేవతలు; పొలివు+ఎయ్‌త= వృద్ధి పొందునట్లును; ఎణ్ణాతనకళ్= (ఇతరులు) తలపని సంపదలను; ఎణ్ణుమ్= ఆశించుచున్న; నల్= భక్తి మంతులగు; మునివర్= మునులు; ఇన్బమ్+తలై+శిఱప్ప= ఆనందభరితు లగునట్లును; పణ్+ఆర్= పాటలుగానున్న; పాడల్= పాశురరూపములై; ఇన్= ఇంపగు; కవికళ్= కవిత్వములను; యానాయ్= నన్నుపకరణముగా గలవాడై; తన్నై= తనను; తాన్= తానే; పాడి= పాడి; తిరుమాలిరుఞ్జొలైయాన్; అటనున్న; ఎన్–అమ్మాన్= నాస్వామి; తెన్నా– ఎన్నుమ్= (ఆతిరువాయ్ మొళులు) గానము చేయును.

వివ :– ప్రతికూలురు విని మండిపోవునట్లును అనుకూలురు సంతో షించునట్లును మధురముగ తిరువాయ్‌మొళి నాచే పలికించి దానియందు నాస్వామి గొప్పప్రీతితో నున్నాడు.

6. తిరుమాలిరుఞ్జోలై యానే యాకి చ్చెళుz మూవులకుమ్, త
న్నొరుమా వయిత్తినుళ్ళే వైత్తూళిz యూళిzతలై యళిక్కుమ్,
తిరుమాలెన్నై యాళుమాల్ శివనుమ్ పిరమనుమ్ కాణాతు,
అరుమా లెయ్‌తి యడిపరవ అరుళై యీన్ద వమ్మానే

టీక:– శివనుమ్= రుద్రుడును; పిరమనుమ్= బ్రహ్మయు; కాణాతు= సేవింపక; అరుమ్= దుర్లభ మగు; మాల్= భక్తిని; ఎయ్‌తి= పొంది; అడి= శ్రీచరణములను; పరవ= స్తుతింపగా; అరుళై–ఈన్ద (వారివారి) యభీష్టములను ఇచ్చిన; అమ్మాన్= స్వామియు; శెళుzమ్=సమృద్ధమైన; మూవులకుమ్= మూడు లోకములను; తన్= తన; ఒరు= సాటి లేని; మా= చిన్న; వయిత్తినుళ్ళే= ఉదరమున; వైత్తు= ఉంచి; ఊళిz–ఊళి= కల్పకల్పములందును; తలై= స్వయంప్రయోజనముగా; అళిక్కుమ్= రక్షించునట్టి; తిరుమాల్= లక్ష్మీపతి; తిరుమాలిరుఞ్జొలై యానే–ఆకి = తిరుమాలిరుంజోలలోనుండి; ఎన్నై= నన్ను; ఆళుమ్= పరిపాలించుటలో; మాల్= వ్యామోహముగలిగియున్నాడు.

వివ :– బ్రహ్మరుద్రాదులు స్తుతింపగా వారియిష్టములను పూరించి ప్రళయకాలమున లోకములను తన చిరు బొజ్జలో నుంచుకొని రక్షించి నాడు మాస్వామి. ఆయనయే తిరుమాలిరుంజోలలో నుండి నన్ను మిక్కిలి ఆదరించు చున్నాడు.

7. అరుళై యీయాయెన్నమ్మానే యెన్నుమ్ ముక్కణ్ణమ్మానుమ్,
తెరుళ్‌కొళ్ పిరమనమ్మానుమ్ తేవర్‌కోనుమ్ తేవరుమ్,
ఇరుళ్ కళ్ కడియుమ్ మునివరు మేత్తుమమ్మాన్‌తిరుమలై,
మరుళ్‌కళ్ కడియుమ్మణిమలై తిరుమాలిరుఞ్జోలై మలైయే,

టీక:– ఎన్–అమ్మానే= ఓనాస్వామి; అరుళై–ఈ= నీకృప ఇమ్ము (దయచూపుము); ఎన్నుమ్= అనుచున్న; ముక్కణ్– అమ్మానుమ్= త్రిణేత్రుడును; తెరుళ్‌కొళ్= జ్ఞానాధికు డగు; పిరమన్– అమ్మానుమ్= బ్రహ్మయును; తేవర్– కోనుమ్= దేవేంద్రుడును; తేవరుమ్= దేవతలును; ఇరుళ్‌కళ్z= (అజ్ఞానము అను) చీకటిని; కడియుమ్= పోగొట్టుచున్న; అమ్మాన్= స్వామికి (వాసస్థానమగు) తిరుమలై= తిరుమల యనబడు; మరుళ్‌కళ్= ఆవిద్యాదులను; కడియుమ్= పోగొట్టునట్టి; మణి= రత్నము వలె (శ్లాఘ్యమయిన); మలై= పర్వతము; తిరుమాలిరుంఞ్జోలై మలైయే= తిరుమాలిరుంజోల యను కొండయే సుడీ!

వివ :– బ్రహ్మరుద్రాది దేవత లందరు తిరుమాలిరుంజోలలో నివసించు సర్వేశ్వరుననుగ్రహమునే కోరి స్తుతింతురు. అదేమన ప్రాప్యము.

8. తిరుమాలిరుంఞ్జోలై మలైయేతిరుప్పార్ కడలే యెన్‌తలైయే,
తిరుమాల్ వైకున్దమే తణ్ తిరువేఙ్గడమే యెనతు డలే;
అరుమా మాయత్తెన తుయిరే మనమే వాక్కేకరుమమే
ఒరుమానొడియుమ్ పిరియానెన్నూళ్z ముతల్వనైయే.

టీక :– తిరుమాలిరుంఞ్జోలైమలైయే= తిరుమాలింజోలయను పర్వతమును; తిరుప్పాఱ్కడలే= క్షీరాబ్ధిని; ఎన్‌తలైయే= నాశిరస్సును; తిరుమాల్ శ్రియఃపతియైతామన్న వైకున్దమే= వైకుంఠమును; తణ్= చల్లని; తిరువేఙ్గడమే= వేంకటాచలమును; ఎనతు–ఉడలే= నాశరీరమును; అరు= (త్యజించుటకు) అశక్యమై; మా= గొప్ప; మాయత్తు= మాయామయ మగు ప్రకృతితో గూడిన; ఎనతు– ఉయిరే= నాయాత్మను; మనమే= మనస్సును; వాక్కే= వాక్కును; కరుమమే= క్రియలును; ఒరుమాన్–

ఒడియుమ్= ఒకక్షణమైన; పిరియాన్= ఎడబాయక యున్నాడు; ఎన్–ఊళ్z ముతల్వన్= నన్ను పొందుటకై కాలాదిపదార్థములకు మూలమయినవాడు; ఒరువనే= ఉన్నవిధము ఆశ్చర్యకరము.

వివ :– తిరుమాలిరుంజోల మొదలగు దివ్యదేశములందు తాను జేసిన యభినివేశము నిప్పుడు నాయవయవములందు చేసి ఒకక్షణము గూడ స్వామి నన్ను వదలకున్నాడు; త్రిగుణాత్మక మగు నీదై వమాయ అత్యాశ్చర్యావహము గదా!

విశే :– దైవమయొక్క యాస్వరూపము నీశ్లోకమున గాననగును:–

శ్లో॥ దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా,
మామేవ యే ప్రపద్యంతే మాయా మేతాం తరంతితే.

–భగవద్గీత

గీతాచార్యు డర్జునునితో పల్కిన మాట లివి– నత్వరజస్తమో గుణాత్మక మగు నీమాయ యెట్టి వారికిని దాటరానిది. నన్ను శరణు పొందినవారు మాత్రమే నాయీమాయ నతిక్రమించి నన్ను చేరుకొనగలరు

9. ఊళిzముతల్వ నొరువనే యెన్న మొరువ నులకెల్లామ్,
ఊళిzతోఱుమ్ తన్ను ళ్ళేపడైత్తు క్కాత్తు క్కెడు త్తుళzలుమ్,
ఆళిzవణ్ణ నెన్నమ్మా నన్దణ్ తిరుమాలిరుఞ్జోలై
వాళిzమనమే కైవిడే లుడలు ముయిరు మఙ్గవొట్టే.

టీక :– ఊళిz= కాలాదులకు; ముతల్వన్= కారణభూతుడైన; ఒరువన్= అద్వితీయుడు; ఎన్నుమ్= అనబడు; ఒరువన్= సాటి లేనివాడును; ఊళిzతోఱుమ్= ప్రతికల్పముననను; ఉలకు–ఎల్లామ్= లోకము లన్నిటిని; తన్–ఉళ్ళే= తన సంకల్పముచే; వడైత్తు= సృష్టియి; కాత్తు= రక్షించి; కెడుత్తు= సంహరించి; ఉళzలుమ్=

తిరుగుచున్నవాడును ఆళిzవణ్ణన్= సముద్రము వంటి గంభీరస్వభావముగలవాడును; ఎన్-అమ్మాన్= నా స్వామియు నగు సర్వేశ్వరుని; అమ్= అందమై= తణ్- చల్లని; తిరుమాలిరుఞ్జోలై= తిరుమాలిరుంజోలను; మనమే= ఓ మనసా; కైవిడేల్= విడువకుండ ఆశ్రయింపుమా; ఉడలుమ్= శరీరమును; ఉయిరుమ్= ప్రాణాదులును; మఙ్గ= నశించునట్లు; ఒటు= సమ్మతింపుమున వాళిz= (నీకు) మంగళము.

వివ:- ఓ మనసా! మన సర్వసంపదలకును కారణమై సృష్టి స్థితిసంహారకర్తయగు శ్రియఃపతికి నివాస మగు తిరు మాలిరుంజోలను నీవు వదలకుండ నాశ్రయింపుము. అపుడే నీకు సర్వశుభములును సంప్రాప్తించును.

10. మఙ్గవొటున్ మామాయై తిరుమాలిరుఞ్జోలై మేయ,
నఙ్గళ్‌కోనే యానేయెనీ యాకి యన్నై యళిత్తానే,
పొఙ్గైమ్పులను మ్పొతి యైన్దుమ్ కరుమేన్దిరియ మైమ్బూతమ్,
ఇఙ్గివ్వుయిరేయ్ పిరకిరుతి మానాహ్గారమనఙ్గళే

టీక :- తిరుమాలిరుఞ్జోలై= తిరుమాలిరుంజోలయందు; మేయు= నివసించువాడును; నఙ్గళ్ కోనే= మనకు స్వామియు; యానే= నాయభిప్రాయమును; నీ-ఆకి= నీవే కలవాడవై; ఎన్నా= నన్ను; అళిత్తానే= రక్షించిన స్వామి; పొఙ్గ= వృద్ధి చెనిదుచున్న; ఐమ్-పులనుమ్= శబ్దాది పంచవిషయములను; పొఱి- ఐన్దుమ్= జ్ఞానేంద్రియములయిదిటిని; కరుమేన్గిరియమ్= పంచకర్మేంద్రియములను; ఐమ్-పూతమ్= పంచభూతములను; ఇఙ్గు= ఈసంసారమున; ఇవ్వుయిరేయ్= ఈజీవాత్మతో కలసియున్న; పిరకిరుతి= ప్రకృతిని; మాన్ (మహాన్) మహత్త్వమును; ఆఙ్గారమనఙ్గళ్= అహంకారమును; మనస్సును; ఉన్‌మాయై= (అనునట్టి) అశ్చర్యకర మగు నీప్రకృతిని; మఙ్గవొట్టు= నశింప జేయుము.

వివ :- నన్ను రక్షించుటకై పరమపదమునుండి తిరుమాలిరుంజోలకు దిగివచ్చి యున్న స్వామీ! శబ్దాది విషయములను, జ్ఞానేంద్రియములను, కర్మేంద్రియములను, పంచభూతములను, ఈ జీవాత్మతో కలసిన ప్రకృతిని,

మహాత్తత్త్వమును, అహంకారతత్వమును, మనస్సును, మొత్తము ప్రకృతిని నశింప జేసి నన్ను నీపాదమూలమున చేర్చుకొనుము.

***11. మానాఙ్గారమన ఙ్గెడ ఐవర్ వన్గైయర్ మఙ్గ,**
త్తానాఙ్గారమాయ్ ప్పుక్కు త్తానే తానే యానానై,
తేనా ఙ్గార ప్పొళిzల్ కురుకూర్ చ్చడకోపన్ శొల్లాయిరత్తుళ్,
మానాఙ్గార త్తివైపత్తుమ్ తిరుమాలిరుఞ్జోలై మలైక్కే.

టీక :- మాన్- ఆఙ్గారమ్- మనమ్= మహత్తు; అహంకారము; మనస్సు అను ఇని; కెడ= నశించునట్లును, వన్‌కైయర్= బలిష్ఠ లగు; ఐవర్= పంచేంద్రియములు; మఙ్గ= నశించునట్లును; తాన్- ఆఙ్గారమాయ్= తానే అభిమానియై; పుక్కు= (నాలో) చేరి; తానే తానేయానానై= నాకును నావస్తువులకును తానే యభిమాని యగు నాస్వామి విషయమై; తేన్-ఆఙ్గారమ్= తుమ్మెదల అహంకారము (ఆనందము) తో; పొళిzల్= తోటలుగల; కురుకూర్= కురుకాధిపతి; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= పల్కిన; ఆయిరత్తుళ్= వెయ్యిలోని; తిరుమాలిరుఞ్జోలైమలైక్కే= తిరుమాలిరుంజోలను గూర్చిన; ఇవైపత్తుమ్= ఈపదియు; మాన్- ఆఙ్గారత్తు= మహత్తును; అహంకారమును నిరసించుటకు (ప్రతిపాదింపబడినవి.)

వివ :- మహదహంకారములు నశించునట్లును, పంచేంద్రియములు రూపుమాసిపోవునట్లును, శ్రియఃపతి తనయందు ప్రవేశించి పల్కింపగా తుమ్మెదలఝుంకారములతో నిండిన కురుకాపురికి ప్రభు వగు నమ్మాళ్వారులు తిరుమాలిరుంజోల విషయముగా ఈదశకమును అనుగ్రహించిరి.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

ఎనిమిదవ దశకము

తిరుమాలిరుఞ్జోలైమలై

అవ :- తమను నిర్హేతుకముగా స్వీకరించిన స్వామివారి కృపా గుణమును ప్రసంగించుచు ఆళ్వారు లానతిచ్చుచున్నారు.

*1. **తిరుమాలిరుఞ్జొలైమలై యెన్టే నెన్న,**
తిరుమాల్ వన్దెన్నెఞ్జు నిఱైయ ప్పుకున్దాన్,
కురుమామణి యున్దు పునల్ పొన్ని తైన్ పాల్,
తిరుమాల్ శెన్టు శేర్విడమ్ తెన్ తిరుప్పేరే.

టీక :- తిరుమాలిరుఞ్జొలైమలై యెన్టేన్+ఎన్న= తిరుమాలిరుంజోల యని పలికినపుడే; తిరుమాల్= శ్రియఃపతి; వన్దు= వచ్చి; ఎన్+నెఞ్జు= నా మనస్సు; నిఱైయ= నిండునట్లు; పుకున్దాన్= ప్రవేశించెను; తిరుమాల్= శ్రియఃపతి; శెన్టు= వెళ్ళి; శేర్వు+ఇడమ్= నివసింపదగిన స్థలము; కురు= శ్లాఘ్యమై; మా= అంద మగు; మణి= రత్న ములను; ఉన్దు= త్రోయుచున్న; పునల్= జలము గల; పొన్ని= కావేటి యొక్క; తెన్బాల్= దక్షిణతీరమందలి; తెన్‌తిరుప్పేర్= దక్షిణతిరుప్పేర యను దివ్యదేశము.

వివ :- నేను తిరుమాలింజోల యని పలికినపుడే సర్వేశ్వరుడు కావేరికి దక్షిణతీరమున నున్న నిరతియభోగ్యమగు తిరుప్పేరను వదలి నా హృదయమున ప్రవేశించెను.

విశే :- ఇట నీ పాశురార్థము సుసంగతము :-

పా. **నానిలమ్ వాయ్‌కొణ్డు నన్నీరఱ మొన్టు కోతు కొణ్డ**
వేనిలమ్ శెల్వమ్ శువైత్తుమిళ్z పాలై, కడన్ద పొన్టే
కానిల న్దోయ్‌న్దు విణ్ణోర్ తుళుzఙ్గణ్ణన్వె నెంకావి తమ్మూ
న్దేనిళఙ్ఞోలై అప్పాల తైప్పాలుక్కు ఞ్జేమత్తతే.
-తిరువిరుత్తము.

భాగవతులు నాయకుడు నాయకి నూరడించినట్లుగ నీపాశురమున సాయించుచున్నారు :-

తనకిరణములతో భూమిలోని జలమంతయు లాగివేయగా మిగిలిన యూసరక్షేత్రమును బోలిన యోపుత్తడిబొమ్మా! తేనె లొలుకు పూవులతో శోభిల్లుచున్న యథోక్తకారి సన్నిధి మాహాత్మ్యమేమందుము? నిత్య సూరులుగూడ నిటకు విచ్చేసి నిరతిశయానంద మనుభవించుచున్నారు. సర్వచేతనులకును సర్వకాలసర్వావస్థలయందును నీసన్నిధి సర్వమంగళముల ననుగ్రహించును.

2. **పేరే యుఱైకిన్ఱ పిరానిన్టువన్దు,**
వేరే నెన్టెన్నెఞు నిఱైయ ప్పుకున్దాన్,
కారేళ్z కడలేళ్z మలైయేళుzల కుణ్డుమ్,
ఆరావయిత్తానై యడఙ్గ ప్పిడిత్తేనే.

టీక:- పేరే= తిరుప్పేరలో; ఉఱైకిన్ఱ= నివసించుచున్న; పిరాన్= సర్వేశ్వరుడు; ఇన్టు= ఇపుడు; వన్దు= వచ్చి; వేరేన్= (దీనిని) వదలను; ఎన్టు= అని; (పల్కి) ఎన్-నెఞు= నా మదిని; నిఱైయ= పరిపూర్ణముగా; పుకున్దాన్= ప్రవేశించెను. కార్-ఏళ్z= మేఘము లేడిటిని; కడల్- ఏళ్z= సాగరము లేడిటిని; మలైయేళ్z= కులపర్వతము లేడిటిని; (కలిగియున్న) ఉలకు= లోకములను; ఉణ్డుమ్= మ్రింగియు; ఆరా= నిండని; వయిత్తానై= పొట్టగల స్వామిని; అడఙ్గ= (నాయందు ప్రవేశించి) పూర్ణుడగునట్లు; పిడిత్తేన్= ఆశ్రయించితిని(అనుభవించితిని).

వివ:- తిరుప్పేరలో నివసించుచున్న సర్వేశ్వరు డిప్పుడు వచ్చి నామనస్సున నిండుగా చేరెను. సప్తమేఘములు, సప్తసాగరములు. సప్తకుల పర్వతములు

గల గొప్ప భూమండలమును మ్రింగినను నిండని నాస్వామికడుపు న్ననుభవింప నారంభించినవుడే పూర్తిగ నిండిపోయెను,

3. పిడిత్తేన్ పిఱవి కెడుత్తేన్ పిణిశారేన్,
మడిత్తేన్ మనైవాళ్zక్కైయుళ్ నిఱ్పుతోర్ మాయైయై,
క్కొడిక్కోపురమాడజ్గళ్ శూళ్zతిరుప్పేరాన్,
అడిచ్చేర్వ తెనక్కెళితాయినవాఱే.

టీక :– కొడి= ధ్వజములు గల; కోపురమ్= గోపురములచేతను; మాడజ్గళ్= మేడల చేతను; శూళ్z= చుట్టబడిన; తిరుప్పేరాన్= తిరుప్పేరయందలి సర్వేశ్వరుని; అడి= శ్రీపాదములను; శేర్వతు= పొందుట; ఎనక్కు= నాకు; ఎళితు–ఆయిన– ఆఱు= సులభ మయిన విధము; (ఆశ్చర్యకరము) పిడిత్తేన్= దానిని ఆశ్రయించితిని; పిణి= వ్యాధులను; శారేన్= పొందను; మనైవాళ్zక్కైయుళ్= సంసారమున; నిఱ్పుతు= నివసింప కారణ మగు; ఓర్= గొప్ప; మాయయై= ప్రకృతి యను మాయను; ముడిత్తేన్= నివర్తింప జేసితిని.

వివ :– ధ్వజములు గల గోపురములతోను భవనములతోను చుట్టబడిన తిరుప్పేరలో నివసించుస్వామి నాకు సులభముగా చిక్కిన విధాన మత్యాశ్చర్యావహము. వాని నాశ్రయించి భవబాధలు నివారించుకొన్నాను. వ్యాధులు దూరమైనవి. సంసారమున పడుటకు కారణ మగు ప్రకృతిని జయింపగల్గినాను.

4. ఎళితా యినవా ఱెన్ఱెన్ కణ్కళ్ కళిప్ప,
కళితాకియ శిన్ఱైయనాయ్ క్కళిక్కిన్ఱేన్,
కిళితావియ శోలైకళ్ శూల్z తిరుప్పేరాన్,
తెళి తాకియ శేణ్ విశుమ్బు తరువానే.

టీక :– ఎళితు–ఆయిన– ఆఱు=సులభ మయినది గదాయని; ఎన్కణ్గళ్= నాకన్నులు; కళిప్ప= ఆనందింపగా; కళితు–ఆకియ= సంతోషము గల; శెన్ఱైయన్–ఆయ్= మునస్సు గలవాడనై; కళిక్కిన్ఱేన్= ఆనందించుచున్నాను; కిళి= చిలుకలు; తావియ= సంచరించుచున్న; శోలైకళ్= తోపులచే; శూళ్z= వ్యాపించిన; తిరుప్పేరాన్= తిరుప్పేరనివాసి; తెళితు–ఆకియ= ప్రకాశించుచున్న; శేణ్= శ్రేష్ఠమగ; విశుమ్బు= పరమపదమును; తరువాన్= ఇచ్చును.

వివ :– నాకు పరమపదము నిచ్చుటకు సిద్ధమైన సర్వేశ్వరుని సౌశీల్యాదిసుగుణపరంపరను చూచి నానేత్రాదులు ఆనందించినవి. నాకును మిగుల సంతోషము కలిగినది.

5. వానేతరువా నెనక్కాయెన్నోడొట్టి,
ఊనేయ్ కురమ్బై యితనుళ్ పుకున్దు, ఇన్ఱు
తానే తడుమూ త్త వినైకళ్ తవిర్గత్తాన్,
తేనేయ్ పొళిzల్ తెన్ తిరుప్పేర్నకరానే.

టీక :– తేన్+ఏయ్= తేనె నిండిన; పొళిzల్= తోటలుగల; తేన్ అంద మగు; తిరుప్పేరాన్= తిరుప్పేరలో ఉన్నస్వామి; ఎనక్కు= నాకు; వానే= పరమపదమును; తరువాన్+ ఆయ్= ఈయదలచి; ఎన్నోడు= నాతో; ఒట్టి= ప్రతిజ్ఞవే ఊన్+ఏయ్= మాంసము నిండిన; కురమ్బై+ఇతనుళ్= ఈ శరీరమున; ఇన్ఱు= ఇపుడు; తానే= స్వయముగానే; పుకున్దు= ప్రవేశించి; తడుమాత్తమ్= అల్లాడించుచున్నా; వినైకళ్= పుణ్యపాపములు; తవిర్త్తాన్= పోగొట్టెను.

వివ :– తిరుప్పేరలో విరాజిల్లయున్న శ్రియఃపతి నాకు పరమపదము నిత్తు నని ప్రతిన పూనెను. దానికి పూర్వరంగమున అస్థిచర్మమయ మగు నాయీహేయదేహమున ప్రవేశించి నాపుణ్యపాపములను సమూలముగ పరిమార్చెను.

6. తిరుప్పేర్ నకరాన్ తిరుమాలిరుఞ్జోలై,
పొరుప్పే యుఱైకిన్ఱ పిరా నిన్ఱు వన్దు,
ఇరుప్పే నెన్ఱెన్నెఞు నిఱైయ ప్పుకున్దాన్,
విరుప్పే పెత్తముతముణ్డు కళిత్తేనే.

టీక :– తిరుప్పేర్ నకరాన్= తిరుప్పేర దివ్యనగరనివాసియు; తిరుమాలిరుఞ్జోలై= తిరుమాలిరుంజోల యను; పొరుప్పే= పర్వతమున; ఉఱైకిన్ఱ= నివసించు; పిరాన్= సర్వేశ్వరుడు; ఇన్ఱు= ఇపుడు; వన్దు= వచ్చి; ఇరుప్పేన్= వసింతును; ఎన్ఱు= అని; ఎన్నెఞు= నా మనస్సున; నిఱైయ= నిండగా; పుకున్దాన్= ప్రవేశించెను; విరుప్పే= ప్రీతిని; పెత్తు= పొంది; అముతమ్= అమృతమును; ఉణ్డు= భుజించి. కళిత్తేన్= సంతోషించితిని.

వివ :– తిరుప్పేర తిరుమాలిరుంజోల మొదలగు ననేక దివ్య దేశములుండగా వానిని వదలి నాహృదయమున ప్రవేశించిన సర్వేశ్వరుని సౌశీల్యము చూచి నాకు మిక్కిలి సంతోషముగ నున్నది.

7. ఉణ్డుకళిత్తేఱ్కుమ్బరెన్ కుఱై, మేలై
త్తొణ్డుకళి త్తన్దితొళుzమ్ శొల్ల ప్పె త్తేన్,
వణ్డు ళిక్కు మ్పొళిzల్ శూళ్zతిరుప్పేరాన్,
కణ్డుకళిప్ప క్కణ్ణుళ్ నిన్ఱకలానే.

టీక :– వణ్డు= తుమ్మెదలు; కళిక్కుమ్= ఆనందించు. పొళిzల్= తోటలతో; శూళ్z= చుట్టబడిన; తిరుప్పేరాన్= తిరుప్పేరనివాసి; కణ్డు= (నేను సేవించి; కళిప్ప= సంతోషించునట్లు; కణ్ణుళ్ నిన్ఱు= నేత్రముల నుండి; అకలాన్= పోకుండనున్నాడు; ఉణ్డు= అనుభవించి; ఎన్కుఱై= ఏమికొరత; మేలై+తొణ్డు= మేలైన దాస్యము; ఉకళిత్తు= అధికమై; అన్ఱి= అంతమున; తొళుzమ్= ఆశ్రయింపదగిన; శొల్లు (నమః అను) శబ్దమును; పెత్తేన్= (చెప్పుటకు అవకాశము) పొందితిని.

వివ :– సర్వేశ్వరుడు నానేత్రములలో నుండి నాకు సేవ నిచ్చినాడు. వానిని కన్నులార సేవించి అనుభవించిన నాకికనే కొరతయు లేదు. ఇక నేను కృతార్థుడ నయినాను.

8. కణ్ణుళ్ నిన్ఱకలాన్ కరుత్తిన్ కణ్ పెరియన్,
ఎణ్ణిల్ నుణ్పొరు ళేళిzశైయిన్ శువైతానే,
వణ్ణనన్ మణిమాడఙ్గళ్ శూళ్ తిరుప్పేరాన్
తిణ్ణమెన్ మనత్తు ప్పుకున్దాన్ శెఱిన్దిన్ఱే.

టీక :– కణ్ణుళ్ నిన్ఱు= (నా) నేత్రములం దుండి; అకలాన్= కదలడు; కరుత్తిన్కణ్= (నాకు) వర మిచ్చు అభి ప్రాయమున; పెరియన్= గొప్పవాడు; ఎణ్ణిల్= తలచినచో; నుణ్పొరుళ్= అతి సూక్ష్మము (అగోచరము గా నుండును;) తానే= తాను; ఏళ్z– ఇశై–శువై= సప్తస్వరములవలెమధురముగా నుండును; వణ్ణమ్= అనేకవర్ణములుగల; నల్ మణి= మంచిమణులచే నిర్మించిన; మాడఙ్గళ్= గృహములతో; శూన్దుళ్z= వ్యాపించిన; తిరుప్పేరాన్= తిరుప్పేర నివాసియు; ఎన్మనత్తు= నాయెదలో; ఇన్ఱు= ఇపుడు; శెఱిన్దు= స్నేహముతో; పుకున్దాన్= చేరెను; తిణ్ణమ్= (ఇది) నిశ్చయము.

వివ :– తిరుప్పేరలో వేంచేసియున్న నిరతిశయభోగ్య డగు శ్రియఃపతి నాయెడ మిక్కిలి వ్యామోహము గల వాడై నాహృదయముననే యున్నాడు.

9. ఇన్ఱెన్నై ప్పొరుళాక్కి త్తన్నై యెన్నుళ్ వైత్తాన్,
అన్ఱెన్నై ప్పుఱమ్పోక ప్పుణర్ త్త తెన్ శెయ్వాన్,
కున్ఱెన్న త్తికళ్z మాడఙ్గళ్ శూళ్z తిరుప్పేరాన్,
ఒన్ఱెన క్కరుళ్ శెయ్య వుణర్తలుత్తేనే

టీక :– ఇన్ఱు= ఇప్పుడు; ఎన్నై= నన్ను; పొరుళ్+ఆక్కి= ఒక వస్తువుగాచేసి; తన్నై= తనను; ఎన్నుళ్= నాయందు; వైత్తాన్= ఉంచెను. అన్ఱు= మునుపు; ఎన్నై= నన్ను; పుఱమ్+పోక= ఉపేక్షించుటకు; పుణర్ త్తతు= సంకల్పించుట; ఎన్శెయ్వాన్= ఏమి చేయుటకో? కున్ఱు+ఎన్న= పర్వతము లని చెప్పదగిన; తికళ్z= ప్రకాశించు; మాడమ్= మేడలతో; శూళ్z= చుట్టబడిన; తిరుప్పేరాన్= తిరుప్పేరలో వేంచేసియుండు స్వామి; ఒన్ఱు= ఒక మాట; ఎనక్కు= నాకు; అరుళ్ శెయ్య= కృపచేయవలె నని; ఉణర్ త్తల్= తెలియజేయుటకు; ఉత్తేన్= పూనుకొన్నాను.

వివ :– నన్నొక వస్తువుగా చేసి నాయందు తాను నివసించెను. నన్నింతవరకు నేల ఉపేక్షించెనో గదా! పర్వతోన్నత భవనరమణీయ మగు తిరుప్పేరనగరమున నున్న స్వామిని దీనికి కారణ మడుగదలచి యున్నాను.

10. ఉత్తే నుకన్దు పణిశెయ్ తునపాతమ్
పెత్తేన్ ఈతే యిన్నమ్ వేణ్డువ తెన్తాయ్,
కత్తార్ మఱైవాణర్కళ్ వాళ్z తిరుప్పేరాఱ్కు,
అత్తా రడియార్ తమక్కల్లల్ నిల్లావే.

టీక :– ఉత్తేన్= (నిన్ను) పొందితిని; ఉకన్దు– సంతోషించి; పణి= కైంకర్యము; శెయ్తు= చేసి; ఉనపాతమ్= నీచరణశరణమును; పెత్తేన్= పొందినాను; ఈతే= ఇదే; వేణ్డువతు= కావలసినది; కత్తార్= (గురుముఖముగా) నేర్చినవారును; మఱై= వేదములకు; వాణర్కళ్= నిర్వాహకులు నగు వైష్ణవులు; వాz= నివసించు; తిరుప్పేరార్కు= తిరుప్పేర నివాసికి; అత్తార్= అనన్యశేషు లగు; అడియార్ తమక్కు= భాగవతులకు; అల్లల్= దుఃఖము; నిల్లా= నిలువదు.

వివ :– ఆళ్వారు లడిగిన మాటలకు సర్వేశ్వరుదు సమాధాన మీయలేక మీకేమి కావలెనో యిత్తు ననెను. అపుడు ఆళ్వారు లిట్లనుచున్నారు:– "ప్రీతిపూర్వకముగా నీ శ్రీపాదకైంకర్యము లభించినది. చతుర్వేదవేత్తలగు

శ్రీవైష్ణవులకు నిలయ మయిన తిరుప్పేరలో నివసించు స్వామి! ఇంతకంటె నాకేమి కావలెను! ఇది స్థిర మగునట్లనుగ్రహించిన చాలును."

11. నిల్లా వల్లల్ నీళ్వయల్ శూళ్zతిరుప్పేర్ మేల్,
నల్లార్ పలర్ వాళ్z కురుకూర్ చ్చడకోపన్,
శొల్లార్ తమిళాzయిరత్తు ళ్ళివైపత్తుమ్,
వల్లార్ తొణ్డరాళ్వతు శూళ్zపొన్ విశుమ్బే.

టీక :– నల్లార్= విలక్షణు లగు; పలర్= పలుపురు; వాళ్z= నివసించు; కురుకూర్= కురుకాపురికి స్వామి యగు; శడకోపన్= నమ్మాళ్వారులయొక్క; శొల్+ఆర్= సూక్తులు నిండిన; తమిళ్z= ద్రవిడరూపమైన; ఆయిరుత్తళ్= వేయిలో చేరిన; నీళ్= గొపర్ప; వయల్= పొలములతో; శూళ్z= చుట్టబడిన; తిరుప్పేర్మేల్= అభ్యసించిన; తొణ్ణర్= భక్తులకు; అల్లర్= దుఃఖము; నిల్లా= నిలువదు (వారు) ఆళ్వతు= పరిపాలింపదగినది; శూళ్z= వ్యాపించిన; పొన్= తేజోమయ మయిన; విశుమ్బు= పరమపదము.

వివ :– విలక్షణు లగు భాగవతోత్తములకు కాణాచి యగు కురుకాపురికి ప్రభు వగు నమ్మాళ్వారులు తిరుప్పేర విషయముగా ఈ దశకమును సాయించిరి. దీని నభ్యసించు వారు సంసారము వదలి పరమపదము చేరికొందురు.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

తొమ్మిదవ దశకము

శూళ్ఉ విశు మ్బణిముకిల్

అవ :- సర్వేశ్వరు డర్చిరాదిమార్గము మొదలగు వైభవములను చూపగా ఆళ్వారులు వానిని అనుభవించి ప్రహృష్టాంతరంగులై అన్యాపదేశముగా సాధించుచున్నారు.

***1. శూళ్z విశు మ్బణిముకిల్ తూరియ ముళzక్కిన,**
ఆళ్z కడ లలైతిరై కైయెడు త్తాడిన,
ఏళ్z పొళిzలుమ్ వళ మేన్దియ వెన్నప్పన్,
వాళ్z పుకళ్z నారణన్తమరై క్కణ్డుకన్దే.

టీక :- ఎన్+అప్పన్= నాకు సర్వవిధబంధువై; వాళ్z పుకళ్z= ఆనందకరమగు కల్యాణగుణములు గల; నారణన్= శ్రీమన్నా రాయణునియొక్క; తమరై= భక్తులను; కణ్డు= సేవంచి; ఉకన్దు= సంతోషించి; శూళ్z= (అంతట) వ్యాపించిన; విశుమ్బు= ఆకారమునకు; అణి= అలంకారమైన; ముకిల్= మేఘములను; తూరియమ్= తూర్యములు; ముళైzక్కిన= ఘోషించినవి; ఆళ్zకడల్= అగాధసముద్రములు; అలైతిరై= సాగుచున్న అలలను నెట్టి; కై= చేతులు; ఎడుత్తు= ఎత్తి; ఆడిన= నృత్యము చేసినవి; ఏళ్zపొళిzలుమ్= సప్తద్వీపములును; వళమ్= ఉపకారములను; ఏన్దియ= ధరించినవి.

వివ :- పరమపదమునకు పోవుచున్న శ్రీవైష్ణవులను చూచి సంతోషముతో మేఘములు గర్జించినవి. సముద్రములయం దలలు లేచినవి. భూమి తనయందలి మంచి వస్తువులను వారికి సమర్పించినది.

2. నారణన్ తమరై క్కణ్డుకన్దు నన్నీర్ ముకిల్,
పూరణ పొఱ్కుడమ్ పూరిత్త తుయర్ విణ్ణిల్,
నీరణి కడల్కళ్ నిన్ఱార్ త్తన, నెడువరై,
త్తోరణమ్ నిరై త్తెఴ్గుమ్ తొళుzతన రులకే.

టీక :- నారణన్తనురై= భగవద్భక్తులను; కణ్డు= చూచి; ఉకన్దు= సంతోషించి; నల్= మంచి; నీర్ ముకిల్= జలపూర్ణ మేఘములు; ఉయర్= ఉన్నతమగు; విణ్ణిల్= ఆకారమున; పూరణమ్ పొఱ్కుడమ్= స్వర్ణ పూర్ణ కుంభములుగా; పూరిత్తతు= నింపి యుంచినారు; నీర్+అణి= నీరు; నిండిన; కడళ్కళ్= సాగరములు; నిన్ఱు= స్థిరముగా నుండి; ఆర్ త్తన= ఆర్చినవి; ఉలకు= లోకులు; నెడువరై= గొప్ప పర్వతములవంటి; తోరణమ్= తోరణములను. నిరైత్తు= నింపి; తొళుzతనర్= ఆశ్రయించిరి.

వివ :- మోక్షమున కేగుచున్న భాగవతులను చూచి మేఘములు సంతోషించి పూర్ణకుంభముల వలె స్వాగత మిచ్చెను. సముద్రములు ఘోషించెను. లోకులు సుందరముగా తోరణములు గట్టి వారిని సేవించిరి.

3. తొళుzతన రులకర్గళ్ తూపనన్మలర్ మళైz
పొళిzవినర్, పూమియన్నళన్దవన్ తమర్ మున్నే,
ఎళుzమినె న్ఱిరుమరు జ్గిశైత్తనర్ మునివర్కళ్,
వళిzయితు వైకున్ద త్కెన్ఱు వన్దెతిరే.

టీక :- అన్ఱు= త్రివక్రమావతార కాలమున; పూమి= భూమి; అళన్దవన్= కొలచినవానికి; తమర్= భక్తులైనవారి; మున్నే= ఎదుట; తూపమ్= ధూపములతో గూడ; నల్= మంచి; మలర్ మళైz= పుష్పవర్షమును; పొళిzవినర్= కురి పించినవారై; ఉలకర్కళ్= లోకులు; తొళుzతనర్= ఆశ్రయించిరి; మునివర్కళ్= మౌనవ్రతులు; ఎతిరే= ఎదుటికి; వన్దు= వచ్చి; వైకున్దర్క్కు= వైకుంఠగాములకు; వళిz= మార్గము; ఇతు+ఎన్ఱు= (పలికి), ఇదియని ఎళుzమిన్= వేంచేయుడు; ఎన్ఱు= అ; ఇరుమరుఙ్గు= ఇరుప్రక్కలను; ఇశైత్తనర్= పలికిరి.

వివ :- ఊర్ధ్వలోకవాసులు పరమపదగాములకు ధూపము సమర్పించి పుష్పవృష్టి కురిపించి "ఇదే మోక్షమార్గము. ఇటు ఇటు" అని పలికిరి.

4. ఎతిరెతి రిమైయవ రిరుప్పిడమ్ వకుత్తనర్,
కతిరవ రవరవర్ కైనిరై కాట్టినర్,
అతిర్ కురల్ మురశఙ్గ ళలైకడల్ ముళzక్కొత్త,
మతువిరి తుళాzయ్ముడి మాతవన్ తమర్క్కే.

టీక:- మతువిరి= తేనెజారు; తుళాయ్= తిరుత్తుళాయిని; ముడి= కిరీటమునగల; మాతవన్= మాధవుని; తమర్క్కు= భక్తులకు; ఇమైయవర్= దేవతలు; ఎతిరెతిర్= ముందే (వారిరాకకు) ఇరుప్పు+ఇడమ్= వాసస్థానములను; వకుత్తనర్= ఏర్పరచిరి; కతిర్+అవర్= తేజస్సుగల; అవర్+అవర్= ఆయాదేవతలు; కై= చేతులను; నిరై= వరుసగా; కాట్టినర్= చూపిరి; అతిర్= ఘోషించుచున్న; మురశఙ్గళ్= భేరీవాద్యములయొక్క; కురల్= శబ్దములు; అలైకడల్= అలలు లేచు సముద్రముయొక్క; ముళ(జ)క్కు+ ఒత్త= ధ్వనితో సమానముగా నున్నవి.

వివ :- దేవతలు వీరికి విశ్రాంతి స్థానముగా మార్గమం దచ్చటచ్చట మజిలీ లేర్పరచి వీరి కెదురుగ వచ్చి "స్వామీ, ఇటు, ఇటు" అని మార్గము చూపి కొనిపోయిరి.

5. మాతవన్ తమ రెన్ఱు వాశలిల్ వానవర్,
పోతుమి నెమతిడమ్ పుకుతుక వెన్ఱ లుమ్
కీనఙ్గళ్ పాడినర్ కిన్నరర్ కరుడర్కళ్,
వేతనల్వాయవ ర్వేళ్వియుళ్ మడుత్తే.

టీక:- వాశలిల్= మార్గమందలి; వానవర్= దేవతలు; మాతవన్ తమర్+ ఎన్ఱు= వీరు భగవద్భక్తులని (ఆదరించి) పోతుమిన్= (మావద్దకు) వేంచేయుడు;

ఎమతు+ఇడమ్= మాయిండ్లను; పుకుతుక= ప్రవేశింపుడు; ఎన్ఱలుమ్= అని ప్రార్థించునపుడు; వేతమ్+నల్+వాయవర్= వేదోచ్చారణచే మంచి ముఖములు గలవారు; వేళ్వి= యాగఫల మును; ఉళ్= వీరియందు; మడత్తు= సమర్పించి; కిన్నరర్= కిన్నరులును; కరుడర్కళ్= గరుడలోకవాసులును; కీతఙ్గళ్= నుతిగీతములు; పాడినర్= పాడిరి.

వివ :- మాస్థానములకు విచ్చేసి మమ్మనుగ్రహింపు డని దేవతలు ప్రార్థించిరి. కొందరు తమతమ యాగాదిఫలములను ముక్తపురుషుని శ్రీపాదములందు సమర్పించిరి. కిన్న రాదులు గానము చేసిరి.

6. వేళ్వియుళ్ మడు త్తలుమ్ విరైకమళ్z నఱు మ్పుకై
కాళఙ్గళ్ వలమ్బురి కలన్దెఙ్గు మిశై త్తనర్,
ఆణ్ మిన్కళ్ వానక మాళిzయాన్ తమరెన్ఱు,
వాళొణ్కళ్ మడన్దైయర్ వాళ్zత్తినర్ మకిళ్zన్దే.

టీక:- వేళ్వియుళ్= కర్మఫలమును; మడుత్తలుమ్= వీరికి సమర్పించుచుండగా; విరైకమళ్z పరిమళము విరజిమ్ము; నఱుమ్పుకై= మంచి ధూపములను; (సమర్పించి) ఎఙ్గుమ్ – అంతట; కలన్దు= వ్యాపించునట్టు; కాళఙ్గళ్= కాహళలను; వలమ్బురి= దక్షిణావర్తశంఖములను; ఇశైత్తనర్= పూరించిరి; వాళ్= తేజస్సు గల; ఒణ్= సుందరమగు; కణ్= కన్నులు గల; మడన్దైయర్= స్త్రీలు; ఆళిzయాన్= చక్రధరునికి; తమర్= భక్తులగు మీరు; వానకుమ్= స్వర్గమును; ఆణ్మిన్గళ్= పాలించుడు; ఎన్ఱు= అని; ముకిళ్z= సంతోషించి; వాళ్zత్తినర్= ఆశీర్వదించిరి.

వివ:- తమ కర్మఫలము వీరికి కొందరు సమర్పించుచుండగా మరికొందకు పరిమళమిళిత మగు మంచి సాంబ్రాణిదూపములను వేసి కాహళలను దక్షిణావర్త శంఖములను మ్రోయింప జేసిరి. మీనలోచన లగు అప్సరసలు వీరిని జూచిసత్కరించి "యీస్వర్గమును మిరేపరిపాలింపు" డని ఆశీర్వదించిరి.

7. మడన్దైయర్ వాళ్zత్తులుమ్ మరుతరుమ్ వశుక్కళుమ్
తుడర్ న్దెఙ్గుమ్ తో త్తిరమ్ శొల్లినర్, తొడుకడల్,
కిడన్ద వెన్గేశవన్ కిళరొళి మణిముడి,
కుడన్దై యెజ్గోవలన్ కుడియడియార్క్కే.

టీక:– తొడుకడల్= అగాధ సాగరమున; కిడన్ద= పవళించిన; ఎమ్ కేశవన్= మన కేశవుడును; కిళర్+ఒళి=గొప్ప తేజస్సు గల; మణిముడి= రత్నకిరీటము గలవాడును; కుడన్దై= కుంభకోణమున పవళించినవాడును నగు శ్రియఃదతికి; కుడి= కులక్రమాగతముగా; అడియార్క్కు= దాసులైనవారికి;మడన్దైయర్= స్త్రీలు; వాళ్zత్తులుమ్= ఆశీర్వాదము చేయుచుండగా; మరుతరుమ్= మరుత్తులును; వశుక్కళుమ్= వసువులును; ఎఙ్గుమ్= వెనుక; తడర్న్దు= అనుసరించి పోయి; తో త్తిరమ్ శొల్లినర్= స్తొత్రము చేసిరి.

వివ:– శ్రీవైకుంఠమునకు పోవుచున్న శ్రీవైష్ణవులకు స్త్రీలు మంగళాశాసనము చేయుచుండగా సప్తమరుత్తులు అష్టవసువులు వారిని వెంబడించి స్తోత్రము చేసిరి.

8. కుడియడియా రివర్ కోవిన్ద న్ఱనక్కెన్ఱు,
ముడియుడై వానవర్ ముఱైముఱై యెతిర్కొళ్ళ,
కొడియణి నెడు మతిళ్ కోపురమ్ కుఱుకినర్,
వడివుడై మాతవన్ వైకున్దమ్ పుకవే.

టీక:– ఇవర్= వీరు; కోవిన్దన్ తనక్కు= శ్రీకృష్ణునకు; కుడి యడియార్+ఎన్ఱు= కులక్రమాగతదాసు లని; ముడి+ఉడై= కిరీటము గల; వానవర్= నిత్యసూరులు; ముఱైముఱై= కాలక్రమముగా; ఎతిర్కొళ్ళ= అభిముఖముగా వచ్చుటకు; వడివు+ఉడై= సౌందర్యము గల; మాతవన్= శ్రియఃపతియొక్క; వైకున్దమ్= శ్రీవైకుంఠమును; పుక= ప్రవేశించుటకై; కొడియణి= ధ్వజాలంకృతమగు; నెడుమతిళ్= గొప్పప్రాకారము గల; కోపురమ్= గోపురద్వారమును; కురుకినర్= సమిపించిరి.

వివ :– ఈ మహాత్ములు శ్రియఃపతికి కులక్రమాగతదాసులని భక్తితో కిరీటధారు లగు నిత్యసూరులు ప్రకృతిమండలము దాటిన తర్వాత వీరిని పరమపదమునకు కొనిపోవుటకై శ్రీవైకుంఠముయొక్క గోపురద్వారమున వచ్చి చేరిరి.

9. వైకున్దమ్ పుకుతలుమ్ వాశలి ల్వానవర్,
వైకున్దన్ తమరెమ రెమతిడమ్ పుకుతెన్ఱ,
వైకున్ద త్తమరరుమ్ మునివరుమ్ వియన్దర్,
వైకున్దమ్ పుకువతు మణ్ణవర్ వితియే.

టీక :– వైకున్దమ్= శ్రీవైకుంఠమును; పుకుతలుమ్= ప్రవేశించినపుడు; వాశలిల్= ద్వారమున నున్న; వానవర్= నిత్యసూరులు; వైకున్దన్+తమర్= వైకుంఠనాథుని భక్తులు; ఎమర్= మాకుద్దేశ్య మయినవారు; ఎమతు+ఇడమ్ లు; మాస్థానమును; పుకుతు= ప్రవేశింపుడు; ఎను= అని (పలికిరి) వైకున్దత్తు వైకుంఠమున నున్న; అమరరుమ్= (కైంకర్యపరు లగు) నిత్యసూరులును; మునివరుమ్= భగవద్గుణానుభవ నిమగ్నులును; వైకున్ద= వైకుంఠమును; పుకువతు= ప్రవేశించుటకు; మణ్ణవర్= భూలోకవాసులకు; వితియే= భాగ్యము (కలిగినది గదా యని) వియన్దనర్= ఆనందించిరి.

వివ :– శ్రీవైకుంఠమందలి గోపురద్వారవాసులు వీరని మిక్కిలి సత్కరించిరి. కైంకర్యపరు లగు నిత్యసూరులును భగవద్గుణానుభవ పరులును భూలోకమునుండి యిచ్చటకు వేంచేయుటకు వీ రెంత భాగ్యము చేసికొన్నారో యని ఆశ్చర్యమందిరి.

10. వితవక్తై పుకున్దన రెన్ఱు నల్వేతియర్,
పతియినిల్ పాఙ్గినిల్ పాతఙ్గళ్ కళుzవినర్,
నితియున ఙ్ఙుణ్ణముమ్ నిఱైకుడ విళక్కముమ్,
ముతిముక మడన్దైయ రేన్దినర్ వన్దే.

టీక :– వితివశై= (మన) భాగ్యవశమున పుకున్దర్ (వీరిచట) ప్రవేశించిరి; ఎన్ఱు= అని; నల్ వేతియర్= విలక్షణులుగా వేదమున చెప్పబడిన నిత్యసూరులు; పతియినిల్= స్వస్థానమున; పాఙ్గినిల్= ఉపచార పూర్వకముగా; పాతఙ్గళ్= శ్రీపాదములను; కళుzవినర్= కడిగిరి; మతిముకమ్= చంద్రుని వంటి ముఖములు గల; మడన్దైయర్= స్త్రీలు; వన్దు= ఎదురుగ వచ్చి; నితియుమ్= నిధివంటి శ్రీచరణములును; నల్+శుణ్ణముమ్= మంచి శ్రీచూర్ణమును; నిఱైకుడమ్= పూర్ణ కుంభమును; విళక్కముమ్= దీపమును; ఏన్దినర్= చేతపట్టు కొని (నిలబడిరి).

వివ :– ఇట్టి ప్రపన్నకుల శేఖరులు మన భాగ్యముచేతనే మన వద్దకువచ్చిరిగదా యను సంతోషముతో నిత్యసూరులు వారిని తమ సింహాసనములపై ఆసీనులనుచేసి వారి పాదములు కడిగిరి. స్త్రీలు శుభసూచకముగా పూర్ణకుంభాదులతో వారికి ఎదురుగా వచ్చిరి.

11. వన్దవ రెతిర్కొళ్ళ మామణి మణ్ణపత్తు,
అన్దమిల్ పేరిన్బ త్తడియరో డిరున్దమై,
కొన్దలర్ పొళిzల్ కురకూర్ చ్చడకోపన్, శొల్
శన్దఙ్గళాయిర త్తివైవల్లార్ మునివరే.

టీక :– అపిర్= ఆశ్రియఃపతి; వన్దు= వచ్చి; ఎతిర్కొళ్ళ= ఎదురగ వేంచేయగా; మామణి మంటపత్తు= తిరుమామణి (ఆస్థాన) మండపమున; అన్దమ్= అంతము (అవధి) ఇల్= లేని; పేర్+ఇన్బత్తు= మహానందము గల; అడియరోడు= భక్తులగు నిత్యసూరులతో గూడ; ఇరున్దమై= ఉన్న విధమును; కొన్దు= పూలగుత్తులు; అలర్= వికసించుచున్న పొళిzల్= తోటలు గల; కురుకూర్= కురుకాధిపతియైన; శడకోపన్= నమ్మాళ్వారులు; శొల్= సాధించిన; శన్దఙ్గళ్= వేదస్వరూపము లగు; ఆయిరత్తు= వేయి పాశురములలో; ఇవై= ఈపదిని; వల్లార్= అభ్యసించువారు; మునివరే= భగవద్గుణముల ననుభవింతురు.

వివ :– శ్రీవైకుంఠమున తిరుమామణి మంటపమున నిత్య సూరులతో కలసి బ్రహ్మానంద మనుభవించుచున్న విధమును ప్రతిపాదించుచున్న దీదశకము. నమ్మాళ్వారుల యీ శ్రీసూక్తి రత్నముల నభ్యసించువారు శ్రీవైకుంఠము చేరి భగవద్గుణానుభవామృతపానమత్తు లగుదురు.

విశే :– ఇట ఆర్చిరాది మార్గమున నేగు ముక్త పురుషుని తీరు వివరించు నీశ్లోకార్థము ప్రసంగోచితము :–

శ్లో॥ ముక్తోఽర్చిర్దిన పూర్వపక్షషడుద
ఙ్మాసాబ్ద వాతాంశు మత్
గ్లౌ విద్యుద్వరుణేంద్ర ధాతృ మహిత
స్సీమాంత సింధ్వా ప్లుతః;
శ్రీవైకుంఠ ముపేత్య న్నిత్య మజడం
తస్మిన్ పరబ్రహ్మణః
సాయుజ్యం సమవాప్య నందతి సమం
తేనైవ ధన్యః పుమాన్.

ముక్తపురుషు డీప్రాకృత దేహము వదలి అర్చిరాది మార్గమున వైకుంఠమునకు ప్రయాణమగును. అత దుత్తరాయణ శుక్లపక్షమున పగటిపూట ఈలోకమునుండి బయలుదేరును. మొదట ఆతనిని మాసాధి దేవత ఎదుర్కొని సంభావించును. తర్వాత వర్షాధిపతి గౌరవించును. క్రమముగా వాయుదేవుడు, సూర్యుడు, చంద్రుడు, మేఘుడు, వరుణుడు, ఇంద్రుడు, చతుర్ముఖ ప్రజాపతి వానిని ఎదుర్కొని ఆదరింతురు. ఈ విధమున ఊర్ధ్వాభిముఖుడై భూరాది సప్తలోకములను విరజానదిని ఉత్తరించి శ్రీవైకుంఠముచేరి నిత్యము అజడము అగు ఆపరబ్రహ్మసాయుజ్యమును పొంది ధన్యుడై ఆయనతో సమానముగ ఆనందించును.

ఆళ్వాzర్ తిరువడికళే శరణమ్!
జీయర్ తిరవడికళే శరణమ్!

పదవ దశకము

మునియేనాన్ముకనే

అవ :– పూర్వము సర్వేశ్వరునితో తామనుభవించినది మాన సానుభవ మగుటచే వికలు లయిన ఆళ్వారులకు స్వామి వారు సేవ సాదించి వారితో సంశ్లేషించి వారి దుఃఖములు పోగొట్టి పరమపద మిచ్చి నిరతిశయానంద మనుభవింపజేసెను. అపుడాళ్వారులు మనకై అనుగ్రహించిన తుది పల్కులివి:–

***1. మునియే నాన్ముకనే ముక్కణ్ణప్పా, ఎన్‌పొల్లా**
క్కనివాయ్ తామరైక్కణ్ కరుమాణిక్కమే యెన్‌కళ్వా,
తనియే నారుయిరే యెన్‌తలైమిశైయాయ్ వన్దిట్టు,
ఇనినాన్ పోకలొట్టే నొన్టుమ్మాయమ్ శెయ్యే లెనైయే.

టీక :– మునియే= (సృష్టి కుపయోగించు) సంకల్పము గల వాడా; నాన్ముకనే= చతుర్ముఖున కంతర్యామీ; ముక్కణ్ణప్పా= త్రినేత్రున కంతర్యామీ; కని= పండువంటి; వాయ్= అధరమును; తామరై= పద్మమువంటి; కణ్= నేత్రములును గల; ఎన్‌పొల్లా+కనివాయ్= బెజ్జము వేయని నీలరత్నమువంటి దివ్య దేహ ధారి వగు నాస్వామీ; ఎన్‌కళ్వా= నన్నపహరించినవాడా; తనియేన్= ఒంటరి నగు నాకు; ఆర్+ఉయిరే= సంపూర్ణ ప్రాణభూతుడై; ఎన్‌తలై మిశై+ఆయ్= నాశిరస్సు కంటెపైగా; వన్దిట్టు= వచ్చినటో; ఇని= ఇకమీద; నాన్= నేను; పోకల్+ఒట్టేన్= (నిన్ను) పోనీయను; ఎన్నై= నన్ను; ఒన్టుమ్= ఏనిధముగను; మాయమ్ శెయ్యేల్= వంచన చేయకుము,

వివ :– బ్రహ్మాదుల కంతర్యామివై సకల జగత్సృష్ట్యాదికారణ మవై నాకు ప్రాణభూతుడవై, నిరతిశయ సుందర దివ్యావయవములతో సేవ సాధించి నాకానందము కల్గించిన శ్రియఃపతీ! నేనిక నిన్నెంత మాత్రము వదలను. నన్నిక వంచించి సంసార మాయలో పడవేయకుము.

2. మాయమ్ శెయ్యే లెన్నై ఉన్‌తిరుమార్‌వత్తు మాలై నఙ్గై
వాశమ్ శెయ్ పూఙ్గుళzలాళ్ తిరువాణై నిన్నాణైకణ్డాయ్,
నేశమ్ శెయ్ తున్నో డెన్నై యుయిర్వే టిన్ఱి యొన్టాకవే,
కూశమ్ శెయ్యాతు కొణ్డా యెన్నై క్కూవిక్కొళ్ళాయ్ వన్దన్దో

టీక :– ఎన్నై= నన్ను; మాయమ్‌శెయ్యేల్= మాయచేయకుము (వంచింపకుము), ఉన్= నీక; తిరు= సంపదయై; మార్వత్తు= వక్షస్థలమున; మాలై= మాలవలెనలం కారమై నఙ్గై= పొగడ దగినదై; వాశమ్+శెయ్= నీతిరు మేనును పరిమళింప జేయుచున్న; పూమ్+కళzలాళ్= అందమగు కేశబంధము గల; తిరు= శ్రీదేవిపై; ఆణ= ఆన; నిన్ ఆణై= నీపై ఆన; కణ్డాయ్= చూచుకొమ్ము; నేశమ్= స్నేహము; శెయ్‌తు= చేసి; ఉన్నోడు= నీతో; ఎన్నై= నన్ను; ఉయిర్ వేఱ్+ఇన్ఱి= ప్రాణభేదము లేకుండునట్లు; ఒన్టు+ఆకవే= ఒకటిగానే; కూశమ్ శెయ్యాతు= సంకోచింపక; కొణ్డాయ్= స్వీకరించితివి; వన్దు= వచ్చి; ఎన్నై= నన్ను; కూవి+కొళ్ళాయ్= పిలుచుకొనరాదా; అన్దో= అయ్యో!

వివ :– ఓ శ్రియఃపతీ ! ఇక నన్ను సంసారములో నుంచినచో నీమీదను శ్రీదేవి మీదను ఒట్టు. నాయందు మిక్కిలి ప్రేమతో నన్ను అంగీకరించినావు గదా. ఇకమీద గూడ నన్ను విడవకుండ నీవద్ద నుంచుకొనుము.

విశే :– ఇట నీపాశురార్థము సుసంగతము :–

పా. మిన్నాక తైళుzకిన్ద మేకఙ్గాళ్ వేఙ్గత్తు,
త్తన్నాక త్తిరుమఙ్గై తఙ్గియశీర్ మార్వర్కు.
ఎన్నాక త్తిళఙ్గొఙ్గై విరుమ్బిత్తామ్ నాడోరుమ్,
పొన్నాకప్పుల్ కుతఙ్కెన్ పురివుడైమై శెప్పుమినే.

–నాయ్‌చ్చియార్ తిరుమొళిz

సదా మెరువుతీగెలతో గూడి సుఖానుభవము నందుచున్న మేఘము లారా. రొమ్మున కొత్తగా ప్రభవించిన కుచముల ప్రాభవమున కాశించి నా ప్రాణేశ్వరుడు తన విశాల సుందర వక్షముతో నన్ను గాఢాలింగనము చేసికొనుగాక ! ఈవిధముగా నిత్యము నేను పడు తహతహను ఉరమున శ్రీ మహాలక్ష్మిని ధరించి వేంకటాచలమున విహరించుచుండు నాపతికి దయతో నివేదింపుడు.

3. కూవిక్కొళ్ళాయ్ వన్దన్దో ఎన్పొల్లా క్కరుమాణిక్క మే,
ఆవిక్కోర్ పత్తుక్కొమ్బు నిన్నలా లఱికిన్ది లేన్యాన్,
మేవి త్తొళుzమ్ పిరమన్ శివ నిన్దిరనాతి క్కెల్లామ్,
నావిక్కములము తత్కిళzజ్గే యుమ్బరన్దతువే.

టీక :– ఎన్= నాకు (భోగ్యమై) పొల్లా= బెజ్జములేని; కరుమాణిక్కమే= నీల మాణిక్యమువంటి తిరుమేను గల స్వామీ; మేవి= అభినివేశముతో; తొళుzయ్= ఆశ్రయించుచున్న; పిరమన్= బ్రహ్మ; శివన్= శివుడు; ఇన్దిరన్= ఇంద్రుడు; ఆతిక్కెల్లామ్= వీర మొదలగు వారందరకు; ముతల్= మొదలైన; నావి+కమలమ్= (నీ) నాభీకమలమునకు; కిళzజ్గే= దుంపవంటివాడా (మూలభూతుడా), ఉమ్బర్= మేలయిన నిత్యసూరులకు; అన్దతువే= నిర్వాహకుడా; ఆవిక్కు= నాయాత్మకు; ఓర్=ఒక; పత్తు+కొమ్బు= అవలంబవృక్షముగా; నిన్+అలాల్= నిన్ను తప్ప; యాన్= నేను; అఱికిన్దిలేన్= (ఇతరులను) ఎరుగను (కాన) వన్దు=వచ్చి; కూవి+కొళ్ళాయ్= పిలచుకొనుమా. అన్దో= అయ్యో!

వివ :– రంధ్రము వేయని నీలమాణిక్యము వలె స్ఫురద్రూపుడ వగు నాస్వామీ, నిన్నభినివేశముతో నాశ్రయించుచున్న బ్రహ్మరుద్రాదులకును; నిత్యసూరులకును, నిర్వాహకుడవగు శ్రియఃపతీ, నీవు తప్ప నాకితర మగు ఆధారస్తంభము లేదు గాన నన్నంగీకరింపుము.

4. ఉమ్బరన్ద ణ్పాళేzయో అతనుళ్మిశై నీయేయో,
అమ్బరన ఱ్పోతి యతనుళ్ పిరమనరన్నీ,

ఉమ్బరుమ్ యాతవరుమ్ పడైత్త మునివనవన్నీ,
ఎమ్బరుమ్ శాతిక్కలు త్తెన్నైప్పోర విట్టిట్టాయే.

టీక :– ఉమ్బర్ = మహదాదులకంటె మేలై; అమ్= అందమగు; తణ్= చల్లని; పాళేzయో= మూలప్రకృతికి నిర్వాహకుడా; అతనుళ్= దానిలోని; మిశై= విలక్షణ జీవాత్మలకు; నీయే= నీవే నిర్వాహకుడవు; అమ్బరమ్= ఆకసమునకును; అతనుళ్= ఆపంచభూతాత్మక బ్రహ్మాండము లోని; పిరమన్అరన్= బ్రహ్మరుద్రాదులకును; నీ=నీ వే నిర్వాహకుడవు; ఉమ్బరుమ్= మేలగు దేవతలను; యాతవరుమ్= తక్కిన మనుష్యాదులను; పడైత్త= సృష్టించిన మునివనవన్= సంకల్పము గలవాడువు; నీ= నీవే; ఎన్పరమ్= నాభారతరకార్యములను; శాతిక్కల్+ఉత్తు= (నేనే) నిర్వహింతు నని పల్కి; ఎన్నై= నన్ను; పోరవిట్టు+ఇట్టాయ్= దూరముగ త్రోసివేసితివి.

వివ :– మహదాదులకంటె గొప్పదై విచిత్ర శక్తిగల మూల ప్రకృతికి నిర్వాహకుడ వగు స్వామీ, నీవే సకల చరాచరములకు, పంచభూతములకు సృష్టికర్తవు గదా! బ్రహ్మరుద్రాదు లగు దేవతలను మానవులను ఇతర సర్వ జంతు జాలమును సృష్టించినవాడవును నీవే. నేను చేయలేని మహా భార మగు కార్యములను నన్ను దూరముగ నుండుమని పల్కి నీవే గదా నిర్వహించుచున్నావు. ఇట్టి నీవు నన్ను పేక్షించినచో నిక నట్టి కార్యములను నేనెట్లు తలకెత్తుకొందును?

5. పోరవిట్టి ట్టెన్నై నీపుఅమ్ పోక్కలుత్తాల్, పిన్నైయాన్
ఆరై కొణ్డెత్తైయన్దో ఎనతెన్ప తెన్ యానెన్పతెన్,
తీర విరుమ్బుణ్డ నీరతుపోల వెన్నారుయిరై,
ఆరప్పరుక, ఎన క్కారావముతానాయే.

టీక :– ఇరుమ్బు= లోహము (ఇనుము) తీర= (తనతాపము) తీరునట్లు; ఉణ్డ= గ్రహించిన; నీరుతుపోల= జలమువలె; ఎన్నారుయిరై= నాయాత్మను; ఆర=

పూర్ణముగా; పరుక= అనుభవించుటకై; ఎనక్కు= నాకు; ఆరా+అముతాన్+ఆయే = తృప్తినీయని అమృత మైనవాడా; నీ=నీవు; ఎన్నై= నన్ను; పోరవిట్టు= దూరముగా వదలి; ఇట్టు= అనాదరించి; పుఱమ్= విషయాంతరములందు; పోక్కల్+ఉత్తాల్= పడవేయ దలచినచో; పిన్నై= తరువాత; యాన్= నేను; ఆరై+కొణ్డు= ఎవరిసాయము గొని; ఎత్తై= దేనిని (సాధింతును), అన్దో= అయ్యో; ఎనతు+ఎన్బతు-ఎన్= నాది యని చెప్పదగిన దేది? యాన్- ఎన్బతు-ఎన్= నేను అని చెప్పదగిన దేది?

6. ఎన క్కారావముతా యెనతావియైయిన్నుయిరై,
మనక్కారామై మన్ని యుణిట్టా యిని యుణ్డొళిzయాయ్
పునక్కాయా నిఱత్త పుణ్డరీకక్కణ్ శెజ్గనివాయ్,
ఉన క్కేఱ్కుమ్ కోలమలర్ప్పావై క్కన్బా వెన్నన్బేయో

టీక :- పునమ్= తనభూమి యందలి; కాయామ్= రెల్లు పూపు యొక్క; నిఱత్త= వర్ణముగల వాడవును; పుణ్డరీకమ్- కణ్ పద్మమువంటి నేత్రములున; శెమ్-కని= ఎఱ్ఱని పండును బోలిన; వాయ్= అధరమును గల; ఉనక్కు= నీకు; ఏఱ్కుమ్= తగిన; కోలమ్= సౌందర్యముగల; మలర్ పావైక్కు= కమలవాసిని పిరాట్టివిషయముగా; అన్బా= స్నేహము గలిగియు; ఎన్-అన్బేయో= నాయందు ప్రీతిచూపినవాడా; ఎనక్కు= నాకు; ఆరా- అముతాయ్= గొప్ప అమృతమువలె భోగ్యుడవై, ఎనతు- ఆవియై= నా శరీరమును; ఇన్-ఉయిరై= విలక్షణ మగు నాయాత్మను; మనక్కు= మనస్సుకు; ఆరామై= తృప్తిలేకుండునట్లు (ఆశించి) మన్ని= నిరంతరముగా; ఉణ్డిట్టాయ్= అనుభవించితివి. ఇని= ఇకమీదకూడ; ఉణ్డొళియాయ్= పూర్తిగా అనుభవింపుము.

వివ :- ప్రభూ' శ్రీదేవి యందువలె నాయందుసైతముమిక్కిలి వ్యామోహముతో నాశరీరముమీదను ఆత్మమీదను గూడ గొప్ప ప్రేమ చూపినావు. ఇకమీద గూడ నాపై నిట్టి యాదరమునే చూపుచు నన్నుపేక్షింపక స్వీకరింపుము.

7. కోలమలర్పావై క్కన్బాకియ వెన్న న్బేయో,
నీలవరై యికణ్డు పిఱై కవ్వి నిమిర్న్ద తొప్ప,
కోలవరాక మొన్ఱాయ్ నిలఙ్కోట్టిడై క్కొణ్డ వెన్దాయ్,
నీలక్కడల్ కడైన్దా యున్నై ప్పెత్తిని ప్పోక్కువనో.

టీక :- కోలమ్= అద మైన; మలర్పావైక్కు= కమలనివాసిని విషయముగా; అన్బాకియ= ప్రీతిగలవాడవై; ఎన్+అన్బేయో= (లక్ష్మికిభక్తుడ నని) నాయెడ ప్రీతి చేసినవాడా; నీలమ్+వరై= నీలపర్వతము; ఇరణ్డుపిఱై= రెండు చంద్రకళలను; కవ్వి= నోటితో కరచుకొని; నిమిర్న్దతు+ఒప్ప= లేచినట్లున్న; కోలమ్= సుందరమై; ఒన్ఱు= సాటి లేని; వరాకమ్+ఆయ్= మహావరాహమవై; నిలమ్= భూమిని; కోట్టిడై= కొమ్ముమీద; కొణ్డ= గ్రహించియెత్తిన; ఎన్దాయ్= నాస్వామీ; నీలమ్+కడల్= నీలసముద్రమును; కడైన్దాయ్= చిలికినవాడా; ఉన్నై॥ నిన్ను; పెత్తు= పొంది; ఇని= ఇక; పోక్కువనో= పోగొట్టు కొందునా?

వివ:- ఓస్వామీ! వరాహావతారమున; సాగరమగ్న యగు భూమినుద్ధరించి ఆమెతో సంశ్లేషించినట్లును సముద్రమధనము చేసి శ్రీదేవితో సంశ్లేషించినట్లును సంసారసాగర మగ్నుడ నగు నన్నుద్ధంచి నాతో సంశ్లేషించిన నిన్ను నేనిక నెంతమాత్రమును వదలను.

8. పెత్తిని ప్పోక్కువనో వున్నైయెన్ తనిప్పేరుయిరై,
ఉత్తవిరువనైయా యుయిరాయ్ప్పయనా యవైయాయ్,
ముత్త వివ్మూవులకుమ్ పెరున్దూఱాయ్ త్తూత్తిల్ పుక్కు,
ముత్తక్కర న్దొళిత్తా యెన్ముతల్ పని విత్తేయో.

టీక :- ఉత్త= (ఆత్మతో) చేరిన; ఇరు= వినైమాయ్= పుణ్యపాపములను రెండు కర్మలకు నిర్వాహకుడవును; ఉయిరాయ్= జీవాత్మలకు నిర్వాహకుడవును; అవైయాయ్= ఆకర్మలఫలము లగు సుఖదుఃఖములకు; పయన్+ఆయ్=

నిర్వాహకుడవును; ఇమ్మూవులకుమ్= ఈమూడు లోకములను ముత్త= పూర్ణముగా; పెరుమ్‌తూఱాయ్= పెద్దపొద వలె సృష్టించి; తూత్తిల్= ఆపొదలో; పుక్కు= ప్రవేశించి; ముత్తమ్+కరన్దు= అంతట వ్యాపించి; ఒశిత్తాయ్= మాటుపడి యుండువాడవును అయి; ఎన్‌ముతల్ తనివి త్తేయో= నాకు మొదట యిచ్చను కల్గించి సుకృతమునుకు కారణమైన స్వామీ; ఉన్నై= నిన్ను; పెత్తు= పొంది; ఇని= ఇకమీద; పోక్కువనో= వదలెదనా !

వివ :- ఫలసాధనాదుల కన్నిటికి నిర్వాహకుడవయ్యు లోకములను సృష్టించి యచ్చట యంతర్యామివై కనుపడకుండియు; నాకు యాదృచ్ఛికసుకృతము కల్గించి నన్నంగీ కరించిన నిన్ను పొందియిక నేను వదలలేను.

9. ముతల్ తనివి త్తేయో ముఝుzమూవులకాతి క్కెల్లామ్,
ముతల్ తని యున్నైయున్నై యెనై నాళ్వన్దు కూడవన్ యాన్,
ముతల్ తని యఝ్గు మిఝ్గు మ్ముఝుz ముత్తుఱు వాళ్z
పాళాzయ్,
ముతల్ తని శూళ్zన్దక న్టాళ్zన్దుయర్న్ద ముడివిలీయో,

టీక :- ముఝుz= సంపూర్ణ మగు; మూవులకు+ ఆతిక్కు+ ఎల్లామ్= త్రిలోకాదిసమస్త వస్తువులకు; ముతల్‌తని విత్తేయో= మూలకారణ మైనవాడా; అఝ్గుమ్+ఇఝ్గుమ్= కారణావస్థయందును కార్యావస్థయందును; ముఝుzముత్తు= సర్వపదార్థములందును; ఉఱు= వ్యాపించి; ముతల్= ప్రధానమై; తని= సాటి లేని; వాళ్z= భోగమోక్షములకు; పాళాzయ్= మూలప్రకృతికి– నియామకుడవై; ముతల్= ప్రధానమై; తని= సాటి లేక; శూళ్zన్దు= వ్యాపించి; అకన్టు= ప్రక్కలందు వ్యాపించి; ఆళ్zన్దు= క్రింద వ్యాపించి; ఉయర్న్ద= పైన వ్యాపించి; ముడివు+ ముడివు+ఇలి= అంతము లేని జీవాత్మలకు నియామకుడవై; ముతల్= ప్రధానుడవై; తని= నిరుపముడవై; ఉన్నై+ఉన్నై= నీవేయయిన నిన్ను; ఎనైనాళ్= ఎపుడు; వన్దు= వచ్చి; కూడువనో= కూడుకొందునో కదా !

వివ :- లోకము లన్నిటికిని నిమిత్తసహకార్యుపాదానములను త్రివిధకారణమై, కారణావస్థయందును కార్యావస్థయందును, వ్యాపించినస్వామీ, సర్వవ్యాపివై చిదచిత్తులకు నియామకుడ వైన నిన్ను నేనెపుడు పొందెదనో గదా!

విశే :- ఇట వీ పాశురము మంతవ్యము :-

పా. శతిర మామతిళ్ శూళిఉ లఙ్గై క్కిఱై వన్టలై ప
త్తుతిర వోట్టి, యోర్ వెఙ్గణైయాయ్ త్తపనో తవణ్ణన్
మతుర మా వణ్డుపాడ మామయిలా డరఙ్గతమ్మా న్టిరువయిత్తు
ఉతరపన్దమె న్టుళ్ళత్తిల్ నిన్టులాకిన్టతే.

– అమలనాతి పిరాన్

లంకాధిపతి రావణుని పదితలలను తాటిపండ్లగెలనువలె రాలగొట్టిన శ్రీరామచంద్రుడే శ్రీరంగమున శేషాహిపై నొయ్యారముగ కస్తూరిరంగడను పేరుతో పవళించి యున్నాడు. ఆయిన కటిని దాల్చిన పట్టుదట్టీ నాయుల్లమున నెల్లపుడును విహరించుచుండును.

10. శూళ్zన్దక న్టాళ్ zన్దుయర్న్దముడివిల్ పెరుమ్బాళేzయో
శూళ్zన్దతనిల్ పెరియ పర నన్మలర్ చ్చోతీయో
శూళ్zన్దతనిల్ పెరియ శుడర్ ఞాన విన్బమేయో
శూళ్zన్దతనిల్ పెరియ ఎన్నవా వఱ చ్చూళ్zన్దాయే.

టీక :- శూళ్zన్దు= మహదాది తత్వములతో వ్యాపించి; అకన్టు= ప్రక్కలందు వ్యాపించి; ఆళ్zన్దు= క్రింద వ్యాపించి; ఉయర్న్ద= పైన వ్యాపించి; ముడివు= నాశము; ఇల్= లేనిదై; పెరుమ్= గొప్పదైన; పాళేzయో= మూలప్రకృతి కంతరాత్మభూతుడా; శూళ్zన్దు= సర్వత్ర నిండి; అతనిల్= ఆ మూల ప్రకృతికంటె; పెరియ= గొప్ప; పరమ్= శ్రేష్ఠమై; నల్= విలక్షణమై; మలర్= వికాస శీలమైన; శోతియో= జీవాత్మల

కంతరాత్మవయిన వాడా; శూళ్zన్దు= వ్యాపించి; అతనిల్= అంతకంటె; పెరియ= గొప్పగా; శుడర్= ప్రకాశించు; ఇన్బమ్= సుఖరూపమయిన; జ్ఞానమేయో= జ్ఞాన స్వరూపమున నొప్పువాడా; శూళ్zన్దు= పెరియ; అతనిల్= అంతకంటె గొప్ప; ఎన్= నాయొక్క; అవా= అభిని వేశము; అఱ= తీరునట్లు; శూళ్zన్దాయ్= నాతో సంశ్లేషించినావు.

వివ :– దశదిశలందును వ్యాపించి యున్నది మూలప్రకృతి. శ్రియః పతివైన నీవు, దానికి నియంతవు. ఆ అచిత్త్వముకంటె గొప్పది జీవాత్మ సమూహము. దానినిగూడమించిన జ్ఞానానంద స్వరూపము. ఆ నీ స్వరూపమును గూడ మించినది సుమీ నీయందు నాకు గల విలక్షణాభినివేశము. అది గూడ తీరునట్లు నాతో సంశ్లేషించి నాకు మహోపకారము చేసిన వాడవు గదా స్వామీ నీవు.

విశే :– ఇందు విలక్షణమైన తత్వత్రయరహస్యము వివరింపబడినది. ఈ పాశురము మొదటి పాదమున అచిత్తత్వాతిశయము. రెడవ పాదమున అంతకంటె గొప్పదగు చిత్తత్వవై లక్షణ్యము. మూడవ పాదమున ఈరెండింటిని మించిన ఈశ్వరతత్వ మహత్త్వము–ఉత్తరోత్తరోత్కర్షావహముగా వివరింపబడినవి. పై మూడు తత్వములను మించిన తమ భగవదభినివేశమును వివరించి దానిని గూడ మించునట్లుగా శ్రియఃపతి తమయభినివేశమును చూపి నాతో నంశ్లేషించి నాజన్మము ధన్యము చేసినా రని ఆళ్వారులు చతుర్థపాదమున వివరించినవారైరి.

ఈ సన్నివేశమున కీ శ్లోకార్థము సుసంగతము :–

శ్లో॥ అజే భరత మారోప్య ముదితః పరిషస్వజే.

–శ్రీమద్రామాయణము

వనవాసమునుండి మరలి వచ్చిన శ్రీరాముడు భరతుని తన యంకతలమున నాసీనుని చేసి యుపలాలించెను.

11. అవావఱ చ్చూళ్z అరియై యయనై యరనై యలత్తి
అవా వతు వీడు పెత్త కురుకూర్ చ్చడకోపన్ శొన్న
అవావి లన్దాతి కళాల్ ఇవై యాయిరముమ్ ముడిన్ద
అవావి లన్దాతి యిప్ప త్తఱిన్దార్ పిఱన్దా రుయర్న్దే.

టీక:– అవా= (నా) యభినివేశము; అఱ= తీరునట్లు; శూళ్z= సంశ్లేషించిన; అరియై= హరియును (సర్వేశ్వరుడును) ఆయనై= బ్రహ్మకంతర్యామియు; అరనై= హరుని కంతర్యామియు నగు శ్రియఃపతిని గూర్చి; అలత్తి= ఉద్ఘోషించి; అవా= అభినివేశము; అత్తు= తీరునను; వీడు= మహానందమగు పరమపదమును; పెత్తు= పొందిన; కురుకూర్= కురుకాధిపతియగు; శడకోపన్= నమ్మాళ్వారులు; శొన్న= పల్కినవియును; అవావిల్= పరమభక్తితో; అందాతికళాల్= అంతాది (ముపదగ్రస్త) రూపముగా ధారావాహికముగా ప్రవహించిన; ఇవై= ఈ; ఆయిరముమ్= వేయి పాశురములును; ముడిన్ద= అంతమందు గల; అవావిల్= పరమ భక్తితో అనుగ్రహించిన; అన్దాతి= అంతాది రూపములయిన; ఇ+పతు= ఈ పది పాశురములను; ఆఱిన్దార్= అధ్యయనము చేయువారు; పిఱన్దార్= ఈ సంసారమున జన్మించియు; ఉయర్న్దే= (నిత్యసూరులతో సమముగ ఉత్తము లగుదు.

వివ :– కోరిక నెర వేరునట్లు తమతో సంశ్లేషించినాడు శ్రియఃపతి. తామాశించిన పరమపదము నంది నమ్మాళ్వారులు వరమ భక్తితో ప్రసాదించిన యీ వేయిపాశురములను విశేషించి ఈదివ్య ప్రబంధసంహితకు చెందిన యీ చివరి దశకమును అధ్యయనము చేయువా రీలోకమున నున్నప్పుడే న్నిత్యసూరిసమానులై యందరి చేతను పూజ్యు లగుదురు.

విశే :– పరమ పవిత్రమైనది గదా తిరువాయ్మొళి యను నామాంతరమున నొప్పు నీ శఠకోపవాక్సుధ. ఈ సుధామాదురి శీమద్రామాయణ మధువు వంటిదే. కాన శ్రీ మద్రామాయణమధుమాధురిని వవరించు నీశ్లోకరత్న మీపట్టున ఆసాద్యము గదా!

శ్లో॥ యః కర్ణాంజలిసంపుటై రహరహ స్సమ్య క్పిబ త్యాదరాత్
వాల్మీకే ర్వదనారవిందగళితం రామాయణాఖ్యం మధు;
జన్మవ్యాధిజరావిపత్తి మరణై రత్యంతసోపద్రవం
సంసార స విహాయ గచ్ఛతి పుమాన్ విష్ణోఃపదం శాశ్వతమ్.

వాల్మీకి మహర్షి వదన కమలమునుండి వినిస్సృత మయిన యీ శ్రీమద్రామాయణమధువును కర్ణాంజలిపుటములతో తనివి తీర నేభక్తులు గ్రోలుదురో, అట్టివారు జన్మవ్యాధి జరాది విపత్తులతో నత్యంతోప ద్రవకర మగు నీసంసార చక్రమునుండి బైటపడి శాశ్వత మగు శ్రీమహావిష్ణు పదము నందుకొందురు.

ఈ విధముగా శ్రీ శఠకోప దివ్యసూరి సార్థకనాముడై తన శుశ్రూష చేసిన మధురకవికి–

"అరవిందభవ సవర్యాప్త గోవింద
చరణారవిందవిష్యందమరంద
వారిధారకార వరహరిపూర
పూరితగంభీర భూరినిర్ఘోష
రంగదభంగసంభ్రమభరోత్తుంగ
గంగాతరంగవై ఖరులు దీపింప"–

–సామవేదసార మగు నీదివ్య ప్రబంధసంహిత ననుగ్రహించిరి. అనేకకారణములచే నీగ్రంథము యొక్క పఠనపాఠనములు క్షీణించెను. నమ్మాళ్వారులకు సుమారు మూడువేల సంవత్సరములకు తర్వాత నవతరించిన (రంగ) నాథ మునిపుంగవుడు దీనిని పునరుద్ధరించి రాగతాళలయబద్ధము గావించి దేవగాన ప్రతిపత్తి కలిగించిరి. వారియనుగ్రహము చేతనే నేటికిని నీప్రబంధమును శ్రీరంగాది దివ్యక్షేత్రములందు పర్వదినములలో అరయర్లు అను దేవగాన విశారదులు

శ్రవణసుభగముగా గానము చేయుచుందురు. వైకుంఠ ఏకాదశి మొదలగు పర్వదినములందు దివ్యక్షేత్రములందు ఈ గానమాధురి నాస్వాదించువారే ధన్యాత్ములు సుడీ!

పా. మధురకవి ప్రార్థనమున రమ్మాశువార
లీ ప్రబంధమ్ము వ్రాసిరి యింపు మీర
వ్యాఖ్య పల్కిరి దీనికి ప్రథిత యశులు
శ్రీ జగన్నాథదేశికుల్ శిష్యతతికి
వారి పదసేవ తత్పుత్ర పదవి గన్న
శ్రీచరణరేణు వనుజీవి– చేసె నిట్లు
వరలు నీలఘు వ్యాఖ్యను– భాగవతులు
ప్రేమతో దీని జదువ సంప్రీతి నిచ్చు
నాశఠారియే వారల కలఘుఫలము!

శ్లో॥ యద్గోసహస్ర మపహంతి తమాంసి పుంసాం,
నారాయణో వసతి యత్ర సశంఖచక్రః,

యన్మండలం శ్రుతిగతం ప్రణమంతి విప్రాః
తస్మైనమో వకుళభూషణ భాస్కరాయ,

శ్లో॥ ఋషిం జుషామహే కృష్ణతృష్ణాతత్వమివోదితమ్;
సహస్రశాఖాం యోఽద్రాక్షిత్ ద్రావిడీం బ్రహ్మసంహితామ్.

శ్లో॥ యదక్షరపరిభ్రష్టం మాత్రాహీనం చయద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవ! నారాయణ!! నమోఽస్తుతే!!!

సర్వం శ్రీకృష్ణార్పణ మస్తు